భారతీయ తత్త్వశాస్త్రము

[డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణపండితుని
ఇండియన్ ఫిలాసఫీ అను ఆంగ్లగ్రంథమునకు
ఆంధ్రానువాదము]

తృతీయ భాగము

అనువాదకులు:
విద్వాన్ బులుసు వేంకటేశ్వర్లు, ఎం ఏ



ప్రచురణ
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
1988

BHARATIYA TATTVA SASTRAMU

By

Vidwan Bulusu Venkateswarlu M A

Edited by

Mudivarti Kondamacharyulu

T T D Religious Publication Series No

August 1988

Copies 5000

Published by :

Sri Ch VENKATAPATHI RAJU I A S

Executive Officer,

T T Devasthanams,

Tirupati

Printed at

Tirumala Tirupati Devasthanams Press

Tirupati 517 507

ముందుమాట



డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ రచించిన భారతీయతత్త్వశాస్త్ర చరిత్ర విశ్వవిఖ్యాతిపొందిన గ్రంథం ఆంగ్లభాషలోఉన్న ఆ ఉద్గ్రంథాన్ని పాశ్చాత్యులూ, పలువురు ప్రాచ్యవిద్వాంసులూ ప్రాచీన భారతీయ వేదాంతదర్శనాలకూ ఆర్షసంస్కృతికీ సంబంధించిన ప్రామాణిక రచనగా ప్రశంసించారు

భారతీయ వేదాంత దర్శనాలను పాశ్చాత్యులకు అర్థమయ్యే శైలిలో నుడికారపు సొంపుతో సుకుమార సుందరంగా అందించడమే ఆంగ్లవిద్యాకోవిదుడైన రాధాకృష్ణమనీషి ప్రత్యేకత గంగానిర్ఝరిణీ లాంటి ఆంగ్ల పదగుంఫనంతో, నయాగరా జలపాత సదృశమైన వక్తృత్వముతో ఆయన ప్రతీచీ సాంస్కృతిక జగత్తుకు సనాతన భారతీయ వేదాంతతత్త్వ చరిత్ర వినిపించారు

ప్రాచ్యప్రతీచీ విద్వాంసులు రాధాకృష్ణపండితుని ప్రతిభకు కర్పూరనీరాజనాలు సమర్పించారు హృదయంగమమైన ఆయన కృతులకు ప్రపంచమంతటా స్వాగతసత్కారాలూ, గౌరవప్రపత్తులూ లభించాయి

ఆంగ్లభాషలో రాధాకృష్ణ పండితుడు రచించిన ఆ మహోత్తమ గ్రంథాన్ని తెలుగులోనికి అనువదించడానికి భగీరథ తపస్సు అవసరం అనువాదకుడికి ఆంగ్లభాషా వైదుష్యమూ, తెలుగులో మంచిరచనా పాటవమూ, సనాతన భారతీయ వేదాంతదర్శనాలలో సాంగోపాంగమూ సర్వతోముఖము అయిన ప్రవేశమూవుండాలి ఈ అన్ని అధికారములూవున్న శ్రీ బులుసు వేంకటేశ్వర్లుగారు దీక్షతో ఈ గ్రంథాన్ని రెండు దశాబ్దాలకు పూర్వమే అనువదించారు వీరి ఆంధ్రాను వాదానికి కేంద్ర సాహిత్య అకాడమీవారి జాతీయ బహుమతి లభించింది

ఇలాంటి ఉత్తమగ్రంథాన్ని తిరుమల తిరుపతి దేవస్థానంవారు ప్రకటిస్తున్నారు

తొలిరెండు సంపుటాల వలెనే నేడు వెలువడుతున్న ఈ మూడవ సంపుటము కూడా ఆంధ్రపాఠక లోకముయొక్క ఆదరాభిమానాలు చూరగొన గలదనీ, సాంస్కృతిక వికాసానికి దోహదం చేయగలదనీ మా ప్రగాఢ విశ్వాసం

తిరుపతి.
20-6-88

పి. హెచ్. వేంకటపతిరాజు, I A S,
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి

———

విషయసూచిక

ఏకాదశాధ్యాయము

బౌద్ధమతశాఖలు

అనుబంధము

కొన్నిసమస్యల పునఃపరిశీలనము

తృతీయ భాగము

ప్రథమాధ్యాయము

ఉపోద్ఘాతము

ద్వితీయాధ్యాయము

న్యాయ సిద్ధాంతము

తృతీయాధ్యాయము

వైశేషికాణువాదము

ఓం

భారతీయ తత్త్వశాస్త్రము

ఏకాదశాధ్యాయము.

బౌద్ధమత శాఖలు

౧ బౌద్ధమత శాఖా చతుష్టయము

సత్యమును గనుఁగొనుటకు విచక్షణమార్గమునే బుద్ధుఁ డుపయోగించెను పరిశీలన హేతువాదముల నాతఁడు సమర్థించెను ఆతని మతమం ధవిశ్వాసము కాదు ' ఎవరును నాధర్మమును నాయందు గౌరవముచే నంగీకరింపవలదు సువర్ణము నగ్గిలోఁ బరీక్షించినట్లు దానిని మీరు పరీక్షింపుఁడు " ౧ తన యుపదేశమున కాధారభూతమై యున్న తత్త్వమును గూర్చి యూహాపోహముల కవకాశము నిచ్చి యున్న కారణముచే వస్తుమూల తత్త్వమును గూర్చిన అనిశ్చయ భావములకు బుద్ధుఁ డవకాశ మిచ్చెను ప్రాచీన బౌద్ధము భిన్న భావ కల్పనముల కవకాశ మిచ్చినది మతస్థాపకులకుఁ గలిగిన భావములే యితరులకును గలుగక పోవచ్చును కావున వైజ్ఞానికులు బుద్ధుని యుపదేశమునుండి యాతని వ్యక్తిప్రభావమును, సామర్థ్యమును దొలఁగించి, పరిశీలింపఁగాఁ గొన్ని తాత్త్విక భావములు బయటపడినవి భిన్న దృక్పథములు గలవారు వీనినిఁ దమ భావముల కనుగుణముగా భిన్నతత్త్వములుగాఁ గల్పించిరి బుద్ధునికి వ్యక్తిగతముగాఁ గలిగిన

---

౧ దురదృష్టవశమున బహుసంఖ్యాకులైన జనులు బౌద్ధమతమును స్వీకరించు నాటికిఁ దత్త్వజిజ్ఞాస నశించినది బుద్ధుని మాటలలో విశ్వాసము హెచ్చినది బుద్ధుఁడు తాను జెప్పిన దంతయుఁ జక్కఁగాఁ జెప్పెనాఁడని అశోకుఁడు పలికినాఁడు దివ్యావదాన మందిట్లున్నది గ్రహమండలములతో నాకసము పడిపోవచ్చును భూమి పర్వత శిఖరములతోఁ బైకెగుర వచ్చు సాగరము లింకవచ్చు కాని బుద్ధులెన్నఁడు దోషము పలుకరు

యనుభవమే యాతని తత్త్వమును నిర్ణయించుటకు మన కాధారము. బుద్ధుని ప్రమాణ రహితమైన పద్ధతి, సంప్రదాయ విశ్వాసములను నిశిత విమర్శానిర్మూలనములకు గురిచేసినది. బౌద్ధమత శాఖలయొక్క పరిశీలన పద్ధతి, బుద్ధుని యనుభవమునే పరీక్షించు వివేక పద్ధతియైనది. ఇచ్ఛా పూర్వకముగాఁ గాక, తార్కిక పరిశీలనము ననుసరించి, భిన్న శాఖాస్థాపనావసరము తప్పనిసరి యైనది. బుద్ధుని మరణానంతర మచిర కాలములోనే, విశ్వాసానుష్ఠానములందు భావవైవిధ్య మేర్పడినది. వైశాలియందు జరిగిన సభయందే సిద్ధాంతములను గూర్చిన వాదోప వాదములు చెలరేఁగి, సభనుండి విడిపోయిన వారందరు మహాసంఘమును నడిపి, తిరిగి వారిలో వారికిఁ గలిగిన విభేదములచే నెనిమిది శాఖలుగాఁ జీలిపోయిరి. వైశాలిలో సభ జరిపిన థేరవాదులు క్రీస్తుపూర్వము రెండవశతాబ్దమునందుఁ గొన్ని శాఖలుగా విడిపోయిరి. కాని, వారిలో ముఖ్యశాఖ, సర్వాస్తివాదమును సమర్థించెను. పాళీగ్రంథము లీ భిన్న వాదములను బ్రకటించెను. కథావత్తు గ్రంథ మీ బహుశాఖోపశాఖలను గూర్చి ప్రసంగించినది.౧ క్రీ పూ ప్రథమశతాబ్ద పూర్వ ముదయించిన యీ శాఖావాదములను, హిందూతత్త్వ వేత్తలు స్మరించి యుండలేదు. బౌద్ధశాఖలు ముఖ్యమైనవి నాలుగనియు, నందు రెండు హీనయానము నకును, రెండు మహాయానమునకును జెందినవనియు వారు తలఁచిరి. వైభాషికసౌత్రాంతికములు హీనయానశాఖలు. ఇవి సర్వాస్తివాదమును విశ్వసించి, దేశకాలములయందు స్వయంస్థితిగల ప్రపంచము నిజముగా నున్నదనియు నందు మన స్సితరవస్తువులతోఁ బాటొక స్థానమును గలిగి యున్నదనియు నమ్మును. యోగాచార, మాధ్యమికులు మహాయాన శాఖీయులు. యోగాచార శాఖీయులు విజ్ఞానము స్వయంభువ మనియు, సర్వవస్తువులను సృజించు శక్తి కలదనియుఁ జెప్పుదురు. ఇదియే పరమార్థమును పరమసత్యమును, మహాయాన సూత్రములకు మూలాధారమును గల్పించిన 'అభావ' తత్త్వమును మాధ్యమికులు బోషింతురు. మాధ్యమికులనే సర్వవైనాశికు లనియు నందురు.౨

---

౧ చూడు జె ఆర్ ఏ యస్ ౧౮౯౨ పాళీగ్రంథసమాజపత్రిక ౧౮౦౪–౦౫

౨ ౭ వ శతాబ్దమునకుఁ జెందిన ఇత్సింగు వ్రాసినాఁడు. బోధిసత్త్వులను బూజించి మహాయానసూత్రములఁ బఠించువారు మహాయానమతస్థులనియుఁ గర్హిలొన

బౌద్ధమతముయొక్క భిన్న శాఖాతత్త్వభావములు బీజరూపమునఁ జిరకాలమునుండి యున్నను, కనిష్కుని కాలమున కనంతరమే, వీని సంకలన నిర్మాణములు జరిగినవి హిందూదర్శనములు వీనినే విమర్శించినవి అనఁగా నివి వానికిఁ బూర్వకాలమునకుఁ జెందినవి ఇవి క్రీ పె 2-వ శతాబ్దమునకుఁ జెందినవని చెప్పినచో సత్యమునకు విశేష భేదముండదు, ఇందుఁ గొందరు సుప్రసిద్ధులైన శాస్త్రకారు లింకను నర్వాచీనులై యుండవచ్చును బుద్ధుని మరణానంతరము 3-వ శతాబ్దములో వైభాషికులును, 4-వ శతాబ్దములో సౌత్రాంతికులును ప్రాముఖ్యము గాంచిరి బుద్ధుని మరణానంతరము ఐదువందల సంవత్సరములకు మాధ్యమికులు బయలుదేరిరని ఆర్యదేవుఁడు చెప్పినాఁడు యోగాచార శాఖాస్థాపకుఁడైన 'అసంగుఁడు' క్రీ పె మూఁడవ శతాబ్దమునకుఁ జెందియుండును బౌద్ధతత్త్వ ప్రచార ప్రసిద్ధి క్రీ పె ౫, ౬, ౭ వ శతాబ్దములలో నుత్కృష్టదశ నందినది

౨ వైభాషికులు

హీనయానమునకుఁ జెందిన మతశాఖలు సర్వాస్తివాదమును సమర్థించినవి [1] ఇతరశాఖల భాష విరుద్ధభాష యగుటచే వైభాషికుల కీ నామము వచ్చినది, లేక అభిధర్మభాష్య నామమైన "విభాష" కుఁ

రింపబడువారు హీనయానమతస్థులనియుఁ జెప్పఁబడుదురు మహాయానము రెండురకములు ఒకటి మాధ్యమికము, రెండు యోగాచారము స్థితిగల దంతయు నిజముగా లేనిదనియు మనకు గోచరించు వస్తుప్రపంచము భ్రాంతిమాత్రమనియు మాధ్యమికులు చెప్పుదురు యోగాచారశాఖవారు సర్వము మనఃకల్పితమనియు వస్తువు లన్నియు మనోభావములే యనియుఁ జెప్పుదురు (తర్కభాష [illegible] పుట [illegible])

[1] సర్వాస్తివాదులు లేక హేతువాదులు ముఖ్యమైన వేదగ్రంథములనియు నందు బుద్ధనంతరము మించుమించుగా 300 సంవత్సరములకు కాత్యాయనిపుత్రునిచే రచింపఁబడిన జ్ఞానప్రస్థాన మను గ్రంథమును [illegible] నమ్ముదురు దీనిపై భాష్యము మహావిభాష నామమున నైదువందల యర్హతులచే వసుమిత్రుని నాయకత్వమునఁ గనిష్కుఁడు జరిపిన మహాసభాంతరమున రచింపఁబడెను వసుబంధుని 'అభిధర్మకోశము' నందు దీని సంగ్రహము గలదు యశోమిత్రుఁ డభిధర్మకోశ వ్యాఖ్యను రచించినాఁడు, ఉదానవగ్గ ధమ్మపాద ఏకోత్తరాగమములు సర్వాస్తివాదము ననుసరించినవి బుద్ధ,

జెందినవా రగుటచే వైభాషికులైరి వీరు సూత్రముల ప్రమాణమును బూర్తిగా నిరసించి, అభిధర్మమునే యనుసరింతురు వస్తుస్వభావమును సుస్పష్టముగాఁ దెలుపుట కనుభవమే సాక్షియని వారు చెప్పుదురు వస్తువులతో ప్రత్యక్షసంపర్కము వలన జనించు ప్రత్యక్షజ్ఞానమే యనుభవమని వారిమతము ప్రపంచము దర్శనమున కనుగుణముగా నున్నది బాహ్యప్రపంచము మన కగోచర మనుట యుక్తము కాదని వారి తలంపు ప్రత్యక్షదర్శనము లేనిదే అనుమానమును లేదు దర్శనముల యాధారము లేనిదే మనకు వ్యాప్తియును లభింపదు దర్శింపఁబడిన వస్తుజ్ఞానము లేని యనుమానము స్వభావవిరుద్ధమైనది ౧ అందుచే వస్తువులు రెండు విధములు, దర్శింపఁబడినవి, అనుమానింపఁబడినవి అచ్చటచ్చట కొన్ని వస్తువు లనుమానమునకు గోచరించినను, సామాన్యముగా నవి ప్రత్యక్షమునకే బుజువగును బాహ్య వస్తుప్రపంచమునకు నంతరంగ భావప్రపంచమునకు భేదము చెప్పఁబడెను భావములో వస్తువులు కలిసియుండు పద్ధతివేరు బాహ్యజగత్తులో నవి కలిసియుండు పద్ధతివేరు బాహ్యప్రకృతియు మానసిక ప్రపంచము పరస్పర స్వతంత్రస్థితి గలవని చెప్పు సహజద్వైతవాదులు వైభాషికులు వీరి జ్ఞానసాధన సిద్ధాంత మొక విధమగు ప్రత్యక్షవాదము మనస్సునకు వస్తుజ్ఞాన మున్నది ద్రవ్యాస్తిత్వమును గూర్చిన మన జ్ఞానము మనః కల్పనము కాదు, ద్రవ్యదర్శనములో వస్తువు లున్నవి వస్తుమూల పదార్థము మూడు కాలములందు నిత్యమై యున్నది

నిత్యవస్తు మూలపదార్థములు క్షణికవస్తురూపములుగావు, వాని వెనుకనున్న వస్తుకారణభూతములు పంచభూతములు లేక స్కంధముల యొక్క మూలపదార్థములు శాశ్వతముగా నున్నవని కొందరు సర్వాస్తివాదులు చెప్పుదురు లోపముగల కారణసిద్ధాంతమును వారు విడిచి పెట్టిరి, ఏలనఁ గార్యకారణము లొకే వస్తువుయొక్క రెండు రూపములని వారి యభిప్రాయము మంచునకు నావిరికి జలమే మూలద్రవ్యము

యందు భక్తినుగ్గడించినను, అశ్వఘోషుని బుద్ధచరితము అర్యశూరుని 'జాతకమాల యీ శాఖకుఁ జెందినవే వారిలోవారికి భిన్నభావములున్నను భదంతుఁడు ధర్మత్రాత ఘోషకుఁడు బుద్ధదేవుఁడు సర్వాస్తివాదమును సమర్థించినవారిలో ముఖ్యులు

౧ సకలలోకానుభవ విరోధాచ్చ

బాహ్యరూపములు క్షణికములేకాని, మూలద్రవ్యము నిత్యమైనది కారణ ధర్మమును గూర్చిన భావము నార్యదేవు డిట్లు వివరించినాఁడు, "కారణ మెన్నడు నశింపదు, అది కార్యరూపముగా మారినప్పు డవస్థయే మారినది మృత్తు పాత్రయైనపు డవస్థయే మారినది మృన్నామము పోయి పాత్రనామము వచ్చినదే కాని మృత్తుసమానమే" ౧

మనము చూచు వస్తువులు మనము చూచుట మానినచో నదృశ్యము లగును వానికి విద్యుచ్చపలమైన క్షణికాస్తిత్వమే యున్నది వాని యణువులు వెంటనే విడిపోయి, క్షణములో మరలఁ గలియును వస్తువు లకు నాలు గవస్థలున్నవి, ఉత్పత్తి, స్థితి, శిథిలత, మరణము కాని మన దర్శనము వాని యస్తిత్వమునకుఁ గారణము గాదు మనము చూచుట మానుటతో నవి యదృశ్యములైనను, వానిస్థితి మన చూపుపై నాధారపడి యుండలేదు మన స్సంబంధరహితమైన వస్తువుల మూలపదార్థము నిత్య మైనదని వైభాషికులును, సౌత్రాంతికులు కూడ నంగీకరింతురు వస్తు

---

౧ (పు.-7 30) [illegible]

మూలపదార్థములకు వస్తువులకుఁ గల సంబంధ మెట్టిదో స్పష్టముగాఁ జెప్పఁబడలేదు వస్తుమూలద్రవ్యస్వరూపస్వభావములును స్పష్టముగా నిర్వచింపఁ బడలేదు ఈ మూలపదార్థములు క్షణికములేయని కొన్ని తావుల వచింపఁబడెను అవి భావమాత్ర కల్పనములే యనియుఁదలఁపఁ బడినవి ౧ పుద్గలమను నాత్మపదార్థము మన వ్యవహారజీవితము గాక వే రేమియును లేదు మానసిక క్షణికదశాపరంపరలనే యేకత్వము గల వ్యక్తిత్వముగా భ్రాంతిమతులు తలఁచుచున్నారు ప్రకృతిభావములపై నాధారపడిన యీ సిద్ధాంతము కేవల ప్రత్యక్షప్రమాణము ననుసరించిన నాస్తికవాదమే, మనము చూచునవి క్షణికదృశ్యములే యను భావము దృష్టిలో నుంచుకొని వాని వెనుక నున్న మూల పదార్థము లూహింపఁబడినవే కాని, దర్శింపఁబడినవి కావని సౌత్రాంతిపు లంగీకరించిరి

వ్యవహారప్రపంచము సత్య మని వైభాషికులు సౌత్రాంతికులు నంగీకరించిరి వస్తువులు బాహ్యాభ్యంతరములుగా రెండు తెఱఁగుల నున్న వనిరి బాహ్యవస్తువులు భౌతికములు, అభ్యంతరవస్తువులు చిత్తజములు ౨

భూత చతుష్టయమే కాని యైదవది లేదు, కాఠిన్యగుణముగల భూమి, చల్లనైన జలము, వేడిమిగల యగ్ని, చలనశీలముగల వాయువు పంచమమైన యాకాశభూత మంగీకరింపఁ బడలేదు పరమాణుసంయోగ

---

౧ చూడు—పాళీగ్రంథసమాజ పత్రిక ౧౯౧౩-౧౯౧౪ పుట ౧౩౩

౨ వసుబంధుని అభిధర్మకోశములో వర్ణింపఁబడిన విషయావిషయ విభాగములను బరిశీలింతము విషయావిభాగము సులభము పంచస్కంధములు ద్వాదశాయతనములు, అష్టాదశధాతువులు విషయవిభాగము రెండువిధములు అసంస్కృతధర్మములు, సంస్కృత ధర్మములు వస్తువులవలన జనించవి అసంస్కృతధర్మములు స్వయంస్థితిగలవి, ఉత్పత్తి వృద్ధి నాశనములుగల మార్పుల కతీతములైనవి, మూడురకములు—(౧)ప్రతిసంఖ్యా నిరోధము (౨)అప్రతి సంఖ్యానిరోధము(౩)ఆకాశము సంస్కృతధర్మములు నాలుగు రకములు (౧ ఏకాదశరూపధర్మములు (౨)ఒక చిత్తధర్మము (౩) ౪౬ చైత్తధర్మములు (౪)పదునాలుగు చిత్తవిప్రయుక్తధర్మములు ధర్మమనగా నానేక వస్తువులు న్యాయ్యము విధి విశ్వాసము మతము ప్రపంచవిషయములు వస్తువులు రాజ్యాము మున్నగునవి స్థితిగల యే పదార్థమునకైనను ధర్మశబ్దము వర్తించును చూడు సోజెన్ బౌద్ధమతతత్త్వములు

ములచే నేర్పడినవే బాహ్యవస్తురూపములు అణుసిద్ధాంతమును వైభాషికులు, సౌత్రాంతికులు నంగీకరించిరి వస్తువు లన్నియు నణుకల్పితములు, అణువు షణ్ముఖములు గలదనియుఁగాని దానిలో నున్న యావరణ మొకటే యనియు వైభాషికులవాదము మనము శిరోజసముదాయమునే చూడఁగలము కాని, యేకశిరోజమును జూడఁజాలనట్లే, మన మణుసముదాయమును జూడఁగలము కాని, యేకాణువును దర్శింపలేము ౧

అణు వనఁగా సూక్ష్మతమమైన రూపాంశమని వసుబంధువు నిర్వచనము ౨ అణువు నొకచో నుంచుటకాని, త్రొక్కుటకాని, పట్టుకొనుటకాని, యాకర్షించుటకాని సాధ్యముకాదు అది దీర్ఘముకాదు, హ్రస్వముకాదు, చక్రముకాదు, చతురస్రముగాదు, వక్రముగా దవక్రముగాదు, ఉన్నతముగాదు, నిమ్నముగాదు అది అవిభాజ్యము, నదృశ్యము నశ్రుతము, ననాస్వాద్యము, నరూపమునైనది ౩ అణువు లొకదానిలో నొకటి ప్రవేశింపలేదు అణుద్వయాణుత్రయములను వైభాషిక సౌత్రాంతికు లంగీకరింపరు కాని యవి యనేక సంఖ్యలలోఁ గలియవచ్చును ఇంద్రియముల నాకర్షించు భౌతికపదార్థములు రూపము యొక్క లక్షణచతుష్టయమైన, వర్ణ గంధ రుచి స్పర్శల సముచ్చయములే ఈ లక్షణ చతుష్టయము గలిగిన దొక పరమాణువు ఇది విభజింపఁబడదు పరమాణు సముదాయమే మనకు గోచరించును అణువు పరమాణు సంపుటి యగుటచే దర్శనీయము సర్వభూతములలోని యణువులు పృథివ్యప్తేజోవాయు లక్షణములు గల సమానరూపములే వస్తువు లన్నిటియందు భూతచతుష్టయ లక్షణము లున్నను, గొన్నిటిలోని యణువులు తమ శక్తి నావిష్కరించును కొన్ని యనావిష్కృతములై యుండును కఠినలోహమందు భూపదార్థము, ప్రవాహమందు జలపదార్థము, జ్వాలయం దగ్నిపదార్థము, ప్రధానముగా గోచరించును

---

౧ అణువు పరమార్థమనియు నింద్రియగోచరము కాదనియు న్యాయ సూత్రములు చెప్పును న్యాయసూత్రములు ౨ ఆ ౧ ౩౬, ౪ ౨-౧౪

౨ రూపముయొక్క సూక్ష్మతమాంశము పరమాణువు అది అభేద్యము అగ్రాహ్యము, తొలఁగింపరానిది

౩ అభిధర్మమహా విభాష

సర్వాస్తివాదులు ప్రపంచద్వయము నంగీకరింతురు భాజనలోక మనఁగా వస్తువులతో నిండియున్నది సత్త్వలోక మనగా జీవములతో నిండినది మొదటిది రెండవదాని కుపకరించును మనస్సునకు జడపదార్థమునకును సంబంధములేని "ప్రాప్తి", "అప్రాప్తి"వంటి చిత్తవిప్రయుక్త ధర్మము లున్నవి ఇవి స్థితి గలవి కావు కాని మనస్సునకుఁగాని, జడపదార్థము లకుఁగాని సంబంధము గలిగి నప్పు డివి స్థితినిఁగాంచును

అసముచ్ఛయాత్మక భూతములు మూఁడున్నవి భేదరహితము న నంతము నైన దాకాశము అది నిత్యమై సర్వవ్యాప్తమైన నిజస్థితిగల పదార్థము ౧ ఆకాశము రూపము లేనిది వస్తువుకాదు, కాని దాని కస్తిత్వ మున్నది ధర్మ దర్శనాభావమే అప్రతిసంఖ్యా నిరోధము ఇది జ్ఞానముచే జనించినది కాదు ప్రత్యయము లేక అవస్థాశూన్యతచే నిది కలిగినది ౨ ఒకే వస్తువుపై నేకాగ్రతచే నితరభావములన్నియు నణఁగి పోవును ప్రతి సంఖ్యా నిరోధ మతీంద్రియ జ్ఞానముచే లభించునది ఇదియే సర్వాస్తివాదుల పరమలక్ష్యము ఈ శాఖయొక్క నిర్వాణ మనగా స్కంధోపాధి పరిమితమైన యవస్థగాని, తద్విరుద్ధముగాని కాదు వీరి యసంస్కృత ధర్మత్రయమును శంకరుఁడు ఖండించినాఁడు అవి అవస్తువులనియు, నభావమాత్రములనియు, నిరుపాఖ్యము ౩ లనియు నాతఁడు చెప్పినాఁడు కాని యివి అనిర్వచనీయములైనను, నసత్య ములు కావు

మనకు నిజమగు జ్ఞానసాధనములు రెండే యున్నవి దర్శనసమాలో చనములు కల్పనారహిత మైనది గావున దర్శనము లేక గ్రహణము మనకు సత్యము నిచ్చును కాని దర్శనము మన కస్పష్టరూపముల నిచ్చును ఆలోచనములేక అధ్యవసాయము స్పష్ట మైనదైనను, మనకు జ్ఞానము నీయదు ఏలన నది కేవల భావాత్మకము దర్శనము మిథ్యకాదు కాని, స్పష్టమైనది కాదు భావము స్పష్ట మైనదేకాని మిథ్యారూపము కేవల భావశూన్యముగా దర్శింపఁబడు వస్తువు లేదు జ్ఞానవస్తువుల యొక్క

---

౧ న్యాయసూత్రము నీ భావమునే కలిగియున్నది

౨ వసుబంధువు

౩ వేదాంతసూత్రభాష్యము ౨ అ ౨ ౨౨-౨౪

దర్శనాత్మక, భావాత్మక రూపముల నిర్ణయించుట కష్టము ఈ వైభాషిక సిద్ధాంతము నిర్దుష్ట మైనది కాదు ఏలన, దర్శన మస్పష్టమైన దైనచో వస్తువుల నిజస్వరూప జ్ఞానము నది మనకిచ్చినదని యెట్లు నిశ్చయింపఁ గలము? దర్శనము వలన నేదో వస్తుజాల మున్నదని మనము గ్రహింప వచ్చును కాని వస్తుస్వరూపమును నిస్సంశయముగా నిర్ణయించుట కనుమాన మవసరము

దర్శించునది విజ్ఞానము ఇది చిత్తాధారము, నిత్యము నైనది స్మృతి, చిత్తధర్మము ఇంద్రియ విషయములు రూపాత్మకములైన రుచి గంధ శబ్ద స్పర్శములు వీని కనుగుణముగాఁ బంచేంద్రియములు నున్నవి ఇంద్రియములు బాహ్యవస్తువులను జూచి, చిత్తమును మేల్కొల్పి, విజ్ఞానము నుద్రేకింపఁజేయును బాహ్యవస్తువులను గ్రహించు నీ యింద్రియములు స్వభావముచే భౌతికములు ప్రతిదానికిఁ బ్రధానము నంగభూతము నగు రెండు భాగములు గలవు పంచేంద్రియముల ననుసరించి యైదును, నంతరింద్రియమైన మనస్సు ననుసరించి యొకటియు నారు విధములైన విచక్షణ మున్నదని చెప్పఁబడెను షష్ఠేంద్రియమైన మనస్సువలనఁ బ్రత్యేకవర్ణములను మనము తెలిసికొనుటే కాక, వర్ణస్వరూపమును లేక శబ్దస్వరూపమును మనము తెలిసికొందుము చిత్తము విజ్ఞానము నొకటియని వసుబంధువు నభిప్రాయము ౧ చిత్తవిజ్ఞానముల కంటె వేరైన ఆత్మలేదు

ఈ మతశాఖ ననుసరించి, బుద్ధుఁడొక సామాన్య మానవుఁడు తన బుద్ధత్వముచే సవికల్పక నిర్వాణము నార్జించి, మరణముచే మహానిర్వాణమును బొంది, బుద్ధుఁడు నశించి పోయినాఁడు, బుద్ధునిలోఁగల దైవాంశ యేమనఁగా నాతఁడితరుల సహాయసంపత్తి లేకుండ సత్యము యొక్క అనుభవజ్ఞానము నార్జింపఁగలిగినాఁడు

---

౧ మనస్సు (చేతతి) పరిశీలించును గానఁ జిత్తమనియు, (మనుతే) ఆలోచించును గాన మనస్సనియు, (విజానాతే) తెలిసికొనునుగావున విజ్ఞాన మనియుఁ జెప్పఁబడెను అభిధర్మకోశము ౨

౩ సౌత్రాంతికులు

హీనయానము యొక్క రెండవ శాఖకుఁజెందిన వారు సౌత్రాంతికులు ౧ మన స్సంబంధములేని బాహ్యప్రపంచ మున్నదని సౌత్రాంత్రిక వాదము కాని దానిని మనము ప్రత్యక్షముగా దర్శింపలేము వస్తువు లను గూర్చి మనకుఁగలిగిన మానసిక వేదనలచే వాని యునికిని మనము గ్రహించుచున్నారము వస్తువులు లేని వస్తుదర్శనముండదు కావున నవి యుండితీర వలెను ౨

మాధవాచార్యుఁడు తన సర్వదర్శనసంగ్రహములో బాహ్యప్రపంచాస్తిత్వము ననుమానించు సౌత్రాంతికుల వాదములను వివరించి నాడు "వస్తుజ్ఞానమునకు వస్తువుయొక్క యునికి నిజమై యుండ వలెను ఏలన దానికి రెండు రూపము లున్నవి, వస్తుస్థితి కేవల జ్ఞాన రూపమే యైనచో నట్లే గోచరింపవలెను కాని బాహ్య వస్తురూపముగా గోచరింపరాదు" ఆధునిక తర్కమున కిది బాహ్యవస్తువునకు నిజ వస్తువునకు భేదము తెలియని యజ్ఞానమని తోఁచ వచ్చును అంతరంగ మందలి భావమే, నిజముగా బాహ్యమున వస్తువున్నట్లు భ్రాంతిని గలిగించు చున్నచో సౌత్రాంతికులు దాని కిట్లు సమాధానము చెప్పుదురు, "ఇది సమర్థింపఁదగినది కాదు, నిజముగా బాహ్యవస్తువులు లేని యెడల మూలమే లేని భావ ముదయించుటే అసంభవము వసుమిత్రుఁడను నతఁడొకఁడు వంధ్యాపుత్రునివలెఁ గన్పట్టుచున్నాఁ డనుట వంటిదే

---

౧ సౌత్రాంతిక పదార్థ వ్యుత్పత్తినిగూర్చి మాధవుఁడిట్లనెను కొందరు శిష్యులు పూజ్యుఁడగు బుద్ధుని తన సూత్రాంతము అనగాఁ దా యుపదేశముయొక్క పరమార్థ మేమని యడుగఁగాఁ జెప్పినది వినినవారు సౌత్రాంతికులు (యస్ డి యస్ పుట ౧౬౭) బుద్ధుని ప్రసంగములు గలిగిన సుత్త పిటకమును నమ్మి, యితరపిటకములను విసర్జించువారు సౌత్రాంతికులు కావచ్చును వీరికి సూత్రములే ప్రమాణములు బుద్ధుని వాక్యములు తప్ప నే యితర ప్రమాణములను నమ్మనివా రొక శాఖయు, నితరముల నంగీకరించువా రింకొక శాఖయును రెండు శాఖలుగ నున్నారు నాగార్జునుని సమకాలికుఁడైన కుమారలబ్ధుఁ డీ శాఖాస్థాపకుఁడు తర్కపండితుఁడగు ధర్మోత్తరుఁడు వసుబంధు నభిధర్మకోశభాష్యకారుఁడగు యశోమిత్రుఁడు నీ శాఖావాదులు

౨ లాకే వ్యాసము, ౪ ౮ ౪ ౩

యగును ” ౧ కొన్ని లక్షణములచే వస్తువుయొక్క నిజస్థితిని మనము గ్రహింపఁగలము పుష్టికరమైన చూపునుబట్టి మనుజునికి సముచిత పోషణ మున్నదనియు, భాష ననుసరించి జాతిని, ముఖవైఖరిని బట్టి హృదయ భావమును గ్రహించినట్లే ౨ మఱియు విజ్ఞానరూప మందరలో నొకటే రూపము గలిగి యున్నది అదియే పరమ ప్రమాణ మైనచో లోక మంతయు నొకటే యై యుండవలెను కాని మన మొక మారు నైల్యమును, వేఱొకమారు కుంకుమరంగును జూచుచున్నాము ఈ భేదము, భేదముగల వస్తువుల యునికిచే జనించి యుండవలెను విజ్ఞాన వైవిధ్యమే, బాహ్య వస్త్వస్తిత్వమును ఋజువు చేయుచున్నది. మఱియు, “ ఒక వస్తువున్నప్పుడే, కన్పట్టు కొన్ని వస్తువులు, కొన్ని వేళల నా వస్తువు కాక వేఱొక వస్తువుపై నాధారపడి యుండవచ్చును ” విజ్ఞానము భిన్నకాలములలో భిన్నవర్ణములను దర్శింపవచ్చును “అది అహంకారమునకు సంబంధించిన కర్తృవిజ్ఞానమే లేక ఆలయ విజ్ఞానమే కావచ్చును వివిధవర్ణములుగాఁ జూపట్టునది వస్తువిజ్ఞానము లేక ప్రవృత్తి విజ్ఞానము ” ఈ బాహ్య ప్రపంచము మన సంకల్పము ననుసరించి గోచరించునది కాదు అప్రయత్న పూర్వకములైన యింద్రియ దర్శనముల కర్థము చెప్పవలె నన్నచో, శబ్దస్పర్శరూపరస గంధాదులను, సుఖదుఃఖాదులను గలుఁగఁజేయు బాహ్యప్రపంచ మొకటి యుండక తప్పదు అందుచే విజ్ఞానమునకుఁ బ్రపంచము బాహ్యమై యున్నది. మన కనుమానముచే నది యున్నదను విశ్వాసము కలుగు చున్నది కాని బాహ్య ప్రపంచాస్తిత్వము సంశయ విఘాతమున కతీతమైన యాథార్థ్యమును గలిగి యున్నదా యని ప్రశ్న యుదయించును డేకార్టే చెప్పినట్లు, “వస్తువులు నిజముగా లేకున్నను, నున్నవను భావ మును మన మనస్సునకుఁ దోపించున దేదైన ఘాతము లేదు గదా!” మన విజ్ఞానమునకు గోచరించు వస్తువుల నిజముగా మన భావములే యని చెప్పు యోగాచారుల సిద్ధాంతమును సమీపించితిమి ఎట్టి ఘాత ప్రభావమును మనలను మోసగించుటలేదు వ్యక్తి యొక్కయు విజ్ఞానము యొక్కయు నేకత్వమును మనము విడఁదీసి నపుడు, అహం

---

౧ పుట ౨౩ ౨ పుట ౨౫

కార విజ్ఞానమును, ప్రపంచవిజ్ఞానము నుండి వేరుపరచి నపుడు, రెండును
నశించును మాధ్యమిక సిద్ధాంత మాత్మానాత్మద్వయమును నిరసించి
తదతీతమైన యేకత్వమునకుఁ దోడ్కొని పోవును

బాహ్యవస్తువులు లేనిదే వాని దర్శనజ్ఞానమును లభింపజాలదని
సౌత్రాంతికులు చెప్పి, యీబాహ్యవస్తువులు క్షణికములని నిర్ణయించిరి ౧
మన విజ్ఞానరూపమును నిర్ణయించు బాహ్యవస్తువులు క్షణికములైనచో
నవి నిత్యవస్తువులను భ్రాంతి యెట్లుదయించుచున్నది? "వస్తురూపము
లొకదానివెంబడి నొకటి మనస్సులోఁ బ్రవేశించు చున్నవి వాని వేగ
ప్రదర్శనములచే నొకేకాలమందవి గోచరించుచున్నట్లు భ్రాంతి జనించు
చున్నది అష్టదళ పద్మములోని యెనిమిది దళముల గుండ నొక
బాణము పోవునట్లును, అలాతచక్ర భ్రాంతి వలెను వస్తువులు గోచరించు
చున్నవి" సౌత్రాంతికులు ద్వైతము నూహించువారే కాని స్థిరనిర్ణ
యమును జేయువారు కారు ప్రపంచము ప్రత్యక్షానుభవ సిద్ధమని
వా రంగీకరింపరు కాని మనకు భావదర్శనముల నిచ్చుచున్నది
కావున జగత్తు సత్యమని యనుమానింతురు విజ్ఞానరూపదర్శనముచే
వస్తువులు తెలియుచున్నవి మానసిక లక్షణము ననుసరించి చూచినచో
వైభాషికులవాద మెక్కువ సమంజసముగా నున్నది మనము దర్శించు
నపుడు, మనకు భావమే గోచరించునని సౌత్రాంతికుఁడు చెప్పును, ఒక
వృక్షమును మనము చూచినపుడు మనకు వృక్షమే గోచరించుచున్నది
కాని వృక్షభావమే కాదని చెప్పు వైభాషికుల వాదము మనస్తత్త్వ వివ
రముల నెఱుగని యసంస్కృతబుద్ధికి సమంజసముగానే తోఁచును
మనస్తత్త్వ విషయ పరిశీలనమును గొనివచ్చి, సామాన్య మనవుని
దర్శనములోఁ జొప్పించి వాదించుట మనస్తత్త్వశాస్త్రదోషములలో
నొకటి యగును ఒక వ్యక్తి చెట్టును జూచుచున్నాఁడు, తాను వృక్షము
కాదు అతఁడు చూచునది చెట్టు కాదు, వృక్షమును నొక భావమునే
యాతఁడు చూచి, బాహ్యజగత్తులో నది యుండియుండవలె నని యను
మానించుచున్నాఁడని చెప్పుట స్పష్టమైన విషయమును తలక్రిందొన
ర్చుటే యగును దర్శనములు విజ్ఞానముయొక్క క్రియ యనియు,

౧ యస్ యున్ యస్ యస్ ౩౮ ౩ ౧౭

నిజముగానున్న బాహ్యప్రపంచవస్తువునకు విజ్ఞానమునకు నట్టి సంబంధ మున్న దనియుఁచెప్పు వైభాషిక సిద్ధాంతము నాధునిక మనస్తత్త్వశాస్త్ర మంగీకరించుచున్నది

ధర్మకీర్తి న్యాయబిందు గ్రంథమునకు ధర్మోత్తరుఁడు వ్రాసిన న్యాయబిందుటీక యను దానిలో మానవునకుఁ గల సర్వవాంఛలు సమ్యక్ జ్ఞానమువలననే సిద్ధించునని చెప్పియున్నాఁడు ఒక నిర్ణయము నిజవస్తువుల కనుగుణమైన దగుచో సత్యమైనది, సత్య మనఁగాఁ గార్యసిద్ధి చేకూరుటే జ్ఞాన మంతయుఁ బ్రయోజనాత్మకము ఒక వస్తుభావమును దర్శించుటతో నారంభించి తద్వస్తు విషయమై జనించిన కాంక్ష సిద్ధించు టతోఁ బూర్తియగును మన వాంచాసిద్ధి నిచ్చుటలోఁ బ్రత్యక్షానుమాన ములు రెండు నుపయోగించును గావున, రెండును సక్రమ జ్ఞానసాధ నములే దర్శనము ప్రత్యక్షజ్ఞానము నిచ్చును అనుమానము మానసిక భావముచేఁ బరోక్షజ్ఞానము నిచ్చును స్వప్నములు మున్నగు మిథ్యా దర్శనములు దోషజ్ఞానమునఁ జేరును

బాహ్యప్రపంచము సత్యమని నిర్ణయించి, సౌత్రాంతికుఁడు జ్ఞాన సాధన విధానమును వివరించినాఁడు నాలుగు విషయములపై నాధార పడి జ్ఞాన ముదయించును ౧ ఆలంబనము ౨ సమనంతరము లేక భావాంతర సూచనములు, ౩ సహకారి ౪ అధిపతిరూపము "నైల్యము మున్నగు నాలంబనమువలనఁ జిత్తము నందు నీలవర్ణముగల వస్తు రూపము లుదయించును దానినే జ్ఞాన మందురు సమనంతరము వలనఁ బూర్వజ్ఞానము స్మరణకు వచ్చును ఒక ప్రత్యేక వస్తుజ్ఞానము మనకుఁ గలుగుటకుఁ గారణములు, తేజస్పందనము, నొక యింద్రియము ప్రధానముగా బ్రవృత్తియిం దుండుటయు నైయున్నది" ౧ తన న్యాయబిందు గ్రంథమునందు ధర్మకీర్తి మనఃకల్పనా సంబంధ మేమియు లేని వస్తుగోచరత్వమే దర్శనమని రచించినాఁడు అనఁగా నది నిర్వికల్పజ్ఞానము, ఏలన సంకల్పజ్ఞానమునందు మానసిక భావ

---

౧ యస్ డి యస్ పుట ౩౦

కల్పనావ్యాపార మున్నది బాహ్యకారణ సంబంధముల నింద్రియములు తెలియఁబఱచు ననియు, నామసంబంధములు మనఃకల్పితము లనియు ధర్మకీర్తి నుడివినాఁడు మనఃకల్పనములతో నెట్టి సంబంధమును లేని, స్వచ్ఛమైన దర్శనము వస్తుస్వస్వరూపమును గోచరింపఁజేయును కాని మన యనుభవములోని వస్తుదర్శనములందు, స్వచ్ఛదర్శన మెంత యున్నదో, మనోవ్యాపార మెంతయున్నదో నిర్ణయించుట కష్టమైన పని

ఎట్టి భేదమును లేకుండ వైభాషికులవలెనే సౌత్రాంతికులును అణు సిద్ధాంతము నంగీకరించినారు ఆకాశ మనఁగాఁ బరమాణువే యనియు, రెంటికి భేదము లేదనియు రెండును మనఃకల్పనములేయనియు సౌత్రాంతికుని భావము ౧

వైభాషకులకు మాధ్యమికులకు వ్యతిరేకముగా సౌత్రాంతికులు మనస్సు తన్నుఁగూర్చి తానాలోచింపఁగలదనియు నందుచే మన మాత్మావలోకన శక్తిని గలిగియున్నామనియు సమర్థించిరి ౨ వేలి వ్రేలు తన యగ్రమును దానే స్పృశింపఁజాలదు కాని దీపము తన్ను నితరములనుగూడ కాంతిమంత మొనర్చుచున్నది ౩ ఈ సిద్ధాంతము వ్యవహార ప్రపంచమున కనుగుణముగా నున్నది

సౌత్రాంతికుఁడైన యశోమిత్రుఁడు, వసుబంధు రచితమైన అభి ధర్మకోశ భాష్యకారుఁడు, దైవాస్తిత్వమును గూర్చి యిట్లు వాదించి నాఁడు ఈశ్వరుఁడుగాని పురుషుఁడుగాని, ప్రధానముకాని జీవులను సృజింపలేదు మహాదేవుఁడైనను వాయుదేవుఁడైనను, మఱెవ్వఁడైనను ప్రకృతియైనను, పురుషుఁడైనను, సృష్టి కేకకారణుఁడై నచో, నాతఁడు ప్రథమకారణమైన కారణమున సృష్టియంతయు నొకే కాలమున నొక్క మారుగా జరిగి యుండవలెను ఏలనఁ గార్యములేని కారణ ముండఁ జాలదని మన మంగీకరించి తీరవలెను కాని జీవు లొక్కసారిగా నుద యించి యుండలేదు కొన్నిటితరువాతఁ గొన్ని క్రమముగా జనించుటే కాక, కొన్ని పిండజములు, కొన్ని యుద్భిజ్జములు ననేకరీతులుగాఁ

౧ యస్. యన్ యన్ యస్ ౩అ, ౩౫

౨ స్వసంవిత్తి, ౩ బోధిచర్యావతారము, ౬అ, ౧౫

బుట్టినవి అందుచే సృష్టికిఁ గారణపరంపర యున్నదనియు దేవుఁ డొక్కఁడే కారణము కాదనియు స్పష్టమగుచున్నది కాని కారణ నానాత్వమునకు హేతువు దేవుని సంకల్పమే యను నాక్షేపణము గలదు "ఇప్పు డొక జీవి, యీ లక్షణములు గలిగి, యీ విధమునఁ బుట్టుఁగాక, ఇంకొక లక్షణముగల జీవవర్గ మింకొక విధముగా జనించుఁగాక" యని దేవుఁడు సంకల్పించుచున్నాఁడు సృష్టికార్యక్రమ మీ విధముగా జరుగుచున్నదని గ్రహించి దేవుఁడే సర్వసృష్టికి నేకైక కారకుఁడని గ్రహింపవలెనని చెప్పుదురు దీని కిట్లు మేము సమాధాన మిచ్చుచున్నాము దేవునికి భిన్నసంకల్పము లున్నచో భిన్న కారణములున్నవని యంగీకరించుటే యగును దీనివలన దేవుఁడు ప్రథమకారణ మని మనము చెప్పుకొన్న మొదటి సిద్ధాంతము నిరసింపఁబడుచున్నది దేవుఁ డొక్కఁడు, భాగములు లేనివాఁడు నగుటచే, భిన్నకాలములయందు భిన్న కారణములచే సృష్టిని గల్పించుట కవసరములైన భిన్నసంకల్పములు గలవాఁడని చెప్పుటయును సమంజసముగా లేదు శాక్యముని పుత్ర సంతతివారు, సృష్టి అనాది యని నమ్ముచున్నారు ౧

---

౧ మొదట సర్వాస్తివాదశాఖకుఁ జెందియుఁ దరువాత నసంగుఁడు యోగాచార సిద్ధాంతము నుపదేశించెను యోగాచార భూమిశాస్త్రమునందును, స్మృతిచిహ్నముగా ననేక ఛందస్సులలో రచించిన గీతములుగల మహాయానసూత్రాలంకార గ్రంథమునందును, దానిపైఁ దానే రచించిన భాష్యమునందును తన సిద్ధాంతము నతఁడు వివరించెను నాల్గవ శతాబ్దాంతమున వసుబంధుఁడు జీవించినట్లు చెప్పుదురు తకాకుసు, డాకోటి, యాటిఁ డైదవ శతాబ్దాంతము వాఁడనిరి కాదు మూఁడవశతాబ్దమువాఁడని కొందరనిరి యువాన్ చాంగు మిత్రుఁడు, కనూజిరాజ్యాధీశుఁడు శ్రీహర్షున కాచార్యుఁడునైన గుణప్రభుఁడు వసుబంధుని శిష్యుఁడు వసుబంధుఁడు మహావిద్వాంసుఁడు, విపరీతవాదియు నని ప్రసిద్ధి గలదు హీనయాన గ్రంథమైన అభిధర్మకోశము నాతఁడు రచించెను తరువాత నాతఁడు సోదరుఁడైన అసంగునిచే మహాయానమతశాఖకు మారినాఁడు మహాయాన గ్రంథములకుఁ బెక్కింటికి భాష్యములు వ్రాసినాఁడు అశ్వఘోషుఁడుకూడ యోగాచార శాఖీయుఁడే అతని ముఖ్యగ్రంథము మహాయానశ్రద్ధోత్పాదము కానిదీని కితఁడు కర్తయగునా యను సంశయము లున్నవి క్రీ పె ప్రథమశతాబ్దమునఁ దూర్పుదేశమునసుండిన బ్రాహ్మణుఁ డీతఁడు సుప్రసిద్ధ కుషాణచక్రవర్తియైన కనిష్కుని కీతఁడు మంత్రిగానుండెను కనిష్కునికాలము నిర్ధారణము కాలేదు అశ్వఘోషుఁడు బుద్ధచరితమును రచించెను బుద్ధుఁడు లంకాధిపతియైన రావణుని దర్శించి యాతఁ డడిగిన ప్రశ్నములకు యోగాచార సిద్ధాంతము ననుసరించి సమాధానము లిచ్చెనని లంకావతారసూత్రగ్రంథము వర్ణించినది

౪ యోగాచారులు

ఆర్య సంగుఁడు లేక అసంగుఁడును దిఙ్నాగుని కాచార్యుఁడును, నసంగుని కనిష్ఠసోదరుఁడు నగు వసుబంధుఁడును యోగాచారుల విజ్ఞాన వాదమునకు మూలపురుషులు ౧

బుద్ధులైన వారియందు బోధిరూపమున దర్శింపఁబడిన పరమ సత్యము యోగాభ్యాసమునఁగాని లభింపదని చెప్పును గాన నీ శాఖ, యోగాచార శాఖయని పేరొందినది యోగాచార మను నామము తత్త్వానుష్ఠానమును జెప్పును విజ్ఞానవాదము దాని తత్త్వలక్షణముల నుపదేశించును జీవమును గూర్చియు, బాహ్యవస్తువులను గూర్చియునే కాకుండ, ధర్మములను గూర్చి కూడ సవిమర్శక పరిశీలనాపద్ధతి నుపయోగించి విజ్ఞాన సంబంధమే పరమ సత్య మను సిద్ధాంతము నీ శాఖ సమర్థించినది

సౌత్రాంతికుల దర్శనసిద్ధాంతము నుండి యోగాచారుల విజ్ఞాన వాదము సహజముగా నుద్భవించినది మన జ్ఞానమున కాలంబన సామగ్రి, క్రమరీతిలేని పద్ధతిలో మనకు బాహ్య జగద్వస్తువులనుండి వచ్చినదే యని సౌత్రాంతికులు చెప్పిరి ఈ బాహ్యవస్తువులేవో మనకుఁ దెలియదు మన జ్ఞానమునకు విషయములు మనోభావములైనచో, నాలోచించు ద్రష్టకు బాహ్యములైన వస్తువుల ప్రతిబింబములే మనకు

ఇది యోగాచారశాఖకు ముఖ్యగ్రంథమేకాని యిందు మాధ్యమికశాఖా భావములుగూడ నున్నవి అభిసమయాలంకారాలోకము బోధిసత్త్వభూమియు నీ శాఖాగ్రంథములే ఈ శాఖకుఁజెందిన సుప్రసిద్ధపురుషు లందుఁడు దిఙ్నాగుఁడు ధర్మపాలుఁడు శీలభద్రుఁడు నలందా విశ్వవిద్యాలయాచార్యుఁడు యువాన్‌చ్వాంగునకు బౌద్ధతత్త్వము నుపదేశించిన వాఁడును న్యాయబిందు, సుభాషితసంగ్రహమునకు ప్రమాణసముచ్చయమునకుఁ గర్తయైన దిఙ్నాగుఁడు దక్షిణ భారతీయతత్త్వవేత్తయునసంగునికో వసుబంధునికో శిష్యుఁడును, (క్రీ. శ. ౪౫౦-౫౦౦) ప్రాంతమునకుఁజెందినవాఁడు నైయున్నాఁడు మేఘదూతలో నీతనిని కాళిదాసు స్మరించినమాట నిజమైనచో కాళిదాస సమకాలికుఁడు "అద్రేః శృంగం హరతి దిఙ్నాగానాంపథి పరిహరన్ స్థూలహస్తావలేపాన్ యగ్గిరుఁడు దిఙ్నాగుఁడాంధ్రుఁడని చెప్పెను చూడు వాందూతర్కము పుట 83

౧ కీర్, వర్క్స్ పుట ౨౮౭

లభించిన కారణమున బాహ్యవస్తువుల స్వస్వరూపము మనకుఁ దెలియుట సుసాధ్యము కాదు మనకుఁ దెలిసిన వస్తువులు నిజవస్తువుల ప్రతిబింబములే మనము వస్తుసంబంధము లేని భావములతో నారంభించి, వానికి వస్తుసంబంధము నా వెనుక కల్పించినచో నవి మనకు నిజమని యెట్లు నిర్ణయింప నగును? బాహ్యజగదస్తిత్వము మిథ్యామాత్రమే ఒక వేళ నిజమైనచో దానిని మన మెన్నఁ డెఱుఁగఁ జాలము మనము తెర మఱుఁగులకుఁబోయి, మన భావముల నుదయింపఁజేసిన కారణముల నెఱుఁగఁ జాలము "మన యింద్రియములు, మనకుఁ గొన్ని భావము లున్నవని తప్ప, వేఱుగా సాక్ష్య మీయవు మన మాధారములేని నిర్ణయములను జేసి కొన్నచో మన మాత్మవంచకుల మగుదుము"[౧] మనకు భావము లున్నవనియుఁ దన్మూలమున వస్తువుల ననుమానించుచున్నామనియు సౌత్రాంతికుఁడు చెప్పునపుడు, బాహ్యవస్తువు లున్నచో మనము వాని నెఱుగఁజాల మనియు, నవి లేకున్నచో నున్నవని తలచుటకు నవకాశ మున్నదనియు స్పష్ట మగుచున్నది[౧] మన భావముల కొక కారణ ముండు టవసరమైనచో నా కారణము బాహ్యప్రపంచమే కా నక్కరలేదు మన కప్రయత్నముగా సంభవించు భావముల విషయములో నైనను, వాని కేదో యొక కారణ ముండవచ్చునని మాత్రమే చెప్పఁగలము ద్రవ్యద్వయ సిద్ధాంతముతో నారంభించిన కారణమున, తన దర్శన సిద్ధాంతము యొక్క ఫలితములను సౌత్రాంతికుఁ డూహింప లేదు

యోగాచారుని పని బర్లేక్ పనియే సౌత్రాంతికుఁ డూహించిన, తెలియుటకు శక్యముకాని శాశ్వత జడజగత్తుండుట, నిరాధారకల్పన మనియు నాత్మవిరుద్ధ సిద్ధాంత మనియు, ఋజువు చేసి, బాహ్య ప్రపంచ మున్నదను భావముల నన్నిటిని విడిచి పెట్టుఁడని చెప్పుటయే యోగాచారుని కార్యమైయున్నది మన భావముల కన్నిటికి నాధారభూతమైన జడజగత్తున్నదనుట కాధార మేమియును లేదు జడపదార్థము నొక భావమే కాని వేరుకాదు వస్తువులు వేదనాసముచ్చయములే మన జ్ఞానవిషయములు మనస్సుపై ముద్రింపఁబడిన యింద్రియవేదనలు

౧ బర్లేక్ మానవ జ్ఞాన సూత్రములు ౪-వ భాగము

కావచ్చును లేక కామ రాగాదుల వలన నుద్భవించిన మానసిక వ్యాపారములు గావచ్చును విజ్ఞాన సంబంధములేని బాహ్యవస్తువులు మనకుఁ దెలియవు యోగాచారు లిట్లడుగుదురు "మనకుఁ దెలిసిన బాహ్య వస్తువు నిజమైన స్థితినుండి వచ్చినదా? కాదా? అది స్థితినుండి రాలేదు, ఏలన నొక దానినుండి యుదయించినది నిత్యము కాఁజాలదు అది స్థితినుండి జనింపకున్నచో నది జనించుట కే యవకాశము లేదు ౧ మఱియు "బాహ్యవస్తు వొక సూక్ష్మాణువా? లేక బహ్వాణు సముచ్చయమా? అది రెండవది కాదేలన, మన మెఱిఁగినది భాగమో పూర్ణమో మనకుఁ దెలియదు అది యణువు కాదేలన, నణువు మన యింద్రియముల కగోచరమైనది" మన మణువుల నెఱుఁగఁజాలము అణుసముచ్చయ విషయములో నవి యణువులనుండి భేదించునో భేదింపవో యెఱుఁగము అవి యణువుల నుండి భేదించుచో, నవి యణు సముచ్చయములని చెప్పుటకు వీలులేదు, అవియు నణువులు నొకటి యయినచో, స్థూలరూపముల మానసిక ప్రతిబింబము లవియే యని నిర్ణయింపఁజాలము మఱియు, వస్తువులు క్షణికములైనచో, నవి యొక క్షణము మాత్రమే యుండును జ్ఞానము కార్యము కావున, నది కారణ మదృశ్యమైన వెనుకనే లభించును, అందుచే జ్ఞానమున కవకాశమే లేదు ఏలన జ్ఞాన ముదయించుటకు ముందే వస్తువు నశించినది కావున మన మొక వస్తువును దర్శించుటకు వస్తువుండ నవసరము లేదు ఒక వేళ వస్తువు లున్నను, నవి భావరూపములోనే మనకు గోచరించుటచే మనకు భావములే వస్తువులు మనకవసరము లైనవి భావములే కావున బాహ్యవస్త్వస్తిత్వమును మన మూహింప నవసరములేదు భావములు వస్తువులును గలిసియే మన కనుభవములో లభించుచున్నవి గావున, రెంటికిని భేదము లేదు మన మెఱిగిన వస్తుగుణములైన రుచి దైర్ఘ్యపరిమాణాదు లన్నియు భావములే మన మనస్సునకు వేరుగా వస్తువులేవియు లేవు, ఉన్నవని తలఁచుట వ్యర్థవాదము బాహ్యవస్తువులు నిజముగా లేవు బాహ్యమున గోచరించు రూపపరంపర లన్నియు నిజముగా మన మనోవ్యాపారములే క్షణములోఁ గనుపట్టి యదృశ్యము లగు మేఘముల వలె నివియు దృశ్యములై యదృశ్యము లగుచుండును బాహ్య వస్తువులని చెప్పఁబడు నక్షత్ర గ్రహ మండలాదులు సక్రమ

౧ యస్ డి యన్ పుట ౨౪

విధానమున గోచరించు మనఃకల్పనలే దీని కితర కారణము లున్నవి ౧
మన మనస్సులో నున్నదానినే బాహ్యప్రకృతిలో నున్న ట్లూహించు
చున్నాము మనకుఁగల బహువిధ భావములకుఁ గారణము లేమని
యడిగినచోఁ బూర్వభావసంస్కారములే యట్టి కారణములని యోగా
చారులు బదులు చెప్పుదురు బాహ్యవస్తు సంబంధము లేకుండఁగనే,
పూర్వమానసిక సంస్కారముల ననుసరించి స్వప్నములలో ననేక భావ
పరంపరలు గోచరించుచున్నవి జాగ్ర దవస్థానుభవము నట్టిదేయని
చెప్పవచ్చును ౨ సర్వధర్మములు అనఁగా వస్తువులు వాని గుణములు
విజ్ఞానాంశములు మాత్రమే మన విజ్ఞానము ఖ్యాతి లేక దర్శనము
వలనను, వస్తుప్రతి వికల్పము లేక మనఃకల్పనమువలనను, వ్యవహార
జగత్తునంతను నిర్మించినది విజ్ఞానమునందీ లక్షణము లనాదియై
యున్నవని యోగాచారుల సిద్ధాంతము ౩

యోగాచారులు విజ్ఞానవాదమును సమర్థింతురు విజ్ఞానేతరమైన
దేనికిని, నిజాస్తిత్వములేదని వారి వాదము "సర్వం బుద్ధిమయం
జగత్" బాహ్యమున నున్నదని చెప్పఁబడు ప్రకృతి ప్రపంచము మాట
యేమైనను, సాంతర్యమగు ననుభవమును గాదనఁజాలము మన

---

౧ ఖోల్బు ఐన్‌స్టైను సంబంధ సిద్ధాంతము ఒక కఱ్ఱయొక్క పొడవు దాని ముఖ్యగుణము కాదు ఏలన కఱ్ఱపొడవు చూచువాని ననుసరించియు కఱ్ఱయొక్క స్థానము సంబంధి వేగము ననుసరించియు నుండును

౨ దిఙ్నాగుని తర్కము ననుసరించి, స్థితి యనఁగా నర్థక్రియాకారిత్వము బాహ్యవస్తువులు సత్యములు గావు నిత్యవస్తువు క్రియాశూన్యమైనది ఇప్పు డొక క్రియామగ్నమైయుండి గత భావికాలములలోఁ గర్మ నాచరించు శక్తి దాని కున్నదా అయినచో నది సర్వము నొక్కమారు చేయును ఎదియైనను దాను జేయఁగల పని నాలస్యముగఁ జేయదు కాకున్నచో నది యెన్నఁడే పనినిఁ జేయఁజాలదు ఒక శిల యిప్పు డొక పనిని జనింపఁజేయ లేకున్నచో నెప్పుడు నుదయింపఁ జేయలేదు నిత్యవస్తు వొకానొక కార్యము నితర ధర్మముల సాహాయ్యమునఁ జేయు నందురేని, యీ ధర్మములు బాహ్యములైనచోఁ గ్రియాత్మకములు లేక యివి నిత్యవస్తువుల కొక నూత్నశక్తి నిచ్చినచో నది నిత్యవస్తువు నందు లోపించిన కారణమున నది పోయి, యీ శక్తిగల యింకొక వస్తువుదయింపవలెను నిత్యవస్తువున కొకదాని వెనుక నొకటి వచ్చు ప్రకృతి లక్షణములను జెప్పుటకు వీలు లేదు కావున సం యనిత్యము అనియే నిర్ణయింప వలెను

౩ చూడుము లంకావతార సూత్రము

జ్ఞానము నిజమైన ప్రకృతి ప్రతిబింబము కాకపోవచ్చునుగాని, లేదని చెప్పఁజాలము జ్ఞానమున్నది దాని యస్తిత్వము స్పష్టము పూర్వ బౌద్ధమతము, సర్వము విజ్ఞాన ఫలితమనియు, విజ్ఞానావృతమనియుఁ జెప్పి యీ వాదమును సూచించియున్నది "నేటి మన స్థితి యంతయు మన యాలోచనాఫలితమే అది మన భావముపై నాధారపడి యున్నది మన భావములతో మిశ్రితమై యున్నది' మన మరణానంతరము సూక్ష్మ శరీరము పునర్జన్మమునందు విజ్ఞానకల్పితమై యుదయించును మన విజ్ఞానమునకు బాహ్యవస్త్వాధార మవసరము లేదని యోగాచారులు చెప్పుదురు కావున వీరివాదమునకు నిరాలంబన వాదమని పేరు వచ్చినది భౌతిక మానసిక ధర్మభేదము లేని కారణమున సర్వధర్మములును మనోమయములే

వస్తువు లేనిదే వస్తువిజ్ఞానము నుండదు కావున, విజ్ఞానమును భ్రాంతియేయని మాధ్యమికుఁడు చేయు విమర్శకు యోగాచారుని సమాధాన మిట్లున్నది "అంతయు శూన్యమైనచో శూన్యమే సత్యస్వరూప నిర్ణయమును జేయునని చెప్పవలసివచ్చును ఇట్టి విశ్వాసము గల మాధ్యమికునకు భిన్నవిశ్వాసములు గల యితరులతో వాదించుట కధికారము లేదు ఏదియు సత్యము గాదని విశ్వసించు నాతఁడు తన విశ్వాసమును సమర్థింపను లేఁడు అన్యుల వాదమును నిర్మూలింపను జాలఁడు" ౧ సర్వవస్తువులు శూన్యమని మాధ్యమికుఁడు చెప్పినచో నీ గుణశూన్యత్వమునకైన నొక యాధార ముండవలెను బోధిసత్త్వ భూమి యిట్లు నుడువుచున్నది, "శూన్యము సత్యమని సమర్థింపవలయుచో నేది శూన్యలక్షణ లక్షితమో అది యుండవలెను, ఏ లక్షణములు లేని కారణమున నది శూన్యలక్షణ యుక్తమయ్యెనో యా లక్షణములు చెప్పవలెను రెండును లేకున్నచో శూన్య మున్నదని యెట్లు చెప్పఁగలము?" త్రాడుచూచి యజ్ఞానముచే దానిని సర్ప మనుకొనుచున్నాము త్రాడున్నది, సర్పములేదు అందుచే రజ్జువు సర్పశూన్య మైనది అదే విధముగా, వస్తువులకుఁగల రూపాదిగుణలక్షణములు శూన్యము కావచ్చు, బహిర్గోచరములగు గుణములు లేకున్నను, గుణాధారమైన

---

౧ యస్ యస్ యస్ యస్ ౩ అ ౩–౬

మూలవస్తువున్నది జ్ఞాని జ్ఞేయ భేదము లోక దానిపై నాధార పడి యున్నవి దీనినిఁదెలుపుటకు స్వప్న ముదాహరణముగా నీయఁబడినది స్వప్నదృశ్యములు, మన దర్శనమునకు లభించు వస్తువులపై నాధారపడవు స్వప్నములో మనము చూచు నేనుఁగులు లేవు అవి మనః కల్పితములే కాని బాహ్యమున నున్న ట్లూహింపఁబడుచున్నవి పూర్వ జ్ఞానముచే ముద్రితములై యున్న వాసనలనుండి గజాకృతి స్వప్నము నందు మనస్సుచేఁ దీసికొనఁబడినది గజమును స్పృశించు జ్ఞానమును భావసంస్కార కల్పితమే జ్ఞేయ మేదియును లేదు గాన జ్ఞానమును లేదు జడపదార్థమే లేదు విజ్ఞానమునకు వేరుగా నేదియు లేదు, కాని యీ భావకల్పనము లన్నిటికి నొక యాధార ముండవలెను అట్టి యాధారమే విజ్ఞానమని యోగాచారుల సిద్ధాంతము

యోగాచారులు నిస్సంశయముగా విజ్ఞానవాదులు ఉన్న దంతయు నవిచ్ఛిన్నమైన విజ్ఞానము అదియే సగుణమైన సత్యస్వరూపము దా[illegible]క వ్యక్తి[illegible], దనకు స్థితిగల దనియు విజ్ఞానమయుఁడగు మానవుఁడు దృశ్యములను గాంచియే గ్రహించును సర్వాంశములును విజ్ఞానకోశమందుఁ జేరును అంతరంగమందే విషయివిషయములతోఁ గూడిన [illegible] చిన్నప్రపంచమేర్పడును అందలి గుణపరిణామములచే యిది నిబద్ధమై యుండును బాహ్యప్రపంచము తన స్థితిని గోల్పోయి, భావసంబంధములుగా మారి మానసాగారమున నృత్యమొనర్చును నిత్యము పరివర్తనమునకుఁ లోనగుచున్న విజ్ఞానమును ఆలయమని పేరిడిరి కాని దీని భావమును యోగాచారులు స్పష్టముగ నిర్వచింపలేదు అది నిత్యమైన యాత్మకాదు అలయ మనఁగా నిత్యము మారుచుఁ బెంపొందుచున్న జీవాత్మ యనియుఁ జెప్పఁబడినది అది ప్రతిబింబములను నిత్యము స్వీకరించుచుఁ దనయందు ముద్రితములై యున్న కర్మబీజములచే వానిని వికసింపఁజేయుచు, నెడతెగని ప్రవృత్తిలో నుండును అది కేవల మనిత్యమైన జీవాత్మయే కాదు, సర్వవిజ్ఞాన [illegible] నిలయమై యోగులకే తెలియఁదగినదై యుండును ధ్యానసాధ వలనను శాశ్వ[illegible] శీలాదిర సాధనాంతరముల చేతను, జాగ్రదవస్థా

విజ్ఞానము పూర్ణవిజ్ఞానములో నంశమాత్రమని మనము గ్రహింతుము ప్రతిమానవునియందు నిట్టి పూర్ణవిజ్ఞానరాశి, యొక మహాకాసారమువలె నున్నదికాని, మానవుఁడు దానిని పూర్తిగా నెఱుఁగఁడు ౧ ఆలయ విజ్ఞానమందలి యత్యల్పాంశమునే మన మెఱుఁగుదుము ఆలయ విజ్ఞానమనఁగాఁ బరమాత్మయను భావములు సూచింపఁబడినవి అది ఉత్పాదస్థితిభంగ వర్జమని చెప్పఁబడినది ౨ సర్వమానసములకు సామాన్యములైన గణనాతీతములైన యూహలకు భావములకు నది మూలాధారము అది యొక్కటే నిజస్థితి గలది ప్రత్యేక వ్యక్తుల విజ్ఞానము లాలయములోని భిన్నాంశములు, జగదస్తిత్వవిశ్వాసభ్రాంతికి మూలాధారమైన దిదియే ప్రపంచములోని సర్వవస్తువు లందున్నవి వివిధ వస్తువులు తమ సంఖ్యారూపముల ననుసరించి, విజ్ఞానాలయాంశమాత్ర దృశ్యములే, అజ్ఞానముచే నీ విజ్ఞానాలయమును మనము భిన్నాంశములుగా విభజించుచున్నాము "విజ్ఞానము స్వభావముచే నవిభాజ్యము అజ్ఞానులు జ్ఞాని జ్ఞేయ జ్ఞానభేదము లందున్నట్లు చూతురు"౩ మఱియు, "నిజముగా నున్న వస్తు వొక్కటే, అదియే వివేక సహితమైన విజ్ఞానము భిన్నరూపములుగా నది గోచరించుటచే దాని యేకత్వమునకు లోపము కలుగదు ౪ మాన, మేయ, ఫలములు పూర్ణ విజ్ఞానరాశిలో నూహింపఁబడిన భేదములు మనఃప్రవృత్తి పరివర్తనముచే వస్తువు లుదయించుచున్నవి లంకావతారసూత్ర మిట్లు చెప్పుచున్నది: "చిత్తమున్నది, చూపుచే గోచరించు వస్తువులు లేవు చూపుచేఁ దెలియఁబడిన వస్తువులవలనఁ జిత్తము శరీరమందును, భోగద్రవ్యములందును, మందిరాదులందును గోచరించును దీనికి మనుష్యాలయమని పేరు"

---

౧ యోగాచారులు అంతర్గత సంస్కార (Sub Conscious) వాదము నంగీకరించిరి తాని విలియమ్ జేమ్సు నేటి మనస్తత్త్వ శాస్త్రములో విఖ్యాతమైన సూత్న పరిశీలనమని ప్రకటించినాఁడు

౨ లంకావతారసూత్రము

౩ యస్ యస్ యస్ యస్ ౩ అ ౨౭

౪ యస్ యస్ యస్ యస్ ౩ అ ౨౬

విజ్ఞానమే ప్రపంచ స్వరూపము ప్రకృతి వస్తువులు దాని కితర రూపములు విజ్ఞానమే సర్వమును, తదితరము నదియే మనము జ్ఞానమునుండి తక్కిసీమకుఁ బోవుచున్నాము సర్వవస్తువులు విజ్ఞానమునకు సంబంధించియున్నవి విజ్ఞానమునకు బాహ్యమున నేదియును లేదు ఆలోచించు కర్తకును, వస్తువులకును సుస్థిరమైన భేదమేమియును లేదు విజ్ఞానమే జ్ఞానమున కారంభము నంతమునై యున్నది విజ్ఞానమును దీసివేసినచో సర్వము శూన్యమై పోవును ఆలోచించువ్యక్తి కేవల వ్యక్తిగాఁడు, తా నెఱిఁగిన దంతయు నాతఁడే, ఆతని విజ్ఞాన మాతనిలో నొక భాగము విజ్ఞానమునకు వేఱై, క్యాంటు పండితుఁడు చెప్పు స్వయంస్థితిగల వస్తువు కేవల మనఃకల్పనము ఆలోచనమునకు వెనుక దానికిఁ గారణమై యేదో యింకొకటి యున్న దనుటయు, నింకొక యాలోచనమే కాని వేఱొకటి యేదియును లేదు విజ్ఞాన మొక్కటే యేకైక సత్పదార్థము అది జ్ఞాని, జ్ఞేయమును గూడ నై యున్నది ఇదియే యోగాచారభావ మైనచో, బాహ్యప్రపంచము శూన్య మగుచున్నది ఆలోచించు మానవుఁ డీ బాహ్యరూపముల నంతరంగములలోఁ గల్పించుకొని, తత్సంఘర్షణముచే విజ్ఞానమును గల్పించుకొనుచున్నాఁడు ఆలోచనముయొక్క ప్రథమస్థితి, సృజనశక్తియు నీ సిద్ధాంతమున కాధారములై యున్నవి విజ్ఞానమే సత్యపదార్థము, తద్రూపమునై యున్నది ఆకాశ మనుఁడు, ప్రకృతియనుఁడు, విజ్ఞానమున కవ్వల యే యాలంబనమును నది గుర్తింపదు తన విజ్ఞానమునకు వలయు విషయములనుదప్ప వేఱేమియు నది యెఱుఁగదు విజ్ఞానమునం దన్నియు నున్నవి విషయిచేఁ గల్పితమైన విషయము, విషయినుండి విడిపోయి, చూర నశక్యమైన యేకాంతమున నున్నచో నప్పు డది యుపహృత సత్యలక్షణము గలదగును ఈ భావము ననుసరించి విజ్ఞానమే బ్రహ్మ విజ్ఞానము సర్వవస్తువులం దంతర్యామియై యున్నదనియు, నాలయము సర్వవ్యక్తుల కొకటే యనియు, జీవాత్మల కనేకత్వమున్నను, బరమాత్మ యొకటే యనియు, యోగాచారులు వాదించుటచేఁ బరమాత్మ సర్వజీవుల కొకటే యను భావమును వెలిపుచ్చుచున్నారు ఆలయ విజ్ఞానము సర్వస్వరూపము, సర్వమూలము, సర్వసృజనశీలభాసితము, దేశ

కాలాద్యనవచ్ఛిన్నము నైనది దేశకాలాద్యవస్థలన్నియు జీవాత్మలక్షణములు ప్రకృతి వస్తువులు విజ్ఞాన మహాసాగర గర్భస్థరూపములు సర్వసృష్టి జననియైన యీ మహావిజ్ఞాన సాగరములోని వన్నియు మఱల లయమై, నానాత్వము నశించి, జన్మస్థానమును బొంది, యేకము కాఁగలవు అది పరిపూర్ణజ్ఞానము అందు దెలియుట, భిన్నత్వ ముండుటయు నసాధ్యములు అది యెప్పుడు నొకటిగానే యుండును గావునఁ బరిపూర్ణమైనది ఆలయ మనఁగా జీవాత్మకాక, సర్వాత్మ యగును

ఒకే సత్పదార్థమైన విజ్ఞానమునుండియే సర్వ మావిర్భవించెనని తత్త్వనిర్ణయమై యుండఁగా, యోగాచారు లొకొక్కప్పుడు జీవాత్మ కేవల వేదనకాని, లేక వేదనాసముచ్చయ మనికాని చెప్పిరి ప్రపంచ మే యొక వ్యక్తియొక్క విజ్ఞానసామగ్రియుఁ గాదు స్థూలత, దైర్ఘ్యము, కాఠిన్యము, దృఢత్వము కేవలమానసికభావములే కాదు, ఔనని యోగాచారులు చేయు వాదము నిస్సంశయముగా సంస్కారశూన్యమైన విజ్ఞానవాదమే మానవవిజ్ఞాన ముదయించుటకుఁ బూర్వమున్న ప్రపంచస్థితికిఁ గారణము నిది యొసఁగఁజాలదు అందరకు సమానుభవము నిచ్చు మన లోకజీవనమునకుఁ గారణము నీ సిద్ధాంతము చెప్పఁజాలదు దేశకాలావృతమైన ప్రపంచము, ప్రత్యేకవ్యక్తిగత విజ్ఞానముపై నాధారపడియున్నదనుట యోగాచారుల యభిప్రాయము కాకున్నను, శుద్ధజడజగత్సత్యవాదమును ఖండించవలెనను నాత్రముతో, మానసికతాత్త్వికభావములను సరిగా నర్థము చేసికొనక కేవల మన ప్రపంచమే పరమ సత్యమను వాదమును సమర్థించినారు మఱియు నిట్టి యస్పష్టజ్ఞానముతో మనస్సుయొక్క నిత్యానిత్య లక్షణముల రెంటికి విజ్ఞానమను నొకే నామకరణము నొనర్చిరి కర్మఫలరూపమైన స్కంధవిజ్ఞానమును, సర్వమునం దాత్మశక్తి రూపమున నిత్య మవిచ్ఛిన్నక్రియాత్మకమై యున్న ఆలయవిజ్ఞానమును మనకుఁ గలవు జగదస్తిత్వసత్యము ఆలయవిజ్ఞానముపై నాధారపడియున్నది వస్త్వస్తిత్వజ్ఞానముల కొక పూర్ణవిజ్ఞాన ముండు టవసరము అనఁగా విశ్వమంతయుఁ గేవలవిజ్ఞానరూపమేకాదు కాని యోగాచారు లట్టి సిద్ధాంతమును తఱచుగాఁ బ్రకటించినారు మనస్సు స్వయంసంపూర్ణ మైనదనియు, దాని కనుభవ

ములో గోచరించు వస్తుజగత్తును స్వయంసంపూర్ణ మనియు సులభ ముగాఁ జెప్పివేసిన జగత్సత్యవాదుల సిద్ధాంతమును యోగాచారులు తృణీకరించిరి జడపదార్థ మనః ప్రపంచముల మాటుననుండి రెంటికి నేకకారణమైన మూలతత్త్వమును గనిపెట్టవలెనని వారు యత్నించిరి వారు సరియైన దృష్టితోడనే బాహ్యప్రపంచమును నిర్మించునది విజ్ఞాన మనియు నది కేవల వ్యక్తిగతమైనది కాదనియు నిర్ణయించిరి ఈ విజ్ఞాన గర్భమునందే విషయి విషయభేద మేర్పడును ఆలయవిజ్ఞానము మూలాధారమైన సత్యము ఇదియే భిన్నమానసముల ద్వారముననను, వస్తురూపముననను బ్రతిఫలించుచున్నది విషయి విషయభేదము జ్ఞానము యొక్క స్వభావలక్షణమేకాని, వైభాషికులు, సౌత్రాంతికులు చెప్పునట్లు, రెండు వేరైన వ్యక్తుల మధ్యమందుండు సంబంధము కాదు ఆలయవిజ్ఞానము పూర్ణస్వరూపము కలది, అందు జ్ఞాని, జ్ఞేయము నొకటే దురదృష్టవశమున నిచట జీవవిజ్ఞానమునే ఆలయవిజ్ఞానముగా భావించు పొరపాటు వీరు చేసిరి జీవవిజ్ఞానము పరిమితమైన మానసిక విజ్ఞానము లేక స్కంధవిజ్ఞానము మనము కూటస్థజ్ఞానమును దేశకాలబద్ధులైన ప్రత్యేక వ్యక్తులమానసికవిజ్ఞానమని భ్రమించినచో మనము సంశయవాద మను నగాధకూపమునఁ బడిపోవు ప్రపాతతటమున నిలిచియున్నవార మగుదుము బౌద్ధమతేతర విమర్శకు లందరు దోషపరిచ్ఛిన్నమైనను యోగాచార సిద్ధాంతమునందలి సత్యలేశమునుగూడ విస్మరించి, యది కేవలముమనస్సే సర్వమునను సిద్ధాంతమును జెప్పినదని ఖండించిరి

మనస్సునందుఁ దప్ప వేరుగా జగత్తు లేదను నీ సిద్ధాంతమును శంకరుఁడు పెక్కు పద్ధతులలో ఖండించెను దర్శనములోని భిన్నత్వ మీ సిద్ధాంతము విడిచిపెట్టినది మన మొక సాయంకాలారుణకాంతులఁ దిలకించుచుండగా నొక హరాచ్ఛబ్దము వినఁబడుచో దాని కెట్లర్థము చెప్పవలెను? వస్తువులు భావములు నేక కాలమందు గోచరించునమట వలన నవి రెండు నొకటి కాఁజాలవు ఏకత్వమునకు నవినాభావ సంబంధమునకు భేద మున్నది మన విజ్ఞాన కార్యము లన్నియు వస్తుశూన్యములైనచో శూన్యత్వజ్ఞానమును శూన్యమే యగును జాగ్రత్స్వప్నావస్థల పోలిక సమంజసము కాదు స్వప్నానుభవ మాంతరంగికము, వ్యక్తి

గతము, జాగ్రదవస్థ యట్టిది కాదు స్వప్నములోని దృశ్యములు స్వప్నముతోఁ బోవును, కాని జాగ్రదవస్థలోని వస్తువులు నిత్యములు జాగ్రత్స్వప్నావస్థలకు నిజమైన భేద మున్నదని శంకరుని వాదము. రెంటికిని భేదమే లేనిచో స్వప్నములో మనము చాలదూరము ప్రయాణము చేయుచుందుము మనకు మెలకువ వచ్చినపుడు మనము పరుండి స్వప్నము గాంచినచోటఁ గాక, స్వప్నములో నెచటికిఁ బోతిమో యచట మేల్కొనవలెను జాగ్రత్స్వప్నానుభవములు రెండును నిత్యములు గావనియు, మనము జాగ్రదవస్థ ననుసరించి స్వప్నానుభవములను బరిశీలించుచో నబద్ధముగాఁ దోఁచిన యెడల, స్వప్నావస్థ ననుసరించి జాగ్రదవస్థను బరిశీలించినచో జాగ్రదవస్థయు నసత్యముగానే తోచుననియుఁ జెప్పినచో శంకరుఁడు, మనకుఁ గర్మాచరణమునకుఁ బ్రధానమైనది జాగ్రదవస్థ గనుక, స్వప్నావస్థ యసత్యముగా నిర్ణయింపవచ్చునని బదులు చెప్పినాఁడు జాగ్రదవస్థయు నసత్యమని బౌద్ధుఁడు నిర్ణయించుచో నింకొక యనుభవముపై నాధారపడి యట్టి నిర్ణయము చేయవలసి యున్నది అట్టి యున్నతానుభవము నొకదాని నాతఁ డంగీకరించుచో నది నిత్యమైనదని యాతఁ డొప్పుకొనవలెను అప్పుడు క్షణికవాదము వ్యర్థమై, వేదాంతవాద ముద్ధృత మగును లేని వస్తువులను మనము చూడఁజాలము శంకరుఁడు మానసికాంశములపై నిలఁబినాఁడు "మనమెల్లప్పు డేదో యొక దానినిఁగూర్చి తలంచుచునే యున్నాము" కాని, యది "విషయ శూన్యమైన యాలోచన" కాదు ఒక స్తంభమునో, యొక గోడనో తెలియు నాతఁడు, కేవల వస్తుహీనమైన దర్శనమును జేయుట లేదు మనకు జ్ఞేయవస్తువులైన స్తంభ కుడ్యాదులను దెలియు చున్నాము ఒక స్వప్నాసనము, స్వప్నమానసికాంశము కావు, అట్లే జాగ్రదవస్థలో మనము కూర్చుండిన కుర్చీ' మన మనస్సులోనిది కాదు కుర్చీయొక్క స్థితి మన మనస్సుపై నాధారపడియుండవచ్చును గాని, మన మనస్సులోని యొక భాగము కా నక్కరలేదు మనము చూచిన వస్తువు విజ్ఞానము నుండి యుత్పన్నమైన రూపమేకాని, వస్తురూపము మన కెన్నడు గోచరించదనిచెప్పు వాద మర్థరహితమని శంకరుని నిశ్చయము ఆదినుండియు వస్తువులే నిజముగా లేనిచో, లేని వస్తువుల రూపములను విజ్ఞానమెట్లు ప్రదర్శింపఁగలదు? వస్తువులు నిజముగా

నున్నవి కనుకనే, విజ్ఞానము వాని రూపప్రతిబింబములను గల్పించుకొను చున్నది అట్లు కాకున్నచో, విజ్ఞానము స్వేచ్ఛా రూపములను గల్పించుకొనవచ్చును వస్తువులు బాహ్యమున నున్నవను మన విజ్ఞానము మిథ్యయనియు, వస్తువులు బాహ్యమున నున్నట్లుగా గోచరించునే కాని, నిజముగా నివి బాహ్యమున లేవనియుఁ జెప్పు వాదమునకు, నిజముగా బాహ్యమున నేమియు లేకున్నచో, బాహ్యవస్తుస్థితి యేల జనింపవలెనని శంకరుఁ డడుగుచున్నాఁడు సర్ప మనునది నిజముగా లేకున్నచో, రజ్జువునందు సర్పభ్రాంతియే జనింపదు అందుచే బాహ్యవస్తువు లుండి తీరవలెను ౧

జాగ్రత్స్వప్నావస్థలకు భేద మున్నదని కుమారిలుఁ డిట్లు వాదించినాఁడు "జాగ్రదవస్థాజ్ఞానముచే స్వప్నానుభవ మసత్య మని రుజువగు చున్నది ఇది మా నిశ్చయము రెండు నసత్యములే యని తలఁచు మీకు వాని యందలి భేద మే ముండును? '౨ యోగుల సమాధ్యవస్థలో జాగ్రదవస్థయు నసత్యమని తెలియు చున్నదను వాదమునకుఁ గుమారిలుఁ డిట్లు చెప్పినాఁడు, 'అట్టి యోగిజ్ఞాన మీ జన్మములోఁ గలిగినవాఁ డెవఁడును లేఁడు అట్టి స్థితినిబొందినవారి యనుభవ మేమో మనకుఁ దెలియదు.' ౩ నిర్ణయానుమానములు మనస్సంబంధములైన విషయివిషయములపై నాధారపడియున్న వనియు, బాహ్యవస్త్వస్తిత్వము వీని కవసరము లేదనియుఁ జెప్పు న్యాయసిద్ధాంతమును నిరాలంబవాదు లుదాహరించుచో, న్యాయసిద్ధాంతము బాహ్యవస్తు సత్యము నంగీకరించి, తన సిద్ధాంతమును చేసినదని కుమారిలుఁడు బదులు చెప్పినాఁడు ౪ భావములలోని భేదములకుఁ జిత్తసంస్కారములే యాధారమనుటవలన మన కన్యోన్యాశ్రయ దోషము పట్టి వ్యర్థ వాదమునకుఁ దోడ్కొని పోవును పరిశుద్ధ భావమునకు నితర భావములకు భేదము మనకుఁ దెలియు నవకాశము లేదు గ్రహించువానిలో వాసనలు భేద

---

౧ చూడు ఉదయనుని ఆత్మతత్త్వవివేకము

౨ శ్లోకవార్తికము ౫ అ ౩, ౮౮-౮౯

౩ " " " ౯౩-౯౪

౪ " " " ౨౦౭-౨౦౮

భావముల నుదయింపఁజేయును గాని, గ్రహింపఁబడిన వస్తువులో నట్టి భేదము లేదు ౧ మఱియు వాసనకూడ నిరాధారమై యున్నది భావములు క్షణికములు అందుచే నవి పూర్తిగా నదృశ్యము లగును వాని సంబంధ మేమియు మిగులదు వాసన వాసితుఁడు నేక కాలమందుండరు కనుక రెంటికిని సంబంధము లేదు అందుచే వాసనయే లేదు ” రెండు క్షణములు కలిసియుండని కారణమున నవి వాసనచే సంబంధమును బొందఁజాలవు ఒక వేళ నవి రెండు నొకే కాలమున నున్నను, నవి యన్యోన్య సంబంధమును గలిగియుండవు, ఏలన రెండును క్షణికము లగుటచేఁ, బరస్పర ప్రవృత్తి వానికి లేదు ౨ పూర్వ జ్ఞాన లక్షణము అనంతరజ్ఞానమునం దున్న యెడల నవి పూర్తిగా నశించిన వని చెప్పరాదు వాసనల నుదయింపఁజేయుచు వానిని భద్రపఱచు శాశ్వత మైన విజ్ఞానావసరమున్న కారణము చేతనే యోగాచారులు నిత్యమగు నాలయ విజ్ఞానమును గల్పించిరి, కాని బౌద్ధసిద్ధాంత గౌరవముచే నది నిత్యము మారుచుండునదని వారు చెప్పవలసి వచ్చినది అందుచే యోగాచార సిద్ధాంతము లోప భూయిష్ఠ మైనది శంకరుఁడు దీనిని చక్కగా ఖండించినాఁడు నిత్యమైన యొక నియమము లేకున్నచో, జ్ఞానమున కవకాశము లేదు ఆలయ విజ్ఞానమే నిత్యమైన యాత్మస్వరూప మన్నచో, నిత్యమైన దేదియును లేదను బౌద్ధ సిద్ధాంతము నిలువదు యోగాచారుల తాత్త్వికోత్సాహ ముపనిషత్సిద్ధాంతము సమీపమునకు వారిని జేర్చినది కాని, బౌద్ధ తత్త్వ విశ్వాసము వారిని సత్యమును గుర్తింపకుండఁ జేసినది

కాని, కేవల భావసంబంధమే జగత్తని చెప్పుటచే సత్యము శుష్కవద మగునని యోగాచారులు గుర్తించిరి విషయి విషయ భేదములతోఁ గూడిన దృశ్య ప్రపంచాస్తిత్వమును వా రంగీకరించిరి మాధవుఁడిట్లు వ్రాసినాఁడు, “ఈ సిద్ధాంతము ననుసరించినచో, నొక మధుర పదార్థములను దినుట వలన లభించు రసము, శక్తి, పుష్టియు మధుర పదార్థ భావానుభవముచే లభించునని యెవ్వఁడు నంగీకరింపఁ

౧ శ్లోకవార్తికము ౫ ౮ ౩ ౧౮౨–౧౮౫

౨ ,, ౧౭౨–౧౮౫

జాలఁడు "౧ యథార్థమైన మారుడోలరులకు, వానినిఁ గూర్చిన భావమునకుఁగల భేదమును జెప్పిన క్యాంటుతత్త్వవేత్త స్మృతిపథమునకు వచ్చుచున్నాఁడు మానసికముగా విషయి విషయభేదమును యోగాచారులు నంగీకరించినారు కాని తాము విజ్ఞాన మని చెప్పు నొక పూర్ణ వస్తువులోని విభిన్నరూపములని సవిమర్శ పరిశీలనము వారికి వ్యక్తపఱచెను జీవాత్మ తనకు వేరుగా నొక వస్తువును జూచును, అట్లు చూడకున్న విజ్ఞానజీవితమున కవకాశము లేదు జీవాత్మకు గోచరించు దృశ్యము పరమార్థదృష్టిలో నిరర్థక దృశ్యము కాదు జీవాత్మ యెంత నిజమో, దానికి వేరుగానుండి, విశ్వవిజ్ఞానముపై నాధారపడియున్న బాహ్యప్రపంచము నంతే సత్యము ఆలయ విజ్ఞానతత్త్వము పిక్టేతత్త్వమునకు సరిపోవును అనుభవ మంతయు స్వయంజ్ఞాన సమర్థమగు నొక ద్రష్టకుఁ జెందినదనియు, నాత్మయనఁగా నేక కాలమందే కర్తయుఁ గర్మయుఁగూడనై యున్నదనియు నాతని భావము అహంకారము, తనయందే తనకు వ్యతిరేకమైన యొక రూపము నూహించుకొనుచున్నది ఈ విధానముచే అహంకారము తనకు వేరైన వస్తువును గల్పించుకొనుచున్నది అదేవిధముగాఁ బూర్ణమైన ఆత్మశక్తి, తనకు వేరుగా గోచరించునట్టియుఁ, దన రూపాంతరములైనట్టియు భిన్నములైన జీవాత్మలను గల్పించుకొనుచున్నది

దేశకాల బద్ధమైన ప్రపంచము, మన యజ్ఞానదృష్టికి సత్యముగా గోచరించుచున్నది మన బుద్ధి స్వస్వరూపమున, విషయి విషయభేద రహితమైనది కాని అసత్యములగు భావములవలనఁగాని, అనాది వాసనా వశమునఁగాని, ద్రష్ట, దృశ్యము నను భిన్నరూపములను జూచుట కలవాటుపడినది మన బుద్ధి ద్వివిధము, జ్ఞానాజ్ఞానాపూర్వకము, జ్ఞానరూపమైన బుద్ధి యథార్థమైన సత్యమును గ్రహింపఁ గలదు అజ్ఞానమైన బుద్ధి, దేహభాగములగు స్కంధాయతన ధాతుజన్యమైన సహజ జడత్వముచే నవిద్యారూపమై, సత్యప్రమాణ నిర్ణయాధికారము లేనిదైనది ౨ ప్రతివ్యక్తియందు విజ్ఞానమున్నది, సర్వవస్తుభావ బీజము

---

౧ యమ డి యస్ పుట ౨౯

౨ బ్రక్ డి యస్ ౨౫ ౨౬౨ స సీ పె సం ౩౫ ౪, ౬౬౭

లందున్నవి భౌతిక జగత్తు నిజముగాలేదు, కాని అవిద్యాకల్పిత మైన మనోగతభ్రాంతిచే ఆలయ విజ్ఞానమునందలి భావబీజములను బాహ్యప్రపంచ వస్తురూపములుగా వికసింపఁజేసి, యట్లు గోచరించిన రూపములే సత్యములని మానవుఁడు తలఁచును ఇదియు భావప్రపంచ తత్త్వమే, ఏలన బాహ్యజగత్తు మానసికభావనిర్మితమైనది "సర్వ పోషక విజ్ఞానము లేక ఆలయమునందు అవిద్యయున్నది, అవిద్యవలనఁ జూచునది, ప్రతిబింబించునది, గ్రహించునది, బాహ్యజగత్తు, వస్తుకల్పన మెడతెగకుండఁ జేయునది జనించును '౧ ఆలయావిద్యామిశ్రమముచే జీవాత్మయు, దాని కనుబంధమైన బాహ్యజగత్తు, నుదయించును ఈ రెండును నిజముగా భ్రాంతిరూపములు, ఆలయమం దదృశ్యము లగును మనఃప్రపంచ మూలసత్యము తత్త్వసత్యమే

ఒకబుద్ధుని భావములు తప్ప, తక్కిన వన్నియు గుణత్రయి స్వభావము గలవి (౧)పరికల్పితస్వభావము (౨) పరతంత్ర స్వభావము (౩) పరినిష్పన్నలేక పరిపూర్ణస్వభావము మన స్వప్నానుభవ ములు మొదటి వర్గములోనివి బుద్ధి స్వప్నములో బాహ్యరూపకల్ప నము చేయును స్వప్నావస్థలో నిట్లు కల్పితమైన వస్తురూపములు, దేహేంద్రియములు, వానికిఁదెలిసిన వస్తువులు, భౌతికప్రపంచము ఈ ద్వైతభావమునుండి ఆత్మానాత్మలు మున్నగునవి గోచరించును స్వప్నావస్థలో గోచరించిన గజములు మున్నగునవి సత్యములని స్వప్నగతుఁడెట్లు తలపోయునో, యట్లే భావరూపములను నిజముగా బాహ్యమున నున్న వస్తువు లని భ్రాంతి పడుట వలననే ద్వైతభావ మేర్పడు చున్నది ఈ ద్వైతము తాత్త్వికసత్యము కాదు, విషయివిషయభేద ముల నూహించు వికల్పసంజాతమైనది కాని భావముల మూలకారణ మేది? ఒక క్రమవిధానమున నవి గోచరించు నా సూత్రమేది? జగత్సత్య వాదులు చెప్పుబాహ్యవస్తువులచే నవి యుదయింపలేదు! వేదాంతులు వచించు నిత్యమైన యాత్మనుండియుఁగాదు, లేక యవి స్వతంత్ర ములును గాదు భావము లొకదానిపై నొకటి యాధారపడియున్నవి యమ్ పోసిజా వ్రాసినాఁడు "బౌద్ధతత్త్వవేత్తలందరు, కర్మసిద్ధాంత

౧ అశ్వఘోషుఁడు, భక్తిజాగృతి పుట ౭౫

వాదులును క్షణికములైనను, భావము లన్నియుఁ బూర్ణనాశన మంద వనియుఁ, దిరిగి నూత్నభావముల నుదయింపఁజేయుననియు, నట్లు చేయుటకుఁ గొంతకాలము గడచినఁ గడువ వచ్చుననియు నంగీకరింపక తప్పని సరియైనది జడపదార్థ మున్నదనియు, మానవుఁడొక భౌతిక మానసిక నిర్మాణ మనియు, వారు నమ్మునంతకాలము, భావములు పరస్పరాశ్రయభూతములని చెప్పుట కష్టమైనదికాదు " షడ్విధజ్ఞానములకు భౌతికాధారమును, బాహ్యప్రేరణములు నున్నవి స్మృతితోసహా సర్వమానసికాంశములకు నీ షడ్విధజ్ఞానములచే నర్థము చెప్పవచ్చును కాని యే భౌతికాంశాధార మవసరము లేకుండ సంపూర్ణమన స్తత్వమును విజ్ఞానవాదులు కల్పింపవలసియున్నది వా రిట్లుచెప్పుదురు! "జగత్సత్యవాదు లంగీకరించిన యింద్రియ మనోజ్ఞానము లన్నియు బీజములను సృజించును అవి బోధింత్త్వల శక్తితప్ప నే యితరసంబంధమును లేకుండ సకాలమునఁ బరిపక్వమై నూతనేంద్రియ మనోదృశ్యములుగా మారును మొదట నాటఁబడి, పరిపక్వమైన బీజముల మధ్యమ కాలమునం దొక దాని వెనుక నొకటిగా బయలుదేరిన యింద్రియ మనోజ్ఞానములలోని యంశము లీ బీజములుకావు 'నేను' గానున్న జేపటి యనేకజ్ఞానపరంపరలలో "నీలిమ" యను జ్ఞానము నిన్నటి జ్ఞానవిశ్వాసములపై నాధారపడి యుండును అందుచే మనము ప్రాచీన షడ్విధజ్ఞానరూపములకు నేటి తత్త్వవేత్తచెప్పు "అవిజ్ఞాతసంస్కారము"లను (Unconscious images) నింకొక జ్ఞానవర్గమును జేర్చవలసియున్నది ఇవి స్పష్టములైన జ్ఞానబీజములు, అనుభవజ్ఞానముచే జనించినవి, వీనికి వెనుక నీ బీజము లవిజ్ఞాత సంస్కారపరంపరల విచ్ఛిన్నాత్మ స్వయం సృష్టిచే నుదయించి, పూర్వజ్ఞానబీజములచేఁ బోషింపఁబడి, నూత్నబీజోత్పత్తిచే విస్తరించి, యుపి పక్వమై, నూత్నబీజోత్పత్తి లేని కాలమున నంతర్ధానము లగును ౧ క్రొత్తబీజములను నాటక, పూర్వబీజములు ఫలములై పోయి నపుడు, మనము జ్ఞానముయొక్క రెండవ ఘట్టమును దాటి మూడవదైన పరినిష్పన్నదశకుఁ దరలుదుము మన మిచట విషయి విషయ భేదము మిథ్యాభావకల్పితమని గ్రహింతుము స్వచ్ఛభావ స్వరూపము

---

౧ ఇ ఆర్ ( ) వా ౧ ూ పుట ౧౨౦

నెఱుంగుటకు, ద్వైతభావము పోవలెను కాని భావము లద్వైతస్థితికిఁ బోవునప్పు డది యబోధ్యము, ననిర్వచనీయము నగును అది యప్పుడు నిర్విశేషము లేక నిర్గుణ మగును అప్పు డది యున్న దని (భవత్యేవ) మాత్రమే చెప్పవచ్చును అప్పుడు దానికి వస్తుమాత్ర మనియు, లేక చిత్తమాత్ర మనియుఁ బేరు

పరికల్పితసత్యము స్పష్టమైన దోషమనియు, నది రజ్జువును జూచి సర్పమని తలఁచుటవంటి దనియుఁ జెప్పవచ్చును పరతంత్రసత్య మనఁగా సంబంధజ్ఞాన మనియు మన మొక రజ్జువును రజ్జువుగాఁ దెలియు నట్టిదనియుఁ, బరినిష్పన్నసత్య మనఁగాఁ దాత్త్వికసత్యమనియు ననఁగా రజ్జు వొక మానసికభావ మనియు వస్తుతః దాని స్వస్వరూపము మనకుఁ దెలియదనియుఁ జెప్పుకొనవచ్చును నాగార్జునుఁడు మొదటి రెంటిని సంవృతి సత్యమనియు, మూడవది పరమార్థ మనియుఁ బలికి నాఁడు ప్రమాణ బద్ధము కానిది, కేవల వ్యక్తిగతము నైన పరికల్పిత సత్యము మిథ్యాజ్ఞానమని క్ల్యాంటు మాటలలోఁ జెప్పవచ్చును అది హేతునిర్ణయమునకు నిలువదు, వ్యవహారప్రయోజన శూన్యమైనది సంబంధములు గలిగి, ప్రమాణబద్ధమైనది యింద్రియ జ్ఞాన మని పర తంత్రజ్ఞానమును జెప్పనగును ఇట్టి ప్రమాణసిద్ధమగు జ్ఞానమువలన సర్వప్రమాణాతీతమైన పరమసత్యము తెలియఁబడదు అద్వితీయమగు దివ్యశక్తి మనలోఁగూడ నున్నది కావున మనము పరమ సత్యమును గ్రహించు నతీంద్రియదృష్టి నార్జింపఁగలము బాహ్యదృశ్యములతో సంబంధములేకుండ నవిభాజ్యమై పూర్ణమైన యా శక్తి ప్రతివ్యక్తియందు గర్భితమై యున్నది భిన్నోపాధికల్పనముల కాధారభూతములైన దేశకాలములకు బద్ధమైన దృష్టికి ద్వైతము గోచరించును అలయ మున కనేకత్వము లేదు కాని, దానిరూపాంతరము లనంతములై దేశ కాలములందు గోచరించును ఏ యవస్థయందు సర్వవిరోధములునశించి, భావాభావసమానత దృశ్య మగునో దానినే యోగాచారులు 'తథతా' నామమునఁ జెప్పిరి ౧

---

౧ చూడు మహాయాన సూత్రాలంకారము,

జగత్సత్యవాదులతో నేకీభవించి, యోగాచారులు జగద్వస్తుజాలమును సంస్కృతా సంస్కృతములని రెండు విధములుగా విభజించిరి సంస్కృత ధర్మములనుగూడ వీరు తిరిగి ద్వివిభాగ మొనర్చిరి కాని జగత్సత్యవాదులు జడపదార్థమునకుఁ బ్రధానస్థాన మీయగా, యోగాచారులు చిత్తమున కగ్రస్థాన మిచ్చిరి "చిత్తమే సర్వవస్తు మూల ద్రవ్యము, చిత్తమునకు రెండు రూపము లున్నవి, లక్షణము లేక బాహ్య రూపము, భావము లేక ఆంతరంగిక రూపము మొదటిది చంచల స్వభావము, రెండవది నిశ్చలరూపము వస్తువులను దిలకించుటయు వాని భావరూపముల నందుకొనుటయు నీ రెండును చిత్తకార్యములు మొత్తము చిత్తధర్మము లెనిమిది పంచేంద్రియములకుఁ జెందిన వైదు నారవ దంతఃకరణము, నేడవది విజ్ఞానము, నెనిమిదవ దాలయ విజ్ఞానము ౧

---

౧ శంకరుఁ డిట్లు వ్రాసెను "ఈ సిద్ధాంతమునుగూర్చి యే మిట్లు విమర్శించుచున్నాము బౌద్ధులు చెప్పిన ద్వివిధవర్గములు అనగా సంస్కృతా సంస్కృతధర్మములు—అణువుచే నేర్పడిన భూతములు భూతవస్తుజాలము పంచస్కంధముల నేర్పడినవో రుజువుచేయఁబడలేదు కారణకవస్తుసముచ్చయకారణములైన భాగములకు జ్ఞానము లేదు వస్తుసముచ్చయములో నదివరకే చైతన్యమున్నయెడల నపుడు జ్ఞానమున్నదని చెప్పుటకు వీలుండును నిత్యమైన యొక జ్ఞానముగల యాత్మను కాని జగదీశ్వరుని గాని బౌద్ధు లంగీకరింపరు లేక అణువులు స్కంధములు తమ స్వశక్తిచేతనే కలియుచున్నవని చెప్పుటకును వీలులేదు ఏలన, దానికిఁ గ్రియాశక్తి యున్నచో నది యెన్నడు విశ్రాంతి నొందదు ఈ యణుసముచ్చయము చేయు క్రియాశక్తి ఆలయవిజ్ఞాన ప్రవాహమందున్నదనుటకును వీలులేదు ఆలయవిజ్ఞాన మేకజ్ఞానమా కాదా యనున ది నిశ్చయముచేయవలెను ఏకజ్ఞానమైనచో నది నిత్యమైనదికావలెను అప్పుడది వేదాంతము చెప్పు నిత్యాత్మ యగును అనిత్యము క్షణికములైనచో నణుసంచలనశక్తి దానికుండఁజాలదు ఆలయవిజ్ఞానము కేవలదశాపరంపరయైనచో నసలె చర్చింప నవసరము లేదు అందుచే నణువులు తామే కలిసి పదార్థములఁ జేయుచున్నవను వాదము సరియైనది పదార్థములు కాదు కాని యీ లేకున్నచో సంసారప్రవాహము నిలిచిపోవును కావున నవి యున్నవని స్పష్టము (వేదాంత సూత్ర భాష్యము టి థిబో గారిది పుటలు ౪౦౩-౪) వస్తూత్పత్తి కవిద్యే కారణము కాఁజాలదు దీని నాశ్రయించి యవిద్య నిలుచునో దాని కది యెట్లు కారణము కాఁగలదు మఱియు కారణసిద్ధాంతమును సక్రమముగా నిర్ణయింపఁబడ లేదు

అసంస్కృత ధర్మములారు ఆకాశ మనంతము మార్పులు లేనిది, కేవల భావాత్మకము, పూర్ణజ్ఞానముచే సర్వవిధ క్లేశములను నిర్మూలించునది ప్రతిసంఖ్యానిరోధము, పూర్ణజ్ఞానసాహాయ్యము లేకుండగనే సర్వదుఃఖములను నశింపఁజేయునది అప్రతిసంఖ్యానిరోధము, సర్వపదవీ వ్యామోహములను జయించినది అచలస్థితి, సంజ్ఞావేదనా నిరోధము, ఈ యైదును వేర్వేరు గావు, జగత్తుయొక్క నిత్యస్వరూపమును గూర్చి మనము గుర్తుకొలకువయోగించిన పరిభాష, ఉత్తమస్థితి నిచ్చు వివిధ దశావిశేషములని మనము వీని నర్థము చేసికొనవచ్చును ధర్మపాలుఁ డిట్లు చెప్పినాఁడు, "అవన్నియు సత్పదార్థముయొక్క భిన్నములగు నంశారూపములు" యోగాచారుల పరమతత్త్వము 'తథత' "ఇది సర్వాతీతమైన పరమసత్యము దీని స్వరూపము సత్యము నిత్యము నైనదగుటచే దీనిని తథత యనిరి" దీని స్వరూపము భాషాతీతము, అనిర్వచనీయము ౧ దానిని శూన్యముగా మనము పొరపడుదుమోయని 'భావ' మని చెప్పఁబడెను అసంగుఁ డిట్లు చెప్పెను, "ఇది భావమునుగా దభావమును గాదు అది యిట్టి దట్టిదని చెప్పలేము అది జనించదు, మరణించదు దానికి వృద్ధిక్షయములు లేవు అది పవిత్రమునుగా దపవిత్రమును గాదు ఇట్టిదే పరమార్థ లక్షణము"

జీవత్వములేక అభావ లక్షణముతోఁ గలిసినప్పుడు 'తథత' నే ఆలయవిజ్ఞాన మందురు సత్పదార్థమును విజ్ఞానము లేక చిత్స్వరూపముగా గ్రహించినంతనే, జీవత్వము నందుఁ బ్రవేశపెట్టినాము ఆలయమందు నిత్యమైన భిన్నత్వ మున్నది ఇచటి స్వయంప్రకాశమైన విజ్ఞాన మున్నది హెగెల్‌యొక్క పూర్ణ సద్రూపమిదియే ౨ సత్తునుండి మన మాలయ విజ్ఞానమునకుఁ బోయినంతనే, విజ్ఞానముతోఁ

౧ వసుబంధువు ౨ స్వయం జ్ఞానపూర్ణమైన యొక పరమాత్మ యున్నదనియు సర్వజగద్వ్యాపార మాతని ప్రదర్శనమే యనియుఁ బ్రపంచములోని కేవలభాగములుగాఁగాక పరమాత్మయొక్క స్వయంజ్ఞానశక్తిలో మన మంశమాత్రులమనియు నాతని ప్రపంచ వ్యాపారమునందు భాగస్వాముల మనియు నందుచే మనకు ధర్మమతానుష్ఠానముల కిదియే యాధారమనియు హెగెల్ మహాశయుని యుపదేశసారాంశ మని మేము నిశ్చయించుచున్నాము

(టి హెచ్చి గ్రీన్ వర్క్సు), వాల్యూము ౩ పు ౧౪౬)

బాటు దేశము జీవముతోఁ బాటు అనాత్మ రూపమును గాంచును సత్తుయొక్క ప్రత్యేక రూపాంతరమే దేశము, దానికి నిజమైన స్థితిలేదు అవిద్యారహితమైన మనస్సు నెదుట గోచరించు నసత్యదృశ్యమే జగద్రూపము అవిద్యానాశనముతో జగద్రూపము న దృశ్య మగును దేశము వ్యావహారికముగా నిజము నిత్యమునైనది అవిద్యా సంజాత ప్రదర్శనము లౌ మూలసత్పదార్థము నంటవు ఇదియే అర్వాచీన వేదాంతమందలి వివర్తవాదము "జ్ఞానైకరూపమునందు ద్వైత దర్శనము మిథ్యయే"[1] మఱియు, "అంతరంగికభావము బాహ్య రూపముగా గోచరించును"[2] ఏకైక సత్య మవిద్యాశక్తి వలన లోకముగాఁ గన్పట్టుచున్నది ఏవిధముగ సర్వవస్తువులు సత్పదార్థ మందున్నవో మనకుఁ దెలియదు అన్నియు నందే యున్నవోఁ బరిణామమున కవసరములేదు అందులేనిచో, సత్పదార్థము వాని నుత్పన్నము చేయుచో, నది మార్పు గలదగును సర్వానుభవ కారణమైన అవిద్య, ఆలయ విజ్ఞానముతో నెట్లారంభ మగుచున్నదో మనకుఁ దెలియదు 'సర్వవిజ్ఞాన మనోరూపముల విద్యారూపములైనను నవిద్య, పరమార్థముతో నొకటియు వేరునుగాద నై యున్నది ఒక దృష్టిలో నది యనిత్యము, వేరొక దృష్టిలో నది యవినాశము" 'జ్ఞానాజ్ఞానములు రెండు నొకటే కుండలన్నియు భిన్నరూపములైనను, నొకే మృత్తికనుండి చేయఁబడినవి"[3] తథత ప్రథమ సత్యము ఆలయావిద్యలు తరువాత వచ్చును తరువాత జీవాత్మలు, వస్తువులు పరస్పర పోషకములై జనించును

ప్రతివ్యక్తియందును నహంభావము తదతీతసత్పదార్థముగూడ నున్నది మన కవిద్య యున్నంతకాల మహంభావ ముండును మానవులలోని భిన్నత్వమున కవిద్యాశక్తియే కారణము సర్వజీవులొకే గుణసామ్యమును గలిగియున్నను, ననాదినుండి యహంభావ కారణమై పనిచేయుచున్న యవిద్యా పరిమాణము గంగాసైకత రేణువుల కంటె నధికసంఖ్యాకమగు దశలలోనుండి పనిచేయుచుండుటచే నీ

---

1 మజాకి పుట 108 2 స ద సం పుట 58 3 స ద సం పుట 58

మజకి పుట ... 3 సుజకి పుటలు 88

భిన్నత్వ మనంతముగా నున్నది "౧ మన చిత్త మజ్ఞాన కలుషితమై భిన్న వ్యక్తిత్వ దర్శన ప్రవృత్తి మగ్నమైనది, ఇదియే సంసారము కర్మవాసనావశమై సంసారచక్ర మనవరతమై సాగుచున్నది ఆలయము లేక చిత్తము మనము చూచు వస్తువుల కాధారము మన పూర్వకర్మ బీజము లిందుండి పెంపొందు చుండును ఆలయము లేక చిత్తము నందు రక్షితములై యున్న కర్మబీజములు సుఖదుఃఖ సదసత్కర్మఫల రూపములై పరిణమించు చున్నవి అందుఁగొన్ని బీజములు కలుష పూర్ణములై ౨ సంసారహేతువు లగును కొన్నిబీజములు పవిత్రములైన వగుటచే మోక్షహేతువు లగుచున్నవి మనలో గర్భితమై యున్న పరమార్థసత్యమే మనకుఁ బరచింతను గలిగించు చున్నది

కాని, మనలోఁ బరమాత్మయున్నంత మాత్రమున మనకు ముక్తి లభింపదు హేతుప్రత్యయభేదము చెప్పఁబడినది దారువు యొక్క మండుస్వభావ మగ్నికి హేతువు, కాని దానికి మనము నిప్పు ముట్టించకున్నచో నది యంటుకొనదు అదేవిధముగాఁ బరమాత్మ మోక్షహేతువైనను, ధర్మజ్ఞానాభ్యాస మవసరము అసంగు డిట్లు వ్రాసినాఁడు, "సంపత్సుఖాసక్తివిడిచి, నియమోల్లంఘనమునం దీషన్మాత్ర ప్రీతియు లేక, దోషముల వలన దైన్యము నొందక, సత్క్రియాచరణ కాలము నందెట్టి చలనము శ్రద్ధాభక్తులందు లేకుండఁజూచుకొని, లోకము కలుగఁ జేయు నాందోళనా వైకల్యములకు వశులై, చిత్తప్రశాంతిని చెడఁగొట్టుకొనక యేకాగ్రత నభ్యసించు, వస్తుస్వరూపముల యాథార్థ్యమును సక్రమ జ్ఞానముచే గ్రహించుచు బోధిసత్త్వులు విజ్ఞానమాత్ర సత్యమును దర్శింతురు" యోగాచారులు యోగాభ్యాసము చేయుదురు యోగ మనుభవజ్ఞాన మిచ్చును, బుద్ధిజ్ఞానము వ్యవహారజ్ఞానమును మాత్రమే చేకూర్చును పరమార్థదర్శనమునకు యోగశిక్షణ మవసరము మనస్సునం దవిద్యాకాలుష్యము పూర్తిగా నశించిన యెడల నందు సత్యము ప్రతిఫలించును ౩

---

౧ సుజుకి పుట ౮౯ ౨ సాస్రవబీజము

౩ స్పినోజా ధర్మశాస్త్రమునఁ దుది పుస్తకమును జూడుఁడు కామవిగ్రహముపలన మానవునిలో నంతర్భూతమైయున్న తేజస్సమన్వయరూపమైన యనంతశక్తి అజ్ఞానదుఃఖాలయ విముక్తిగాంచును కామవశమైన మానసమున కసత్యము సత్యముగాఁదోఁచును కామముచేఁగలుగు మానసాందోళనములు తొలఁగిపోయినపుడు, ఈ ద్రహస్యస్వయం దర్శనసిద్ధి చేకూరును

మనస్సును శుద్ధమొనర్చి, స్వస్వరూప తేజా విలసిల్లె వ్యక్తి నిర్వాణము "నిత్యమైన పరచింతాభ్యాసముచే సర్వహృత్కలుషముల నడంచి, భిన్నవస్తురూపముల దర్శింపంజేయు నవి ఙ్ఞానమునుండి వ్యక్తమైన స్వచ్ఛజ్ఞానము నార్జించి, మహోన్నతస్థితి చేర ముక్తి నొందుదుము" విజ్ఞానమాత్ర శాస్త్రము నిర్వాణము చతుర్విధమని చెప్పుచున్నది (౧) సర్వవస్త్వంతర్గతమైన వాసన సత్స్వరూపముగా నున్న ధర్మకాయమే నిర్వాణము సర్వచేతనులలో నీ నిర్వాణము గర్భితమైయున్నది (౨) ఉపాధిశేషనిర్వాణము ఇది సశేష ముక్తి మనకు సర్వతంత్ర మోహములును నశించినను, భౌతిక శృంఖలా బద్ధులమై యుండను దుఃఖవశులమై యుందుము (౩) అనుపాధి శేష నిర్వాణము, ఇది సర్వబంధ విముక్తి (౪) పూర్ణజ్ఞాన సమన్వితమై, లోక సంగ్రహైక సాధనమగునది యుక్తియు నిర్వాణము

సర్వ సత్యమునకును విజ్ఞాన మవలంబమని వాదించి, యోగాచార సిద్ధాంతము, తర్కశాస్త్రమునకు మహోపకార మొనర్చినది కాని మానసికేతరమైన వస్తువులు లేని లోకము కాని లేదని బలముగా వాదించి, తన దౌర్బల్యమును ప్రకటించు కొన్నది ఆలయ విజ్ఞాన శబ్దమునకు నిశ్చితార్థమును జెప్ప లేదు వస్తుమాత్రమైన ఆధిభౌ రూపమే ఆలయ విజ్ఞాన మనియు, సర్వప్రపంచ రూపభావము లప్ర శ్యము లైనపుడు మిగులునదదియే యనియుం గొన్నితావులం జెప్పం బడినది కొన్నితావుల నది సర్వరూపాశ్రయమైన విజ్ఞానరూప మని వచింపంబడినది అభావముతోం గూడిన విశ్వమానస మని యొకచోం చెప్పంబడినది వ్యక్తిగతమైన విజ్ఞానవాహిని యని యింకొకచో నిర్వచింపంబడినది ప్రధానవిషయ మైన దీనిని గూర్చి స్పష్టనిర్వచన ...వమువలన, సహజముగ బెక్కు విమర్శలకు గురియైనది

౫ మాధ్యమికులు[1]

మాధ్యమికతత్త్వ మతి ప్రాచీనమైనది, దీని బీజములు బుద్ధుని యుపదేశములలోఁ గలవు తన మార్గమును బుద్ధుఁడు మధ్యమ మార్గ మని చెప్పినాఁడు భౌతిక భోగలాలసత్వమ నొక వంకను, దేహ కార్శ్యములతోఁ గూడిన కఠిననిష్ఠాజపాదుల నొక వంక నాతఁడు నిర సించినాఁడు తత్త్వము నందుఁ గూడ నాతఁ డతివాదములను ఖండిం చెను సర్వ దృశ్యములు సత్యము లనియు లేక సర్వము మిథ్య

---

౧ దాక్షిణాత్య బ్రాహ్మణుఁడైన నాగార్జున విరచితమైన మాధ్యమికసూత్ర గ్రంథమే మాధ్యమిక శాఖకు ముఖ్యగ్రంథము నాగార్జునుని జీవితమును క్రీ శ ౪౦౧ సంవత్సరములో చైనాభాషలోని కనువదించిన కుమారజీవుఁడు క్రీ శ ౨ వ శతాబ్ది ములో నాగార్జునుఁడు జీవించినాఁడని తెల్పినాఁడు కని నాగార్జున తత్త్వసంప్రదాయము క్రీ. శ ప్రథమశతాబ్దమునకుఁ జెందినదే క్రీ పూ మొదటిశతాబ్దమున నాతఁడుండె నను వాద మొకటి కలదు దలైలామాయొక్క పురాతన గ్రంథములలో రక్షింపఁబడిన చరిత్ర నమ్మఁదగిన దైనచో క్రీ పూ ౨౧౨ నందు జనించిన ధీరభద్రుని నాగార్జునుఁడు బౌద్ధ మతావలంబి నొనర్చెనని శరచ్చంద్రదాసు వ్రాసినాఁడు బుద్ధుని మరణానంతరము ౪౦౦ ప్రాంతమున దక్షిణకోసలమందు నాగార్జునుఁడు జనించి పరిపూర్ణజ్ఞానియగు బోధి సత్త్వుఁ డయ్యెనని చైనాయాత్రికుఁడైన యువాన్చ్వాంగు తెలిపినాఁడు క్రీ శ ౪౦౦ నాగార్జునుని కాలమని డాక్టరు విద్యాభూషణు నభిప్రాయము కుమారజీవుఁడాతని జీవితాను వాదముచేసిన క్రీ శ ౪౦౧ సంవత్సరము దాటియుండఁడని చెప్పవచ్చును న్యాయ సూత్రములు చెప్పిన షోడశప్రమాణముల జ్ఞానము లన కున్నట్లు నాగార్జునుడు సూచించి నాఁడు వానిపై నొకవ్యాప్తిని గూడ నాతఁడు రచించినాఁడు పంచపదాత్మకమైన తర్క వాక్యము నాతఁడు త్రిపదాత్మకము చేసెను ఉపాయకౌశల్యహృదయ మను నింకొక తర్కగ్రంథమం దాతఁడు వాదకళా ప్రపంచము చేసినాఁడు విగ్రహవ్యావర్తని కారిక యందు, నాగార్జునుఁడు న్యాయపక్ష సిద్ధాంతమును ఖండించెను వాత్స్యాయనుఁ డీతని భావముల నెరుఁగును మాధ్యమిక సూత్రములకు సంస్కృతభాష్యము రచించిన చంద్రకీర్తి యించుమించుగా క్రీ శ ౭ వ శతాబ్దములోనివాఁడు క్రీ శ ౭ వ శతాబ్దము వాఁడైన శాంతిదేవుఁడు మాధ్యమికుఁడని కొందరును, యోగాచారుఁడని కొందరును జెప్పు చున్నారు ఇతఁడు తన గ్రంథములైన బోధిచర్యావతారము శిక్షాసముచ్చయములలో సంవృతి, పరమార్థములను ద్వివిధ సత్యముల నంగీకరించి శూన్యసిద్ధాంతమును సమ ర్థించెను అనుకంపాంతరంగుఁడవై శూన్యమును నమ్మి సత్క్రియాచరణముచేఁ బుణ్యము నార్జింపుము" (శిక్షాసముచ్చయము ౨౭౮-౨౭౯) మాధ్యమిక సిద్ధాంతము నిశుల తత్త్వముల విమర్శించినది

యనియుఁ జెప్పు వాదములు, అతిభావాభావ వాదముల మధ్యమ
మార్గమునే మాధ్యమిక తత్త్వ మవలంబించినది భారతీయ మహో
త్కృష్ట వైజ్ఞానికులలో నొకఁడు జగత్సత్య వాదులలోను విజ్ఞానవాదుల
లోను కంటె, నీ తత్త్వమం దనుభవ పరిశీలనము మిక్కిలి సునిశితముగా
నుండును స్వార్థరహితమైన మానసికోత్సాహము, తత్త్వాన్వేషణో
ద్రేకము నిరపేక్షమైన స్వచ్ఛసంపూర్ణ తత్త్వ నిర్మాణమున కాతనిఁ బ్రేరే
పించినవి ఆతని తత్త్వ మొకప్పుడు సంశయ వాదమును, వేఱొకప్పుడు
యోగపద్ధతిని బ్రదర్శించును మానవుని జ్ఞానము పరిచ్ఛిన్నమైన
కారణముచే సంశయాత్మక మైనది, కాని, సత్యము యొక్క పూర్ణ ప్రమాణ
మందాతనికి విశ్వాసమున్నది ఆతని సంశయ వాదము బౌద్ధ సంబంధి
ఆతని నిర్గుణతత్త్వ ముపనిషత్తుల నుండి స్వీకృతము అంతర్దృష్టిలేని
వ్యర్థపదజాలముచేతను నౌదాసీన్యముచేతను మన వ్యవహార విజ్ఞానము
భావ వైరుధ్యములను గప్పివేయుచున్న పద్ధతిని నాగార్జునుఁ డుత్తమ
తాత్త్వికోత్సాహ పరవశుఁడై ప్రదర్శించును సత్యమునుగూర్చి
యోగాచారులు వచించిన పరిచ్ఛిన్న భావములనుండి, నాగార్జునుఁడు
సంశయ వాదమును గల్పించును కాని నాగార్జునుని తత్త్వము సందుఁ
బ్రధానాంశ ముపనిషత్ప్రోక్తమైన యద్వైతమే ఉపనిషత్సిద్ధాంత
పునఃప్రకటనము మాత్రమే మనకు నాగార్జునిలో గోచరించునని తలఁ
చుట వ్యర్థభ్రాంతియే యగును ఆతఁడు తన తాత్త్వికోత్సాహము
నుపనిషత్తుల నుండియే స్వీకరించినను, బౌద్ధభావ వాతావరణమును
మనమునం దుంచుకొనియే యాతఁడు తన తత్త్వమును గల్పించెను
ఆతని తత్త్వము ప్రజ్ఞాపారమితముపై నాధారపడి యున్నదని చెప్పు
దురు గాని, నిజముగా నాతఁడు కల్పించిన తత్త్వ మపూర్వమైన
నూత్నతను గలిగి యున్నది విజ్ఞానవాదమునకుఁ బూర్వమే శూన్య
వాద ముదయించె నని చెప్పుదురు కాని, యది సత్య మని నిర్ణయింపఁ
జాలము రెండును సమకాలికములై పెంపొంది యుండవచ్చును
ఎట్లైనను మన విషయప్రదర్శన విధానము రెంటికిఁగల తార్కిక సంబంధ
మును సూచించును

౬ జ్ఞానసిద్ధాంతము

మనము దర్శనములనుండి, వానికిఁ గారణములైన వస్తువుల నెఱుఁగఁజాలకున్నచో, దర్శనముల కతీతమై, దర్శించుచున్న స్వయం జ్ఞాన శక్తి నెట్లు తెలియఁగలము? బాహ్యజగత్తునకు లేని యస్తిత్వము, విజ్ఞానభావముల కున్నదని యెట్లుచెప్పఁగలము? ఏలన రెండును క్షణిక దృశ్యవర్గములే చూచుట అనుభవించుట, సంకల్పించుట మున్నగు క్రియలతో సంబంధములేని విజ్ఞానస్వరూప మెట్టిదో మన మెఱుఁగము వస్తువు వస్తుగుణములకు భిన్నముకాదు అయినచో నది దుర్గ్రాహ్యము కావున బాహ్యప్రపంచ మాంతరంగిక జగత్తునకు రూపాంతరమని తలఁచి, ద్రష్టయే సర్వస్వరూపియని చెప్పనవసరము లేదు వ్యవహారప్రపంచ దర్శనము విచ్ఛిన్నతలేని యొక ద్రష్టపై నాధారపడియున్నదని యోగాచారులు తలఁచినారు ఇంకొక యడుగు ముందుకేగి, ఆత్మకాదు గదా, ఆత్మయొక్క నీడయైన లేదని వాదించిరి యోగాచారుల వాదము సిద్ధమైనచో మనము తెలిసికొనుటకు వస్తువులే లేవు జ్ఞేయములగు వస్తువులు లేనిదే, విజ్ఞానాస్తిత్వమును బోవును ౧ దృశ్యము లేనిదే ద్రష్టయు లేఁడు ఈ విధముగా నిత్యమగు నాలయమును మాధ్యమికుఁడు తిరస్కరించి, భావపరంపరను ప్రవాహములో విడిచిపెట్టెను బాహ్యవస్తుసంబంధములు గోచరింపనినాఁడు, బాహ్యజగత్తు నుండదు బాహ్యాభ్యంతర వస్తుజగత్తులు రెండును శూన్యములే యగును మన జాగ్రదవస్థయు నొకవిధమైన స్వప్నమే యని మాధ్యమికుఁడు చెప్పను అవ్యాహతమైన తార్కికయుక్తి ననుసరించి, ద్రష్టృదృశ్య స్వరూప స్వభావము లనిర్వచనీయములని మాధ్యమికుఁడు గ్రహించినాఁడు శాస్త్రజ్ఞానము, లోకజ్ఞానము ప్రమాణములే వాని ప్రయోజనమును విలువ గలదే కాని, యవి పరమసత్యములు కావు ప్రపంచము మిథ్యయను మాధ్యమిక సిద్ధాంతమును గూర్చిన స్పష్టార్థవివరణమునకు ముందు, మాధ్యమికుఁ డెట్టి భావముల వలన నీ సిద్ధాంతమును గల్పించెనో మనము చూతము

---

౧ [illegible]

అతిభావాభావ మధ్యమమార్గమే మాధ్యమికమార్గ మని [illegible] చెప్పుచున్నది. జగత్తు నిజమైన దైనచో నందు మార్పులెన్నఁడు నుండఁజాలవు. ప్రపంచము పరిణామగతమైన దైనచోఁ గ్రమాభివృద్ధి వికాసముల కవకాశ మున్నది. నాగార్జునునిఁ గూర్చి చెప్పుచు నిట్లు [illegible] కీర్తి వచించెను: "ప్రతివస్తువునకు నాత్మసత్త్వ మున్నచో, [illegible] స్థితి నుండి యింకొక స్థితికిఁ బరివర్తన ముండఁజాలదు. అట్టి సం[illegible]ము [illegible] మానవుఁడు క్రమోన్నతపదవి నొందుట కవకాశ మెచ్చట నున్నది? పరిపూర్ణము సత్యమునైన ప్రపంచములో నేకర్మయుఁ జేయుట [illegible] ముండదు. అందుచేఁ బ్రపంచ మసత్యము కావలెను. నా[illegible] డిట్లడుగు చున్నాఁడు: "శూన్య సిద్ధాంతమును నీవు ని[illegible]సించిన [illegible] గారణ సిద్ధాంతమును నిరసింపవలెను. ఆత్మసత్త్వ మనునది య[illegible] నగణిత సంఖ్యాకవస్తుజాలము జన్మించనివి, నాశనములేనివి కావలెను. దీని యర్థము శాశ్వత శూన్యత్వమే. శూన్యత్వము లేనిచో, [illegible] బొందుట కవకాశమును, దుఃఖనాశనమునకుఁ, గామోన్మూలనమున [illegible] నవకాశమే యుండదు." [illegible] పరిణామము జగత్స్వభావ [illegible], దానినిఁ బరిపూర్ణ సత్యముగా మన మంగీకరింపఁ జాలము [illegible] పరమార్థసత్యము కాదనినంత మాత్రమున, నాగార్జునుఁడు [illegible]గత్తును మిథ్య యనియు వాదింపఁడు.

ప్రతీత్యసముత్పాదసిద్ధాంతము నుండి మాధ్యమికుల [illegible] వాద ముదయించినది. ఒకటి వెనుక నొకటి యవిచ్ఛిన్న [illegible] వచ్చు ధర్మసముచ్చయమే వస్తువు. మానవుఁడొక ధర్మస[illegible] మానవుని వేదన సంకల్పము భావము అన్నియు ధర్మములు. [illegible]తిక ధర్మసముచ్చయ రూపమే యొక వాహనము. భౌతిక మాన[illegible] ధర్మ సమూహమే మానవుఁడు, ఈ సమూహమే యాతనికి వ్యక్తి [illegible] భ్రాంతిని గల్పించును. ఈ ధర్మములకు వేరుగా, వాహనము, మనుజుఁడు భావ స్థితినే కలిగి యున్నారు. ధర్మములే యున్నవి. అవి [illegible] భిన్న దశా పరంపరలలో [illegible] యంతర్దశలు. ప్రతి [illegible]వము నకు నించు మించుగా బాహ్యమునఁ బ్రత్యయ రూపమున ననేక ధర్మము లున్నవి.

అధ్యాయము —౪

చూడఁబడు వస్తువు, నేత్రము, మున్నగునవి, కాని దాని సరియగు హేతువు వేఱొక పూర్వభావమే, ఎట్లనగా, దీపముయొక్క ప్రతిక్షణమునకు, నూనె వత్తి మున్నగునవి ప్రత్యయధర్మములై యున్నను, ప్రతిక్షణదీపమునకుఁ బూర్వక్షణ దీపమే హేతువు ఏదియు స్వతంత్రమైనది లేదు ప్రతివస్తువు వస్త్వంతరముపై నాధారపడి యున్నది సర్వధర్మములు, ధర్మసముచ్చయములు నసత్యము లని మాధ్యమికులు నిరసింపరు, కాని యవి క్షణికములు ననిత్యములు నని చెప్పుదురు ౧ కాని వారుచేయు వాద సమ్మయత్వమున నొకప్పుడు ధర్మము లన్నియుఁ మిథ్య యనియుఁ జెప్పక పోలేదు

వస్తుతత్త్వమును నిర్ణయించు శక్తిలోపము, వస్తువే లేదనుటకుఁ దగిన హేతువగుచో, బాహ్యాభ్యంతర వస్తువు లెవ్వియును లే వనవచ్చును అవి అణువులో నణుసముచ్చయములో, సత్త్వ సంభవములో కావో మనము చెప్పఁజాలము కావున బాహ్య వస్తువు లసత్యము లని యోగాచారుల వాదము ఈ సిద్ధాంతమునకు మూలమైన నియమమును నాగార్జునుఁ డంగీకరించి, మనకుఁ దెలియని దసత్యమే యని నమ్మి, మనము నిశ్చయముగా నేదియుఁ జెప్పఁజాలము, కావున విజ్ఞానము నట్టిదే యని వాదించినాఁడు ఈ సందర్భముననే నాగార్జునుఁడు సంబంధ సిద్ధాంతమును గల్పించినాఁడు విజ్ఞాన సంబంధముచే సర్వవస్తువుల కస్తిత్వమున్నదని యోగాచారులు చెప్పిరి మన విజ్ఞానోపకరణము తప్ప వేఱొక యుపకరణము వస్తుజ్ఞాన మిచ్చునది మనకు లేదు సంబంధములే లోకములను నిర్మించిన పని నాగార్జునుఁ డంగీకరించినాఁడు సంబంధ బాహుళ్యరూపమే లోకము ఆకసమందలి నక్షత్రగ్రహమండల రాసులు, భూమిపై నున్న సర్వవస్తురాజి, బ్రహ్మాండములోని సర్వద్రవ్యములును, సత్త్వహీనములైనవి అవి భావకల్పిత సంబంధములు, కాని యీ సంబంధములైనను విదితములు గావు ప్రపంచమంతయు నవిదితసంబంధసముచ్చయ రూపమని నాగార్జునుఁడు నిశ్చ

---

౧ మనము వస్తువులనుగూర్చి సహేతుకముగాఁ బరిశీలించినచో దేని స్వరూపమూ మనకుఁ దెలియదు అందుచే సర్వవస్తువుల స్వస్వరూపము మనకుఁ దెలియదని చెప్పవలెను (లంకావతారసూత్రము - ౧౬౩)

యించినాఁడు పదార్థము, ఆత్మ, దేశకాలములు, కారణము, ద్రవ్యము, చలనము, శాంతి, మనఃకల్పిత దృశ్యజాలములే కాని, వాని కాధారమైన సత్త్వమేమియు లేదు సత్యము స్వయంసమన్వయ సమర్థమై యుండవలెను కాని మనము సత్యమును లేక యనుభవము నే ప్రమాణములచే స్థాపింప యత్నింతుమో, ఆ ప్రమాణము లస్పష్టములును, నాత్మ విరుద్ధములు నైనవి సత్యము మనకు జ్ఞానవస్తువు కావలెను కాని మన యనుభవసంబంధము లట్టి గుణమును గలిగియుండ లేదు స్వయంసమన్వయము లేని వస్తువులు గోచరింపవచ్చును గాని, యవి సత్యములుగావు బ్రాడ్లీతత్త్వము నిట్టి పద్ధతినే పట్టినది బ్రాడ్లీ తన తత్త్వనిర్మాణము నందుఁ జూపిన శాస్త్రీయ విజ్ఞాన సంపద్విలాసము నాగార్జునుఁడు చూపలేక పోయెను నాగార్జునుని కృషి యంత పరిపూర్ణ మైనదియుఁగాదు, శాస్త్రీయపద్ధతి ననుసరించియును లేదు బ్రాడ్లీకు శాస్త్రీయ తత్త్వరచనాకౌశలము నెడఁగల యుత్కంఠ నాగార్జునునికి లేదు కాని, నాగార్జునునికిఁ బ్రధానసూత్రము తెలియును, పునరుక్తి దోషము, లోపభూయిష్ఠము నైనను, నాతని సిద్ధాంతమునం దైక్యము కలదు

గతిలేక చలనముయొక్క ప్రమాణము సమర్థనీయముగ లేదు, దాని స్వభావము మనకుఁ దెలియదు ఒకవస్తు వొకే కాలమున రెండు స్థానములం దుండదు 'మన మొకమారు నడచిన మార్గమును మరలఁ ద్రొక్కము, ముందు నడువ వలసిన మార్గమున నడువము ఏ మార్గమున మన మిదివరకు నడువలేదో, ముందు నడువమో, యది దుర్గ్రాహ్యము "[illegible] మార్గమును రెండుగా విభజింపవచ్చును, ఇదివరకే గతించినది, రానున్నది, మూడవది లేదు మొదటిది గతించినది, రెండవదింకను రాలేదు అందుచే నడచుట దుస్సాధ్యము గతిలేక చలన రాహిత్యముయొక్క ఫలితములు తరువాత శ్లోకములలోఁ జెప్పఁ బడినవి [illegible] గతియే లేనపుడు గతినల్పువాఁడును లేఁడు 3 గతి లేనప్పుడు కర్త లేఁడు! లేనికర్తయెట్లు చలించును ? ''ఇది వఱకే గతించిన మార్గమున నడచుటకు నీ [illegible]రంభింపవు, రాఁబోవు మార్గమునను నీవు నడచుట కారం

[illegible]

భించక, గతించిపోవుచున్న మార్గమున నీ వుండక, దనిని గమించు చున్నావు?"[1] గతిని గమించువాని నొకటిగాఁ, జెప్పుటకు వీలులేదు, ఏలనఁ గతిలేని గమనము చేయువాఁ డుండఁజాలఁడు గతివేరు, గమనించువాఁడు వేరని యుందుమా, నడచువాఁడులేని నడక, నడకలేని నడచువాఁడు నుండుట కవకాశ మున్నది రెండు నొకటియుఁగాదు వేరును గాదు అందుచే గమనము, గమించువాఁడు, మార్గము మూడు నసత్యములై[2] లేక స్థితి నిజమని చెప్పఁగలమా? చలనము, మార్పు, విరతి, యన్నియు నర్థశూన్యములే చలనము, మార్పు నిజములై యుండఁగా, నాగార్జునుఁడు లేని సమస్యలఁ దెచ్చిపెట్టుచున్నాఁడని తోఁచవచ్చు కాని యవి గోచరింపవచ్చును గాని, వాని స్వరూప మేమి యని మనము నిర్ణయింప వలసియున్నది మనము తత్త్వపరిశీలనము చేయఁదలఁచినప్పుడు వాని యంతరహస్యములను మనము స్పష్టముగా నిర్ణయించవలెను గతి విరతులనుగూర్చి సమగ్ర జ్ఞానము మనకు లభించుటలేదు, అందుచే నవి పరమసత్యములు గావు, వ్యావహారిక ప్రయోజనముల కవసరమగు కల్పిత పదములే

సప్తమాధ్యాయమునం దుత్పత్తి స్థితి లయశీలములగు సంస్కృత ధర్మములను గూర్చి నాగార్జునుఁడు ప్రసంగించినాఁడు[3] ఉత్పత్తిస్థితి నాశనములు వేర్వేరుగా నొక సంస్కృతమునకు లక్షణములు గాకున్నచో, నవి కలసి, యేకకాలమున నొకే వస్తువునం దెట్లుండఁగలవు? ఒక వస్తువు ఉత్పత్తికాలమునందే నాశనమును, స్థితిని గలిగియుండకపోయినచో నది సంస్కృత మనఁబడదు అటులే మిగిలిన రెండు లక్షణములును, కాని మూడు లక్షణము లొకే కాలమందుండఁ జాలవు కాంతియు నంధకారము నొకే క్షణమం దుండనట్లే, సంస్కృతములు నిజములుగావు ౨౧-వ అధ్యాయమున నాతఁడు సంభవ నాశనములను గూర్చి చర్చించి యవి యసత్యము లని ఋజువుచేసినాఁడు ఇట్టి విమర్శదృష్టిలో నుత్పత్తి నాశనము లసాధ్యములు ౧౯-వ అధ్యాయమునందు భూతవర్తమాన భవిష్యద్దశలు గల కాల మర్థరహితప్రమాణ మని యాతఁడు రచించినాఁడు గతవిషయము సందేహవార్త, భవిష్యత్తు స్పష్టముగాఁ జెప్పరానిది ఈ

---

౧ ౨౫ ౧౨ ౨ ౨౫ ౧౪ ౧౮ ౩ ఉత్పాదస్థితిభంగ సమాహారస్వభావము

క్షణమే మనకు స్పష్టముగా ననుభవములో నున్నది కాని, భూత-భవి
ష్యత్తులులేని వర్తమానము దురూహ్యము కావున [illegible]
శూన్యమునుండి కల్పితమైన భావరూపము మాత్రమే [illegible]

ఒక వస్తువు దాని గుణములచే మనకుఁ దెలియును, వస్తుగుణము
లన్నియు మనకుఁ దెలిసినపుడు మనకు వస్తువు తెలిసిన [illegible],
గుణము లన్నియుఁ దెలియనిచో వస్తువును దెలియదు ఈ వి[illegible]
గూర్చి నాగార్జునుఁడు పంచమాధ్యాయమునఁ బ్రసంగించి [illegible]
జలాగ్ని వాయురాకాశములను విజ్ఞానమును ఒర్చించి, గుణ[illegible]
పూర్వమే వస్తువును లేదని నిర్ణయించెను ఏలన నిర్గుణపదార్థ[illegible]
[illegible] నిర్గుణపదార్థము వేరుగా నున్నచో నప్పుడు గుణము [illegible]
అవి నిర్గుణవస్తువునందు లేవు, స్వతంత్రముగా నుండఁజాలవు [illegible]
టను దానికిఁ దావు లేదు వస్తువు గుణములకు వేరై యుం[illegible]
ఒక వస్తువుకాని, గుణముకాని కానిదేదియును లేదు గుణము వస్తువును,
వస్తువు గుణమును జూపును, రెండు నొకటియో, వేరో మనకుఁ దెలి[illegible]
[illegible]-వ ప్రకరణమునందు వస్తు స్వభావమునుగూర్చి చర్చించు[illegible],
వస్తువులకు భావముకాని అభావముకాని ముఖ్యలక్షణముగాఁ జెప్ప వీలు
లేదని చూపినాఁడు వర్ణ కాఠిన్య మృదుత్వ రుచివాసనాది గుణములు
కేవల వ్యక్తిగతములు మన కింద్రియము లుండుటచే నవి యున్నవి
కన్నులేనిచో రంగును, శ్రోత్రము లేనిచో శబ్దమును లేవు, [illegible]
వేరైన విషయములపై గుణము లాధారపడియుండుట స్పష్ట[illegible]
అవి మన యింద్రియములపై నాధారపడియుండుటచే గుణములు
స్వతంత్రముగా సత్యములు గావు అవి స్వస్థితిని గలిగి యుండ
లేదు గుణము లింద్రియసంబంధము లగుటచే, బాహ్యాంతర్గుణ
విభాగమును నాగార్జునుఁడు చేయలేదు సర్వగుణములును కేవలము
'దృశ్య' మాత్రము లగుటచే నివి యే వస్తువులందు గోచరించునో యా
వస్తువులు నసత్యములే ఏలన గుణముల దోషము వస్తువులను జెందును
ఈ గుణములను గలిగియున్న వస్తువులను మనమెన్నఁడు తెలిసి[illegible]
మనము గుణములనే యెఱుఁగుదుము వస్తువుయొక్క స్వస్వరూప[illegible]

---

౧. తే అకాశస్థితే చేతసా [illegible] కుర్వ [illegible] ౧-వ అధ్యాయము

మన యనుభవమున కతీతమైనది కావున మనకు దాని స్థితియందలి నమ్మకము కేవలము మన యిచ్ఛపై నాధారపడియున్నది మనకుఁ దెలిసిన గుణములుకాక, వేరుగుణములు వస్తువుల కున్నవని చెప్పఁ జాలము గుణములను, వానిలో వానికిఁ బరస్పరవిరోధము లేకుండగా నొక జిగురువలె దన కంటిపెట్టుకొని యున్నదీ వస్తువైనచో నపుడు గుణముల యైక్యతకు సంబంధమే కారణము కావున వస్తువు నిరాధార గుణ సముచ్చయ భావకల్పితరూపము, విజ్ఞానవిషయమునై యున్నది విజ్ఞానము దాని స్థితి కాధారభూతమై యున్నది వస్తువు, గుణములు నన్యోన్యసంబంధము గలవి విడిగా నేవియు సత్యములుగావు అన్యోన్యాధారభూతములైన వస్తు, గుణములు పూర్ణసత్యములుగావు వ్యావహారికముగా గుణము లున్నది వస్తువని మనము చెప్పుకొనవచ్చును ఏలన నేదియో వెనుక నాధారముగా లేకున్నచో రూపభారాది గుణములు మన యూహింప నసాధ్యములు నిమిత్తధర్మము, అన్యాధారము, సాపేక్షత్వము, పరిమితత్వమునను సంబంధములపై నాధారపడి వస్తువులు సత్యములుగా గోచరించుచున్నవని నాగార్జునుఁడు తెలిపినాఁడు

మాధ్యమికసూత్ర చతుర్థ ప్రకరణమునందుఁ గారణ సంబంధముల వైరుద్ధ్యములు చూపఁబడినవి "ఒక వస్తువు తన కారణమునుండి వేరుగాఁ గాని, ఒక కారణము వస్తువునుండి వేరుగాఁ గాని దర్శింపఁబడదు వస్తుకారణము వస్తువునుండి వేరైనచోఁ, గారణములేని వస్తువున్నదని వక్కాణించి నట్లగును కారణములేని వస్తువు లేదు కాఁబట్టి, వస్తువునకు వేరై కారణమున్నదనుటయు సహేతుకముకాదు" కారణమునకు వేరైన కార్యమును, కార్యమునకు వేరైన కారణమును నుండుట సాధ్యము కాదని నాగార్జునుఁడు వాదించినాఁడు ఒక వస్తువు దానినుండియేకాని, యింకొక దానినుండికాని, రెంటినుండికాని యే కారణము లేకుండఁగాని జనింపదు అందుచేఁ దార్కికముగాఁ జూచినచో నుత్పత్తి కవకాశము లేదు. ౧ సత్యమగునదేదియు నుదయించదు తత్క్షణమున లేనికుండ

౧ స. స. నా. సం. ల. ४-౭ ౯ యీ వాదము నెట్లు నిర్మించినది ఏ కారణమును లేని వస్తువును సృజింపఁజాలదు ఉ॥ చతుర్భుజములు గలచక్రము ఉన్న దాని విషయములో నుత్పత్తి చెప్పవలెనన నదివరకే యున్నదాని కుత్పత్తి చెప్పవలెను ఒకే వస్తువున కుండుట లేకుండుటయు నేక కాలమునఁ జెప్పరాదు అస్తిత్వనాస్తిత్వములు రెంటను లేని వస్తు వున్నదనియుఁ జెప్పలేము

మరుక్షణములోనుండఁ జాలదు ఇది స్వవిఘాతోక్తి యగును వస్తువులు పరమ సత్యములు గావని మన మెఱింగి యుండగా, నవి యుట్టి వస్తువుల నెట్లుత్పత్తిచేయఁగలవు? కారణములను గూర్చి మనము చెప్పుకొను నప్పుడు, తర్కసిద్ధముగా మనము చెప్పుచుండుట లేదు ద్రష్టృదృశ్యములు, వస్తుగుణములు, దేశకాలములు నను వ్యావహారపదములను వాడుచున్నాము పారమార్థికముగాఁ జెప్ప వలయుచోఁ గార్య కారణములుగాని, యుత్పత్తి వినాశములుగానిలేవు ౧ కారణ మనఁగా మొత్తము సామగ్రియంతయు నని కొందరు చెప్పు నదియు నర్థరహితమని చూపఁబడినది ౨ ఈ చర్చ వలన మార్పునది నిరాధారమైనదని తెలియుచున్నది 'ఆ' మారి 'ఆ' యగును నాగార్జునుఁడిట్లు వాదించెను, 'అ మారి ఆ' కాఁగలుగుచో అ' యెప్పుడు 'ఆ' యేయై యుండవలెను లేకున్నచో 'అ యెన్నడును 'ఆ' కాఁజాలదు కాని అ' 'ఆ కాదు, ఏలన, 'అ' మారుచు 'ఆ' అయినదని చెప్పఁబడు చున్నది అందుచేఁ బరివర్తన మర్థమగునది కాదు కారణ ధర్మము మార్పునకు కారణము కాఁజాలదు, ఏలనఁ గారణ ధర్మము నిరాధారమైనదే

ఒక గుణము వస్తువున కాధారసంబంధము కలిగియున్నది రెండు నొకానొక సంబంధమును కలిగియున్నవి జ్ఞానజ్ఞేయము లట్టి సంబంధములే కలిగియున్నవి పారమార్థికముగా రెండు నసత్యములే, కాని వ్యావహారికముగా నవియున్నట్లు గోచరించును, కాని పరస్పరాధారభూతములై యవి యున్నంతకాలము నవి నిత్యములు గాఁజాలవు

ఒక కాలమున లేక దేశముననున్న దృశ్య మింకొక కాలమున లేక దేశముననున్న యింకొక దృశ్యముతో సామీప్య సంబంధమును గలిగి యుండవచ్చును గాని, దేశసంబంధములు వ్యావహారికములగుటచేఁ, బారమార్థికముగాఁ బూర్వాపరములు నిజములు కావని స్పష్టము

అంశమునకుఁ బూర్ణమునకుఁగల సంబంధము నూలునకు వస్త్రమునకుఁగల సంబంధము వంటిది దారములులేని వస్త్రముగాని, వస్త్రము లేని దారములుగాని యుండఁజాలవు రెంటిలోఁ నేదియు బారమార్థిక

---

౧ అ ౨౧ ౨ ౨౦ అ

సత్యముగాదు అంశశూన్యమైన పూర్ణము లేదు, పూర్ణములేని యంశలు లేవు రెండును పరస్పరాధారభూతములై యున్నవి కాని యీ సంబంధము కేవలము సంవృత్తి లేక భ్రాంతి ప్రపంచములోని వస్తువు లెవ్వియును పారమార్థిక సత్యములు గావు అవి పరస్పర సంబంధ మాత్రములై యున్నట్లు గోచరించును

షష్ఠాధ్యాయమున 'ఆత్మ' విషయము చర్చింపఁబడినది, గుణములకు వేరైన వస్తువు లేదను సూత్రము ననుసరించి, విజ్ఞానావస్థలకు వేరై 'ఆత్మ' లేదని తెలియుచున్నది పనిచేయుట, అనుభవించుట, ఆలోచించుట యను కార్యములకుఁ బూర్వ 'మాత్మ' లేదు నవమాధ్యాయములో నాగార్జుఁ డిట్లు చెప్పినాఁడు, చూచుట, వినుట, అనుభవించుట మున్నగు క్రియలు చేయున దాత్మయనియు, నీక్రియలకుఁ బూర్వమిది యున్న దనియుఁ గొందరు చెప్పుచున్నారు కాని, క్రియలకుఁ బూర్వ మాత్మ యున్నదని యెట్లు చెప్పఁగలము? అట్లుగా నాత్మ ముందే యున్నచోఁ, జూచుటలో నపుడు దానికి సంబంధము లేకున్నచో, నాత్మతో సంబంధములేని చూచుటయను క్రియ స్వతంత్రముగా జరుగదా? ఆత్మయు దర్శనాది క్రియలు నన్యోన్యాశ్రయములై యున్నవి మఱియుఁ జూచుట, వినుట మున్నగు సర్వకార్యముల కది పూర్వమే లేకున్నచో, నదియే యొక క్రియకును బూర్వముండఁ జాలదు చూచుట, వినుట, అనుభవించుట మున్నగున వన్నియు నొకే యాత్మకార్యములైనచో నాత్మప్రతిక్రియకుఁ బూర్వముండి యుండవలెను చూచుట, వినుట, యనుభవించుట మున్నగున వే ద్రవ్యముల నుండి యుదయించు చున్నవో, యా ద్రవ్యములం దాత్మ లేదు" చూచుట మున్నగు క్రియలు జరుగువరకు నాత్మ యున్నట్లు మనకుఁ దెలియదు అందుచే ని కార్యములకుఁ బూర్వ మాత్మ లేదు ఆత్మ యీ క్రియల కనంతరము నుదయింపదు దర్శనాది క్రియలు స్వతంత్రముగానే నడచుచున్నచో నాత్మతో నిమిత్త మేమి యున్నది? ఆత్మయు, దర్శనాదిక్రియలు నేక కాలముననే యున్నవి కాని యివి పరస్పరము

వేరై స్వతంత్రములైనఁగాని యేకకాలము నందుండఁ జాలవు ౧ బాహ్య జగత్తు లేదని నిరూపించుటకు యోగాచారు లుపయోగించిన హేతువాద మునే, ఆత్మ లేదని చెప్పుటకు నాగార్జునుఁ డుపయోగించెను బాహ్యము నకు గోచరించు లక్షణముల వెనుక జగత్తునకు నిజమైన యాధార మొక జడపదార్థ రూపమున లేనిచో, భావముల వెనుక నొక భావము కాని, ఆత్మ యేల యుండవలయును? అవిచ్ఛిన్నక్షణిక మానసిక దశా పరం పరయే యాత్మయని చెప్పవలెను విజ్ఞానము యొక్క స్వస్వరూప మెట్టిదో మనకుఁ దెలియదు అదియొక ప్రవాహము, భావపరంపరలను మనకుఁ బ్రదర్శించు నొక క్షేత్రము భౌతిక ప్రపంచ మున్నదను విశ్వాస మెంత సాహసమైనదో నిత్యమగు నాత్మయున్నదను విశ్వాసమును నాగార్జునుని దృష్టిలో నంత నిరాధారమైన సాహసమే భిన్నమానస కల్పనముల కవసరముగు రీతిని విజ్ఞానవిషయము లొక క్రమములో నిర్మింపఁబడి యున్న వనుటయు నూహాకల్పనమే వస్తువు లనఁగా నవి మన కెట్లు గోచరించుచున్నవో యవియే మన మొక భావప్రవాహమని కూడఁజెప్పరాదు విజ్ఞానదశలకు వేరుగా నొక యాత్మయున్నదని మన మంగీకరించుటకుఁ గారణము వ్యవహారప్రపంచము కొఱకే అష్టమాధ్యా యమునందు, ఆత్మభిన్నదశల్లు, ఆత్మకర్త, క్రియలు పరస్పరాధార భూతములను భావమును జెప్పఁబడెను “కర్మ ననుసరించియే కర్త యను శబ్దమును, కర్త ననుసరించియే కర్మయను శబ్దమును వచ్చినవి పారమార్థికముగాఁ జూచినచోఁ గర్తయు లేఁడు, కర్మయు లేదు ”౨

నిర్వచనము చేయుటకు వీలులేనిది జ్ఞానము వేదనల వలన భావములు జనించును, భావములు వేదనల నుత్పత్తి చేయును చెట్టు విత్తును, విత్తు చెట్టును జనింపఁజేయుచున్నవి దర్శనము స్వయం స్థితికలది కాదు ‘‘ఇదివరకే చూడఁబడిన దానిని నీ విప్పుడు చూచుట

---

౧ న్యాయకర్త్రీమ నాగార్జునుని యీ భావమునుగూర్చి ప్రసంగించి, దాని కిట్లు జవాబు చెప్పినది ఈ విధముగా నీవు దర్శనాదికమున కభావమును జెప్పినచో, నింద్రియ విషయాస్తిత్వము నెవ్వఁడును స్థాపింపఁజాలఁడు ఇంద్రియ విషయములు లేనిచో వానిని గూర్చి వాద మవసరము లేదు అందుచే నీ వాదము నిరాధారము సర్వసాక్ష్యములను నీవు నిరసించినచో, నీ నిరసనమునకు విలువ లేదు నీ యభావవాదమునకు విలువయుండ వలసినచో, నప్పుడు దర్శనాదికమును నీ వంగీకరించవలెను ” ౨ ౧౬ ౫ ౧౦

లేదు రాబోవుదానిని నీ విప్పుడు చూచుట లేదు గతములోఁగాని భవిష్యత్తులోఁగాని చూడఁబడని వస్తువున కస్తిత్వములేదని చెప్పవలెను ”[౧] “దృశ్యమును నేత్రేంద్రియము చూచుటలేదు, నేత్రేతరమెద్దియును జూచుట లేదు ఇఁకఁజూచునది మూఁడవ దేదియును లేదు ”[౨] మార్గము, గమనము, మార్గగామియు సత్యములైనట్లే, ద్రష్ట, దర్శనము, దృశ్యము కూడ నసత్యములు దర్శనము, దృశ్యవిషయములు పరస్పరాధారమైన అస్తిత్వమును గలిగియున్నవి దృష్టి లేకున్నచో రంగు లేదు రంగులు లేకున్నచో నేత్రేంద్రియమునకు దర్శనము లేదు “పుత్రుఁడు తల్లిదండ్రులపై నాధారపడినట్లు, నేత్రవేదనలు, రంగులపైనను, నేత్రములపైనను నాధారపడియున్నవి ” మనము చూచినది, మనవ్యక్తి గతమైనది కాదని నిశ్చయముగాఁ జెప్పఁజాలము ఒకే వస్తువు భిన్నవ్యక్తులకు వేరుగాను, నొకే వ్యక్తికి భిన్నకాలములలో భిన్నముగాను గోచరించును ౧౪-వ ప్రకరణములో ‘సంసర్గ’ మునుగూర్చి చర్చించి దానినిగూడ నాతఁడు తిరస్కరించినాఁడు మార్పులు, దశాపరంపరలు వచ్చుచుఁ బోవుచుండును ఒకదాని వెనుక నొకటి వచ్చు పారంపర్యమునైనను, నేకత్వానుభవముగల వ్యక్తి లేనిదే, సమర్థింపఁజాలము, కాని యీ యేకత్వముగల ‘ఆత్మ’ నిరాధారవస్తువని యిదివరకే చెప్పియుంటిమి

ఇఁక జాతిలక్షణములఁగూర్చి యేమి చెప్పవలెను? ఈ లక్షణములు వ్యక్తులకు వేరై స్వతంత్రముగా నున్నవా? లేక యెల్లప్పుడవి వ్యక్తులయందే గోచరించునా? మన జ్ఞానమంతయు భేదముపై నాధారపడియున్నది ఒక గోవననేమి? అదియొక అశ్వముకాదు, గొఱ్ఱెకాదు అనఁగా నావు-కాని దేదియు నావు కాదు ఒక గోవున్నదని చెప్పుటకు బదులుగా, నొక గుఱ్ఱముకాని యొక చెట్టుకాని లేదని చెప్పుచున్నాము మనజ్ఞానమంతయు వ్యావహారికసంబంధమయము, భేదపోషితము గుఱ్ఱము లేదు, ప్రపంచమును లేదు వీని స్వరూపమేమో మనకుఁ దెలియదు ఈ సమస్యారూపమిట్లు చెప్పఁబడెను! “ఒకవస్తుస్వరూప మితర వస్తువుల నుండి భేదము చేయనిదే మన మెఱుఁగఁజాలము ఒక వస్తువుయొక్క

౧ ౪౮౩ ౨ ౪౮౪

స్వస్వరూపము మనకుఁదెలియనిదే దాని కితర వస్తువులతో భేదమును దెలియఁజాలము ౧ వస్తువు లన్నియు నితరేతరసంబంధమయములు అన్నియు ననంతములగు కార్యకారణములపై నాధారపడినవగుటచే నే వస్తువునకును స్వయం స్థితిలేదు సర్వవస్తుగుణములును, వ్యావహారిక ములే కాని నిత్యములుగావు వస్తుసంబంధ బాంధవ్యసమూహములతో మనము కార్యము లొనర్చుచున్నాము ఈ సంబంధ బాంధవ్యములకుఁ బరస్పరసంయోగము లేదు ఇపుడు మనము చూచువస్తువులు సుషుప్తిలో లేవు స్వప్నవస్తువులు జాగ్రదవస్థలో లేవు నిత్యస్థితిగల వస్తువన్ని యవస్థలలోను గోచరింపవలెను భావము స్వీయజ్ఞానము లేనిది పరభావ జ్ఞానశూన్యమైనది సత్యము శాంతమే, జ్ఞానము సాధ్యము కాదు ౨ నాగార్జునుని నిశిత తర్క నిశ్చయ మిట్లున్నది

లోకమునకు వేరై దేవుఁడుగాని, దేవునకు వేరై లోకముగాని లేవు రెండును భ్రాంతిభావములే నాగార్జునుఁడు నిరసించిన యీ దేవుఁడు ప్రమాణజ్ఞాన మెఱుఁగని మూఢవిశ్వాసము గలవారి దేవుఁడు మాత్రమే యని మనము మఱవరాదు మహాయానమతమందు ధర్మకాయ స్వరూపుఁడైన దేవుని యందాతనికి నిర్మలభక్తి గలదు

అతిసాహసమైన తర్కముతో నాతఁడు జన్మస్థితి లయాత్మకమైన ప్రపంచము నిజముకాదని ఋజువుచేసినాఁడు ౩ దుఃఖము, ౪ సంస్కారములు, ౫ బంధమోక్షములు ౬ సర్వకార్యములు ౭ నసత్యములు అవి కేవల పరస్పరసంబంధభావములు వాని స్వరూప మజ్ఞేయము మానవ కోటియొక్క మతావసరముల కెంత విరుద్ధములుగా నున్నను, నాగార్జునుఁడు తన తర్కము చూపిన ఫలితములను సాహసముతోఁ బ్రకటించినాఁడు నిజమునకు బుద్ధుఁడు లేక తథాగతుఁడే లేఁడని తన తత్త్వమును ముగించి పారమార్థికదృష్టి ననుసరించి, సత్యాసత్యములకే

౧ యస్మాన్నహి స్వభావానాం ప్రత్యయాదిషు విద్యతే
అవిద్యమానే స్వభావే పరభావో న విద్యతే

౨ రూపాది వ్యతిరేకేన యథా కుంభో న విద్యతే
వాయ్వాదివ్యతిరేకేన తథా రూపం న విద్యతే

[illegible]

భేదమును లేదని నిరూపించినాఁడు నిజమైనదేదియు లేనప్పుడు దేని నపార్థము చేసికొందుము ౧ దుఃఖాది సత్యచతుష్టయము, ౨ నిర్వాణ భావములు ౩ నన్నియు నసత్యములే తన మాధ్యమికశాస్త్రమందలి ప్రథమవాక్యమునందే యాతఁడిట్లు చెప్పినాఁడు, చావులేదు, పుట్టుకలేదు, భేదములేదు, నిత్యత్వములేదు, అనేకత్వములేదు, ఏకత్వమునులేదు, ఉత్పత్తిలేదు, లయమునులేదు ” ఏదియును సత్యముగాదు దీనికి వ్యతిరేకార్థ మిదివరకే చెప్పఁబడెను దీనికిఁ బ్రత్యక్షసాక్ష్య మవసరము లేదు ఉన్నదానికిఁ గారణము కావలెనుగాని లేనిదాని కవసరములేదు ప్రపంచమునకు క్షణికదృశ్య రూప మున్నది వస్తువు లనిత్యములుగావు, నిత్యములును గావు, అవి జనించలేదు, నాశనము కాలేదు అవి సమానములుగా వసమానములును గావు వానికి వచ్చుటయు లేదు, పోవుట యును లేదు ఇదంతయు ననిత్యదృశ్యమే గుణములయొక్కయు వాని సంబంధముల యొక్కయు భావపరంపరయే జగము మన మీ యర్థ శూన్యములగు సంబంధములను నమ్ముచున్నాము వ్యవహార ప్రపంచ మున కుపయోగించు ప్రమాణములు పారమార్థిక సత్యములని తలఁచు శాస్త్ర విశ్వాసము నంధప్రాయమైనదే యని నాగార్జునుఁడు నిరసించి నాఁడు

సంబంధములవలన జగదస్తిత్వమునందు భ్రాంతి జనించు చున్నది కార్యకారణములు, పూర్ణము తదంశలు స్వయంస్థితి గలవి కాక, పరస్పరాధారములై, జగత్కల్పనము చేయుచున్నవి సంవృతి జ్ఞానము లేక వ్యవహారజ్ఞాన విషయమైన జగత్తున్నదని యీ ప్రమాణ ములు మనకు భ్రాంతిని జనింపఁజేయుచున్నవి దృశ్యముల అన్యోన్య సంబంధనిర్ణయముల కివి యనుకూలములుగా నున్నవి పారమార్థిక సత్యము నివి స్థాపింప యత్నించుచో నాత్మవిరుద్ధము లగును అవి తత్త్వా ధారములేని వ్యావహారిక ధర్మములకుఁ బనికివచ్చు సూత్రములు బ్రాడ్లీ తత్త్వవేత్త మనశ్శక్తి భావసంబంధములను గల్పించునుగాని, యది కల్పించు సంబంధములు సంబంధశూన్యములగు వస్తువులకేయని చెప్పినాఁడు నాగార్జునుఁడు గ్రీక్ తత్త్వజ్ఞునిభావముతో నేకీభవించును

---

౧ ౨౩ ౮ ౨ ౨౪ ౮ ౩ ౨౫ ౮

వీ రిరువురుగూడ మన యనుభవములో లభించు సత్యము వ్యావహారిక
మనియు, దీనికి వెనుక ననిర్వాచ్యమైన పూర్ణసత్య మున్నదనియు
నమ్మెదురు కాని బ్రాడ్లీ దృష్టిలో మన వ్యవహారశాస్త్ర జ్ఞానానుభవము
నందు సంబంధములలోనికి రాని దేదియో కొంతగలదు కాని నాగార్జు
నుఁడీ భావము నంగీకరింపఁడు కాని నాగార్జునుఁడు కేవలము నిర్మూ
లించు విమర్శకుఁడే కాఁడు, అతఁడు నిర్మాణాత్మక ప్రజ్ఞావంతుఁడునై
యున్నాఁడు శాస్త్రమున కందని పరమార్థసత్య మున్నది వ్యావహారిక
ప్రపంచానుభవమును జీల్చి చెండాడి, దానివెనుక నిత్యసత్యమైన
దున్నదని యాతఁడు నిశ్చయించినాఁడు దృశ్యమాన జగత్తు స్వవిరోధ
ధర్మకల్పితము ఇంద్రియాతీత సత్యము విరోధములులేని నిత్యాస్తి
త్వముగలది మనము చూచు, విను, అనుభవించు లోకమునకు వెనుక
నేదోయొక్క పరమార్థమున్నదని తలఁపకుండ నుండఁజాలము మనము
చూచు వర్ణధ్వని రూపాదులు నిరావాసములైన శూన్యమునుండి జనింప
లేదు చతుర్థాధ్యాయములోఁ దన కారంభమున శూన్యత్వభావము
లేదనియుఁ దరువాత నది విధిగా నంగీకరింపఁబడెననియు నాగార్జు
నుఁడు చెప్పినాఁడు శూన్యత్వమును దర్కశూన్యముగా విశ్వసించుట
సాధ్యసమ దోషమగును, జగత్తు భ్రాంతియను విషయ మాతని కవిలంఘ్య
మైనది జ్ఞానసిద్ధాంతమున కవసరమగు తార్కికసమస్య యేమనఁగా
మన యనుభవార్థ మేమియని మన యనుభవమున కవసరమగు కారణ
ములను జూపి, వాని నిరాధారతను బ్రదర్శించి, మన యనుభవము పార
మార్థికము గాదని నాగార్జునుఁడు నిర్ణయించినాఁడు పారమార్థిక సత్య
మున్నదను విశ్వాసముగల యాతని హృదయమున కవరోధముగా నీ
తర్కప్రదర్శనము నాతఁడు కల్పించినాఁడు, తన హృదంతర్గత సత్య
మును బాహ్యసంశయవాదముచే స్థాపించినాఁడు ప్రకృతి యొక
దృశ్యము మాత్రమే, కాని దేనినుండి సర్వము నుదయించి, తుదకు దేని
యందు లీన మగునో యట్టి నిత్యము నవిచ్ఛిన్నము నగు పరమసత్యము
ప్రకృతికి మూలాధారమై యున్నది దానినిగూర్చి మనము ప్రసంగించు
నపుడు మన వ్యవహారవిజ్ఞాన ప్రమాణములను స్మరింప రాదు అది
యెట్టిదో, నిత్యముక్తమో, జ్ఞానరూపమో, మనము చెప్పఁజాలము
దానినిగూర్చి మనము ప్రశ్నించుటే, మన అజ్ఞానావస్థలను నిత్యసిద్ధమగు

వస్తువునకుఁగల్పించిన దోషము పట్టును అనంతసత్యస్వరూపమును నిర్వచింప నిరాకరించు టది లేదనుటకాదు పరమార్థసత్యస్థితి జగద నిత్యరూపమును సూచించును "స్కంధములు శూన్యములు, సర్వ వస్తువులు శూన్యలక్షణోపేతములు, అవి యాద్యంత రహితములు, అవి దోషయుక్తములు, దోషశూన్యములును, అవి పరిపూర్ణములును, నపరి పూర్ణములును, కావున నో సారిపుత్త్రా! ఈ శూన్యమునందు రూపముకాని, దర్శనముకాని, నామముకాని, భావముకాని, జ్ఞానముకాని లేవు [౧] మన కనుభవములోనున్న ప్రపంచము వ్యావహారికమని యంగీకరించి, సంబంధకారణమైన విజ్ఞానమును యోగాచారులు కల్పించిరి విజ్ఞాన మాత్మయను భావమును బరిశీలించి, యది నిరర్థకమని నాగార్జునుఁడు చూపినాఁడు విజ్ఞానము జీవాత్మయైనచో నది పారమార్థిక సత్యము గాదు అది పారమార్థిక సత్యమేయైనచో దాని కాత్మయను వ్యావహారిక ప్రమాణము వర్తించదు పరమార్థము పరమార్థమే, దానినిగూర్చి మన మేమియుఁ జెప్పఁజాలము మన బుద్ధికార్యమంతయు క్షణికము మనము పరమార్థమును మన బుద్ధిచే గ్రహించినయెడలఁ బరమార్థము నొక క్షణికవస్తువే యగును, దానిని మనము సగుణమైన ఆత్మజ్ఞానరూప మన్నచోఁ దత్సంబంధమగు నొక వ్యక్తిత్వమును మనము కల్పింపక తప్పదు

౩ సత్య–జగత్–భిన్నదశలు

నాగార్జునుని క్షణిక జగద్వాదము మనము పూజించు ప్రమాణ భావము లన్నియు భ్రాంతియని విసర్జింపఁగోరుచున్నది సర్వ మసత్య మైనచోఁ, బుణ్యపాపములు నసత్యములే మనము దుఃఖమునుండి విముక్తులమై నిర్వాణమును సంపాదించు యత్నము చేయనవసరము లేదు ఏలన మన దుఃఖము నసత్యమే జీవితము భ్రాంతియని నమ్మి మనము జీవింపఁజాలము భ్రాంతిపై నాధారపడి మనము ధర్మ జీవనముమ నడుపఁజాలము పారమార్థికదృష్టిలో మన దుఃఖము లసత్యములే కావచ్చునుగాని, మన ప్రస్తుత జీవిత మున్నంతకాలము మనకవి యథార్థములే పరమార్థసిద్ధిఁ బొందినవానికే సమస్యలును

౧ బృహత్ప్రజ్ఞాపారమితహృదయసూత్రము పుట ౧౪౭ యస్ బి యి 49

లేవు ఆతఁడు నిర్వాణమును బొందినాఁడు కాని లోకము నందు
మగ్నులై యున్నవారు కర్మ చేయవలెను ప్రపంచములో నున్నవారి
కందఱకు భ్రాంతి యవిలంఘ్యముగావున, ధర్మానుష్ఠానావశ్యకతయు
నవిలంఘ్యమే పారమార్థికముగా నేమి తటస్థించినను, మానవజీవితము
నకుఁ బుణ్యపాపవిచక్షణము నీభ్రాంతివాదము తొలఁగింపఁజాలదు
నాగార్జునుఁడు వ్యావహారిక పారమార్థికసత్యములను రెంటి నంగీకరిం
చును "బుద్ధుని యుపదేశము రెండు విధములైన సత్యము నంగీకరిం
చును క్షణికమైన వ్యవహారప్రపంచజ్ఞానము, అద్వితీయము నిత్యము
నైన పరమార్థజ్ఞానము"౧ ఈ భేదమువలన, సర్వశూన్య తత్త్వము
నకు ధర్మానుష్ఠానమునకును గల వైరుద్ధ్యము తొలఁగింపఁబడినది పార
మార్థిక సత్యజ్ఞానమే నిర్వాణహేతువైనను, నది వ్యవహారసత్య
జ్ఞానము ద్వారముననే సాధ్య మగును సంవృతిజ్ఞానము మానవుని బుద్ధి
వ్యాపార ఫలితము అదియే ప్రపంచదృశ్యమునకుఁ గారణము
సంవృతి శబ్దమున కర్థము సత్యమును గప్పివేయునదనియే పరమార్థ
సత్యమును నిరూపింప నవసరములేదు, ఏలన నది స్వతఃప్రమాణస్థితి
గలది స్వప్నగతుఁడు తన స్వప్నానుభవము నెట్టి తర్కవాదమువల
నను నిర్మూలింపఁజాలఁడు, ఎలన స్వప్నవస్తువును లేదనుటకుఁగాని
యున్నదనుటకుఁగాని యుపయోగింపఁబడు ప్రతి హేతువు స్వప్నవస్తువు
వలెనే అభావదోషమును గలిగి యుండును కాని మనము మేలుకొన్నం
తనే స్వప్నవస్తు వసత్యమని తెలియును అదేవిధముగా మనము పర
మార్థమును దెలిసికొనఁగానే సంవృతిజ్ఞాన మసత్యమని బోధపడును
సంవృతిజ్ఞాన వాదము నెంతచేసియు సంవృతిని నిర్మూలింపఁజాలము
దానియందు సర్వవస్తువులు నిజ మనునట్లుగానే దృశ్యమానము లగు
చుండును ద్రష్టృదృశ్యములు, సత్యాసత్యములు బంధమోక్షములు
వ్యవహారములో నర్థవంతములే పారమార్థికదృష్టిలో సంవృతి స్వప్న
తుల్యమైన మిథ్యవంటిదే లోకములోని సర్వవస్తువులు, బుద్ధుఁడు,
నిర్వాణకాంక్ష మున్నగు మనోజ్ఞభావములు నన్నియు నదృశ్యములై
పోవును అంతయు మిథ్యయైనచో మిథ్యాభావమును మిథ్యయేయని
చెప్పు జనసామాన్య వాదము నాగార్జునునిఁ జలింపఁజేయఁజాలదు

౧ ౨౪ ౮

తార్కికజ్ఞానములోని లోపములవలన నాతఁడు నిత్యపరిపూర్ణ సత్యమగు పరమార్థము నాతఁ డంగీకరింపవలసివచ్చినది అంతయు శూన్యము గావున, నేదియు జనించుటగాని, లయ మగుటగాని లేకున్నచోఁ బుద్ధ్యపాపభేదమే యుండదను నాక్షేపణమునకు నాగార్జునుఁడు సర్వకామ సంతృప్తి నొసఁగి, యాంతరంగికశాంతిని బ్రసాదించు పరమార్థసత్యము సంవృతిజ్ఞానముచే మఱుఁగుపడియున్నదని సమాధానము చెప్పినాఁడు నిజమునకు జన్మమరణములుగాని, బంధమోక్షములుగాని లేవు సత్యము శూన్యము, అనఁగా నది వ్యక్తిత్వమును గాని యే గుణమునుగాని కలిగి యుండలేదు అనఁగా నది పరిపూర్ణశూన్య మని కాని, నిర్గుణ నిర్జీవత్వ మని కాని యర్థము కాదు ౧ సంవృతి సత్యమని చెప్పుదురుగాన బర మార్థమునందు సంవృతి చెప్పున దేదియును లేదని భావము నాగార్జు నుఁడు దీని విషయములో బుద్ధు నిట్లుదాహరించినాఁడు "స్త్రీ లేదు, పురుషుఁడు లేఁడు, జీవము లేదు, చేతనము లేదు, ఆత్మ లేదు ఈ ధర్మము లన్నియు స్వప్నములవలెను, గల్పనములవలెను జలములోఁ జంద్రుని ప్రతిబింబముల వలెను, నసత్యములు నభావములునై యున్నవి"

హేతువు దోషోపహతమని నిరసించి, విశ్వాసమునకు స్థాన మిచ్చెను ఈ విజ్ఞానము పై నాధారపడిన విశ్వాసము మూఢ విశ్వాసము కాదు, ఇది నిరాధారమగు నూహాకల్పనము కాదు, హేత్వాధారసహితము పారమార్థిక వ్యావహారిక సత్యములు సంబంధము లేనివైనచో మనకు లభించునది పూర్ణసంశయావస్థయే పరమార్థ జ్ఞానమునుండి వేరుచేసి విడఁగొట్టినచో వ్యవహార ప్రపంచ జ్ఞానమైనను సమర్థించుటకు వీలు పడదు వ్యావహారిక సత్యముతో నిమిత్తము లేకుండఁ బారమార్థిక సత్యమును సాధింపఁబడదని నాగార్జునుఁడు వచించినాఁడు బుద్ధి గోచరమగు సత్యము స్థిరమైనది కాకున్నను, పూర్తిగా నిరసింపఁదగినది కాదు కొందరు తత్త్వవేత్తలు గ్రహించినట్లుగా బుద్ధిశక్తి పరిపూర్ణశక్తి కాదు బుద్ధి కగోచరమైన పరమసత్యము పరిచ్ఛిన్నమానసమున నొక విశ్వసనీయ భావము దానిని మనము దర్శింప లేక పోవచ్చును గాని నమ్మవచ్చును మానవునకుఁ దెలిసినది వ్యవహార

ప్రపంచము గావున, దాని నే మానవుఁడును దర్శించి యుండలేదు! కాని, తన వ్యవహారజ్ఞానమున కట్టి యతీతసత్యసిద్ధాంత విశ్వాస మవసరమని మానవుఁడు తలఁచును మన కెఱుకలోనున్న విషయముల జ్ఞానము పూర్ణ మగుట కీ పద్ధతి నవలంబింపవలసి యుండును కాని, యీ పద్ధతి యంతయు మన దృష్టి యెదుటఁ జిత్రింపఁబడి యుండలేదు పరమ సత్యము మన హృదయాకాశములపై విహరించుచు, మనము సిద్ధముగా నున్నచో నది మన హృత్పీఠముల నధివసించును మనము, మన బంధములను దాటిపోవలెను పూర్ణ జ్ఞానము మనకు లేనంత మాత్రమున దాని యావశ్యకత యందలి విశ్వాస ముండుట దోషము కాదు తర్కయుక్తి పరిధిలోనికి దానిని మనము చొప్పింప లేకున్నను మన విశ్వాసమున కది యాధారము కావచ్చును మన కగోచరసత్యవస్తువును గూర్చిన విశ్వాస మిట్టి విధముగానే యుండును

ఒక సూక్ష్మభావదృక్పథము ననుసరించి, నాగార్జున సిద్ధాంత మును గుమారిలుఁ డిట్లు విమర్శించినాఁడు, "ఏది యిపుడు లేదో అది యెన్నఁడు నుండఁజాలదనియు నేది యిపు డున్నదో అది పూర్ణసత్యమే యనియు నందుచే ద్వివిధసత్యములు లేవనియు నంగీకరింపవలసి యున్నది " మాధ్యమిక సిద్ధాంతము ప్రపంచము శుద్ధశూన్యమని బోధించునని శంకరుఁడు తలచినాఁడు ఇట్టి భావముతోడనే ఉచయనుఁ డిట్లడిగినాఁడు, శూన్యతను గూర్చిన భావము సత్యమా కాదా? ఒకవ్యక్తి లోకమును దాను శూన్యముగాఁ జూడకుండినచో లోకము శూన్యమని నీ వెట్లు చెప్పఁగలవు? లోకము శూన్య మగుట నిజమైనచో శూన్యమునకుఁ జెందని యింకొకఁడు దానినిఁజూచినాఁడని భావము అపుడు వేరైన వాఁడొకఁడు వాఁడు చూచినది నిజమని యంగీకరింప వలసి యున్నది "

నాగార్జునుఁడు స్థితి పలుతెగలు గలదని గుర్తించినాఁడు భ్రాంతి మాత్రములైన వస్తువులు ప్రత్యక్ష విషయము లంత సత్యములుగావు కాని రెండును మానసిక విషయము లగుటచే నొకే జాతికిఁజెందినవి సర్వ వస్తువులు వ్యక్తులు ధర్మసముచ్చయములే, ఒకానొక సముదాయమునఁ గలియు ధర్మముల స్వభావము ననుసరించి భేదము లుండును వస్తు

వులలో సమాన ధర్మములు జేరును వ్యక్తుల విషయములో నట్లుకాదు
మన ప్రాణేంద్రియాదులు, చెప్పఁదగిన మార్పులేమియు లేకుండగనే
పున రుజ్జీవితము అగుచుండగా, మానసిక ధర్మములు గొప్పమార్పులకు
లోనగుచున్నవి భ్రాంతివిషయములకు మనస్సునకు వేరైన స్థితిలేదు,
కాని మన యనుభవములోని వస్తువుల కనుభవావస్థలో స్థితియున్నది, అట్టి
భేదముచే నివి ద్రష్టనుండి స్వతంత్రములు, దేశకాలములందుఁ బ్రపంచ
మునకు స్థితియున్నదని నాగార్జునుఁ డంగీకరించునుగాని యది స్థిరము
గాదని చెప్పును వ్యవహారప్రపంచమున కొక విధమైన స్థితి లేకపోలేదు
కొన్నియవస్థలలో దానిని మన మట్లు గ్రహింపఁగలము, తిరిగి తిరిగి
గ్రహింపఁగలము ఇది విశ్వజనీనమైన యనుభవ మేలన నిది సర్వజను
లకు సామాన్యమై యున్నది కేవల మానసికావస్థ వ్యాప్తముకాదు
దేశసంబంధికాదు కావున నది క్షణికము ఏకైకవ్యక్తిగతము అందుచే
మానసిక విషయస్థితికంటె, భౌతికవస్తుస్థితి, యెక్కువ స్థిరమైనది విజ్ఞాన
ప్రవాహవేగముతో మారుచుండు భావరూపములు క్షణికములు కాని,
భౌతికపదార్థము లింద్రియగోచరములై, యెక్కువ స్థిరత్వమును గలిగి
యున్నవి, ఏలనఁ గొన్నినిశ్చితనియమముల ననుసరించి వానిని
మనము మఱల విజ్ఞానమునఁజేర్చఁగలము లోకములో నుండుట
యనఁగా, దేశకాల నిమిత్తనిర్మాణములోనుండు స్థితియే, కాని యది నిత్య
స్థితిమాత్రము కాదు అనఁగా వస్తువు లసత్యములని భావముకాదు లలిత
విస్తర మిట్లు చెప్పుచున్నది, "లోకములో నే వస్తువునకు భావము(స్థితి)
లేదు, అభావమును లేదు" ప్రపంచము పూర్ణసత్యమునుగాదు పూర్ణ
శూన్యమును గాదు, రెండవ భావము దురూహ్యము కావున శూన్యశబ్ద
ముచే మాధ్యమికుఁడు పూర్ణనాస్తిత్వమునుగాక, అనిత్యాస్తిత్వమునే
చెప్పును ఇదియే శంకరుని వ్యవహారజగత్తు స్వయంస్థితిలేని కారణ
మున వస్తువులకు నిత్యత్వము లేదని చెప్పుట వేరు, వస్తువు లసలే లేవని
చెప్పుట వేరు ఈ రెండుభావములనుగూడ మాధ్యమిక గ్రంథములలోఁ
గాన నగును వస్తువు లనిత్యములను భావమే మాధ్యమిక సిద్ధాంతమని
తోఁచుచున్నది ఏకకాలమందలి పెక్కు కారణములచే నుత్పత్తియగుట
ధర్మముల స్వభావ మనియు నట్లుత్పత్తి యయినవి స్వయంభువములు
కావనియు, నందుచే నవి స్వయంస్థితి లేని వనియుఁ, జెప్పప్రతీత్యస

ముత్పాద వాదమునుబట్టి, మనకు వ్యావహారికముగా గోచరించు వస్తువులు పారమార్థికముగా సత్యములు గావని మాత్రమే నిశ్చయ మగుచున్నది ఈ యర్థములో శూన్య మనగాఁ గారణ సంజాతమని యనగాఁ బరాధారభూతమని యర్థము బౌద్ధజగ దస్తిత్వవాదులైన సౌత్రాంతికులును వైభాషికులును గారణములవలన నుత్పత్తియైనది స్వయంస్థితి లేనిదను భావమును, అసత్యమను భావము నుగ్గడింపరు, అందుచే నది శూన్య మనియు వారు చెప్పరు "సర్వమును శూన్యమే, ఏలన సార్వలౌకికమగు నిమిత్తధర్మము నుండియే సర్వమును జనించెను" వస్తువుల అభావమును, నిత్యపరిణామ మందుచున్న సంసారప్రవాహమును మాధ్యమికులు వక్కాణించినారు ధర్మములు పారమార్థికముగను, వ్యావహారికమునుగూడ లేవను భావమును మాధ్యమికులు చెప్పినట్లు కొందరు తలఁతురు వస్తువుల నసాధ్యములగు వంధ్యాపుత్రాదికముతోఁ బోల్చవలెను వంధ్యసౌందర్యమును మనము వర్ణింపవచ్చునుగాని, వంధ్యాపుత్రుఁ డసత్యము అతని వాక్యములలోఁ గొన్నియిట్టి భావమును సూచించునని తలఁపఁబడినను, నాగార్జునుని భావ మిదికాదని తోఁచుచున్నది అట్టి వాక్యములలో నొకటి యిది' "మనము ధర్మముల ననుభవములోఁ జూచుట లేదా?' యనుప్రశ్నకు నాగార్జునుని జవాబిది, నిజమే! నేత్రదోషము కల సన్న్యాసియుఁ దన భిక్షాపాత్రమందున్న తలవెంట్రుకను జూచునట్లే, నిజముగా నాతఁడు దానినిఁ జూడఁడు తలవెంట్రుక యెంత నిజమో యాతని జ్ఞానము నంతే నిజము ఏలన స్వచ్ఛనేత్రములుగల వానికిఁ దలవెంట్రుకను గూర్చిన భావమే తట్టదు," ఒక వ్యక్తి పరమార్థ సత్యమును సంపాదించునపుడు, వస్తువుల నిజస్వభావము నాతఁడు చూచును, అప్పు డాతఁడు వాని యస్తిత్వమును నమ్మఁడు అవి వానికి గోచరింపనే గోచరింపవు అందుచేఁ బరిపూర్ణజ్ఞాన మనఁగా వస్తువుల శూన్యత్వజ్ఞానము ప్రపంచ మంతయు నొక మాంత్రికుని వినోద ప్రదర్శనము వంటిది అవిద్యావిముక్తుఁడగు సిద్ధుఁ డట్టి దృశ్యముచే మోసగింపఁ బడఁడు ఉన్నట్లు గోచరించునది భ్రాంతి సర్వవస్తువులు, భావములు మాధ్యమికుల దృష్టిలో శూన్యము లగుటచే, వారిని సర్వవైనాశికు లనియుఁ బిలుచుట కలదు గ్రహనక్షత్రాదులతోఁగూడిన సృష్టి యంతయు నిరాధారదృశ్యమను భావమున కనుగుణముగా బౌద్ధులు

నాలుగు శాఖలకుఁ జెందుదు రని తలఁచు ప్రజాభిప్రాయము సమంజస
ముగా నున్నది బాహ్యవస్తుజాలము చూపట్టుచున్న దను వైభాషికులు,
వస్తువుల ప్రతిబింబములే మనకు గోచరించుచున్నవని తలఁచు సౌత్రాంతి
కులు, సృష్టి యంతయు మానసికమని భావించు యోగాచారులు, సర్వ
వైనాశికు లనఁబడు మాధ్యమికులు కాని యీ భావము నాగార్జునుని తత్త్వ
మునకుఁ జెందదని మా యభిప్రాయము మనము కూర్చుండియుండిన
యాసనము నిజమైన యాసనము కాదని రుజువుచేయ నుంకించు సామా
న్యమాంత్రికునివంటివాఁడు నాగార్జునుఁడు గాఁడు అతఁ డంగీకరించు
దృశ్యము నిత్యసముత్పన్న మగు స్థితి గలదనియు, నది పారమార్థిక
సత్యము గాదనియు నాగార్జునుని వాదము

౮ శూన్యభావము—అంతర్గతార్థములు

శూన్యభావమున కనేకార్థములు గ్రహింపఁ బడినవి కొందర కది
శుద్ధశూన్యము, కొందర కది సర్వవస్త్వంతర్యామియై, అతీతము ననిర్వచ
నీయమునైన నిత్య నియమము మొదటిది వ్యవహారప్రపంచసంబంధ
మైనది, రెండవది పారమార్థికసత్యము మిథ్యాకల్పనమైనను శూన్య
వాతావరణములోఁ బోషింపఁ బడదు సర్వాఽభావమున కంతర్గతమై
భావ ముండును పరిపూర్ణ శూన్యత దురూహ్యము సంపూర్ణ నాస్తిక
భావ మూహాకల్పనము, ఏలన నిర్ణయము చేసిన కర్తయైనను నిజము
కావలెను ఒక యతీత సత్యమును నాగార్జునుఁ డంగీకరించును కాని
యాతఁ డుపనిషత్తులవలెనే, యది జ్ఞానవిషయముగాదని వాదించును
"నేత్రము చూడదు, మన స్సాలోచింపదు, మనుజులకు దురవగాహ
మైన పరమ సత్యమిదియే ఏ ప్రదేశమున సర్వవస్తు సమ్యగ్దర్శన
మొకే కాలమందు లభించునో యది బుద్ధునిచేఁ బరమార్థ ప్రపంచమని
పిలువఁబడెను అది వాగతీతము"[౧] "దానిని భావమని కాని అభావ
మని కాని రెండును వని కాని, రెండును గాదని కాని, చెప్పఁజాలము కాని
దానిని సూచించుట కొఱకు శూన్యమని చెప్పుదుము"[౨] కూటస్థమగు

---

౧ ౫వ అధ్యాయము

౨ శూన్యమితి వక్తవ్యం అశూన్య మితి వా భవేత్
ఉభయం నోభయం చేతి ప్రజ్ఞప్త్యర్థం తు కథ్యతే

సత్యమున్నది, లేకున్న నీ విధముగా వస్తుప్రపంచ ముండుటకు వీలుం డదు శూన్యత భావాత్మకమైన నియమము నాగార్జునుని భావమును గూర్చి కుమారజీవుఁడిట్లు పలికినాఁడు' "శూన్యతమూలముననే సర్వ వస్తువులును నిలిచియున్నవి శూన్యత లేనిదే యేదియు నుండఁ జాలదు" శూన్యతయే సర్వాధారభూతమైనది "ఓ సుభూతి! సర్వ ధర్మములకు శూన్యతయే శరణ్యము అవి దానిని మార్చలేవు"[౧] "ఏది కారణమునకు విజ్ఞానదర్శనములకు నతీతమైనదో యేది జన్మో ద్భవములు లేనిదో, యేది యనంతమో దానికే శూన్యత నామాంతరమై యున్నది"[౨] శూన్యత ననుసరించి వ్యవహార ప్రపంచము నిత్య పరిణామ శీలమగు దృశ్యము తుదిలేని పరిణామనాశమును జూచి మానవుఁడు నిరాశోపహతుఁ డగుచున్నాఁడు, కాని యాతఁడది క్షణికమైన అసత్యదృశ్యమని గుర్తించినంతనే, దాని నతిక్రమించి, నిత్యసత్యమును దర్శించును, మఱియు నిదంతయు ననిత్యమైన స్వప్న మనియుఁ, దనకు విజయము నిశ్చయ మనియు నిర్వికార చిత్తుఁడై యాతఁ డుదా సీనత వహించి కూర్చుండును

పరమసత్యమునుగూర్చి మన మేమియుఁ జెప్పఁజాలము దానికి వ్యతిరేకములైన సర్వావస్థలను విసర్జించినచో మనము దానినిఁ బొందఁ గలము పరమసత్యమునకు స్థితి యున్నది, లేదు, అది భావాభావ విరోధమును గాదు[౩] మాధ్యమికుల ననుసరించి హేతువు, వాక్కు వ్యవహారప్రపంచములోనివి వ్యవహారప్రపంచ ప్రమాణములతోఁ బర మార్థ సత్యమును నిర్ణయింపఁబూనుట సూర్యునివేడిమి మన నిత్యోప యోగమున నున్న 'ఉష్ణమానము'తోఁ గొలుచుటకు యత్నించుట వంటిదగును మన దృష్టి ననుసరించి పరమార్థము శూన్యము[౪] ఏలన మనము వ్యవహారములో నుపయోగించు నే ప్రమాణమును దానికి వర్తించదు కావున దానిని శూన్య మనుచున్నాము దానికి స్థితి యున్న

౧ ప్రజ్ఞాపారమితా ౨ అష్టసాహస్రికాప్రజ్ఞాపారమితా ౧౮౦ ఆ

౩ అస్తినాస్తుభయానుభయ ఇతి చతుష్కోటివినిర్ముక్తం శూన్యత్వమ్ (మాధవుఁడు స ద సం)

౪ శూన్యమ్ తత్త్వమ్

దనుట తప్పు, కారణమేమన నాకృతిగల వస్తువుల లక్షణమది, అది స్థితి లేని దనుటయుఁ దప్పే,౧ ఏలన దానినిఁగూర్చి వర్ణింపఁబూనుటయే దోషము విజ్ఞానము ద్వైతభావముగలది, సత్య మద్వితీయ మైనది, బుద్ధుఁడిట్లు చెప్పెనని చెప్పుదురు' ఏ భాషయొక్క అక్షరములకును వశముగాని సత్యమును వర్ణించుటెట్లు, తెలియుటెట్లు? సర్వాతీత మై నదియు "శూన్యతా" నామమునఁ జెప్పఁబడునదియు నగు నద్దానినిఁ గూర్చి యీ మాటలు చెప్పుటయు దోషమే యగుచున్నది " "ధర్మము (వస్తువు) యొక్క నిజస్వరూపము నిర్వాణము, అది అనిర్వచనీయము, అగ్రాహ్యము, జననమరణాతీతము, వాగ్వ్యాపాతీతమునై యున్నది "౨ సర్వసంబంధముల నతిక్రమించు నీ భావమునే డన్సునోక్కటస్సు పండితుఁ డిట్లు చెప్పినాఁడు' "దేవుఁడు శూన్యమని పిలువఁ బడుటలో నక్రమమేమి యును లేదు" "ఏలన విజ్ఞానమునకు సంబంధ శూన్య మైనది శూన్యమే "౩

పరమ సత్యము సర్వబంధాతీతమై, యందుచే మన యల్ప విజ్ఞానమునకు నగోచరమైనను, మానవ మానసమునకు సహజమైన యవిద్యచే నది క్షణిక ప్రపంచరూపమున దృశ్యమాన మగుచున్నది అవిద్య సంబంధనియమము, ప్రపంచము పరమ సత్యమునకుఁ ప్రతి బింబము, లేకున్న మనము పరమార్థమును సంవృతి మూలమున నెన్నఁడు పొందలేము నాగార్జునుఁడు దీని నంగీకరించినాఁడు వస్తు వుల స్వరూపము రెండర్థములలోను శూన్యమే "మన మిప్పుడు దర్శించు చున్న వస్తువులు గతములో శూన్యమే, ముందును శూన్యమే సర్వవస్తుస్వభావమును శూన్యమే" లేని వస్తువుల నున్నట్లు భావింపఁ జేయున దవిద్య సత్యజ్ఞానము మహావిద్య, దానికి వ్యతిరేకమైనదవిద్య

౧ తత్ర అస్తితా వా నాస్తితా వా న విద్యతే నోపలభ్యతే

౨ ౧౦ అ ౯ బ్రాహ్మణ బ్రహ్మోపనిషత్ప్రకారము బ్రహ్మము శూన్యము తుచ్ఛము అభావము అవ్యక్తము అదృశ్యము అచింత్యము నిర్గుణము సత్యజ్ఞానా నంద స్వభావముగల బ్రహ్మము శూన్యమని యోగస్వరోదయము వర్ణించినది శూన్యం తు సచ్చిదానందం నిశ్శబ్దబ్రహ్మశబ్దితమ్ పోల్చు కబీరు సర్వసత్యములకు సత్యమును, సకల సత్యము లెవని యందున్నవో యాతని శూన్యుఁడందురు (టాగూరు అనువాదము)

నాగార్జునుని శూన్యము హామిల్టను యొక్క "అవస్థాతీతమును" స్పెన్సర్ యొక్క దుర్జ్ఞేయమును, స్మరింపఁజేయుచున్నది దాని సర్వ సంబంధాతీత లక్షణమువలన నొకప్పుడు ప్లాటినస్ చెప్పిన ఏకము, నకును, స్పైనోజా వచించిన 'పరమార్థమునకును', స్కెల్లింగు నిరూపించిన 'నిర్గుణ' మునకును బోల్పఁబడినది లోకక్లేశములచేఁ జకిత మైన మానసము నిది యాకర్షించును గ సర్వోత్తమమైన యిది తన పరిపూర్ణతచే నచలముగాను, సర్వపరిణామ విహీనముగను గోచరించును ఏ క్షణమున దాని కభావమును బ్రతిపాదింతుమో, యా క్షణమున దాని సంపూర్ణత నశించును ఈ దృష్టిలోఁ బరమసత్యము పూర్ణసత్యమైనచో సందభావమునకు స్థానములేదు అట్టి సర్వపరిపూర్ణ సత్యము నిర్జీవముగఁ దోఁచును భావమెంత యవసరమో అభావము నంతే యవసరము అభావము లేనిదే భేదములేదు తత్ఫలితముగా జీవపరిణామమును లేదు పరమార్థము సజీవమైనచో, దానియందొక అభావాంశయు నున్నదని తప్పనిసరిగాఁ జెప్పుకొనవలసియున్నది నాగార్జునుఁడిట్టి వాద ము [illegible] "మనుజస్వ [illegible]"ని కొట్టివేయును పరమార్థమును గూర్చి కాని, వ్యవహార పరమార్థ సంబంధ రహస్యమునుగూర్చి కాని, తెలిసికొని నిర్వచింపలేని [illegible] యసమర్థతవలన నది శూన్యమని మనము విశ్వసింప నవసరముగేదు మహాయోగు లనుభవించు నిర్వాణానందమే పరమార్థము పూర్ణమైన [illegible]నియు నిత్యానంద సంధాయక [illegible]నియు రుజువుచేయు చున్నది మాధ్యమికులు పూర్వులైనచో యోగాచారుల వాదపరిణామమును మన మర్థముచేసికొనుటకు వీలయ్యెడిది నాగార్జునుని పరమ సత్యమును గూర్చిన హేతుసిద్ధాంతము మన కాలము విజ్ఞాన సిద్ధాంత[illegible] బ్రోవచూపును మన యల్పదృష్టినుండి నాగార్జునుని పరమ సత్య మచల [illegible]దార్థముగాఁ దోఁచుచున్నది [illegible]ది యోగాచారుల దృష్టిలో [illegible] పెరుగుచున్న ఆలయవిజ్ఞానము వస్తువులు వ్యక్తులు దానికి బాహ్యముగాఁ గాకుండ దానియందే యున్నారు వారు నిత్య

[illegible] తుదిలేని [illegible]

[illegible] గతిపేగగముకలదై వినువుపుట్టించు [illegible] [illegible] యందెట్ట [illegible] పరిణామ ప్రతిబింబ మైనను లేదు

పరిణామమునం దున్నారు ఈ నిత్యపరిణామము పూర్ణవిజ్ఞానము లోనిదే వస్తువులు మాధ్యమికుల దృష్టిలోఁ బరమసత్యమునకు వేరై, తమ యల్పత్వము చేతనే బంధింపఁబడియున్నవి ఈ రెంటికి నెట్టి సంబంధ మున్నదో మన పరిమిత బుద్ధికి గోచరించదు ఆలయ విజ్ఞాన మొక యవస్థ గాదు, అది యొక పరిణామము అది ఆత్మతత్త్వమే, ప్రపంచరూపమునఁ బరిణమించు చున్నది పరమసత్యమును మన భావముచే గ్రహించు నుత్తమపద్ధతి దానిని చిద్విజ్ఞానముగా భావించుటే ఇందు మనకు భావాభావములు, అనేకత్వైకత్వములు నున్నవి ఆత్మ విజ్ఞానము సర్వవస్తుమూల మని చెప్పు హెగిలియన్ సిద్ధాంతమునకు యోగాచారుల సిద్ధాంతము సన్నిహిత మైనది మాధ్యమిక సిద్ధాంతము శంకరుఁడు, బ్రాడ్లే మున్నగు వారి అద్వైతసిద్ధాంతమునకు సరిపోవును ఏలన వారికి జీవాత్మ భావము పారమార్థికము గాదు జీవాత్మభావము భావసంబంధమే పరమసత్యమున కెట్టి సంబంధమును గాని చెప్పుట సహేతుకము కాఁజాలదు

౯ ఉపసంహారము

ప్రపంచ మసత్యమైనను, గతాభ్యాసబలమున దానిని మనము నిజమని తలఁచుచున్నాము నిర్వాణపథమును జేరుటకు మనము పురాతన మార్గము ననుసరించి, వస్తుసత్యమును గూర్చి మనకుఁగల అసత్యభావములను విడచి దుఃఖమును నిర్మూలించు కొనవలెను కష్ట దుఃఖములును, సుఖానందములును, నవిద్యా సముద్భవములే మనస్సే సర్వకష్టములకును దుఃఖములకును మూలము వ్యవహారప్రపంచమున ధర్మసూత్రములకు సముచిత ప్రయోజన మున్నది

సంసారము కేవల వినోదప్రదర్శన మని చూపఁబడినది తదంతర్గత సత్యము నెఱుఁగుటయే నిర్వాణము అదియే పరమార్థము తథాగతమనఁగా జీవాత్మ లేకపోవుట ప్రపంచ మనఁగా నిశ్చితరూపము లేనిది ౧ శూన్యమునకుఁ జెప్పిన లక్షణము లన్నియు నిర్వాణమునకుఁ గలవే అది వ్యవహారలోక భాషాతీతము అది శూన్యమనికాని, అశూన్యమనికాని, రెండుననికాని, రెండును గాదని కాని మనము చెప్పఁజాలము ౨.

---

౧ అ ౨౩-౧౬ చూడు ౨౫ అ ౧౨ ౨ అ, ౨౩-౧౧

వ్యవహార ధర్మము ననుసరించి బుద్ధుఁ డుండెనని మనము చెప్పుదుము నిజముగా నదియుఁ జెప్పుటకు మన కధికారము లేదు నాగార్జునుఁడిట్లు చెప్పినాఁడు! "నిర్వాణ మనఁగా నే లోపమును లేనిది, అది యిది వచ్చుట లేక సంపాదించుటచే వచ్చినది కాదు, ఒకప్పుడుండి మఱొకప్పుడు లేకుండునది కాదు, వర్ణించుటకు సాధ్యమైనది కాదు సృజింపఁబడునది కాదు" నిర్వాణ సిద్ధివలన నవిద్య తొలఁగిపోయి, జన్మబంధములు తెగి పోవును జన్మరూపావస్థాతీతమై యుదియే మిగులును నిర్వాణమును బొందుట యను మాటయుఁ బనికిరాదని చెప్పఁబడెను అజ్ఞాననాశనమే ప్రధానము

ముక్తిని సంపాదింపఁదలఁచువారు, పరమార్థ ధర్మములైన దానము, నీతినియమానుష్ఠానము, సహిష్ణుత, కృప, ధ్యానము, పరమార్థ జ్ఞానము నభ్యసించి, పరిపూర్ణత నందవలెను సర్వ మసత్య మని యెఱిఁగిన బోధిసత్త్వుఁ డితరులను బాపవిముక్తుల నొనర్పనేల యత్నించునని మన మడిగినచో సమాధానము వజ్రచ్ఛేదికలో నిట్లు చెప్పఁబడెను "బోధిసత్త్వ మార్గముఁ బ్రవేశించిన వారిట్లు నిశ్చ యించుకొనవలెను సర్వజీవులకుఁ బరిపూర్ణ నిర్వాణపదప్రాప్తి నొసఁగి, నే నెవరిని తరింపఁజేయులేదని తలఁపవలెను ఏలన ఓ సుభూతీ! జీవు లున్నారని తలఁచుటయే బోధిసత్త్వ పదవికి విరుద్ధము"[౧] "బోధి సత్త్వుఁ డే వస్తువును దానము చేయరాదు ఏలన దానివలన వస్తువులు నిజమని నమ్ముట యగును"[౨] సరిగాఁ జెప్పినచో బోధిసత్త్వుఁ డున్నాఁడని తలఁచుటయే భ్రాంతి

వైభాషికులు ద్వైతతత్త్వముతో నారంభించి, వస్తువుల ప్రత్యక్ష దర్శనము జ్ఞానమని తలఁచినారు సౌత్రాంతికులు వస్తువులు భావముల ద్వారమున మనకుఁ దెలియునని చెప్పి, మనస్సునకు వస్తువులకును మధ్యనుండ దర తెఱను నిర్మించినారు భావముల కవ్వల నున్న వస్తువు లను యోగాచారులు లేవనియే చెప్పుట సమంజసముగానే యున్నది మన యనుభవ మంతయు భావపరంపరా సముచ్చయమే యని వీరు

౧ యస్ బి ఇ ౪౯ పుట ౧౨౪

౨ ,, పుట ౧

5

నిర్ణయించిరి మాధ్యమికు లింకను విశేషసాహసతర్క సంపర్కముచే మనమున్నకూడ నొక భావమే యనియు మనకు మిగులునవి సమ్యక్సం బంధము లేని భావములు దర్శనములు మాత్రమే యనియు నిర్ణయిం చిరి ఆంగ్లేయుల వ్యావహారిక తత్త్వశాస్త్ర మీ మార్గము ననుసరించి నది లాకేయొక్కయు నాతని యనుచరులయొక్కయుఁ దర్క విధానమున కారంభముగా ద్రష్టయు దృశ్యము నన్యోన్య సంపర్కము గలవనియు, జ్ఞానవిషయ మీ సంపర్క ఫలిత మనియు నిర్ణయించిరి వేని సంపర్కమువలన జ్ఞానవిషయ ముదయించినచో యా విషయము నందు ద్రష్టృదృశ్యముల యంశము లెవ్వియును లేని కారణ మున, మనకు ద్రష్టను గూర్చికాని దృశ్యమును గూర్చికాని యేమియుఁ దెలియదు ఇట్టి సిద్ధాంతముయొక్క సక్రమఫలితముగా హ్యూమ్ యొక్క నాస్తికవాదము జనించినది దీని ననుసరించి, ఆత్మయుఁ బ్రపంచమును మానసిక దశాపరంపరాజాలమే ఈ యుద్యమము యొక్క ఆంగ్లతత్త్వము నిట్లు రీడ్ పండితుఁడు సంగ్రహించినాఁడు, "మొట్టమొదటఁ తత్త్వశాస్త్రమునందు భావములు, వస్తువుల ప్రతి బింబములుగా మాత్రమే ప్రవేశపెట్టఁబడినవి ఈ యుద్దేశముతోఁ గైకొనిన భావములు, నిర్దోషములై మానవ విజ్ఞాన వ్యాపారమున కెంతో స్తుతిపాత్రములుగాఁ దోడ్పడినవి కాని, వానినిగూర్చి జనులు స్పష్టముగా నాలోచించుట కారంభించిన వెనుక, క్రమక్రమముగా నీ భావములు, తాము వేని ప్రతిబింబములో వాని స్థానముల నాక్రమించి, తుదకుఁ దాము తప్ప వేరు వస్తువుల అస్తిత్వమునే లేదనినవి ఈ భావములు, గాలిలో విహరించు పక్షులవలె స్వతంత్రములైనవి కాని, నిజముగా నీ స్వయంస్థితి స్వాతంత్ర్యములుగల భావములు, స్వైర విహారము గలిగి, నిరాధారములు, వివస్త్రములునై, తమ దిగంబరత్వ మును మాపుకొనుట కొక చింకిగుడ్డపీలిక యైనను లేక, చరించుట మొదలు పెట్టినవి "[౧]. తన కూటస్థములైన యీ భావముల తత్త్వమును గూర్చి సమగ్రమైన పునర్విచారణ చేసి, అవసరమైన మార్పు నంగీక రించని యెడల, జ్ఞానమునకు, ననుభవమునకుఁ, దత్త్వశాస్త్రమునకు నెట్టి యవకాశమును లేకుండును

౧ గ్రంథములు—పు ౧౦౫

తాత్త్వికదృక్పథము ననుసరించి చూచినచో, వైభాషికుల పదార్థ ద్వయసిద్ధాంతము, మనము సౌత్రాంతికులయొద్దకు వచ్చునప్పటికి, మనస్సుపై పున బలమెక్కువై గోచరించును యోగాచారులు బాహ్య జగత్తును విసర్జించి సర్వవస్తుకేంద్రస్థానము మనస్సున కిచ్చిరి. ఇంక మాధ్యమికులు జీవాత్మలుకాని, భౌతికవస్తువులుగాని పారమార్థికముగా సత్యములు గావనిరి పరమసత్య మద్వితీయమై యున్నదనిరి ఈ యద్వితీయ సత్య మాత్మజ్ఞానముకలిగిన సగుణరూపమని యోగాచారులు నమ్మిరి కాని, మాధ్యమికులు ఆత్మానాత్మలు రెండును సమానముగా నసత్య మనిరి సగుణరూపము పారమార్థికసత్యము కాదు

అద్వైతవేదాంతశాస్త్రము మాధ్యమిక తత్త్వమును విశేషముగా ననుసరించిన దని మనము చెప్పరాదు గౌడపాద కారికలలోని అలాత శాంతిప్రకరణమునందు మాధ్యమికుల భావములు విశేషముగాఁ గలవు అద్వైతసిద్ధాంతముచెప్పిన వ్యవహార పరమార్థములు మాధ్యమికుల సంవృతిపరమార్థములకు సరిపోవును శంకరుని నిర్గుణబ్రహ్మమునకును, నాగార్జునుని శూన్యమునకును విశేషసామ్యము గలదు అనిత్య ప్రపంచహేతువైన అవిద్య నిరువు రంగీకరించిరి ప్రపంచము భావ ప్రమాణసంబంధముల నాట్యమని చెప్పు నిశితతర్క ప్రజ్ఞావిలాస మిరు వురకు సమానమే మనము శ్రీహర్షునివంటి అద్వైతవేదాంతవాదినిఁ దీసికొన్నయెడల, నాతఁడు మాధ్యమిక సిద్ధాంతములను మాత్రమే ప్రదర్శించె నని తెలియఁగలదు మన వ్యవహార ప్రమాణములగు కార్య కారణములు, విషయి విషయములు, మున్నగువాని వైరుద్ధ్యములను జూపి, నిర్వచన సాధ్యములు కాని కారణమున వస్త్వస్తిత్వమును లేదనెను శ్రీహర్షుని ఖండనము ననుసరించి వస్తువు లనిర్వచనీయములు, మాధ్య మికవృత్తి ననుసరించి, యవి నిస్స్వభావములు రెంటి యర్థము నొకటే బౌద్ధసహజమైన దృష్టిననుసరించి, పరమ సత్యముయొక్క భావలక్షణముల నాతఁడు వర్ణింపఁడు, అది యున్నదని యాతఁ డంగీ కరించును వ్యవహారప్రపంచము క్షణిక దృశ్యమను వాతని వ్యతిరేక తర్కముచే నద్వైత తత్త్వమున కాతఁడు మార్గమును సిద్ధమొనర్చును

కాని మాధ్యమికులు, అద్వైతవాదులు, పరస్పరవిరోధ సిద్ధాంతవాదుల మని తాము తలఁచుట విచారకరమగు వైచిత్ర్యము

ఉదాహృతగ్రంథములు

౧ సర్వదర్శన సంగ్రహము ౨-వ అధ్యాయము
౨ సర్వసిద్ధాంత సారసంగ్రహము
౩ శంకర వేదాంతసూత్రభాష్యము
౪ నాగార్జున మాధ్యమికసూత్రములు
౫ యమకమి సోజెన్ బౌద్ధవిజ్ఞానతత్త్వములు

అనుబంధము

కొన్ని సమస్యల పునఃపరిశీలనము ౧

నా 'భారతీయ తత్త్వశాస్త్రము' సమ్మోదముతో స్వీకరింపఁబడి నది నా విమర్శకులు చూపిన యభినందనమునకు సుహృదయము నకు నేను వారికి నా కృతజ్ఞతను వెల్లడించుచున్నాను నాప్రథమ భాగమువలన నుదయించిన కొన్ని సమస్యలను నేనిచటఁ జర్చింపఁ బూనుకొంటిని తత్త్వార్థనిర్ణయ విధానము, భిన్నమతసామ్య పరిశీలనా ప్రయోజనము, ఉపనిషదుపదేశము, బుద్ధునిదని చెప్పఁబడు నాస్తిక వాదము, నాగార్జునుని తత్త్వశాస్త్రము మున్నగునవియే యీ సమస్యలు

౧ తత్త్వార్థనిర్ణయ విధానము

తత్త్వశాస్త్ర చరిత్రకారుఁడు, భాషాశాస్త్ర పండితునివలెఁగాని విద్వాంసునివలెఁగాని కాక, శబ్దములు స్ఫురింపఁజేయు భావములను గ్రహించు నుపకరణముగా మాత్రమే పాండిత్యము నుపయోగింపవలెను కేవలభాషాశాస్త్రకోవిదుఁడు ప్రాచీనభారతీయ విజ్ఞానవేత్తల భావము లను, తత్త్వశాస్త్ర చరిత్ర భూమియందు మృణ్మయములై బయల్పడి, చెదరియున్న జీర్ణాస్థి సముదాయములనువలె దర్శించును ఈదృష్టితో నాతఁడు, ప్రాచీనభావములను బునరుజ్జీవన మొనర్చి వాని కర్థనిర్ణయ మును జేయు నెట్టి సత్ప్రయత్నమునైనను నసందర్భార్థ కలిత మనియు నసత్యమనియుఁ గొట్టివేయును కాని తత్త్వవేత్తదృష్టి

౧ ఈవ్యాసము మైండు పత్రికలో వెలువడినది వాల్యూము ౩౫ యన్ యస్ నెం ౧౩౮

యిట్టిదికాదు నిత్యనూత్నములైన జీవితసమస్యలతోఁ బోరాడి పరిష్క రించునిమిత్తము నిర్మింపఁబడిన ప్రాచీనుల సిద్ధాంతములకు విలువ గలదని గుర్తించి, యవి భూగర్భమునుండి బయల్పడిన శిథిలాస్థికల వంటివి కావనియు, నెంతకాలము గతించినను నిత్యములై ప్రకాశించు చున్న తత్త్వరూపము లనియు నాతఁడు భావించును తత్త్వసమస్య లకు మానవ మానసముల భావపరిణతి యాకృతిదాల్చిన యుపనిషత్తులు గాని బుద్ధభగవానుని సంభాషణములుగాని, నేఁడు సజీవములై యున్న వివిధతత్త్వశాఖలందును సూక్ష్మాకృతులతో జీవించియే యున్నవి ప్రాచీనభారతీయుల మహోపదేశవాక్యము లచటచటఁజెదరి యున్నను నస్పష్టములైనను, నొక క్రమములో లేకున్నను, నవి కల్పించిన సార స్వత మంతయుఁదార్కిక హేతు విరుద్ధముగా నున్నదనుట సాహసము కేవల శబ్దశాస్త్రపద్ధతినిగాక, సృజనాత్మకమైన తర్కమునకుఁ గర్తవ్యమే మనఁ జెదరియున్న మహనీయుల వాక్యములను జతపఱచి, వారెట్టి జీవితాశయములను బ్రదర్శించిరో వానినిఁ బ్రదర్శించి, దేహోపాధి బంధవిముక్తాత్ములము గావలయును మ్యాక్సుముల్లర్ పండితుఁడిట్లు రచించినాఁడు "సూత్రములు మున్నగువానియందు మనకు సులభ ముగా లభించు నీ ప్రాచీన భారతీయతత్త్వమునందలి యుపదేశముల నైనను మనము కేవల పునశ్చరణము చేయుట చాలదు, ప్రాచీను లూహించిన సమస్యలను మనము మనకు సన్నిహితములుగాఁ జేసికొని, యవి మనవే యని భావించి ప్రాచీనవిజ్ఞానవేత్తలు మనకుఁ బ్రసాదించి పోయిన కొలఁది బాటలలో మనమును నడువయత్నింపవలెను'౧. అంశములను గూర్చుట, ప్రమాణములను బొందుపఱచుటయు ముఖ్య ములైన పనులే, కాని మానవజాతియొక్క మనశ్శక్తి చేసిన సాహస కృషి వ్యాపారఫలితములను సేకరించి ప్రకటించుట యను చరిత్రకారుని మహోద్యమములోనిది యొక భాగలేశమే యని గ్రహింపవలెను౨

౧ సిక్సు సిస్టమ్సు ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ పుట ౫౯౩

౨ పోల్చు హెగెల్ విజ్ఞానమందు, ముఖ్యముగాఁ దత్త్వవిజ్ఞానమందు శబ్ద ముల వ్యుత్పత్త్యర్థములను గ్రహించుటచే కాని వాని భావములను, సామాన్యార్థములలోఁ దెలిసికొనుటచే కాని జ్ఞానము కాఁజాలదు అందుచే తత్త్వవేత్తల అభిప్రాయములను సిద్ధాంత ములను ఉపదేశములను, మనము తెలిసికొని యుండవచ్చును వారి భావములకుఁగల

భావముల వెనుక నున్న హేతువులను శ్రద్ధగా గమనించి, వానినుండి లభించు నిశ్చితార్థములను బయల్పఱచి, తత్కారణములను సూచించి, సిద్ధాంతస్థాపన మొనర్చి, సంబంధశూన్యముగా గోచరించుచున్న భావ దుర్గమారణ్య మధ్యమునందు సక్రమ గమనసాధనములగు బాటల నేర్పరుపవలసియున్నది. మృతరచయితలయొక్కయు, వారి రచనల యొక్కయు నంశముల క్రోడీకరణమే కాకుండ తత్త్వశాస్త్ర చరిత్ర మానవమానసమునకు జ్ఞానసాధనమై, ప్రమోదాకర్షణహేతువు కావలయునన్నచో, చరిత్రకారుఁడు విమర్శకుఁడై, తత్త్వార్థనిర్ణయసమర్థుఁడై యుండవలెను. అతఁడు కేవలము "చింకిగుడ్డల నేరువాఁడైన"చో నిష్ప్రయోజనము.

౨ భిన్నతత్త్వసామ్య పరిశీలనము

ప్రాక్పశ్చిమఖండములలో విజ్ఞానసంస్కారముగల వారందరు నేఁడు పరస్పరభావముల నర్థము చేసికొనవలెనని కోరుచున్నారు. భిన్నతత్త్వసామ్యపరిశీలనముకంటె దీని కధికలాభకర మార్గ మింకొకటిలేదు. ఈ పరిశీలనమునందుఁ బ్రమాదములకుఁ దావున్నది, ఏలన యైరోపీయ పండితునికిని, భారతీయ తత్త్వార్థనిర్ణయకారునికినిగూడ భేదదృష్టి కలుగుట కవకాశము లున్నవి. "భారతీయ మతాన్వేషణ" మను పేరఁ బ్రచురింపఁబడిన గ్రంథములు భారతదేశమున నివసించిన యైరోపీయ క్రైస్తవమతప్రచారకులచే రచింపఁబడినవి. ఒకతరము పూర్వపు ప్రచారకులు రచించినవానికంటె నివి కొంతమెఱుఁగే కాని, భారతీయవిజ్ఞానమునుగూర్చి వీరి కభిప్రాయములు లేవనుటకు వీలులేదు, ఏలన భారతీయ విజ్ఞానమునకు ముకుటాయమానమై ప్రకాశింపఁగలది క్రైస్తవమతమని ప్రదర్శించు నుద్దేశముతో నీ గ్రంథములను వారు రచించిరి. భారతీయ

యాధారములను తత్ఫలితములను నిర్ణయించుటకై మనము విశేషకృషి చేయుచుండవచ్చును కాని, తత్త్వవేత్తయొక్క కేంద్రభావముల మర్మము మనకు లభింపక పోవచ్చును" తత్త్వజ్ఞానహీనులగు తత్త్వశాస్త్రచరిత్ర కారులను గానములోని భిన్నధ్వనులను విను పశువులతో హెగెల్ పోల్చినాఁడు. పశువులు ధ్వనులను వినునేకాని వానివెనుక నున్న ధ్వనిసమ్మేళనముచేఁ గలుగు రాగసామరస్య స్వారస్యముల నవి యెఱుంగఁజాలవు. తత్త్వశాస్త్రచరిత్ర ౧ టి వాల్యూము ౨ పుట ౨౩

విజ్ఞానమును బరిశీలించిన కొందరు పశ్చిమఖండ పండితులు, మొదటి నుండియు భారతీయు లాత్మవికాసమునఁ గుంటువడిరనియు, మత విషయమునఁ గాని, తత్త్వశాస్త్రవిషయమునఁగాని – విజ్ఞానకళాసారస్వత ములమాట చెప్పనక్కఱయేలేదు - ఉన్నత ప్రయోజనాంశములఁ గని పెట్టుటకు వారికి సామర్థ్యములేక యుండిరనియు, నిశ్చయించి యున్నారు ఉత్కృష్టతత్త్వ సంస్కృతుల యాధిపత్యము శాశ్వత ముగాఁ బశ్చిమదేశహస్తముల కరగతమై యున్నదను విషయమును వారు నిస్సంశయముగా నమ్ముదురు బరోపీయనాగరికతయే పురా తన మైనదనియు, నుత్కృష్టతరమైనదనియు వారు నిర్ణయించి, భారతీయ విజ్ఞానమందు గోచరించు మహత్తరాశయము లన్నియు క్రీస్తుశకానంతర దశకుఁజెందినవే యని ఋజువుచేయ యత్నింతురు కొన్ని మహోత్కృష్టభావములు భారతీయులవని కొంద రజ్ఞానులు తలఁ చుచున్నారనియు, నవి నిజముగా గ్రీసుదేశములనుండి గ్రహింపఁబడిన వనియు వారు చెప్పుచున్నారు ఋగ్వేదమంత్రములు, నవి ప్రకటించు నాగరికతయు బేబిలోనియా యీజిప్టుదేశముల పంస్కృతుల కంటె నర్వాచీనములని నిశ్చయించుటే వారి యుద్దేశము.

అసంస్కృతములు, అపరిణతములునైన ప్రాచీన భారతీయ భావములను, బరిణతిగాంచిన పశ్చిమఖండ భావములతోఁ బోల్చ యత్నించుటే యసమంజసమని పశ్చిమ పండితుఁడు నిరసించు చుండఁగా, మ్లేచ్ఛభావములతోఁ నతిసనాతనములగు భారతీయ విజ్ఞాన తత్త్వములను బోల్చుట తమ కవమాన హేతువని తలఁచు భారతీయ విమర్శకులును లేకపోలేదు మతవిషయమందును ముఖ్యముగా వేదాంతవిషయమందును భారతదేశము పశ్చిమదేశముల కంటె నున్నత స్థానము నాక్రమించుననియు, భారతీయ విజ్ఞానముతోఁ బోల్చినచోఁ బశ్చిమఖండ విజ్ఞానము సంస్కారశూన్యము నిస్సారము ననియు వీరు భావింతురు

వ్యక్తుల యభిరుచులనుబట్టి యీ నిర్ణయముతో నేకీభవించుటో మానుటో జరుగుచుండును పరస్పరగౌరవము, తత్సంభవమగు నాదర భావము లేకున్నచో నొండొరుల నర్థము చేసికొనుట కవకాశముండదు

మనము చరిత్రను సరిగాఁజదివినచో నాంతరంగిక జ్ఞానకాంతి ప్రతి దేశమునకుఁ గలదనియు నాత్మజ్ఞాన సిద్ధి కందరు సమాన భాగస్వాములే యనియుఁ దెలియఁ గలదు భిన్నతత్త్వ పరిశీలనమునందు, జ్ఞాన మంతయుఁ దనదే యనియు, నితరు లంధకారమగ్నులై యున్నా రనియు నిశ్చయభావములుగల సంస్కృతి లేక మత సామ్రాజ్యవాది వరియగు మార్గదర్శి కాఁజాలడు నిష్పక్షపాతముగఁ దత్త్వ నిర్ణయము చేయఁదలచు నాతఁడు, శాస్త్రీయ పరిశోధనపద్ధతి నవలంబించి, వివేక మును దానితోఁ గొంత యూహాశక్తిని సహేతుకముగా నుపయోగింప వలెను అధునిక కవితాలక్షణముల ననుసరించి భారతీయ తత్త్వభావ ములఁ బరిశీలించి, నేటి సమస్యలకు వాని ననుసంధించు నప్పుడు, తా మువయోగించు ప్రమాణముల నట్టి వ్యక్తి సద్విమర్శతో నెన్నుకొనుట యందు శ్రద్ధాసహిష్ణుతలను జూపవలెను, ఏలనఁ నవి పూర్వప్రమాణ ములతో సమానములుగానే గోచరింపవచ్చునుగాని, నిజముగా భేదమును గలిగియుండవచ్చును ప్రాచీన విజ్ఞానరీతులకు బదులుగా నవీన వాదపద్ధతుల నుపయోగించుటకు సిద్ధపడరాదు ఇట్టి మహత్తర కృషిలో, రచయిత, ఒక భావము నింకొకటిగా నర్థము చేసికొనుట కవకాశ మెల్లప్పుడు నుండును ఈ ప్రమాద మన్నివిధములగు చరిత్రరచన లందు సామాన్యమే ఇట్టి ప్రమాద వశముగాకుండఁ గాపాడుకొను విధానమొక్క- భిన్నతత్త్వ సామ్య పరిశీలన పద్ధతియే అప్పుడు మనము ప్రతి సంప్రదాయముయొక్క ముఖ్య లక్షణములను గుర్తించి, దాని విలువను గ్రహింతుము

3 ఉపనిషదుపదేశము

నేను వ్రాసిన ఉపనిష దుపదేశ విషయములో నా భావముల కొక ముద్రవేసి, యొక పతాకము నెగురవేయలేదని కొందరు విమర్శకులు దిగ్భ్రాంతి చెందిరి శంకరుని తత్త్వమునకుఁ జెందినదియు, థ్యూసేను పండితునిచే సమర్థింపఁ బడినదియు నగు 'మాయా' సిద్ధాంతముపై నేఁ జేసిన విమర్శ ననుసరించి, నేను శంకరాచార్యుని తత్త్వమునకు విరోధి నని కొందరు తలఁచిరి సగుణోపాసన విషయమున నేను జూపిన యౌదాసీన్యమును బట్టి రామానుజాభిప్రాయమునకును నేను వ్యతిరేకినే

యని మఱి కొందరు నిశ్చయించిరి శంకరుని కాని రామానుజుని కాని, మఱే యితర భాష్యకారునిఁగాని యనుసరించని వ్యక్తి, తత్త్వవిరుద్ధ వాదియని భావింపఁబడుచున్నాఁడు నేను జేసిన యుపనిషదుపదేశార్థ వివరణము హేతుదూరము గాదనియు, నే యొక సంప్రదాయమునకుఁ గాని, భావమునకుఁగాని నా వివరణము కొంఁచి భేదము గలిగియుండిన నుండవచ్చుననియు మనవి చేయుచున్నాను

యుపజ్ఞ గల యే తత్త్వవేత్తయొక్క మూలభావము లైనను భాష్యకారులయొక్కయు శాఖాస్థాపకుల యొక్కయు వాదోప వాదము లలోఁ గప్పువడిపోవును సోక్రటీసును ప్లేటో దృష్టితోడను, ప్లేటోను అరిస్టాటల్ లేక ప్లాటినస్ దృష్టితోడను మనము చూడఁ గోరుదుము సుప్రసిద్ధ భాష్యకారులలో నేదో యొక భాష్యకారు ననుసరించి యుపని షదర్థ నిర్ణయము చేయ యత్నించుచుందురు ఏ విధముగా నుపని షత్తులు భిన్నతత్త్వవ్యాప్తి కవకాశములు కలిగించినవో చూపి, ప్రధా నాచార్యులగు శంకర రామానుజుల సిద్ధాంతముల కేకసూత్రత ఘటింప నేను యత్నించి యున్నాను మన మేకైకమగు నొక దృక్పథమును గనుగొనఁ గల్గినచో, భిన్నతత్త్వార్థ వివరణములను మనము సమన్వ యించి గ్రహింప వచ్చును అట్టి యేకైక దృక్పథము లేక పోవచ్చును కాని యట్టి దున్నచో నుపనిషదుపదేశము నధిక సౌలభ్యముతో మన మర్థము చేసికొన వీలగును తత్త్వార్థ నిర్ణయమునం దున్నత సమ న్వయ దృష్టియే అధిక సత్య మైనదని చెప్పనొప్పును

పరమార్థమును వర్ణించుటలో నుపనిషత్తులు భావద్వయమును ప్రకటించినవి ఒకపరి దానిని వ్యవహార ప్రమాణముల కతీతమైన నిర్గుణ తత్త్వముగాను, వేఱొకపరి దానినే మన ముపాసించి పూజింప వలయు సాకారుఁడైన యీశ్వరునిగను వర్ణించినవి దీని ఫలితముగా జగత్స్వభావమును గూర్చి మనకు రెండు భావములు లభించినవి కొన్ని వాక్యములలోఁ ప్రపంచము నిర్గుణ బ్రహ్మమునకు లీలాస్వరూప మనియుఁ గొన్ని యితర వాక్యములలో నీశ్వరుని స్వరూప మనియు వర్ణింపఁబడినది శ్రద్ధాన్వితుఁడైన పాఠకుఁ డీ భావద్వయము నుపని షత్తులలోఁ బెక్కు తావుల దర్శించును నిర్గుణ బ్రహ్మము యొక్క

వివర్త స్వరూపమే లోకమని యొక భావమును, పరమపురుషుని బాహ్య స్వరూపమే జగమని రెండవ భావమును గోచరించును ౧ మొదటిది శంకర సిద్ధాంతమునకును, రెండవది రామానుజ వాదమునకును సన్నిహితముగా నున్నవి "మూలగ్రంథముల నిజతత్త్వము శంకరాద్వైతమా, రామానుజ విశిష్టాద్వైతమా యనునది నిశ్చయముగాఁ జెప్పుట సులభమైన పనికాదని" ౨ నే నొప్పుకొనుచున్నాను

రెండును బరస్పర విరుద్ధములుగాఁ జూపట్టుచున్న వీనిని సమన్వయ మొనర్చుటకు, రెండు దృక్పథములను దీసికొనుటే సముచిత మార్గము బుద్ధ్యంతరువును దాటి, సత్యస్వరూపమును మన మంత ర్దృష్టితోఁ దిలకించిన యెడల, నిర్గుణ బ్రహ్మము తప్ప వేఱెద్దియును గోచరింపదు ప్రపంచము నిర్గుణ బ్రహ్మమే రెంటి సంబంధమును గూర్చిన సమస్యయే లేదీలన రెండు నిర్గుణ బ్రహ్మమే మనము మనుజ దృష్టి నుండి నిర్గుణబ్రహ్మమును జూచినచో, మన బుద్ధికల్పిత ప్రమాణముల ననుసరించి, యది సర్వభేదములను సమన్వయించు నొక పూర్ణ వస్తువని చూపట్టును నిర్గుణబ్రహ్మమే సాకారమూర్తియైన యీశ్వరుఁడై తన దైవ మాయచే జగత్తును రక్షించుచుండును శంకరుఁడు చూపిన నిర్గుణ బ్రహ్మరూపము, రామానుజుఁ డంగీకరించిన యీశ్వర రూపము నొకే పరమ సత్యముయొక్క అతీంద్రియ దృష్టికి, పరిమితమైన మానవ బుద్ధికి గోచరించిన భిన్నరూపములని చెప్ప వచ్చును ౩ ఈ ద్వివిధ భావములు నుపనిషత్తులందు మిశ్రితములై యుండుట చేతనే శంకర రామానుజులు వారి వారి భావములను సమర్థించు కొనఁగల్గిరి మనము ముందుఁజూచు రీతిని దృక్పథ ద్వయోపకరణము నుపయోగించి శంకరుఁ డీ రెండు భావములను జెప్పిన యుపనిషద్వాక్యములను సమన్వయింప యత్నించినాఁడు

---

౧ చూడు పుటలు ౧౬౭ ౧౬౨—౧౬౩ ౧౭౪—౭౬ ౨౧౨

౨ పుటలు ౨౫౭—౨౫౮

౩ పుటలు ౬౭ ౧౬౨ ౧౭౦—౧౭౧—౧౭౪—౧౭౫, ౨౫౭—౨౫౮

౪ బుద్ధుని దనఁబడు నాస్తికవాదము

నేను జేసిన పూర్వబౌద్ధ వివరణమునందు, ఉపనిషదుపదేశమే యొక నూతనాశయోద్ఘాటనముతోఁ,౧ పునః ప్రకటితమని చూప యత్నించితిని ఉపనిషద్వాక్యముల నెచటను స్పష్టముగా స్మరింప కున్నను, బుద్ధుని ఉపదేశమం దుపనిషద్విజ్ఞాన ప్రభావ మున్నదని యంగీకరించియే యున్నారు ౨ వేద ప్రమాణమందును,౩ కర్మకలాపదీక్షలయందు నుదాసీనతయుఁ, గర్మసూత్రమందును, బునర్జన్మమునందును౫ విశ్వాసము, మోక్షము లేక నిర్వాణః సంపాదనావకాశము౬ జగజ్జీవాత్మల అనిత్యతా సిద్ధాంతమును౭, బుద్ధునకు నుపనిషత్తులకు సమానములే భూమిపై నున్న దేనికిని బరిపూర్ణ స్థితి లేదనియు, సాంసారిక జగత్తు అద్యంతములులేని పరివర్తన ప్రవాహమనియు బుద్ధుఁ డుపనిషత్తుల భావముల నంగీకరించెను గాని, నిర్గుణ బ్రహ్మాస్తిత్వమును గాని, ఆత్మ, మోక్ష భావములను గాని యాతఁడు నిశ్చయముగాఁ బ్రకటించి యుండలేదు సిద్ధులైన వారి మరణానంతరావస్థయెట్టిదో, మరణానంతరము వారుందురో లేకుందురో, రెండునో, యేదియుఁగాదో ఆత్మయొక్కయుఁ బ్రపంచము యొక్కయు స్వభావ

---

౧ పుట ౧౬ చూడు పుట ౨౦౧

౨ అతిసనాతనవాదియగు కుమారిలునివంటి తత్త్వవేత్తలుకూడ ప్రపంచము మనఃకల్పితమను భావము క్షణికవాదము అనాత్మసిద్ధాంతము బౌద్ధులుపనిషత్తులనుండియే గ్రహించినారని చెప్పినాఁడు "విజ్ఞానమాత్ర క్షణభంగ నైరాత్మ్యాదివాదానామ్ అపి ఉపనిషత్ప్రభవత్వమ్" తంత్రవార్తికమ్ ౧ అ ౩ ౨

౩ ముండకోపనిషత్తు ౧౪ ౧ ౫

౪ ,, ౨ ౩-౧౦ బృ అ ఉ ౧౪ ౪ ౧౫

౫ ఛాం ఉ ౫౪౧౦- కఠ ఉ ౫ ౬ శ్వే ఉ ౫౪ ౧౧-౧౨

౬ ఛాం ఉ ౪౪ ౧౫ ౫-౬ బృ అ ఉ ౬-౨ ౧౫ శ్వే ఉ ౧౪ ౬ ౮ ౧౨

౭ పరివర్తనశీలమగు ప్రపంచము జగత్ శబ్దముచేఁ జెప్పఁబడెను ఈ ఉ ౧ బృ అ ఉ ౩౪ ౧ ౩ కోట్సు "సర్వమ్ మర్త్యకరస్నమ్" బృ అ ఉ ౩౨ ౧౦ ౧౪ ౩ ౨-౫, కఠ ఉ ౧౪ ౧౨ యందు స్వర్గమునఁగా నాఁకలి దప్పులు, దుఃఖము, జరామృతులు, లేనిదని చెప్పఁబడెను మహోన్నతములైన యిహలోకసుఖములు వ్యర్థము లను భావము కఠ ఉ ౧౪ ౨౬-౨౮ లోఁ జూపఁబడెను

మెట్టిదో, అవి నిత్యములో, అనిత్యములో, రెండునో, రెండునుగాదో, బుద్ధుఁడేమియు మనకుఁ జెప్పలేదు ఈప్రశ్నలాతఁడు గుప్తవిషయములలోఁజేర్చి, వానిని గూర్చి యూహించుటే నిషేధించినాఁడు ఈ సమస్యలను గూర్చి బుద్ధుఁడు పిడివాదములు చేయుట కిష్టపడని మాట నిజమే కాని, వీనిని గూర్చి యాతఁడు మౌనము వహించిన మూకీ భావము యొక్క భావార్థములను నిర్ణయించుట మాత్ర ముల్లాసకరమైన విషయమే యగును ప్రపంచపరివర్తనల కంటని పరమ సత్య మొకటి యున్నదా, పరివర్తన శీలమగు స్కంధములకు వేరై నిత్య లక్షణము గల యాత్మయున్నదా, నిర్వాణావస్థ పూర్ణభావ స్థితి యగునా యను మూఁడు సమస్యలు తత్త్వశాస్త్రముయొక్క మూలైక సమస్య యొక్క భిన్నరూపములే వ్యవహార జగద్ధర్మ సూత్రముల కతీతమైన పరమ సత్య మొకటి యున్నచో నపుడు నిర్వాణ మనఁగా నట్టి పరమ సత్య పదవిని జేరుటే యగుచు, ముక్తాత్మయే నిత్యాత్మ స్వరూపమగును పరమ సత్యమే లేనిచో, నిత్యమగు నాత్మయును లేదు నిర్వాణ మన శూన్య మగును మొదటి భావ ముపనిషద్విజ్ఞాన సారమై యున్నది, రెండవది భౌతిక శాస్త్ర మనుసరించు నభావ హేతువాదమునకుఁ జెందును

బుద్ధుని వ్యక్తిగత భావము లేవియైనను ముముక్షు జనులకు నిరుపయోగములు గావునఁ బరతత్త్వ విషయ సమస్యలు చర్చింపఁ దగినవి కావని యాతఁడు భావించెను ఆతని సర్వతాత్త్విక విచారణా త్యాగము, ప్రతివిజ్ఞానవేత్తకును, ప్రతి తత్త్వమునకును నామకరణము చేయుఁ గుతూహలము గల అభినవ తత్త్వశాస్త్ర చరిత్రకారునికిఁ గ్రోధోత్పాదన హేతువగు సంశయాంధకారమువలెఁ జూపట్టును కాని బుద్ధుఁ డాతనికిఁ దన హృదయమును జూపఁడు బుద్ధుఁడు వహించిన మౌన మాతని సంశయావస్థా సూచకమా? తనకుఁ దోఁచినదాని నాతఁడు లజ్జాన్వితుఁడై ప్రకటింపలేక పోయెనా? లేక తన భావములను మఱుఁగు పఱచి యుంచుటే లాభమని తలపోసి యూరకుండెనా? ఆతని మానసమును సంశయ మేఘము లావరించినవా! లేక తాను మోసగింపఁబడుదు నను భయముచేఁ జకితుఁడై యిట్లూరకుండెనా? తన యుపదేశము భావాభావ రూపములలో నెవ రెట్లర్థముచేసికొనిన నట్టి

మంచిదని తలఁచినాఁడా? మనకు మూఁడేమార్గము లున్నవి పరమసత్య మున్నదని బుద్ధుఁ డంగీకరించెను, లేదా దాని స్వభావము నాతఁ డెఱుఁగఁడు, లేదా దాని యస్తిత్వము నాతఁడంగీకరింపనేలేదు అందుచే నాతని జ్ఞానము భావాత్మకమా, అభావమా, సంశయాస్పదమా యను విషయమును మనము చర్చింపవచ్చును ఈ కార్యమును నెరవేర్చుటకు మన కారంభవిఘ్న మేమనఁగా, బుద్ధుని యుపదేశము లిఖితరూపమున నేదియు మనకు లేదు పాళీప్రమాణ గ్రంథము బుద్ధుని మరణానంతరము చాలకాలమునకు బయల్వెడలినది అందుచే నీ పాళీప్రమాణ గ్రంథములో నెంతవరకు బుద్ధుని యుపదేశ మున్నది తరువాతఁ గల్పింపఁబడిన దెంత యను విషయమును మనము నిశ్చయించుట సులభము కాదు సనాతన భారతవర్షమున మహోపదేశికుల యుపదేశములు, ప్రసంగములు వారి శిష్యులచే వల్లింపఁబడి, అనుశ్రుతముగా ననంతర తరమువారి కందఁజేయఁబడినవి కాని, రచింపఁబడలేదు వేదము లట్టివే బుద్ధుని విషయము నట్టిదే బుద్ధుఁ డతని జీవిత కాలమందే, సన్న్యాసివర్గమును స్థాపించి, శిష్యపరంపరను గలిగి యుండెను వారే బుద్ధు నుపదేశమునకుఁ బ్రతినిధులైరి బుద్ధుని వాక్యములే తు"చ" తప్పకుండ యథోక్తములుగా మనకు లభించినవని చెప్పఁజాలము కాని, బుద్ధోపదేశము నందలి ప్రధానవిషయమంతయుఁ జాలవరకు మనకు లభించి యున్నదని తలఁపవచ్చును పూజ్య సత్య చతుష్టయము, అష్టవిధమార్గము, మహాపరినిర్వాణ సుత్తము, సుత్తనిపాతములలోని బుద్ధుని మహోపదేశముల ప్రమాణములను మనము శంకించితిమేని, యాజ్ఞవల్క్య శాండిల్యోద్దాలకాదుల మహోపదేశములను మనము శంకింపవలసివచ్చును ౧ పూర్వబౌద్ధము

---

౧ రైస్‌డేవిడ్సు ననుసరించి నాలుగు బృహన్నికాయములును ఇతి వృత్తము సుత్తనికాయము మున్నగు నల్పనికాయములలో నధికభాగములును క్రీ పూ ౪౦౦ సంవత్సరమునకుఁ జెందినవనియు, వినయము మహావగ్గము చుల్లవగ్గములో ౧౧౦ ప్రకరణములును క్రీ పూ ౩౦౦ లకుఁ జెందినవనియు జెప్పఁబడెను సాంచిమున్నగు ప్రదేశములలోని స్తూపశాసనాదులందలి బుద్ధగాథా పురాణముల ననుసరించి క్రీ పూ ౩-వ శతాబ్ది మధ్యకాలము నాటికి పిటకములని చెప్పఁబడు బౌద్ధగ్రంథములు స్థిరములై యున్నవనియు నవి పంచనికాయములుగా విభజింపఁబడినవనియుఁ దెలియుచున్నది

వక్కు దమకుఁదోఁచిన యర్థమును గల్పించు నిమిత్తము, వారి వారి యిచ్ఛానుసారముగా భావాభావ సంశయాత్మక వాక్యములు బుద్ధునివే యనియు మిగిలినవి బుద్ధుని యనుచరులచేఁ గల్పింపఁ బడినవనియు ఋజువుచేయుటకు యత్నములు చేయఁబడినవి కాని బుద్ధుని మౌనమునుగూర్చి మనకుఁ దోఁచినభావములకు వ్యతిరేకముగా నున్న వాక్యములు బుద్ధునివి గావను నభిప్రాయముతో మనము పరిశీలన మారంభించుట శాఖాచంక్రమణమేయగును ఏలన నే యూధారము లా వాక్యములు బుద్ధానంతరకాలమునకుఁ జెందినవని తలంచుచున్నారమో, యవి భిన్న దృక్పథములను జూపునవి మాత్రమే యై యున్నవి బుద్ధునివేయని సామాన్యముగా నంగీకరింపఁ బడిన గ్రంథముల నాధారముగాఁజేసికొని, వానివలన నెట్టి తత్త్వము సముచితమని నిర్ణయింప నగునో చూతము

౨౪

బుద్ధుని మౌనమునకు శూన్యమే యర్థమను భావము విశేష ప్రాముఖ్యము గాంచినది హిందూతత్త్వజ్ఞులు, పూర్వబౌద్ధులు నవీన భారతీయతత్త్వ పరిశీలకులు కూడ నీ భావమునే స్వీకరించిరి ౧ పశ్చిమఖండమున హెర్బర్టు స్పెన్సరు, అగస్టు కాంప్టేల భౌతికతత్త్వవాదుల భావములు ప్రజామానసముల నుఱ్ఱూతలూగించినపుడు బౌద్ధగ్రంథపరిశీలనమునెడ నాదరము పెంపొందినది బౌద్ధ విద్వాంసులు బుద్ధుని మౌనము నాస్తికవాదమును మఱుఁగు పఱచిన తెరవంటిదే యని, సహజముగా నిశ్చయించిరి తన యనుచరు లకస్మాత్తుగా స్తబ్ధులగుదురోయని బుద్ధుఁడు తన మనోనిశ్చయమును బ్రకటింప సాహసింపలేదని వీరు తలఁచిరి వీరి వాదమునే మన మంగీకరించిన యెడల బుద్ధుని తత్త్వ మసంజస మగుటయేకాక బుద్ధుని శీలమును నిరసింపవలసి వచ్చును ఈ భావమునకు వ్యతిరేకములైన బుద్ధుని వాక్యము

౧ ప్రొఫెసర్ మెక్డొనల్ పండితుఁడు "తన యుపదేశముయొక్క లక్ష్యసిద్ధిఁ గూర్చి బుద్ధుఁ డే సందేహమునకుఁ దావొసఁగలేదు సర్వసంస్కార సర్వస్కంధనాశనము శాశ్వతమరణము ఫలితము"

హిందూస్థాన్ రివ్యూ ౧౯౦౮ పుట ౫౩

లెన్నో యున్నవి వానికి యర్థము పొసఁగదు మఱియు శివ కేశవుల దైవారాధన ముద్ధృతముగా విజృంభించుచున్న దినములలో బుద్ధుఁడు నాస్తికవాదియే యైనచో నాతని మతమునకుఁ గలిగిన విజయము నిరాధారమని చెప్పవలసి వచ్చును పూర్వ బౌద్ధమత స్వీకృతి యొనర్చిన వారందరు దైవభక్తులని చూపుట కనేకాధారము లున్నవి మహాసుదర్శనము, చక్కవత్తి సీహనాద సుత్తాంతములు పూర్వబౌద్ధుల మానసములను సూర్యభగవానుఁ డాక్రమించినాఁడని తెలియును పూర్వబౌద్ధమును స్వీకరించిన అగ్నిదేవతో పాసకులైన జటిలులు నాస్తికవాదముతోఁ దృప్తి పొందుట కవకాశము లేదు ౧ పరమసత్య మేదియు లేదనియు, నాత్మయు నసత్యమే యనియు, ధర్మానుష్ఠాన జీవితమునకు ఫలితము నాశనమే యనియు బోధించిన తత్త్వము, బుద్ధుని యెడఁగాని, ఆతని యుపదేశము నెడఁగాని గౌరవోత్సాహముల ప్రజలలో నుదయింపఁజేయుట కవకాశము లేదు ఇట్టి శుష్కతార్కిక వాదము క్రీ పూ ౬-వ శతాబ్దమునాటి భారతీయుల హృదయముల నాకర్షించినదని తలఁచుట, మన తత్త్వ ధర్మముల నెఱుఁగని యజ్ఞానమే యగును బెర్రిడేల్ కీత్ వంటి నిదానము గల పండితుఁడు సైతము బుద్ధుఁడు నాస్తికుఁడని నమ్మఁజాలననెను బుద్ధుడు వ్యవహారరంగమునఁ జూపిన అజ్ఞతావాదమునకు నాస్తికార్థ కల్పనము చేసిన పాళీప్రమాణ గ్రంథములలోని వాక్యములు బుద్ధుని మూలోప దేశముగా స్వీకరింప నవసరము లేదని యాతఁ డభిప్రాయపడెను ౨

౬

రెండవదైన అజ్ఞతావాద మే యొక నిశ్చయార్థమును జెప్పదు కీత్ పండితుఁ డీ వాదము నతి కుతూహలముతో సమర్థించినాఁడు అతఁ డిట్లు చెప్పినాఁడు– 'బుద్ధుఁడు చిత్తశుద్ధిగల అజ్ఞతావాదియని గ్రహించుట సమంజసము అతఁడు తన కాలములోఁ బ్రచారములోనున్న వివిధతత్త్వములు భావముల నన్నిటిని బరిశీలించి, అభినవతత్త్వమును నేఁడు పరిశీలించి మన మెట్టి సంతృప్తిని గాంచనట్లే, బుద్ధుఁడు నెట్టి

౧ మహావగ్గము, ౧ అ ౧౫ ౨ బుద్ధిష్టు ఫిలాసఫీ పుట ౪౦

మనస్సంతృప్తినిఁ బొందక, పరమ సత్యమును గూర్చి యెట్టి హేతు సహితము కాని, నిర్హేతుకము కాని యగు నిశ్చయ భావమును గలిగి యుండక పోవచ్చును బుద్ధుని వాక్యములే యని నిశ్చయముగాఁ జెప్పుట కవకాశముగల ప్రసంగములలో మనకుఁ జూపట్టిన తత్త్వనిర్మాణ సామర్థ్యలోపము ననుసరించి, యాతఁ డజ్ఞతావాదియే యని నిర్ణయింపవచ్చును ' "ఈ విషయములలో నజ్ఞతావాదమునకు జ్ఞాన పరిమాణ పరిమితి నంతను సహేతుక పరిశీలనము చేసి నిశ్చయమునకు రా నవసరములేదు ఈ భావమునకు రెండే యాధారము లున్నవి జీవాత్మ పరబ్రహ్మాదిక విషయముల సత్యమును గూర్చి బుద్ధుని కే నిశ్చయ భావమును లేకుండవచ్చును కాని నిర్వాణప్రాప్తి కవసరమగు చిత్త నైర్మల్యము పై విషయములను గూర్చి వాదోపవాదములు చేయుట వలన నిలువదని యాతఁడు నిశ్చయించి యుండవచ్చును ''౧

ఈ యజ్ఞతావాదము ననుసరించి తనకు సమాధానముగా నిచ్చుట కే భావమును లేని కారణమునఁ దాత్త్విక ప్రశ్నముల కాతఁడు బదులు చెప్ప నిరాకరించెనని చెప్పుట బుద్ధుని వంటి నిరుపమాన ప్రతిభాశాలి కన్యాయ మొనర్చుటే యగును బుద్ధునికి నిశ్చిత సిద్ధాంత మేమియు లేకున్నచో, జీవితమును గూర్చి యాఁత డున్నతార్థములను విశాలభావములను బ్రకటింపఁగలిగి యుండకపోవును జీవయాత్రలో నే బాటయును లేకుండ బుద్ధుఁడు సంచరించెనని నిర్ణయించుచో, నాతని తత్త్వము దురూహ్యము నాతని సర్వమానవ కల్యాణ కాంక్ష దుర్గ్రాహ్యము నగును మానవప్రయత్నముయొక్క పరమలక్ష్య స్వభావమునుగూర్చి యాతనికి సుస్పష్టభావనలు లేకున్నచో, నిర్వాణ స్వరూప రహస్యమునుగూర్చి యాతనికి జ్ఞానప్రకాశము గోచరింపనియెడల, మనము మన జీవితములను బరిపూర్ణము లొనర్చుకొన్నచో నవ్యయానందప్రాప్తి యున్నదని యాతఁ డెట్లు బోధింపఁగలిగి యుండెను? ఆతఁడు వహించిన "బుద్ధుఁ" డనగా జ్ఞానసిద్ధుఁ డను నామమే, పరమార్థ విషయములగూర్చి యాతనికి సత్యములైనను నసత్యములైనను గొన్ని స్పష్టభావములున్నవని ఋజువు చేయుచున్నది

౧ బుద్ధిష్టు ఫిలాసఫీ పుటలు [illegible]

ధర్మమును సమగ్రముగా నాచరింపవలసినదని శిష్యుల కొఱకు చేసిన మహోపదేశముల ఋజుగున గోచరించు నాతని గంభీర నిశ్చయ వ్యక్తిత్వ మాతని సంశయాత్మునిగా నర్థముచేసికొనుట కాటంకమగుచున్నది '' బుద్ధిమంతుఁడు నాయొద్దకు రావచ్చును, ఆతఁడు ఋజుమార్గగామియుఁ బరిశుద్ధచిత్తుఁడు కావలెను అతనికి నే నుపదేశముచేసి అనుష్ఠాన పథము నిచ్చెదను, నేఁజెప్పినచొప్పున నాతఁడాచరించినచో గృహసౌఖ్యములవిడచి, మోక్షము నార్జింప నానాదేశములు త్రిమ్మరి, వికలులై, సంచరించువారివలెఁగాక—ఏడుదినములలోఁ దరించు నవకాశమున్నదని చెప్పుచున్నాను '' ౧ పరమార్థమునుగూర్చి నిస్సంశయభావములు లేనిచో నిట్లుపదేశించిన బుద్ధుఁడు వంచకుఁడైనఁ గావలెయు లేక ఉన్మత్తుఁడైనఁ గావలెయును

మఱియుఁ, దనకుఁదెలిసిన సత్యముల నన్నిటిని దానుజెప్పి యుండలేదని బుద్ధుఁడు పలికినవాక్యముల ని వాదము గ్రహించియుండ లేదు పాసాదికసుత్తాంతమందు ౨ ధర్మానుష్ఠానము కవసరముకాని యాధ్యాత్మిక సత్యము లన్నియుఁ దనయొద్ద నున్నను జెప్పఁదలఁచుకొన లేదని బుద్ధుఁడు వచించియున్నాఁడు సంయుత్తనికాయమున బుద్ధు నుపదేశ ప్రసంగము నొకటి చెప్పుచున్నది ఒక వృక్షముయొక్క గుప్పెడాకులు చేతఁబట్టుకొని తనయెదుట నాసీనులై యున్న సన్న్యాసులతోఁ, దన చేత నున్న పత్రముల సంఖ్యతోఁబోల్చినచో నరణ్యములోని పత్రముల సంఖ్య యెట్లు గణనాతీతమో, అగేవిధముగాఁ దా నుపదేశించిన సత్యముల సంఖ్యతోఁబోల్చినఁ దనకుఁ దెలిసియు నుపదేశింపని సత్యముల సంఖ్య గణనాతీతముగా నుండునని బుద్ధుఁడు చెప్పినాఁడు బుద్ధుఁడు తాను నమ్మినదానికంటెను, దెలిసినదానికంటెను దక్కువగా నుపదేశించి యుండఁగా, నాతని శిష్యు లాతఁ డుపదేశించినదానికంటెఁ దక్కువగా నమ్మినారని తోఁచుచున్నది

బుద్ధు నజ్ఞతావాదము హేతునిర్ణయముపై నాధారపడినది కాదని కీత్ పండితు నభిప్రాయము బుద్ధుఁడు దీనిని తార్కికముగా నిశ్చ

౧ ఉదుంబరికాసీహనాద సుత్తాంతము దిఘా యన్ ౩ అ ౫౭

౨ ,, ,, ,, అ ౧౩౪

యించియుండకున్నను, పరమార్థసముసంలను, వ్యవహార ప్రమాణ జ్ఞానము చేఁ బరిష్కరింప యుత్నించుట కష్టసాధ్యమను భావము బుద్ధునికిఁ బూర్వ తత్త్వవేత్తల కపరిచిత విషయముకాదు ప్రపంచమున కాది యున్నదాయిను విషయమును గూర్చి బుద్ధుఁడు ప్రసంగించుట కిష్టపడకుండుటకుఁ గారణము రెండు సమాధానములలో నేదియు నాతనికి తృప్తికరముగా లేకుండి యుండవచ్చును బుద్ధుఁడా లనకాలమునఁ బ్రచారమందున్న వివిధతత్త్వభావములను బరిశీలించియున్నచో నొక విధముగా హేతుబద్ధమైయున్న యుపనిషత్తుల అజ్ఞతా సిద్ధాంత మాతని దృష్టి నరికట్టియుండెడిది

బుద్ధుని అజ్ఞతాతత్త్వ ముపనిషత్తులలోవలె నుద్దేశపూర్వకమైనది కాక, పూర్ణమైనదైనచో, బుద్ధుని తత్త్వచింతా సామర్థ్యమున కది గౌరవప్రదము కాదు ఏలన బుద్ధుని మౌనమున కిట్లర్థము చెప్పువారు బుద్ధుఁడు నిశ్చయలక్షణ శూన్యుఁడైన తత్త్వవేత్తయని నిర్ణయింపఁ దలఁచిరి ఇది కేవలము వ్యక్తిగతాభిప్రాయము బ్రహ్మజాలసుత్తమునందు వర్ణింపఁబడిన అరువదిరెండును, పొట్టపాదసుత్తమునందుఁ బడి పద్ధతులు చెప్పియుపి మోక్షసాధనములు కావని నిరసించినవియును, దనకాలమునందలి మతానుష్ఠానములఁ గూర్చియు బుద్ధుఁడు ప్రదర్శించిన సమ్యగ్విమర్శా దృష్టినిబట్టి చూచినచో నాతఁ డనల్పప్రతిభా సంపన్నుఁడనియు నుత్కృష్ట విమర్శకుఁడనియుఁ దెలియఁగలదు అనేక తత్త్వసిద్ధాంతముల నాతఁడు విమర్శించిన పద్ధతి చూచినచో నాతఁడు తాత్త్వికవిచక్షణా సామర్థ్యములేని సామాన్యుఁడనుట యుక్తియుక్తముగా లేదు అది నిరాధారమైనట్టియు విచిత్రమైనట్టియు నజ్ఞానమగును గాని అజ్ఞతా వాదము కాఁజాలదు పరమార్థవిషయమును గూర్చి, యే బుద్ధిమంతుఁడును, ముఖ్యముగా బుద్ధునివంటి శేముషీ ధురంధరుఁడు, నుత్తమధర్మకర్మ వీరుఁడును, నిశ్చయవిశ్వాసము లేక జీవింపఁజాలఁడు

బుద్ధుని యుపదేశము నిస్సంశయముగా సంస్కార శూన్యమైన విజ్ఞానమునకుఁజెందిన దను విశ్వాసముగలవారి భావముల కనుగుణ

౧ దీఘ యన్ ౧ అ, ౧౮౨

ముగా నుండునని యాతని తత్త్వ మజ్ఞాతావాదమని యట్టి పండితులు సమర్థించుచున్నారు బుద్ధుని యుపదేశమున కీ యుత్తరమగు నర్థములనైన వారు నిరసించుటకుఁ గారణమవి విశేషహేతుసిద్ధాన్తము యున్న కారణముచే సంస్కారశూన్యము అనుటకు వీలులేదు బుద్ధుఁడు సంకుచిత భావములుగల హేతువాది యనియు, మనస్తత్త్వజ్ఞాన హీనుఁడనియు, వ్యర్థతత్త్వవేత్తయనియు వర్ణించుటవలన నెవరికిని సంతృప్తి కలుగక పోవుటేకాక, యిట్టి విమర్శకుల భావముల నంగీకరింపని వారికెట్టి మనఃక్లేశమును గలిగింపఁజాలవు క్రీ పూ ఆఱవ శతాబ్దమునఁ జెందిన భారతవర్షమునందైనను, ప్రజాకోటియొక్క మతదృష్టి నాకర్షించిన బుద్ధుఁడొక స్వప్నభావప్రచారకుఁడని యెవ్వఁడును నమ్మఁజాలఁడు

౭

బుద్ధుఁడొక స్వప్నభావపూరితుఁడని కాని, వంచకుఁడని కాని మనము నమ్మకున్నచో, నాతఁడు బుద్ధివాదియు, నాత్మనిశ్చయదీక్షా స్వతంత్రుఁడు ననియు, హేతురహితవాదములచే నాకర్షింపఁబడని దృష్టిగలవాఁడనియు విశ్వసింపవలెను అప్పుడు శ్రద్ధగాఁ బరిశీలించు వాని కాతని యుపదేశములో నాతఁడు పరధ్యానముగా నున్నపుడనిన యొక్క వాక్యమో, ఒక్క భావమో, ఆతని జీవితమునకు మూలాధారభూతమై, యాతని జ్ఞానసిద్ధికి రూపమైన సూచనల నొసఁగఁగలదు అట్టి యాతని తత్త్వముయొక్క రూపము సుస్పష్టముగాఁ జెప్పకున్నను, విశ్వవిశాలమైనదై విలసిల్లును

ప్రపంచము నిస్సారమనియు ననిత్యమనియు బుద్ధుఁడుద్ఘోటించిన భావము లౌకికమంతయు వ్యర్థమని చెప్పిన యుపనిషద్భావమున కనుగుణముగానే యున్నది౧ ప్రధానమైన ప్రశ్నయేమనఁగా, నుపనిషత్తులలోవలెఁ బరమసత్యము నొకదానిని దర్శించిన ఫలితముగా నిహలౌకికము నిరర్థకమని బుద్ధుఁడు నిరసించెనా? యనునదై

౧ అధ్యాత్మికమైన వస్తువులందు ధ్రువమైనదిలేదని ఎపేకులు తెలిసి కొండరు [illegible]

యున్నది సత్యమునుగాని దైవమునుగాని యొకఁడు నమ్ముటలేదని చెప్పఁబడినది. పామరులునమ్ము సత్యదైవముల నమ్మఁడని యర్థము అపరిణత భావములను బుద్ధుఁడు నిరసించుటవలన నాతనికిఁగల పరిణత భావములతోఁ బోల్చిచూచియే యాతఁడట్లు చేసియుండును నిజముగా బుద్ధుఁడిచ్చట నెప్పుడు నుపనిషత్సత్యమైన నిర్గుణబ్రహ్మవిషయమును నిరసించియుండలేదు కథావత్తునందు భిన్నవివాదాంశములు ఏర్పింపఁబడినవి, కాని అవ్యయమైన సత్పదార్థమునందు స్మరింపఁబడియుండలేదు దీనివలన స్పష్టమగునదేమన నుపనిషదుపదేశమును బుద్ధుఁడంగీకరించెను కాశీపట్టణమునందతని సుప్రసిద్ధోపదేశము శాశ్వత రాజ్యమొకటున్నదని స్పష్టముగా సూచించుచున్నది పరమార్థమస్తి యనికాని, నాస్తి యనిగాని, రెండునుగాని, రెండునుగాదని కాని చేయఁబడిన వర్ణనములు బౌద్ధేతరగ్రంథములందట్టి సమానవాక్యములను స్ఫురింపఁజేయుచున్నవి బౌద్ధేతరగ్రంథములందిట్టి వాక్యములు పరమార్థము లేదని కాక, దానినిగూర్చిన లౌకికవర్ణన లసత్యములనియే చెప్పును ౧

అట్లైనచో బుద్ధుఁడు నిస్సంశయవాక్యములలోఁ బరమపదాస్తిత్వము నేల ప్రకటింపలేదు? ఆతఁడట్లు వర్ణించుట కిష్టపడలేదు, ఏలన, నితరుల వాదములు కేవల వ్యావహారిక ప్రమాణములని యాతఁడు నిరసించి వానినే తాను నుపయోగించి వ్యవహార జగత్తునుండి పరమార్థ జగత్తులో నడుగు పెట్టినవాఁడగును పరమార్థము వ్యావహారిక దృష్టికి లభించునది కాదు, వ్యవహారప్రపంచ పరిమితులలో నెచటను బరమార్థము చూపట్టదు దీని నుపనిషత్తులు నంగీకరించి, వ్యావహారిక జగత్సంబంధములైన ప్రమాణములను పరమార్థతత్త్వమున కుపయోగింపవలదని నిషేధించియున్నవి ఉపనిషద్ఋషి, బ్రహ్మస్వరూపమును వర్ణింపుమని యడుగఁగా, మౌనము వహించెను తిరిగి తిరిగి ప్రశ్నింపగా నట్లే మౌనము వహించి తుదకిట్లు పలికెను "శాంతోఽయమాత్మా" ౨

శంకరభాష్యము [illegible]

"ఎచటికి నేత్రము పోజాలదో, మనస్సు పోజాలదో, దానిని గూర్చి యెట్లు చెప్పవలెనో మేమెఱుగము"౧ "అది తెలియఁబడున దేదియుఁ గాదు, అవిదితమున కతీతమైనది"౨ తఱుచుగా నుపనిషత్తులు బ్రహ్మమును గూర్చి నేతివాక్యములలో వర్ణించినవి౩ నిర్గుణ బ్రహ్మము తెలియనిది, తెలియరానిది, అత్యంతమైనది, నిరాకార నిరాధార నిర్దేశమైనదను భావము జనసామాన్యమునకు దుర్గ్రాహ్యము అందుచే మతకాంక్షయు [illegible] సంతృప్తికై, పరబ్రహ్మ మనిర్వచనీయమైనను, సగుణాత్మక వర్ణనము లొసఁగి యున్నవి నిర్గుణబ్రహ్మ మనిర్వచనీయమను మహోగ్రతత్త్వము నుపనిషత్తులు కట్టువడక పోయినను, బుద్ధుఁడధిక ఋజుదృష్టి గలిగి, బ్రహ్మపదార్థమును గూర్చి యే వ్యావహారిక ప్రమాణమును బనికిరాదని నిశ్చయించెను పరమాత్మ యనఁగా జగత్తు కాదు, దేహేంద్రియ మనో బుద్ధిభావములచేఁ గల్పితమైన దాత్మ కాదు, ఇహలోక జీవితము నిర్వాణము గాదని బుద్ధుఁడు చెప్పినాఁడు కాని, వాని స్వరూపమెట్టిదో యూహఁడు చెప్పలేదు,౪ ఏలన నవి తర్క ప్రమాణములకు ఋజువు గానివి వాని యాథార్థ్యము ముక్తపురుషుల అంతర్దృష్టికి గోచరించును వారివాక్యములను ప్రమాణములుగా నితరులు గ్రహించి నమ్మవలసినదే, కాని యిట్టి ప్రమాణము నంగీకరించిననాఁడు, వేద ప్రమాణమును, వైదిక దేవతల నంగీకరింపవలసి వచ్చును సత్యసిద్ధి లేని మానవ వ్యాఖ్యానముల నుదయించిన కల్పనముల నితరుల ప్రమాణము నాధారము చేసికొని నమ్ముమని బదులుదేరుచున్న యాహ్వానములకు బుద్ధుని ప్రమాణ వాక్యములకు భేదమేమున్నదు పరిశీలించును? పరమార్థ విషయములను గూర్చి నిశ్చయమైన సిద్ధాంత జ్ఞానమున కవకాశము లేదని యుపనిషత్తులు ప్రకటించియున్నవి, బుద్ధుఁడంగీకరించినాఁడు మేము పరబ్రహ్మ సాక్షాత్కారము నొందితిమని చెప్పువా

౧ [illegible]

౩ [illegible]

౪ [illegible] తెలియ వచ్చునుగాని అతఁడేదో తెలియరాదు [illegible]

రికరులపైఁ దమ భావములను జొప్పింప యత్నించు స్వార్థ మత ప్రచారకులు, బుద్ధుఁడు తన పూర్వుల నిర్హేతుకవాదములను నిరసించి, తానట్టి యింకొకవాదము నెట్లు స్థాపింప నేర్చును. మఱియు నట్టి యత్నమువలన వివాదములు పెంపొంది, ఆత్మజ్ఞాన లాభ విఘాత హేతువు లగును. బుద్ధుఁడు తనకుఁ దెలిసిన సత్యములను ప్రకటింపఁడు, మోక్షసాధనమున కవి నిరుపయోగము లగుటయే కాక, వీనినిఁ గూర్చి ప్రజలలో భేదాభిప్రాయము లున్నవి.౧ ఆతని కాలములో వ్యర్థవాదములు చేయు నభిలాష దురంత మనోవ్యాధి రూపమును దాల్చినది. బుద్ధుని దృష్టిలో హిందూతత్త్వజ్ఞులు, అగాధ విజ్ఞాన సమస్యలను గూర్చి చర్చించు వ్యాపారములో మగ్నులై జీవిత నిగూఢావసరములను తృణీకరించు చున్నారని తోఁచినది. అందుచే బుద్ధుఁ డతీంద్రియ జ్ఞాన విషయ వివాదములనుండి దృష్టి మరల్చి, సత్యసాక్షాత్కారమున కనుష్ఠాన మార్గమైన మతధర్మములయెడ శ్రద్ధ చూపుఁడని తన శిష్యులకుఁ ప్రబోధించెను. మనము మన వ్యక్తిగతాపభ్రంశలనుండి విడివడి, మన హృదయములందు సత్యము ప్రతిఫలించి, మన జీవితమును మార్పు చేయు నవకాశమును గలిగించినచో సత్యము స్వస్వరూపావిష్కృతి నొందును. నిత్యజీవితానుష్ఠానములోనే పరమార్థము ప్రకాశింపఁబడు. అది విద్వద్వాదవిషయము కాదు, ముముక్షుజనైక శరణ్యము. సత్యాన్వేషణమందు మానవబుద్ధికిఁగల పరిమితత్వముచేత, బుద్ధుఁడు ప్రజల యొక్క తత్త్వజిజ్ఞాసాపిపాసను సంతృప్తి పరుప నవసరము లేదని నిశ్చయించెనే కాని, తత్త్వజ్ఞానమును గూర్చి యాతనికి సునిశ్చితాభిప్రాయములు లేక కాదు.

తర్కసాధ్యమైన సరిహద్దులలో జగత్పోషకమైన సూత్రమును గూర్చియది ధర్మమని వర్ణించినాఁడు. వేదకాలములో ధర్మభావమును

---

౧ ఉదానము పుట ౭. సంయుత్తనికాయము ౫-౬౩. దీఘనికాయము ౧.

౨ నిర్గుణబ్రహ్మము భావాతీతమైనదని వివరించుటకు మౌనమువహించుట సుప్రసిద్ధమైన పద్ధతియే. నిర్గుణతత్త్వస్వరూపమునుగూర్చి అడిగినప్పుడు విమలకీర్తి మౌనముద్ర వహించెను. బోధిసత్త్వమంజుశ్రీ యిట్లాశ్చర్యమును సూచించెను: మంచిపనిచేసినావు! అద్వైతము నిజముగా వాగతీతము. విమలకీర్తి సూత్రము. పోల్చు సుజుకి మహాయాన బౌద్ధము పుటలు ౧౦౬—౧౦౭.

గూర్చిన పూర్వచరిత్రమును బరిశీలించినచో 'ధర్మ' పదార్థము స్పష్టము కాఁగలదు ఋగ్వేదమునందు భౌతికక్రమ నైతికక్రమార్థములలో ఋతభావమునుగూర్చి చూచియున్నాము ఋతము దైవకల్పితము కాదు, దైవమే, దేవతల కతీతమైనది, దేవతలు దానికి రక్షకులని చెప్పఁబడెను మానవ జీవిత భిన్నరంగములలో నఁగా విధి నిషేధాచార నీతి రంగములలో ఎన్ని సమస్యలకుఁ బరిష్కార రూపమును, జగత్క్రమ రూపము నైనదే ధర్మము బృహదారణ్యకోపనిషత్తునందు భగవంతుఁడు క్షత్రియ, వైశ్య, శూద్ర జాతులను సృజించి "వీనికంటె శ్రేష్ఠతంమైన ధర్మసూత్రమును" సృజించెనని చెప్పఁబడినది, నిజముగా ధర్మముకంటె నతిశయమైన దేదియునులేదు, 'ధర్మాత్ పరమ్ నాస్తి'

ఏది ధర్మమో అదియే సత్యము నిజముగా ధర్మము సత్యము నొకటే[1] వేదప్రోక్తమైన ఋతమే ధర్మము సత్యమునై యున్నది[2] తైత్తిరీయోపనిషత్తునందు, సర్వమును దన యాత్మరూపముగా జూచు ముక్తాత్ముఁ డిట్లు గానము చేయును 'నేను ప్రథముఁడను, ఋతమును, దేవతలకుఁబూర్వుఁడను, అమృతనాభిని'[3] అగ్ని కరోప నిషత్తునం దొక ఋగ్వేదమంత్రము మార్పులేకుండఁ బునరుక్తమైనది అందు ఋతము పరమేశ్వరుఁడేయని చెప్పఁబడినది[4] పరబ్రహ్మము ఋతము సత్యమునై యున్నది[5] ధర్మము ఋతము సత్యమేయను

---

౧ ౪ ౧౬ చూ బృహ ౪ అ ౧౫ ౧ ఈ ఉ ౧౫ సత్యముచే హేమ పాత్రచే గప్పఁబడెను పూషన్! నీవు దానిఁ దొలఁగింపుము అని తలచి ధర్మమే సత్యమని చెప్పబడెను చూ ఆర్ వి ౪ ౫ ౫ ౩ ౧౦౪ ౧ ౧౧౩ ౪ ౧౦ ౧౯౦ ౧

౨ ఋతము సత్యము తేక మనుస్మృతి మగఁగా అసత్యము నధర్మమును

౩ అహా మస్మి ప్రథమజా ఋతస్య పూర్వం దేవేభ్యో నాభాయి

౪ ౪ ౧౦ ౧ చూ వాజసనేయిసంహిత ౧౦ ౪ ౧౨ ౧౪ తైత్తిరీయ సంహిత ౩ ౨ ౧౦ ౧ ౪ తైత్తి బ్రా ౬ ౩ ౩ ౧౧ తై ఆరణ్యకము ౬ ౧ ౭ ౬ రంగరామానుజుఁడు భాష్యము వ్రాయుచు కఠ ౧ ౫ ౨ నందు ఋతమనఁగా అవిచ్ఛిన్నరూపబ్రహ్మాత్మకమ్ అని చెప్పాఁడు

౫ వేదాంతసూత్రములు తైత్తిరీయము ౩ ౧ ౧౦ కఠము ౫ ౨ పై శంకర భాష్యమును చూడుము

౬ ఋతమ్ సత్యమ్ పరబ్రహ్మ తైత్తిరీయారణ్యకమ్ ౬ ౧౨ ౧ ౧

భావ ము ఋగ్వేద కాలమునకును నుపనిషత్కాలమునకునుగూడఁ జెందినదే . తత్త్వజిజ్ఞాసువున కేకైక సత్యముగా, గోచరించి, జ్ఞానశుద్ధి వలన బ్రహ్మ సాక్షాత్కారము లభించును ఇదియే యుపనిషత్తు లుద్ఘాటించు భావము మతాభిమానులకు నిర్గుణబ్రహ్మము నిత్యప్రేమ నిలయముగాఁ దోఁచును తత్సాధనమార్గము ప్రీతి, భక్తి చూపుటే ఈ భావమును గొన్ని యర్వాచీనోపనిషత్తులు, భగవద్గీతా, పురాణములును ప్రదర్శించినవి ధర్మానుష్ఠాన తత్పరులగువారు, పరబ్రహ్మము శాశ్వత ధర్మరూపమని భావించి, సేవాత్యాగముల వలన దానిని సాధింపఁగోరుదురు భిన్న మనఃప్రవృత్తులుగల మానవులకుఁ బరబ్రహ్మ మొకటే యైనను భిన్నరూపములలో నవఁగా జ్ఞానజ్యోతిగాఁ బ్రేమనిధిగా, జీవిత జీవనముగాఁ దోఁచుచుండును

బుద్ధుని దృష్టి ప్రధానముగా ధర్మదృష్టి, అందుచే సహజముగాఁ బరబ్రహ్మముయొక్క ధర్మరూపమాతని నెక్కువగా నాకర్షించినది ఉపనిషత్తులు పరబ్రహ్మ కిచ్చిన స్థానమును బుద్ధుఁడు ధర్మమున కిచ్చినాఁడు ౧ సర్వవస్తువులును ధర్మాధీనములై యున్నవి అగ్గఞ్ఞసుత్తాంతమునందు, జగత్పరిణామమును, నంతటి జీవాంతర భేదములును ధర్మసూత్రములై యున్నవని చెప్పఁబడినది ౨ బ్రహ్మచక్రము ధమ్మచక్కమగు బ్రహ్మపదము ధమ్మపద మగును ౩ అష్టాంగిమార్గ మనాలోచితముగా బ్రహ్మయాన మనియు ధర్మయాన మనియుఁ

---

౧ [illegible] ఈ ధర్మము [illegible] బౌద్ధమతము చెప్పు ధర్మము [illegible] సత్యము [illegible] చేయవచ్చును ఈ ధర్మము [illegible] త్యాగము నుదయింపఁజేసి [illegible] వలన [illegible] లోకము నెఱిఁగియున్న దేనికిని [illegible] ఉత్తమస్థితి సేయఁ [illegible] దానిని గూర్చి [illegible] ప్రేమమున నొకింత [illegible] తెలిసికొనవచ్చును ఈ విధముగా [illegible] బ్రహ్మ[illegible] బుద్ధుఁడు చెప్పినాఁడు [illegible] త్రైమాసికపత్రిక [illegible] పుటలు [illegible]

౨ [illegible]నికాయము [illegible]

౩ [illegible] థేరగాథ [illegible]

జెప్పఁబడెను. అభాగితుని దేహము బ్రహ్మము లేక ధర్మమని చెప్పఁబడెను. అతఁడు బ్రహ్మైక్యము లేక ధర్మైక్యము పొందెనని చెప్పుదురు[1]. ధర్మమును మన ముపాసించి పూజించవలెనని చెప్పు పెక్కు వాక్యములు పాళీప్రమాణ గ్రంథములలో నున్నవి[2]. మజ్ఝిమనికాయ మందు ధర్మము ధర్మదేవతా మూర్తిగాఁ జెప్పఁబడెను[3]. ధర్మమే పరమ సత్యము, జగద్వస్తు సమూహము లన్నియు నాయొక్క ధర్మ రూపములు గావున ధర్మము లనఁబడెను.

శరీరరూపము, దర్శనములు, అనుభవములు, సంస్కారములు, బుద్ధియు నశ్వరములు గావున వానికాత్మలక్షణము లేదని బుద్ధుఁడు చెప్పినాఁడు[4]. జీవాత్మయొక్క పరివర్తనశీలమును కుమారిలుఁగ నగ్నియు, అచలనము నీయఁబడెను. పరివర్తనాత్మకము లగు స్కంధములకు వేరుగా నాత్మయనునది లేదని వారణాసి నగరో దేశమునఁ గానరాదు. వచ్ఛగోత్తునితోడి ప్రసంగమందు ఆత్మయొక్క సిద్ధాంత మసత్యమని చెప్పుటకు బుద్ధుఁడొప్పుకొనలేదు, బుద్ధుని [illegible]

---

1 బుద్ధుఁ నిర్వాణ [illegible] ధర్మకాయస్వభావాత్మకత్వ [illegible] చెప్పిరి.

2 [illegible] గాథయు [illegible] గాథయు [illegible]

3 పోల్చు శతపథబ్రా [illegible] పోల్చుపోసన్ బౌద్ధ [illegible] సృష్టికర్తయగాని యంగీకరించకున్నను వాదసరా [illegible] [illegible] లదియెట్లయిన్నను [illegible] సంభృతమై [illegible] వైరాగ్యములు గలది. [illegible] బౌద్ధము నాస్తికమత [illegible] బౌద్ధులు దైవానేక రూపములలో [illegible] ధర్మము నారాధించినారు. బుద్ధుని ధర్మ [illegible] సుదాహృతము [illegible] చెప్పినాఁడు. ధర్మమునందు [illegible] గ్రాహ్యమైన సత్యమందు బుద్ధుని పరిశుద్ధి [illegible] చెప్పవచ్చును. [illegible] ప్రతిభయొక్క [illegible] [illegible] బుద్ధుఁడు విడచిపెట్టి [illegible] కర్మధర్మ సూత్రములను గూర్చి ధర్మశాస్త్ర [illegible] బుద్ధుఁడు [illegible] పూర్వము [illegible] ప్రబోధించినాఁడు [illegible] ప్రాముఖ్యమై యున్నది. (బౌద్ధ [illegible] పుట [illegible])

4 చూడు మహావగ్గము [illegible] మజ్ఝిమనికాయము [illegible] [illegible] దీఘనికాయము [illegible]

శతాబ్దముల యనంతరము విరచితమైన లంకావతారగ్రంథము, తన శ్రోతలను గను పాయుటకై 'ఆత్మ' సిద్ధాంత మంగీకరించెనని చెప్పినది అనేకములైన యితరోక్తులచే సమర్థించుటకు వీలుండఁగా బుద్ధుఁడు తాత్కాలిక ప్రయోజనములకై తన నిశ్చిత ప్రమాణముల విడనాడెనని చెప్పవలసిన యవసరము లేదు ముక్తపురుషుఁడు తన దేహమును వీడలోపున నిర్వాణము సహజముగా లభించునని వాదించి, పునర్జన్మరాహిత్య జ్ఞానముతోఁ గూడిన శ్రేష్ఠతమమైన యానందావస్థయే నిర్వాణమని బుద్ధుఁడు చెప్పుట వలన నాతఁ డాత్మ సత్యమని యంగీకరించినట్లే యైనది ముక్తపురుషుని లక్షణము ప్రకృత్యతీతమైనదని యాతఁడు ప్రకటించినపుడును, నాతఁ డుపదేశించినది వస్తునాశనమని నేర మారోపింపఁగా నతఁడు ప్రతిఘటించినపుడును, పంచస్కంధనాశనముతో నాత్మ నశించునది కాదని యాతఁ డంగీకరించినట్లే యగును ధమ్మపదమునం దాత్మ స్వయంప్రభు వనియు, సదసత్కర్మ సాక్షి యనియుఁ జెప్పఁబడినది ౧ సాంఖ్యమునందు నద్వైతవేదాంతమునందు నుపనిషత్తులకు బౌద్ధమతమున కనుగుణముగా ననాత్మసంబంధములైన లక్షణము లన్నియు నాత్మనుండి వేరు చేయఁబడినవి

కాని వ్యవహార ప్రమాణములచే నాత్మాస్తిత్వమును బుద్ధుఁడు స్థాపింప నిష్టపడలేదు అందుచే నిత్యతాలక్షణముగల యాత్మ, స్కంధములతో నొక్కటా వేరా యను ప్రశ్నముల కాతఁడు సమాధానముల నొసఁగుట కిచ్చగింపలేదు ౨ అతఁడు నిరసించినది నిత్యమైన యాత్మ కాదు, దానిని గూర్చిన తత్త్వావలోకనములనే ఆత్మస్వభావమును గూర్చిన షడ్విధభావములను జర్చించి యాతఁడిట్లు వ్రాసెను, "ఓ శ్రమణులారా! ఇది కేవల మభిప్రాయములలో సంచారము, భావములు కల్పించుకొని సంతోషించుటే, వ్యర్థములైన యూహలను బ్రకటించుటే, శుష్కభావవిలాసము మాత్రమే" ౩ బుద్ధుని ప్రథమ శిష్యవర్గములో నొక శాఖవారు 'ఆత్మనిత్యత' యందు విశ్వాసము గలవా రున్నారు

---

౧ ౩ ౧౬౦

౨ మజ్ఝిమనికాయ ౧ ౧౫ ౨౫౬

౩ లాచారియొ బుద్ధసంభాషణములు వాల్యూము ౧ పుట ౬

వీరే సమ్మితీయులు, వజ్జిపుత్తకులనని కథావత్తు చెప్పుచున్నది సంయుత్తనికాయమునందు భారవాహక సూత్రమున్నది [1] బౌద్ధ భాష్యకారులగు బుద్ధఘోషుఁడు వసుబంధువు చంద్రకీర్తి యశోమిత్రుఁడు మున్నగువారు శూన్యవాదు లగుటచే, వారు తమ కనుకూలముగా దీని కర్థము చెప్పిరి కాని పరివర్తనాత్మకములగు స్కంధములె కావున, భారవాహకులు గూడనని తలఁచుట యుక్తముగా లేదు

నిర్వాణ మనఁగా 'శుద్ధ శూన్యత' యనుట సముచితము కాదని నేఁ డందఱు అంగీకరించి యున్నారు నిర్వాణశబ్దమునకు నాశనమని యర్థము, నాశనమగునది "కామము, దుఃఖము, పునర్జన్మము" [2] చిత్తవికారములను[3] తృష్ణను పూర్తిగా నిర్మూలించుట వలన వెంటనే నిర్వాణము లభించు ననియు, నది యనిర్వచనీయ మగు నవస్థ యనియుఁ బూర్వబౌద్ధుల భావమైయున్నది [4] అది సంసారము నతిక్రమించిన అప్రమేయ శాంతినిలయ మైన సత్యపదవి

అపన్నకసుత్తమందు నిర్వాణ వర్ణన ముపనిషత్తులలో వర్ణింపఁ బడిన మోక్షభావమును సూచించును "ఇతరులను బాధించక, తాను బాధపడక ఈ జీవితకాలమునందే ముక్త్యవసరము తొలఁగిపోయి ప్రసన్నహృదయుఁడై, బ్రహ్మైక్యము చెంది, యాత్మలో సుఖ ముండును"[5] థేరథేరీగాథామనోజ్ఞ గీతములందు, నిర్వాణసుఖ మనఁగా మోక్షానందము సురుచిరముగా వర్ణింపఁబడినది

తత్త్వజ్ఞానమున లభ్యమైన కారణముచే నిర్వాణమును మనము తృప్తికరముగా వర్ణింపఁజాలము ముక్తపురుషులు దాని ననంత

---

1 ౩౮ ౨౨

2 మహావగ్గము ౬-౨ ౩౧ ౩ మస్ డి ఇ గాల్యము రా

3 నందిసంయోజనో లోకో వితక్కస్స విచారణా తణ్హాయ విప్పహానేన నిబ్బానం ఇతి వుచ్చతే (సుత్తనిపాతము ౧౧౦౯ ౧౧౦౩)

4 మజ్ఝిమనికాయము ౧౪౯ పోట్ఠ కీర్తి నిర్వాణము సత్యమని ప్రమాణ గ్రంథముల భావముల సారాంశముగాఁ దోఁచును (బౌద్ధతత్త్వము పుట ౩)

5 అత్తంతపో అపరంతపో దిట్ఠేవ ధమ్మే నిచ్ఛాతో నిబ్బుతో సీతీభూతో సుఖ పటిసంవేదీ బ్రహ్మభూతేన అత్తనా విహరతి మజ్ఝిమనికాయము ౫౧ ౧౧

గుణమహాత్త్వము ననుభవించినను, బుద్ధిశక్తి కది శూన్యముగానే తోఁచును సాంసారిక కర్మసూత్రబద్ధమైన వ్యవహారప్రపంచ మదృశ్యమగుటయె నిర్వాణము "ఓ యతులారా! అది భూతలసంబంధము కాదు, అనంతాకాశ విజ్ఞానసంబంధమునుగాదు, శూన్యమును గాదు, దర్శనమును గాదు, ఇహలోకమునుగాదు, పరలోకమునుగాదు, సూర్యుఁడునుగాదు, చంద్రుఁడునుగాదు" "అచట మృతికాని పుట్టుకకాని లేదు, ఇహపరము లచట లేవు, మధ్యమలోకమును లేదు, అది దుఃఖనాశనము" [1] "అది శూన్యముకాదు, అది జన్మములేనిది, ఆదిలేనిది, అకృతము అమిశ్రితము, అట్టిదే లేనిచో జన్మమునుండియు, సంసారమునుండియు కృతమిశ్రితములనుండియు విముక్తియేలేదు" [2] ఈ విధముగా నిర్వాణ మనఁగా సజము ననంతము, తర్కప్రపంచవిరోధమైన నిత్యతాలక్షణముగల యేకైకస్థితియను నర్థమునకుఁ బ్రమాణాధారమున్నది [4] నిర్వాణముఁబొందిన ముక్తపురుషులస్థితినిగూర్చి ఉదానము ప్రసంగించి, ఆరిపోయిన అగ్నిజ్వాలామార్గ మలక్ష్యమైనట్లే, పూర్ణసిద్ధాత్ములగు ముక్తపురుషులు పోయిన మార్గ మదృష్టమని చెప్పినది ఇంధన మంతయుఁ గాలిపోయిన పరిశుద్ధజ్వాలవంటిది ఎంతమాత్మ యని ఉపనిషత్తులు [5] వర్ణించినవి ఇంధననాశముతో నగ్ని, శాంతికిఁ బ్రవృత్తమైనను, నశించదు స్వర్గమోక్షముల కుపనిషత్తులు భేదము చెప్పనుగాన, బుద్ధుఁడు నట్లే నిర్వాణ మనఁగా స్వర్గసుఖము కాదనియు, అరూపలోకమం దానందమును జీవితకాంక్ష పూర్ణనిర్వాణమున కాటంక మనియు వివరించెను

---

1 ఉదానము [illegible] ౮ ౧౦ ఇతివృత్తకము

2 ఉదానము [illegible] ౩ ౧౦ పోల్చు ఛాందో [illegible] అందు ముక్తులు పోవు బ్రహ్మలోకము అకృతమ్ అనియున్నది మోక్షస్థలి అకృతః యని యున్నది ముండక ౧-౨-౧౨

3 మిళిందపఞ్హ పుట [illegible]

4 చూ [illegible] పుట [illegible]

5 [illegible] నిర్వాణము ఆర్పివేయుట యనఁగా నాశన మగుట యని యర్థము భారతీయుల భావముకాదు [illegible] లేనప్పు డగోచరమై యే శుద్ధరూపమున నగ్ని యున్నదో [illegible] ఆయట్టి పూర్వావ్యక్తరూపమును బొందు నని వారి యభిప్రాయము [illegible] లేదు (బౌద్ధతత్త్వము పుటలు [illegible])

నిర్వాణ మనఁగా శూన్యముకాదని బుద్ధుఁ డంగీకరించినట్లు స్పష్టము నిర్వాణ మనఁగా 'శూన్యరాత్రి' యను యమకుని భవము మిథ్యాదృష్టి యని సారిపుత్రుఁడు ఖండించెను ౧ కోసలాధిపతియగు పసేనాదికిని, ఖేమానామధారిణి యగు సన్న్యాసినికిని జరిగిన మనోజ్ఞసంభాషణమునందు నిర్వాణ మనఁగా ననిర్వాచ్యానంద మనియు, నది వ్యవహారప్రమాణ వర్ణనములకతీత మనియుఁ జెప్పఁబడినది గంగాతీరమునందలి యిసుక రేణువులను సముద్రమునందలి జలబిందువులను లెక్కపెట్టలేనట్లే, తథాగతుని జ్ఞానముయొక్క లోతు నెవఁడును గ్రహింపఁజాలఁడు ౨ నిర్వాణస్వరూపమును గూర్చిన సర్వప్రశ్నలకు సమాధాన మిచ్చుటకు బుద్ధుఁ డంగీకరింపలేదు, ఏలన, నీ ప్రశ్నలు ధర్మదీక్షాభివృద్ధి కాటంకములు, ౩ మఱియు నిర్వాణ మనను పేద్యము, "ఏది యనిర్వచనీయమో, దానినిగూర్చి మౌనమే శరణ్యము" ౪

౮

భౌతిక శాస్త్రము మన స్తత్త్వము గలవారు, బుద్ధుని యుపదేశము అభావాత్మకమైన తార్కికవాదమని చెప్పెదరు తత్త్వ నిర్వాణ విషయములలో నభినవ[illegible] వ్యర్థతను గుర్తించిన వారాతని సిద్ధాంత మజ్ఞతావాద మనుచున్నారు, వీరి వాదమున కనముకు లము[illegible]

[illegible]

౪ చూడుము అరవిందఘోషు నిర్వాణలక్షణము వేదాంతమునందలి [illegible] [illegible]యొక్క లక్ష్య ప్రవృత్తిని గూర్చిన [illegible] వర్ణనము

(అధ్య ౬ పే ౧౦౧)

ఫ్రెడ్రిక్ హిలరు [illegible] [illegible] వ్యతిరేకభావముగా గోచరించినను [illegible] సర్వప్రపంచములోని సర్వమతస్థుల హృదయ[illegible] [illegible] కాఁగోరు శాశ్వతమోక్ష మనియే చెప్పవచ్చును (సర్వపాళీ—ఆంగ్లకోశమును సుదాహృతము) అర్వాచీన బౌద్ధశాఖలు నిర్వాణ మనఁగా సరాక్షుఁడై బుద్ధునిలో నైక్యమగుటే [illegible] యమందు బుద్ధత్వ [illegible] నగుటయని భావించినవి సర్వభావశూన్యతచే నిర్వాణమని యర్థముచెప్పు [illegible] వీరి భావము బుద్ధుని యుపదే[illegible] [illegible] చెప్పవచ్చును

వాక్యముల కర్థము చెప్పవలసి వచ్చినపుడెల్ల బుద్ధుని యనుచరులచేఁ గల్పింపబడినవని వచించియున్నారు పాళీప్రమాణ గ్రంథముల ననుసరించి ఆత్మ, పరమాత్మ, నిర్వాణముల కాస్తికభావార్థముల నియ్యవచ్చునని కీత్ పండితుఁడు చెప్పియు, నివి బుద్ధుని భావము లనుటకు సాహసము లేక, బుద్ధుని 'పూర్వశిష్యులలో నొక వర్గమువారి భావము' అని, నిర్ణయించెను ౧ ఆధ్యాత్మిక సమస్యలనుగూర్చి, బుద్ధుని మౌనమునకు భిన్నవ్యక్తులు చెప్పిన యర్థములు వారి విశ్వాస వ్యాపారములే ౨ నిష్పాక్షిక చిత్తుఁడైన చరిత్రకారుఁడు తన వాదములలో సత్యప్రియత్వమును జూపుటేకాక, తన యభివాదన ప్రకటనలలో ధర్మమును గూడఁ బ్రదర్శించవలసియున్నది ఒక తత్త్వములోని వైరుధ్యములను గుర్తించు టాతని కర్తవ్యమే కాని, తాను నిర్ణయించిన యర్థములు సఫలము గావలెనన్నచోఁ, బ్రధాన విషయములనుండి యప్రధాన విషయములను వేరుచేసి వైరుధ్యములను సమన్వయించుటకు యత్నింపవలెను ఉపదేశప్రమాణ గ్రంథ భావముల ననుసరించి, యెక్కువ సమంజసమైన యింకొక యర్థమును జెప్పుట కవకాశముండగా, దానినిఁ ద్రోసిపుచ్చి, బుద్ధుని తత్త్వము శూన్యవాదమే యని కాని, అజ్ఞతావాదమే యని కాని రాపాడించుట యుక్తము కాదు బుద్ధునకు

---

౧ బౌద్ధతత్త్వము పుటలు ౬౩–౬౬

౨ పూర్వయుగములకుఁ జెందిన తత్త్వశాస్త్రభావముల నిర్ణయించుటలో మన కాధారములైయున్న "అసంపూర్ణములు అప్రత్యక్షములు లేక సంశయాస్పదములు నైన లిఖితపూర్వక వాక్యముల సిద్ధాంతములవిషయములో వ్యక్తి అవిశ్వాసమున కెట్టి స్థాన మున్నదను సందర్భమునుగూర్చి బర్నెట్ పండితుఁడు చెప్పినాఁడు మా పుఁడు అన చిత్తమును ప్రాచీన తత్త్వవేత్తల నర్థముచేసికొనుటకై యభిమానపూర్వకముగ కృషిలో నున్నచో నొకొక్కప్పుడు స్ఫుటమైన యొక ప్రపంచ మాతని హృదయమును వశము చేసికొనును కాని దీని కాధారము ఎదటీక (Foot Note)యందు చూపుటకు వీలుపడదు పెక్కునిర్ణయముల మూలముననే అసంపూర్ణముగాఁ ప్రకటింప వీలగును లభించిన వాక్యముల సంఖ్య నిశ్చయము గావలెను ఈ సంఖ్య యెప్పుడును పూర్తిగాదు ప్రతివాక్యమును సమానార్థమునే చెప్పునదై యుండవలెను స్పష్టముగా స్మృతివిధము లేని గణనాతీతవాక్యముల భావమును మనసులో నుంచుకొని వీనిని జదివి యర్థముచేసికొన వలసియుండును వీనివలన నేర్పడు నిర్ణయములే యితరుల కొకే యభిప్రాయమును గలిగింపవు గ్రీక్ ఫిలాసఫీ పుటలు ౧–౨)

వాదమును సమర్థించు నాతఁడు బుద్ధుని మౌనమున కజ్ఞానము నర్థముగాఁ జెప్పును, శూన్యవాదపోషకుఁడు బుద్ధుఁడు మౌనము వహించుట పిఱికితనముగా వాదించును మొదటి వాదము ననుసరించి బుద్ధునికి సుస్పష్ట భావము లున్నవి, కాని సంప్రదాయసిద్ధమైన ప్రజాభిప్రాయము నెదుర్కొను ధైర్యములేక మౌనము వహించెనని యభిప్రాయము ప్రపంచములోని మహోత్కృష్ట పురుషులలో బుద్ధుఁడొకఁడనియు, సోక్రటీసునుగూర్చి "ఉత్తముఁడు, జ్ఞానిశ్రేష్ఠుఁడు నాతని కాలములోఁ బరమధర్మమూర్తి" యని ప్లేటో చెప్పిన వాక్యములకు సరిపోవు వాఁడనియు విశ్వసించువారు 'శూన్యతా' 'అజ్ఞతా' వాదుల భావములతో నేకీభవించుట కిష్టపడకున్నచో, క్షంతవ్యులమని మనవి చేయుదురు బుద్ధునియొక్క తాత్త్వికప్రజ్ఞనుగాని, యాతని నిరుపమానధర్మ దీక్షా మహత్త్వమును గాని క్రిందు పఱచుటకు మన మిచ్చగించనిచో భావాత్మకమైన యర్థమునే మన మంగీకరింపవలెను తత్త్వజ్ఞానమునం దాతని లోకదోషములకును నాతని తత్త్వజ్ఞాన సంజాతమైన యాతని ధర్మోపదేశమునకు నట్టి యర్థ కల్పనము మాత్రమే సరిపడును బుద్ధుఁడు జీవించిన కాల తాత్త్విక వాతావరణమున కిది సరిపోయి ఉపనిషదుపదేశ ప్రవాహమున కవిచ్ఛిన్నత ఘటించును ఒక దేశముయొక్క విజ్ఞాన చరిత్రము సక్రమసమ్యగ్వికాస మగునే కాని, ఒకదాని వెనుక నొకటి గావచ్చు మార్పుల కూర్పు కాఁజాలదు

౬

ఉపనిషత్తత్త్వదృక్పథమును బుద్ధుఁ డంగీకరించినచో హిందూ తత్త్వజ్ఞులు బౌద్ధమతమును విరోధిమతముగా నేల ప్రకటించిరి? హిందూ బౌద్ధమత సంస్కృతుల భిన్నతకుఁ గారణమేమి?

హిందువులకుఁగల విరోధము బుద్ధుని తాత్త్విక భావములతోఁ గాదు, బుద్ధుని కర్మమార్గము తోడనే విజ్ఞానరంగమున వ్యక్తిస్వాతంత్ర్యమును, నాచరణ రంగమున నియమానుసరణమును, జరిత్రారంభము నుండియు హిందువుల తత్త్వము, ఆస్తికవిషయమున నుదాసీనత నెంచక, పూర్వమీమాంసా సాంఖ్యతత్త్వములను హిందువులు వైదికము

లుగా నెంచి, మహోన్నత తత్త్వధర్మచింతా పరతంత్రత గలిగి యున్నను బౌద్ధమతమును వైదికమతముగా నెంచినారు. కారణ మేమన మీమాంసా సాంఖ్యములు హిందువుల సాంఘిక వ్యవస్థావిధానములతో జోక్యము పెట్టుకొనలేదు, బౌద్ధము ప్రజాసామాన్యమున కుపదేశింప యత్నించినది.

ఉపనిషత్తత్త్వము యొక్క ఫలితములను జూపుటకొఱకై, సాటిలేని ప్రతిభాసౌందర్యమును బ్రదర్శించి, ఉపనిషత్తులయెడ వచోమయ గౌరవమును మాత్రమే చూపువారి విశ్వాసానుష్ఠానము లంతరిక వైరుధ్యములను బుద్ధుఁడు ప్రకటించినాఁడు. ఉపనిషద్ద్రష్టలు తమ భావములను బరబ్రహ్మశిఖరముల నంటు మహోన్నత సాహస వేగములను జూపి యుండగా, ప్రజాసామాన్య మల్పదేవతల నారాధించుచు, దమ కర్థము తెలియని కర్మకలాపము నంటిపట్టుకొని యుండునట్లుగా విడువఁబడిరి. బుద్ధుని కాలములోనున్న బుద్ధిమంతులు తరుగులేని కర్మకాండ పద్ధతికి విసిగి విశ్వాసమును గోల్పోయిరి. వానప్రస్థులకు యతులకుఁ గర్మావసరము లేదు. గృహస్థులుమాత్ర మేల యీ వ్యర్థ ప్రయాసలతోఁ గూడిన కర్మకలాపము మానకూడదని సంశయించిరి. అర్థమును విడిచి శబ్దదాసులగు వారి వైఖరిని బుద్ధుఁడు నిరసించి, మోక్షము బాహ్యశాసన రూప కర్మాచరణములో లేదనియు నది యంతర్గతాత్మ వికాసముపై నాధారపడియున్నదనియు వక్కాణించెను.

కొన్ని సవరణలతో నహింసాధర్మము నుపనిషత్తు లంగీకరించినవి. వైదికదృష్టి చిరస్థాపితమైన ప్రధిమగల దగుటచే నుపనిషదుపదేశమునకు విరోధముగా నున్నను వైదికవ్యవస్థల నుపనిషత్తులు సహింపవలసి వచ్చినది. ఛాందోగ్యోపనిషత్తు మోక్షకామియైనవాఁడు జీవహింస చేయరాదని చెప్పుచుఁ బుణ్యకార్యములలో ననఁగా యజ్ఞములందుఁ బశువధ కనుజ్ఞ నిచ్చెను[౧]. కాని పశువధ బుద్ధుని దృష్టిలో ఘోరదోష మగుటచే దాని నాతఁడు పూర్తిగా నిషేధించినాఁడు[౨].

---

౧ అహింసా సర్వభూతాని అన్యత్ర తీర్థేభ్యః ౮.౧౫.౧.

౨ చూడు కూటదంతసుత్తము దీఘనికాయము ౧ అ ౧౨౦ యతుల ... క్షణమును విధించినను, జనులు తమ ప్రాపంచనియమములు నుల్లంఘించినంతవఱకు వారి

వర్ణనియమములను దాము ప్రోత్సహింపకున్నను, నుపనిషత్తులు [illegible] బుద్ధుని ప్రచారము వర్ణవిభాగమును స్పష్టముగా నిర్మూలించినది వ్యక్తుల యున్నతాధోస్థితికిఁ గారణములు జన్మములు గావనియు, శీలములే [illegible] యనియు బుద్ధుఁడు చాటించెను ద్విజవర్ణత్రయమునకే వేదాధికారమును బ్రాహ్మణు లిచ్చియుండ బుద్ధుఁడట్టి నిషేధములను దొలఁగించెను బ్రాహ్మణుల నిరుపమాన ప్రజ్ఞాసామర్థ్యములను బుద్ధుఁ డంగీకరించి, వారికి శ్రమణులతో సమానపదవి నిచ్చి, శ్రమణు లగుట కవకాశము శూద్రులకుఁ జండాలురకుఁ గూడ నిచ్చెను ఉన్నత కులజుఁడైన బ్రాహ్మణు నెట్లు శిష్యునిగా స్వీకరించెనో యట్లే సునీతుఁడను శ్వపచునికూడ గ్రహించెను ౧

అనేక సంస్కారణముల కాతఁడు కారకుఁడైనను, పూజ్యమైన యార్యధర్మమునే పునరుద్ధరించుటకై తాను జీవించి మరణించినట్లు బుద్ధుఁడు విశ్వసించినాఁడు బుద్ధుఁడు తానొక నూతన మతస్థాపకుఁడనని యనలేదు, వైదిక హిందూమతము నాతఁడు సంస్కరించి, తాను పుట్టి [illegible] వలెనని కోరెను అభ్యుదయమార్గ [illegible], విప్లవ ప్రతిఘటనా ప్రతినిధులని [illegible] అగుటలో నాశ్చర్యములేదు సాంప్రదాయిక

[illegible] లలో [illegible] లేదు పశువధలేకుండ యజ్ఞ [illegible] కనుజ్ఞ నిచ్చెను బుద్ధుని స్వకీయశిష్యుఁ [illegible] సంసారయాజయజ్ఞములు మంచివని [illegible] వర్ణాలిని ప్రేమించుట [illegible] బుద్ధుఁడు చెప్పెను (చూడు [illegible])

[illegible] నికాయము [illegible] అంగుత్తరని [illegible]

[illegible] గిర్నార్ సహావిగర్ [illegible] చూడు [illegible] మధురాసుత్తము [illegible] క్షత్రియుఁ డుత్తముఁడు [illegible] జ్ఞాన [illegible] వరులందే కాక, దేవతలయందును శ్రేష్ఠుఁడు ([illegible])

పురోహిత బృందము స్థానమున నాధ్యాత్మిక సోదరబృందమును, జన్మాధికృత స్థానమున వ్యక్తిగతశీలమును, వేదప్రమాణమునకుబదులు తర్క హేతువాదమును, కర్మకలాపాచార కాండస్థానమున ధార్మికానుష్ఠానమును వైదిక దేవతల స్థానమున ముక్తపురుషులను, జొప్పించి, బుద్ధుఁడు హిందూపురోహితుని దృష్టికి నిరసింపఁదగు సంఘవిప్లవకారునిఁగఁ జూపట్టెను బుద్ధుఁడు తదనుచరులు క్షమింపరాని మతద్రోహులుగాఁ బరిగణింపఁబడుటకుఁ గారణము వారు ప్రచురించిన సామాజిక విప్లవము బుద్ధుని తత్త్వములో హిందూవిజ్ఞానముతో సమన్వయింపరాని సిద్ధాంతమేదియునులేదు, కాని బ్రాహ్మణాగ్రేసరత్వముతోఁ గూడిన సంఘ వ్యవస్థకును, దానికి విరోధ ప్రచారమునకుఁ గలిగిన సంఘర్షణము తీవ్రమైనది ఉగ్రముగా జరిగిన యాస్తిక సిద్ధాంత వివాదములలో నవైదికవాది యెవఁడైనను నాస్తికుఁడే మన నిరాధార భావముల నంగీకరింపని వారందరు మతద్రోహులే, మనకు భిన్నమైన ధర్మ ప్రమాణములను విశ్వసించినచో వా రవినీతిపరులే క్రతుకర్మయుక్తమైన వైదికమతపోషకునికి బుద్ధుఁడు మతద్రోహియైన శత్రువే యజ్ఞశాలలో హోమముచేయుచున్న భరద్వాజుఁడను బ్రాహ్మణుని దర్శింప బుద్ధుఁడేగినపు డాతఁడు, ' ఓ ముండితశిరస్కుఁడా! ఓ శమనకా! నీవు కుల భ్రష్టుఁడవు లోనికిరాకు ' మని యుఱచెను ౧ వైదికమతము నెదిరించు ప్రతిఘటనోద్యమము లన్నిటిని సనాతన సంప్రదాయవాదు లిట్లే చూచిరి వైదికాచారమునకంటె బ్రహ్మజ్ఞాన మధికమైనదని చెప్పినందుకు శంకరుని మండనమిశ్రుఁడు గర్హించినాఁడు ౨ బుద్ధుని ప్రతిఘటన ముపనిషత్తత్త్వమును గూర్చికాదు బ్రాహ్మణ పోషితమైన హిందూమతమునుగూర్చియే పెంపొందుచున్న వేదాంత సంప్రదాయమునకు విరుద్ధముగాఁ దమ సిద్ధాంతమును వ్యాపింపఁ

---

౧ తత్రైవముండకా తత్రైవశమనకా తత్రైవవసలకా తిట్ఠాహి

౨ తన సాలగ్రామపూజచే మండనమిశ్రుఁడు సర్వదేవతల నాహ్వానించి తన కరగతదర్భాంతరములను జలసేచనము చేయుచుండగా శంకరాచార్యునిపాదములు దేవతా వర్గమధ్యమున గోచరించెను అవి సన్న్యాసిపాదములుగా నెఱిఁగి, క్షణమాత్రక్రోధ పరీతుఁడై యిట్లు సంబోధించెను కుతో ముండీ, ఈ సన్న్యాస యెచటనుండి —ఆనందగిరి శంకరవిజయము

జేయుటలో బుద్ధుని యనుచరులు నూతననుత ప్రచారకులు మాపు సహజోద్రేక లక్షణములను బ్రదర్శించుటలో హిందూ బౌద్ధమతముల మధ్యమం దుదయించిన చీలిక స్థిర మయ్యెను బుద్ధోపదేశమునందలి శూన్యవాదము కథావత్తువునందును, మిళిందరాజ ప్రశ్న లందును, హీన యాన మహాయాన మతగ్రంథము లందును వివరింపఁబడినది వేదాంత వాదులైన పండితులు భిన్న బౌద్ధమత శాఖా సిద్ధాంతములను నిశిత విమర్శనములకు గురియొనర్చుటలో నాశ్చర్యము లేదు

౧౦

చతుర్విధ బౌద్ధశాఖలును బుద్ధుని యుపదేశమునే బోధించు చున్నట్లు చెప్పుకొనుచున్నవి ధర్మములు వాని కారణకార్య సంబంధము, వాని స్వరూపనాశనముచేయు పద్ధతిని బుద్ధుఁడు కనుఁగొనెనని వారి భావము గతిమెన్నటికి లభింపనిదై నశించి పోయినందున, వర్త మానముతో నెట్టి సంబంధమును లేనిదని చెప్పిన ఆ జీవకులకు వ్యతిరే కముగా వస్తువులు సంస్కార సమూహము లైనను, 'అన్నియునున్న'వని బుద్ధుఁడు నిర్ణయించెను, ధర్మజీవితావసరములకై, సర్వవస్త్వస్తిత్వ మును బుద్ధుఁ డంగీకరించెను సర్వాస్తివాదులైన వైభాషికులును సౌత్రాంతికులును, వస్తుద్వయాస్తిత్వమును నిరూపించిరి ఉపని షత్తులు చెప్పిన నామరూపములను బౌద్ధులు స్వీకరించి రూప మనఁగా జడపదార్థాంశము లనియు, నామ మనగా దర్శనములు, భావనలు, వృత్తులు, బుద్ధి యనుచతుర్విధ మానస భాగము లనియు నిర్వచించిరి ఇంద్రియ విషయము జడపదార్థము, చతుర్విధ మానస రూపము లాత్మయు నగును పంచేంద్రియములు, మనస్సును గలిసి షడాయ తనము లనియు వాని విషయము లారు విధము లనియు నొకప్పుడు చెప్పఁ బడెను ౧ మనస్సుయొక్క విషయము లింద్రియ సంబంధ ములు గానివి, అరువది నాలుగురకములుగాఁ జెప్పిరి మరికొన్ని సమయములందు, మనస్సుతోఁ గూడిన పంచేంద్రియములును, షడ్విధ విషయములును, షడ్విధ విజ్ఞాన రూపములును గలిసి పదునెనిమిది

౧ స్కంధములు ఆయతనములు ధాతువులు నని విభాగింపఁబడినవి చూడు థేరగాథ ౧ ౨౫౫

ధాతువులని చెప్పిరి సరిగాఁ జెప్పుచో బాహ్యాభ్యంతర భేదములుగాని, భిన్నద్రవ్యముల పరస్పర సంపర్కము కాని లేదు గాని, వాడుకలోనట్టి సంబంధ మున్నట్లుగాఁ జెప్పబడుచున్నది జడపదార్థమును మనస్సును గూడ నిరంతరము భిన్నములైన క్షణిక ప్రవాహ రూపములఁ బరిణామ మందుచున్నవి మనస్సు విజ్ఞాన ప్రవాహ రూపమును జడపదార్థము నిబిడ ద్రవ్యరూపముగాను మారుచున్నవి ఇట్టి యింద్రియవిషయము లును, మనోవిషయములును కారణసూత్రము ననుసరించును క్షణిక రూపములు గోచరించి వెంటనే యదృశ్యములగు చున్నవి కాని యవి చలింపవు మార్పునొందవు వీనికి సంబంధించిన కారణ ధర్మము నూతనార్థమును గలిగియున్నది ఇదియే ప్రతీత్యసముత్పాదము ఒకదాని వెనుక నొకటి యుద్భవించును ఒకదాని కొకటి కారణము కాదు

వస్తుద్వయాస్తిత్వ సిద్ధాంతము ననుసరించి, విజ్ఞానమును, విజ్ఞాన విషయము నేక కాల మందుండుటయే జ్ఞానము, స్టెర్బాట్స్కి పండితు డిట్లు దీనిని వర్ణించినాఁడు ‘ వర్ణాంశము (రూపము) నేత్రేంద్రియ పదార్థాంశము (నేత్రము) విజ్ఞాన పదార్థాంశము (చిత్తము) నేకకాల సన్నివేశముచే వర్ణస్పర్శవేదన కలుగుచున్నది ” [1] దీని యర్థ మేమనఁగా, విజ్ఞానాంశము విషయాంశము, నింద్రియాంశముల గుణములతో గోచరించుచున్నది విజ్ఞాన మింద్రియావయవమును గ్రహింపక, విషయమునే గ్రహించును, ఎలన నీ రెంటికిని సారూప్య సంబంధమున్నది కాంతియెట్లు ప్రసరించునో విజ్ఞానమట్లే గ్రహించును అభిధర్మకోశ మిట్లు చెప్పినది “దీపకాంతి సామాన్యముగా గ్రహింపఁబడిన యుపమానము దీపమనఁగా, నెడతెఱపి లేకుండ నుదయించు జ్వాలాపరంపరా స్వరూపమే ఈ జ్వాలోత్పత్తికి స్థానము మారినపుడు దీప మారిపోయిన దందుము అనేక విజ్ఞాన దశాపరంపరలకు విజ్ఞానమనునది వ్యవహార నామము అది దాని స్థానము నుండి మారినపుడు (అనగా నింకొక విషయాంశ సన్నివేశమును పొందినపుడు) మన మది యావస్తువును గ్రహించిన దందుము ’ [2] మనకు క్షణికములైన విజ్ఞాన

౧ త్రయాణాం సన్నిపాతస్స్పర్శః (ది సెంట్రల్ కన్సెప్షన్ ఆఫ్ బుద్ధిజమ్ ౪ ౫౩

౨ ఈ చూడు స్టెర్బాట్స్కి, ది సెంట్రల్ కన్సెప్షన్ ఆఫ్ బుద్ధిజమ్ పు ౫౭

విద్యుల్లతా పరంపరలే యున్నవి తెలిసికొనునది వేరొకటి లేదు ఈ సంవరుక క్షణిక విజ్ఞాన దశలలోఁ బూర్వక్షణ ముత్తరక్షణ కారణము

ఈ భాగము నుండి యోగాచారుల విజ్ఞాన వాదమున కొక మెట్టి యున్నది సర్వక్షణికాంశములు నాలయ విజ్ఞాన మను లోకదానికే చెందినవని యోగాచారుల వాదము ధర్మము లన్నియు విజ్ఞాన జన్య ములు పూర్వసంస్కార ఫలితముగా విషయములు విజ్ఞానమునకుఁ బ్రత్యక్షము లగును విజ్ఞాన జాతమైన బాహ్య ప్రపంచమునకు మనము నామ సంజ్ఞలను గల్పింతుము ౧ పూర్వక్షణ ముత్తరక్షణ కారణమై, రెండును కేవల సమనంతరత్వ సంబంధమును మాత్రమే కలిగి యున్న వను నిత్య ప్రవాహ రూపమైన విజ్ఞాన వాదము నుండి, మానసిక దశ లన్నియుఁ బరిణామములుగాఁ గల ఆలయవిజ్ఞాన సిద్ధాంత ముత్పన్న మైనది అసత్య దశాభేదముల నంగీకరించుట నిత్యమైన సత్యము నంగీకరించుటే యగును వ్యక్తిగత భావము లసత్యములు లేక నిస్స్వ భావములు మొదటికారణ మేమన, మనస్సునకు వేరైన ప్రపంచములో స్థితిలేని కేవల పరికల్పిత భావములే యవి, రెండవకారణ మవి కేవల పర తంత్రములు, మూడవ కారణ మివన్నియుఁ బరిపూర్ణమైన తథత లో లీనము లగునవే ఈ భిన్న రూపము లన్నియు స్వయముగా సత్య ములు గావలసి నివి యేకైక పరిపూర్ణ వస్తు భిన్నరూపములు

గ్రాహ్య గ్రాహక రహితమైన శుద్ధ విజ్ఞానమే పరిపూర్ణ సత్య స్వరూపము౨ ఈ పరిపూర్ణ సత్పదార్థము ప్రపంచములో నంత ర్యామియై యున్నది కావున, నిర్వాణకాముఁడు దృష్టిని మార్చుకొనుటే చేయవలసినదని అతీంద్రియమైన యోగశక్తి, ప్రపంచవస్తువులను క్రమ దృష్టితోఁజూచు సామర్థ్యము నిచ్చును అజ్ఞానికి సంసార మైనదే జ్ఞానికి నిర్వాణము కాని యోగాచారుఁడు వ్యక్తిగత విజ్ఞా నమునకు విశ్వవిజ్ఞానమునకు భేదమును సరిగా వివేకింపఁ జాలక పోయెను జ్ఞానిజ్ఞేయజ్ఞాన భేదము లసత్యము లనియు, నవి కలుషీభూత

౧ నామసంజ్ఞావ్యవహార లంకావతారసూత్రము పుట
౨ అద్వయలక్షణం విజ్ఞప్తిమాత్రమ్ చూడు స్టెచెర్బాట్స్కి బుద్ధిస్టునిర్వాణ పుటలు ౩—౩౩

మైన విజ్ఞానమున కట్లు గోచరించుననియుఁ జెప్పుట వలనను, వ్యక్తిగత విజ్ఞానదశలకును విశ్వవిజ్ఞానమునకును వీచీసాగర సామ్యము నుదాహరించుట వలనను, తథత యనునది శాశ్వత సత్యమనియు నేకైకా సంస్కృతధర్మ మనియు నంగీకరించుట వలనను, మిగిలినవన్నియు ననిత్య వ్యవహార ప్రపంచరూపములే యని నిర్ణయించిన కారణమునను, సర్వధర్మములు(వస్తువులు) నేకైక చిత్స్వరూపములని భావించుట వలనను, యోగాచారుఁడనాలోచితముగానైనను పరిపూర్ణ విజ్ఞానాస్తిత్వము నంగీకరించు చున్నాఁడు ప్రపంచము మనఃకల్పితమను భావము తఱచుగా గోచరించును ఈ యోగాచార సిద్ధాంతమును మాధ్యమికులు నిశితముగా విమర్శించిరి ఒక వస్తువు తనపైఁదానే వర్తించలేదు కావున మనకు స్వసంవిత్తి లేదని వీరివాదము హస్తాంగుళము తన్నుఁదానే స్పృశింపలేదు, కత్తి తన్నుఁదానే ఛేదించలేదు సర్వప్రపంచ ధర్మములును బరస్పరాధారభూతములని వాదించి మాధ్యమికు లాకారణముచేఁ బ్రపంచము శూన్యమని నిర్ణయింతురు సర్వస్థితికిఁ గూటస్థసత్యమే శూన్య మనియు వర్ణింపఁ బడెను నాగార్జునుని మాధ్యమిక తత్త్వ పండితు లెల్లరు నాతని తత్త్వము శూన్య వాదమనియే చెప్పెదురు ౧ నాగార్జున తత్త్వ ప్రకరణమునందు౨ నే నాతని వాద మభావ వాదము కంటె నధికముగా భావాత్మకమే యని చూపి యుంటిని శూన్య మనగా నాగార్జునుని దృష్టిలో నస్తిత్వముగల పరమసత్యమనియు, నది వ్యవహారధర్మ విరహితమను భావములో శూన్యమనియుఁ జెప్పి యున్నాము నాగార్జునుని పరమసత్యము కేవల మఖండ శూన్యమో కాదో మనము పరిశీలింతము

౧౧

ప్రపంచము శూన్యమని నాగార్జునుఁడు భావించుటలో సందేహము లేదు సత్పదార్థ మనఁగా స్వ-భావము గలది, అకృతకమైనది, పర

౧ కెరన్ మాన్యుయల్ పు ౧౨౬ జాకొబీ ఎ ఒ జె ౩౧,పు ౧ కీత్ బుద్ధిష్టు ఫిలాసఫీ పుటలు ౨౩౭ ౨౩౯, ౨౪౫, ౨౬౧

౨ పుటలు ౬౪౫

తంత్రనిరపేక్షఁగలది యనిభావము పరతంత్రమైన దెల్ల శూన్య మనఁగా స్వ-భావ-శూన్య మైనది నిజమైనది స్వతంత్రమైనది, కారణసముత్పన్నము గానిది ౨ ద్రష్టృదృశ్యములు, వస్తు, గుణములు, కర్తృకర్మలు, భావాభావములు, ఉత్పత్తిస్థితి లయములు, ఏకత్వానేకత్వములు, పూర్ణాంశలు, బంధమోక్షములు, దేశ, కాల సంబంధములు మున్నగు వాని పరస్పర సంబంధములపై ప్రపంచ మాధారపడి యున్నది, నాగార్జునుఁడీ సంబంధములలో నొక్కొక్కటి పరిశీలించి, యందలి వైరుధ్యములను ప్రదర్శించును ౩ సత్య మవిరోధ లక్షణము కల దగుచో నపుడు వ్యవహార ప్రపంచ మసత్యము, ప్రపంచము శుద్ధాస్తిత్వమునుగాని, శుద్ధ నాస్తిత్వమును గాని కలిగి యుండలేదు, శుద్ధసద్వస్తువు వస్తువు గాదు, జగత్సంబంధికాదు, శుద్ధనాస్తిత్వము భావమే కాదు, ఏలన నది భావమే యైనచో సంపూర్ణశూన్యత యొక వస్తువగును౪ కాని శబ్దార్థము దీనికి విరోధము శూన్య మశూన్యమెట్లు కాఁగలదు, సత్యదార్థమొక పరిణామము ప్రపంచములోని వస్తువు లున్నవి, కాని మారుచున్నవి, అవి నిత్య మదృశ్యము అగుచున్నవి అవి స్వయంస్థితి గలవి కాని, లేనివికాని కాదు, ఏలన నవి దర్శింపఁబడి, క్రియాజనకములై ఫలితముల నిచ్చుచున్నవి లలిత విస్తారమిట్లు చెప్పెను౪ "స్థితిగల వస్తువేదియును లేదు, స్థితిలేని దేదియును లేదు, ఇట్టి వస్తుతత్త్వరహస్యము నెరిగినవాఁడు రెండిటికి నతీతుఁడగును,"౪ నాగార్జునుఁడు వస్తుతత్త్వమును గూర్చి యారంభించి, వస్తువు లనిత్యములు గావు నిత్యములును గావు, పుట్టవు, గిట్టవు, సమానములు గావు, భిన్నములునుగావు, ఆరంభావసానములును వానికి లేవని ప్రవచించెను ౫ వస్తువులకు నిజమైన సముత్పాదము లేదు, ప్రతీత్యసముత్పాదమే యున్నది, వానికి సముచ్ఛేదమును లేదు, ప్రతీత్యసముచ్ఛే

౧ ౧౫, ౨ మాధ్యమిక కారికా

౨ అశూన్యమ్ అప్రతీత్యసముత్పన్నమ్, సూ వృత్తి ౪౦౩

౩ పుట ౭౪౫

౪ న చ పున రిహ కశ్చిదస్తి ధర్మః సో౽పి న విద్యతే యస్య నాస్తిభావః హేతుక్రియాపరంపరాయా జానే, తస్య న భోతిహ అస్తి నాస్తి భావః। (౨౫౮)

౫ అనిరోధ మనుత్పాదమ్, అనుచ్ఛేదమశాశ్వతమ్ అనేకార్థమ్ అనానార్థక్ అనాగమమనిర్గమమ్

దమే యున్నది, మిగిలిన లక్షణములు నట్టివే సృష్టిలోని సర్వవస్తువులు నిట్లుగాఁ బ్రతీత్యస్థితిగలవే నాగార్జునుఁడు శూన్యశబ్దమును జగత్తుయొక్క అవాస్తవికతను దెలుపుట కుపయోగించెను ౧ ఒక వస్తువు నిత్యము, నవస్థాతీతమైనచో దాని కుత్పత్తి లయము లుండ రాదు ౨ పరివర్తనములేని వస్తువులు జగమునందు లేని కారణముచే జగత్తు శూన్యమైనది

మధ్యమ మార్గము నుపదేశించువాఁడు కావున నాగార్జునుఁడు జగన్మిథ్యా వాదము నంగీకరింపఁడు వస్తువుల స్వయంస్థితి సిద్ధాంతమునే యాతఁడు ఖండించును, వాని యనిత్యాస్తిత్వము నాతఁడు నిరసింపఁడు నాగార్జుననిఁగూర్చి వ్రాయుచు చంద్రకీర్తి యిట్లు నుడివినాఁడు "వస్తువుల స్వయంస్థితి నంగీకరించిన నీకు, వస్తువుల కట్టిస్థితి లేదను మా వాదము వలనఁ బ్రపంచముయొక్క అస్తిత్వమున కుపహతి కలిగినది వ్యవహారజగత్తు సత్యమే యను మా సిద్ధాంతమునకు వస్తువులకు స్వయంభావము లేదనుటచే దోషము పట్టలేదు "౩

ప్రపంచ మసత్య మనియు నింకొకటి సత్యమైన దేదియు లేదనియు నాగార్జునుని విశ్వాస మని చెప్ప వీలులేదు విజ్ఞానమంతయు నసత్యమైనచో, నసత్యముగాని దేదో యుండవలెను ఏలన

---

౧ యః ప్రతీత్య సముత్పాదః శూన్యతాం తాం ప్రవక్ష్యతే (మా కా ౨౪ ౧౮)
శూన్యాః సర్వ ధర్మాః నిస్స్వభావయోగేన —ప్రజ్ఞాపారమితము

౨ యద్యశూన్య మిదం సర్వం ఉదయో నాస్తి న వ్యయః మా కా ౨ ౫

౩ భవతస్తు స్వభావవాదినః స్వభావస్య భావానామ్ వైధుర్యాత్ సర్వభావాపవాదస్సంభావ్యతే వయం తు ప్రతీత్యోత్పన్నత్వాత్ సర్వభావానాం స్వభావం ఏవం నోపలభామహే తత్కస్యాపవాదం కరిష్యామః (మాధ్యమికవృత్తి ౧౬౮) కొన్నివాక్యములు పూర్ణమిథ్యావాదమును జెప్పునవి కలవు ౧౭వ ప్రకరణములో నాగార్జునుఁడు ప్రపంచమును స్వప్నాకాశ హర్మ్యాదులతోఁ బోల్చెను

క్లేశాః కర్మాణి దేహాశ్చ ఫలాని చ
గంధర్వనగరాకారా మరీచిస్వప్నసన్నిభాః ॥

గంధర్వనగరాకారములవలె నిస్స్వభావములనియు మిథ్యారూపములు కావనియుఁ జంద్రకీర్తి వాదించెను మేము జగదనిత్యతావాదులముకాని నాస్తికవాదులముకా మని చంద్రకీర్తి వాదము (మాధ్యమికవృత్తి ౩౬౮)

సత్యమగున దొక టేదియు లేకుండ నసత్య వాదమున కర్థమే లేదు పరమార్థజ్ఞానము సర్వాంతర్యామి యగుటచే నది లేకుండ, వ్యావహారిక జ్ఞానమును లేదు వ్యవహార జగత్తులోని సర్వమును బరమార్థమునే సూచించును "ఓ సుభూతీ! శూన్యతయే సర్వవస్తువులకు శరణ్యము దాని నవి మార్చలేవు"౧ వస్తువులు స్వతంత్రములుగా గోచరించుటకుఁ గారణము మాయ ౨ "ఓ సారిపుత్రా! ఉన్నవని నిశ్చయింపఁబడిన వస్తువులు లేకుండుటయే అవిద్య యందురు"౩ వ్యావహారిక జగత్తును బరమార్థ జగత్తుగా నర్థము చేసికొనుటే అవిద్య కాని పరమార్థమును మనము వ్యవహార జగత్తు ద్వారముననే తెలిసికొనఁ గలము పరమార్థ జ్ఞానము లేనిదే మనకు నిర్వాణ ప్రాప్తిలేదు౪

నిర్వాణస్వరూపమునుగూర్చి యుపదేశించుటే మాధ్యమికశాస్త్ర ప్రయోజనము ప్రపంచ భావము నశించిన యానంద స్వరూపమే నిర్వాణము ౫ వస్తు ప్రపంచ శూన్యతను గుర్తించుటే నిర్వాణము, నదియే పరమ సత్యము౬ నిర్వాణమును, శూన్యతయు నేతివాక్యము లలోనే చెప్పఁబడెను నిర్వాణము భావముకా దభావమును గాదు, రెంటికి నతీతమైనది౭ శతక మను సుప్రసిద్ధ గ్రంథమునందు శూన్యతయే నిర్వాణ మని చెప్పఁబడెను౮ శూన్యతయే సత్యము "లేక

౧ శూన్యతా గతికా హి సుభూతే సర్వధర్మాః తే తాం గతిం న వ్యతివర్తంతే

౨ ధర్మతైషా సర్వధర్మాణాం మాయాధర్మతా ముపాదాయ

౩ యథా శారిపుత్ర! న సంవిద్యంతే తథా సంవిద్యతే ఏవం అవిద్యమానా స్తేనోచ్యంతే అవిద్యేతి

౪ వ్యవహార మనాశ్రిత్య పరమార్థో న దేశ్యతే పరమార్థ మనాగమ్య నిర్వాణం నాధిగమ్యత ఇతి—

—మాధ్యమిక కారికా ౨౪

౫ సర్వప్రపంచోపశమ శివలక్షణం నిర్వాణం శాస్త్రస్య ప్రయోజనం మాధ్యమికవృత్తి చూడు మాండుక్యోపనిషత్తు ౭ ౧౨ పోల్చు చంద్రకీర్తి భావాభావాంతరద్వయరహితత్వాత్ సర్వస్వభావానుత్పత్తిలక్షణా శూన్యతా— మాధ్యమికవృత్తి ౨౪

౬ యోఽనుపలంభః సర్వధర్మాణాం సా ప్రజ్ఞాపారమితేతి ఉచ్యతే

౭ న చాభావోఽపి నిర్వాణం కుత ఏవాస్య భావతా
భావాభావపరామర్శక్షయో నిర్వాణ ముచ్యతే —రత్నావళి

౮ శూన్యతామేవ నిర్వాణం కేవలం తదిహోభయమ్—

—మాధ్యమికవృత్తి ౧౮

వృద్ధి క్షయములు లేని తధత"౧ అష్టసాహస్రిక ప్రజ్ఞాపారమితము నందు శూన్యత యనఁగా "అప్రమేయమైన"దని వర్ణింపఁబడెను "ఓ సుభూతీ! ఏది కారణము లేనిదో, ఏది భావధ్యానాతీతమో, ఏది యకృతకమో, ఏది అభావజన్యము కాదో, ఏది త్యాగముచేఁగాని, నిగ్రహము వలనఁగాని, నాశనము వలనఁగాని, మరణము వలనఁగాని లభింపదో, దానికే 'అప్రమేయ'మైనదని పేరు౨ నాగార్జునుని భావములో నిర్వాణము, బుద్ధుఁడు, శూన్యత ఒకే సత్యమును దెలుపును ప్రపంచ విరతియే నిర్వాణమని చెప్పినచో నది వ్యవహార భావము, కారణాంతరములచేఁ గలిగినది నిర్వాణమునకుఁ బూర్వము ప్రపంచ మున్నదనియు నిర్వాణసిద్ధి యనంతర ముండదనియుఁ జెప్పుట సహేతుకముగా లేదు అందుచే నాగార్జునుఁడు, వ్యవహార పరమార్థ జగత్తులకు మూలములో భేదము లేదనియు నిర్వాణము, సంసారము నొకటే యనియు భావించినాఁడు ఆతఁ డిట్లు పలికెను "కారణావస్థాబద్ధమగుటచే మన మీ ప్రపంచ మసద్రూప మని చెప్పుదుము కారణావస్థాది బంధముల నున్మూలించినచో నిదియే పూర్ణ సత్పదార్థము"౩ పరమ సత్యము, అజము, అవినాశము, అనిత్యము, నిత్యము, నని యాతఁడు వర్ణించుటవలన సత్పదార్థము వ్యావహారిక లక్షణము లన్నిటికి వ్యతిరేకమైనదని యాతని భావము ఉపనిషత్తులు నిర్గుణబ్రహ్మ వర్ణనమున నుపయోగించిన యా శబ్దములనే శూన్యతా వర్ణనమునకు నాగార్జునుఁ డుపయోగించెను౪ అది యేకము కా దనేక మును గాదు, సత్తు కాదసత్తును గాదు౫ పరమ సత్యమైన శూన్యము వాగ్విజ్ఞానాతీతముః

౧ మం మం హరప్రసాదశాస్త్రి యిట్లు వ్రాసెను ఈయభావ వర్ణము లన్నిటి యందు ననిర్వచనీయభావాత్మకమైన శూన్య మున్నది (బౌద్ధగ్రంథ సమాజపత్రిక వాల్యూము ౨ ౮౩, పుట ౩)

౨ ౧౭౮

౩ మాధ్యమికకారికా ౨౫౮ ౯

౪ కేన ఉ ౩౮,౧౧ బృ ఆ ఉ ౨,౫ ౧౬ ౩_౨ ౮ కఠ ఉ౩,౧౫ ఈశ ఉ ౯_౧౦ ముం ఉ ౧౮ ౬ మాండూ ఉ ౭

౫ నాస్తికో దుర్గతిం యాతి సుగతిం యాత్యనాస్తికః,
యథాభూతపరిజ్ఞానం మోక్ష మద్వయనిశ్రితా
—ఆర్యరత్నావళి

వ్యావహారిక ప్రపంచగతమైన బుద్ధి శక్తికిఁ బరమసత్య మగ్రా హ్యమని శాంతిదేవుఁడు పలికినాఁడు భిన్నతాలక్షణయుక్తమైన విజ్ఞాన మభేదమైన పరమసత్యమును గ్రహింపఁజాలదని మాధ్యమికుఁడు వచించి నాఁడు సర్వభావనిర్మూలనమే శూన్యతయని విద్వాంసులు చెప్పుదురు దానిని శూన్యతగా దర్శించినవారు నింకేమియు నధికముగా వర్ణింపఁ జాలరు౧ "శబ్దముల కలభ్యమైన విషయమునుగూర్చి యెట్టి వర్ణన మునుగాని జ్ఞానమునుగాని ప్రదర్శింపఁగలము అది శబ్దాతీతమని చెప్పుటయు నక్షరమైనదానిని క్షరముగాఁ జెప్పుటయే యగును ౨ ఇట్టి అనిర్వచనీయ విషయ నిర్వచనము సత్యమునుగూర్చి మనము చెప్ప గల పద్ధతిలో నుత్తమమైనది, కాని, యది అనిర్వాచ్య వర్ణనమే యగు టచే, వ్యర్థమని దాని నుపసంహరించుచున్నాము ౩ శూన్యత నెఱుఁ గుటే సర్వము నెఱుఁగుట, దానిని మన మెఱుఁగనిచో మన మెఱిఁగిన దేమియును లేదు ౪ అనిర్వచనీయమైన యీ సత్పదార్థము ధర్మముల యొక్క ధర్మత', 'ఇదంత', తథత, భూతతథతయునై యున్నది ఇదియే తథాగతగర్భము నాగార్జునుని శూన్యవాదమునం దంతర్గత ములై యున్న భావముల నిట్లు నిశ్చయింపకున్నచో నాతని తత్త్వ

అని నాస్తియని తలఁచువాఁడు దుర్గతిని బొందును అనాస్తికుఁడు సుగతిని బొందును కాని సత్యము నాస్తియుఁ గాదు అస్తియుఁ గావను యథాభూతజ్ఞానికిఁగాని మోక్షములేదు

౯ బోధిచర్యావతారము ౯౮ ౨

౧ శూన్యతా సర్వదృష్టీనాం ప్రోక్తా నిశ్శరణం జినైః,
యేషాం తు శూన్యతాదృష్టి స్తానసాధ్యాన్ బభాషిరే॥
—మాధ్యమికకారికా ౧౩౮

౨ అనక్షరస్య ధర్మస్య శ్రుతిః కా దేశనా చ కా
శ్రూయతే యస్య తచ్చాపి సమారోపా దనక్షరా ॥ —మాధ్యమికవృత్తి ౧౫

౩ చూడు—వేదాంతసారము పు ౧

౪ మాధ్యమికకారికా ౨౪ ౯, ౮ ౬ ౨౮ ౪ ౫, ౭—౯ ౩౮ ౨౧ ౪౮ ౪-౨౧ ౫౮ ౧౧ ముం ౬ ౧౮ ౩

సిద్ధాంతమునుగాని, యాతఁ డుపదేశించిన భక్తిమార్గమునుగాని సమర్థించుట దుస్సాధ్యము౧

'శూన్య' శబ్దార్థ స్పష్ట నిర్వచన లోపముచే మన కిట్టి సంశయావస్థ కలిగినది వ్యవహార ప్రపంచమునకును బరమ సత్యమునకుఁగూడ 'శూన్య' శబ్దమే వాడఁబడినది బుద్ధి పరికల్పితభావ సంబంధములచే నిర్మితమైన వ్యవహారజగత్తు సువిదితము కాదు అందుచే జగత్తునుగూర్చి యెట్టి జ్ఞానసిద్ధాంతమును స్థాపింప యత్నింపఁడు కారణము బుద్ధి కల్పితమైన యే సిద్ధాంతమును లోపరహితము కాఁజాలదు సమన్వయించుటకు శక్యము కాని వైరుధ్యము లున్నవి కావున జగద్భావ రహస్యమును బుద్ధి వివరింపలేనప్పుడు, పరమసత్యమునుగూర్చి మాత్ర మెట్లు నిశ్చయింపఁగలదు రెండు నబోధ్యములైన రహస్యములే అందుచే రెంటికిని 'శూన్య' శబ్దమునే నాగార్జునుఁ డుపయోగించినాఁడు సదసద్విషయమును నిర్ణయించుటలో జగము, పరమసత్యముకూడ సమానముగా నవిదితములే సత్యము 'శాంతమే' సత్తు కా దసత్తును గాదు సత్పదార్థమే సర్వసత్యమన్నచో, జగత్తు మిథ్యయగును జగమే సత్యమన్నచో, సత్పదార్థము మిథ్యయగును రెండును శూన్యములే కాని భిన్నార్థము లున్నవి

నాగార్జునుని తత్త్వమును బరిశీలించి, తుదకు శూన్యవాదమునకు నద్వైతవేదాంతమునకుఁగల కొన్ని సామ్యములను నేను సూచించియుంటిని౨ జగత్తు పరిణామవశమైనది కావున నసద్రూపమని రెండు వాదములు నంగీకరించును౩ వ్యవహారజ్ఞాన ప్రమాణముల కందని

౧ రుడాల్ఫ్ అట్టో చెప్పినాఁడు మన యోగులు వర్ణించు విచిత్రమైన శూన్యతావస్థయే బౌద్ధయోగులు చెప్పు శూన్యతయు శూన్యమునైయున్నది మన శూన్యతకు బౌద్ధుల శూన్యతకు నర్థము దీనికిఁ బూర్తిగా వేరైనదని యర్థము మనకు ఎదిరదృష్టములగు వానికంటెఁ బూర్తిగా నన్యమగుటచే దానినిగూర్చి యేమియు చెప్పుట కవకాశము లేదు
ది ఐడియా అఫ్ ది హోలీ ఇ టి పుట ౩౦

౨ పుటలు ౬౬౮—౬౬౯

౩ శంకరుఁడీ శ్లోకము నంగీకరించును—
జరామరణధర్మేషు సర్వభావేషు సర్వదా।
తిష్ఠంతి కతమే భావాః జరామరణం వినా॥ మాధ్యమికకారికా ౬

సత్యమొకటి యున్నదని రెండును విశ్వసించినవి౧ కాని నాగార్జునుఁడు దీనిని సూచించి విడుచునే కాని, అద్వైతవేదాంతమువలె సర్వవివరములతోఁ గూడిన తత్త్వమును నిర్మింప యత్నింపఁడు ధర్మాధర్మములు సంసారగతులైనవారి కుత్తమాధమగతులకుఁ గారణమై యుండును గాని వీనివలన నిర్వాణము లేక మోక్షస్థితి మాఱ్పునొందదు౨

అద్వైతవేదాంతమునకు శ్రుతిప్రమాణమేకాక, హేతుప్రమాణమును జూపుటకై, మాధ్యమికసిద్ధాంతముకంటె నధికోపయోగికరమైనది గౌడపాదునకు లభింపలేదు గౌడపాదుని కారిక లనేకములు నాగార్జునుని గ్రంథమును స్మృతికిఁ దెచ్చును౩ అందుచే వాచస్పతి శూన్యవాద పోషకులను ప్రకృష్టమతు లనియు, సర్వాస్తివాదులను హీనమతు లనియు, యోగాచారులను మధ్యమమతు లనియు వచించుట సముచితముగానే యున్నది౪

---

౧ సత్యమోక్షములనుగూర్చి శంకరుని భావమున కనుగుణముగానె చంద్రకీర్తి వాక్యమిట్లున్నది సర్వకల్పనాజాలరహిత జ్ఞానజ్ఞేయనివృత్తి స్వభావం శివం పరమార్థస్వభావం చూ శంకరభాష్యము [illegible]

౨ ధర్మే చ సత్యధర్మే చ [illegible] విద్యతే—మాధ్యమిక కారికా పోల్చు [illegible]

౩ పోల్చు గౌడపాదకారికా [illegible]

౪ భామతి [illegible]

భారతీయ తత్త్వశాస్త్రము

తృతీయభాగము – ప్రథమాధ్యాయము

ఉపోద్ఘాతము

౧ దర్శనముల ఉత్పత్తి

బుద్ధుని యుగము, భారతవర్ష తాత్త్వికదృష్టికి నవ్యవసంతోదయ
ముగా విరాజిల్లినది ప్రాచీన సంప్రదాయమునకుఁ గల్గిన ప్రచండ
ప్రతిఘటనమునకు ఫలితము తత్త్వశాస్త్రాభ్యుదయము తమ పూర్వులు,
నాటి పద్ధతుల ననుసరించి పరిష్కరించిన సమస్యలను, కొన్నియడు
గులు వెనుకకేగి, పునఃపరిశీలనము చేయుటకుఁ బ్రజ లుత్సాహవశులైరి
వాని లక్షణము లెట్టివైనను, బౌద్ధ జైన మతముల తిరుగుబాటు, భార
తీయవిజ్ఞాన చరిత్రమునం దొక నూతనయుగ హేతువైనది ఈమతము
లంధవిశ్వాసపద్ధతిని శాశ్వతముగా నణఁగఁద్రొక్కి విమర్శదృష్టి
నుద్భవింపఁజేసినవి బౌద్ధవిజ్ఞానవేత్తలకుఁ దర్కశాస్త్రమే ప్రధాన
క్షేత్రము దానినుండియే తమ శత్రు సిద్ధాంత నిర్మూలనమునకు
వలయు నస్త్రజాలమును గల్పించుకొనిరి పురాతనాంధవిశ్వాసములను
నపరిశుద్ధాచారములనుండి మనస్సును క్షాళనమొనర్చి శుద్ధియొనర్చు
నౌషధరాజముగా బౌద్ధమతము పనిచేసినది చిత్తశుద్ధితోఁగూడిన
సంశయతత్త్వము, సహజములగు పునాదులపై నిలుచు విశ్వాసములను
గుర్తించునట్లు చేయును తత్త్వాభ్యుదయ ఫలితముగాఁ బునాదు
లింకను లోతుగాను దృఢతరముగాను నిర్మించవలెనను నిశ్చయము
జనించినది అట్టి నిశ్చయమునుండియే షడ్దర్శనము లుదయించినవి,
ఇందు మతకవితారీతులకు బదులు నిశితవిమర్శయు విషయపరిశీలన
మును ప్రాముఖ్యము గాంచినవి సంప్రదాయ శాఖావాదులు తమ
భావములను సూత్రీకరించి, వానిని తర్కహేత్వాధారములచే సమర్థించు
కొనవలసివచ్చెను తత్త్వచింతకుఁగల ప్రాముఖ్యము తత్త్వవిమర్శ
కును గలిగెను దార్శనిక పూర్వయుగమందలి తాత్త్వికభావములు
సృష్టిస్వభావమును గూర్చిన సామాన్యనిర్ణయములు కాని, ఫలవంత
మగు తత్త్వాన్వేషణమునకు ముఖ్యాధారభూతమైనది సహేతుకమైన

జ్ఞానసిద్ధాంతమని వారు గ్రహించియుండలేదు విమర్శకులు తమ ప్రతివాదులను జీవితానుభవముల కనుగుణములైన సహజపద్ధతుల నుపయోగించునట్లు చేసిరి తమ విజ్ఞానవిధానములను సమర్థించుకొనుట కతీంద్రియ ప్రమాణములపై నాధారపడుటకు వీలులేకపోయినది మనకు నచ్చిన విశ్వాసములను సమర్థించుటకు హేత్వాభాసము లుపాయములు కాఁజాలవు [1]పు డాత్మవిద్య కాధార మాన్వీక్షికి లేక పరిశోధక మార్గముగ హేతుబద్ధమైన తత్త్వసిద్ధాంత సమర్థనావశ్యకత సంప్రదాయవాదులకు రుచికరముగా నుండియుండదు [2] అంతర్దృష్టికి బదులు హేతువిమర్శనపద్ధతి తేకెత్తుటవలన సంప్రదాయి భక్తులగువారు ప్రాణోపద్రవము తటస్థించినట్లు తలఁచిరి జీవితానుభవములనుండి సముద్భవమందు విజ్ఞాన శక్తిస్వరూపము, మన కుపనిషత్తులయందును, విశ్వరూప సందర్శన జ్ఞానములచేఁ బరవశమై యాలపించు గీతాలహరీ రూపమైన భగవద్గీతయందును, ప్రత్యక్షమై, నేఁడు సమున్నత విచక్షణాన్విత తత్త్వపరిశీలనరూపము నొందినది మఱియు హేతునిర్ణయ విధాన మంగీకరింపఁబడినపుడు, విజ్ఞానఫలితములయెడ మనకుఁ గలుగు నిశ్చయములు సంశయావధిని దాటిపోవు విమర్శాత్మకమైన తత్త్వవిధాన మెల్లప్పుడును మనము పూజించు సంప్రదాయమున కనుగుణముగా నుండకపోవచ్చును కాని నాటి యుగివైఖరి ననుసరించి హేతుసిద్ధమైన ప్రతి తత్త్వశాఖయును దర్శనసమాన ప్రమాణము గలదిగా నంగీకరింపవలసివచ్చెను లోకమునందు వ్యాప్తిలోనున్న

---

[1] న్యా భా ౧౦ ౧ ౧ మనువు ౭ ౪౩ కౌటిల్యుఁడు (క్రీ పూ ౩౦౦) [illegible] షికి లెక్కన మూడింటికి వేఱైన ప్రత్యేకశాస్త్రమని చెప్పినాఁడు తక్కినవి త్రయీ అనగ వేదములు వార్తలనఁగా వాణిజ్యము దండనీతి యనఁగా రాజ్యాంగము (౧౫ ౨) క్రీ పూ [illegible] శతాబ్దము నందు ఆన్వీక్షికి ప్రత్యేకముగా నభ్యసించవలసిన శాస్త్రమని గుర్తింపఁబడెను నాటినుండి తత్త్వశాస్త్ర పర్యాయ మారంభమై క్రీ పూ ౧-వ శతాబ్దము న ఆన్వీక్షికి స్థానమున దర్శన ముపయోగింపఁబడెను (చూడు, మహాభారత [illegible] ౧౦ ౪౩ భాగవతపురాణము ౮ కాం ౧౪ ౧౦) ప్రతితత్త్వ మొక దృష్టితో [illegible] మొక అవసరమును తీర్చినది [illegible] జిజ్ఞాసయా సందేహ [illegible] సూచయితి (భామతి ౧ ౧ ౧)

[2] ధర్మశాస్త్రములు చెప్పు విధులనుండి ప్రజలను విముఖుల నొనర్చును గావున ఆన్వీక్షికి దూషింపరాదు రామాయణము చెప్పినది

హ్యభావముల నొకచోఁ జేర్చి, వానికొక సముచితాకృతి నిచ్చు ప్రయత్నములే దర్శనములని యెంచఁబడెను౧ అవి సత్యముయొక్క అనేకరూపములలో నేదో యొక రూపమును దెల్పును ఇట్టి యభిప్రాయమువలన స్వతంత్రములు, సంబంధశూన్యములుగా గోచరించు భిన్నదర్శనములు లోకే మహోత్కృష్ట దర్శనరూపములని గ్రహింపఁబడెను ఏయొక్క దర్శన తత్త్వమును, సర్వదర్శనములయొక్క తత్త్వ ప్రకరణార్థముతోఁ గలిపి తెలిసికొనినఁగాని, సంపూర్ణార్థము నొసఁగఁజాలదు

౨ వేదములతో సంబంధము

విమర్శనావిధానము, తాము నమ్మినతత్త్వములు తాము కొన్నంత స్థిరతరాధార నిర్మితములుగావని తెలియఁజేసి, తాత్త్వికాహంకార గర్వముల సడలింపఁజేసినది కాని నాస్తికుల యొక్కయు సంశయవాదులయొక్కయు కొందరు బౌద్ధమతానుచరులయొక్కయు సంస్కరణోద్యమోద్రేకము, సర్వసిద్ధాంత నాశకరూపము గైకొనెను ఇట్టి నాస్తికతా ఫలితములు, హిందూమనః ప్రపంచమున నశాంతిహేతువు లయ్యెను మానవుఁడు సంశయాత్మకుఁడై జీవింపఁజాలఁడు బుద్ధిబల మదము కేవలము సంతృప్తి నొసఁగఁజాలదు వాగ్వివాదోత్సాహము, మనశ్శాంతి నీయఁజాలదు మనము సత్యమును తర్కముచే స్థాపింపలేకున్నచో నది తర్కదౌర్భాగ్యమే యగును అంతమాత్రముచే నుపనిషన్మహర్షులవంటి పూజ్యహృదయుల మహత్తరాశయములకుఁ బ్రమాదము సంభవింపదు అనేక యుగవికాసమునందిన సత్యాన్వేషణము, విజ్ఞానము సత్యమున కొకయిడుగైన ముందునకు వేయకుండ నుండదు దైన్య మొకటే మార్గము కాదు, హేతుచకితమైన బుద్ధికి విశ్వాస మాశ్రయ మిచ్చును ఉపనిషద్ద్రష్టలు పావనతమ బ్రహ్మజ్ఞాన

---

౧ మాధవుఁడు సద సంగ్రహము

(౨కాండ–౧౮౦–౩౬) మహాభారతశాంతిపర్వము ౧౮౦–౪౭–౪౯ ౨౪౬ ౪౮ హేతుశాస్త్రముచే నపహృతవివేకులై శ్రుతిస్మృతుల నెవరు నిరసింతురో వారు బహిష్కరింపఁదగుదురని మనువుచెప్పినాఁడు (౨–౧౧) కాని గౌతముఁడు తన ధర్మసూత్రములందును (౧౧౩) మనువు (౭–౪౩)ను రాజుల కాన్వీక్షికి నాదేశించిరి శాసనసభలలో హేతువాదు లుండవలె ననిరి శ్రుతిని సమర్థించుహేతువు పరిగ్రాహ్యమే ఆన్వీక్షికీసహాయమున వ్యాసుఁడు వేద విభాగము చేసెనా డట న్యాయ వృత్తి ౧౧౧

విద్యామందిరములలో నుత్తమదేశికులు భగవంతునిగూర్చియు నాత్మ జీవితమునుగూర్చియు వారు మన కుపదేశించిరి. నిస్సహాయులైన కేవల హేతువాదముచే మనకు సత్యమును సమూలముగా గ్రహించు సామర్థ్యములేని కారణముచే నాత్మజ్ఞాన సిద్ధులైన బ్రహ్మర్షివరేణ్యుల వాక్యములనుండి మనము వలయు సాహాయ్యసంపద నాశింపవచ్చునను విశ్వాస మవితర్క్యము. అంగీకరించిన విషయముల నీవిధముగా హేతువాదముచే సమర్థించుటకు తీవ్రకృషి జరిగినది. మానవజాతియొక్క క్రమాభ్యున్నతి నందున్న అనుభవజ్ఞానమును వివేకపూర్వకముగా గ్రహించుయత్నమే తత్త్వశాస్త్రమగుటచే నిందు వైపరీత్యమేమియును లేదు. తత్త్వశాస్త్రనిర్ణయము లంధవిశ్వాసములపై నాధారపడకుండ నప్రమత్తులమై యుండవలెను.

ఇట్టి దర్శనములలో నాఱు ప్రాముఖ్యము నందినవి. గౌతముని న్యాయము, కణాదుని వైశేషికము, కపిలుని సాంఖ్యము, పతంజలి యోగము, జైమిని పూర్వమీమాంస, బాదరాయణుని ఉత్తరమీమాంస లను వేదాంగములు, [1] ఇవన్నియు బ్రాహ్మణదర్శనము లనఁగా వేదప్రామాణ్యము నంగీకరించునవి. వేదప్రామాణ్యము నంగీకరించు దర్శనము లాస్తికము లనియుఁ, గానివి నాస్తికములనియు నెన్నుదురు. ఒక దర్శన మాస్తికమో, నాస్తికమో అది ప్రకటించు ఆస్తికనాస్తికసిద్ధాంతములపై నాధారపడక, వేదప్రామాణ్యము నంగీకరించునా లేదా యను విషయము పైననే యాధారపడియుండును. [2] బౌద్ధశాఖలకును మూలాధారము లుపనిషత్తులేయైనను, వేదప్రామాణ్యమునవి యంగీకరింపని కారణముచే నవైదికములని యెంచబడినవి. ఈ విషయములగూర్చి యధికార జ్ఞానముగల కుమారిలుఁడు బౌద్ధదర్శనము లన్నియు నుపనిషత్తుల నుండియే తమ భావములను గ్రహించినవని యంగీకరించి,

---

౧ హరిభద్రసూరి [illegible] షడ్దర్శనసముచ్చయములో బౌద్ధ, న్యాయ, సాంఖ్య, జైన, వైశేషిక, జైమినీయ దర్శనములను వివరించెను (౧౨ [illegible]) జినదత్తుఁడు రాజశేఖరుఁడు [illegible] నంగీకరించిరి.

౨ అప్రామాణ్యబుద్ధిర్వేదేషు [illegible] మను [illegible] నాస్తికో వేదనిందకః యని చెప్పెను (౨ ౧౧) చూ. మహాభారత [illegible] పర్వము [illegible]

యింద్రియ విషయములపైఁ బ్రజలకుఁ బెంపొందిన మితిమీరిన వ్యామోహము నుపశమింపఁజేయు నుద్దేశముతో నివి బయల్వెడలినవనియుఁ జెప్పి, యివన్నియుఁ బ్రామాణ్యముకల దర్శనములే యని వక్కాణించెను ౧

వేదప్రమాణాంగీకారము, తత్త్వవిషయములలో నాత్మానుభవమే బుద్ధితర్కమునకంటె శ్రేష్ఠతర మార్గదర్శకరమని యంగీకరించుటే యగును అనఁగా వేదము చెప్పిన ప్రతిసిద్ధాంతమును నమ్ముటకాని, ఈశ్వరాస్తిత్వమునందు విశ్వాస ముంచుట కాని కాదు సృష్టిరహస్యార్థ సమస్యా పరిష్కారమునకై నిశ్చయమైన కృషి చేయు దీక్షనే యిది సూచించును ఈ దర్శనము లన్నియు నొకే యర్థములో వేదప్రామాణ్యమును గూడ నంగీకరించి యుండలేదు వైశేషిక న్యాయ దర్శనములు దైవాస్తిత్వము ననుమాన ప్రమాణముచే గ్రహించిన వని మనము ముందు తెలిసికొందుము సాంఖ్య మాస్తికమే కాదు యోగాచరణలో వేదమునుండి స్వతంత్రతఁ జూపినది మీమాంసలు రెండును వేదములపై నెక్కువగా నాధారపడినవి సామాన్య దైవ భావమును వేదములనుండియే పూర్వమీమాంస గ్రహించినదికాని, పరమేశ్వర భావమునుగూర్చి యిది విశేషమైన శ్రద్ధను జూపలేదు ఉత్తర మీమాంస, యీశ్వరాస్తిత్వమును శ్రుతిప్రమాణముచే గ్రహించి, అనుమాన ప్రమాణముచే సమర్థించును, దైవసాక్షాత్కారము ధ్యాన జ్ఞానముల వలన లభించునని చెప్పును ఆస్తికదృష్టిగల అర్వాచీన తత్త్వవేత్తలు గొందరు సాంఖ్యమును వైదిక దర్శనములలోఁ జేర్పనంగీకరించలేదు ౨

---

౧ తంత్రవార్తికము ౧-౩-౪ ౨ పు ౧౧

౨ భీమాచార్యుఁడు తన న్యాయకోశమునందు పరలోకాద్యస్తిత్వవాది ఆస్తికుఁడనియు వేదమార్గము ననుసరింపనివాఁడు నాస్తికుఁ డనియుఁ జెప్పినాఁడు సాంఖ్యము అద్వైతవేదాంతము నాస్తికములని యాతని భావము "మాయావాదివేదాంత్యపి నాస్తిక ఏవ పర్యవసానే సంపద్యతే" సాంఖ్యయోగ పంచరాత్ర పాశుపతదర్శనములు బౌద్ధమతమువలెనే వేదవిరుద్ధములని కుమారిలుఁడు తలఁచినాఁడు (తంత్రవార్తికము ౧-౩ ౪)

దర్శనముల తాత్త్విక లక్షణమునకు వేదప్రమాణము నంగీకరించుటచే విశేషలోపము సంభవించియుండలేదు.౧ శ్రుతిస్మృతులకుఁ గల భేదము సుప్రసిద్ధమే. వానికి విరోధము సంభవించినచో శ్రుతియే ప్రమాణము. శ్రుతి, కర్మకాండ యనియు (సంహితా బ్రాహ్మణములు), జ్ఞానకాండ యనియు (ఉపనిషత్తులు) రెండుగా విభజింపఁబడినది. ఇందు జ్ఞానకాండ కెక్కువ ప్రాధాన్య మున్నది. ఇందులోఁ జాలవఱకు అర్థవాదమని త్రోసివేయఁ బడినది. ఈ భిన్న లక్షణము లన్నియు వేదప్రమాణమును విశాల భావముతోఁ బ్రయోగించుటకు వీలిచ్చును. వేదార్థ వివరణము భాష్యకారుల వ్యక్తిగత విశ్వాసములపై నాధారపడియుండును. తర్కపద్ధతుల నుపయోగించి, హేతుసహిత నిర్ణయముల నొనర్చియు, పూర్వ సంప్రదాయ వాక్యములతో నవిచ్ఛిన్నైకతా భావమును బోషింప వారు యత్నింతురు. తాము పూర్తిగా నూతనమైన సిద్ధాంతము నేదైనఁ బ్రకటించుచున్నట్లు తమ్ము భావింప వారిచ్చగింపరు. ఇది పూర్తిగా నిజము కాకున్నను, వారు సత్యమని నమ్మిన తత్త్వము ప్రచారమగుట కుపయోగించెను.౨ భిన్న దర్శనములకుఁ జెందిన విమర్శకులు, వ్యాఖ్యాతలును తమ భావములు శ్రుతి సిద్ధము అని ప్రకటించుకొని, ప్రత్యక్షముగా నట్టి శ్రుతి ప్రమాణ వాక్యములు లభింపకున్నను, తమ

---

౧ న్యాయవైశేషికములను గూర్చి క్రిందఁ జెప్పఁబడిన దితరదర్శనముల విషయమునను సత్యమే. "ఇవి వైదిక ప్రామాణ్యము నంగీకరించు ఆస్తికదర్శనములే కాని స్వతంత్ర హేత్వర్థసమన్వయముచే లౌకికపద్ధతులచే సాధింప యత్నించినవి. ఇవి తాము కల్పించిన తత్త్వసిద్ధాంతములను శ్రుతులు అంగీకరించినట్లు చూపినవే కాని నిజముగా నివి స్వతంత్రము లగుటయే కాక, వేదవిచారార్థములతో సామరస్యము లేనివిగాఁగూడ నున్నవని చెప్పవచ్చును.

౨ గోల్డు కోస్టు ప్రాంతములో అధిక ప్రజ్ఞావంతులు కొందరు బయలుదేరిరి. వీరు సీతాకోకచిలుకలలో వలె చచ్చినను. ఇవి రెక్కలు లేని పూర్వస్థితిని మఱచి, రెక్కలువచ్చుపరకుఁ బయ్యెఁబెంచి పోషించిన పూర్వదేహము విసర్జించివేయును. ఇతరులు దయదాక్షిణ్యాది గుణసంపన్నులు. వీరు పూమొగ్గలవంటివారు. ఇవి పూర్ణకుసుమములుగా వికసించుచుఁ దమ కాధారమైన మూలమును విడువక తమ్ము కాపాడిన కొమ్మనుండి విడిపడక వీని సంబంధ సాహాయ్యములచేఁ గ్రమముగాఁ బరిపక్వఫలము లిచ్చును. (మెట్టిరోసు దాహృతము యోరమయడ్ ఫాట్ ఇన్ ది నైన్టీంత్ సెంచరీ వ్యాసముల పుట ౧౩౪)

ప్రజ్ఞావైదగ్ధ్యముచే నట్టి యర్థములను జెప్పఁగల్గిరి తరువాత సంభవించిన వివాదములలోఁ దమ వాదములను సమర్థించు భావములు వేదోక్తములే యని చూప యత్నించిరి, కాని నిజముగా వారు వివరించుచున్న సమస్యలు వేదముల కపరిచితములే, వేదములందలి సామాన్య భావములు సుస్పష్టములు సవిస్తరములు గావు, అందుచే నవి భిన్న శాఖలవారు వారి సిద్ధాంతముల కనుగుణముగ నర్థకల్పనము చేసికొనుట కనుకూలములైనవి మఱియు [illegible], ఉరుగ్రంథము లగుటచే భాష్యకారులు తమ కెచట నే వాక్య మనుకూల మని తోఁచిన దానినే యెంచి, తమ భావములను సమర్థించుకొనుట యందు ప్రజ్ఞాకౌశలము చూపుట కవకాశము గల్గినది

దర్శనములలోని భిన్నతత్త్వ లక్షణములకుఁ దత్త్వాన్వేషణముల మూలోద్దేశములైన మతదృష్టులే కారణములు ఒక నిశ్చిత సిద్ధాంతము యొక్క చిరంజీవిత్వము దాని కాధారమైన తత్త్వసమస్యపై నాధారపడలేదు, దానికిఁ జెందిన మతవిశ్వాస లక్షణములపై నాధారపడి యున్నది, ఏలన నట్టి మతవిశ్వాసము శ్రుతిప్రామాణ్య మప్రతిహత మను భావముపై నిలువఁగలుగు

3 సూత్రములు

వేదవాఙ్మయ మతవ్యాప్తి బొందినపుడు, వేదవిద్యావేత్తలు తమ భావముల కొక యాకృతి నీయవలసివచ్చుటచే సూత్రసారస్వత ముదయించినది వారు దర్శనములలోని ముఖ్యసిద్ధాంతముల నన్నిటిని సూత్రరూపమునఁ బ్రకటించిరి అవి యల్పాక్షరములు, అసందిగ్ధములు, సారవంతములు, విశ్వతోముఖములు, అనవద్యములు, నిర్దుష్టములునై యుండవలెను ౧ అనవసర పునరుక్తి రహితములై, మఱియు సాధ్యమయినంత క్లుప్తములై యుండవలెను వారికిఁ బుస్తకాధారము లేమి జ్ఞాపకశక్తియే యాధారమగుటచే నీ ప్రాచీన సూత్రకారులు వచోవ్యాప్తి కంగీకరింపరు ఇట్టి యత్యంత సూక్ష్మాక్షర సంఖ్యాకములైన సూత్రములు భాష్యములు లేనిదే బోధపడుట కష్టమయ్యెను

---

౧ అల్పాక్షరమసందిగ్ధం సారవ ద్విశ్వతోముఖమ్। అస్తోభ మనవద్యం చ సూత్రం సూత్రవిదో విదుః (మాధవుని బాదరాయణసూత్రములపై ౧౧౧) చూ. జయతీర్థుని న్యాయసుధ ౧౧౧ భామతి ౧౧౧

భిన్నదర్శనములు భిన్న తత్త్వవిచారణములుగల దేశములలో వృద్ధిపొందినవి. సూత్రసంకలనమునకుఁ బూర్వమనేక తరములనుండి యీ సూత్రములందలి భావములు దేశములోఁ బెంపొందుచు వచ్చినవి. అవి యొక్క తత్త్వవేత్తయొక్క భావములుగాని, యొక తరమునకుఁ జెందినవికాని కావు, అనేక తరములలో ననేక వైజ్ఞానికుల భావముల సంపుటీకరణములే సూత్రములైనవి. సూత్రములకు గర్భస్థ, ప్రసవ కాలములు వేఱైన కారణమున వాని జన్మకాలమును నిర్ణయించుట సులభము కాదు. ఆత్మవిద్యాసంపత్తికి సునిశ్చితారంభకాలము లుండవు.

సూత్రములు గతానేకతరకృషిపరంపరోద్భవములు. "అవి చరిత్రలో నొక కేంద్రస్థానము నాక్రమించును, పెక్కుపూర్వతరములలో వ్యాప్తములై యున్న తత్త్వ సారస్వతవ్యాసముల నొకవైపున నవి యాత్రీకరించినవి. వేఱొకవైపున ననవరత విశాల ప్రవృత్తిఁ జూపిన భాష్యకారుల యొక్కయు, స్వతంత్ర రచయితల యొక్కయు నభ్యుదయ భావప్రవాహములకు జీవప్రదానమొనర్చు పర్వతశిఖర ఝురీ రూపమై నిలచియున్నది. ఈ పర్వతఝురులు నేఁటికిని జిజ్ఞాసువులకు నిర్మలతత్త్వామృతము నూటలూరించుచునే యున్నవి. దీనికింక సుత్కృష్టమైన భవిష్య యుండఁగలదని మా విశ్వాసము"¹ సూత్ర రచనమునకుఁ జాల పూర్వమే దర్శనములు బయిల్వెడలి యుండవలెను. భాషాభావములరీతుల ననుసరించి చూచినచో నీ తత్త్వసూత్రము లన్నియు నించుమించుగా నొకేయుగమునకుఁ జెందినవని తోఁచును.² సూత్రగ్రంథకర్తలు తత్త్వస్థాపకులుగాని, మూలపురుషులుగాని కారు, వారు కేవల సంకలనకర్తలుమాత్రమే. తత్త్వసూత్రములలో నితర తత్త్వములకుఁ బరస్పరఖండన మున్న కారణము దీనిని ఋజువుచేయును. సూత్ర సంకలనమునకుఁ బూర్వము వివిధదర్శనము లేక కాలముననే దేశ

1. [illegible] శంకరసిద్ధాంతమున ఉపోద్ఘాతము పు. [illegible]

2. [illegible] గోపీనాథ కవిరాజుగారు [illegible] దర్శనముల క్రీస్తుశకమునకుఁ బూర్వముననే [illegible] ప్రాచీన గ్రంథములలో వైశేషిక బౌద్ధ సాంఖ్య [illegible] పేర్కొనఁబడెను (వీబర్సు హిస్టరీ ఆఫ్ లిటరేచర్ [illegible] అలిబెరూని [illegible] మహాభారతము [illegible]

మునఁ బెంపొందుచు వచ్చినవి భిన్నసిద్ధాంతములనుండి బయల్వె డలిన భిన్నదర్శనములు, బుద్ధుని యనంతరతరములలో నారంభించి క్రైస్తవ శకారంభమునకుఁ బూర్వమే స్థాయీ భావము నొందినవి ఈ తత్త్వభావము లన్నిటికి నాధారము స్మృతిపరంపరయే కాని లిఖితగ్రంథ జాలము కాదు భగ్నస్మృతి హేతువుచే ననేక ముఖ్య తత్త్వములు నశించియుండవచ్చును మనకు మిగిలియున్నవైనను బూర్తిగా మూలశుద్ధములుకాక పోవచ్చును కొన్ని పూర్వతరములకుఁ జెందినవి బృహస్పతి సూత్రములు, వైఖానస సూత్రములు, భిక్షుసూత్రాదిక ములును, తత్త్వ సారస్వతములోఁ జాలభాగమును నశించియుండుటచే, భిన్నదర్శనముల కుండియుండు సంబంధ కాలాదికములను గూర్చిన విశేష వివరములు మనకుఁ దెలియుకుండఁ బోయినవి సూత్రములు క్రమవికాసమంది రచింపఁబడిన కాలము బుద్ధునికి నశోకునకును మధ్యమ కాలమని మ్యాక్సుముల్లరు పండితుఁడు నిర్ణయించినాఁడు కాని వేదాంత సాంఖ్యయోగ సూత్రముల విషయములోఁ బరిణతరూపము లభించు టకుఁ దత్పూర్వము చాలకాలము పట్టియుండునని యాతఁ డంగీకరించి నాఁడు కౌటిల్యుని యర్థశాస్త్ర మీ భావమునే వ్యక్తపఱచినది నాఁటికిఁ బూర్వము పూర్వమీమాంసా సాంఖ్యములు రెండు భాగములుగా నుండి 'అన్వీక్షకి' యను నామమునఁ బరగుచుండెను బౌద్ధసూత్రములలో నితరసూత్ర స్మరణములు చాల తక్కువగా నున్నను, షడ్దర్శనజ్ఞానము వానికిఁ గలదని తెలియుచున్నది బుద్ధుని యనంతరము పూర్వ భాగదశలలోఁ బ్రసన్నమైన విజ్ఞాన జీవిత ప్రవాహము సమానములైన బహుముఖముల పాయిలై ప్రవహించినది కాని వీనిని సూత్రీకరింపవలె నను కోరిక, ప్రతిఘటనోద్యమముల ఫలితముగా జనించినది ఈ భిన్న దర్శనము లనంతర సంకలనకర్తల చేతులలోఁ జాలమార్పులను బొంది యున్నను, నివన్నియు మూలపురుషుల నామాంకితము లయియే ప్రచురితములైనవి వేదాంతమునందు శంకర రామానుజాదు లనేకులు సిద్ధాంత విభేదములను గల్పించినను, వేదాంతసూత్ర తత్త్వ మొక్క వ్యాసుని తత్త్వమనియే నేఁటికిని నమ్ముదురు ఘనతములైన భార తీయ తత్త్వవేత్తలు సైతము, తాము కేవలము మూలగ్రంథార్థ వివ రణము చేయుచున్నామనియే చెప్పుకొనిరి కాని, యట్టి మూలార్థ

వివరణమునందు వారు స్వయం ప్రతిభా కల్పనములను జూపియుండిరి ప్రతి దర్శనము నితర దర్శనములను దృష్టిలో నుంచుకొనియే రచింపఁ బడినది షడ్దర్శనోద్యమము నేఁటికినివరిణతినందుచునే యున్నది ఒకరి వెనుక నొకరుగా వచ్చిన భాష్యకారులు సంప్రదాయ సిద్ధాంతము లను ప్రతిస్పర్థుల దాడులనుండి రక్షించి సమర్థించుచునే యున్నారు

ప్రతిదర్శనము విషయములోను, మొదట నొక తత్త్వ జిజ్ఞాసా విర్భావ కాలమును, తదనంతరము సూత్రీకరణమును జరిగినది దాని తరువాత నీ సూత్రములకు భాష్యములు, తరువాత టీకలు, వృత్తులు, నర్థవివరణములు బయలుదేరి, మూలభావ సిద్ధాంతములకు మార్పులు, పాఠాంతరములు, విస్తృతికరణములు పెంపొందినవి ఉపనిషత్తుల కాలము నుండియు భాష్యము లన్నియు సంవాద రూపముననే యుండెను క్లిష్టములైన తత్త్వసమస్యల కర్థసౌలభ్యమును గూర్చుటకు సంవాదరూపమే యుత్తమమైన పద్ధతిగా గ్రహింపఁబడినది

౪ సామాన్యభావములు

షడ్దర్శనములకుఁ గొన్ని ముఖ్యభావములు సమానములే ౧ ఇవన్నియు వేదప్రమాణము నంగీకరించినవనఁగా నివి యొకే జ్ఞాన సాగరమునుండి తమ భావములను గ్రహించిన వని యర్థము తమ భావములు ప్రజలకు సులభ గ్రాహ్యములగుటకు, హిందూదేశికులు తమకు లభించిన సంప్రదాయసంపత్తి నుపయోగించుకొనిరి అవిద్య, మాయ, పురుషుఁడు, జీవుఁడు, భిన్నదర్శనములకు సమాన తాత్త్విక శబ్దములైనను, నీ పదముల కా యా దర్శనము లిచ్చిన భిన్నార్థముల ననుసరించి వాని వైలక్షణ్యము తెలియును విజ్ఞాన చరిత్రమునందుఁ

---

౧ వివిధ దర్శనములను నేను విశేషముగాఁ బరిశీలించిన కొలఁదియు విజ్ఞాన భిక్షువు మున్నగువారు వానినిగూర్చి తలపోసిన భావమె నాకును హృదయమున నాటుకొనినది షడ్దర్శనముల తత్త్వవైవిధ్యాంతర్నిహితమై జాతీయ సామాన్యతత్త్వజ్ఞాన మని చెప్పఁదగిన భావసంపద, దూరస్థమై, ప్రాచీనమై యుత్తరదిశయందున్న మానససరోవరము వలె నున్నది ఈ కాసారమునుండి ప్రతి తత్త్వవేత్తయుఁ దన కనుకూలమైనంత జ్ఞానోదకము మోసి తెచ్చికొనినాఁడు" (మ్యాక్సుముల్లర్ సేక్రెడ్ బుక్ సిరీస్, పు ౨౮౦)

గొన్ని శబ్దములు, వాక్యభాగములు వివిధ దర్శనములలో భిన్నార్థములతో నుపయోగించుట తఱచుగాఁ గన్పట్టుచుండును ఉత్తమ మతవిజ్ఞానమునకుఁ జెందిన జీవద్భాషను గొన్ని మార్పులతో నుపయోగించి ప్రతితత్త్వము తన సిద్ధాంతములను ప్రకటించును ఈ దర్శనములలోఁ దత్త్వశాస్త్రము స్వీయజ్ఞానసహితమగును వేదములందు రచింపఁబడిన ఆత్మానుభవములు తార్కిక యుక్తిచేఁ బరిశీలింపఁబడినవి ప్రమాణ స్వరూప నిర్ణయము, జ్ఞానసాధన విచారము ప్రతిదర్శన మందొక ముఖ్య ప్రకరణమైనది ప్రతిదర్శనమునందు ప్రత్యేకమైన జ్ఞానసిద్ధాంతమున్నది ఈజ్ఞాన సిద్ధాంతమాదర్శక తత్త్వమున కవిలంఘ్యమైనదో, తత్ఫలితమో యై యుండును అంతర్దర్శనము, అనుమానము, శ్రుతి మూఁడు నీ దర్శనములన్నియు నంగీకరించిన ప్రమాణములు అంతర్దర్శనము హేతుదర్శనము కంటె నధిక మైన ప్రమాణము తర్కయుక్తికి జీవితము సర్వతోముఖముగా విదితము కాదు స్వీయ విజ్ఞాన లక్షణము ప్రపంచముయొక్క పారమార్థిక ప్రమాణము కాఁజాలదు దీని నతిక్రమించిన దింకొకటి యున్నది దీనినే అంతర్దర్శన మనియు, స్వతః ప్రమాణ మనియు పూర్ణ విజ్ఞాన ప్రమాణ మనియు నీశ్వర సాక్షాత్కార మనియుఁ జెప్పుదురు దానిని సరియగుమాటలలోఁ జెప్పలేము, అందుచే నతీంద్రియజ్ఞాన మందుము మన కిట్టి యతీంద్రియజ్ఞాన కిరణ స్పర్శ లప్పుడప్పుడు తగిలిన నాఁడు మన మొక విశాలోన్నత కాంతి సీమకుఁబోయిన యనుభవము కలుగును ఆత్మ వివేకము లేనిది పశుజ్ఞానము, ఆత్మవివేకము గలది మనుష్యుల జ్ఞానము వీని కెంత భేదమున్నదో, మానవుని యాత్మవివేకజ్ఞానమునకును, మానవుఁడు పొందవలసిన అతీంద్రియజ్ఞానమునకును నంత భేదమున్నది కేవల తర్కయుక్తికి సాధ్యము కాని అతీంద్రియ దృష్టిపై భారతీయ తత్త్వశాస్త్ర మాధారపడియున్నది తర్కభౌతికశాస్త్రములపై నాధారపడిన సంస్కృతి కర్మ కుశలతాసిద్ధి నొసఁగవచ్చును గాని, మహదావేశజనకము కాఁజాలదు

దర్శనములన్నియు శబ్దసంశయవాదమును నిరసించి, బౌద్ధుల యెడతెగని క్షణిక దశాపరంపరాప్రవాహమునకు వ్యతిరేకముగా శాశ్వత సత్యమను నచలప్రమాణ కుడ్యము నొకదాని నిర్మించినది అనాది

కాలము నుండియు జగత్తను మహావాహిని ప్రవహించుచున్నది, ఈ ప్రవాహము కేవల [illegible]కల్పితము కాదు, నిజమైనదే అది అవ్యయమైన ప్రకృతివలనఁగాని, మా[illegible]వలనఁగాని, అణువులవలనఁగాని వ్యక్తమగుచున్నది '' "నామరూ[illegible]ములు తొలఁగింపఁగా దేనియందు ప్రపంచము నిలిచి యున్నదో దానిని కొందరు ప్రకృతియనియుఁ, గొందరు మాయ యనియుఁ గొంద రణువు లనియుఁ జెప్పుదురు" దేని కాధి యున్నదో దాని కంత మున్నదని విశ్వసింపఁబడినది భిన్న భాగములచేఁ గల్పితమైన దేదియైనను, నిత్యమును గాదు, స్వతంత్రస్థితి సహితమును గాదు ఏది యథార్థమో అది అవిభాజ్యము, దేశమునందుఁ గాలమునందు వ్యాప్తమైన [illegible] కాదు, ఏలన యట్టి జగత్తు పరిణామవశమైనదే కాని యచలము కాదు దీనికి వెనుక నేదో సత్యమైన దున్నది-అణువులుగాని, జీవులుగాని, ప్రకృతిపురుషులుగాని, పరబ్రహ్మకాని సత్యస్వరూపములు

సంసార మొక చక్రమువంటి దని సర్వదర్శనము లంగీకరింపను సృష్టిస్థితిలయాత్మకము లయిన యుగసహస్రములు కాలచక్రమునఁ బరిభ్రమించుచుండును అభ్యుదయమునందు విశ్వాసము [illegible] సిద్ధాంతము వ్యతిరేకము కాదు, ఏలనఁ బ్రపంచము లెక్కలేనన్ని పర్యాయములు [illegible] జేయుట, తిరిగి బయలుదేరిన చోటికి వెనుకకు నెట్టఁబడుటయుఁ గాదు [illegible] అనఁగా బ్రపంచము [illegible] నూతనప్రపంచము ఉదయించుటయుఁ గాదు నూతన ప్రపంచము జగచ్చరిత్రలో [illegible] నూతనాధ్యాయ[illegible] పూర్వప్రపంచములో [illegible] యున్న శక్తులన్నియుఁ దిరిగి వికసించి, వృద్ధిపొంది, [illegible] అనఁగా మానవజాతి [illegible] గల యథార్థ[illegible] మార్గము [illegible] నారంభించి పురోగమన మొనర్చు [illegible] దొరలిపోవుచుండును

[illegible] బృహదారణ్యకము[illegible] [illegible] వుదాహరించ[illegible]

[illegible]

[illegible]

పూర్వమీమాంసతప్ప, దక్కిన దర్శనము లన్నియు మోక్ష సాధనపద్ధతులను జూపును. పాపవిపర్యయ దోషములవలన సజ్ఞానగతమైన యాత్మ స్వస్వరూపజ్ఞానమును బొందుటే మోక్ష మని వీని యభిప్రాయము. దర్శనము లన్నిటికిని లక్ష్యమొకటే, పూర్ణసముచిత్తశాంతి, సందేహనిరోధవిముక్తి, దుఃఖయాతనా రాహిత్యము, నిస్సంశయము, పునర్జన్మాదిరహితము, చెక్కుచెదరని నిత్యప్రశాంతియు నార్జించుటే. చాలదర్శనములు జీవన్ముక్తిభావము నంగీకరించినవి.

ప్రపంచము నిత్యధర్మబద్ధమైనదని హిందువుల మూలవిశ్వాసము, కాని మానవుడు తన లక్ష్యమును సాధించుకొనుటకు వలయు స్వాతంత్ర్యము నున్నది. పూర్వజన్మములను దర్శనము లంగీకరించును. మానవజీవితము మోక్షమార్గములో నొక ఘట్టము, మార్గము, మార్గము తో డ్కొనిపోవు గమ్యస్థానము దృష్టి గోచరములు కావు. ఈ యాత్రలో మరణము తుది విషయము కాని, ఆటంకముగాని కాదు, నూతనఘట్టమునం జేర్చు సాధనమే. ఆత్మవికాస మవిచ్ఛిన్నపరిణామమే, జన్మమరణములచే నది వివిధదశలతోం గూడి యుండును.

వేదాంతము మనలను సత్యమందిర ద్వారమునొద్దకుం దోడ్కొని పోవును; కాని మందిరములోనికిం జేర్పదు. మందిర ప్రవేశమున కంతర్దర్శనము లేక సాక్షాత్కార మవసరము. మనము సంసారాంధకారమున దారితప్పి పడిపోయిన శిశువులవలెనుండి, మన స్వభావము నెఱుంగక, భయభ్రాంతులతోం దడవులాడుచున్నాము. కామరాగాది దోషములనుండి మనలను విముక్తుల నొనర్చి, మన యజ్ఞానములను దొలంగించి, మన సత్య స్వరూపము నెఱుకపఱచు జ్ఞానకాంతి యవసరమై యున్నది. అట్టి ఆత్మజ్ఞానము మోక్షప్రాప్తి సాధనమని యందరంగీకరించిరి, మోక్షస్వరూపమునుగూర్చి భేదాభిప్రాయములున్నవి.[1] అజ్ఞానమే బంధహేతువు, కావున సమ్యక్ జ్ఞానమే మోక్షసాధనము. కేవలధర్మమునకుం జెందిన యంతరువున కతీతమైన స్థితికిం బోవుటే దర్శనముల కాశయమైయున్నది. పంకమం దుద్భవించియుం బైకివచ్చి

[1] బౌద్ధవిజ్ఞానవేత్తయగు ధర్మకీర్తియు సమ్యక్ విజ్ఞాన పూర్వికా సర్వపురుషార్థసిద్ధి యని యిట్టి గ్రంథము నారంభించినాడు.

వికసించు పరిశుద్ధపద్మముతో జ్ఞానికిఁ బోలిక చెప్పఁబడెను అత నీ విషయములో ధర్మాచరణ లభ్యమగు శ్రేయ మిదివఱకే సిద్ధించినది సంసారచక్రమునందు ధర్మాధర్మములు సదసద్గతులకుఁ గారణములైనను ధర్మాతీత పథము పొందినవ్యక్తి సంసారమునుండి తరించును స్వార్థ రహిత ప్రేమను నిష్కామకర్మ, చిత్తశుద్ధి, ధర్మానుష్ఠానజీవితమునకు ముఖ్యములని దర్శనములన్నియు నంగీకరించినవి కొలఁదిభేదములతో నన్నియు వర్ణాశ్రమ ధర్మములను సమర్థించినవి

నేను మొదట నుపోద్ఘాతము ౧ లోఁ జెప్పినరీతిని భారతీయ తత్త్వశాస్త్రరచన మనేక క్లిష్టసమస్యలతోఁగూడి యున్నది ముఖ్యరచ యితల కాలములు గ్రంథములు నిస్సందేహములు గావు, సుప్రసిద్ధుల చారిత్రక యాథార్థ్యములు గొన్నితావుల శంకింపఁబడినవి అవసరము లైన పెక్కురచనలు అలభ్యములు మనకు లభించి ముద్రితములై యున్నవైనను సక్రమ పద్ధతిలో లేవు భారతీయవిజ్ఞానవిదు లెవ్వరును భారతీయ తత్త్వశాస్త్ర రచనకుఁ బూనుకొనియుండలేదు మాధవుఁడు తన దర్శనసంగ్రహమునందుఁ బదునాఱు భిన్నదర్శనముల వివరించి నాఁడు మేము మొదటిభాగములో లోకాయత బౌద్ధజైనభావములను ప్రదర్శించియున్నాము దీనియందు న్యాయవైశేషిక, సాంఖ్యయోగ, పూర్వోత్తర మీమాంసలనుగూర్చి తెలుపఁదలఁచినాము జైనము, రామానుజమతము, పూర్ణప్రజ్ఞమతము, వేదాంతసూత్రములపై నాధార పడి భిన్నతత్త్వములను గల్పించినవి పాణినిరచనమునం దంతగాఁ దత్త్వవిశేష ప్రసక్తిలేదు మీమాంసకుల భావమైన శబ్దశాశ్వతత్వము నంగీకరించి, స్ఫోటవాదమును గల్పించినది, అనఁగాఁ బ్రతిశబ్దము నందు నదృష్టమైన యొక బీజాత్మకశక్తి యున్నదనియు నదియే భావ మునకు వాహనమనియు నీ సిద్ధాంతము చెప్పును ఈ షడ్దర్శనములలో వైశేషికమున కధికగౌరవము లేదు, న్యాయదర్శనము తర్కశాస్త్రానిను బంధముచే ముఖ్యముగా వంగదేశమునందు విశేషవ్యాప్తి నొందినది యోగదర్శన మాచరణములో నే కొలఁదిమందిచేతనో యభ్యసింపఁబడు చున్నది పూర్వమీమాంస హిందూధర్మ శాస్త్రముతో సన్నిహితసంబంధ

---

౧ భారతీయ తత్త్వశాస్త్రము ప్రథమభాగము

మును గలిగియున్నది సాంఖ్య మనుష్ఠానయోగ్య దర్శనమే కాదు ఇంక వేదాంతదర్శనమే భిన్నరూపములలో దేశమంతయు నలముకొనినది ఈ షడ్దర్శన పరిశీలనమునందు మనము సుప్రసిద్ధములైన సూత్రములను వాని ముఖ్యభాష్యములను గణింపవలసియున్నది ఇటీవలి విజ్ఞానవేత్తలే కొలఁదిమందియో తప్ప, మన కొసఁగిన తత్త్వనిర్ణయములు విశేషాదరపాత్రములుగావు, వారి పాండిత్య మపారము, కాని, వారు చరిత్రలో క్షీణదశకుఁ జెందినవా రగుటచే సృజననిర్మాణములకు బదులు, విమర్శనము, పునర్నిర్మాణము వారికర్తవ్య లక్షణములైనవి వ్యక్తిగతవిశ్వాసములను సమర్థించుట, సువిదితములైన విషయముల కతినిగూఢములగు నర్థాంతరకల్పనములు, తమకు నచ్చిన ఆస్తికభావము నెడ నతిపక్షపాతదృష్టి తత్త్వాన్వేషణమునందు నిర్వీర్యత మున్నగు వారు ప్రదర్శించిన లక్షణములు మనకు విశేషాదర యోగ్యములు గావు.

మన కనవద్యమైన యాచారము ననుసరించి, ప్రపంచ విషయ విభాగముల నిచ్చు న్యాయవైశేషికములతో నారంభించి, సాహసాంచిత విజ్ఞానాలోకనములచే మన లోకానుభవమున కర్థమును నిర్ణయింపఁ బూనిన సాంఖ్యయోగముల తత్త్వములను బరిశీలించి, శ్రుతిసిద్ధములైన తత్త్వములకును, తత్త్వశాస్త్రనిర్ణయములకును సామరస్య మున్నదని ఋజువుచేయ యత్నించిన మీమాంసాదర్శన పరిశీలనముతో ముగింతము ఈ పద్ధతిరచన, చరిత్రానుగుణము కాకున్నను, విశుద్ధతర్కహేతు ప్రసిద్ధమై యుండఁగలదని మే మాశించెదము

— —— ——

ద్వితీయాధ్యాయము

న్యాయసిద్ధాంతము

౧ న్యాయవైశేషికములు

ఇతర దర్శనము లన్నియు జగత్తు నేకముగాఁ దీసికొని తత్త్వ నిర్ణయములు చేసియుండఁగా, న్యాయవైశేషికములు, లౌకిక భౌతిక విజ్ఞానము లన్యోన్యసంజాత భావము లని నిరసింపక వీనిమూలమును జగద్విభాగ పరిశీలనము సలిపి, తత్త్వములను గల్పించియున్నవి విషయపరిశీలనమున కిదివర కుపయోగించిన పద్ధతులకు భిన్నముగా శాస్త్రీయవిధానము నీ దర్శనము లుపయోగించిన వని తదనుచరులు ప్రకటించుచున్నారు తార్కిక విమర్శాన్వేషణ పద్ధతుల ననుసరించి, బౌద్ధ విజ్ఞానవేత్తలు ప్రకటించిన నిర్ణయము అసమంజసము అనియు, జీవితముయొక్క అవిచ్ఛిన్నరూపము క్షణికదశాపరంపరగా విడఁగొట్టుట హేతు విరుద్ధ మనియు నీ దర్శనములు వాదించును బాహ్య ప్రపంచము కేవల మనఃకల్పితమగు నూహామాత్రమే యను బౌద్ధుల క్షణిక వాదము నుండి వెలువడు సంశయాత్మక తత్త్వముల నెదుర్కొని నిరసించుటకే ముఖ్యముగా నివి ప్రయత్నించును సంప్రదాయ సిద్ధముగాఁ జెప్పఁబడిన వస్తువు లున్నవనియు, నంతరంగమున నాత్మ, బాహ్యమునఁ బ్రకృతి గలవని యీ దర్శనములు తర్కయుక్తముగా ఋజువుచేయ యత్నించును ప్రత్యక్షమైన యింద్రియప్రమాణము, హేతునిర్ణయములపై నాధారపడి, మత విద్వేషులైన వైజ్ఞానికు లాస్తికతపై దాడి వెడలినపుడు బయలుదేరిన సంశయ మహాప్రవాహముల నెదుర్కొనుటకుఁ గేవల శబ్దప్రమాణ విశ్వాసము చాలదు సమ్యక్ జ్ఞానాధారములను దెలియు విధానములను సమగ్రపరిశీలనము చేసినప్పుడుకాని జీవితమత లక్ష్యములు చేకూరవు శ్రుతిజ్ఞానమును, నింద్రియ జ్ఞానము నాన్వీక్షికీ శాస్త్రవిధుల ననుసరించి, విచక్షణాన్వితమైన పరిశీలనమునకు గురిచేయ

వలెను ౧ హేతుసిద్ధమైన దేదియైనను సత్యమని యంగీకరించుటకు నైయాయికుఁడెల్లప్పుడును సంసిద్ధుఁడే ౨ ఆత్మస్వరూపమును మోక్షావస్థనుగూర్చి మాత్రమే న్యాయదర్శనము వివరించినచో నీవిషయములనే యుపనిషత్తులును వివరించినవి కావున నపు డీరెంటికిని భేదమే లేకయుండెడి దని వాత్స్యాయనుఁడు నుద్యోతకరుఁడును బలికియున్నారు తత్త్వసమస్యలను హేతుచర్చచే నిర్ణయించుటలోనే న్యాయతత్త్వ వైశిష్ట్య మిమిడియున్నది తర్కప్రమాణ సూత్రములచే జ్ఞానవిషయముల విమర్శించి పరీక్షించుటే న్యాయశాస్త్ర ప్రయోజనమని వాచస్పతి నిర్వచనము చేసినాఁడు ౩

న్యాయవైశేషికములు, సంప్రదాయ తత్త్వశాస్త్ర భావములగు దేశకాలనిమిత్త ద్రవ్యములు, చిత్తము, ఆత్మ జ్ఞానము మున్నగు వానిని గ్రహించి, అనుభవములో వాని యర్థములను వివరించి, లభించిన ఫలితములకు జగత్సిద్ధాంతరూపము లిచ్చినవి తార్కికభౌతికరంగము లీ సంప్రదాయములందు ప్రధానలక్షణము లగును న్యాయవైశేషికములు క్రమముగా నాంతరంగిక బాహ్య ప్రపంచములను విషయములుగాఁ దీసికొనినవి జ్ఞానసాధనసామగ్రిని విపులముగా వర్ణించి సర్వము సంశయాత్మక మను సంశయవాదమును న్యాయశాస్త్రము కఠినముగా నిరసించును ప్రత్యక్షానుభవమును బరిశీలించుటే వైశేషిక శాస్త్ర ప్రధానోద్దేశము మన కింద్రియముల వలనఁగాని, అనుమానము వలనఁగాని, శ్రుతివలనఁగాని తెలిసిన వస్తువులను బరీక్షించుటకుఁ గొన్ని సామాన్య నియమముల నిది కల్పించినది ఇట్టి దృష్టిని స్వీకరించి న్యాయవైశేషిక తత్త్వములు జీవాత్మ లున్నవనియుఁ, దమ చుట్టు నున్న ప్రకృతితో సంపర్కమును గలిగి యున్నవనియు నమ్ముటలో నాశ్చర్యము లేదు

౧ ప్రత్యక్షాగమాభ్యాం ఆక్షిప్తస్య అన్వీక్షతయా వర్తత ఇతి ఆన్వీక్షికీ (న్యా భా ౧।౧।౧) మఱియు, ప్రత్యక్ష శబ్దప్రమాణములచే నిదివఱకే ఈక్షిత మైన విషయమును అను ఈక్షణ ము చేయుటచే అన్వీక్షయైనది (న్యా భా ౧।౧।౧) అరిస్టోటలు పలించురీతిని తర్కము అనుభావముల శాస్త్రము అనఁగా జ్ఞానమాత్మ పరిశీలనము చేయుపద్ధతి

౨ బుద్ధ్యా యదుత్పన్నం తత్సర్వం న్యాయమతం

౩ ప్రమాణైరర్థపరీక్షణం (న్యా వా తా టీక ౧।౧।౧)

ఈ రెండు నాకే దర్శనములోని రెండుభాగములని చాలకాలము తలంపఁబడెను. వస్తువులను జ్ఞానసాధనములఁగూర్చియు నిర్ణయించిన యొకేశాస్త్రమునుండి విడిపోయిన రెండుశాఖలే స్వతంత్ర శాస్త్రములైనవని కొందరభిప్రాయపడిరి. అర్వాచీన గ్రంథము లీ రెండు నొకే శిక్షణము యొక్క[1] ద్వివిధరూపములని భావించినవి. ఈ విషయమున నెట్టి నిశ్చయమును జెప్పుటయుఁ గష్టమైనదే. వాత్స్యాయనుని న్యాయభాష్యమునందును నీ రెండును వేరుగాఁ జూడఁబడలేదు. వైశేషికము న్యాయమున కనుబంధముగాఁ గూడఁజూడఁబడెను.[2] ఉద్యోతకరుని న్యాయవార్త్తికము వైశేషిక సిద్ధాంతముల నుపయోగించెను. ఈ రెండును జాల పూర్వమే కలిసినవనియు, న్యాయవార్త్తికము రచించినాటికి వీని సంయోగము పూర్త్తియైనదనియు జాకొబి పండితు నభిప్రాయమైయున్నది.[3] పెక్కు న్యాయసూత్రములు వైశేషిక సూత్రముల భావమును గలిగియున్నవి. ఈ రెండును సమానతంత్ర దర్శనములని చెప్పఁబడినవి. ఏలన రెంటికి జీవానేకత్వమునందును, ఈశ్వరునియందును, నణుకల్పిత జగత్తునందును, సమ విశ్వాసముండుటే కాక రెండును వానినిగూర్చి సమానవాదములనే చేయును. ఈ రెండు దర్శనములు నతిప్రాచీనకాలమందే సంయోగమందిన మాటనిజమేకాని, ఒకటి తార్కికరంగమునకు, నింకొకటి భౌతికరంగమునకు నధిక ప్రాముఖ్య మిచ్చిన భేదముమాత్రము లేకపోలేదు.[4] హేతునిశ్చితమైన వస్తుజ్ఞానముయొక్క రీతులను విధులను న్యాయశాస్త్రము,

---

౧ చూ: వరదరాజకృత తార్కికరక్ష, కేశవమిశ్రుని తర్కభాషా, శివాదిత్యుని సప్తపదార్థీ, విశ్వనాథుని భాషాపరిచ్ఛేదము, సిద్ధాంతముక్తావళి, అన్నంభట్టుని తర్కసంగ్రహము, దీపిక, జగదీశుని తర్కామృతము, లౌగాక్షి భాస్కరుని తర్కకౌముది. బౌద్ధవైజ్ఞానికులైన ఆర్యదేవుఁడు హరివర్మయు న్యాయము వైశేషికములకు వేరైన స్వతంత్రశాస్త్రమని యంగీకరింపలేదు (Wi వైశేషిక ఫిలాసఫీ పు ౫౪ ౫౬)

౨ న్యా భా ౧-౧-౪ వాత్స్యాయనుఁ డుదాహరించిన వేదాంత సూత్రములు ౪-౧-౧౬ న్యా భా లో ౨౭ ౨ ౨౪ వే సూ ౪-౧-౧౬ న్యా భా లో ౩ ౩౩ ౩ ౧ ౬

౩ జె ఆర్ జి వాల్యూము ౨ పుట ౨౧౧౦

౪ ఉద్యోతకరుఁ డిట్లుచెప్పెను ఇతరశాస్త్రములు ప్రమాణములను నిర్ణయింపవు ప్రమాణములవలనఁదెలిసిన విషయములనే వివరించును (న్యా వా ౧౫ ౧౧)

నిర్ణయించియుండగా, వైశేషికము ప్రపంచ మణుకల్పిత మను విషయము నిశ్చయించును అణువాదమును న్యాయము వాద మవసరము లేకుండ నంగీకరించెను[1]

చిరకాలమునుండియు న్యాయతత్త్వము విశేష గౌరవాదరములను బొందియున్నది మనువు దానిని శ్రుతిలోఁ జేర్చినాఁడు యాజ్ఞవల్క్యుఁడు వేదాంగముల నాలుగింటిలో నొకటి న్యాయమని నిశ్చయించెను[2] హిందువు లభ్యసింపవలయు విషయ పంచకము కావ్య నాటకాలంకార తర్క వ్యాకరణములు తరువాత నే శాస్త్రము ప్రత్యేకముగా నభ్యసించినను సర్వశాస్త్రములకు మూలాధారమైనది తర్కశాస్త్రమని భావింపఁబడెను ప్రతి హిందూ విజ్ఞానశాఖయు న్యాయ

---

1 వైశేషికము న్యాయమునకుఁ బూర్వమైనదని గార్బె యభిప్రాయము (ఇ ఆర్ ఇ వాల్యూము ౧౨ పుట ౫౬౯ చూ ఫిలాసఫీ అఫ్ ఏన్షెంట్ ఇండియా పుట ౨౦ జె ఎ ఓ యస్ ౩౧) గోల్డుస్టుకర్ వైశేషిక మొక న్యాయశాఖయనినాఁడు కీత్ గార్బె భావము నంగీకరించును ఇది విశేషహేతుయుక్తముగాను న్నది ఎలయనఁగ నిదర్శనపూర్వక పరిశోధనము లన్నియు వ్యక్తిగతతత్త్వముల ననుసరించును న్యాయసూత్రముల నిర్మాణస్వరూపము శబ్దనిత్యత్వము ఆత్మస్వరూపము అను [illegible] ముఖ్యమగు సమస్యలను గూర్చి చూపిన విశేష శ్రద్ధ కీత్ పండితుని భావమును సమర్థించుచున్నది (న్యాయసూ [illegible]) లో ఈశ్వరునిగూర్చి చెప్పినదీ విషయములో వైశేషికము చెప్పినదానికంటె అధికమైనది దేహవ్యాపారములనుండి ఆత్మాస్తిత మును సాధించువాదము సర్వమనోభావముల కాధారమైన దాత్మయని చెప్పు న్యాయవాదముకంటె స [illegible]మైనది న్యాయమును స్మరింపక వైశేషికసిద్ధాంతమును విమర్శించు బాదరాయణసూత్రముల వలన (౨ ౨ [illegible]) వైశేషికము పూర్వతరమని [illegible] సమర్థింపఁబడినది కాలనిర్ణయవిషయములో ననుమానాధారముల విస్తారముగాఁ జెప్పి దోషప్రకటనమును క్లిష్టముగా [illegible]చించిన వేదాంతసూత్రము లంతగా [illegible] నాయు వేదాంతసూత్రములకు సామ్యములు పెక్కుగలవు పోల్చు న్యాయసూ [illegible] వేదాంతసూ [illegible] కొన్ని వేదాంతసూత్రములు న్యాయసూత్రములకు వివరణములయినచో ఆ వేదాంతసూత్రములు న్యాయసూత్రముల [illegible] రచింపఁబడినవని తెలియును అన్ని వేదాంతసూ లట్టివికావు

2 యాజ్ఞవల్క్యస్మృతి, ౧ ౩, ౮ ౨ ౨ ౨, ఆత్మోపనిషత్తు ౨౪ విష్ణుపురాణము ౩ ౬, ౯

శాస్త్రమూల నియమముల నంగీకరించి, న్యాయశాస్త్ర విమర్శనమం దును వీనినే యుపయోగించును సర్వసక్రమ తత్త్వశాస్త్ర పరిచయ మునకు న్యాయశాస్త్రము ప్రాతిపదికమైయున్నది ౧

౨-న్యాయప్రారంభదశ

ఆన్వీక్షకి యనగా జీవితపరమార్థతత్త్వసమస్యలను విచక్షణపూర్వ కముగాఁ బరిశీలించుట యని మన మిదివఱలోఁ జూచియున్నాము మఱియుఁ దత్త్వసమస్యల నన్నిటిని శాస్త్రీయ పద్ధతులలోఁ బరిష్క రింపఁజేసిన యత్నము లన్నిటిని సాంఖ్యయోగ లోకాయత మతదర్శనము లిందుఁ జేరు విశాలార్థముతో నీ శబ్ద మువయోగింపఁబడినది ఈ వివిధ విజ్ఞానదర్శనము లుపయోగించిన తర్కవిమర్శన విధానములను శ్రద్ధతోఁ బరికించు యత్నములు జరిగెను ప్రతిశాస్త్ర మొక న్యాయ శాస్త్రమే, ఏలన న్యాయ మనఁగా నొక విషయములోఁ బ్రవేశించుట లేక ప్రవేశించి పరిశీలించుట యని యర్థము అందుచే విషయములను సహేతుక పరిశీలనముచేయు సర్వశాస్త్ర సామాన్యరీతుల నిది పరీక్షించును గాన న్యాయశాస్త్రము శాస్త్రములకెల్ల శాస్త్రమని చెప్పనొప్పును కేవలసూత్ర కారులేకాక తర్కకోవిదులుకూడ నగుటచే మీమాంసకులు శుద్ధన్యాయ విద్యావ్యాసంగములకుఁ బ్రోత్సాహ మిచ్చిరి వైదికయజ్ఞ మతావసర ముల నిమిత్తమై తర్కశాస్త్ర ముద్భవించి యుండ నగును ఏలన యజ్ఞవిధానములను, వాని సూత్రములను, ఫలితములను సరిగా నిర్ణ యించుటకు వేదమంత్రార్థ వివరణమును సక్రమరీతిని జేయవలసివచ్చి నది అందుచే మీమాంసా శాస్త్రములను గనుఁగొని స్థాపించిన తత్త్వ వేత్తలు తర్కశాస్త్రవికాసము నాదరించి పోషించిరి౨ ఇతరులకంటె గౌతముఁడు ప్రవచించిన తర్కసూత్రములు విశేష ప్రజ్ఞాన్వితము లగు టచే గౌతమ న్యాయశాస్త్రమే ఆన్వీక్షకి యని తలపఁబడెను ఈవిధ

---

౧ కౌటిల్యుఁడు (౧అ,౨) న్యా,భా,౧,౧౧,లో నుదాహృతము

౨ మాధవుని న్యాయమాలావిస్తరము పార్థసారథిమిశ్రుని న్యాయరత్నాకరము, ఆపదేవుని న్యాయప్రకాశము మున్నగు మీమాంసాగ్రంథ నామముల వలన న్యాయము మీమాంసకుఁ బర్యాయపదమని తెలియుచున్నది చూడు ఆపస్తంబ ధర్మసూత్రములు ౨అ,౪,౮ ౨౩ ౨అ,౬,౧౪ ౧౩

ము. సామాన్య తత్త్వశాస్త్రవిధానము లన్నిటికి నుపయోగింపఁబడిన ఆన్వీక్షకి శబ్దము సంకుచితమై కేవల తర్కశాస్త్రమును జెప్పుటకే క్రమముగా నుపయోగింపఁబడినది.

న్యాయశాస్త్ర నిర్మాణమునకుఁ బూర్వఘట్టములలోఁ దర్కవాదములకు ముఖ్యస్థాన మీయవలసి యున్నది. న్యాయము తర్కవిద్య యనియు వాదవిద్య యనియుఁ గూడఁ బిలువఁబడెను. వాదము విద్యావివేచనమునకుఁ బ్రాణమువంటిది. క్లిష్టార్థములతోఁ గూడిన సత్య నిర్ణయములో వాదమును మన ముపయోగింపక తీరదు. ఏలన ననేక ముద్ధు లాలోచించి సహకరించినఁగాని సత్యము నిశ్చయముకాదు. తత్త్వచర్చలు కొనసాగిన విద్వత్పరిషత్తులను గూర్చి ఉపనిషత్తు లుదాహరించియున్నవి. సంవాదపద్ధతి నుపయోగించిన సోఫిస్టు ఉద్యమము నుండి గ్రీకుల తర్కశాస్త్ర ముదయించినది. వాదకళాభ్యాసము వలన సోఫిస్టులు హేతుక్రమ నియమములను గనుఁగొనుటయేకాక, చిత్రయుక్తి ప్రయుక్తి పద్ధతులనుగూడఁ గల్పించిరి. ఇతరులతో

[illegible] గౌతమధర్మసూత్రము [illegible] రామాయణ అయోధ్యా [illegible] శాంతిపర్వము [illegible]

[illegible] న్యాయసూత్రములందు విచారింపఁబడిన విషయముల నిట్లు చెప్పవచ్చు: (౧) [illegible] జ్ఞానసాధనము (౨) ప్రమేయములేక జ్ఞానవిషయములు (౩) సంశయము (౪) ప్రయోజనము (౫) దృష్టాంతము (౬) సిద్ధాంతము (౭) అవయవములు (౮) తర్కము (౯) నిర్ణయము (౧౦) వాదము (౧౧) జల్పము (౧౨) వితండము (౧౩) హేత్వాభాసము (౧౪) ఛలము (౧౫) జాతి (౧౬) నిగ్రహస్థానము. మొదటి తొమ్మిదియును కేవల తార్కిక [illegible] విషయదోషములను తొలఁగించుట కుపయోగించును.

[illegible] వాదము [illegible] సత్యస్థాపనలో దీని విలువను ప్లేటో గ్రంథములు [illegible] అరిస్టాటిల్ చెప్పినాఁడు. కొంద [illegible] యొక్క [illegible] కాని [illegible] యున్నవి [illegible] (సోఫిస్టు) మిల్లుయొక్క [illegible] మిల్సుయొక్క ఎస్సేన్ [illegible] తంత్రములను పెట్టుకొన్నవి.

[illegible] మరియు [illegible] శాంతిపర్వము [illegible] యాజ్ఞవల్క్యుఁడు [illegible] పరిషద్విచారములు చెప్పఁబడెను.

సంవాదరూపక చర్చలవలన సోక్రటీసు సత్యావిష్కృతిని బడయుటకు యత్నించెనని ప్లేటో సంవాదగ్రంథముల వలనఁ దెలియుచున్నది. వివాదములందు వాది ప్రతివాదుల కిరువురకు నుపయోగించు రెండు తర్కగ్రంథములను టాపిక్సును సొఫిస్టికల్ రెఫ్యుటేషన్సును అరిస్టోటల్ రచించెను. కాని యాతఁడలంకారమునుండి తర్కమును, వివాదపద్ధతుల నుండి హేతునియమములను వేఱుపఱచెను. రాజాస్థానములందును, విద్యాలయములందును నవి తీవ్రముగాఁ జెలరేగిన వాగ్వాదయుద్ధముల ఫలితముగా గౌతమన్యాయశాస్త్ర ముదయించిన దనుటకు సందేహము లేదు. శాస్త్రచర్చలకుఁ గొన్ని నియమముల ననుసరించు టవసర మయ్యెను. కావునఁ దర్కసిద్ధాంత మేర్పడినది. అరిస్టోటల్ వలెనే గౌతముఁడును, హేతువాద నియమములకు రూప మిచ్చి, యుక్తనియమముల నయుక్తములనుండి వేఱుపఱచి, వివిధవాద యుక్తిప్రయుక్తి రూపములను వర్ణించెను. మొదటిసూత్రములో నీయఁబడిన పదునాఱు విషయములు సంవాదపద్ధతిలో జ్ఞానమునకుఁ దోడ్పడునట్టి వివిధ ఘట్టములని తలఁపఁబడెను.[1] అనంతర తర్కగ్రంథము లనేకములు వాదనియమములను జర్చించి[2] సంవాదసమస్యలను బరిష్కరింప యత్నించును.[3]

గౌతమ న్యాయదర్శనము తర్కవిషయములో నత్యంత తృప్తికర రచనమైనను, పాణినికిఁ బూర్వము వ్యాకరణముండినట్లును, జైమినికిఁ బూర్వము మీమాంస యున్నట్లును, గౌతమునికిఁ బూర్వము తర్కము నున్నదని జయంతుఁడు వక్కాణించుచున్నాఁడు.[4] ఛాందోగ్యప

---

౧ మఱియుఁ జూడు న్యా॥ ౧ ౧ ౧

౨ తార్కికరక్ష

౩ కౌటిల్యుఁడు తర్కయుక్తి యనుపేర ముప్పదిరెండు శాస్త్రవచనములను వాడి నాఁడు. చరకసంహిత, సిద్ధిస్థానము ౧౨ సుశ్రుతసంహిత ఉత్తరతంత్రము ౬౫ నందు నీ సంఖ్య యొసఁగఁబడినది. చరకసంహితలో ఆన్వీక్షికి భాగమునందు (విమానస్థానములో) వాదసూత్రములనుగూర్చి విస్తారముగా వివరింపఁబడెను.

౪ న్యాయసూత్ర గ్రంథకర్తకుఁ బూర్వము పెక్కు రచయితలు విషయప్రదాన మొనర్చియుండిరని డాక్టరు విద్యాభూషణుఁ డభిప్రాయపడినాఁడు. దత్తాత్రేయుఁడు, పునర్వసుఆత్రేయుఁడు, సన్న్యాసినియైన సులభా అష్టావక్రుఁడు మున్నగువారి నామము లాతఁ డుదాహరించెను. (భారతీయతర్కశాస్త్ర చరిత్ర పుటలు ౯-౧౦)

నిషత్తు వాకోవాక్యమును౧ స్మరించినది. వాకోవాక్య మనఁగాఁ దర్క శాస్త్రమని శంకరుఁ డర్థము చెప్పినాఁడు.౨ మహాభారతము తర్కశాస్త్రమును, అన్వీక్షకిని౩ గూర్చిచెప్పి, నారదునకు న్యాయవాక్యమును, వైశేషికమందలి సంయోగానుమాన నియమములు దెలియుననియుఁ బలికెను. విశ్వనాథుఁడొక పురాణవాక్యము నుదాహరించి, వేదము యొక్క ఉపాంగములలో నొకటియని సూచించినాఁడు.౪ బౌద్ధ తత్త్వపు సంపూర్ణ తర్కసిద్ధమైనదైనను, ప్రాచీనప్రమాణ గ్రంథములలోఁ దర్కమునొక శాస్త్రముగా సమన్వయించు ప్రయత్నము లెవ్వియుఁ గాడచూపవు. కాని తర్కశాస్త్రకోవిదులైన వ్యక్తుల స్మరణ మున్నది. బ్రహ్మజాల సుత్తము తర్కియని విమర్శి౫ యని నామము లుచ్చరించెను. మజ్ఝిమనికాయమందలి "అనుమానసుత్త" మను నామములోని "అనుమానము"నకు "అనుమానప్రమాణ"మని యర్థ మయి యుండవచ్చును. కథావత్థువు పతిన్న (ప్రతిజ్ఞ) ఉపనయ

---

౧ [illegible]

౨ చూ॥ సుబాలోపనిషత్తు [illegible] ఆర్వాచీనోపనిషత్తులు గొన్ని ప్రమాణశబ్దములను శాస్త్రీయముగవాడినవి. చూ॥ మైత్రి [illegible] నృసింహోత్తరతాపని [illegible] సర్వోపనిషత్సారము [illegible] కాలాగ్నిరుద్రోపనిషత్తు [illegible] ముక్తికోపనిషత్తు [illegible] తైత్తిరీయారణ్యకమునందు చతుర్విధజ్ఞాన మార్గములుగా స్మృతి ప్రత్యక్షము, ఐతిహాసము, అను[illegible] మనని చెప్పెను. మఱియుఁ జూడు రామాయణము [illegible] మనువు [illegible] అనేకన్యాయశాస్త్ర శబ్దభాగములు పూర్వగ్రంథములలోఁ గలవు. తర్కము (కఠో [illegible] మనువు [illegible] మ॥ భా [illegible]) వాదము (మనువు [illegible] రామాయణము [illegible]) యుక్తి (ఐతరేయబ్రాహ్మణము [illegible] రామాయణము [illegible]) జల్పము (మ॥ భా॥ [illegible]) వితండము (మ॥ భా॥ [illegible] పాణిని [illegible]) ఛలము (మనువు [illegible] రామాయణము [illegible]) నిర్ణయము (మ॥ భా॥ [illegible]) ప్రయోజనము (మనువు [illegible] మ॥ భా॥ [illegible]) ప్రమాణము (మనువు [illegible] రామాయణము [illegible] మ॥ భా [illegible]) ప్రమేయము (రామాయణము [illegible] మ॥ భా॥ [illegible]) (చూ॥ విద్యాభూషణుని భారతీయ తర్కశాస్త్రచరిత్ర పు [illegible])

౩ మ॥ భా॥ [illegible]

౪ న్యాయసూత్రవృత్తి ౧, ౧, ౧,

౫ మఱియుఁ జూడు ఉదానము [illegible]

నము, నిగ్గహము (నిగ్రహము) మున్నగు శబ్దములను దర్కార్థము లలోనే వాడియున్నది ౧ "యమకము"నకు పదములవ్యాప్తి, వాని మార్పులను దెలియును పతిసంహిదాగ్గము వస్తుశబ్దముల విభాగము ను జెప్పుచున్నది నెట్టిపకరణుఁడు తర్కసిద్ధాంతమును విశేషముగా నభినందించినాఁడు మిళిందప్రశ్నములలో న్యాయశాస్త్రము "నీతి" యనుపేరఁ బరఁగెను ౨ లలితవిస్తరము తర్కమును హేతువిద్యయని పిలిచినది తర్కశాస్త్ర మతిపురాతనమైనదని జైనాగమములు తలఁచినవి ఆర్యరక్షితునిచే విరచితమైన "అనుయోగద్వారము" నందు (క్రీ వె ౧౦౦) గౌతమసూత్రమునందువలెనే పూర్వవత్, శేషవత్, సామాన్యతో దృష్టా యను ననుమానవిభాగము లుపయోగింపఁబడినవి క్రీ పూ ౩-వ శతాబ్దారంభమునందు జరిగిన పాటలీపుత్ర పరిషత్తులో నిశ్చయింపఁ బడిన జైనవేదాంగములలో నొకటైన భగవతీసూత్రమం దుదాహృత మైన యొక పూర్వగ్రంథమునకుఁ బునర్ముద్రణమువంటిదే ఆర్యరక్షితుని గ్రంథమనితోఁచును అనుమానము త్రివిధమను సిద్ధాంతము క్రీ పూ ౩-వ శతాబ్దమునకంటెఁ బూర్వమైనదై యుండవలెను

బుద్ధునికిపూర్వమే న్యాయశాస్త్రారంభదశయై యుండవలెను కాని శాస్త్రీయకల్పనము ప్రాచీనబౌద్ధకాలమునందును ముఖ్యసిద్ధాంతముల స్థాపనము క్రీ పూ మూఁడవశతాబ్దముకంటెను ప్రాచీనమునునై యుండవలెను సూత్రరచనమునకుఁ బూర్వము న్యాయశాస్త్రము చరిత్రపూర్వకముగా మనకుఁ దెలిసినది స్వల్పము

౩ సారస్వతము చరిత్ర

న్యాయసారస్వత చరిత్ర యిరువది శతాబ్దములకుఁబైగా వ్యాపించియున్నది భాగపంచకము, ప్రతిభాగమునకు రెండంత ర్భాగములుగల గౌతమ న్యాయసూత్రము మొదటి తర్క గ్రంథము ఉపపాదన, నిర్వచన పరీక్షాపద్ధతుల నీ గ్రంథ మనుసరించునని వాత్స్యా యనుఁడు చెప్పినాఁడు ఇతరభాగ చతుష్టయమునందు వివరింపవలసిన

---

౧ మజీయుఁజూం [illegible] పుటలు [illegible]

౨ యస్ బి ఇ పుటలు [illegible]

పదునారు విషయములను మొదటి భాగము సూచించును రెండవ భాగము సంశయస్వరూపమును ప్రమాణపద్ధతులు, వాని ఋజుత్వమునుగూర్చి వివరించును దేహాత్మేంద్రియములు, వాని విషయములు, జ్ఞానము, మనస్సు స్వరూపమును గూర్చి చర్చించునది మూఁడవ భాగము నాలుగవది, సంకల్పము, దుఃఖము, బాధ, మోక్షములను గూర్చి చెప్పును కాకతాళన్యాయముగా నిది విపర్యయ సిద్ధాంతమును పూర్ణాంశసంబంధమును గూడఁ జర్చించును తుదిభాగము జాతి (నిరాధారాక్షేపణము) నిగ్రహస్థానము (దూషణావకాశములు)లగూర్చి వివరించును మతతత్త్వ సిద్ధాంతములతోఁ గూడిన తర్కప్రకరణమందు బ్రాహ్మణముల విజ్ఞానఫలితములను, మేళవించి, గౌతమసూత్రము తత్ఫలితముగా ఆస్తికమతమును దార్కికముగా సమర్థించినది గౌతమ న్యాయములోఁ బూర్వసూత్రములు, పతంజలి వ్యాకరణ మహాభాష్యమున వివరించిన నవాహ్నికములు గలవు ఆహ్నిక యుగమునకుఁ జెందిన క్రీ పూ మూఁడవ శతాబ్దమునాటివి, కాని కొన్ని న్యాయసూత్రములు మాత్రము క్రీస్తున కనంతర శతాబ్దములకుఁ జెందినవని చెప్పక తప్పదు౧

---

౧ న్యాయసూత్ర న్యాయభాష్యము లించుమించుగా సమకాలికములో లేక కొంతరము భేదముగలవో యం డాకోబి గ్శ్యసంచినాఁడు శూన్యవాదము పెంపొందిన క్రీ వె రెండవ శతాబ్దమునకును, విజ్ఞానవాదము స్థాపింపఁబడిన క్రీ వె ౫వ శతాబ్దమునకు మధ్య కాలమునకివి చెందునని యాతఁడు భావించెను (చూడు జె ఎ ఒ యస్, ౩౧, ౧౯౧౧ పుట ౨ ౧౩) ఇంచుమించుగా క్రీ వె మూఁడవశతాబ్దమునకుఁ జెందిన నాగార్జునుని శూన్యవాదముల విమర్శనమే న్యాయసూత్రములందున్నది క్రీ వె నాల్గవ శతాబ్ది మధ్యభాగమునకుఁ జెందిన అసంగ వసుబంధుల విజ్ఞానవాద ఖండనము కాదని జాకోబి యభిప్రాయము, కాని యాతని భావమును సమర్థించుట కష్టము వాత్స్యాయనుఁడును, వాచస్పతియుఁగూడ (న్యా సూ ౪-౨-౬) విజ్ఞానవాద ఖండనమేయని వచించి యున్నారు శూన్యవాద నిరసనము న్యాయసూత్రములలో లేదని మనము చెప్పరాదు (పోల్చు న్యా సూ ౪ ౧ ౪౦ ౪,౧౨, మాధ్యమిక కారిక ౧౫ ౬,౨,౧౦ మఱియుఁ బోల్చు న్యా సూ ౪ ౧ ౩౯-౩౭ చంద్రకీర్తి వృత్తి పు ౬౪-౮౧) కాని శూన్యవాదము నాగార్జునునికిఁ బూర్వ్యమై యున్నది నాగార్జునుఁడు న్యాయశాస్త్ర పరిచయము గలవాడై యున్నది ఆతఁడు సిద్ధాంతమును విమర్శించినాఁడు (పోల్చు న్యా సూ ౪ ౨ ౧౨ ౨ ౩౧ ౩-౨ మాధ్యమిక కారిక ౨౪ మఱియు న్యా సూ ౩-౧ ౧౪,౧,౬-౪) న్యా సూ నాగార్జునునికిఁ బూర్వమును, మాధ్య

గౌతమ న్యాయసూత్రములకు వాత్స్యాయనుని న్యాయభాష్యము సుప్రసిద్ధ ప్రమాణభాష్యమై యున్నది వాత్స్యాయనుఁడు గౌతముని యనంతరము వెనువెంటనే వచ్చినవాఁడుకాఁడని స్పష్టము ఏలన గౌత

మిక సంప్రదాయమున కనంతరమును నుండెనని మనము చెప్పవచ్చును (మఱియుఁ జూడు, భారతీయతత్త్వశాస్త్రము ప్రథమభాగము, పు ౬౪ యు బి వైశేషికతత్త్వము పు ౭౫) లంకావతారసూత్రము తార్కికులను నైయాయికులను స్మరించెను కొన్ని స్పష్టభావములను నిరసించి న్యా, సూ, పూర్వబౌద్ధదశకుఁ జెందినదని మనము మఱువకున్నచో, క్రీ వె ౩౦౦, లేక ౩౫౦ వఱకుఁజెప్పిన సువాలీపండితునిచే సమర్థింపఁబడిన డాకొబీ నిర్ణయించు కాలము చాల ముందుకుఁ ద్రోయఁబడెనని చెప్పవచ్చును (చూడు యు బి వైశేషికత్వము, పు ౧౬) క్రీ॥వె॥ ౧౮౦ ౩౦౦ మధ్యకాలమున నుండిన శబరుని సమకాలికుఁడైన పంచశిఖునికిఁ దెలియును గాన న్యా॥ సూ॥ క్రీ॥ వె॥ ౧ వ శతాబ్దమునకుఁ జెందునని గార్బే భావమైయున్నది గౌతముఁడు బాదరాయణ సూత్రపరిచయము గలవాఁడు (పోల్చు॥ న్యా॥ సూ॥ ౩, ౨, ౧౪ ౧౬—బ్రా॥సూ॥ ౨, ౧, ౨౪) అతనికి జైమిని పూర్వమీమాంసతోడను పరిచయమున్నది (చూడు॥ న్యా॥ సూ॥ ౨, ౧ ౫౧ ౬౭ బోడాస్ తర్కసంగ్రహమున కుపోద్ఘాతము) చూడు॥ మై॥ సు॥ ౩, ౭ ౫ మై॥ సూ॥ (౪, ౧, ౪ ౫) లో నణువాదమును బాదరాయణుఁడు ఖండించెనని బోడాస్ నమ్మినాఁడు, (మఱియుఁ దోల్చు॥ న్యా॥ సూ॥ ౩, ౧, ౮ ౩౦) ఆత్మ శ్రుతిప్రమాణమువలననె తెలియునను వేదాంతసిద్ధాంతమిందు సూచితము, అట్లే, మై॥ సూ॥ ౪, ౨ ౨ ౩ బ్రా॥ సూ॥ ౨ ౨, ౨౧ ౨౨ నను వ్యతిరేకముగా దేహము భూతపంచకము లేక భూతత్రయ సన్మిళితజాలమని చెప్పును గౌతముఁడు చాలచోటులందు సరిగా బాదరాయణుని భావముల ననుసరించును, చూడు, న్యా॥ సూ॥ ౪, ౧ ౬ ౩ ౨ ౧౪ ౧౬ బ్రహ్మసూత్రములలోఁగాని మాధ్యమికసూత్రములలోఁగాని, న్యాయసూత్రప్రసక్తిస్మరణమే లేదని కొన్నివేళలఁజెప్పఁబడెను గౌతమునిశిష్యుఁడని ప్రసిద్ధిపొందిన వ్యాసుఁడు ముఖ్యముగా న్యాయసిద్ధాంతసూత్రము నంగీకరించును గావున ఖండింప నవసరము లేదని తలఁచి యుండవచ్చును మఱియు బ్రా సూ ౨, ౧, ౧౧-౧౩, ఈశ్వరాస్తిత్వమును తర్కముచే స్థాపించు న్యాయపద్ధతి నామోదింపదని కొందరుచెప్పుదురు అణుసిద్ధాంతములు అసత్కార్యవాదము బ్రా॥సూ॥లలోఁ జర్చింపఁబడెను ౨ ౨ ౧౦ ౧౬ ౨ ౧, ౧౫-౨౦ న్యాయసూత్ర కాలనిర్ణయమున కుపకరించు వాక్యము లెవ్వియుఁ బూర్వబౌద్ధగ్రంథములందుఁ గానరావు కాత్యాయనుఁడు (క్రీ పూ॥ ౪౦౦) పతంజలి (ఇతని యుద్గ్రంథము రమారమి క్రీ॥పూ॥ ౧౫౦ ప్రాంతమున రచింపఁబడెను) న్యాయదర్శనము నెఱుగుదురు చూడు గోల్డు స్టూకరు పాణిని, మీమాంసద్వయముపై భాష్యములు రచించిన ఉపవర్షుఁడు, న్యాయసిద్ధాంత పరిచయముగలవాఁడని, యాతని వాక్యము లుదాహరించిన శబరునివలనఁ దెలి

ముని పౌరశాలలోఁ జర్చింపఁబడి వాదముల ఫలితములను సంగ్రహించి చెప్పిన వార్త్తికలక్షణములు వాత్స్యాయనుని వాక్యములయందు నున్నవి కొన్ని సూత్రములకు వాత్స్యాయనుఁడు భిన్నార్థముల నిచ్చెను దీని వలన నీతనికిఁ బూర్వము భాష్యకారులు పెక్కుమంది గలరనియు సూత్రార్థనిర్ణయములో వారి కేకీభావము కుదురలేదనియుఁ

యుచున్నది హరివర్మ (క్రీ॥వె॥ ౨౬౦) న్యాయశాస్త్రమునందలి పదునారు విషయముల నెఱుగును అశ్వఘోషుఁడు పంచావయవ తర్కవాక్యమునే యుపయోగించెను చూడు యు ఐ వైశేషికతత్త్వము పుటలు ౫౬ ౮౧ అందుచే నీరూపములలోఁ గానున్నను, న్యా సూ క్రీ॥పూ॥ ౪-వ శతాబ్దములో నున్నదని తెలియుచున్నది యమ్ యస్ హరప్రసాదశాస్త్రి యిట్లు చెప్పినాఁడు "న్యా॥ సూత్రమిప్పటిస్థితికి వచ్చుటకనేక పూర్వముద్రణములు మార్పులు బొందలేదని చెప్పఁజాలను" (జె ఎ యస్ అఫ్ బెంగాల్ ౧౯౦౫ పుట ౧౫౮) చూడు పు ౨౯౫ తన న్యాయసూచియందును, న్యాయసూత్రోద్ధారమునందును సూత్రములను సమకూర్చుటకు రెండుమారులు ప్రయత్నించి యుండుటచే న్యా॥సూ॥ నిర్దుష్టాధికారమును శంకించినట్లగుచున్నది గౌతముఁడు న్యా సూ ప్రథమ ప్రకరణమునుమాత్రమే రచించెననియు క్రీ॥పూ॥ ౬-వ శతాబ్దములో మిథిలానగరమున జీవించి ధర్మసూత్రములు రచించిన గౌతముఁ డీతఁడే యనియు నీతఁడు బుద్ధుని సమకాలికుఁడనియు డాక్టరు విద్యాభూషణు నభిప్రాయమైయున్నది (చూడు యస్ బి హెచ్చి న్యా॥ సూ॥ పుటలు ౫ ౮ భండార్కరు స్మృతి వాల్యుము పుటలు ౧౬౧-౧౬౨) గౌతముని మొదటిభావములు చరకసంహిత విమానస్థానము ౮౫ లోనివెయని యాతనిభావము న్యా సూలును, చరకసంహితయుఁ జాలవరకు సమానభావములను గలిగియున్నవి కాని "వైశేషికప్రమాణములను న్యాయసిద్ధాంతములను స్మరించిన చరకసంహితవలన న్యా సూ కాలనిర్ణయమునకు విశేషప్రయోజనములేదు ఏలనఁ జరకసంహిత పెక్కుమార్పులను బొందినదగుటయేకాక దాని కాలమును సందేహాస్పదమే" యని చెప్పఁబడెను (ఐ యల్ ఎ పుట ౧౩)

న్యా సూ లకు గౌతముఁడు కర్త్తయా యను విషయమును శంకింపఁబడినది వాత్స్యాయనుఁడు, ఉద్ద్యోతకరుఁడు, మాధవుఁడునుగూడ న్యా సూ కర్త్త అక్షపాదుఁడనిరి దీనికి వాచస్పతి జయంతు లంగీకరించిరి పద్మపురాణము (ఉత్తరఖండము ౨౬౩) స్కాందపురాణము (కాలికాఖండము ౧౭౮) న్యా సూ

దెలియుచున్నది౧ మఱియు గౌతముఁడు సనాతనఋషి యని
వాత్స్యాయనుఁడు చెప్పి, పతంజలి మహాభాష్యమును, కౌటిల్యార్థశాస్త్ర
మును౨ వైశేషికసూత్రమును౩ నుదాహరించి యున్నాఁడు

కర్త గౌతముఁడేయని చెప్పనవి విశ్వనాథుఁ డీ భావమునే తెలిపెను హిందూ
సంప్రదాయము ననుసరించి గౌతముఁడే అక్షపాదుఁడనఁగా పాదములయందు
నేత్రములుగలవాఁడు గౌతముఁడు ధ్యానసమాధిగతుఁడై యొకతరి నూతఁబడి
పోయెననియు నట్టి ప్రమాదములు రాకుండ గౌతముని పాదములకు దర్శనశక్తి
నిచ్చి భగవానుఁడు కృపఁజూపెననియు నొక కథయున్నది "గౌతముఁడు, అక్ష
పాదుఁడునుగూడ న్యా సూ రచనకుఁ దోడ్పడిరని తోఁచును న్యా సూ ముఖ్య
ముగా నైదు విషయములను దెలుపును (౧) ప్రమాణము (౨) ప్రమేయము (౩)
వాదము (౪) అవయవము (౫) అన్యమతపరీక్ష (౨)(౩)ను(౧) పూర్వరూపము
నను బ్రాహ్మణ బౌద్ధ జైన మతగ్రంథములలో విపులముగా నుదాహృతములు
వీని నాధారముగాఁ జేసికొని గౌతముఁడు తన అన్వీక్షకీవిద్యఁ గల్పించి యుండ
వచ్చును దీని యదిరూపమే న్యా సూ గౌతముని అన్వీక్షకీవిద్యనుండి
విశేషసామగ్రిని దీసికొని న్యా సూ నిజముగా రచించినవాఁ డక్షపాదుఁడు"
ఇట్టి విద్యాభూషణుని భావము సంప్రదాయవిరుద్ధము (హిస్టరీ ఆఫ్ ఇండియన్
లాజిక్కు-పుటలు ౪౯-౫౦) ఈ భావము కేవల మూహాకల్పితము దీనిని
సత్య మనియు నసత్య మనియుఁగూడఁ జెప్పఁజాలము ధర్మసూత్రకర్త
యీ గౌతముఁడే యని చెప్పుటయేకాక, రామాయణ మనందలి అహల్యాగాథ
లోని గౌతముఁ డితఁడే యనియుఁగూడ జెప్పుదురు మ॥భా॥ శాంతిపర్వము
౨౬౫, ౪౫ ననుసరించి మేధాతిథి గౌతముని కింకొకపేరు భాసుఁడు తన
ప్రతిమానాటకములో న్యాయదర్శనకర్త మేధాతిథియని రచించినాడు "మాన
వీయం ధర్మశాస్త్రం, మాహేశ్వరం యోగశాస్త్రం, బార్హస్పత్యమర్థశాస్త్రం,
మేధాతిథి ర్న్యాయశాస్త్రమ్" (౫-వ అంకము) చూడు హిస్టరీ ఆఫ్ ఇండియన్
లాజిక్కు పు ౨౬౬

౧ చూడు న్యా భా ౧,౧,౫ ౧,౧,౩౦ ౧,౨,౯ లలో నితర భాష్య
కారులను మామూలుగా నుపయోగించు పదములతో వాత్స్యాయనుఁడు స్మరించి
నాఁడు ఏకే, కేచిత్, అన్యే, చూడు మ॥భా॥ ఆదిపర్వము ౬౭-౪

౨ న్యాయభా ౧,౧,౧, అర్థశాస్త్రము ౧౧ న్యా,భా,౪,౧,౧౦, మహా
భాష్యము, ౧,౧,౩

ఉపాయకౌశల్యము, విగ్రహవ్యావర్తని గ్రంథకర్తయగు నాగార్జు
నుఁడు వాత్స్యాయనునకుఁ దప్పక పూర్వుఁడు ఏలన వాత్స్యాయనుఁడు
నాగార్జున సిద్ధాంతములను ఖండించెను వాత్స్యాయనుని వివరణ
మును, బౌద్ధదృక్పథము ననుసరించి, దిఙ్నాగుఁడు విమర్శించినాఁడు
ఇట్టి సాక్ష్యములవలన క్రీ వె ౪౦౦ లకుఁ బూర్వము వాత్స్యాయనుఁ
డుండెనని మనము నిశ్చయింపనగును౧

టిబెట్టు భాషానువాదములలో జాగ్రత్తచేయఁబడిన నాగార్జునుని
గ్రంథములు ప్రమాణసముచ్చయము, దానికి గ్రంథకర్తచే స్వయ
విరచిత భాష్యము, న్యాయప్రవేశము, హేతుచక్రహమరు, ఆలంబన
పరీక్ష, ప్రమాణశాస్త్రప్రవేశమును గలవు ఇవి జపానులో జనాదరణ
పాత్రత గన్నవని చెప్పుదురు౨ దిఙ్నాగుఁడు క్రీ వె ౫-వ శతాబ్ద
మునకుఁ జెందినవాఁడు౩ తర్కసిద్ధాంతమునందుఁ బ్రశస్తపాదునిచేఁ

౩ పోల్చు వై సూ ౪ ౧, ౬-న్యా భా, ౩ ౧, ౩౩, ౩ ౧ ౬౩ వై శే సూ
౩, ౧ ౧౬-న్యా భా ౨ ౨ ౩౪

౧ వాత్స్యాయనుఁడు క్రీ॥ వె॥ నాల్గవశతాబ్దమధ్యభాగమునకుఁ జెందిన
దక్షిణభారతీయుఁడని డాక్టరు విద్యాభూషణుఁడు తలఁచెను (హిస్టరీ ఆఫ్ ఇండి
యన్ లాజిక్కు) పుటలు ౨౧౧౬-౧౧౭ ఎ ౧౯౧౫, అర్థు ఆఫ్ వాత్స్యా
యన) కీత్తు బోడస్ పండితులీ భావము నంగీకరింతురు కాని, జాకోబియు
సువాలియు నాతనికాలము ౬వ శతాబ్దారంభమో, యింకను గొంత పూర్వమో
యని తలఁచిరి వాత్స్యాయనునకు మహాయానక్షణికవాదము శూన్యవాదము
మున్నగునవి తెలియునుగాన నాతఁడు నాగార్జునార్యదేవుల కర్వాచీనుఁడని హర
ప్రసాదశాస్త్రి భావించెను (చూడు జె ఎ యస్ ఆఫ్ బెంగాల్ ౧౯౦౫ పుటలు
౧౭౮-౭౯)

౨ ఈ గ్రంథవిషయము గొన్ని విద్యాభూషణుని హిస్టరీ ఆఫ్ ఇండి
యన్ లాజిక్కు, పుటలు ౨౭౬-౨౭౯ నుండియు, ఉద్యోతకరుఁడు తన న్యాయ
వార్తికములో నుదాహరించిన దిఙ్నాగుని భావములవలనను దెలిసికొనవచ్చును

౩ తారానాథుని బౌద్ధచరిత్ర యిట్లు చెప్పును దిఙ్నాగుఁడు కాంచీవర
ములో నొక బ్రాహ్మణపుత్రుఁడు హీనయానధర్మములం దాతఁడచిరకాలము
లోఁ బండితుఁడై తరువాత వసుబంధునొద్దనుండి మహాయానమతమును గూడ

గల్పితములైన పెక్కుముఖ్యములగు మార్పులు దిఙ్నాగుని వందురు, ప్రశస్తపాదుఁడు దిఙ్నాగునికిఁ బూర్వుఁడని చెప్పినచో దిఙ్నాగుని సహజప్రతిభకుఁ గొంతలోపము సంభవించును

ఉద్ద్యోతకరుని న్యాయవార్తికము౧(క్రీ) వె ౬౦౦) దిఙ్నాగుని వాత్స్యాయన మతవిమర్శనమునకు ఖండనము ధర్మకీర్తి న్యాయబిందువు దిఙ్నాగుని మతమును విమర్శించిన ఉద్ద్యోతకరమత ఖండనము ఉద్ద్యోతకరుఁ డుదాహరించిన౨ 'వాదవిధి' యను గ్రంథము ధర్మకీర్తి విరచిత వాదన్యాయమనియుఁ, దన న్యాయబిందు౩గ్రంథమున ధర్మకీర్తి యుదాహరించిన శాస్త్ర ముద్ద్యోతకరుని వార్తిక మనియు మనము నిశ్చయించినచో నపుడీ రచయిత లిరువురును సమకాలికులని చెప్ప వచ్చును తుదకు ధర్మకీర్తి కాలము ౭-వ శతాబ్దారంభమని చెప్ప వచ్చును ౪ ౮-వ శతాబ్దమున ధర్మోత్తరుఁడు తన న్యాయ బిందు టీకలో దిఙ్నాగుని, ధర్మకీర్తిని ననుసరించెను

గ్రహించెను యువాన్చ్వాంగు సాక్ష్యము ననుసరించి వసుబంధువు బౌద్ధుఁడు కాకపూర్వమే హిందువుల షడ్దర్శనములను, బౌద్ధుల అష్టాదశశాఖలను బాగుగా నభ్యసించియుండెను వసుబంధువు క్రీ॥వె॥ ౪ వ శతాబ్దపూర్వార్ధమునకుఁ జెందునని నిర్ణయింపఁబడెను దీనికిఁగొంతపూర్వము దిఙ్నాగుఁడుండి యుండ వలెను తన మేఘదూత౩ లోఁ గాళిదాసు దిఙ్నాగుని స్మరించినవిషయము దీనికి సరిపోవును ఏలనఁ గాళిదాసుఁ డీకాలమునకుఁ జెందినవాఁడే, (చూడు, కీత్ క్లాసికల్ సాన్స్క్రిట్ లిటరేచర్ పుటలు ౩౧-౩౩ భారతీయతత్వశాస్త్రము పు,౬౨౪)

౧ న్యాయశాస్త్రసంరక్షుఁ డుద్యోతకరుఁ డని సుబంధువిరచిత వాసవదత్తలో సూచింపఁబడినది చూడు (హాల్సు ఎడిషన్ పు ౨౩౫) క్రీ॥వె॥ ౬౨౫-౬౪౪ లో స్థానేశ్వరచక్రవర్తియగు హర్షుని కాలమున బాణుని హర్షచరిత్రము రచింపఁబడెను యువాన్చ్వాంగు నా కాలముననే భారతవర్షయాత్ర చేసెను హర్షచరిత్రము వాసవదత్తను స్మరించును గాన నుద్యోతకరుఁడు౬-వ శతాబ్దమునకుఁ జెందెననుట యుక్తముగా నుండును, ఉద్యోతకరుఁడు భారద్వాజ గోత్రుఁడు పాశుపతశాఖీయుఁడు

౨ న్యా,వా, ౧,౩౩

౩, న్యాయబిందువు, ౩, పేటర్సన్సు ఎడిషన్ పుటలు ౧౧౦-౧౧౧

౪ ఇత్సింగు వీనిని స్మరించెను, చూడు తకాకుసు, ఇత్సింగు, పు, ౫౮

౯-వ శతాబ్దప్రథమార్ధమునందు, వాచస్పతి న్యాయవార్తిక తాత్పర్యటీక రచించి, న్యాయదర్శనముయొక్క సంప్రదాయార్థమును దిరిగి స్థాపించెను ఆతఁ డింకను న్యాయశాస్త్రమునుగూర్చి రెండు చిన్న గ్రంథములను రచించెను న్యాయసూచీనిబంధము, న్యాయసూత్రోద్ధారము [1] ఈతఁడు సర్వతోముఖప్రజ్ఞాన్వితుఁడు, ప్రమాణాధికారముగల యితర తత్త్వములనుగూర్చి గ్రంథములను రచించినాఁడు, అద్వైతవేదాంతమును గూర్చి భామతి, సాంఖ్యమతమును గూర్చి సాంఖ్యతత్త్వకౌముది, అందుచే నితనికి సర్వతంత్ర స్వతంత్రుఁ డనియు, షడ్దర్శన వల్లభుఁడనియు బిరుదములు గలవు వాచస్పతి గ్రంథమునకు 'తాత్పర్యపరిశుద్ధి' యను నుదయనుని గ్రంథ మమూల్యమైన భాష్యమైయున్నది ఆతని ఆత్మతత్త్వవివేకము ఆత్మ నిత్యమను సిద్ధాంతమును బోధించునదియై, అర్యకీర్తి మున్నగు బౌద్ధవాదుల విమర్శనమునై యున్నది ఆతని కుసుమాంజలి న్యాయప్రతిపాదితమైన ఆస్తికతత్త్వమును సశాస్త్రీయముగఁ బ్రకటించిన మొట్టమొదటి గ్రంథము [2] కిరణావలి, న్యాయపరిశిష్టము లాతని యితర రచనములు జయంతుని న్యాయమంజరి న్యాయసూత్రమునకు స్వతంత్రమైన భాష్యము వాచస్పతి నుదాహరించిన జయంతుని రత్నప్రభ, దేవసూరియు నుదాహరించిరి, ఇతఁడు పదవశతాబ్దము

---

౧ న్యాయసూత్రోద్ధార కర్త యితఁడు కాఁడనియు ౧౫-వ శతాబ్దమునకుఁ జెందిన యింకొకఁ డనియుఁ గొందఱు సూచించిరి వాచస్పతి తన న్యాయసూచి గ్రంథమును ౮౯౮ లో రచించినట్లు చెప్పాఁడు ఇది విక్రమశక వర్షమై యుండును అనఁగా క్రీ॥ శ॥ ౮౪౧ (క్రీ॥ శ॥ ౧౦౦౦) బౌద్ధాచార్యుఁడగు రత్నకీర్తి కితఁడు పూర్వుఁ డనుటలో సందేహము లేదు

౨ తా నాస్తికమతమునకుఁ జేసినసేవకు భగవంతుఁడు తనయెడఁ గృపఁ జూపలేదని చెంది, దేవునిట్లు సంబోధించెనని చెప్పుదురు 'బౌద్ధులు సర్వాధికారులై వెలిగినపుడు నీయస్తిత్వ మెవనిపై నాధారపడియుండెనో యట్టి నన్ను, నేఁడు నీ వైశ్వర్యప్రమత్తుఁడవై నిరసించినావు'

"ఐశ్వర్యమదమత్తోఽసి మా మవజ్ఞాయ వర్తసె,
పరాక్రాంతేషు బౌద్ధేషు మదధీనా తవ స్థితిః

వాఁడు ౧ భాసర్వజ్ఞుని న్యాయసారము, న్యాయతత్త్వ వివరణము ప్రత్యక్షానుమానశబ్దప్రమాణముల నాతఁడంగీకరించి ఉపమానమొక స్వతంత్ర ప్రమాణము గాదని త్రోసిపుచ్చినాఁడు, అతఁడు కాశ్మీరశాఖకుఁ జెందిన శైవుఁడు, ౧౦-వ శతాబ్దమువాఁడు, వర్ధమానుని న్యాయనిబంధ ప్రకాశము (క్రీ వె ౧౨౨౫) అభినవశాఖాస్థాపకుఁడును దంత్రడియు నైన గంగేశుని భావములను గూర్చినను, ఉదయనుని న్యాయ తాత్పర్య పరిశుద్ధికి భాష్యమైయున్నది రుచిదత్త విరచిత 'మకరందము'(క్రీ వె ౧౨౭౫) వర్ధమానుని భావములను విస్తరించెను

అనంతరన్యాయగ్రంథములు వైశేషికప్రమాణములను ప్రత్యక్షముగా నంగీకరించి వానిని ప్రమేయము క్రిందనో, ప్రమేయస్వరూపములైన పదిరెండులో నొకటగు నర్థము క్రిందనో వచించిరి వరదరాజవిరచిత తార్కికరక్ష (క్రీ వె ౧౨౦౦) యొక ముఖ్యగ్రంథము న్యాయశాస్త్రముయొక్క ద్వాదశ విషయములను, వైశేషికముయొక్క ఆరుప్రమాణములను ప్రమేయముక్రింది కితఁడు తీసికొనివచ్చెను కేశవమిశ్రుని 'తర్కభాష' (౧౩-వ శతాబ్దాంతము) న్యాయవైశేషిక భావములను సమ్మిళిత మొనర్చెను ౨

ముఖ్యములైన జైనతర్కగ్రంథములు భద్రబాహువు దశవైకాలికనిర్యుక్తి (క్రీ పూ ౩౫౭) సిద్ధసేనదివాకరుని న్యాయావతారము (క్రీ వె ౬౦౦) మాణిక్యనందిపరీక్షాముఖసూత్రము (క్రీ వె ౮౦౦), దేవసూరి ప్రమాణనయతత్త్వాలోకాలంకారము (క్రీ వె ౧౨-వ శతాబ్దము) ప్రభాచంద్రుని ప్రమేయకమలమార్తాండము జైనబౌద్ధ విజ్ఞానవేత్తలు హిందువులవలె మతతత్త్వములతోఁ దర్కమును గలిపివేయక వేరుగా నీ శాస్త్రమును బెంపొందించిరి హిందువుల న్యాయగ్రంథములు, అణువులు, అణులక్షణములు, ఆత్మ, పునర్జన్మ, ఈశ్వరుఁడు జగత్తు, మున్నగు విషయములతోఁబాటు జ్ఞానపరిమితి, జ్ఞానస్వరూప సిద్ధాంతములను జర్చించినవి బౌద్ధజైనతార్కికులు తత్త్వవిషయములయం దాదరములేనివారై కేవల తార్కికవిషయములకే ప్రాముఖ్యమిచ్చి నేటి పరిశుద్ధమైన తర్కశాస్త్రమునకు మార్గదర్శకులైరి

౧ చూడు, హిస్టరీ అఫ్ ఇండియన్ లాజిక్కు పుట ౧౫౭

౨ దీనిని డాక్టరు ఝా అనువదించెను ఇండియన్ థాట్ వాల్యూము ౨

గంగేశుని 'తత్త్వచింతామణి' అభినవ తర్కమునకు ముఖ్య ప్రమాణపరనగ్రంథము.[2] గంగేశుని కుమారుఁడు వర్ధమానుఁడు పితృసంప్రదాయములనే తన గ్రంథములలో ననుసరించెను 'ఆలోక' మను పేరి జయదేవుఁడు తత్త్వచింతామణికి వ్యాఖ్యవ్రాసినాఁడు (౧౩-వ శతాబ్దము) ౧౫-వ శతాబ్దాంతమునకుఁ గాని, పదునారవ శతాబ్ద ప్రారంభమునకుఁగాని చెందిన నవద్వీపకళాశాలలో నుత్తమ గ్రంథముగాఁ బరిగణింపఁబడిన తర్కచింతామణి వ్యాఖ్యను వాసుదేవసార్వభౌముఁడు రచించెను ఇతఁడు సుప్రసిద్ధులగు శిష్యులనుగాంచిన యదృష్టవంతుఁడు, సుప్రసిద్ధవైష్ణవసంస్కర్తయగు చైతన్యుఁడు, విశ్రుతకీర్తియుఁ దర్కపండితుఁడును, 'దీధితి', 'పదార్థఖండన'ల గ్రంథకర్తయునగు రఘునాథుఁడు, విఖ్యాతధర్మశాస్త్రకోవిదుఁడగు రఘునందనుఁడు, తంత్రకర్మకాండలో నధికారపండితుఁడగు కృష్ణానందుఁడు గంగేశుఁడు నాలుగు ప్రమాణములను గూర్చియే రచించి, తత్త్వవిషయప్రసక్తి యేమియుఁ బెట్టుకొనకున్నను, రఘునాథుఁడు వేదాంతవిషయములందుఁగూడ నభిమానము చూపెను జగదీశుఁడు (౧౬-వ శతాబ్దాంతము) గదాధరుఁడు (౧౭-వ శతాబ్దము) నిరువురు నీ కళాశాలకుఁజెందినవారే ఆంధ్రబ్రాహ్మణుఁడైన అన్నంభట్టు,[3] (౧౭-వ శతాబ్దము) సనాతనాధునాతన న్యాయశాస్త్రములనుండియు, వైశేషికసూత్రములనుండియు నొక సక్రమన్యాయశాస్త్రమును గల్పింప యత్నించినాఁడు కాని యితని భావములు పురాతనశాస్త్రానుకూలములై అతని గ్రంథము

---

[1] ఈగ్రంథవిషయమును విద్యాభూషణుఁడు సంగ్రహముగాఁ దన హిస్టరీ ఆఫ్ ఇండియన్ లాజిక్ పుట (౪౦౭—౪౫౩) లలో నిచ్చెను గంగేశుఁడు మిథిలానగరమునందు ౧౨-వ శతాబ్దాంతమందు జీవించెనని యాతని కుసుమాంజలి గ్రంథములతోడి పరిచయమువలనను, శివాదిత్యుని, హర్షుని వాక్యముల నాతఁ డుదాహరించుటవలనను దెలియుచున్నది తత్త్వచింతామణిలో (౨౭ వు ౨౩౩) శ్రీహర్షుని భావములు ఖండింపఁబడెను

[2] ఈ వైశేషికతత్త్వవిమర్శనము పదార్థనిరూపణ మనుపేర 'పండిట్' (౨౪—౨౫) లోఁ బ్రచురింపఁబడెను

[3] హిస్టరీ ఆఫ్ ఇండియన్ లాజిక్కు పు ౩౮౮

లైన 'తర్కసంగ్రహము' తర్కదీపిక న్యాయవైశేషికశాఖకుఁ జెందిన ప్రముఖ పరంగ్రంథములు వల్లభుని న్యాయ విశ్వనాథుని న్యాయసూత్రవృత్తి (౧౭-వ శతాబ్దము) విలువగల యితరగ్రంథములు ౧

భారతీయ తర్కవిద్యావికాసములలో భిన్నదశలు గుర్తింప వచ్చును మనకు మొదటిది ఆన్వీక్షకి దీనికి మహాభారతమున న్యాయమునకు వేరుగా నొక స్థాన మీయఁబడెను అచిర కాలములో నది న్యాయముతోఁ గలిసినది, ప్రాచీనప్రమాణ గ్రంథములలోఁ దర్క సిద్ధాంతముతోఁబాటు ప్రపంచమునుగూర్చిన తత్త్వభావములు గూడ నున్నవి వాత్స్యాయ నుఁడిట్లు చెప్పెను, "పరమశ్రేయమును బొందుట కీ దిగువ విషయములను బూర్తిగా నెఱుఁగవలెను (౧) పరిహ రింపఁదగినది (దుఃఖము, అవిద్యారూపములైన తత్కారణములు, ఫలితములు,) (౨) దుఃఖనిర్మూలన హేతువు అనఁగా జ్ఞానము, (౩) దుఃఖ నిర్మూలన సాధనము లనఁగా, తత్త్వగ్రంథములు (౪) పరమావధి లేక పరమశ్రేయము"౨ ప్రాచీన న్యాయశాస్త్రము తర్కవిషయములను జర్చించినదిగాని, తర్కము కొఱకుఁగాదు జైనబౌద్ధశాస్త్రవేత్తల రచనలు దృష్టిలో మార్పులను గలుఁగజేసినవి అభినవ న్యాయశాస్త్రము, కేవల జ్ఞాన సిద్ధాంతమును గూర్చియే చెప్పును గాని, తర్కజీవిత సంబంధ ములను మఱచినది ప్రాచీన నైయాయికుఁడు తర్కమునకుఁ దత్త్వ మునకుఁగల సంబంధము నధికముగా గ్రహించినాఁడు తర్కశాస్త్రము విజ్ఞానమునకు విజ్ఞానవిషయముతో సంబంధమును గూర్చిన ప్రమాణ రూపములను మాత్రమే కనుఁగొనెను అభినవ నైయాయికుఁడు జ్ఞాన సాధనమైన ప్రమాణమును గూర్చియు నిర్వచన సిద్ధాంతమును గూర్చియు నధికశ్రద్ధఁబూని, విజ్ఞానవిషయమైన ప్రమేయమును౩ బూర్తిగా విడిచిపెట్టును గంగేశు ననంతరము బయలుదేరిన తార్కికుల యుక్తిప్రయుక్తులు, నిశిత ప్రజ్ఞావాద చాతుర్యములు పాఠకులకు

౧ చైనా జపానులలోని హిందూధర్మ శాస్త్రచరిత్రవిషయమునకుఁ జూడు సుగీరుఁడు చైనాజపానులలోఁ బోషింపఁబడిన హిందూతర్కశాస్త్రము

౨ న్యా॥ భా॥ ౧ ౧ ౧

౩ లక్షణప్రమాణాభ్యాం వస్తుసిద్ధిః

భయముగొలిపి, శాస్త్ర పరిచితిగలవారికైనను వారిభావములు దురూహ్యములై కన్పట్టును ఈ గ్రంథమహాసాగరము నీఁదినవారు వారి విచిత్రవాదగరిమకు దిగ్భ్రాంతులై, జ్ఞానజ్యోతిని దర్శింపలేక చీఁకటిలోనే తడవులాడిరి అతిసులభ విషయముల నత్యంత సూక్ష్మవాదములతో నాచ్ఛాదించిరి భేదములను దీయుటయందు సహజాసక్తిగల తార్కికబుద్ధి, సూత్రజాలములను ప్రేమించునదై జ్ఞానరహితమైనదగును శాస్త్రవిషయ పరిశీలనముపోయి శాస్త్ర పదజాల వివరణము మిగులును భేదములను గుర్తించుటకుఁ గల్పితములైన శబ్దములు, కొన్ని సమయములలోఁ దమ లోపములను గప్పిపుచ్చుట కుపయోగించిరి ఈ గ్రంథములలోఁ గొన్నిటివిషయములోఁ దమకుఁ దెలియని విషయములఁగూర్చి గొప్ప పాండిత్యమును బ్రదర్శించినవని చెప్పవచ్చును తమ బుద్ధియను పిండిమర చాలస్వల్పముగానే పనిచేయునని నమ్మువారైనను, దానికున్నశక్తికి సరిపోవు విస్త్యమైనను నిత్యమును సమకూరుటలేదని యంగీకరింపక తప్పదు ౧ నవ్యన్యాయము బుద్ధిని పదను పట్టుట కొరపిడిరాయివలెఁ బనికివచ్చు ననుమాటలో సత్యములేదు

౪ న్యాయదర్శన పరిమితి

న్యాయమనఁగా నేది మనస్సు నిర్ణయముచేయుటకుఁ దోడ్పడునో అది న్యాయము ౨ 'న్యాయ' మను నదొక వాదమునకు నామాంతరమైనది ఇతరదర్శనములకంటె నధికముగా నీ వాదములగూర్చి నిర్వచించునదే న్యాయదర్శనమని పేర్కొనఁబడినది వాదము లుచితములు, అనుచితములు వాడుకలో న్యాయ' మనఁగా ధర్మమైనది లేక తప్పు

౧ బోల్చు బోడస్ తర్కసంగ్రహము పుట౧ కీత్ ఐ యల్ ఎ పుట ౩౪ శాస్త్రి విద్యాభూషణుఁడు న్యాయతత్త్వచరిత్రకాలమును మూఁడు భాగములుగా విభజించినాఁడు ప్రాచీనదశ క్రీ॥ పూ॥ ౬౫౦-క్రీ॥వె॥ ౧౦౦౦) మధ్యయుగ (క్రీ॥వె॥ ౧౨౦౦ వఱకును) అభినవదశ (క్రీ॥వె॥౯౦౦ నుండి,) చూడు హిస్టరీ ఆఫ్ ఇండియన్ లాజిక్ పుట ౧౩ అభినవన్యాయలక్షణమును దెలిసికొనుటకు చూడు డాక్టరు శైలేశ్వరసేను విరచితమైన ఎ స్టడీఆఫ్ మథురానాథ తత్త్వచింతామణి రహస్యము ౧౯-౨౪

౨ నీయతే అనేవ ఇతి న్యాయః

లేనిది. అందుచే న్యాయ మనఁగా నిర్దుష్టమైన వాదశాస్త్ర మను భావ మేర్పడెను. సంకుచితార్థములో న్యాయ మనఁగాఁ దర్కవాదమని భావము౧. విశాలార్థములో వస్తువులను ప్రమాణములచేఁ బరిశీలించుటే న్యాయమని గుర్తింపఁబడెను. అందుచే నిది ప్రమాణశాస్త్ర మైనది. జ్ఞానము లక్షణచతుష్టయ శీలముగలది. (౧) ప్రమాత (౨) ప్రమేయము (౩) ప్రమితి (౪) ప్రమాణము౨. ప్రతిజ్ఞానక్రియయందును, దోషసహిత మైనను, దోషరహిత మైనను, మూఁడు లక్షణము లున్నవి, తెలిసికొనుకర్త, దేనినిఁ గూర్చి తెలిసికొనునో యా విషయము, వీని పరస్పర సంబంధము. జ్ఞానము నిర్దుష్టమో దోషయుక్తమో, నాల్గవదైన ప్రమాణముచే నిశ్చిత మగును. సామాన్యముగా నిర్దుష్టజ్ఞానమున కిది ముఖ్య హేతు వగుచున్నది౩.

వాత్స్యాయనుఁడు ప్రమాణ మనఁగా జ్ఞానసాధనము లేక, "దేని వలన నొకఁడు తా నొక విషయమును దెలిసికొనుచున్నాఁడో యదియే ప్రమాణ"మని నిర్వచించెను౪. ప్రమాణ మనఁగా 'ఉపలబ్ధిహేతువు'౫ లేక జ్ఞానకారణమని ఉద్ద్యోతకరుఁడు పలికినాఁడు. తెలియువాఁడు, తెలియునది రెండును జ్ఞానకారణములు గావున నీ నిర్వచనము విశాలమైనదని యాతఁ డంగీకరించును గాని, దీనినే యాతఁ డిట్లు సమర్థించినాఁడు. "ప్రమాతృ ప్రమేయములు తమ క్రియల ఫలితమును వేఱొకచోఁ గాంచుచున్నవి, అనఁగా, నివి యొక ప్రమాణమును క్రియా

---

౧ న్యాయ భా. ౧.౧.౧. ఒక తర్కవాక్యములోని పంచావయవములను గలిగిన నిగమనము లేక నిర్ణయమునకు పరమన్యాయ మని వాత్స్యాయనుఁడు వాడినాఁడు. దానికే దిఙ్నాగుఁడు న్యాయావయవము లని వాడెను. చూడు న్యా. వా. ౪.౧.౧౪. వాచస్పతిన్యాయసూచి యందీ ప్రకరణమును (౧.౧.౩౨, ౩౯) న్యాయప్రకరణమని పేర్కొనెను. విశ్వనాథుఁడు న్యాయ స్వరూప మనెను. చూడు న్యాయసూత్రవృత్తి (౧.౨.౫. ౧౧.౩౧. ౧.౧.౩౮. ౧,౧.౪౦) మాధవుఁడు (స.ద.సం. ౧౧) దీనినే అనుమానమని యితరుల కొఱకు వాడినాఁడు.

౨ ప్రమాకరణమ్ ప్రమాణమ్ మఱియుఁ జూడు వేదాంత పరిభాష.

౩ న్యా. వా. ౧.౧.౧. (౪) న్యా. భా. ౧.౧.౧.

౫ మఱియుఁ జూడు న్యా. వా. తా. టీక ౧.౧.౧.

ముఖమునకుఁ దెచ్చుచున్నవి. ప్రమాణము జ్ఞానము నిచ్చుట వలననే అను ఫలితమును బొందుచున్నది. అందుచేఁ బ్రమాణమే జ్ఞానమునకు నిజమగు కారణమని గ్రహింపవలసి యున్నది" ఎచ్చటెచ్చటఁ బ్రమాణ మున్నదచట జ్ఞాన మున్నది. ప్రమాణము లేనిచోట నింకేమి యున్నను, జ్ఞానము లేదు. ఈ విధముగాఁ బ్రమాణ ముపలబ్ధికిఁ బ్రధానకారణము. ఇది జ్ఞానోదయాత్పూర్వము చిట్టచివర వచ్చును.౧ సత్యము ననుసరించిన జ్ఞానము లేక ప్రమ నుదయింపఁ జేయునదే ప్రమాణమని శివాదిత్యుఁడు చెప్పుటవలన నిది తర్కనిర్వచన మైనది.౨ విషయములను గూర్చిన నిర్దుష్టమైన స్పష్టజ్ఞానమునకుఁ, గారణమే ప్రమాణమని జయంతుని భావము.౩

జ్ఞానముయొక్క నిశ్చయమైన రూపము ప్రమాణముపై నాధారపడి యున్నది. ఇతర లక్షణములైన ప్రమాతృ ప్రమేయములు ప్రత్యక్షానుమానముల రెంటికిని సామాన్యములే. ఇదేవిధముగా నన్ని రకముల జ్ఞానములకును మనస్సున కాత్మతో స్పర్శ, మూలకారణమగును. ఎలుతెఱఁగుల జ్ఞానములలో నీ స్పర్శ వివిధరూపములను గలిగి యుండును. న్యాయము జ్ఞానమునే గూర్చి చెప్పునదైనను, జ్ఞానమునకు ముఖ్యాధార లక్షణమైన ప్రమాణమునుగూర్చి చర్చించును

---

౧ న్యా. వా. ౧.౧.౧ ఇంకొక యాక్షేపణ మిప్పుడు పరిశీలింపఁబడును. ప్రమాతృప్రమేయముల వలననే ప్రమాణము జనించుచున్న దన్నచో నవి ప్రమాణమునకుఁ బూర్వము నుండియుండవలెను. కాని ప్రమాణ మున్నప్పుడే మనము ప్రమాతృప్రమేయములను గుర్తింపఁగలుగుచున్నారము. విజ్ఞానవ్యాపార మనఁగాఁ బ్రమాణముతోడి సంబంధము లేనిదే ప్రమాతృప్రమేయముల కర్థమే లేదు. ఉద్ద్యోతకరుఁడు దీనినంతయు నంగీకరించెను. కాని యిట్లుచెప్పినాఁడు. ప్రస్తుత కార్యమునకు మాత్రమే యీ మాటలు సంబంధించినవి కావు. వంట యిప్పుడు చేయుచున్నను లేకున్నను వంటకాఁడు వంటకాఁడే. అట్టి వానికిఁ గారణము శబ్దమందున్న గర్భితశక్తియే. ఈ శక్తి దానియందెల్లప్పుడు నున్నది. అదేవిధముగా ప్రమాతృప్రమేయములనుండి ప్రమాణము జనించుచున్నదను దానిలో నసందర్భ మేమియును లేదు."

౨ సప్తపదార్థి ౧౪౪ భాగము మఱియుఁజూడు స. ద. సం. ౧౧

౩ అవ్యభిచారిణీమ్ అసందిగ్ధామ్ అర్థోపలబ్ధిమ్ న్యాయమంజరి పుట ౧౨

గావున నది ప్రమాణ శాస్త్రమైనదిగ మనము విషయ స్వరూపమును బరిశీలించుటకు ముందు మనకుఁగల జ్ఞానోపకరణముల సామర్థ్యమును దెలిసి కొనవలెను, ఏలన "మనము కొలువవలయు వస్తువును గూర్చిన జ్ఞానము, కొలుచు కొలమానము యొక్క జ్ఞానముపై నాధారపడి యుండును"౨ ప్రమాణశాస్త్రము మనకు విషయములయొక్క సమ్యక్ జ్ఞానము నిచ్చుటయేకాక, జ్ఞానముయొక్క సత్యాసత్యముల నిర్ణయించుట కుపయోగించును౩ అది ప్రమాణ ప్రయోజనములు రెండును గలది యగుటచే దానికి సత్యమును తదౌచిత్యమును గావలసి యున్నవి ప్రపంచమునుగూర్చి మనకు మన మానసము లిచ్చు విషయములు సాధారణముగా సత్యములే యను నిశ్చయముతో న్యాయశాస్త్రము ప్రారంభ మగును జ్ఞాన మంతయు సర్వప్రకాశకమే యనఁగా సత్యమునే చెప్పును వస్తువులను జూచి, వాని సామ్యములను గుర్తించి, నిర్ణయములు చేయుట కవకాశముండు రీతిగా మనము కల్పింపఁబడి యున్నాము మానవు లందరు నీ జ్ఞానక్రియా వ్యాపారమునఁ బాల్గొనుచున్నారు వారి శ్రద్ధయు, సామంజస్యమును భిన్నాంతరువులలో నుండును వస్తుజ్ఞానము నార్జించవలెనను నుద్దేశముతో నెప్పుడు మానసిక ప్రవృత్తి కలిగినను, నది తర్కాన్వేషణమునకు యోగ్యమైన విషయ మగును సత్యాన్వేషణము మానవ వ్యాపారములో సహజముగానే యున్నది తర్కసిద్ధాంతము దానిని సృజించుట లేదు ఈ మానవ ప్రవృత్తి లక్షణమున కర్థము గ్రహించి, దానిస్వరూపమును గొన్ని సామాన్య సూత్రములలోఁ జెప్పుటే యీ శాస్త్రము చేయు పని భౌతిక శాస్త్ర మేదైన నీ పనినే చేయును శరీరములోఁ బ్రాణమెట్లు వర్తించుచున్నదో యా విధానములను శరీర శాస్త్రజ్ఞుఁడు పరిశోధించునట్లే, జ్ఞానోత్పత్తి విధానమునఁగల సూత్రములను దార్కికుఁడు ప్రకటించును శరీర వ్యాపార ప్రవర్తనమునకు శరీర శాస్త్రజ్ఞుఁడు కారణము గానట్లే, తార్కికుఁడును జ్ఞానవ్యాపారమునకుఁ గారకుఁడు గాఁడు

---

౧ ప్రమాణము విష్ణు నామములలో నొకటియని విశ్వనాథుఁడు చెప్పినదాని ననుసరించి ప్రమాణపరిశీలనమున కెంత ప్రాధాన్యమును హిందూశాస్త్రకారు లిచ్చిరో తెలియనగును ౨ మానాధీనా మేయసిద్ధిః

౩ [illegible] డబ్లియు ఇ జాన్సన్‌యొక్క తర్క శాస్త్రనిర్వచనము విజ్ఞానవిషయవిభాగపరిశీలనము (లాజిక్ వాల్యుము ౧ పుట౧౨)

ప్రయోజనము, సత్యము పూర్తిగా వేరనియు వానికి భిన్న నిర్ణయ రూపములు గావలె ననియు న్యాయదర్శన మంగీకరింపదు ప్రయోజనములు సత్యాంశములతో సంయుక్తములై యున్నవి, అందుచే వానిని విడిగా గ్రహింపఁ జాలము మనము నిర్విషయములైన మనస్సులతో నారంభించుట లేదు అనుభవ సంప్రదాయముల వలన జగత్స్వరూపమును గూర్చిన భావములు కొన్ని యిదివఱకే మనలో నుండి యున్నవి మతగ్రంథముల ద్వారమున మనకు సాంకర్యమందిన జ్ఞానసాధన సముచ్చయము లభించి యున్నది మనకుఁగల జ్ఞానసాధన మార్గములకు న్యాయము వర్గీకరణము చేయును నాలుగు ప్రమాణముల మూలమున మనకు సమ్యక్ జ్ఞానము లభించు చున్నది (౧) ప్రత్యక్షము౧ (౨) అనుమానము౨ (౩) ఉపమానము (౪) శబ్దప్రమాణము౩ పశ్చిమఖండ తర్కశాస్త్రములు సాధారణముగాఁ బ్రత్యక్షమునుఁ గూర్చి ప్రసంగింపరు, కాని న్యాయశాస్త్రము ప్రత్యక్షము నొక ముఖ్యమైన జ్ఞాన మూలముగా స్వీకరించినది న్యాయదర్శనములో ననుమానము కేంద్రస్థానము నాక్రమించినది దీనినే హేతువిద్య యనియు నందురు అనుమానవాదము యొక్క ప్రామాణ్యము నిది పరిశీలించును౫ ఈ భావము ననుసరించి అనుమాన సిద్ధాంతమునే అనుమాన వాదమనిరి ఈ యర్థములో బ్రత్యక్షజ్ఞానము

---

౧ ఇంద్రియజ్ఞానము ప్రత్యక్ష జ్ఞానములలో నొక రకము

౨ ఒకదానినుండి యింకొకటిగాని ఒకదానివెనుక నింకొకటి కాని, తెలిసికొనుటకే అనుమాన మని వ్యుత్పత్తి

౩ న్యా సూ ౧,౧ ౩ చరకుఁడు ఆప్తోపదేశము ప్రత్యక్షము అనుమానము, యుక్తి యనువానినిఁ జెప్పెను మఱియుఁ జూడు, స్థానాంగ సూత్రము

౪ చూడు జె యస్ మిల్ సత్యము మనకు రెండు పద్ధతులలోఁ దెలియును, ప్రత్యక్షము అనుమానము (సిస్టమ్ ఆఫ్ లాజిక్ ఇంట్రడక్షన్ పుట ౪)

౫ హేతువిద్య యను పదము మొదటగా (యస్ బి ఇ వాల్యూము ౩౫ పుట౯౭) లలితవిస్తరము ( )ను నుపయోగింపఁబడినది హేతుశబ్దమునకుఁ గారణ మని యే యర్థమైనను, జైనపండితులు దీనిని పలుతార్థములలో వాడిరి మఱియుఁ జూడు మనువు ౨౮ ౧౧ మ భా ఆదిపర్వము ౧,౬౭ శాంతిపర్వము ౨౧౦ ౨౨ అశ్వమేధపర్వము, ౨౫ ౨౭ పూర్వ వైయాకరణులగు పాణిని కాత్యాయనుఁడు, పతంజలియు నీ యర్థమునే గ్రహించిరి మఱియుఁ జూడు న్యా వా ౪ ౧ ౧౪

తర్కశాస్త్రమున కతీతమైనది ఇట్టి సంకుచితార్థమును న్యాయ మంగీక రించదు శబ్ద ప్రమాణము నంగీకరించుట వలన న్యాయశాస్త్రమునకు మతమునం దాదరమును దెల్పుచున్నది ఈ చతుర్విధ జ్ఞానాధారము లను గూర్చి న్యాయము మనకు మనస్తత్త్వానుగుణమైన వివరణము నిచ్చును మనో వ్యాపారరీతుల నెఱుఁగనిదే, మనోవిషయమైన జ్ఞాన మును గూర్చి తర్కాన్వేషణము చేయుట సాధ్యముకాదు మనస్సు పురోగమని మొనర్చి యెట్లు నూత్నఫలితముల నొసఁగునో విశేష వివ రములతో న్యాయశాస్త్రము చర్చించును అట్లుచేయుచు నీ పద్ధతులలోఁ గల లోపములను గూడ నది ప్రకటించును జ్ఞానసాధన చతుష్టయములో నేదో యొక దాని వలన మనకు జ్ఞానము కలుగుచున్నదను సామాన్య సూత్రీకరణముచే జ్ఞాన సమస్య పరిష్కృతము కాదు సామాన్య సూత్ర ప్రకటన మర్థ సమస్యా పరిష్కారము కాఁజాలదు

మానవ మానసము జ్ఞానమును గ్రహించి పెంపొందించు సాధన ములను మార్గములను గూర్చి పరిశీలించుటయేకాక, మానవ సహజ మైన సత్యాన్వేషణ మార్గమునుండి మార్తుతోవలను బట్టు విజ్ఞానప్రమాణ క్రమములను దర్కనూక్తులలోను సూత్రములలోను ప్రకటించును మనలో నిది వఱకేయున్న జ్ఞానముయొక్క సత్యాసత్యములను బరిశీ లించి నిశ్చయించు మానములే తర్కప్రమాణములు దీని ననుసరించి తర్కశాస్త్ర మనఁగా జ్ఞానసామగ్రికి విలువనుగట్టు ప్రమాణశాస్త్ర మగు చున్నది మనకుఁగలిగిన జ్ఞానము సత్యమున కెంత దగ్గరగానున్నదో చూపి యీ విధముగా నీ శాస్త్రము జ్ఞాన ప్రామాణ్యమును నిశ్చయిం చును సత్యసమస్యకును దత్త్వసిద్ధాంతమునకును సన్నిహితసంబంధ మున్నది అందుచే న్యాయశాస్త్రము జ్ఞానసిద్ధాంతమును దత్త్వశాస్త్ర మునుగూడనై యున్నది[1] కావున న్యాయ మనఁగాఁ గేవల తర్కము కాదు, అది మనస్తత్త్వ, తర్క, తత్త్వమత చర్చలతోఁగూడిన పూర్ణజ్ఞాన ప్రమాణశాస్త్రము

3 నిర్వచన స్వరూపము

న్యాయసూత్రము చెప్పు ననేకవిషయములను మొదటఁ బ్రతిపా దించి, తరువాత వానికి నిర్వచనములుచేసి, యనంతరము పరిశీ

1 న్యా భా 1 1,1

లించెను[1] ఇతరవిషయములనుండి భేదము తెలియునట్లుగా నిర్వచన మొక విషయముయొక్క స్వరూపమును జెప్పును నిర్వచనోద్దేశమేమనఁగా నొక వస్తువు వేఱొక వస్తువని పొరపడుట కవకాశ మున్నది కావున, నొక వస్తు వితరవస్తువుల నుండి యెట్లు భేదలక్షణములను గలిగి యున్నదో చెప్పును[2] వస్తువుల భేదమును మనము వాని మూలరూపముల నెఱుఁగకుండఁగనే గుర్తింపవచ్చును ఒక అసాధారణ ధర్మము కూడ నట్టి భేదమును దెలియఁజేయును నిర్వచనమునకు సహజములైన మూఁడు దోషము లుండవచ్చును (౧) అతివ్యాప్తి ఒక వర్గమునకుఁ జెందిన లక్షణముల నితరములకుఁగూడఁ జెప్పుట, ఒక గోవునకు నిర్వచనము కొమ్ములుగల జంతువని చెప్పుటలో నతివ్యాప్తియున్నది (౨) అవ్యాప్తి ఒక వర్గములో నొక భాగమునకే లక్షణములను జెప్పుట, గోవు కపిలవర్ణముగల జంతువని నిర్వచించుట (౩) అసంభవము, అనఁగా నిర్వచింపఁబడిన వస్తువుయొక్క ప్రధానలక్షణములను జెప్పకుండుట, గోవొక చీలని గిట్టలుగల జంతు వనుట “ఒకవస్తు వే వర్గమునకుఁ జెందునో యా వర్గమునకు సర్వసామాన్యమైన లక్షణము నుగ్గడించుచు నందు హెచ్చుతగ్గులుండ” వనునదే నిర్వచనము[3] అట్టి నిర్వచనము లభించుటకు, ముందొక జాతిని జెప్పి ఇతరములు భిన్నములు[4] నను పదములచే నన్యజాతివస్తువులను వేరుచేయుదుము ఒకజాతి, తద్భిన్నముల నిర్ణయములచేఁ గల్గిన నిర్వచనమిది

౬ ప్రత్యక్ష ప్రమాణము

వివిధజ్ఞాన మూలములలో ముఖ్యతమమైనది ప్రత్యక్షము వాత్స్యాయనుఁడు చెప్పినాఁడు, ‘మానవుఁ డొక వస్తువుయొక్క జ్ఞానమును గోరినపుడు, దానినిగూర్చి యొక నమ్మఁదగిన వ్యక్తివలన వాగ్రూపమైన జ్ఞానము కలుగును, కాని యీ వస్తువునుగూర్చిన ప్రత్యేక లక్షణములవలనఁ గలుగు ననుమానపద్ధతిచేఁ దనకుఁ దెలిసిన విషయము

[1] ఉద్దేశ్యోలు లక్షణము, పరీక్షా న్యాభా ౧,౧,౨

[2] న్యాభా ౧,౧ ౨

[3] లక్ష్యతావచ్ఛేదక సమనియతత్వమ్

[4] ఇంద్రియ మనఁగా శబ్దేతరోద్భూతమ్ అని చెప్పఁబడెను

సత్యమగునో కాదో నిశ్చయింపఁజూచును కాని యిట్టి యనుమాన ప్రమాణ లబ్ధమగు జ్ఞానము లభించిన వెనుకనైనను, దాను దెలిసికొనిన వస్తువును స్వయముగాఁ దన చక్షువులతోఁ జూడఁ గాంక్షించును కాని యా వస్తువు నాతఁ డొకసారి కన్నులారఁ జూచినవెనుక నాతనికి సంతృప్తి లభించును, ఆ వెనుక నింకే యితరవిధమైన జ్ఞానమును గోరఁడు, ౧

అనుమాన శబ్దములవలెనే ప్రత్యక్షశబ్దమును సత్యమును గ్రహించుటకును, నట్టి సత్యగ్రహణమునకు వలయు మానసిక వ్యాపారమునకును గూడ నుపయోగింపఁబడినది మొదటఁ బ్రత్యక్ష మనఁగా నింద్రియజ్ఞానమను నర్థమున నుపయోగింపఁబడినను, దరువాతఁ బ్రత్యక్ష మనఁగా నింద్రియ మూలమునఁగాని మఱే యితర మార్గమునఁగాని లభించు జ్ఞానమునకు నర్థమువచ్చినది ౨ గంగేశుఁడు ప్రత్యక్షమనఁగా నెట్టయెదుట గోచరించునదని నిర్వచనము చెప్పెను ౩ జ్ఞాన మనఁగా దేని మూలమున జ్ఞానము తెలియదో యదికాదు ౪ అనుమానోపమాన శబ్దప్రమాణము లందు, మన కాధారములు గలవు అనుమానమునకుఁ బూర్వమున్న యాధారములు, ఉపమానమునకు సమానలక్షణములు, శబ్దమునకు సంప్రదాయము నున్నవి స్మృతియందుఁ బూర్వజ్ఞాన మున్నది ప్రత్యక్షమునందు జ్ఞానము పూర్వావస్థ కాదు, దైవసాక్షాత్కార జ్ఞానము ప్రత్యక్షము, సంపూర్ణము, తత్సంబంధియగు పూర్వజ్ఞాన మేదియును దానికిఁ గారణము కాదు

---

౧ న్యా. భా ౧,౧,౧ ఒకే విషయము ఏవిధప్రమాణములవలనఁ దెలియనగును ఆత్మాస్తిత్వము శ్రుతి అనుమానములచేఁ దెలియును అగ్న్యస్తిత్వము మన కొకఁడు చెప్పుటవలనఁగాని మనము చూచుటవలనఁగాని అనుమానమువలనఁగాని తెలియవచ్చును ఏకైకప్రమాణసాధ్యములు గొన్నియున్నవి యజ్ఞమువలన స్వర్గము లభించునని శ్రుతిప్రమాణమువలననే తెలియుచున్నది ఒకే విషయము భిన్నప్రమాణములచేఁ దెలియుచున్న దనఁగా నొకే విషయముయొక్క భిన్నరూపములు తెలియుచున్నవని ఉద్ద్యోతకరుఁడు భావించెను (న్యా వా ఉపోద్ఘాతము)

౨ న్యాయబిందుటీక, పుట ౩

౩ ప్రత్యక్షస్య సాక్షాత్కారిత్వం లక్షణమ్

౪ జ్ఞానాకరణకం జ్ఞానం ప్రత్యక్షమ్

ఇంద్రియ దర్శన మనఁగా, 'ఒక యింద్రియమున కొక విషయముతో స్పర్శవలన లభించునది, వాగతీతము, నిర్దుష్టము సుస్పష్టము" యని గౌతముఁడు నిర్వచనము చెప్పెను[1]

ఇంద్రియదర్శనములోఁగల భిన్నాంశముల నీ నిర్వచనము పేర్కొనుచున్నది (౧) ఇంద్రియములు (౨) ఇంద్రియార్థములు (౩) పై రెంటి సన్నికర్షము (౪) తత్ఫలితముగా జనించు జ్ఞానము ఇంద్రియాస్తిత్వ మనుమానముచేఁ దెలియునదే ఒక రంగుయొక్క జ్ఞానము నేత్రేంద్రియము లేనిదే లభింపదు[2] త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వా ఘ్రాణములను నైదింద్రియములు బుద్ధి లక్షణముల ననుసరించి యున్నవి[3] వీని కైదధిష్ఠానము లున్నవి గతి, ఆకృతి భేదములను బట్టి జాతిభేదము లైదని గ్రహింపఁబడెను అగ్నివలన నేత్రమును, నాకాశమునుండి శ్రోత్రమును, భూమినుండి ఘ్రాణేంద్రియమును, జలమునుండి జిహ్వేంద్రియమును, వాయువునుండి త్వగింద్రియమును గలిగి, శబ్దస్పర్శరూప రసగంధము లను గుణములను పంచభూతములు ప్రదర్శించుచున్నవి[4]

---

౧ ౧.౧.౪ పోల్చు ఆత్మతో మనస్సు నింద్రియములు, విషయములు గలిసినపుడు లభించు జ్ఞానమే యింద్రియదర్శనమని వంకటుఁడు నిర్వచించినాఁడు గౌతముని నిర్వచనము గంగేశుఁడు పెక్కు హేతువులఁ జూపి ఖండించెను అతివ్యాప్తమై యుండుటచే ననఁగా, ప్రతిజ్ఞానక్రియకు మనస్సులో విషయమునకు సంయోగమున్నది మనస్సు నొక యింద్రియమే, ఏ యింద్రియాద్యుపకరణముతో నిమిత్తము లేకుండ దేవుఁడు సర్వమును గ్రహించుచున్న దివ్యజ్ఞాన మిందుఁ జేరదు దర్శనములందే యింద్రియ స్వరూపము నిర్ణయింపఁబడెను అందుచే నది ప్రతిభాస వచనమగుచున్నది

౨ ఇంద్రియములకుఁ బ్రత్యేకలక్షణము లుండుటచే నాని యర్థములను వాని చూడఁగలుగుచున్నవి కాని యవి తమ్ముఁదము చూడఁజాలవు నేత్రమొక బాహ్యవస్తువునే చూచునుగాని తన్నుఁ జూడఁజాలదు ఒక శబ్దము విషయము దీనికి వేరైయున్నది (న్యా సూ ౩ ౧.౫౨-౫౩,౬౧)

౩ న్యా సూ ౧ ౧ ౧౪

౪ ద్రవ్యము ఒక పదార్థము జగమంతయు వ్యాపించుట లేదియు నవరోధము గాఁజాలదు కుడ్యాదులు నేత్రముయొక్క చూపునకు అడ్డు వచ్చును అందుచే నేత్రము జడపదార్థమే

త్వగింద్రియముయొక్క రూపాంతరములే మిగిలిన యింద్రియములని డెమాక్రిటస్‌వలెఁ జెప్పు భావము దోషయుక్తమైనదని నిరసింపఁబడినది ఏలన నొక యంధుఁడు పంగువు జూడఁజాలఁడుగ త్వగింద్రియముయొక్క భిన్నాంశములు, మిగిలిన యింద్రియముల లక్షణములను గలిగియున్నవని చెప్పినచో నింద్రియము లనేకము లగును కానిచో, శబ్దరూపాదు లింద్రియ గోచరములుకావని చెప్పవలసి వచ్చును.[1] ఇంద్రియ మొకటే యైనచో దర్శనాకర్ణనాఘ్రాణాదిక మొకే కాలమున జరుగవలెను మఱియు స్పర్శవలన సమీపవస్తువులే తెలియును కాని నేత్రశ్రోత్రములు దూరస్థ విషయములనుగూడ గ్రహింపఁగలవు ఇంద్రియ మొకటే యను వాదమును న్యాయము తిరస్కరించి, త్వగింద్రియముయొక్క ప్రత్యేకత నది యంగీకరించి నది వ్యక్తమనకు మనస్సంయోగ మున్నపుడే తాత్కాలిక విజ్ఞాన ప్రాప్తి యుండును కాని మనస్సు త్వగింద్రియమునను కందుబాటులో లేనపుడు, విజ్ఞానముయుజీవితమే లేదు సుషుప్తి యిట్టిదే

దర్శనమునకు మనస్సు ముఖ్యాధారము ఏదేనొక పరిశీలనమందు మన మున్నపుడు, గాలివలని శబ్దము మనకు వినబడదు, శబ్దము మన యింద్రియముతో నెన్నివేళమును బొందును, జీవాత్మ, దేహమంతటను వ్యాపించియుండును గాని, నదియు శబ్దముతో సాంగత్యమును బొందును మఱియు "ఒకటికంటెఁ బెక్కింద్రియములకు వానివిషయములతో నెన్నికర్షము కలిగినపు డన్నివిషయముల దర్శనమేక కాలమున నుండదు ఏలన మనస్సున కొకే విషయముతోడి సంపర్కమువలన నితర విషయ సంపర్కము లుండదు దీనివలన దర్శనము మనస్సంపర్కము లేనిదే లభింపదని స్పష్టమగుచున్నది '[4] జీవాత్మకును నింద్రియములకును సంధికూర్చునది మనస్సు ఏక కాలమున వివిధజ్ఞానక్రియలు లేమికి మనస్సే కారణము[5] దృశ్యములు వేగ

1 న్యా సూ 1 37–39

2 చూడు న్యా సూ 3 1 53

3 చూడు బృహ ఉ 1 5, 3 తర్కసంగ్రహదీపిక పు 6

4 న్యా వా 1 1

5 1 1 16 పి 24 3 2 63 న్యా వా 1 1 16

ముగా నొకటివెనుక నొకటి దర్శింపఁబడుటచే నేకకాలముననే దర్శింపఁ బడినట్లు భ్రాంతి జనించును మన మొక గుండుసూది నొక కాగితపు దొంతరలో గ్రుచ్చినచో నన్నిటి నొకసారియే గ్రుచ్చితి మని భ్రమింతుము కాని నిజమునకు సూది యొకటివెనుక నొకటి గ్రుచ్చుచున్నది౧ కావున మన స్సొక యింద్రియముతోఁ గలిసియున్నప్పు డింకొకదానితోఁ గలిసి యుండఁజాలదు అందుచే మన స్సణుమాత్ర పరిమాణము కలదని చెప్పఁబడినది అట్లుకాక మనస్సు సర్వవ్యాపకత్వము కలదైనచో నేకకాలమున సర్వేంద్రియములతో సంయోగము పొందకుండుటకుఁ గారణము లేదు ఒక యింద్రియ మా యింద్రియ విషయముతో సన్నికర్షము పొందినవెంటనే, మనస్సా యింద్రియమునొద్దకు విద్యుద్వేగముతోఁ బోవును మఱియు, రెండు సర్వవ్యాపక వస్తువులకు సంయోగము దురూహ్యము "స్మృతి, అనుమానము, శబ్దజ్ఞానము, సందేహము, ప్రతిభ స్వప్నము, ఊహ, సుఖాద్యనుభవము మున్నగునవి మనోఽస్తిత్వమును సూచించును"౨ జీవాత్మపొందు జ్ఞానక్రియలు స్వప్రకాశకములుగావు కోరికలు, నూహలు మన మెఱిఁగినట్లే, మనము జ్ఞానక్రియలను మనస్సుమూలముననే, తెలియుచున్నాము

వాత్స్యాయనుఁడు మనస్సు నింద్రియములలోఁ జేర్చినాఁడు అంతరంగ దశలగు నూహలను, వాంఛలను, జ్ఞానక్రియలను దెలుపునట్టి అంతరింద్రియమే మనస్సు ఆకసముననున్న సూర్యుఁడు, బల్లపైనున్న సిరాబుడ్డి, నాకంటె వేఱైన బాహ్య ప్రపంచమునకుఁ జెందినవని వెంటనే గుర్తించుచు, సుఖదుఃఖానుభవములు, కాంక్షలు మున్నగునవాత్మసంబంధము లనియు వెంటనే గ్రహింపఁబడును౩ జీవాత్మ, అంతరంగికదశలను మనస్సహాయముచే దర్శించును బాహ్యవస్తు దర్శన

౧ న్యా భా ౩ ౨ ౫౮

౨ న్యా భా ౧ ౧ ౧౬

౩ బాహ్యదర్శనము, మానసికదర్శనము, లౌకికదర్శనము అలౌకిక దర్శనము ననికూడఁ జెప్పఁబడెను

మున కింద్రియములతోడ్పా టవసరముగ బాహ్యాభ్యంతర దర్శన భేదము నిజమైనది కాదు, ఏలన, ఒక కాగితముపై వ్రాయవలెనను కోరిక, కాగితమెంత ప్రత్యక్షజ్ఞానమో, కోరికయుఁ దత్సమాన ప్రత్యక్షమే కాగితమువంటి బాహ్యపదార్థమైనను, కోరికవంటి యంతరంగవిషయమైనను, జ్ఞానసంబంధము సమానమే, రెంటియందును వస్తుదర్శనము సద్యోదర్శనము, ప్రత్యక్షమునై యున్నది.[౨]

మనస్సు నేత్రాదీంద్రియములవలె నొక యింద్రియమే యనియుఁ గొలది భేదము లున్నవనియు వాత్స్యాయనమతము "బాహ్యేంద్రియములు భౌతికపదార్థ కల్పితములు, అవికొన్ని వస్తువులనే గ్రహింపఁగలవు, అవి యుపకరణములుగా మాత్రమే పనికివచ్చును కొన్ని విశిష్టలక్షణములనే అవి గుర్తించుశక్తిగలవి, మనస్సు భౌతికపదార్థము కాదు, అన్నివస్తువులను గ్రహింపఁగలదు, ఉపకరణముగాగూడ నుపయోగించును ఏ లక్షణముతో నిమిత్తములేకుండఁ బనిచేయఁ గల"దని యాతఁడు పలికినాఁడు[౩] ఉద్ద్యోతకరుఁడు దీనిని పూర్తిగా నంగీకరింపఁడు భౌతిక పదార్థమా కాదా యను విషయ ముత్పత్తి గలిగిన వస్తువులకే చెందును, మనస్సట్టి యుత్పత్తి లేనిది మనస్సు సకలవస్తువులను గ్రహించు ననియు, నింద్రియములు కొన్ని నియమిత వస్తువులనే గుర్తింపఁ గల్గుననియు నీతఁ డంగీకరించును ఈతని యభిప్రాయములో మనస్సు జీవాత్మను బోలియున్నది స్మృతి హేతు

---

౧ బోల్ట్సు లాకేయొక్క బాహ్యాభ్యంతర దర్శనములు సుఖానుభవమును, సుఖానుభవ జ్ఞానమునకును భేద మున్నదని ఉద్ద్యోతకరుఁడు చెప్పినాఁడు సుఖమొక ద్రవ్యవిషయము సుఖానుభవముతో మనస్సంయోగ మున్నపుడు సుఖజ్ఞాన ముదయించును త్వక్కునకుఁ జల్లనిగాలికి సంయోగము కలిగినపుడు చల్లదనము కలుగును దానితో మనస్సు సంయోగము పొందినపుడు, చల్లదనముయొక్క సుఖానుభవము లభించును

౨ మనస్సు తన్నుఁదాను దెలిసికొను నుపకరణము కాఁజాలదు ఏకకాలమున భిన్నజ్ఞానక్రియలు లేమింజేసి మనస్సున్నదని గుర్తింతుము ఇదియు మనస్సువలననే తెలియును కాని యిచట మనస్సు తాను తనపై వర్తించుటలేదు ఏలన మనస్సుపకరణముకాదు, చూడు (న్యా వా తా టీక ౩ ౧ ౧౭) యోగాభ్యాసమునందు మనస్సును దర్శింపవచ్చునని ఉద్ద్యోతకరుఁ డంగీకరించినాఁడు (న్యా వా ౩ ౧ ౧౭)

(౩) న్యా భా ౧ ౧ ౪

ష్ట సంయోగమున కది యాధారము, సుఖానుభవ హేతువైన సం యోగమునకు నదే యాధారము (౧) ప్రతి జీవాత్మకొక విశిష్టమైన మనస్సు కలదు అది నిత్యము, సూక్ష్మము, పరిమాణ శూన్యము నైనది ప్రతి జీవికిఁగల మనస్సొకటియే కాని పెక్కు మనస్సులుండవు ఒకే జీవికిఁ బెక్కు మనస్సు లున్నయెడ, నేక కాలమున ననేక విధజ్ఞాన ములు, కాంక్షలు, నుండవలెను, కాని యిట్లు లేవు-౨

దర్శనమొక విధమైన జ్ఞానము కనుక జీవాత్మకుఁ జెందినదే, జీవాత్మకు మనస్సునకు సంబంధమొక విధముగా శాశ్వతమైనది, కాని ప్రతిమానసిక క్రియతో నట్టిసంబంధము పునఃప్రాప్త మగుచుండును జీవాత్మకు బాహ్యవస్తువునకు సహజమగు సంబంధ మున్నదని న్యాయ మతము ఒక ముద్రికయొక్క అకృతి లక్కపై నెట్లు ముద్రిత మగునో యట్లే, బాహ్యవస్తువు రూపము మనస్సుపై ముద్రిత మగునని తలంపఁ బడెను ఒక బాహ్యవస్తురూప మింద్రియముపై నొత్తిడి కలిగించి, సన్నికర్షముచే నా రూపము భౌతికముగా నేర్పడి, మానసికరూపముగా నెట్లు మారునో యను నీ భౌతిక మనస్తత్త్వ కేంద్రసమస్యను న్యాయ సూత్రము పరిష్కరింపలేదు ప్రకృతిశాస్త్రమెంత వృద్ధిపొందినను, నీ సమస్య నేటికి నట్లే నిలిచియున్నది

ఒక దర్శన మేర్పడుటకు దర్శింపవానికి బాహ్యముగా వస్తువు లుండవలెను ఈ భావమును విశ్వసించుటచే న్యాయశాస్త్రము, మనకు క్షణికములగు నూహాపరంపరలు మాత్రమే యున్నవి, బాహ్యజగత్తు జ్ఞానహీనులకే గలదను సిద్ధాంతదోషమునకుఁ బాల్పడకుండ సురక్షిత మైనది ఇంద్రియము తదనుగుణమైన విషయముతోఁ గలిసి విజ్ఞాన మునకుఁ బ్రత్యక్షదర్శన మగును ఇంద్రియవిషయము లింద్రియ ములపై నొత్తిడిచేఁ గలుగఁజేయు విజ్ఞానఫలితముల పరిమాణములు గూడఁ జెప్పఁబడినవి కాని, సూక్ష్మ యంత్రసామగ్రి లేనిదే వీనిని సరిగా జెప్పుట కష్టమైనది సర్వవిజ్ఞాన క్రియలందును జీవాత్మ మనస్సంయోగ మును, నింద్రియ మనస్సంయోగమును, నింద్రియవిషయ సంయోగ

(౧) న్యా వా ౧ ౧ ౪

౨ న్యా, వా ౩ ౨ ౫౬

మును ముఖ్యలక్షణములుగా గ్రహింపఁబడినవి౧ ఇంద్రియములు విషయసంపర్కము బొందినపుడు జీవాత్మలోని మార్పువలన దర్శన ముదయించును "ఇంద్రియములు విషయసంపర్కము లేకుండ దర్శింపఁగలిగినచో నపుడవి గోడవెనుకనున్న వస్తువులనుగూడ దర్శింపవలెను౨ కాని యది జరుగుటలేదు ఉద్ద్యోతకరుని భావములో సన్నికర్ష మనఁగా సంయోగము కాదు, ఇంద్రియ విషయ మెగుటయే అనఁగా నింద్రియముతో నొక సంబంధములోనికి వచ్చుట

విషయములు భిన్నవర్గములలో నున్నవి ఒక పచ్చగడ్డిపఱక యొక ద్రవ్యము, దాని పచ్చదన మొక గుణము, గుణములు వస్తువులకు సంబంధించియున్నవి కావున వానిని వేరుగాఁ జూడఁజాలము౩ వస్తువులు వస్తుగుణములు వేరుగా లేని కారణముచే నవి వాని యాధారముల మూలముననే దర్శింపవలెను ఇంద్రియేంద్రియవిషయ సంబంధము సంయోగము, వస్తుగుణ సంబంధము సమవాయము, ఒక యుదాహరణము! కన్ను వస్తువుతోఁ బ్రత్యక్షసంయోగమును గలిగియున్నది, ఆ వస్తు వర్ణముతోఁ బరోక్ష సంబంధమును, వస్తు జాతి భావముతో నింక నధిక పరోక్ష సంబంధమును గలిగియున్నది

ఇంద్రియ విషయసంయోగ మాఱు విధములని చెప్పఁబడినది ఒక పాత్రను మనము ప్రత్యక్షముగాఁ జూచునప్పుడు కలుగునది సంయోగము ఒక పాత్రయొక్క రంగును మనము గ్రహించు నపుడది సంయుక్త సమవాయ మనఁబడును మూఁడవది సంయుక్త సమవేత సమవాయము, పాత్రయొక్క వర్ణ మే వర్గమునకుఁ జెందునో గ్రహించునది నాల్గవది సమవాయము అనఁగా నొక ధ్వనిలక్షణము నెఱుఁగుట, ధ్వనికి శ్రోత్రమునకుఁ గల సహజ సంబంధము దీనివలనఁ దెలియును౪ సమవేత సమవాయ మైదవది, ఒక ధ్వనియొక్క

---

౧ ౨ ౧ ౨౯

౨ న్యాయకందలి పు ౨౩ న్యా భా ౨ ౧ ౧౯

౩ ఒక్క ధ్వనివిషయము అప్రత్యక్ష ధ్వని గుణమైనను, నిరాధారముగా దర్శింపఁబడును

౪ అకర్ణేంద్రియము శ్రోత్రసమవాయిలోనున్న ఆకాశము, శబ్దమాకాశగుణము

లక్షణమే వర్గమునకుఁ జెందునో తెలుపును అఱవది విశేషణత, వస్తుగుణ సంబంధమును సూచించును ఒక పాత్రాభావ దర్శనము దీని కుదాహరణము, ఏలన మన నేత్రమునకు భూమికిని సంయోగమై యచట నొక పాత్ర లేదను గుణమును దర్శించును ఈ సంయోగమును రెండు విధములుగాఁ జెప్పవచ్చును ఒకటి 'ఘటాభావవత్ భూతలమ్', భూమి ఘటములేని లక్షణమును గలిగి యున్నది రెండవది 'భూతలే ఘటాభావోఽస్తి - భూస్థలిపై ఘటాభావ మున్నది ఇచ్చట సంబంధము తారుమారుగాఁ జెప్పబడినది మొదటిది దాని ననుసరించి అభావము మన నేత్రముతో సంయోగము పొందిన భూమి గుణముగాఁ జెప్పఁబడినది, దీనినే సంయుక్త విశేషణత యందురు రెండవ దాని ననుసరించి, అభావమునకు విశేషణము చెప్పఁబడినది, దీనిని సంయుక్త విశేష్యత యందురు ౧ ఈ భేదము లన్నియు జగత్స్వరూపమును గూర్చిన న్యాయతత్త్వ భావముల ననుసరించి యేర్పడినవి వైశేషిక దర్శనముతోఁ బాటు న్యాయదర్శనమును, ద్రవ్యములు, గుణములు, క్రియలు, సామాన్య విశేషములు, సమవాయము, అభావము నున్నవని యంగీకరించును పరిమాణము గల యొక వస్తువు స్పష్టమైన వర్ణము గలదైనచో నది దర్శింపఁబడును ౨ సంబంధ స్వరూపము సంయోగము, నేత్రము వస్తువుతో నిజముగా సంయోగమును బొందును అభినవ న్యాయము ననుసరించి, త్వగింద్రియము కూడ రూపములు గల వస్తువులను గ్రహింపఁ గలదు గుణములు, చలనము సంయోగము యొక్క రెండవ రూపముచే దర్శింపఁబడును సామాన్యలక్షణము రెండు లేక మూఁడవ సంయోగ రూపము వలనఁ దెలియును, ఈ లక్షణమది ద్రవ్యమో, గుణమో, చలనమో దాని ననుసరించును న్యాయము దృష్టిలో సమవాయము నొక దర్శనవిషయమే, వైశేషికులు సమవాయము నీ యర్థములోఁ దీసికొనరు అభావ మాఱవ లక్షణము

పూర్వోత్తర మీమాంస లనుపలబ్ధి - స్వతంత్రజ్ఞాన ప్రమాణముగాఁ జెప్పిరి కుమారిలభట్టు ననుసరించి, మనము ఘటాభావమును

---

౧ కీత్

౨ వై॥ సూ॥ ౪, ౧, ౬

గ్రహించునపుడు, మనకు ద్వివిధజ్ఞాన క్రియ లున్నవి, ఒకటి భావాత్మకము, భూమి యున్నది, రెం డభావాత్మకము, ఘటము లేదు ఘటాభావము భూమికి విశేషణ మనియు, నట్టి విశేషణ సంయుక్తమైన భూతలము దర్శింపఁబడు చున్నదనియు నైయాయికు నభిప్రాయము ఇంద్రియములతో సంబంధమున్న వస్తువులే దర్శింపఁబడు ననియు నభావవస్తువుల కింద్రియ సంయోగముండదు కావున నవి గోచరింపవనియు నాక్షేపించినచో విమర్శకులు సంయోగ సమవాయములే జ్ఞాన సాధనలని పొరపడిరని నైయాయికుని జవాబు అభావ దర్శనమునకీ రెండు ప్రమాణములును బనికిరావు రెండు వస్తువు లున్నప్పుడే సంయోగము, అభావము వస్తువు కాదు సమవాయమును గుదురదు, ఏలన నభావ మె వస్తువు తోడను సంబంధము లేనిది ౧ బౌద్ధుల ననుసరించి అభావ దర్శన మనఁగా నభావాస్తిత్వము కాదు, ఒక యున్న వస్తువుయొక్క లేమి, ఘటములేని భూతల దర్శనము, ఘటాభావ దర్శనమని పొరపడిరి కాని న్యాయదర్శనము ననుసరించి, అభావములు భావములవలెనే దర్శనయోగ్యములు భూతలముపై ఘటదర్శనాభావము, ఘటాభావ భూతల దర్శనమే యన్నచో నపుడు ఘటాభావ భూతలము, కేవల భూతలమా? వేరా? యను ప్రశ్న ముదయించును

---

౧ గుణి గుణ సంబంధమునుగూర్చిన న్యాయదర్శనభావము విమర్శింపఁబడినది అది సరియైన సంబంధము కాదు ఏలన నది తన సంబంధములేని రెండు వస్తువులకుఁ గల సంబంధము కాదు సంబంధ మనఁగా రెండు వస్తువులను గలుపునది రెండు వస్తువులలో నొకటైయుండునది, డోలు డోలును వాయించు కఱ్ఱ రెంటకి వేరైనది సంయోగము రెంటిలో నున్నదగుటచే నది యొకటే, గుణి గుణ సంబంధ మిట్టిది కాదు ఒక దండిధారి విషయములో, దండగుణము దండమునుండి వేరుకాదు దండధారి గుణము దండమును ధరించినవానినుండి భిన్నము కాదు గుణి గుణములు, వస్తువులతో నేకత్వమును కలిగియున్నవి అభావవిషయములో, నది గుణి, గుణము, రెండు నైయున్నది ఏలనె నే వస్తువుకాని, గుణముకాని, క్రియకాని అభావము నందుండఁ గూడదు అందుచే అభావముయొక్క గుణ మభావమును దర్శింపఁజేయునొక ప్రత్యేక లక్షణము కలదని చెప్పవలెను అభావ మెట్టిసంబంధమును లేనిదగుటచే నే యింద్రియమునకును విషయము కాదు ఒకవస్తువును దర్శించుటకుఁ, దదభావ దర్శనమునకు నొకే యుపకరణము పనిచేయునని గంగేశుని భావము అభావము దర్శనాభావముచే లభించుఫలితముకాదు అదియు నొక దర్శనవిషయమే

రెండు గాకటి కాఁజాలవు ఘటమున్న భూతలమునకు లేని భూతల మునకు భేదమున్నదన్నచో రెండును సమానముగా దర్శన విషయములే ౧

నేత్ర శ్రోత్రేంద్రియములు తమ విషయములతోఁ బ్రత్యక్ష సంయోగమును బొందకుండ, దూరమున నున్నను గ్రహించునని బౌద్ధులు చెప్పుదురు నేత్రేంద్రియ మనఁగాఁ గనుగ్రుడ్డు గాదనియు, నందలి తేజస్సనియు నందుండి యొక కిరణముపోయి విషయముతో సంయోగము నొందు ననియు నైయాయికుఁడు బదులు చెప్పెను అందుచేతనే మనకు దర్శనమందు, దిక్కు, దూరము, స్థానము నున్నవి ౨

బౌద్ధతార్కికుఁడు న్యాయసిద్ధాంతము నీ విధముగా ఖండించినాఁడు, (౧) నేత్రేంద్రియ మనఁగాఁ గనుగ్రుడ్డు దానిద్వారా మన మొక వస్తువును దర్శింతుము, కనుగ్రుడ్డు దూరమున నున్న వస్తువు నొద్దకుఁబోయి చూచుటలేదు (౨) నేత్రేంద్రియము దాని కంటెఁ జాల పెద్దవస్తువు లను, అనఁగా నరణ్యములు మున్నగువానిని దర్శించుచున్నది వానితోఁ బ్రత్యక్షసంయోగమే దర్శనమున కవసరమైనచో నది దుస్సాధ్యము (౩) ఒక వృక్షాగ్రమును, నదే కాలములో నాకసమున నున్న చంద్రుని నేత్రము చూడఁగలదు అందుచే నేత్రము వానిని దర్శించుటకు వానియొద్దకుఁ బో నవసరములేదు (౪) నేత్రము వస్తుసంయోగము పొంద నవసరములేదు, పొందను జాలదు ఏలన నేత్ర మద్దపు తలుపులు, మున్నగువాని వెనుకకుఁబోకుండఁ జూచుచున్నది దిక్కు యొక్కయు దూరము యొక్కయు దర్శనము ప్రత్యక్షముకాదు, కాని అనుభవముచే లభించునది ఉదయనుఁడు తన కిరణావళి గ్రంథమున నీ విమర్శకు సమాధాన మొసఁగ యత్నించినాఁడు (౧) ఒక వస్తువును

---

౧ న్యాయబిందు పు ౧ న్యాయమంజరి పుటలు ౫౩ ౫౪

౨ నేత్రేంద్రియ మొకటా, రెండా యను విచిత్రసమస్య యిచటఁ బరిశీలింపఁబడినది రెండని వాత్స్యాయనుఁడు తలఁచి, మన మొకవస్తువును మొదట నొకకంటితోఁ జూచి, రెండవకంటితోఁ జూచినపుడా వస్తువు పూర్వదృష్టమని గ్రహింతుము దీనివలన ద్రష్ట యొకఁడేయని తెలియుచున్నది ఉద్ద్యోతకరుఁడు దీని నంగీకరించెను (చూడు న్యా భా న్యా వా ౩,౧, ౭ ౧౧)

గ్రహించుటకుఁగాని వ్యక్తపరచుటకుఁగాని వస్తుసంయోగ మవసరము ఒకదీప మొక వస్తువును గాంతిమంత మొనర్చుటకు దానితో సంయోగ మును బొందును అదేవిధముగా నేత్రేంద్రియ మొక తేజోరూపము, అది కిరణరూపమునఁ బోయి విషయముతో సంయోగమును బొందును (౨) కనుగ్రుడ్డునుండిపోవు కాంతి వ్యాపించి, దృక్పథములో నున్న వస్తువునంత నాక్రమింపఁగలదు (౩) సమీప దూరవస్తు దర్శన కాల ములలో భేద మున్నది దానిని మన మభ్యాసములో గుర్తించుటలేదు కన్ను తెఱచినంతనే చంద్రుఁడు కనఁబడును కారణము కాంతియొక్క వేగ మచింత్యమైనది మన నేత్రములనుండి బయల్వెడలిన కాంతి బయటనున్న కాంతితోఁ గలిసినందున దూరమున నున్నవి సమీపమున నున్నవి వస్తువు లేక కాలమునఁ గనిపించుచున్న వను వాదము సరియై నది కాదేలన, నదియే, నిజమైనచో మనకు వెనుకనున్న వస్తువులుకూడ గోచరించవలెను (౪) అద్దపు వెంకు మున్నగువానినుండి కాంతి పోఁగల సామర్థ్యముగలది పూర్వోత్తర మిమాంసలు న్యాయసిద్ధాం తము నంగీకరించును శ్రోత్రగర్శనము విషయములో నొకచోట బయలుదేరిన శబ్దము వాయువులో గమనముచేసి, శబ్దతరంగముల నుద యింపఁజేయును శ్రోత్రేంద్రియముతోఁ దుదిశబ్దము కలియును ఒక చోటనుండి బయల్వెడలిన శబ్దచలనము తరంగచలనమును బోలియుం డును, లేక నొక లతచుట్టును బిగుళ్ళను బెట్టినట్లుండును ౧ శబ్ద మే దిశనుండి వచ్చునో తెలియుటకుఁ బ్రతిశబ్దమునకు శబ్దోత్పత్తిస్థాన విశేషణముండును శ్రోత్రేంద్రియములోని కొన్నిభాగములు యా శబ్ద ములను గుర్తించును ఘ్రాణేంద్రియ విషయములో వస్తువుయొక్క అణువులు గాలిచేఁ బయనించి నాసికను స్పృశించును వస్తుదర్శన

---

౧ చూడు జయనారాయణ కృత నివృత్తి ౨ ౨ ౩౩ ఈ భావమును కుమారిలుఁడు ఖండించినాడు ఆకాశ మేకము నగోచరము నగుటచే లోకులందరి శ్రోత్రముల కన్ని శబ్దములు సమానముగా వినఁబడవలెను కనకిఁ జెవు డున్నచో నంతర ముండవలెను మఱియు వాయువుతోఁబోవు శబ్దములు వాయువున కెదురుగాఁ బోవు శబ్దములకంటె నెక్కుడు దూరములో వినపడును, ఆకాశ మేకము, శబ్దముచే మార్పుచెందనిది కావున శబ్దతరంగము లాకాశమునఁ బ్రసరించును, అందుచేఁ బై విషయమున కర్థము చెప్పుట కష్టము

మింద్రియ విషయ సంయోగమాత్రమున లభించును నిద్రించువాఁడును గిరతాళధ్వని విని లేచును ౧ దర్శనజ్ఞానముయొక్క స్వరూప ప్రథమలక్షణ మది 'అవ్యపదేశ్య' మని గౌతముఁడు చెప్పెను ఒక వస్తువు నామముచేతనే తెలియ నవసరము లేదు నామము వ్యవహార వినియోగము మాత్రమే, వస్తుదర్శన కాలమున దాని యవసరము ముఖ్యము కాదు జయంతుఁ డుదాహరించిన యొక సుప్రసిద్ధ దేశికుని భావములో నామములతో నవినాభావ సంబంధములు గల వస్తువుల జ్ఞానమును దర్శనము పూర్తిగా నిషేధించును ఒక మానవుఁ డొక ఫలమును జూచి, దాని స్వభావము నెఱిఁగినచో నదియొక దర్శనమగును, కాని యాఫల నామము నాతఁ డొక వ్యక్తినుండి విన్నచో నాతనికి శబ్ద మాత్రదర్శనమే లభించును ౨ నామసహితముగను, రహితముగను గూడ వస్తుదర్శనము లభించునని వాత్స్యాయనుని మతము నామ సహిత వస్తుదర్శనములో మనకు సవికల్పకదర్శనమును, నామరహితమగుదానిలో నిర్వికల్పక దర్శనమును లభించును ౩ అవ్యపదేశ్య మనగా నిర్వికల్పకము, వ్యవసాయాత్మక మనగా సవికల్పకమనియుఁ జెప్పఁబడెను

---

౧ న్యా భా ౨-౧-౬ ఇది అప్రయత్నవ్యాపారము, అందుచే దీని కారణ మదృష్ట మని చెప్పఁబడెను (న్యా భా ౨-౧-౨౯)

౨ దర్శనమంతయు వస్తువును దెలుపు నామమే యని (వాగ్రూపమ్ తత్త్వమ్) శాబ్దికులు చెప్పుదురు జయంతుఁడు దీనిని ఖండించినాఁడు (న్యాయమంజరి పుట ౯౯) వస్తువులు నామములు నొకటైనచో నవి శాశ్వతశబ్దములా? కల్పితశబ్దములా? యని వాచస్పతి ప్రశ్నించినాఁడు దృష్టవస్తువు లదృష్టశబ్దములు కానేరవు అవి నామములును గావేని నామముల నెఱుఁగని చంటిబిడ్డలు వస్తువులను జూచుచున్నారు అందుచే నామార్థముల నెఱుఁగనివారు మొదట నిర్వికల్పక దర్శనములను గలిగి యుందురు నామార్థజ్ఞాన మున్నవారైనను, మొదట నిర్వికల్పకదర్శనములనే గలిగి పూర్వమెఱిఁగిన నామ మంతరంగమునుండి గత సంస్కారరూపమున బహిర్ముఖమై నిర్వికల్పక దర్శనము సవికల్పకదర్శన మగును (న్యా వా తా టీక ౧౧౪)

౩ మఱియుఁ జూడు న్యాయమంజరి పుట ౯౯ నిర్వికల్పకదర్శనము వస్తుజ్ఞానమునుగాని శబ్దమునుగాని గ్రహింపనేరదని జయంతుని వాదము శబ్దము నేత్రేంద్రియ దర్శన విషయముకాదు వ్యంజన వ్యంగ్యసంబంధము తెలిసి, తత్సంస్కార స్మృతి గలిగినఁగాని శబ్దము తెలియదు సవికల్పకదర్శనము శబ్దసంస్కారరూపములతోఁ

వాత్స్యాయనుఁడు నుద్ద్యోతకరుఁడు నీ భేదమును స్మరించి యుండలేదు వాచస్పతి దీనిని స్మరించి, దీని నుపదేశించినవాఁడు త్రిలోచనుఁడని చెప్పినాఁడు౧ అర్వాచీన తార్కికు లందరు ననగా భాసర్వజ్ఞుఁడు, కేశవమిశ్రుఁడు, అన్నంభట్టు, సాంఖ్యవైశేషికవాదులు, కుమారిలుఁడు దీని నంగీకరించిరి గౌతముని నిర్వచనము ననుసరించి దర్శన జ్ఞానమంతయు సవికల్పకమని తోఁచుచున్నది మనము మన దర్శనము లన్నిటిలో ద్రష్టృదృశ్య జ్ఞానములను రెంటినిఁ గలిగి యున్నారము కావున నిర్వికల్పకజ్ఞానమున కవకాశము లేదని జైనులు చెప్పుదురు సవికల్పక దర్శనములో నొక వస్తువు యొక్క జాతి లక్షణమును, నా వస్తు వా జాతిలోని యితర వస్తువులతో నెట్లు భేదించునో యా లక్షణములును నీ రెంటి యొక్క సంయోగమును గూర్చిన జ్ఞానమిమిడి యున్నది ఇట్టి భేదజ్ఞానము నిర్వికల్పక దర్శనమందు లేదు౨ సవికల్పక నిర్వికల్పక దర్శనభేదము, ఒక వస్తువుతోడి పరిచయము దాని జ్ఞానము, దర్శనము వలనఁ గలుగు నిర్ణయములకుఁ గల భేదము వంటిదని చెప్పవచ్చును

ప్రాచీన వైశేషికుల ననుసరించి, ఒక వస్తువుయొక్క సామాన్య విశేషలక్షణముల సద్యోజ్ఞానమే నిర్వికల్పక దర్శన మనియు, నందు వాని భేదజ్ఞాన ముండదనియుఁ జెప్పఁబడెను సవికల్పక దర్శనమందు రెంటి లక్షణముల భేదజ్ఞానము గలుగు ననియు, వస్తు వొక సవికల్పక

గలిసియుండును నిర్వికల్పకదర్శన మట్టిది కాదు సామాన్యవిశేషాది లక్షణములఁ దెలియుటలో రెండు నొకటే భాషలేనిదే భావ ముండదని భర్తృహరి తలఁచినాఁడు అందుచే నిర్వికల్పకదర్శనము, భాషతో నిమిత్తములేని దనుట నాతఁ డంగీకరింపఁడు (న్యావా తా టీక ౧౧౪)

౧ రత్నకీర్తి తన అపోహసిద్ధి క్షణభంగసిద్ధి గ్రంథములలో నీ రచయితల నుదాహరించినాఁడు చూడు యం యం హరప్రసాదశాస్త్రి ప్రకటించిన ఎక్స్ బుద్ధిస్టు న్యాయ ట్రాక్ట్సు సవికల్పక నిర్వికల్పక దర్శనముల భేదమును విశ్వనాథుఁడు గుర్తించి యవి యొక విషయమునకు రెండు వివరణరూపము లని చెప్పెను (చూడు న్యా సూ వృత్తి ౧౧౪)

౨ తర్కభాషాగ్రంథము ననుసరించి, నిర్వికల్పక దర్శనములో, జీవాత్మకు మనస్సంబంధమును, నింద్రియ మనస్సంబంధమును, నింద్రియవిషయసంబంధము నున్నను, విషయసంబంధ మప్రధానము కాని సవికల్పకములో నది ప్రధాన మగును

వర్గమునకుఁ జెందునని తెలియు ననియు నిశ్చయింపఁబడినది ౧ నిర్వికల్పక దర్శనములో వస్తువుయొక్క లక్షణములను మనము దర్శింతుము, కాని యా లక్షణము లా వస్తువుతో విశేషణ విశేష్య సంబంధ మెట్లు గలిగి యున్నవో తెలిసికొనము సవికల్పక దర్శనమం దట్టి సంబంధమును దర్శింతు మని వాచస్పతి మతము శ్రీధరుఁ డీ యభిప్రాయము నంగీకరించినాఁడు నిర్వికల్పక దర్శనమందు మనము వస్తువుయొక్క స్వరూపమాత్ర జ్ఞానమునే కలిగియుందు మను పూర్వ వైశేషికుల భావమును ప్రభాకరుఁ డంగీకరించును సామాన్య విశేష లక్షణములను మనము గ్రహించినను, సవికల్పక దర్శనమందువలె వాని భేదము గుర్తింపఁబడదు ఒక వస్తువు దర్శనము, దాని సామాన్య లక్షణములు గలిగి, రెంటికి సంబంధ మెట్టిదో తెలియునిదే నిర్వికల్పక దర్శనమని గంగేశుఁడు నిర్వచించెను ఒక యింద్రియము తద్వస్తు సంయోగము గలిగి నంతనే యనఁగా నేత్రము నొక ఘటముతో సంయోగ మైనంతనే, ఘట మే జాతికిఁ జెందునో యది దర్శింపఁబడదు౨ ఘటమునకు ఘటజాతికిఁగల సంబంధ జ్ఞానము గలిగినప్పుడు మనకు సవికల్పక దర్శనము గలుగుచున్నది అన్నంభట్టు ననుసరించి లక్షణములతో నిమిత్తము లేని యొక వస్తుజ్ఞానము నిర్వికల్పక దర్శనమనియు, గుణిగుణ సంబంధ మనఁగా నామము జాతిలక్షణముల సంబంధమును దెల్పునది సవికల్పక మనియు నన్నంభట్టు నిర్వచన మొనర్చెను ౩

సవికల్పకదర్శన విషయ విభాగమువలన, దర్శనప్రక్రియలోని భావ నిర్ణయాంశములు వ్యక్తము లైనవి మనకు మొదట దర్శనము, తరు

౧ న్యాయకందళి పు ౧౯౦ ప్రభాకరుఁడు, పార్థసారథి మిశ్రుఁడు సవికల్పక దర్శనము స్మృతిసంస్కారము యొక్కయు నింద్రియ విషయ వ్యాపారము యొక్కయు సమ్మేళన మని చెప్పి దాని నంగీకరింతురు

౨ ప్రథమతో ఘటఘటత్వయోః విశిష్టానవగాహ్యేవ జ్ఞానం జాయతే తదేవ నిర్వికల్పమ్॥ చూ॥ సిద్ధాంతముక్తావళి పు ౫౮

౩ అతఁడుకూడ నిర్వికల్పకదర్శనము నిష్ప్రకారక మనియు సవికల్పక దర్శనము సప్రకారక మనియుఁ జెప్పెను ఇచటఁ బ్రకారత యనఁగా నొక ప్రత్యేక జ్ఞానప్రక్రియాలక్షణము ఈ లక్షణ మితరవస్తు జ్ఞానప్రక్రియలనుండి భిన్నమైనదని చూపును

వాత భావము, నావెనుక నిర్ణయము లభించునను నోపానవాద దోష మును కీ సిద్ధాంతము పాల్పడలేదు

అర్వాచీన న్యాయమునందింకొక విధమైన నిర్వికల్పక దర్శన రూపము కల్పించుచున్నది, అది యంత తృప్తికరముగాఁ దోఁచదు మన విజ్ఞానమునకు మొదట గోచరించునది సవికల్పకదర్శనము, దానినుండి నిర్వికల్పక దర్శన మనుమానింపఁబడును కొన్ని గుణములతోఁగూడిన సవికల్పకదర్శనమునందు విశేషణయుక్తమైన నిర్వికల్పకదర్శన మిమిడి యున్నది లేకున్న సవికల్పక దర్శన ముండఁజాలదు గుణముల దర్శనమును సవికల్పకమే యైనచో, గుణముల దర్శనాదిక నిరర్థక వాద మేర్పడును అట్టి నిరర్థక వాదమునుండి బయల్పడుటకు మనము నిర్వికల్పక దర్శనము నంగీకరించుచున్నాము ౧

కొందరు నైయాయికులు నిర్వికల్పక దర్శనము ననుమాన విషయముగా నంగీకరింపరు, కేవల వస్త్వస్తిత్వమునే తెలుపు విజ్ఞానమని చెప్పుదురు ౨ అది విజ్ఞాన విషయమని చెప్పువారి భావ మేమన నది యొక యవిస్పష్ట దర్శనమనియే సవికల్పక జ్ఞాన సంభూత మది యగు నని తలఁచువారు, దానిని సూక్ష్మగుణ జ్ఞానముతో సమమైనదని చెప్పుదురు దానినే వారు నిర్వికల్పక దర్శన మందురు, ఏలన నందు 'అనువ్యవసాయము' లేదు

---

౧ ఐ సుల్ ఎ పుటలు ౭౨ ౭౩ దీపికలో నన్నంభట్టు చెప్పినాఁడు విశిష్ట జ్ఞానం విశేషణజ్ఞానజన్యం విశిష్టజ్ఞానత్వాత్ దండీతి జ్ఞానవత్ విశేషణజ్ఞానస్యాపి సవికల్పత్వే అనవస్థాప్రసంగాన్ నిర్వికల్పసిద్ధిః మఱియుఁజూడు, సిద్ధాంతముక్తావళి పు ౫౮ విశే షణవిశిష్టమైన విషయజ్ఞానమే విశిష్టజ్ఞానము ఘటోఽయం అను జ్ఞానము వంటిది, మన కింద్రియవిషయ (ఘట) సంయోగమైనాక ఘటత్వ విశేషణముయొక్క పూర్వజ్ఞానము కూడ నుండవలెను ఈ పూర్వజ్ఞానము నిర్వికల్పక మనఁబడును ఇది అతీంద్రియ మైనది విశేషణముయొక్క పూర్వజ్ఞాన మవసరము లేదనియు మన యింద్రియములు విషయవిశేషణములతోఁ బ్రత్యక్షసంపర్కము పొందుననియు పూర్వోత్తర మీమాంసా వాదము, మొట్టమొదట మనకు ఘటత్వమును గూర్చిన నిర్వికల్పకజ్ఞానము కల్గునను వాద మును మన స్వతంత్రశాస్త్రము బలపఱచుటలేదు మన జ్ఞానమునఁ బ్రదర్శింపఁబడుటకు సామాన్యలక్షణములే మొదటివికావు జ్ఞాన మస్పష్టతనుండి స్పష్టతకుఁ బరిణామము, ఘటత్వజ్ఞానము, తార్కికముగానే కాని, కాలికముగా దార్శనిక నిర్ణయమునకుఁ బూర్వము

౨, వస్తుస్వరూపమాత్రా న్యాయసారము పుటలు ౩ ౪

సర్వజ్ఞానమున కారంభ సోపానము నిర్వికల్పక దర్శనమని న్యాయ దర్శన ప్రధానలక్షణము. నిర్వికల్పక దర్శనమే జ్ఞానము కాదు. ఒక వస్తువు యొక్క సద్యోజ్ఞానమే యిది. అది సరియగు నర్థములో జ్ఞాన సంబంధము కాదు. అది భేదము తెలియని, సంబంధము లేని, యొక విజ్ఞానావస్థ. వివేచనార్థ గ్రహణములు గాని, విషయ విభాగ విషయ సమన్వయములు గాని యందు లేవు. అది ప్రకటనశక్తిలేని మూక త్వము వంటిది. అందు భావ సంస్కారము లెవ్వియును లేవు. సవికల్పక దర్శనము, భేద సంబంధ జ్ఞాన యుక్తమైన విజ్ఞాన రూపము. ఇందు వివేకసమాలోచనా ఫలితము లున్నవి. అది వాగ్రూప ప్రకటనశక్తి కలిగిన స్పష్టమైన సవికల్పక దర్శనము. నిర్వికల్పక దర్శనమందు జాతి లక్షణములు సంబంధములు గర్భితములై యున్నవి. సవికల్పకములో నవి సువ్యక్తము లగును. ఈ భావమును పార్థసారథి మిశ్రుఁ డంగీక రించినాఁడు. నిర్వికల్పక దర్శనము లేక యింద్రియ జ్ఞానము, సవి కల్పక దర్శనము లేక దార్శనిక నిర్ణయము రెండు నొకే దర్శన వ్యాపా రము యొక్క పూర్వాపర సోపానములు. నిర్వికల్పక దర్శనము, ప్రస్తుతము నతిక్రమింప లేదు గావున, నది ప్రకటనశక్తి లేనిది. వివేక శూన్యము. జేమ్సుమాటలలోఁ, 'అపరిణతమైన వాగ్రూపమును బొందని యనుభవము', తప్పొప్పుల భేదము దానికి వర్తింపదు ౧. కాండిల్లాక్ వాక్యములో, "మనము మొట్టమొదటసారి కాంతినిఁ జూచినపుడు, మనమే కాంతి యగుదుమే కాని కాంతిని మనము చూడము" ౨. అందుచే నట్టి యపరిణత గ్రహణమునందు దోషముండుట కవకాశము లేదు. దార్శనిక నిర్ణయములో ద్రష్ట కొక గుణ మారోపింపఁబడినపుడు, తార్కిక సమస్య యేర్పడును. ఏలన మన నిర్ణయము బాహ్యవస్తుక్రమమున కనుగుణమైనది కావచ్చును, కాకపోవచ్చును. 'అది యొక మనుష్యుఁ' డని మనము చెప్పునపుడు, 'అది' యని చెప్పునంత వఱకు మన జ్ఞానము యథార్థమైనదే. 'ఒక మనుష్యుఁ'డనునది కావచ్చును, గాక పోవచ్చును ౩. సవికల్పక దర్శనము వివేకజ్ఞాన మనియుఁ, బూర్వ

---

౧ చూడు, నీలకంఠుని తర్కసంగ్రహ దీపికాప్రకాశము

౨ జేమ్సు ప్రిన్సిపుల్స్ ఆఫ్ సైకాలజీ వాల్యూము ౨ పుట ౪ మఱియు ౬

జూడు న్యా భా ౪ — ౨ ౩౭ ౩ న్యా భా ౩ — ౩౨

జ్ఞాన సంబంధము గలదనియు, నిర్వికల్పక దర్శనము కల్పనాపోఢ మనఁగా నట్టి పూర్వసంబంధము లేని దనియు బౌద్ధతార్కికుల భావమై యున్నది ౧. వస్తుగుణములైన సామాన్య లక్షణము, వస్తుత్వము, గుణము, క్రియ, నామములను నిర్వికల్పక దర్శనము కలిగి యుండదు, అది కేవలము వస్తువుయొక్క స్వలక్షణమునే గ్రహించును ౨. మనతో సన్నికర్షము పొందు సత్యవస్తువు, వాగతీతమైనది, మనము ప్రకటించునది భావసమన్వితము, అని ధర్మకీర్తి చెప్పినాఁడు. దర్శనవిషయము స్వలక్షణయుక్తమైనది. సవికల్పక జ్ఞానము వస్తుసామాన్య లక్షణ సమన్వితము. సద్యోదర్శనములో లభించునది విశిష్టము, ప్రత్యేకము, క్షణికమునైనది. దానినిగూర్చి మనము తెలిసికొనునది యొకజాతి సామాన్య ధర్మనిత్యతలు గలది ౩.

మన కనుభూతమైన యొకవస్తువునుగూర్చి మనమేమైనఁ జెప్పఁబోవు నాక్షణమందే, దాని కొక వేరు వస్తువుతో సంబంధమును గూర్తుము,

---

౧ బుద్ధిక్రియచే నొకవస్తువున కొక నామము నిచ్చుటే కల్పనమని ధర్మకీర్తి యభిప్రాయము. అభిలాపసంసర్గయోగ్య ప్రతిభాసప్రతీతిః కల్పనా. మాటలలోఁ గలిపి చెప్పుటకు యోగ్యమైనది కల్పన. ఒకవస్తువునకు దాని లక్షణములైన జాతిగుణక్రియా నామ ద్రవ్యములతోడి సంబంధజ్ఞానమును గల్పన సూచించునని జయంతుఁడు చెప్పినాఁడు (న్యాయమంజరి) బౌద్ధవాదము ననుసరించి, జాతికి వస్తువునకును సామాన్య విశేషములకును ద్రవ్యగుణములకును, భేదములేదు. మన సవికల్పకదర్శనము లేని భేదములను గల్పించును. గోవులేని గోజాతియుఁ, దద్గుణహీనమైన గోద్రవ్యమును మనకుఁ దెలియవు. చలించు వస్తువునుండి చలనము వేరుకాదు. ఒకవస్తువునకు మనము నామకరణము చేసినపుడు భిన్నవస్తువులకు సమత్వము నాపాదించుచున్నారము. ఇది చైత్ర మని మనము చెప్పినపుడు ఇది యొక వస్తువునకుఁ జెందును. 'చైత్ర' యొక మాటకుఁ జెందును. మన వాక్యము రెంటికి సమత్వమును బ్రకటించును, అటులే ద్రవ్యమను ప్రమాణము భిన్నములైన వస్తువులకు సమానత్వమును బ్రకటించును. ఇది దండహస్తుఁడైన మనుజుఁ డను దానిలో 'మనుజుఁడు దండము వేరైయైనను, నొకే యాధారము నాశ్రయించియున్నవని చెప్పఁబడెను. అందుచే నీ ప్రమాణములు భావకల్పితములు.

౨ సజాతీయ విజాతీయ పరావృత్తిః స్వలక్షణం (న్యాయమంజరి, పుట ౫౩)

౩ శాస్త్రదీపిక, సామాన్యము లన్నియు నసత్యములగు భావకల్పనలని వర్ణించినది. వికల్పాకారమాత్రం సామాన్యం అలీకం వా

అప్పుడావస్తువు, దాని స్వభావమును గొంత కోల్పోయి, బుద్ధికల్పనాచ్ఛా
దిత మగుచున్నది మనము విన్నది 'రొద' యే, అంతే సత్యము
అది తుమ్మెద 'రొద' యో, అవిరియంత్రనాదమో యనునది మన
యూహ మాతృస్తన్యమును రెండవసారి స్పృశించు నపుడు, బిడ్డ
యొక్క జ్ఞానక్రియ పూర్వానుభవముపై నాధారపడినదే యనియు
నందుచే నదియు 'శుద్ధ' మై సంబంధరహితమైనది కాఁజాలదనియు
ధర్మోత్తరుని వాదము క్యాంటు తత్త్వవేత్త చెప్పినట్లు, సంబంధము
లన్నియు, యథావస్తువులనుగూర్చిన భావకల్పనములనియు, వానిని,
జ్ఞానవిషయములుగా మార్చుకొను విధానములనియుఁ జెప్పవచ్చును
సవికల్పకదర్శనములో, మనము సత్యవస్తువునకు రూపాంతరకల్ప
నము చేయుదుము, అందుచే నది యసత్యమని చెప్పఁబడెను ౧
ద్రవ్యగుణ కర్మలయొక్క జ్ఞానమంతయు నసత్యమని దిఙ్నాగుఁడు
నిరసించెను ౨ బాహ్యవస్తువులు క్షణికము లగుటచే నవి తెలియునవి
కావు ౩ నిర్మాణ సామర్థ్యముగల యూహాశక్తి, క్షణికరంగము నొక
దశాపరంపరగా మార్చి, గతానుభవమునందుఁజేర్చి, భావిదశను సూచిం
చుచున్నది విజ్ఞానప్రపంచ మనర్థము లేక ద్రవ్యశూన్యమైనది పర
మార్థము లేక సత్పదార్థము మనపై నొత్తిడికల్గించు వేదనాత్మకము ౪
దీనినిగూర్చిన భావ మాయా శాస్త్రకారుల తాత్త్విక భావకలుషితములై
యుండును జ్ఞాన మంతయుఁ గేవలము మానసికమను వాదము దిఙ్నా
గునిది అర్థస్వరూపము నాతఁడు నిర్ణయింపఁబూనుకొనక విడిచిపెట్టెను,
దృష్టాంశములు మన మెంత క్షణికమైన నొక యర్థదర్శనము చేయు
చుంటిమని తెలియఁజెప్పనని యూతఁడొప్పుకొనక తప్పినది కాదు
సౌత్రాంతిక వాదమునం దభిమానముగల ధర్మకీర్తి, దర్శనములోని విభే
దములకుఁ గారణము మానసేతరములగు నర్థము లున్నవని యంగీక

---

౧ నిర్వికల్పకదర్శనములోఁ గేవల బాహ్యవేదజ్ఞాన ముండునని బౌద్ధులు చెప్పిన భావమును క్యాంటు తత్త్వజ్ఞుఁ డంగీకరింపఁడు పోల్చు అతని సుప్రసిద్ధవాక్యములు భావములులేని దర్శనములు గ్రుడ్డివి దర్శనములులేని భావములు శుష్కములు

౨ చూడు యుఐ వైశేషికతత్త్వము పు ౬౩

౩ క్షణస్య (జ్ఞానేన) ప్రాపయితుం అశక్యత్వాత్ (న్యాయబిందు టీక పు ౧౬)

౪ న్యాయబిందు పు ౧౦౩

రించి, యవి క్షణికము లగుటచే వానినిఁగూర్చిన జ్ఞాన మసాధ్యమని చెప్పెను. వేదనలు ప్రత్యేకము లనియు, వాని మూలపదార్థము లను మానసిద్ధము లనియు నాతని యభిప్రాయము.

బౌద్ధవాదమును నైయాయికులు తీవ్రముగా విమర్శించిరి. జాతి నామ సమ్మిశ్రితము కాని శుద్ధమైన యింద్రియజ్ఞాన మసాధ్యమని యుద్ద్యోతకరుఁడు చెప్పినాఁడు. మనకుఁగల్గు వస్తుజ్ఞానము సామాన్య లక్షణయుక్తమైనదై యుండకతప్పదు.[1] ప్రత్యేకవస్తువులే యున్న కారణమున సామాన్య విషయము లన్నియు నూహాసంభవములే యను బౌద్ధవాదమును నైయాయికులు తిరస్కరించి, ప్రత్యేకసామాన్య విషయములు రెండును సమానముగానే యున్నవనియు నవి సమవాయ సంబంధమును గలిగియున్నవనియుఁ జెప్పుదురు. ఈ సంబంధము ప్రత్యక్షముగానైనఁ జూడఁబడును, లేదా, ప్రత్యేకవస్తువులు యథార్థ పదార్థ వర్గముల కారణము లగుట ననుమానముచే గ్రహింపఁబడును. తుదకు వస్తుస్వలక్షణమే మన విజ్ఞానమునఁ బ్రదర్శితమై విజ్ఞాన స్వరూప మును నిర్ణయించును. యథార్థపదార్థములపై మనము సంబంధము లను జొప్పించుటలేదు, సంబంధములు వానియం దున్నట్లు చూడఁబడు చున్నవి. యథార్థవస్తు పరిపూర్ణదర్శనములో నీ సంబంధము లున్నవని మన బుద్ధి కనుగొనును. అర్థము సంబంధములు లేనిదై, జ్ఞానవిషయము సంబంధ సమన్విత మైనచో, నప్పుడు మన కనర్థమైనద్వైత మేర్పడును. మన కప్పుడు తెలిసినవస్తువు యథార్థ వస్తువుకాదు, అది ద్రష్టకును, యథార్థవస్తువునకు మధ్యవర్తియైయుండు నొక యాకృతి విశేష మగును. కాని మన మిదివఱలోఁ జూచినట్లుగా, సవికల్పక దర్శనము స్వతః నిర్వికల్పక దర్శన జాతికిఁ జెందినదే యని న్యాయ నిర్ణయమై యున్నది. సంబంధములు శూన్యమునుండి హఠాత్సంభవములు గావు. అవి నిర్వికల్పకదర్శనములో గర్భితములై యున్నవి, సవికల్పకదర్శన మం దవి సువ్యక్తమగును. సవికల్పకదర్శన విషయ మర్థశూన్యము కాదు, ఏలన నది నిర్వికల్పకదర్శనము చేఁ గూడ గ్రహింపఁబడునని జయంతుని వాదన. పూర్వస్మృత్యంశము లున్నంతమాత్రమున

---

[1] న్యా. వా. ౧. ౧. ౪

నింద్రియవ్యాపారమున కాటంకము కలుగదు సవికల్పకదర్శనమందలి మిశ్రమ లక్షణాస్తిత్వము తార్కికముగా లోపముకాదు దానియందుండు బుద్ధివ్యాపారము దర్శనమును బలపఱచును నిర్వికల్పకదర్శనముచే గ్రహింపఁబడుదానిని సవికల్పకదర్శనము మఱల గ్రహించుటచే నది యసత్యము కానేరదు సత్యమునకు నూత్నత్వమే లక్షణము కాదు భావాంశములు కేవల వికల్పములు కావు ప్రత్యక్ష దర్శనవిషయమైన సామాన్యలక్షణము కేవలము నామమేకాదు ఏలన నది నామము లేకుండగను గ్రహింపఁబడఁగలదు దక్షిణదేశమునుండి వచ్చిన యాత్రికుఁడొకఁ డుత్తరదేశమునన్న యొంటెలను జూచి, వానినామము తెలియఁగకున్నను గుర్తింపఁగలఁడు వాని పేరెఱుఁగకున్న నాతఁడు సామాన్యలక్షణములను గర్శించును మనచేతి నాలుగువ్రేళ్లను మనముచూచినపుడు, వాని సామాన్య విశేషలక్షణములను రెంటినిఁ దెలియుదుము మన మొక వస్తువుయొక్క ప్రత్యేకలక్షణములనే తిసికొన్నచో నప్పుడు సామాన్య విశేషలక్షణ సంబంధమును గుర్తింపము రెండవ వస్తువును జూచినప్పుడు, మొదట జూచిన జ్ఞాపకము వచ్చినయెడల నీ రెంటికిని సంబంధములేని కారణముచే నట్టి స్మృతివలనఁ బ్రయోజన మేమియును లేదని జయంతుని వాద మైయున్నది మొదటిది రెండవదియు నొకే జాతికిఁజెందిన వగుటచే రెండవదాని దర్శనము మొదటి దానిని స్ఫురింపఁజేయు నన్నచో నపుడు ప్రథమదర్శనమందే సామాన్య లక్షణములు, వ్యక్తిగతలక్షణములు రెండునుగూడఁ దెలియునని స్పష్టమగుచున్నది సామాన్యవిశేష లక్షణముల జ్ఞానము నిర్వికల్పక దర్శనములో నస్పష్టముగాను, సవికల్పకదర్శనమందు సుస్పష్టముగాను నుండును మన మొక ప్రత్యేకవిషయమును జూచినపుడు మనకు సామాన్యలక్షణజ్ఞాన ముదయించునను విషయములో బౌద్ధులైనను వ్యతిరేకము చెప్పరు ఇపు డుదయించుసమస్య యేమనఁగా నట్టిజ్ఞానమున కాధారమేమి? అది ప్రత్యేకవ్యక్తి గతమైనదా, దానినుండి వేఱైనదా? నిత్యమా, అనిత్యమా, దృశ్యమా అదృశ్యమా? యనునది, ఏలన, మన జ్ఞానములోఁ విశిష్టత యున్నచో మన జ్ఞానవిషయములోఁగూడ నట్టి విశిష్టత యుండవలెను [౧] వ్యక్తిగతలక్షణముకంటె సామాన్యలక్షణము

---

౧ విషయాతిశయ వ్యతిరేకేణ ప్రత్యయాతిశయానుపపత్తేః॥ (న్యాయమంజరి పు ౩౨౪)

భిన్నమైనది, అది సర్వసామాన్య లక్షణముగావున నిత్యమైనది వ్యక్తులు జననమరణములను గలిగియున్నవి, అవి దర్శింపఁబడినను, ననుమా నింపఁబడినను యథార్థములే ౨ సవికల్పకదర్శనము దర్శనవిషయ నామపూర్వస్మృతిపై నాధారపడునుగాని, విషయేంద్రియ ప్రత్యక్ష సం యోగముపైఁగాదను వాదము ఖండింపఁబడెను ఎట్లనఁగా సవికల్పక దర్శనమందు స్మృతియు నింద్రియ వేదనమును గలిసియున్నను ముఖ్యమైనది యింద్రియ సంయోగము స్మృతి, సహాయభూతము మాత్రమే ఒక జ్ఞానక్రియ దార్శనిక మగునో కాదో యను విషయము నింద్రియప్రకోప మున్నదో లేదో చూచితెలిసికొనవచ్చును ౧

---

౨ న్యాయమంజరి పుటలు ౩౦౯-౩౧౧ ౩౧౫ ౩౧౪ పోల్చు న్యాయవాదమును నెయింటుథామస్ భావమును, మానవుని జ్ఞానమునకుఁ బ్రధానలక్ష్యము బుద్ధీంద్రియములు గలిపి నిర్మించు సమన్వయసిద్ధమగు నేకత్వము, ఇంద్రియజ్ఞానము స్థూలవ్యక్తిత్వమును బుద్ధి, సూక్ష్మము నాంతరంగికమునైన యేకత్వము నొసఁగును జ్ఞానవిషయము నందుఁ గూటస్థమగు వస్తుసారమును గ్రహించు నంతర్దర్శనమును, పృథగ్రూపములనిచ్చు నింద్రియజ్ఞానమును గలవు దేకార్టే చెప్పురీతి నది కేవలము వస్తుసారమునుగాదు వ్యవహారిజ్ఞానవాదులు చెప్పురీతి నది కేవలమింద్రియవిషయమునుగాదు మనము వస్తువుల నెఱుఁగుదుము అవి సమూర్తములైన గుణసారములును గావు, భావాత్మకములగు రూపములును గావు, సామాన్యలక్షణములను వస్తువులనుండి వేరుపఱచుటవలన వస్తువులలో రెంటికిఁగల నిత్యసామరస్యమును గోల్పోవుదుము

౧ న్యాయకందళి॥ పుట ౧౯౩ పార్థసారథిమిశ్రుఁడు చెప్పినాఁడు సవికల్పమపి అనుపరతేంద్రియ వ్యాపారస్య జాయమానం అపరోక్షావభాసత్వాత్ ప్రత్యక్షమేవ (శాస్త్రదీపిక పు ౧౯౪)సవికల్పకదర్శన మపరోక్షము విశదముగాఁ గన్పట్టు నట్టిది కాదని బౌద్ధులు వాదింతురు అది దానికిఁబూర్వమే కలిగిన నిర్వికల్పకదర్శన సంబంధమాత్రముననే యట్లు గోచరించునని యీ భావము నిరాధారము బౌద్ధవాదమును ప్రభాచంద్రుఁడును విమర్శించెను అస్పష్టత సవికల్పక దర్శనములకే ప్రత్యేకలక్షణము గాదు దూరమున గాని, మైకా తలుపులచే నవరోధము పొందిన వస్తువులు, సవికల్ప నిర్వికల్పక దర్శనములు రెంటిలో నస్పష్టముగానే గోచరించును పూర్వము దర్శింపఁబడినదానినే తిరిగి దర్శించుటను కారణమున సవికల్పక దర్శనములు యథార్థములు గావన్నచో నిప్పు డనుమానమును నట్టి దోషము గలదే యగును ఏలన నందుఁ బూర్వము సర్వసామాన్య లక్షణయుక్తమైనదని గ్రహించినదానినే తిరిగి తెలియుట లక్షణ మున్నది బౌద్ధుల సిద్ధాంతము ననుసరించి వస్తువు లన్నియు క్షణికములు, అందుచే దర్శనమునకే యవకాశము లేదు అనుమానమందైనను, వస్తువుయొక్క విశిష్టవ్యక్తిత్వమును మనము

వస్తుయాథార్థ్యభావములను గూర్చి బౌద్ధులకును నైయాయికులకును భేదము ప్రధానమైయున్నది. బౌద్ధులకు యథార్థమైనది 'ఇది' యనునది, ఇది క్షణికము, వ్యక్తిగతము, దేశకాలములందు వ్యాప్తి లేనిది 'సర్వం పృథక్' సంబంధము లన్నియు బాహ్యమునుండి చొప్పింపఁబడిన యూహాకల్పనలు. దీనికి వ్యతిరేకముగా నైయాయికుని దృష్టిలో, యథార్థవస్తువు, క్షణిక గుణముగాదు, గర్భమం దనేకత్వముగల పృథక్పదార్థము. అది యనేకత్వమును గలిగి యున్నను నొకటి, అనేకములో నది యేకము, ఇతర వ్యక్తులతోఁ బోల్చిన నది యొక ప్రత్యేక వ్యక్తియే, తన యంతర్గత భిన్నతలో నది సామాన్య లక్షణ లక్షితము, ఈ సమానత్వముచే నదియొక జాతికిఁ జెందును. ప్రతివ్యక్తికిని రెండు లక్షణములు నున్నవి, అణుమాత్ర పృథక్పదార్థములో భిన్నత లేదు, అది వ్యాప్తి లేనియొక కేవల సంబంధ మాత్రమే యనుట మన యనుభవములోఁ బరీక్షించుటకు వీలులేని నిరాధార విశ్వాసము. ఏకత్వ భిన్నత్వము లొక పూర్ణతలోని యంశములు, అవి వేరుగా నుండుట సత్యమే. మన యింద్రియ దర్శనములో వస్తుగుణములు, సంబంధములు రెండు నున్నవని యభినవ మన తత్త్వశాస్త్రము న్యాయవాదము నంగీకరించుచున్నది.

ఇంద్రియములకుఁ గలుగు వేదనారూపములే, జ్ఞానముయొక్క మూలపదార్థము లగుటచేఁ బరమ సత్యము లను భావము బాహ్యదృష్టికి గోచరించును. కాని మానవుని యపరిణతానుభవమే వస్తుయాథార్థ్యమని మన మంగీకరింపఁజాలము. గుట్టలుగాఁబడియున్న రాళ్ళు, కట్టెలు, ఇటుకలుఁగలిసి గృహము కానేరదు. ఇంద్రియవేదనలే జ్ఞానము కాదు. ప్రస్తుత క్షణమునకు మాత్రమే చెందిన వ్యక్తిగతభావమే యున్నదను సిద్ధాంతము విజ్ఞానజీవిత మంతయు నూహాగానమని తలఁచి, తన బుద్ధిశక్తి కాత్మహత్యయే యవసాన లక్ష్యమొనర్చును. నిష్క్రియాత్మకమైన యొకటియే యథార్థానుభవమని బౌద్ధులు చెప్పుదురు.

తెలిసికొనుటలేదు. కాని యింద్రియమాత్రముచే ననుభవసిద్ధమగు జ్ఞానము దోషయుక్తము గాదు. శబ్దముండుటవలనఁగాని, భావకల్పిత సంబంధములవలనఁ గాని, యొక జ్ఞానము నిరర్థకము గాదు. సవికల్పక నిర్వికల్పక దర్శనములు రెంటికిని దోషావకాశమును వ్యావహారిక సామర్థ్యమును గూడ సమానములే.

సమాలోచనము పొందునియు దానినుండి మనము విముక్తులము గావలెననియు వారు బోధింతురు వర్తమానక్షణమే సత్యమను వారి వాదదీక్ష కేవల భ్రాంతిమయము సత్యాంశలోలత్వమా సమాలోచనా శూన్యతకాదు నా కెట్టయెదుటఁ గన్పట్టున దొక నారింజపండని నేను చెప్పుటలో నేనెట్టి సమాలోచన మహాపాపమున కొడిగట్టు నుత్సాహపరవశ త్వమును బ్రదర్శించుటలేదు సమాలోచనము మానవమానసమునకు సహజలక్షణము మానవుని మనస్సొక శూన్య మందిరము, నందు వేద నలు ప్రవేశించుననుట యుక్తముకాదు ప్రతివర్తనము మన యింద్రియ ములకు గోచరించు వేదనలయొత్తిడివలనఁ గలుగు ఫలితమే మనకుఁ బుట్టుకతోడనే యాలోచించు స్వభావమును వచ్చినది మనము చూచిన దానిఁ గూర్చి యాలోచింపకుండ నుండఁజాలము వేదనలు స్వచ్ఛ ముగా మనకు లభింపవు అవియొక ద్రవ్యలక్షణములుగా మనకు గోచ రించును ఇతర లక్షణ సముదాయముతోఁగూడి యవి మనకు దర్శన మిచ్చును శుద్ధమైన సూక్ష్మతమ వర్తమాన క్షణమున కస్తిత్వము లేదు దేశములో నొక సూక్ష్మతమదేశము దేశాంతరములవేఁ బరీతమై 'యున్నట్లే' ప్రతిక్షణము నెడతెగని కాలప్రవాహములో నితర క్షణ ములతోఁ గలిసి ప్రవహించును, ఇంద్రియజ్ఞానమునుండి బుద్ధిజ్ఞానమును వేరుచేయు బౌద్ధయత్నము నిష్ఫలము, ఏలన నవి భిన్నవ్యాపార ములుగావు ఇంద్రియవిషయ వేదనలు భిన్నరూపములుగాఁ గలిసి, జ్ఞానప్రపంచ నిర్మాణమును జేయుచున్నవి, వానికి సంబంధము లున్నవి, వానిని మన జ్ఞానముచే విడఁదీయుచున్నాము, వానిని మన జ్ఞానక్రియ లచే మార్చుట లేదు ఇంద్రియసోపానమున మనకుఁ గొంత యస్పష్ట ముగాఁ దెలియునది బుద్ధి సోపానమున సుస్పష్ట మగుచున్నది సత్యము సంబంధసహితము, సహేతుకము సత్యముయొక్క పూర్ణ స్వరూపము కేవల మింద్రియజ్ఞానమునకుఁ గాని, కేవలబుద్ధిజ్ఞానము నకుఁ గాని లభించునదికాదు పూర్ణవ్యక్తికే పూర్ణసత్యము గోచరిం చును

ధర్మకీర్తి చతుర్విధదర్శనముల నంగీకరించును, ఇంద్రియ జ్ఞానము, మనోవిజ్ఞానము, జీవవిజ్ఞానము, యోగిదర్శనజ్ఞానము,

ఇంద్రియజ్ఞాన మింద్రియ వ్యాపారఫలితము, మనోవిజ్ఞానము నింద్రి
యజ్ఞానమునకు మఱుక్షణమున నుదయించు నేకసంతానమునకుఁ జెంది
నది అది యింద్రియవ్యాపారమున కనంతరము కల్గు రూపజ్ఞాన
ముగా గోచరించుచున్నది, ఏలన ధర్మోత్తరుఁడు వ్రాసినాఁడు, "అక్షణ
ఎటు నేత్రము తన పనిని మానునట్టి మానసికదర్శన మారంభము
కాదు ఏలన నేత్రము పనిచేయుచున్నయెడల మన కింద్రియవిషయ
ములయొక్క రూపములు దర్శన మిచ్చుచునేయుండును ౧ అంతరంగ
మందలి సుఖదుఃఖదర్శనములు మూఁడవ రకమునకుఁజెందిన స్వసంవేదనా
రూపములు మనము జీవాత్మ నది యనుభవించు సుఖ దుఃఖావస్థా
రూపములలో దర్శింతుము ఇది ప్రత్యక్షసాక్షాత్కారము, ఇందు
బుద్ధిసంసర్గము లేదు గావున నిర్దోషానుభవము మానసికానుభవము
అన్నిటి నది యనుగమించును దర్శనము అన్నిటికి లక్షణములై
గోచరించు భావావేశ సన్నిహితత్వాభిమానిత్వములు జీవాత్మ విజ్ఞాన
లక్షణము లని ధర్మోత్తరుఁడు చెప్పెను అర్వాచీనన్యాయము ననుస
రించి, యీ లక్షణములు విజ్ఞానమునఁ బ్రవేశించు ననంతరవ్యాపారము
లని భావింపఁబడెను గంగేశుని యుద్దేశములో, "ఇది యొక ఘట
మని నే నెఱుఁగుదు"నని మనము చెప్పునప్పుడిట్టి విజ్ఞాన మున్నదని
తెలియును సవికల్పకజ్ఞాన మొక వస్తువుయొక్క జ్ఞానము మాత్రమే
కాని "ఆ వస్తువును నే నెఱుఁగుదు" నను జ్ఞానము వేరు మొదటి దానిని
'వ్యవసాయము', రెండవదానిని 'అనువ్యవసాయము' నందురు
"ఇది యొక ఘట"మనునది జ్ఞానము, ఇది యొకఘట మని నే నెఱుఁగు

---

౧ యచ్చ మనోవిజ్ఞానం ఉపరతవ్యాపారే చక్షుషి ప్రత్యక్ష మిష్యతే వ్యాపార
వతి తు చక్షుషి యద్రూపజ్ఞానం, తత్సర్వం చక్షురాశ్రితమేవ న్యాయబిందు టీక పుట ౧౪
[illegible] నెమనుని భావము మనసు రెండు రూపములలో వేదనల గాంతుము
మూలము [illegible] తత్సహాయరూపము మూలవేదన ఇంద్రియస్పందమున్నంతసేపు నుండి
యింద్రియస్పందము నిలిచినచో నదియుఁ బోవును కాని యది సముద్రమునందలి
తుఫాను వెళ్ళి [illegible] పోయిన వెనుక నది కలుగఁజేసిన తరంగములు క్రమముగా
శాంతించినట్లు, శాంతించును మూలవేదన తాను గతించిన వెనుక నొక చిహ్నమును
విడిచిపోవును అది కొన్ని సందర్భములలో నింకొక వేదన నుదయింపఁజేయును అది
మూలవేదన [illegible] తత్సహాయకరూపము చూడు నెమన్సునెమిక్ సైకాలజీ

దు''నని ౧ చెప్పుట అనువ్యవసాయము ప్రతి విజ్ఞానరూపమునందు నొకవస్తువు దృశ్య మగుటతోఁబాటు జీవాత్మ వ్యాపారమును బహిర్గతమై గోచరించునని సాంఖ్యవేదాంతములు విశ్వసించును ౨ ధర్మకీర్తిసమస

---

౧ దీపిక ౩౪

ఒకవస్తువుయొక్క జ్ఞానసూచకత్వముమండి యా వస్తు జ్ఞానక్రియ భేదించునని చెప్పు కుమారిలుని భావమునకు న్యాయవైశేషిక భావము వ్యతిరేకమైనది జైనులు, వేదాంతులు, కొందరు బౌద్ధులు, జ్ఞానక్రియ తన్నుఁదానే తెలిసికొనునని చెప్పిరి న్యాయవైశేషిక భావము ననుసరించి, జ్ఞానక్రియ, తనపైఁదానే ప్రసరించి, తన్నుఁ దెలిసికొనఁజాలదు అది పరప్రకాశకముకాని స్వప్రకాశకముగాదు ఒకజ్ఞానక్రియ యింకొకదానిచేఁ బ్రకాశిత మగును ఏలన నది యప్పుడు జ్ఞానవిషయమగును (జ్ఞానమ్ జ్ఞానాంతరవేద్యం ప్రమేయత్వాత్ పటాదివత్) దీనినిగూర్చి జైనులిచ్చిన విమర్శనిట సంగ్రహముగా చేర్కొందుము (౧)సుఖము తన్నుఁదానే తెలియునట్లు, దైవజ్ఞాన మితరాధారము లేకుండఁ దన్నుఁదానే యెఱుఁగునట్లు, ఆత్మయొక్క ప్రతిజ్ఞాన క్రియయు నాత్మజ్ఞానసహితమే అట్లు కాదేని యొక జ్ఞానమును దెలియుట కింకొకటి దానిఁ దెలియుటకు నింకొకటియు నిట్లనంతజ్ఞాన క్రియావసరముగలిగి, యీ వాదము దోషయుక్త మగును (౨)దేవుని యందు రెండు జ్ఞానరూపము లున్నవనియు నొకటి విశ్వము నెఱుఁగు ననియు, రెండవది మొదటిదాని నెఱుగు ననియుఁ జెప్పు నీయనవాదము సులభముగా ఖండింపఁబడి ది రెండవ జ్ఞానరూపము దృశ్యమా కాదా? దృశ్యమైనచో దాని నదియే చూచెనా యింకొకదానిచేఁ జూడఁబడెనా దాని నదియే చూచినచో మొదటిదానినే మన మట్టి శక్తికలదని చెప్పవచ్చును ఇంకొకదానిచే దర్శింపఁబడిన దన్నచో వ్యర్థవాద మగును రెండవదానిని మొదటిది దర్శించు నన్నచో శాఖాచంక్రమణ మగును రెండవది దర్శింపఁబడక, మొదటిదానినిఁ జూచినచో మొదటిదిమాత్రము రెండవదానితో నిమిత్తములేకుండ విశ్వము నంతను దర్శింపలేదా? దైవజ్ఞానము స్వప్రకాశకమని మన మంగీకరింపవలెను విశ్వమునంతను దెలియుచుఁదన్నుఁదానును దెలియును ఈ విషయములో దైవ మానవజ్ఞానములకు భేదములేదు స్వపరప్రకాశకత్వము విజ్ఞాన సహజలక్షణము అది మానవవిజ్ఞానమైనను దైవజ్ఞానమైనను సరే, సర్వజ్ఞుల యొక్కటి మాత్రము దైవజ్ఞానమునకు లక్షణము (౩) ప్రత్యక్షానుమానములవలన ననువ్యవసాయజ్ఞానమున్నట్లు సాక్ష్యములేదు ఆత్మతో మనస్సంయోగమనువ్యవసాయమునకుండు నను న్యాయశాస్త్రభావము గ్రాహ్యము కాదేల? మానసాస్తిత్వము ఋజువు కాలేదు (౪) ఒకజ్ఞాన మింకొకదానిచేఁ దెలియఁబడునెడల, మొదటిదున్నంతకాలము రెండవ దుదయించదు ఏలన జ్ఞానక్రియ లొకదానివెనుక నొకటి వచ్చునవి మొదటిది నశించినవెనుక రెండవది రాదేలన నది చూచుట కేదియును లేదు మొదటిదాని యభావము నది దర్శించు నన్నచో నది చంద్రద్వయ దర్శనమువలె భ్రాంతియే యగును (౫)రెండవది దర్శింపఁబడుచో వ్యర్థవాద మగును దర్శింపఁబడనిచో నదృష్ట

రించి, మన యింద్రియజ్ఞానాతీతములైన చతుర్విధ బౌద్ధసత్యములను, బుద్ధిజ్ఞానముచేఁ గలుషితము ౧ గానట్టియు, నిర్వికల్పకదర్శనమే యైనను, యోగదృష్టిచేతనే చూడఁగలమని చెప్పఁబడెను దర్శనము వివిధ పరిమాణములు గలది గాఢాంధకారములోని వస్తువులను పిల్లులు చూడఁగలవు, రాబందులు దూరమునుండి తమ యెరను గుర్తించును అనవరత ధ్యానసాధనముచే, మన మింద్రియాతీత దృష్టిని వికసింపఁ జేసికొని, తన్మూలమునఁ బరోక్షాపరోక్ష వస్తువులను, గతభావిదశలను దూరమున మఱుఁగుపడిన ౨ వానిని పరిశీలింప వీలగును ఇట్టి యుత్తమ యోగిదృష్టి, యప్రయత్నపూర్వకమైన సద్యోదర్శనము మనకు విచిత్రమైనది యోగులకు సహజమైనది మన యాశ్చర్యచకితములైన నేత్రములకు క్లిష్టతమము సూక్ష్మతమమునైన విషయము వానికిఁ గరతలామలకమై గోచరించును మనము చూచు విషయము యోగి దృష్టికి రూపాంతరమునొంది స్వచ్ఛమై కన్పట్టును ఈ విధముగా మనకు మిక్కిలిస్థూలదృష్టిలో నింద్రియజ్ఞానమును, మిక్కిలి సూక్ష్మమైన యోగిదృష్టిలోఁ బూర్ణజ్ఞానమును గలవు మొదటిది ప్రాకృత మానవుని బాల్యదృష్టి, యేకజన్మునికుండు జ్ఞానము, రెండవ దాత్మజ్ఞాని దృష్టి, ద్విజన్ముని జ్ఞానము ఆత్మసాక్షాత్కారమున కవసరమగు తీవ్ర కృషికిఁ బూర్వము మొదటి దుండును, ఆ కృషిఫలించుటతో రెండవది లభించును అఖండజ్ఞానముతోఁగూడిన యాంతరంగిక పరిశోధనము

మై రెండవది మొదటిదాని నెట్లు చూచును అనఁగా నాజ్ఞానము నింకొకని నాకుఁ దెలియని జ్ఞానము చూచునన్నమాట (౯)ఇంద్రియము లదృష్టములు, కాని యవి వస్తువులను దెలుపును [illegible] యదృష్టద్వితీయజ్ఞానము మొదటి దానినిఁ దెలుపునను వాదము యుక్తము కాదేలన మొదటిది స్వప్రకాశకము కాకున్నను బాహ్యవస్తువు నది తెలియఁ జేయుననను వాదమును న్యాయవైశేషిక విరుద్ధము (ప్రమేయకమలమార్తాండము పుట ౩౪)

౧ మఱియుఁ జూడ న్యాయబిందు టీక పుటలు ౧౪ ౧౫ చూడు వైశేషికసూత్రములు [illegible] పుట ౮౧

౨ న్యాయమంజరి పుట ౧౦౩ యోగశక్తుల దైవకటాక్షమునఁగూడ లభించునని భాసర్వజ్ఞుని యభిప్రాయము

నుండి యిది ప్రసవించును సర్వసమన్వయ సంపూర్ణమైన ౧ సత్యమును యోగి దర్శించును యోగి దృష్టికిని దైవదృష్టికిని భేదము గలదు మొదటి దుత్పన్నము, రెండవది నిత్యము ౨

గంగేశుఁడు లౌకికాలౌకిక దర్శన భేదమును జెప్పెను అలౌకిక దర్శనము మూఁడు విధములు, సామాన్యలక్షణ జ్ఞానలక్షణ యోగములు ౩ మూఁడవది యోగిదర్శనము వ్యక్తులయొక్క సమానస్వభావమును జెప్పునది సామాన్యలక్షణము ప్రాచీన న్యాయ దర్శనము సామాన్యలక్షణము దర్శింపఁబడునని యంగీకరించును సామాన్య లక్షణ దర్శనమునందు బుద్ధివ్యాపారమునకుఁగల ప్రాముఖ్యమును గంగేశుఁడు గుర్తించెను ఒక వ్యక్తియొక్క సామాన్య లక్షణజ్ఞానమువలన నట్టి లక్షణముగల సర్వకాల సర్వదేశవ్యక్తులను మనకుఁ దెలియును అట్టి వ్యక్తి జ్ఞానము సర్వవ్యక్తులనుగూర్చియు-ధూమమునుగూర్చి యను కొందము-తెలియుటవలన సర్వజ్ఞత్వము లభించునని భావింపవలసి యున్నదను నాక్షేపణమునకు, మన మట్టి వ్యక్తుల సామాన్య లక్షణమునే తెలియుదుము కాని, వాని పరస్పరవిభేదములను గా దని విశ్వనాథుఁడు సమాధాన మిచ్చినాఁడు సామాన్యలక్షణజ్ఞాన మింద్రియజ్ఞానము కాదు, ఏలన, మనము చూచిన ధూమమువంటి ప్రత్యేకోదాహరణము లేకున్నను దానిని గ్రహింపవచ్చును విశిష్ట సామాన్యలక్షణములు రెండు నచట నుండి ప్రత్యక్షదర్శన విషయము లగుచున్నవి సామాన్యము మనఃకల్పితము కాదు, విశిష్టవస్తువుల సారరూపము ఈ విశేష సామాన్య లక్షణ సంబంధస్వరూపము సమవాయ మని చెప్పఁబడెను సామాన్య లక్షణజ్ఞానము, అనుమానవిధాన ఫలితముగా ౪ సర్వసామాన్య సంబంధ

---

౧ ధ్యానశక్తిచేఁ గలుగు యోగుల అర్షజ్ఞానమును ప్రతిభ యనియు చెప్పుదురు కాని ప్రతిభ యనగా సామాన్యమానవులు నప్పు డప్పుడు పొందు నతీంద్రియజ్ఞానరేఖల కర్థము ఎ ప్ర పు ౨౫౮

౨ ప్రశస్తపాదుఁడు యోగిదర్శనము రెండు విధము లనెను (వ ప్ర పుట ౧౮౭ న్యాయకందళి పుట ౧౯౫ మఱియుఁజూడు ఉపస్కార ౯ ౧ ౧౧)

౩ మఱియుఁజూడు లౌగాక్షి భాస్కరుని తర్కకౌముది పు ౯ విశ్వనాథుని భాషాపరిచ్ఛేదము పుటలు ౬౨-౬౬

౪ వేదాంతపరిభాష ననుసరించి, అలౌకిక ప్రత్యక్షము నంగీకరించినచో అనుమానాద్యన్య ప్రమాణము లనవసరములగును

ముల కవకాశ మిచ్చుచున్నది చందనవృక్షసుగంధమును మనము గ్రహించునపుడు మనకు జ్ఞానలక్షణ ప్రదర్శితమగును, దానిని మనము కేవల దర్శనమే చేసినపుడు, నేత్రేంద్రియవ్యాపారము పూర్వపరిమళ స్మృతిని గలిగించి మన స్సంయోగమును గల్పించును, ఇది పరోక్షదర్శనము దీనిని స్మృతిజ్ఞానమనియు నందురు

జైనులు దీని నొక మిశ్రమజ్ఞాన రూప మందురు ఇందు చందన దర్శనము, దాని పరిమళభావమును గలిసి యున్నవి, కాని యీ ప్రత్యక్ష పరోక్షదర్శనాంశములు తమ వ్యక్తిత్వము నీ మిశ్రమజ్ఞానము నందుఁ గోల్పోవని వేదాంతపరిభాషా గ్రంథ ముగ్గడించును నైయాయికుఁడిట్టి మిశ్రమ విజ్ఞానరూపముల నంగీకరింపఁడు ప్రతిమనః క్రియయు నేకము, మన స్సణురూపమగుటచే రెండు కార్యము లొకసారి జరుగవు అందుచే సుగంధచందనమును నేత్రేంద్రియము దర్శించుట యను క్రియ యొకే మానసిక క్రియ, తత్పూర్వము కంటికిఁ జందనము గోచరించుట, పూర్వపరిమళ జ్ఞానస్మృతి కలుగుటయు నుండవచ్చును నేత్రేంద్రియ దర్శనవ్యాపారము పూర్వసుగంధస్మరణ మను గుణము గలిగి, ప్రస్తుత సుగంధచందన దర్శనము సంభవించుచున్నది ఇందు నేత్రేంద్రియ వ్యాపారము కంటె మనోవ్యాపారమే ముఖ్యమైనది ౧ ఈ దృశ్యమున కభినవ మనస్తత్త్వశాస్త్రము భావసహవాససిద్ధాంతము కారణమని చెప్పును యోగజలక్షణ ధ్యానజన్యము

"నేను జూచిన ఘట మిదియే" యను వాక్యాదులందు మనకుఁ బ్రత్యభిజ్ఞాస్వరూపదర్శన మగును న్యాయశాస్త్రకర్తలు దీనినిఁ జర్చించిరి ప్రత్యభిజ్ఞ, దర్శింపఁబడిన ఘటప్రత్యక్షజ్ఞానమును, బూర్వము చూచిన ఘటస్మృతియు నను రెండు జ్ఞానక్రియల సమ్మేళన సంజాత భ్రాంతియా? ప్రభాకరుఁడు తలఁచునట్లది యొకభాగము దర్శనము, నింకొకభాగము స్మృతియునైన జ్ఞానైకరూపమా? లేక నది శుద్ధ స్మృతియా? లేక శుద్ధమైన దర్శనమా? (అనుభూతి) అది యింద్రియ మనోజ్ఞానముల సముచ్చయరూపమని బౌద్ధులు తలంతురు ౨ అది

౧ చూడు న్యాయమంజరి॥ పుట ౪౬౧ శ్రీధరుని న్యాయకందళి॥ పు ౧౧౩

౨ మఱియుఁజూడు, ఖండన॥ ౧ ౧౪

కేవల మింద్రియ జ్ఞానమును గాదు, కేవల మనోవిజ్ఞానమును గాదు, ఏలన దాని కారణము కేవల మింద్రియ వేదనయే కాదు, ఏలన భూతకాల వస్తువుతో నింద్రియ సంయోగ ముండదు, మఱియు నదియొక సంస్కార మును గాదు, ఏలన నీ ప్రత్యభిజ్ఞయందు "ఇది" యను విజ్ఞానము నున్నది అది రెంటియొక్క మిశ్రమమునుగాదు, ఏలన రెండు వ్యాపార ములు భిన్నములు, రెండు భిన్నఫలితములను గలిగి యున్నవి ప్రత్యభిజ్ఞానరూపము కేవల మేక జ్ఞానక్రియా రూప మన్నచో, దాని విషయస్వరూప మెట్టిది? అది భూతవిషయము కా దేలన, నప్పుడు స్మృతి కిని ప్రత్యభిజ్ఞకును భేద ముండదు. అది యొక భావివిషయమునుగాదు, ఏలన నప్పుడు ప్రత్యభిజ్ఞయు నూహాకల్పనము నొకటి యగును, అది యొక వర్తమాన విషయమును గాదు, ఏలనఁ బ్రత్యభిజ్ఞ యనగా నొక ప్రస్తుత వస్తువును, పూర్వవస్తువుగా గుర్తించుట, అందుచే నది భూత వర్తమాన భవిష్యద్వస్తువను టాత్మవిరుద్ధ ప్రసంగ మగును అందుచే నైయాయికుఁడు ప్రత్యభిజ్ఞ యనగా నొక విశేషణ యుక్తమైన దర్శన మనును, దీనివలన వర్తమాన వస్తుజ్ఞానము, పూర్వస్మృతిజ్ఞాన విశేషణ యుక్తమై లభించును మన మొక వస్తువును జూచి యది మనము పూర్వము చూచినదే యని గుర్తింతుము[1] పూర్వోత్తర మీమాంసా వాదు లీ సిద్ధాంతము నంగీకరింతురు జైనులు ప్రత్యభిజ్ఞావస్థ, అస మ్మిశ్రిత మయ్యును, దర్శనమునకును, స్మృతికిని భిన్నమైన లక్షణము కలదని వాదించిరి ప్రతిదర్శనము నొక యనుమానాంశమును గలిగి యున్నది మన మొక వృక్షమును జూచినపుడు, మనము నిజముగా వృక్షములోని యొక భాగమునే (ఏకదేశము) చూతుము ఇంద్రియాను భవమును, భావార్థముతో మేళవించి, వృక్షమును దర్శింతుము[2] పూర్వము వృక్షమునంతను జూచిన స్మృతియు, నాస్మృతి వలన నిప్పుడు చూచిన భాగమును గలిపి, మన మొక యనుమాన జ్ఞానమునుగాంతుము. ఇది ప్రతిదర్శనము యొక్కయు లక్షణము స్మృతియు, ననుమాన మును సహాయకములు, ఇంద్రియానుభవము ప్రధానము ఇంద్రియ సంయోగముచే మనకెట్టి మానసికదశ కలిగినను నది యొక దర్శన మగును స్మృత్యనుమానాద్యంశము లందేమి కలిసిన నిబ్బంది లేదు

[1] చూడు న్యాయమంజరి పుటలు ౪౪౭ ౪౬ మితభాషిణి (విజయనగరము సంస్కృతహారావళి) యిట్లుచెప్పును యం దేవపిక్త ఇతి అతీత వర్తమాన కాల విశిష్ట విషయకం జ్ఞానం ప్రత్యభిజ్ఞా

[2] న్యా భా॥ ౨,౧,౩౦ ౨,౧,౨౧-౩౨

గౌతముని యింద్రియజ్ఞాన నిర్వచనము దానిని విపర్యయ దోషరహిత లక్షణయుక్త మొనర్చినది సకలేంద్రియ దర్శనములును నిర్దుష్టములు గావు మన సహజదర్శనమందీ యంశము లున్నవి (౧)దర్శనవిషయము (౨) బాహ్యావరణము, నేత్రేంద్రియ వ్యాపారమునందుఁ గాంతి మున్నగునవి, (౩) విషయమును దర్శించు నింద్రియము (౪) జీవాత్మ ఇందేది సక్రమముగా లేకున్నను దర్శనదోషములు గలుగును బాహ్యవస్తు దోషములకుఁ గారణములు చలనము, సామ్యమును గావచ్చును సామ్యమువలన ముత్తెపు చిప్పను వెండిగాఁ జూతుము కాంతి మందగించినచో వస్తు వస్పష్టముగాఁ గోచరించును మనకు నేత్రరోగాది దోషము లున్నచో మన దర్శనమును దోషయుక్త మగును మన స్సన్యథా వర్తించుచున్న యెడలను, లేక మన జీవాత్మ భావోద్రిక్తమైనను, భ్రాంతిజనించును ౧ భ్రాంతిహేతువులు మూడు రకములు (౧) ఇంద్రియదోషము, స్వర్ణవర్ణకలుషిత నేత్రము, (౨) సంప్రయోగ దోషము, అనగా నొక వస్తుభాగమే గోచరించుట (౩) సంస్కారదోష మనగా, మానసిక వ్యాపారదోషము, అనవసరములైన స్మృతులు సవ్యదర్శనమును నిరోధించుట మన మొక రజ్జువును జూచుచున్నపుడు పూర్వ సర్పస్మృతి వలన సర్పభ్రాంతి కలుగుచున్నది ౨

స్వప్నము లింద్రియవిషయ లక్షణములు గలిగియున్నవి అవి బాహ్యాభ్యంతరములు ఇంద్రియప్రకోపములచే నంతరంగమం దణఁగి యున్న సంస్కారములను బున రుజ్జీవింపఁజేసి, తన్మూలముననను, పూర్వజీవిత పుణ్యపాపములవలనను నవి జనించును అరిస్టోటల్ ౩ కూడ నంగీకరించిన భావిదశా సూచకములగు స్వప్నములు విదేహ జీవుల ప్రవర్తనముచే లభించుచున్నవని చెప్పఁబడెను

జీవాత్మకుఁ గేంద్రాంగమైన మనస్సుతో సంయోగము కలిగి, పూర్వానుభవముయొక్క ఆంతరంగికసంస్కారముల సాహాయ్యమున

౧ న్యాయమంజరి॥ పుటలు ౮౮ ౯౯, ౧౭౩
౨ న్యాయబిందు టీక పు ౧౨
౩ గోంపెర్జు గ్రీక్ థింకర్సు వాల్యుము ౪ పు ౧౮౩

స్వప్నము ఉదయించునని కణాదసిద్ధాంతము ౧ ఇంద్రియములు నిద్రావశములై నిర్వ్యాపారములై, ౨ మనః కల్పితములగు నాంతరంగికదర్శనములవలన స్వప్నము ఉదయించునని ప్రశస్తపాదు నభిప్రాయము పూర్వజ్ఞానసంస్కారము వలనను, దేహానారోగ్యావస్థల వలనను, నదృష్టశక్తులవలనను స్వప్నములు జనించు ననియుఁ జెప్పఁబడెను స్వప్నములు కేవలము పూర్వానుభవ పునఃప్రదర్శనములు గావనియు నవి జీవకేంద్ర ప్రకోపము లనియుత శ్రీధరుని మతము స్వప్నము లందింద్రియ వ్యాపారముకూడ నుండునని యుదయనాచార్యు నభిమతము తన తాత్త్వికసిద్ధాంతము ననుసరించి, ప్రభాకరుఁడు గతానుభవ పునఃప్రకటనములే స్వప్నములనియు, నవి స్మృతిప్రమోహములచే వర్తమానదర్శనములుగా గోచరించుననియుఁ జెప్పినాఁడు స్వప్న జ్ఞానమునకును, స్వప్నాంతికజ్ఞానమునకును భేదమున్నది, స్వప్నాంతికజ్ఞానమున స్వప్నవిషయమే యెఱుకకు వచ్చును భ్రాంతి రెండు విధములు, అధిష్ఠానములు గలది, లేనిది ఒక సుందరియందు వ్యామోహబద్ధుఁడైన వ్యక్తి, సర్వత్ర యామెరూపమునే దర్శించునను నీ యుదాహరణము నిరధిష్ఠానభ్రాంతిని దెలుపునని శ్రీధరుఁడు చెప్పినాఁడు ౪

అనుమానము

అనుమానమనగా 'అను-మానము' పరిమాణమును గొలుచునట్టిది అది యొక జ్ఞానమునుండి ప్రసరించు నింకొక జ్ఞానము లింగజ్ఞానమునుండి లింగిజ్ఞానము సంభవించును ప్రత్యక్షానంతరజ్ఞాన మనుమానమనియు జెప్పఁబడెను 'ప్రత్యక్షజ్ఞానము లేనిదే యనుమాన ముండ'దని వాత్స్యాయనుఁడు భావించినాఁడు ఒక ద్రష్ట నిప్పును ధూమమును సంబంధము గలవని చూచి, యింకొకసారి ధూమమును జూచినచో నగ్నియున్నదని

౧ వైశేషికసూత్రములు ౯-౨-౭-౮

౨ ప్ర ప్ర పుట ౧౮౩ ఉపస్కార ౯,౨౭

౩ మనోమాత్రప్రభావం స్వప్నజ్ఞానమ్

౪ న్యాయకందళి పు ౧౮౯

యనుమానించును ౧ ప్రత్యక్షానుమానజ్ఞానములకుఁ గొన్ని భేదముల నుద్ద్యోతకరుఁడు పేర్కొనినాఁడు (౧) యోగిదర్శనముతప్ప ప్రత్యక్షమంతయు నొకే రూపము, అనుమానమున ద్వైవిధ్యముగలదు (౨) ప్రస్తుతవిషయములకు సంబంధించినదియు, నింద్రియముల కందుబాటులో నున్నదియును మాత్రమే ప్రత్యక్షము, అనుమానము త్రికాలసంబంధి (౩) అనుమానమునకు సామాన్యసంబంధస్మృతి లేక వ్యాప్తి యుండవలెను, ప్రత్యక్షమున కట్టి దవసరము లేదు ౨ ప్రత్యక్షదర్శనము సాధ్య మగునేని యనుమానమునకుఁ దావు లేదు ౩ ప్రత్యక్షదర్శన విషయజ్ఞానమునకు విశేష మాలోచనావసరములేదు ౪ "ఏమియుఁ దెలియని విషయములఁగూర్చికాని, స్పష్టముగాఁ దెలిసిన విషయములఁ గూర్చికాని యనుమానమునకుఁ బనిలేదు, సంశయాస్పదవిషయములను గూర్చియే యనుమానము పనిచేయును "౫ ప్రత్యక్షదర్శనమున కలభ్యమైన వస్తుభాగములనుగూర్చి యనుమానము తెలుపును మనము చూచినది దానితో సంబంధముగల చూడనిదానిని సూచించును తన న్యాయసారమునందు భాసర్వజ్ఞుఁ డనుమాన మనఁగా నింద్రియముల కందుబాటులో లేని యొక విషయమును దెలియువలచుననియు, నట్టి విషయమున కింద్రియావరణములోని వస్తువులతో సంబంధముండుననియు నిర్వచనముఁ జెప్పెను శివాదిత్యు ౬ ననుసరించి గంగేశుఁ డొక జ్ఞానమునుండి లభించు నింకొక జ్ఞానమే యనుమాన మని నిశ్చయించెను

గౌతముఁ డనుమానము మూడు విధములని చెప్పెను పూర్వవత్, శేషవత్, సామాన్యతో దృష్టమ్ ౮ ఈ వర్గీకరణము నుండి వాత్స్యాయనుఁడు కొంత భేదమును జూపెను అనగా వాత్స్యాయనునికిఁ బూర్వమే

---

౧ న్యా॥భా॥ ౨, ౧, ౩౪ ౨ న్యా॥ వా॥ ౨, ౧ ౩ ౩ ప్రత్యక్షలా దనుమాన ప్రవృత్తేః। (శంకరుఁడు డి యస్ వి) ౪ ఘటోఽయ మితి జ్ఞాతుం నియమః కోఽన్వపేక్షతే ౫ న్యా॥భా॥ ౧ ౧ ౧ ౬ తత్త్వచింతామణి॥ ౨౮ పు ౨ పోల్చు మాణిక్యమండి యిచ్చిన అనుమాన నిర్వచనము సాధనాత్సాధ్యవిజ్ఞానమ్ (పరీక్షాముఖసూత్రమ్) ౭ సప్తపదార్థి పు ౧౬

౮ పూర్వమీమాంసాసూ॥ ము ౧ ౫ ౨ ౧ [illegible]

న్యాయసూత్రముల వివరణములో భిన్నాభిప్రాయము లున్నవని తెలియుచున్నది అనుమానమునందు మనము దృష్టమగుదాని నుండి తత్సంబంధియైన యదృష్టమగు దాని యొద్దకు గమింతుము ఈ దృష్టాదృష్ట వస్తు సంబంధము త్రివిధము అదృష్టవస్తువు దృష్టవస్తు కార్యమా? కారణమా? లేక రెండు నింకొకదాని కార్యములా? యను విషయములచే నీ భేదము వచ్చును మనము మేఘములను జూచి వర్షించునని తలఁచుట పూర్వవ దనుమానము ఇచటఁ బూర్వ వస్తువును జూచి పరము నూహింతుము ఇంతేకాక, పూర్వానుభవ మంతయుఁ గూడ నిం దుపయోగించును పొంగిన యేటిని జూచి, వర్షము కురిసి యుండవలెనని తలఁచునప్పుడు శేషవ దనుమానము ఇచటఁ గార్యమును జూచి కారణము నూహించితిమి వస్తు ద్వంద్వములో నొకదాని వలన నింకొకదానిని, యొక వస్తువులో నొక భాగమునుండి యింకొక దానిని, లేక కాని వానిని వేరుచేయుట వలన లభించు దానిని ననుమానించు జ్ఞానముకూడ నిందే చేరును శబ్దస్వరూప మొక గుణమను ననుమాన మిట్టిదని చెప్పఁబడెను శబ్దము సామాన్యవిశేషసమవాయద్రవ్యక్రియలలో నేదియుఁ గాదనియు నందుచే నది యొక గుణమనియు నిర్ణయింతుము ఒక కొమ్ములుగల జంతువును జూచి, దాని కొక తోకయు నున్నదని యనుమానించుట సామాన్యతో దృష్టాను మానమగును ఇది కేవల కారణధర్మముపై నాధారపడ లేదు అనుభవ సామాన్యస్వభావముపై నాధారపడినది ఉద్ద్యోతకరుఁడు దీని నంగీకరించి, కొంగలు కనబడుటచే నొకచోట నీరున్నదను నుదాహరణము నీ యనుమానమును సూచించుట కొసఁగియున్నాఁడు ఇంద్రియాతీత విషయములఁ దెలియుటకుఁగూడ నిది యుపయోగించును ౧

-౧ ఇందుఁ బూర్వ శేషశబ్దములు తర్కవాక్యమునందలి పూర్వోత్తరభాగములను నర్థములో వాడఁబడినట్లు తోఁచును, దీని యర్థమును గార్య కారణములుగా న్యాయము భావించెను (చూడు అచార్యధ్రువుని త్రివిధమ్ అనుమానమ్, ఓరియంటల్ కాన్ఫరెన్సు ప్రొసీడింగ్సు పూనా పుట – ౭౫)

౧ ఈయర్థ మసంభవమని కీత్ పండితు నభిప్రాయము

సూర్యుని వివిధ ప్రదేశములలోఁ జూచి, సూర్యునికిఁ జలన మున్నదని యనుమానింతుము సూర్యచలనమును మనము చూచియుండలేదు రాగద్వేషాది గుణములను జూచి, ఆత్మ యున్నదని గుర్తింతుము, కాని యాత్మ దృష్టముగాదు ౧

ఈ యుదాహరణముల వలన వ్యాప్తి లేక భిన్నవస్తుసంబంధావసర మున్నదని స్పష్టము ప్రతి వ్యాప్తియందును వ్యాపక వ్యాప్యము లున్నవి ఒక విషయికిఁగల యొక గుణము వేఱొక గుణముతో వ్యాప్తి లేక నిత్యసంబంధమును గలిగియున్న సత్యముపై నాధారపడి యనుమాన నిర్ణయ మేర్పడును పర్వతము నుండి ధూమమును జూచి, పర్వతము మండుచున్నదని నిశ్చయింతు మేలన ధూమాగ్నులు సర్వసామాన్యముగాఁ గలిసి యుండునని మనకుఁ దెలియుఁను, మధ్యమపథమైన ధూమము అనగా లింగపరిశీలనము వలన దూమము గల వస్తువుకూడ నగ్నిని గలిగి యున్నదని మనము తెలిసికొందుము ఉద్ద్యోతకరు ననుసరించి, స్మృతి సాహాయ్యముతోఁ ఁగూడిన లింగముపై

౧ భిన్నకాలములలో భిన్నప్రదేశములలోఁ గన్పించుచున్న కారణమున సూర్యునికి గతి యున్నదని చెప్పు వాత్స్యాయనుఁడిచ్చి యనుమానోదాహరణము సమంజసము కాదని యుద్ద్యోతకరుఁడు ఖండించినాఁడు ఏలన మనము సూర్యగోళములోని భిన్న భాగములనే చూచుచున్నాము కాని, సూర్యగతిని జూచుటలేదు పూర్వవత్ శేషవత్ సామాన్యతో దృష్టమను త్రివిధానుమానముల నుద్యోతకరుఁడు వేఱుగాఁ జూడక సక్రమమైన యొక యనుమానమున కవి యుపాంగములని తలఁచిన సంగతిని మనము మఱువ రాదు (౧) పూర్వవత్తనగా మధ్యమాంగములేక హేతువు, పూర్వలేక సాధ్యలేక నున్నతాంగము ననుసరించవలెను (౨) శేషవత్తనగా మధ్యమాంగ మున్నతాంగము నితర శేష విద్విషయములలోఁ దప్పక యనుగమించునని చూచియుండవలెను (౩) సామాన్యతోదృష్టా యనగా సామాన్యతః అదృష్టా యని విభాగించి, మధ్యమాంగము సాధ్యాసాధ్య భావములకు సమానము కారాదని యర్థము చెప్పినాఁడు వీనికిం దియుడియున్నవని సూత్రములోని చ శబ్దమువలన నిర్ణయించి, ప్రత్యక్షశబ్దప్రమాణ విరోధములు కాని లక్షణములుండవలెనని చెప్పెను ఈ యైదు లక్షణములు సక్రమమైన అన్వయవ్యతిరేకి యను ననుమానమందుండవలె ననియు, నాలుగు మాత్రమే కేవలాన్వయి కేవలవ్యతిరేక్యనుమానములందుండవలెననియు నిరూపించెను

౨ స్మృత్యనుగృహీతో లింగపరామర్శోఽనుమానమ్ (న్యా॥వా॥ ౧ ౧ ౫)

నాధారపడిన వాదమే యనుమానము, లేక హేతుదర్శన జ్ఞాన పూర్వకమై, సాధ్యముతో దానికి గల యవినాభావసంబంధస్మృతి యనుమానము, అనుమాన వాదాంశములు తర్కవాక్యములోఁ జూపఁబడినవి

౮ తర్కవాక్యరూపము (Syllogism)

తర్కవాక్యములోని పంచాంగము లివి, (౧) ప్రతిజ్ఞ, పర్వతము మండుచున్నది (౨) హేతువు లేక కారణము, పొగ వచ్చుచున్నది కనుక (౩) ఉదాహరణము, ఎచట నిప్పున్న నచటఁ బొగయుండును, వంటగది (౪) ఉపనయనము లేక ప్రయోగము, అట్లే యీ పర్వత మును (౫) నిగమనము లేక నిర్ణయ ప్రకటనము, కావునఁ బర్వతము మండుచున్నది ౧ ప్రతిజ్ఞ స్థాపింపవలసిన సిద్ధాంతమును మొదటనే ప్రకటించును సమస్యను నిర్ణయించి, అన్వేషణావధులను నిశ్చయిం చును స్థాపింప వలసిన సిద్ధాంతము మొదటినుండియుఁ గార్యక్రమ మార్గమును నియమించును, అనుమానప్రవృత్తి దానిని బలపఱచి సమర్థించును సిద్ధాంతమనగా నొక ప్రతిపాదనము, అదియొక సూచన మాత్రమే ౨ ప్రతిజ్ఞలోఁ జెప్పఁబడిన ప్రతిపాదనమునుగూర్చి యింకను దెలియవలెనను నాకాంక్ష లేనిదే హేతుచర్చయే లేదు ప్రతి పాదన మందు రెం డంశము లున్నవి ఒకటి చూచిన విషయము, ఇది సామాన్యముగా నొక వస్తువు లేక వస్తువుగా నంగీకరింపఁదగిన యొక జాతి,౩ రెండవది సాధింపవలసియున్న కార్యము 'పర్వతము మండు చున్న' దను దానిలోఁ బర్వతము చూచినవిషయము లేక కర్త లేక ధర్మి, 'మండుచున్నది' ధర్మము, లేక సాధ్యము లేక అనుమేయ

---

౧ న్యా॥సూ॥ ౧౧౩౨ పోల్చి ప్రశస్తపాదుఁడిచ్చిన నామములు ప్రతిజ్ఞ అపదేశము నిదర్శనము అనుసంధానము ప్రత్యామ్నాయము దీని వలన వైశేషిక దర్శనమందు న్యాయభావములు స్వతంత్రముగ నమందెనని తెలియుచున్నది తర్క వాక్యము నందు భిన్న ప్రమాణాంశము లున్నవని వాత్స్యాయను భిప్రాయము, మొదటిది శాబ్దికము రెండవది ఆనుమానికము మూడవది ప్రత్యక్షము నాల్గవదుపమానము సిద్ధాంతములో నీ నాల్గును ప్రవృత్తిలో నున్నవని యూహింపనగును (న్యా॥భా॥ ౧౧౧)

౨ న్యా॥ భా॥ ౧౧ ౯ ౩ న్యా॥ సూ॥ ౨౧౬

మనగా ననుమానింపఁదగినది కర్త లేక ధర్మి యొక్క దృశ్యాంశమును జెప్పి, ధర్మ మా ధర్మికలిగియున్న గుణమును సూచించును అది గుణముకాని గుణవర్గముకాని కావచ్చును మనకుఁ బ్రత్యక్షమొసఁగిన కర్త, అనుమేయములోని లక్షణమును గలిగియున్నదని చూపుటే తర్క వాక్య లక్ష్యము ధర్మి ధర్మములనుగలుపు సంధానశబ్దము భాషావసర నిమిత్తము వచ్చినదే కాని దాని కిందు ముఖ్యత లేదు ౧ ప్రతిపాదనము ప్రత్యక్షదర్శనమునకుఁగాని శబ్దప్రమాణమునకుఁగాని విరుద్ధము కారాదు దిఙ్నాగు ననుసరించి, అస్పష్టములు నాత్మవిరుద్ధములు, స్వయం ప్రకాశకములునైన విషయములు ప్రతిపాద్యములు కావు ౨ ఇవి మనకుఁ దెలియనివిషయములు కాని, సువిదిత సత్యాంశములు కాని, స్వనిశ్చయ వ్యతిరేకములు గాని కారాదు కర్త లేక పక్షము "ప" సాధ్యము లేక "సా" యగునని ఋజువు చేయుటకు, మొదట మనము పక్షమును దీసికొని, పరిశీలించి, దానియందు మనము మధ్యమాంగమును గాంతుము తార్కిక చర్చ లన్నిటిలో ప్రతిపాదనానంతరము తద్విషయ విభాగ పరిశీలనము జరుగును తర్కవాక్యములోని ద్వితీయాంగము మధ్యమావయవమైన హేతువు లేక సాధన లేక లింగము ధర్మియం దున్నదని తెలుపును అది పక్షధర్మత నుగ్గడించును పర్వతము ధూమావృతమై యున్నది పక్షత అనుమానమునకు ముఖ్యాధారము, ప్రతి పర్వతమును పక్షము గాదు, దానియందు ధూమ మున్నదని చూచి, నిప్పుకూడ నున్నదని తెలియఁగోరినంతనే యది పక్ష మగును మన మగ్నినికూడఁ జూచినచో నది పక్షము కాఁజాలదు పక్షమనగా నందలి సాధ్యము సంశయాస్పదముకావలెనని అన్నంభట్టు నిర్వచించెను ౩ పక్షము కేవల మొక యంగము కాదు, ప్రతిపాదనమే మన కిప్పుడు తార్కికానుమానమునకు వలయు సంగ్రత(?)యము లభించినది హీనాం గము లేక పక్షము, అనగా దీనినిఁగూర్చి యొక లక్షణ మనుమానింపఁ బడును, ఊన్నతాంగము లేక సాధ్యము, అనగా హీనాంగమునుగూర్చి

---

౧ చూడు హిస్టరీ ఆఫ్ ఇండియన్ లాజిక్కు పు ౨౮౦ మఱియుఁ జూడు ఎ ప్రా॥ పుట ౨౩౪ పై సూ ౩ ౧ ౧౨

౨ మఱియుఁ జూడు ఎ ప్ర పు ౨ పై సూ ౩, ౧ ౫

౩ తర్కసంగ్రహము పు ౫౧ సందిగ్ధసాధ్యవాన్

చేసిన యనుమానము, మధ్యమాంగము అనగా దీనివలఁ నున్నతాంగము హీనాంగమునుగూర్చి చేసిన యనుమానము సత్యమే యనునది నిశ్చయ మగును

మధ్యమాంగము హీనాంగమునం దున్నంతమాత్రమున ననుమానము సత్యము కాఁజాలదు, మధ్యమోన్నతాంగముల కొక సామాన్య లక్షణ సంబంధముకూడ నిందుఁ గలియవలెను తృతీయాంగమైన యుదాహరణ ధూమయుక్తమైన దానిలో నిప్పుండును, వంటింటి వంటి దనునది అనుమానాధారమును జూపును ఉన్నతాంగలక్షణముగలదే యుదాహరణమని గౌతముఁడు చెప్పినాఁడు వాత్స్యాయనుఁడు దీని నంగీకరించెను ఉదాహరణ మనగా నొక సామాన్యనియమమును ధ్రువపఱచున దను భావమును వీరు సూచించుచున ట్లాధారము లేదు జ్ఞానమంతయు నొక విశేషలక్షణమునుండి యింకొక విశేషలక్షణమును గ్రహించుట యను నర్థములో వారట్లు భావించి యుండవచ్చును కొందరు వ్యక్తుల కొక లక్షణమున్నది, ఇంకొక వ్యక్తిగాని వ్యక్తులుగాని కొన్ని యితర లక్షణములలోఁ బూర్వవ్యక్తి సామ్యమును గలిగి యుండ వచ్చును, అందుచే మొదటి లక్షణములోఁ గూడ వారికి సామ్య ముండవచ్చును ఉపమానమునుండి న్యాయహేతు (తర్క) వాక్యము పెంపొందియుండవచ్చును ఈ పద్ధతి నారిస్టోట లంగీకరించి నాఁడు ౧ ఉపమాన జ్ఞానపూర్వకమగు హేతుపద్ధతి మనము తఱచుగా వాడుచున్నదైనను, నది తార్కికానుమానము కాఁజాలదని గుర్తించిరి, ఏలనఁ దార్కికానుమానమునందు సిద్ధాంతము ప్రతిపాదనము నుండియే లభించును మనము తీసికొనిన యుదాహరణము సామాన్యధర్మసూచకను గానిచో వాదము హేతుశూన్య మగును సాధర్మ్యము జాతి సామాన్య ధర్మమును జూపును ప్రశస్తపాదుఁడు సాహచర్యము నెఱుఁగును, అది కణాదుఁ డిచ్చిన దని యాతఁడు చెప్పెను ౨ అనంతరతర్కము తృతీయాంగము సామాన్యసంబంధ ప్రకటన మని యూహించెను ౩

---

౧ పోల్సు ఎడెన్సు దీబ్సుతోఁజేసిన యుద్ధము కృత్రిమమైనది ఏలన సమీప సహవాసులతో యుద్ధమది పోకిస్‌తో దీబ్సుచేసిన యుద్ధము ట్టదే

(౨) ప ప్ర పు ౨౦౩

(౩) వ్యాప్తిప్రతిపాదకం వాక్యమ్॥ తర్కసంగ్రహము పు ౬

అనుమానించిన లక్షణమునకును సూచించిన సంజ్ఞకును నవినాభావ సాహచర్యము లేకున్నచో ననుమాన మసంభవము వేదాంత పరిభాష చెప్పెను "సామాన్యసంబంధజ్ఞానమే యనుమానోపకరణము '౧ ఉదాహరణము నిచ్చుటవలన ననుమానము సామాన్యమునుండి విశేషమును, విశేషమునుండి సామాన్యమును గ్రహించు నుభయలక్షణయుక్తమైనదని తెలియుచున్నది సామాన్యధర్మ మనేక సమాన విషయములపై నాధారపడియున్నది, ఇది నూతనసత్యములను గనుగొనుట కుపయోగించును ఉదాహరణముయొక్క అముఖ్యము సహాయసూత్రమునైన లక్షణమును దిఙ్నాగుఁ డుగ్గడించెను ఉదాహరణ మనవసరమనియు, నది నియమసామాన్యధర్మమును ప్రదర్శించునేకాని, స్థాపింపదనియు ధర్మకీర్తి యభిప్రాయము 'ఇదివరకుఁ జూచిన సమాన విషయముల సంక్షేపరూపమే యున్నతాంగమనియు, నిదివఱకుఁ జూడని విషయముల కీసామాన్యధర్మముచే సంబంధము గలుగవచ్చుననియు మిల్లుపండితుని భావము, ఉన్నతాంగము సామాన్యధర్మ ప్రతిపాదనమనియు నదియే యనుమానమున కాధారభూతమనియు అరిస్టోటల్ విశ్వాసము ఈ రెంటిని తృతీయాంగము సమన్వయించు" నని డాక్టరు సీల్ భావించినాఁడు ౨ ఉదాహరణములు భిన్నవిధములు కావచ్చును, (౧) సాధర్మ్యములు-ఇందు నిరూపింపవలసిన లక్షణమును, దాని కాధారమును నుండును, వంటిల్లు మున్నగునవి, (౨) వైధర్మ్యములు, నిరూపింపవలసిన లక్షణమును, దాని యాధారమునుగూడ నుండవు, సరోవరము మున్నగునవి ౩ దిఙ్నాగుఁ డీ రెంటికి నువమానములను జేర్చెను సిద్ధసేనదివాకరుఁడు పై రెంటికిఁ జెరొక యారు రకముల దోషములను జూపెను

మధ్యమావయవవ్యాప్తిని గూర్చి యిట్లు చెప్పబడెను' (౧)"శబ్దమనిత్యమైనది, ఏలన నది యుత్పత్తి గలది" యను దానిలో వలె మధ్యమావయమైన 'యుత్పత్తి గలది' సర్వశబ్దములకును జెందిన దగుటచే మధ్యమావయము హీనావయమునకుఁ గల వ్యాప్తి నంతను

౧ అనుమితికరణం చ వ్యాప్తిజ్ఞానమ్ ౨ అ

౨ ది పాజిటివ్ సైన్సెస్ ఆఫ్ ది ఏన్షెంటు హిందూస్ పుట ౨౩౨

౩ న్యా భా ౧ ౧ ౩౬-౩౭

గలిగి యుండును (౨) "ఉత్పత్తిగల వస్తువులన్నియు ననిత్యములు" నందువలె మధ్యమావయవముచే రూపింపఁబడు సర్వవస్తువులు నున్నతావయవము సూచించు వానితో సాధర్మ్యమును గలిగి యుండవలెను (౩) ఉన్నతావయవము ప్రకటించు వస్తువిరుద్ధము లైనవి మధ్యమ మందుండరాదు, "నిత్యముకాని ప్రతివస్తువు నుత్పత్తి కలదే" మధ్యమోన్నతావయవముల కవినాభావసంబంధము సర్వత్ర సమకూర్పవలెనని దిఙ్నాగుఁ డుద్ఘాటించినాఁడు మధ్యమోన్నతావయవముల కెట్టి సాధర్మ్య ముండవలెననగా, నున్నతావయ మున్నచోటఁ దప్పకుండ మధ్యమము నుండవలెను, ఉన్నతము లేనిచో, మధ్యమము నుండరాదని యుద్ద్యోతకరుఁడు నియమించెను ప్రశస్తపాదుఁడీ భావము నంగీకరించెను ౧ వరదరాజు మధ్యమావయవమునకుఁ బంచ లక్షణములున్నవని చెప్పెను (౧) పక్షధర్మత, మధ్యమము హీనములో నుండవలెను, పర్వతములో ధూమము (౨) సపక్షసత్త్వము, అనగా నిరూపింపఁబడిన విషయములతో సాధర్మ్యముగల భావములందు మధ్యమ ముండుట' దూమము వంటింట నుండుట (౩) విపక్షసత్త్వము నిరూపింపఁబడిన విషయములతో వైధర్మ్యముగల యభావములందు మధ్యమ ముండకుండుట, సరోవరమునఁ బొగలేకుండుట (౪) అబాధిత విషయత్వము, హీనావయవముతో విరోధము లేకుండుట (౫) అసత్ప్రతిపక్షత్వము వ్యతిరేకశక్తులు లోపించుట కేవలభావాత్మకము లేక అభావాత్మకమగు ననుమానములో యుక్తమైన మధ్యమము నాలుగు లక్షణములనే కలిగి యుండును ఏలన నది భావాభావాత్మకము లగు వానిలో నుండఁజాలదు మధ్యమావయవ మనుమానత్రయము నను

---

౧ ఎ ప్ర పు ౨౦౦

యదనుమేయేన సంబద్ధం ప్రసిద్ధం చ తదన్వితే
తదభావే చ నాస్త్యేవ తల్లింగ మనుమాపకమ్ ॥

మధ్యమాంగము మనము నిరూపింపఁబోవు వస్తువుతో సంబంధించిన వస్తువు లన్నిటియం దుండుటయు నట్లే యన్యముల లేకుండుటయు యుక్తమైన యనుమానమునకు లక్షణ మని ధర్మకీర్తి పలికెను సిద్ధసేనదివాకరుఁడు మధ్యమాంగ మనగా ఉన్నతాంగముతో నిత్యసంబంధములేకుండ నుండఁజాల దనెను ధూమము నిప్పులేక మరే యితర వస్తువు నుండియు జనించదు

సరించి మూడు విధములని యన్నంభట్టు చెప్పినాఁడు (౧) అన్వయ-వ్యతిరేక లక్షణములు గలది, ఇచ్చట మధ్యము మున్నతముతో నిత్య సాధర్మ్యము గలది, నిప్పుతోఁ బొగ, ఎచ్చట ధూమమున్నదో యచట నగ్ని యుండును, వంటిల్లు, నిప్పులేనిచోట ధూమముండదు సరోవరము ౧ (౨) కేవలాన్వయి ఇచటఁ గేవల భావాత్మకసాధర్మ్యమే యుండును, "విదితమైన దెల్ల నామయోగ్యమే" దీనికి వ్యతిరేకోదాహరణము లేదు 'నామయోగ్యము కాని దవేద్యమే, యనరాదు (౩) కేవల వ్యతిరేకి ఇచట నన్వయోదాహరణ మసాధ్యము, "జంతుప్రవృత్తులుగల జీవులన్నియు నాత్మలను గలిగియున్నవి" ఇచట ఇల్లులను కుర్చీలను జంతుప్రవృత్తులు లేనివనియు నందుచే నాత్మలు లేనివనియు నిరూపింపఁ గలము, కాని అన్వయోదాహరణముల నీయఁ జాలము, ఏలన నాత్మలును, జంతువులును నేకమై యుండు స్వభావము గలవి ౨ వేదాంతపరిభాష ననుసరించి, భావాత్మత సామాన్య ధర్మముతోఁ గూడిన దనుమాన మనియు అభావాత్మక సామాన్య యుక్తమైనది అర్థాపత్తి యనియుఁ జెప్పఁబడెను ఏలన రెండవ దానిలో నొక విశేష విషయమునకు సామాన్య ధర్మప్రయోగమున కవకాశము లేదు ౩ కాని న్యాయశాస్త్రము ననుసరించి, ప్రత్యభావమునకు నొక భావము వ్యతిరేకియై యుండుననియు, నందుచే నభావాత్మక సామాన్య లక్షణములనుండి భావాత్మక నిర్ణయములు లభించుననియుఁ జెప్పఁబడెను ౪ మధ్యమావయవముఖ్యలక్షణ మేమన నది సర్వస్వతంత్రమైనది కావలెను 'బి' కుమారుఁడు కనుక 'ఎ' నల్లగా నున్నాఁడని

---

౧ మొదటి మూటిని ధర్మకీర్తియు ధర్మోత్తరుఁడును జెప్పిరి చూ॥ న్యాయబిందు॥ టీక పు ౧౦౪ మఱియు లౌగాక్షిభాస్కరుని తర్కకౌముది పు ౧౨ బొంబాయి ముద్రణము ౨ చూ॥ శ్లోకవార్తికము అనుమానము పు ౧౨౨

౩ తర్కసంగ్రహము పుట ౪౮ ఈ భేదము నుద్దోతకరుఁడును గంగేశుఁడు నంగీకరించిరి దీనిని జైనమతగ్రంథములోని యనుమాన వర్గీకరణముతోఁ బోల్పుఁడు (౧) ఇది యున్నది ఏలన నదియున్నది-అగ్నియున్నదేలన ధూమమున్నది (౨) ఇదిలేదు॥ ఏలన నదియున్నది చలిగాలేదు, ఏలన నిప్పున్నది (౩) ఇది యున్నది ఏలన నది లేదు ఇచటఁ జలి యున్నదేల నిప్పు లేదు (౪) ఇది లేదు ఏలన నది లేదు ఇచట మామిడి చెట్టు లేదు ఏలన నిచట నే చెట్టును లేదు

౪ వ్యాప్తి, అన్వయముకాని వ్యతిరేకముగాని కావచ్చును అన్వయవ్యాప్తి

మనము వాదింపఁ జాలము, 'బి' యితర కుమారులు నల్లగా నుండ వచ్చును! యితరుల కుమారు లట్లు లేకుండవచ్చును మన సిద్ధాంతము సత్యము కాకపోవచ్చును, కాని యది తార్కిక దోషయుక్తము, ఏలన 'బి' కుమారుఁడగుటకును నలుపురంగు నకును అనుపాధిక సంబంధము లేదు

తర్కవాక్యరూపములోఁ జతుర్థాంగము ప్రయోగము హీనావయవములో సూచింపఁబడిన హేతు వున్నదని కాని లేదని కాని యిది వక్కాణించును మొదటిది భావాత్మకము, ఉ॥ అట్లే యీ పర్వతమును, అనగా ధూమయుక్తము, రెండవ ద భావాత్మకము, ఉ॥ ఈ పర్వత మట్లు కాదు, అనగా నిది ధూమయుక్తము గాదు ౧ నిర్ణయము ప్రతిపాదనము సహేతుకమైనదని పునరుద్ఘాటన మొనర్చెను, ఉ॥ కావునఁ బర్వతము మండుచున్నది ౨ ప్రథమాంగములోఁ దాత్కాలికముగాఁ బ్రతిపాదింపఁబడినది నిర్ణయములో ఋజు వగును

కొందరు తార్కికులు తర్కవాక్యమునకు దశాంగములఁ జెప్పిరని వాత్స్యాయనుఁడు వచించినాఁడు మన మిదివరకుఁ జూచిన పంచాంగములకు నీ క్రింది యైదును జేర్పఁబడెను (౧) జిజ్ఞాస యనగాఁ బ్రతి

రెండురకములు: సమవ్యాప్తి జనించినవస్తువులన్నియు ననిత్యములు విషమవ్యాప్తి ధూమయుక్తము లన్నియు నగ్నిసహితములు దీని వ్యతిరేకము సత్యము కాదు

౧ న్యా సూ ౧ ౧ ౩౮ (౨)న్యా భా ౧ ౧ ౩౨ వివాదాభ్యాసముల నుండి సంప్రదాయములనుండి తర్కవాక్యరూప ముదయించి పెంపొందెనని దీనినిబట్టి తెలియుచున్నది జైనతార్కికుఁడైన భద్రబాహువు తర్కవాక్యమునకు దశాంగములను వేరొక విధముగా నిచ్చెను (౧)ప్రతిజ్ఞ (౨) ప్రతిజ్ఞావిభక్తి (౩) హేతువు (౪) హేతువిభక్తి(౫) విపక్షము (౬)విపక్షప్రతిషేధము(౭)దృష్టాంతము(౮)ఆకాంక్ష (౯)ఆకాంక్షప్రతిషేధము (౧౦)నిగమనము (దశవైకాలికనిర్యుక్తి పుట ౭౪ నిర్ణయసాగర ముద్రణము) భద్రబాహు వితట ద్వంద్వవాదవిధానము నవలంబించినాఁడు శబ్దానిత్యమును స్థాపించు హేతువిర్ధారణమునకు, వ్యతిరేక హేతువుగూడఁ జెప్పి యది సంభవము కాదను పద్ధతి జూపినాఁడు శబ్దము నిత్యమైనచో నది జనించునది కాదు సిద్ధసేనదివాకరుఁడు తన న్యాయావతారమునందు తర్కవాక్యము నైదంగములు గలదిగాఁ జేసెను అనంతవీర్యుఁడు విదీపై వ్యాఖ్యచేయుచు నుత్తమ తర్కవాక్యమునఁ బది, మధ్యమమం దైదు, నధమమందు రెండు నంగము లుండునని చెప్పెను

పాద్యములోని సత్యమునుగూర్చి సమగ్రముగాఁ దెలియఁగోరుట, పర్వత
మంతయు మండుచున్నదా, కొన్ని భాగము లేనా? (౨) సంశయము
మనము చూచునది నిజముగా దూమమా లేక ఆవిరి యట్లు కన్పట్టు
చున్నదా? (౩) శక్యప్రాప్తి యనగా మనకుఁగల యుదాహరణము
పొగయున్నచో నెల్లప్పుడును నిప్పుండునను విషయమును దెలుపఁగల
సామర్థ్యముగలదేనా? ఏలన నెఱ్ఱగాఁ గాలిన యినుపగుండు దూమ
రహితమైనది (౪) ప్రయోజనము సిద్ధాంతము చేయుటలోని యుద్దే
శము (౫) సంశయవ్యుదాసము మధ్యమోన్నతాంగసంబంధమును
గూర్చియు, హీనాంగములోకి మధ్యమాస్తిత్వమును గూర్చియు
మనకుఁ గల సంశయనిర్మూలనము ఈ యైదంగములును మన జ్ఞాన
మును విస్పష్టమొనర్చును గాని, ముఖ్యములు గావని వాత్స్యాయ
నుడు భావించినాఁడు ఇందు మానసిక దశావివరణమున్నది జిజ్ఞాస
సర్వ విజ్ఞానమునకు నారంభదశయే ఉద్ద్యోతకరుఁడు చెప్పినట్లు జిజ్ఞాస
తర్కచర్చలో ముఖ్యాంగము గాదు ౧

ప్రథమాంగములోని ప్రతిపాదనమును నిగమనము తిరిగి ప్రవ
చించునదే యనియు, చతుర్థాంగమైన ఉపనయము ద్వితీయాంగమైన
హేతుపునరుక్తియే యనియు గుర్తింపఁబడెను అందుచేఁ దర్క
వాక్యము ముఖ్యముగా మూడంగములు గలది, తన ఉపాయకౌశల్య
సూత్రమునందు నాగార్జునుఁ డంగత్రయి తర్కవాక్యము నారంభించిన
వాఁడనియు, భావాత్మకము నభావాత్మకమునైన యనుమానము
హేతువువలనను, నుదాహరణము వలనను స్థాపించెననియుఁ జెప్పు
దురు ౨ దిఙ్నాగుఁడు నిజముగా దీనికిఁ గర్తయని కొంద రభిప్రాయ
పడిరి ౩ తన న్యాయప్రవేశమునం దాతఁడు తర్కవాక్యము త్ర్యంగ
సహితమని చెప్పెనుగాని మూడవ యంగము భావాభావాత్మకములగు
రెండుదాహరణములను గలిగియున్నది "ఈపర్వతము మండు

౧ న్యా వా ౧౧ ౩౨

౨ హిస్టరీ అఫ్ ఇండియన్ లాజిక్కు పు ౧౧౫

౩ సుగ్విరుఁడు: చైనా జపాను దేశములలోఁ బొందుపరుపఁబడిన హిందూ లాజిక్కు యుయి వైశేషిక తత్త్వశాస్త్రముపు ౧౨, నోటి ౨

చున్నది, ఏలన నందు ధూమము కలదు, ధూమయుక్తమైన దెల్ల నగ్ని యుక్తమైనదే, వంటిల్లువలె, నిప్పులేనిచోట ధూమమును లేదు, కాసారమువలె దిఙ్నాగుని వాక్యములోఁ దృతీయాంగ మొక సామాన్య ధర్మము, ఇందు సూచనప్రాయములగు నుదాహరణము లున్నవి తృతీయాంగము నిరర్థకమే యని ధర్మకీర్తి చెప్పినాఁ డేలనఁ, బ్రథమాంగమందలి ప్రతిపాదనము హేత్వంతర్గతమై యున్నది "పర్వతము మండుచున్నది, ఏలన నది ధూమసహితము" అని చెప్పినఁ జాలును అంగద్వయరూపమైన యిట్టి తర్క వాక్యములు హిందూ తత్త్వగ్రంథములలో నుపయోగింపఁబడినవి జైనతార్కికులగు మాణిక్యనంది, దేవసూరియు౧ నీ యభిప్రాయముతో నేకీభవించిరి మీమాంసకులు వేదాంతులును మూడంగముల తర్కవాక్యమునే యంగీకరించిరి వేదాంతపరిభాష, పంచాంగములలో మొదటి మూటిని గాని, చివర మూటిని గాని యుపయోగింప నంగీకరించెను ౨

వాత్స్యాయనోద్ద్యోతకరు లిరువురును నైదంగములలోఁ జివరి రెంటిని తొలగించుట కొప్పుకొనలేదు ౩ నిగమనమునందుఁ బ్రథమాంగములోని ప్రతిపాదనము పునరుక్తమని వారంగీకరింతురు రెండు మూడంగముల మిశ్రమరూపమే నాల్గవదనియు వా రొప్పుకొందురు తార్కికముగా నివి యనవసరములైనను, వివాదములందు వీని యవసరమున్నది, ఏలన, నివి హేతువును సమర్థించి, ప్రథమాంగమునందలి ప్రతిపాదనమును నిస్సంశయముగా సమర్థించును పంచాంగసహితానుమానము పరార్థానుమాన మనగా నితరులకుఁగూడ నమ్మికపుట్టించు ననియు, మూడంగములుగలది స్వార్థానుమాన మనియు ననగా నాత్మనిశ్చయ మొసఁగు ననియుఁ జెప్పఁబడెను మొదటిది ప్రమాణసంబంధము, రెండవది విజ్ఞానవికాసవిధానముతో సంబంధించినది కావున,

---

౧ ప్రమాణనయతత్త్వాలోకాలంకారము॥ పు ౩

౨ ౨౪ వరదరాజు తన తర్కరక్షలో మీమాంసవాదుల త్ర్యంగయుక్త తర్కవాక్యమును స్మరించి, బౌద్ధుల యంగద్వయవాక్యరీతినిగూడ వెల్లడించెను పక్షహేతుదృష్టాంతసహితమగు త్ర్యంగయుక్త తర్కవాక్యము మాఠరవృత్తికిఁ దెలియును

౩ న్యా భా ౧ ౧ ౩౯ న్యా వా ౧ ౧ ౩౯

నూన్న సత్యాంశనిర్ణయసాధన కుపయోగించునది దీనిని గౌతమ కణాదులు విశదముగా స్మరించియుండలేదు అనంతర తార్కికులు దీని నంగీకరించిరి ౧ ప్రశస్తపాదుఁడు స్వనిశ్చితార్థ మనియుఁ బరార్థ మనియు ననుమానభేదమును జెప్పెను ౨ పరార్థానుమానము, కేవలము శబ్దప్రధానము మన మొక పర్వతమును జూచి, యందగ్ని యున్నదా లేదా యని సంశయింతుము ధూమమును గాంచి ధూమాగ్ని సంబంధమును స్మృతికిఁదెచ్చుకొని, పర్వతమందగ్ని యుండవలెనని నిశ్చయింతుము ఈ విషయము నితరులకుఁ జెప్పఁబూనునపుడు మనము పంచాంగతర్కవాక్యము నుపయోగింతుము ౩

తర్కవాక్యాంగముల సంఖ్యావిషయములో నెట్టి భేదాభిప్రాయము లున్నను, యుక్తమగు ననుమానమునకు, ముఖ్యలక్షణములు రెండనియు నవి వ్యాప్తి లేక నున్నతాంగము, పక్షధర్మత లేక హీనాంగము నని తార్కికు లంగీకరించిరి మొదటిది సర్వలక్షణసామాన్య ధర్మమును, రెండవది కర్తవ్యాప్తిలోని యొక లక్షణమును గలిగియున్న దనియుఁ జెప్పానుళ ఈ రెండును జె యస్ మిల్లు రెండు లక్షణముల కును సరిపోవును, (౧) ఏ గుణము లే యితర గుణముల సూచించును? (౨)ఈ గుణములను వాక్యములోని కర్త కలిగియుండెనా?

ఉన్నతాంగముకాని, హీనాంగముకాని స్వయముగా నిగమనమును స్థాపించలేదు రెంటి సమన్వయము కావలెను అనుమానవిధానమునకు లింగపరామర్శ ముఖ్యలక్షణము గంగేశు నభిప్రాయములో ననుమాన జ్ఞానమునకు వ్యాప్తియొక్కటియునైనచోఁ బరోక్ష హేతు వగును, లింగపరామర్శ చరమ కారణము లేక ముఖ్యకారణము ౫

---

౧ దిఙ్నాగుఁడు ప్రశస్తపాదుఁడు, ధర్మకీర్తి, సిద్ధసేనదివాకరుఁడు, మాణిక్యనంది దేవసూరి, భాసర్వజ్ఞుఁడు, గంగేశుఁడు మున్నగువారు దీని నంగీకరించిరి

౨ ప్ర ప్ర పు ౨౩౧ దీంతోఁదోఁబ్బఁడు ధర్మోత్తరుని జ్ఞానాత్మక శబ్దాత్మక భేదమును (న్యాయబిందు॥ టీక పు ౨) శివాదిత్యుని అర్థరూపత్వ శబ్దరూపత్వ భేదములు (సప్తపదార్థి పు ౧౩౪) ౩ తర్కసంగ్రహము పు ౪౫

౪ తత్త్వచింతామణి ౨ అ పు ౨ భాషాపరిచ్ఛేదము పు ౬౬ సిద్ధాంతముక్తావళి పు ౬౭ ౫ తత్త్వచింతామణి ౨ అ పు ౨

హేతువు వ్యాప్తిసంబంధము కలిగి, హీనాంగమందుండుట దీని సారాంశము ౧ అనుమానప్రవృత్తి యేకమైన సమన్వయకార్యము మధ్యమాంగమునుగూర్చిన పరిశీలన మేమియు లేదని యద్వైతవాదము వ్యాప్తి జ్ఞానము సాధనకారణము, దానిని స్మృతికిఁ దెచ్చికొని నిగమనమును నిర్ణయింతుము ౨ మొదట ప్రత్యక్ష దర్శనము, తరువాతఁ బరిశీలించుట, నావెనుక ననుమానక్రియయు జరుగుననుదాని నద్వైతవాద మంగీకరింపదు అనుమానక్రియ రెండు భావనిర్ణయములను గలుపుట కాదు, అది యేక వ్యాపారము, ఇందు దర్శింపఁబడిన విషయము (హీనాంగము) (ఉన్నతాంగమైన) జ్ఞాపకమువచ్చిన సామాన్య ధర్మముతోఁ గలిసి పనిచేయును ఈ రెండును భిన్న మానసికావస్థలు గావు, భిన్నసోపానములలోఁ బనిచేయునవియుఁ గావు, మన స్తత్త్వమునందుకంటెఁ దర్కమునం దెక్కువ దీక్షగల నైయాయికుఁ డనుమాన వ్యాపారము సమన్వయకార్య మనును

అనుమానించిన వస్తుస్వభావమునుగూర్చి దిఙ్నాగుఁ డొక విచిత్రమైన ప్రశ్న నుదయింపసేసెను ధూమమునుండి యగ్నిని మన మనుమానింపము, ఏలన నదియొక నూత్న జ్ఞాన విషయము కాదు ధూమాగ్ని సంబంధమును మన మిదివఱకే యెఱుఁగుదుము మనము పర్వతాగ్ని సంబంధము ననుమానించుటయు లేదు ఏలన, సంబంధమునందు రెండు వస్తువు లుండవలెను, మన యనుమానములో నొక పర్వతమే యున్నది, నిప్పును మనము చూడలేదు అనుమానించిన దగ్నియుఁ గాదు, పర్వతమును గాదు, మండుచున్న పర్వతము ౩ నిగమన మొక నిర్ణయము

మధ్యమాంగ మే యే స్థితులలో లభించునను విషయమునకు నైయాయికుఁడు విశేషప్రాముఖ్య మొసంగలేదు, అన్వయ వ్యతిరేకోదాహరణ

౧ వ్యాప్తివిశిష్ట పక్షధర్మతాజ్ఞానమ్ (తర్కసంగ్రహము॥ పు ౪౪ చూడు. భాషాపరిచ్ఛేదము పు ౬౬ తత్త్వచింతామణి ౨ ౨ జానకీనాథుని న్యాయసిద్ధాంతమంజరి॥ పుటలు ౮౬ ౮౭ పండితముద్రణము ౨ వేదాంతపరిభాష

౩ న్యా వా తా టీక యందు దిఙ్నాగుని యుదాహృతవాక్యము న్యా సూ ౧ ౧ ౫ వేదాంత పరిభాష ౨ ౫ "పర్వతము చూచినది అగ్ని యనుమానించినది" యని చెప్పెను

ముల వలన నన్వయ వ్యతిరేక సామాన్య ప్రతిపాదనము లన్యోన్యాంత ర్గతములని యాతఁడు నిశ్చయించెను అనుమాన ముభయపక్షముల నుండియు సమర్థింపఁబడునదే ౧ హిందూతర్క మేకరూప స్వభావము గలది ఒక ప్రతిపాదనమందలి కర్త యే లక్షణమును గలిగి యున్న దని మనము స్థాపింపఁజూతుమో, యా లక్షణము కర్తతో నవినాభావ సంబంధమును గలిగినదను జ్ఞానముచే, నట్టి గుణము దాని కున్నదని యనుమానించుచున్నాము ఈ నియమమును మనము శాస్త్రపదము లలోఁ జెప్పుచున్నాము ఒక జాతిలోని ప్రతివ్యక్తిని గూర్చి యే గుణ ములు చెప్పుదుమో, యందలి యే వ్యక్తిని గూర్చియైన నా గుణములు చెప్ప వీలగును యుక్తమగు నాలోచనమునకు శాస్త్రీయపద నిర్వచ నాదు లవసరము లేదు, అవి సూక్ష్మబుద్ధి వికాసమున కుపయోగించు ననుమాట నిజమే ౨ చివరి మూఁడు రూపములను, మొదటి రూపము లోనికి మార్చవచ్చునని అరిస్టోట లంగీకరించినాఁడు

హేతుచర్చావిషయ విభాగము, అరిస్టోట లిచ్చిన తర్కవాక్య విభాగమును బోలియుండును పంచాంగరూపమైనను మూఁడవయవ ములనే గలిగియున్నది, అంగత్రయవాక్యమునందు మూఁడు ప్రతి పాదన లున్నవి ఇవి యారిస్టోట లిచ్చిన రూపములకు సరిపోవును ఇట్టి సామ్యముల ననుసరించి, పరస్పర శాస్త్రజ్ఞాన సిద్ధాంతకల్పన ప్రయత్నములు జరిగినవి డాక్టరు విద్యాభూషణుఁ డిట్లు వ్రాసెను: "అరిస్టోటలు యొక్క తర్కశాస్త్రము అలెగ్జాండ్రియా, సిరియా

---

౧ ఏ ఉన్నచో బి యున్నది బి లేనిచో ఎ లేదు అన్నివాదములకు నన్వయవ్యతిరేకరూపములున్నవని ధర్మకీర్తి యంగీకరించును అవసాధర్మ్య వైధర్మ్య ములపై నాధారపడియుండును కాని కొన్ని సహజముగా వైధర్మ్యము గలిగి వ్యతిరేక రూపమున కనుకూలముగా నుండును

ఉ॥ ఎట్టయెదుట నున్న వస్తువులు చూడఁబడును
ఘటము కనిపించ లేదు
అందుచేత ఘట మెట్టయెదుట లేదు

౨ గోంపెర్జు ప్రహ్మాండమైన మేధశ్శక్తి నంత నుపయోగించి, గణితశాస్త్ర పద్ధతి నెన్నియో తార్కికవాదములకు రూపములు గల్పించెను, కాని తన గ్రంథములలో నొక్క రూపమునైన నుపయోగించలేదు

మున్నగు దేశములద్వారమునఁ దక్షశిలానగరమునకు వచ్చి యుండ నోపును అనుమానమునుండి తర్కవాక్యరూపము భారతీయ తర్క శాస్త్రమున వికసించియుండలేదని నా నిశ్చయము అందుచే హిందూ తార్కికుఁడు తర్కవాక్యరూపము నారిస్టోటలు శాస్త్రమునుండి గ్రహించె నని చెప్పవచ్చును "౧ అనుమాన సిద్ధాంతము దేశీయ మనియు, దర్కవాక్యరూపమును భారతీయు లప్పు గై కొనిరనియు నీ పండితుని యభిప్రాయము కీత్ పండితుఁ డిట్లు వ్రాసినాఁడు "తర్కశాస్త్రము యొక్క తరుణదశలలో, గ్రీకుసంబంధ మున్నదనుట కవకాశ మేమి యును లేదు గౌతమ కణాదులు కల్పించిన తర్కవాక్యము స్వజాతీయమే యైనను సక్రమాభివృద్ధి నొందలేదు ఒక్క దిఙ్నాగునియందే మనకు దృష్టాంత సహితమైన పక్షధర్మతావ్యాప్తి హేతువులకు సామాన్య సంబంధము వలననే యనుమాన రూపకమైన వాదవిధానము మనకు సంపూర్ణముగా లభించినది ఈ విషయములో గ్రీకు విజ్ఞానప్రభావము ఫలితము గోచరించుననుట సాహసము గానేరదు"౨ దిఙ్నాగునికి రెండు శతాబ్దముల పూర్వుఁడైన ఆర్యదేవునికి గ్రీకు జ్యోతిశ్శాస్త్ర పరిచయ మున్నదను విషయమును దీనిని సమర్థించునని యాతఁడు పలికినాఁడు హిందూ భరతశాస్త్రమునకు అరిస్టోటల్ నాట్యసిద్ధాంతముతోఁ గల సంబంధముకూడ నట్టిదే యను నూహకూడ నేదో కొంత సంబంధము గ్రీకు హిందూ విజ్ఞానములకుఁ గలదని తోఁపించుచున్నది భారతీయ తార్కి కులతో సంభాషణలు నెరపిన అలెగ్జాండరు మూలమున అరిస్టోటల్ హిందు తార్కికసిద్ధాంత జ్ఞానమును గలిగియుండెననియుఁ గొంద రూహించు చున్నారు కాని యిట్టి సంబంధ సామ్యములకుఁ బ్రత్యక్షసాక్ష్యము లించుకంతయు గోచరింపవు అరిస్టోటల్‌కు బూర్వయుగము ఐందే హిందూబౌద్ధ గ్రంథములందు తర్కవాక్యరూప సహితవాదము లున్న వనుసంగతిని మనము మఱువకున్నచో, గ్రీసునుండి భారతీయ విజ్ఞానము 'స్వీకృత' మనుట కాధారము శూన్యమగును మాక్సు ముల్లర్ వాక్యములకుఁ బునరుక్తిదోషము లేదు, "ఈవిషయమునందుఁ గూడ మన పూర్వులు తలఁచినదానికంటె నధికతరమైన సంస్కృత

౧ హిస్టరీ ఆఫ్ ఇండియన్ లాజిక్కు పు ౧౩

౨ " ,, పు పు. ౩౦౦ నోట్ ౧ అనుబంధము బి

సామ్య మున్నదని యూహించుట మంచిది ఒక దేశములో సాధ్యమైన జ్ఞాన మింకొకదేశమందును సాధ్యమే యను విషయమును మన మెన్నఁడును మఱువరాదు "౧ గ్రీకు భారతీయ తర్కవాక్య స్వరూపములలో ముఖ్యభేదము లున్నవను విషయములవలన నీ భావము సమర్థింపఁబడుచున్నది వ్యాప్తి లక్షణములను దెలుపుట కుదాహరణము నాధారము చేసికొనిన భారతీయపద్ధతితో సమానమైనపద్ధతి గ్రీకుతర్క శాస్త్రమున లేదు అనుమానమున కాధారము వ్యాప్తి యనియు, దీనినిఁ బ్రకటించుట కుదాహరణముకంటె సులభమైన పద్ధతి లే దనియుఁ దెలిసికొనుటకు విశేవిషయజ్ఞాన మవసరము లేదు

౬ Induction

అనుమానము యథార్థమును జెప్ప సమర్థమైనది, కాని యందలి రెండు ముఖ్యాంగములు యథార్థములు కానిచో నీ సామర్థ్యము లోపించును హీనాంగము ప్రత్యక్షవిషయము, ఉన్నతాంగము విశేషముల నుండి సామాన్య ధర్మస్థాపనము చేయు సమస్య నుదయింపఁజేయును

సామాన్య ప్రతిపాదనము లెట్లు లభించును? నైయాయికుఁడు వివిధపద్ధతుల నొసఁగి యున్నాఁడు ఆతఁడు పరిగణనము, ప్రత్యక్షము, పరోక్షనిర్ణయములఁ గూర్చి ప్రసంగించును తర్కవాక్య మొక సామాన్య ధర్మముతోఁబాటొక దృష్టాంతము నిచ్చును ఉదాహరణ మొక్క ధర్మమును బ్రకటించుటకుఁ జాలినను, సామాన్య సంబంధము నది స్థాపింపఁజాలదు వంటింటినిప్పునకును, పొగకును, యజ్ఞశాల యందలి ధూమాగ్నులకు నవినాభావసంబంధ ముండవచ్చును, కాని యంతమాత్రమునఁ బర్వతమున నిప్పున్నదని నిశ్చయింపఁజాలము, ఏలన నీ ధూమాగ్నుల యవినాభావ సంబంధ మన్ని తావులందుండవలెను ధూమాగ్నిసంబంధము ననేకస్థలములలో మనము చూచుటచే మన వాదము బలవత్తరమగును అవ్యభిచారసాహచర్య మనేక విషయములలో దర్శించినచో మన మొక సామాన్య ధర్మస్థాపనముచేయ వీలగును, నిప్పున్న చోటునందెల్ల నగ్నిని చూచినచోఁజాలదు నిప్పులేని

౧ స సి సా సం పుటలు ౩౭౨ ౩౭౩

చోటులందెల్ల ధూమము లేదనియుఁ జూడవలెను భావాభావములు రెంటిలో సామ్య ముండవలెను ౧ నియతసాహచర్యము నవినాభావ రూపసంబంధము బలపఱచినచో మన కనుపాధికసామ్యధర్మములు లభించును ౨ నిప్పున్న యన్ని చోటులందును ధూమముండదు ఎఱ్ఱగాఁ గాలిన యినుప గుండునకు ధూమము లేదు, తడికఱ్ఱతో గూడిన నిప్పునకు మాత్రమే తప్పక పొగయుండును అగ్నిధూమసంబంధము సోపాధికము, దూమాగ్నిసంబంధము నిరుపాధికము "నిప్పుగలవెల్ల ధూమయుక్తము లను నియమము సర్వథాయథార్థము కాదు," ఆర్ద్రేంధనముతోడి నిప్పున్న వాటికెల్ల ధూమముండు, నను నియమము నిత్యసత్యము సోపాధికత గుర్తించినపుడు దోషముకాఁజాలదు ఉపాధిసంశయము కలిగినపుడెల్ల వానినిఁ బరిశీలించి, సర్వసామాన్య ధర్మమున్నదని మనము స్థాపింప వలసియున్నది అనేక సందర్భములలో సాధర్మ్యమును జూచుటవలన సంశయవిచ్ఛేదమగును, వైధర్మ్యమును దర్శించినను సంశయము తొలఁగును అర్వాచీనతర్కము వ్యతిరేక దృష్టాంతముల కత్యంతప్రాముఖ్యము నొసఁగి లింగిలింగసంబంధమే ముఖ్యతమ మని నిర్ణయించెను ౩ మన మూహాకల్పనములను విడిచి

---

౧ సాహచర్యజ్ఞానము వ్యభిచారజ్ఞానవిరహము తర్కసంగ్రహము పు ౪౫

౨ ఉదయనుఁ డుపాధియనగా నొక వస్తువు దన ధర్మమును సమీపముననున్న యింకొక వస్తువునకు సంక్రమింపఁ జేయుట యని నిర్వచనముచేసినాఁడు (ఉప, సమీప వర్తిని ఆదధాతి సంక్రామయతి స్వీయం ధర్మమిత్యుపాధి) కరక్తవర్ణముగల పుష్పము, తనపైనుండిన స్ఫటికశిలకుఁ దన రక్తిమనిచ్చి పద్మరాగమణివలెఁ బ్రకాశింపఁజేయును అందుచేత నది యుపాధి పోల్చు వరదరాజు నిర్వచనము సాధనావ్యాపకాః సాధ్యసమవ్యాప్తా ఉపాధయః (తార్కికరక్ష) శంకితసమారోపిత సర్వోపాధులనుండి నిరుపాధికమైనదే యుక్తమైన సామాన్యము చూడు వాచస్పతి న్యా వా తా టీక ౧౧౧ తర్కమం దుదయను ననుసరించి ఉపాధి యనఁగా (౧) సాధ్యరూపయవముతో నిత్యసంబంధి (౨) దాని ననుసరించునది (౩) ఉన్నతాంగము నెల్లప్పుడనుసరింపనిది తర్కదీపికయందు నాలుగు రకముల యుపాధులు చెప్పఁబడినవి చూడు అథల్యే, తర్కసంగ్రహము పుట ౨౧౮

౩ వ్యాప్తినిర్వచనము లనేకములు పరిశీలించిన వెనుక, గంగేశుఁడిట్లు చెప్పెను సాధర్మ్య మనగా మధ్యమోన్నతాంగ సాహచర్యము (తత్త్వచింతామణి ౨౮) చూడు హిస్టరీ ఆఫ్ ఇండియన్ లాజిక్కు పు ౪౨౪

పుచ్చి, సత్యాంశములపై నాధారపడు మనోనిగ్రహము క
వలెనని నైయాయికుఁడు శాసించుచున్నాఁడు విషయము
గల శాస్త్రము లున్ననాఁడే, వాని ఫలితములను సక్రమము
మొనర్ప వీలగును, అట్టివి లేనినాఁడు, భారతీయులు
గూర్చి ప్రసంగించుట వలనఁ బ్రయోజన మల్పము -
బరిశీలించి సామాన్య నియమముల స్థాపించు విధానములను
కుఁడు బాగుగా నెఱుగు ననుటకు సంశయము లేదు

సిద్ధాంతనిర్ణయ నిరసనముల కవసరములగు సన్వ
దాహరణములను సక్రమపద్ధతిలోఁ బ్రకృతి యెల్లప్పుడు ను
అందుచే వ్యతిరేకసాక్ష్యమున కవసరమగు తర్కపద్ధతి న
వచ్చునని నైయాయికుఁడు చెప్పును ధూమమున్న చోట
నుండు నను సామాన్య ప్రతిపాదనము తప్పైనచో, దాని వ్య
మైన "కొన్నివేళల ధూమమున్నను నగ్నియుండ" దనున
కావలెను అనగా నగ్ని తప్పనిసరిగా దూమము ననుసరిం
నక్కరలేదు కాని ధూమమున కగ్నియే కారణమని మన ను
తప్పదు ఈవిధముగా నియితసాధర్మ్యముగల యనేక సం
జూచి, సామాన్య ధర్మప్రతిపాదన మొనర్చుటకుఁ దర్క వ
చును ఒక ప్రతిపాదనమును స్థాపించుటకు నిదియే విధ
ఒక ప్రతిపాదనమును గూర్చిన యాధార్థ్యమును ను
సించుచో మన మెట్టి దోషములకుఁ బాల్పడుచున్నామో చు
పరోక్షవిధానముచేఁ బ్రతిపాదనమును సమర్థింతుము దీనివ
తర ప్రతిపాదనమును దృష్టాంశములతో సమన్వయింపవలసి
మగును ౨

---

౧ న్యా సూ ౧ ౧ ३౧

౨ యుక్తమైన ప్రతిపాదన మీ లక్షణములను గలిగియుండవలెను.

(౧) ప్రతిపాదనము సత్యాంశముల నిరూపింపవలెను (౨) ప్రత్య
నే సత్యాంశములతో విరోధించరాదు సుస్థాపితములైన యితర సామాన్య ధ
వ్యతిరేకము కారాదు (३) దృష్టవిషయ సాహాయ్య మున సత్యాంశ నిరూప
మగుచుండగా నదృష్ట విషయసాహాయ్య ముపయోగింపరాదు (४) రెం
ప్రతిపాదనము లుండగా నిశితపరీక్ష లేక పరిశోధన చేయవలెను అట్టి పరిశో

ప్రత్యక్షదర్శన విషయ నిర్ణయములకుఁ దర్కము సహాయభూత మగును. చూచుటకు సాధ్యములగు సర్వవిషయములను దర్శించి, మన నిర్ణయమును దర్కముచే బలపఱచినను సామాన్య ధర్మములనుగూర్చి సంపూర్ణనిశ్చయము మనకుఁ గలుగదు. మన పరిశీలన మసమగ్రమైనంత కాలము మన నిర్ణయము లమోఘములు కాఁజాలవు. పరిగణనముపై నాధారపడు సామాన్య ధర్మములు నిశ్చయముగా సత్యము కాకపోవచ్చును. యుక్తములైన విశేషములు సర్వసామాన్య ధర్మజ్ఞానము నిచ్చుట కుపయోగించును గాని, సర్వ సామాన్యధర్మ నిరూపణము కేవల విశేషములవలన జరుగదు. ఏలన సామాన్యధర్మము కొన్నికాని, యన్నికాని విశేషముల నతిక్రమించును.

సముచ్చయార్థక నిర్ణయములైనను సామాన్య ధర్మజ్ఞానముపై నాధారపడి యుండును. మన మన్నిసందర్భములను గణింపము, ఒక వర్గములోఁ జేరుటకు యోగ్యములైన సామాన్య లక్షణలక్షితములగు వానినే యెన్నుదుము, అందుచేఁ బరిగణనపద్ధతియైనను సామాన్య లక్షణజ్ఞానము లేనిదే నిరర్థక మగును. ప్రత్యక్షము వలన సామాన్య ధర్మములను మనము గ్రహింపవచ్చునని ప్రాచీనన్యాయము చెప్పి యున్నది. సామాన్య లక్షణములను గ్రహించుటలో నింద్రియములకు వేరైన వ్యాపార మున్నదని గంగేశుఁడు గుర్తించెను. దాని నాతఁడ లౌకిక ప్రత్యక్షమనెను ౧. దేనినిఁబట్టి చూచినను సర్వసందర్భపరిగణ నము మన కవసరము లేదు. సర్వసామాన్యమగు ధూమత్వలక్షణమును బట్టి మనము ధూమయుక్తములైన సందర్భముల నన్నిటిని గ్రహింతుము. ధూమాగ్ని సామాన్య లక్షణములను వాని సంబంధసూత్రము

యే ప్రతిపాదనమును స్థాపితము కాదు. (౨) అట్టి రెండు వ్యతిరేక ప్రతిపాదనములలో నక్లిష్టమైనదాని నంగీకరింపవలెను. (౩) అట్టి రెండు ప్రతిపాదనములలోఁ బ్రస్తుత విషయమున కనుగుణమైనదాని నంగీకరింపవలెను. (౪) ఇన్ని లక్షణములతోఁ గూడిన ప్రతిపాదన మే పరీక్షకు నిలువవలెను. నిలిచినచో సిద్ధాంతమగును (సీల్ ది పోజిటివ్ సైన్సెస్ ఆఫ్ ది ఏన్షెంటు హిందూస్ పు ౨౮౭)

౧ అరిస్టోటల్ భావముతోఁ బోల్చుఁడు. సంపూర్ణ సర్వవిషయ పరిగణనము చేసినను, సామాన్యము సమగ్రముగా సిద్ధించదు. ఏలన మనము జడపదార్థ సంబంధావరోధముల నతిక్రమింపవలెను.

అను మనము జ్ఞానలక్షణచే గ్రహింతుము అందుచే నొక సందర్భమును బరీక్షించి, మనము సామాన్య ధర్మమును గనిపెట్ట వచ్చును ఒక సందర్భమును గూర్చి యేది సత్యమో, యా జాతికిఁ జెందిన యితర దృష్టాంతములకు నా సత్యము వర్తించు నేలన, స్వభావసామాన్యత యనున దున్నది ఏది యొక మారు సత్యమో యదెల్లప్పుడును సత్యమే ధూమ, మని మనము పలికినప్పుడు, ధూమదృష్టాంతము లన్నియు మన మనస్సునందు లేవు, కాని ధూమార్థము మన భావములోఁగలదు ధూమాగ్ని లక్షణసంబంధము వ్యాప్తి వలన వ్యాప్యవ్యాపక సంబంధమును గలిగి యుండును అనేక దృష్టాంతపరిశీలన మవసర మేలన, సామాన్య ధర్మమును గ్రహించుటకుఁగాదు, మన మిదివరకే గ్రహించిన సామాన్య ధర్మమునకే యుదాహరణమువలన సువిదితము కాను, అసామాన్య వివేకధురీణులగు వారు కొలఁది యుదాహరణముల వలననే సర్వసామాన్య సంబంధ సూత్రములను గనిపెట్టఁగల సమర్థులై యుందురు సర్వసామాన్య ధర్మమును మనము సృజించుటలేదు, ఉన్న దానిని మనము గ్రహించుచున్నాము ఏకైక దృష్టాంతము నేకాగ్ర దృష్టితోఁ బరికించి, మనము సామాన్యలక్షణమును గనిపెట్టవచ్చును అట్టి నిర్ణయమువలన మన కది లభింపనిచో, నుదాహరణముల సంఖ్యను బెంచినంత మాత్రమునను మనకది లభింపదు అది కర్తలక్షణమే కాని, మన బుద్ధి నిర్మితము కాదు ఇంద్రియదర్శనము నతిక్రమించిన దనుభవము నతిక్రమింపదు ఒక్కొక్కవేళ, నొక్క దృష్టాంతమును జూచి, మన యంతర్విచక్షణ జ్ఞానముచేఁ గనిపెట్టిన సామాన్యధర్మమును, పరిశీలనము, పరిశోధనాది విధానములు సమర్థించునే కాని విశేషము నేమియుఁ జేయవు ప్రకృతిలోని ప్రతి విషయమును దాని యుత్పత్తి కారణమైన నియమము లేక సూత్రమును దనయందే కలిగియున్నది ప్రకృతిలో సహజసిద్ధమైన యొక విషయమును బాహ్యముగా వచ్చిచేరిన విషయములనుండి వేరుచేసి, దాని లక్షణములను గుర్తించుటలో నంతర్దర్శనమే ముఖ్యసాధనము సామాన్య ప్రతిపాదనములు విషయ గుణ సంబంధములు అల్పపిత్తముగల జంతువు లన్నియు నధికాయుర్దాయముగలవగుచో, నల్పపిత్తముగల మనుజాశ్వమహిషములు దీర్ఘాయుర్దాయము కలవగుటచేఁగాదు, అల్పపిత్తజంతునిర్మాణములోఁ గల

కొన్ని యంశములకును దీర్ఘాయువునకును ముఖ్యసంబంధమేదో యుండుట వలననే యని చెప్పవలెను న్యాయతర్కవాక్యరూపప్రయోజనము నీ దిగువ నిశ్చయాత్మక ప్రతిపాదన రూపమున నుత్తమరీతిని జూపవచ్చును, 'ఏ' అయినచో 'బి' 'ఏ కాబట్టి 'బి

ఈ భావము ననుసరించి, సామాన్యమునుండి విశేషమును గ్రహించు 'హేతువిధానమునందు, తర్కవాక్యములందలి యితరాంగములలోఁగంటె, నిగమనమునం దెక్కువ విషయము తెలియుట కవకాశమున్న సంగతి నూత్నకాంతిలో గోచరించును సామాన్యధర్మములు పరిగణనాత్మక నిర్ణయ మాత్రములుగావు, విశేషవిషయములను బంధించు సంబంధములు వానియంత సత్యమును గలిగియున్నవే ఒక సామాన్య నిర్ణయమునుండి యొక విశేష సత్యమును మనము బొడగాంచినచో, నొక భావములో నిగమనము ప్రతిపాదనముకంటె నధిక సత్యమును దెల్పును, వేఱొక భావములో నిగమనమం దిమిడియే యున్నది

సర్వసామాన్య సూత్రములు సత్యములును, నంతర్దర్శనయోగ్యములు నైనచో, నేల ప్రేమోన్మాదులకు నున్మాదులకును, శాస్త్రకారులకును దత్త్వజ్ఞులకును గట్టెదుట గోచరించు నీ సత్యము లేల గోచరింపవు? మన సామాన్యనియమ నిర్ణయములు కొన్నివేళల నసత్యము లగుటకు హేతువులను జెప్పఁగలమా? దోషనిర్ణయములందు సంబంధముల స్వరూపము సక్రమముగా గుర్తించుట దుస్తరము అసంఖ్యాకములైన విశేషములనుండి యవి సమగ్రముగా విడఁదీయుట దుస్సాధ్యమగును వస్తుయాథార్థ్యము క్లిష్టతను గలిగియుండుటచే సంబంధముల సమ్యగ్వివేకము సులభసాధ్యము కాదు రాగద్వేషముల వలనను, మాంద్యమౌఢ్యముల వలనను, నసత్యములగు ధర్మములు సత్యము లని భ్రమింతుము ఈ భావములో విశేష విషయదర్శనములైనను బూర్ణసత్యములు గాకపోవచ్చును అంతర్దృష్టిచే గ్రహింపఁబడిన సామాన్య నిర్ణయములైనను, నూత్న విశేషపరిశీలనము వలన నెక్కుడర్థవంతము లగును మనము ముందుఁ జూచురీతిగా సర్వవిధజ్ఞానములకు నెట్లో యట్లే సర్వ సామాన్యసంబంధముల యాథార్థ్యము నితరజ్ఞానసాధరూప

ముల వలనఁగూడ సాధింపవలసియున్నవి అంతర్దృష్టవిషయము బాహ్యపరీక్షాసిద్ధమైనఁగాని సిద్ధాంతము కాఁజాలదు కేవలాంతర్దర్శనము నిరర్థకము బాహ్యదృష్టాంతముల సమగ్రపరిశీలన మసాధ్యము కావున నీ రెండును నన్యోన్యసహాయకారు లగును సామాన్యనియమము కొంత యమోఘతను గలిగియుండును, అది మన మొక బాహ్యదృష్టాంతమును బరిశీలించుటతో నిశ్చయ మగును

సామాన్యసంబంధములు సత్యాంశములని న్యాయసిద్ధాంతము౧, అందుచే నవి యథార్థములే ౨ సామాన్యధర్మముల యాథార్థ్యమును జార్వాకులు ఖండించి, అనుమానము నిశ్చయముకాదనిరి బౌద్ధులు సామాన్యధర్మములు కేవలబుద్ధికల్పితము లనియు, యథార్థసంబంధములు గావనియు నిశ్చయించిరి సామాన్య మనున దొక నామమే, మిథ్యారూపము బౌద్ధగ్రంథమగు సామాన్యదూషణాదిక ప్రసారితమునందు సామాన్యములు సత్యము లను నంశము ఖండింపఁబడినది చేతి యొక్క యైదు వ్రేళ్ళను మనము చూచుచున్నాము, ఆరవ దగు సామాన్య మేదియును లేదు ఆరవదున్నదనుట మన తల కొక కొమ్మున్నదనుట వంటిదే ౩ దీని ననుసరించి యనుమానమున కే యవకాశము లేదు, కాని బౌద్ధులు దీనిని వ్యవహార ప్రయోజనసిద్ధికొఱ కంగీకరింతురు, వారు సామాన్యము లనేకవిధము లనిరి మధ్యమావయవమున్న తావయవముతో స్వభావతాదాత్మ్య సంబంధముకాని, తదుత్పత్తిసంబంధముకాని, అనుపలబ్ధిసంబంధముకాని కలిగియుండ వచ్చును అనగా మన యనుమానములు అన్వయ రూపములు కాని వ్యతిరేక రూపములుగాని కావచ్చును, మొదటివి విభాగ, సమన్వయ రూపములు గావచ్చును ౪ తాదాత్మ్యరూప మిట్టిది, "ఇదియొక వృక్షము, ఏలన నిది యొక రకపు దేవదారుజాతి" తదుత్పత్తి యిట్టిది, నిప్పున్నది, యేలన ధూమమున్నది" అనుపలబ్ధిసంబంధమందు ఘటా

౧ సామాన్యస్య వస్తుభూతతా (తర్కభాషా పు ౧ పూనా ముద్రణము)
౨ స్వాభావికస్తు సంబంధోవ్యాప్తిః (పు ౩౫)
౩ కీత్ బుద్ధిస్ట్ ఫిలాసఫీ పు ౨౩౩
౪ న్యాయబిందువు పుట ౧౧

భావానుపలబ్ధివలన లభించును, సామాన్యసంబంధములు బాహ్యవిషయ పరిశీలనము వలన నుదయించునవికావు, అవి వస్తుతాదాత్మ్యకారణధర్మములనుండి గ్రహింపఁబడును సామ్యకారణధర్మములను బౌద్ధు లంగీకరించిరి, ఏలన నివి లేనిదే జీవించుటయే సాధ్యముకాదు దిఙ్నాగు ననుసరించి బాహ్యాస్తిత్వముగల వస్తుసంబంధములను జ్ఞానము తెలుపఁజాలదు సమవాయద్రవ్య, వస్తుకర్మసంబంధము లన్నియు విజ్ఞానకల్పితములు ౧ అందుచే నీ సంబంధములు కేవలతార్కికములు

బౌద్ధసిద్ధాంతమును వాచస్పతి నిశితఖండమునకుఁ బాల్జేసెను బౌద్ధులు చెప్పిన కారణధర్మమునకు నిప్పుగలసందర్భములో నుదయించిన ధూమ మొక పిశాచముచేఁ గల్పింపఁబడెనని చెప్పవలెను ఒకే కార్యమొకే కారణజాతమగుట కే హేతువైన నున్నదా? కార్యమునకుఁ గారణము పూర్వమైనచో నవి సమకాలికములు గావు ధూమదర్శనమువలన మనము ప్రస్తుతమైనదికాక గతాగ్ని ననుమానింపఁ గలము రెండు వస్తువులు సమానములైనచో, నొకదానినిఁ జూచిన రెండును జూచినట్లే, అప్పు డనుమానావసరమే లేదు వాచస్పతి జయంతులు – దేవదారువునకును వృక్షమునకును సంబంధము సామ్యముగాదు, ఏలన వృక్షము లన్నియు దేవదారువులు గావనిరి ౨ కారణధర్మమును, ద్రవ్యసామ్యధర్మము నెట్లుదయించినవో బౌద్ధుఁడు చెప్పఁడు ఈ ధర్మములతో సంబంధములేకుండ సమానలక్షణములుగల వస్తువు లున్నవి నైయాయికుఁ డిట్టి పరస్పర సంబంధములుగలవాని నన్నిటిని వ్యాప్తిలోఁ జేర్చును కారణసిద్ధములు సామాన్యవిశేషన్యాయ సంజాతములగు వానినేకాక, యితరములైన "కొమ్ములున్న జంతువులన్నియుఁ జీలిన గిట్టలు గలిగియుండును' మున్నగునవియు వ్యాప్తిలోఁజేరును ౩

---

౧ చూడు న్యాయకందళి పు ౨౦౪ వాచస్పతి దిఙ్నాగుని వాక్యము నిట్లుదాహరించెను: సర్వోఽయ మనుమానానుమేయభావో బుద్ధ్యారూఢేన ధర్మధర్మిభావేన న బహిః సత్త్వమపేక్షితే (న్యా॥ వా॥ తా॥ టీక॥ ౧ ౧ ౫)

౨ న్యాయమంజరి పు ౧౧౪ న్యా॥వా॥తా॥టీక॥ ౧ ౧ ౫

(౩) ప్రశస్తపాదుఁ డకారణసాహచర్యములను వ్యాప్తిలోఁ జేర్చెను చంద్రోదయమువలన నది సాగరమున నుదయించెనని, కలువ వికసించుటచేఁ దెలియుచున్నది" (ప ప్ర పు ౨౦౫)

౧౦-హేతువు

అన్ని యితర సామాన్యనియమముల వలెనే, నైయాయికుని దృష్టిలో నిమిత్తధర్మమును నిరూపింప నవసరములేని స్వయంసిద్ధమై యంతర్విజ్ఞాన గోచరమగు సత్యమై, యనుభసిద్ధ మగుచున్నది నిమిత్త సంబంధ పర్యవేక్షణ మీ సూత్రమును స్థాపించుచున్నది, కారణమనగా నొక కార్యమునకుఁ బూర్వమై, కార్య మవతరించుట కవిలంఘ్య హేతు వగునది ఒక దృశ్యపరంపరలోఁ గారణము పూర్వదశ ఇది అనేక సందర్భములలో నెట్టి మార్పును లేక సమానకార్య హేతువగుచున్న విధము దృష్టము, కాని, కేవల పూర్వసంఘటనమే చాలదు ౧ అది యవిలంఘ్యమును గావలెను

కార్యకారణసంబంధము లేకుండగనే సాహచర్యముగల కారణ మన్యథా సిద్ధము, అట్టి కారణాత్మకపూర్వదశల ననేక విధములైన వానిని విశ్వనాథుఁ డుదాహరించినాఁడు ౨ ఒక వస్తువున్న చోటును మనము వ్రేలితోఁ జూపఁవచ్చును కాని కారణ రూపముగాఁ జూపుచున్న వ్రేలున్నను, వ్రేలికిని వస్తువున్న చోటునకును హేతుసంబంధములేదు, ఘటకారుని దండము నిర్హేతుక కారణము, ఆ దండముయొక్క వర్ణ మప్రస్తుతకారణము దండపరిభ్రమణశబ్దము సాహచర్యముగల కార్యము మనము కలిగించుటకును దొలఁగించుటకును సాధ్యము కాని శాశ్వతములు, సర్వవ్యాప్తములు నగు పదార్థములు నిర్హేతుక పూర్వవృత్తులు కాఁజాలవు కారణకారణము, అనగా ఘటకారుని జనకునకును, చేయఁబడిన ఘటోత్పత్తికిని సంబంధములేదు మనకు సమీపకారణములే ప్రధానములు, కార్యముతో సాహచర్యము గలిగి యుండు నితర కార్యములు కారణకార్యసంబంధములు గలవని భ్రాంతిజనించు నవకాశము కలదు భూమ్యాకర్షణశక్తి సర్వసామాన్యకారణమై త్రాసు యొక్క సమత్వా సమత్వ హేతు వగుచున్నది ఇట్టి యేక కాలకార్యము లొకదాని వెంబడి యొకటి వచ్చినపుడు పూర్వకార్యమే పరకార్యమునకుఁ గారణమని భ్రమించు నవకాశము విశేషముగానున్నది కార్యోత్పత్తి కేది

---

౧ గ్లెన్డొవర్ హెన్రీ ౪ 1

౨ సిద్ధాంతముక్తావళి పుటలు ౧౫-౨౨

యవసరము గాదో, యది కార్యమునకు ముఖ్యహేతువు గాదు కారణమును, సమకాలికములైన ప్రత్యక్ష పరోక్షాను బంధములతోడను గలుపరాదు ౧ వ్యతిరేక శక్తులున్నచోఁ గారణము కార్యరూపమును దాల్చ లేదని యంగీకరింపఁబడెను అందుచేఁ గారణనిర్వచనము నందుఁ బ్రతిబంధకాభావమును జేర్పఁబడెను కార్యమునకుఁ బూర్వమైన ముఖ్యవృత్తియై, యే దన్య కారణహేతువు గాదో యది కారణమని కేశవమిశ్రుఁడు నిర్వచనము చెప్పినాఁడు దారములు వస్త్రమునకుఁ గారణము! వస్త్రముయొక్క రంగునకుఁగాదు, ఏలన రంగు వస్త్రమునకు రంగు గల్పించునుగాని వస్త్రమును గల్పింపఁజాలదు

పరస్పరము నన్వయి వ్యతిరేకి సంబంధము లేకున్నచో, ననగాఁ, గారణమున్నచోఁ గార్య ముండవలెను, కారణము లేనిచోఁ గార్యము నుండని యెడల రెండు వస్తువులకు సంబంధముండదు, కారణసంబంధము లన్యోన్యములు, పరివర్తనాఢ్యములు, అవి రహస్యశక్తులుగావు, అమోఘమైన క్రమగతిచే నవి నిశ్చితములైనవి ౨ విషయముల సతిశ్రద్ధతోఁ బరిశీలింపవలసియున్నది ఉదయనుఁ డిట్లు నుడివెను “విషయముల నిత్యపరిమితులను, విభేదములను, మనము శ్రద్ధతోఁజూచి, వానికిఁ గల హద్దులను నిశ్చయింపవలెను” ౩ ప్రకృతి మనకు విషయముల ననేక వివరములతో మిశ్రమమొనర్చి యిచ్చును, అం దప్రస్తుతాంశము లను మన బుద్ధి వేరుచేసి, కారణకార్యరూపమైన ‘ఎ–బి’ నెంచుకొనును కార్య మదృష్టమైనచో, నది తత్కారణ మదృశ్యమగుటచే నగునో కాదో నిర్ణయించవలెను ఇట్టి పరిశీలనలోనే తత్సంబంధానుబంధములు మార్పు పొందకుండఁ జూడవలెను బౌద్ధుల పంచకారణి సిద్ధాంతములో నుపయోగించిన ద్విరూపమైన భేదపద్ధతి నుపయోగింపకుండ నొక కారణము యొక్క శుద్ధత్వమును నిర్ణయింపఁజాలము ౪

కారణసంబంధములు ప్రత్యక్షపరోక్ష పరిశీలనాఫలితములుగావు, అవి ప్రకృతి సిద్ధములు గావు, ప్రకృతి సిద్ధ విషయములను గూర్చిన

---

౧ అన్యథాసిద్ధనియతపూర్వవృత్తి కారణమ్ చూడు తర్కసంగ్రహము పు ౩౮ ౨ భాషాపరిచ్ఛేదము పు ౧౬ ౩ కుసుమాంజలి ౧౫ ౬
౪ ప్రథమభాగము

బుద్ధికల్పనలు, 'బి' కి 'ఎ' కారణమని చెప్పుటలో, నింద్రియజ్ఞానము నతిక్రమించి, క్రమగతి న్యాయమును (law of succession) గమనించుచున్నాము. కారణధర్మము కేవలదృశ్యముల పూర్వోత్తర సంబంధము కాదు, అది వస్తుసంబంధము. వస్తువులు గోచరించును, సంబంధము దృశ్యము కాదు.

మనము కారణ నానాత్వము నంగీకరించినచోఁ గారణ ధర్మనిరూపణ ప్రయత్నమంతయు వ్యర్థమగును. కారణ నానాత్వము శాస్త్రసిద్ధమైనచో ననుమాన మొక జ్ఞానప్రమాణము కాజాలదు.[1] మన మొక పొంగిన నదిని జూచినచో, దానికిఁ బూర్వవర్షము కారణమని చెప్పఁజాలము. అది కొంత తట నిర్మాణముచేఁ గావచ్చును. చీమలు తమ గ్రుడ్లను నోట గఱచుకొని పోవుచున్నచో, వాని పుట్టలు విఘాతమందియుండవచ్చునేకాని, రాఁబోవు వర్షకారణమేయని నిశ్చయింపఁజాలము. నెమలికూఁత యని మనము తలఁచిన శబ్దమువలన మేఘములు కూడుచున్నవని నిశ్చయింపరాదు. దేలన నెమలికూఁత నెవఁడో యనుకరించియుండవచ్చును. ఒక కార్యమున కొకే కారణమనియుఁ గారణబహుత్వముండదనియు న్యాయసిద్ధాంతము. సమ్యక్పరిశీలనాలోపముచే ననేక కారణములు గోచరించును. కార్యావధిని నిర్ణయించి, బాగుగా గ్రహించినచోఁ గారణానేకత్వ మదృశ్య మగును. వర్షముచేఁ గలిగిన నది పొంగునకును, కొంత యడ్డకట్ట కట్టుటచేఁ గలిగిన పొంగునకును భేదముండును. వర్షప్రవాహము వేగమెక్కువ గలదై, విశేష ఫేన సంవృతమై, వృక్షఫల శాఖాదికములతోఁ గూడియుండును. వర్షారంభమునకుఁ బూర్వము చీమలు తమ గ్రుడ్లను దోడ్కొనిపోవు వైఖరికిని, వాని పుట్టలు భంగపడినప్పు డవి పోవు వైఖరికిని భేదముండును. నెమలి కూఁతకును, దాని ననుకరించు మనుజకంఠమునకును భేదమును నిస్సంశయముగా గుర్తింపవచ్చును. కార్యవిశేషమునుబట్టి కారణవిశేషమును గ్రహింపవచ్చును. కారణానేకత్వమును సూక్ష్మముగాఁ బరిశీలించినచో ననేకత్వము తొలఁగి పోవునని వాచస్పతి జయంతు లుగ్గడించిరి. కాని యొకే కార్యము నుద్భవింపఁజేయుటలో నొకే లక్షణ

[1] న్యా॥ భా॥ ౨ ౧ ౩౭ ౩౮

ములుగల యనేక కారణములు గలియుచున్నవని కొందరు తార్కికు లూహించినారు ౧ కాని యిది శాస్త్రయుక్తమైన వాదము కాజాలదు ఇదియే నిజమైనచో, నొకే కార్యమునకుఁ బెక్కు కారణసముచ్చయము లున్నచో నందేదో యొక సముచ్చయమునకే యిది కార్యమైయుండును గాని, మొత్తమన్నిటిని సూచింపదు అనఁగాఁ గార్యము లేదని మనము నిశ్చయించునెడల, నొక కారణ సముచ్చయమేకాక, కారణ సముచ్చయము లన్నియు లేవని తెలియవలెను ఈ యర్థములోఁ గారణ మనఁగా నున్న పెక్కుకారణ సముచ్చయములలో నేదో నొకటియై, దానికిఁ గార్యము నిశ్చయము, నిత్యసిద్ధమును గావలెను కారణతావచ్ఛేదకత్వము సూచింపఁబడెను

కారణములు మూఁడు విధములు (౧) ఉపాదానకారణము లేక సమవాయి కారణమువలనఁ గార్యము సిద్ధించును దారములు పటమునకును, మట్టి ఘటమునకు నుపాదానకారణము అగుచున్నవి ౨ (౨) అసమవాయి కారణ మనఁగా నిది యుపాదానమునం దుండునది దారముల సంయోగశక్తి అసమవాయి కారణము దారములు సంయోగము నొందకున్నచో నవియొక దారపుట్టయగునే కాని వస్త్ర ముత్పన్నముకాదు వస్త్ర వర్ణముకూడ నసమవాయికారణము దానికి వస్త్రమునకు రంగు నిచ్చుశక్తి యున్నది ఉపాదానకారణ మొక ద్రవ్యమును, సమవాయికారణ మొక గుణముకాని కర్మకాని యైయున్నది ౩ అణు

---

౧ వైశేషిక సూత్రములు॥ ౧౦ ౨ ౧-౩ తర్కభాష పుటలు ౧౫ ౨౫; భాషాపరిచ్ఛేదము పుటలు ౧౩ ౧౮ తర్కసంగ్రహదీపిక పు ౪౦

౨ న్యాయవాదము ననుసరించి, కార్యము తదుపాదానకారణ నాశముతో నశించును ఒక దారము నశించినచో వస్త్రమంతయు నశించి [illegible] కాని యింకను గొంతవస్త్రము మిగిలి యున్నది దానికొక నేతగాఁడుకాని మగ్గముకాని యవసరములేదు కారణ మేమనఁగా మొదటి యుపాదానకారణము పూర్తిగా నశించలేదు అది స్థితిస్థాపక సంస్కారముగా నిలిచి యున్నది

౩ సాంఖ్యవేదాంతు లీ రెండవ కారణము నంగీకరింపరు కారణకార్య సంబంధమును భేద సంబంధము రెంటిని గలుపుటకు వేఱొక యవసరము లేదు సమవాయి, అసమవాయి కారణములకు భేదము లేదు బౌద్ధు లీ భేదమును గుర్తింపరు ప్రతివిషయమును క్షణికమై యింకొక దానికిఁ గారణ మగుచున్నది క్షీరము ప్రతి క్షణములో మారుచునే యున్నది; మనము మాత్ర మొక దశలో దానిని క్షీర మనియు నింకొక దశలో దధి యనియుఁ బేర్కొనుచున్నాము

సిద్ధాంతము ననుసరించి, భౌతిక జగత్తులోని పరివర్తనము లన్నియు నంశాసంయోగ వియోగములచే నేర్పడుచున్నవని న్యాయవాదము ప్రకృతి మూల ద్రవ్యములు మార్పుచెందవు, కాని సంయోగ వియోగాది పరివర్తనవిధానము ప్రతిక్షణమునను మార్పుచెందుచుండును ముఖ్యకారణము తదితరములనుండి వేరుగానుండును ౧ ఇది కార్యముద్భవించుటకుఁ బ్రధాన హేతు వగును కుమ్మరి కుండకుఁ బ్రధాన కారణము, దండచక్రాదులు సహకారులుం ఈ కారణవర్గత్రయభేదము నారిస్టాటలును జేసియున్నాఁడు

కొన్ని వేళల నుపకరణాత్మకమగు కారణ మొక విలక్షణ కారణమని చెప్పఁబడును ౨ దీనిని కేశవమిశ్రుఁడు ప్రకృష్టకారణమని పలికెను ౩ కారణసముచ్చయములో నేది కార్యముతో సన్నిహితముగా నుండునో యది కారణము ౪ దర్శనక్రియలో ద్రష్టయు దృశ్యమును రెండు నవసరములే, కాని ముఖ్యకారణ మింద్రియ సంయోగము ఏది లేకున్న నిశ్చిత కార్యసిద్ధి లేదో యది కారణమని నీలకంఠుఁడు వచించెను ౫ ఘటమునకు కుమ్మరిదండ ముపకరణాత్మక కారణము, అడవిలోని కఱ్ఱ యట్టిది కాదు దానినిఁదెచ్చి ఘటోత్పత్తి కుపయోగించినప్పు డట్టి కారణమగును అందుచే 'వ్యాపారవ' చ్ఛబ్ద ముపయోగింపఁబడెను అభినవన్యాయ మింకొక యడుగు ముందుకుఁబోయి 'వ్యాపారమే' కారణమనియుఁ గార్యసిద్ధికదియే ప్రధాన సమీపతమ కారణ మనియుఁ జెప్పెను.

అనంతరన్యాయమునందుఁ గార్యము ప్రాగభావ ప్రతియోగి యని నిర్వచించిరి ౬ ఇది పూర్వాభావముయొక్క భావాత్మకరూపము, కార్యము పూర్వము లేదన్నచో దాని కారంభ మున్నదని యర్థము

---

౧ ముఖ్యకారణములు సామాన్యములు విశేషములు సామాన్యము లెనిమిది విధములు ఈశ్వరుఁడు, అతని జ్ఞానము, కోరిక, క్రియ, పూర్వాభావము, దేశ కాల పుణ్యపాపములు (తర్కసంగ్రహము పుటలు ౨౦౩ ౦౪)

౨ అసాధారణం కారణం కరణమ్ తర్కసంగ్రహము పు ౫౩

౩ ప్రకృష్టం కారణమ్ ౪ అవిలంబేన కార్యోత్పత్తిః

౫ తర్కసంగ్రహము పు ౧౪౬ ౬ ఫలయోగవ్యవచ్ఛిన్నం కరణమ్

౬ ప్రాగభావప్రతియోగి (తర్కసంగ్రహము ౫౫)

దీనికే అసత్కార్యవాదము లేక ఆరంభవాద మనిపేరు కార్యము కారణ మునందుఁ బూర్వముండదు, అది క్రొత్తగా నుదయించును ఇది నిత్యనూత్న సృష్టితోఁగూడిన సిద్ధాంతము ౧ కార్యమొక కారణములోఁ బూర్వ మున్నదని కాని లేదని కాని, లేక రెండు లక్షణములును గలిగి యున్నదని కాని చెప్పవీలులేదని బౌద్ధులు వాదింతురు కార్యము జనించుటకుఁ బూర్వము కారణ మందు లేదని న్యాయవాదము, ఈ సిద్ధాంతము, పూర్ణము తదంశము అన్నిటికంటెను వేఱై వదను తత్త్వ మున కనుగుణముగా నున్నది ౨ కారణమందుఁ గార్యము సూక్ష్మ రూపమున నున్నదని సాంఖ్యవేదాంతవాదులు చెప్పుదురు సాంఖ్యము ననుసరించి, యుపకరణాత్మకకారణము కార్యావిష్కరణమునకుఁ దోడ్ప డును నైయాయికుఁడు దీనిని ఖండించును వస్త్ర మిదివఱకే దార ములతో నున్నయెడల దాని నేల మనము చూచుటలేదు? దారములు వస్త్రము కాదు, మనము దారమును గట్టుకొనము, వస్త్రము దార ములలో గోచరింప దనుట యుక్తి కానేరదు, ఏలన నట్లు గోచరింప కుండుటయే మన సమస్యయైయున్నది కార్యావిష్కరణ మనఁగా, దర్శిం చుటకు వీలయి, కర్మ సాధనరూపమునఁ బూర్వము లేనిదైనచో, నది కారణము కార్యము నుదయింపఁజేయుటకుఁ బూర్వము లేనిదన్నమాటే ఒకానొక రూపములో నిదివఱకు లేని దానిని కారణ మావిష్కరించు చున్నది ౩ రూపస మర్థ్యస్థితులందుఁ గార్యము కారణమునుండి భేదించుచున్నది కారణకార్యముల కభేదమను సాంఖ్యసిద్ధాంతము యథార్థమైనచో, నవ్యక్త ప్రకృతినుండి పుట్టిన జగత్తంతయును దాని వలెనే యగోచరము కావలెను కార్యము కారణ మెంత స్థలము నాక్ర మించునో యంతే స్థలము నాక్రమించుచోఁ, గార్యము కారణముపై

---

౧ కారణ కార్యములు వేఱని చూపుటకుఁ గణాదుఁడు పెక్కు హేతువులను జూపినాఁడు (౧) అవి భిన్న భావవిషయములు (౨) భిన్న పదవిషయములు (౩) అవి భిన్నకార్యజనకములు (౪) భిన్నక్షణములలో నవి యుదయించును (౫) ఆకృతి భేద ములు గలవు (౬) సంఖ్యావిషయము, దారము లనేకములు వస్త్ర మొకటే (౭) కారణ కార్యము లభేదములైనచోఁ గారణము నుండి కార్యము నూహించు ప్రయత్న మవసర ముండదు మఱియుఁ జూడు న్యా వా తా టీక ౪౨ ౧౮

౨ న్యా సూ ౪ ౧ ౪౮-౫౪ ౩ న్యా వా ౪ ౧ ౪౯

నాధారపడియున్న దన్నమాట వస్తువులు నిత్యము నూత్నముగా నుద్భవించి నశించుచున్న ప్రకృతి సత్యమును గాదనుట కవకాశము లేదు ౧ పాలు పెరుగుగా మారినప్పుడు పాలు మార్పునొందినవే కాని నశించలేదని చెప్ప వీలులేదు "ఒక వస్తువు క్రొత్తగా నిర్మింపఁ బడుచుండగా, దాని నుండి పూర్వవస్తువు లే దనియు లేక నశించిన దనియు మన మనుమానింతుము"౨ క్షీరములోని వివిధాంశములు మార్పునొంది, యొక నూతనాకృతిని దాల్చి పెరు గగుచున్నది, క్షీరము యొక్క సంపూర్ణనాశనము నూత్నమైన పెరుగు నుత్పత్తి చేయఁజాల దని న్యాయవాదము దీని యర్థ మేమనఁగా నొక ద్రవ్యము తన పూర్వావస్థను విడిచి పెట్టుచున్నదని మాత్రమే, ఈ సత్యమును న్యాయ వాదము స్పష్టముగా నంగీకరింపదు

వేరొక కారణ ధర్మమును విశ్వసించు సాంఖ్యవేదాంత గ్రంథము లీ న్యాయసిద్ధాంతమును ఖండించినవి సాంఖ్యకారికనుండి యొక దృష్టాంతము నీయ వచ్చును ౩ ఏది లేదో యది యెన్నఁడు నుత్పత్తి నొందఁజాలదు మన మెంత యత్నించినను నీలిమను పసుపు రంగుగా మార్చలేము నూనెయు నూనెగింజలును గలిసియున్నట్లే, ఉపాదానకారణము నిత్యమును గార్యముతోఁ గలిసియుండును లేని వస్తువుతో సంయోగ మసాధ్యము కావునఁ, గార్యము కారణమం దుండక తప్పదు సంయోగము లేకున్న నొక కారణ మొక కార్యము నుదయింపఁ జేయఁగలదనుట పొసఁగదు ఏలన నది నిజమైనచో దేనివలననైన నేదియైన నుదయింపవచ్చును, ఒక కార్యమున కొక కారణ మున్నదని నిర్ణయింప వీలుండదు ౪ కార్యముతో సంయోగము లేకుండఁగనే యొక కారణ మొక కార్యమును దనలో నంతర్గతమైయున్న యొక శక్తి

౧ న్యా భా ౪ ౧ ౯

౨ న్యా భా ౩ ౨ ౧౬

౩ సాం కా ౯

౪ ఈ భావమే సరియైనదైనచో నసాధ్యముఁగు శశవిషాణాదుల నుత్పత్తి చేయ వచ్చును కాని దీనికి న్యాయ మిట్లు బదులు చెప్పెను: ఉత్పత్తియైనది పూర్వము లేని దనియే కాని, యసాధ్యమైన దుత్పత్తి యగునని కాదు (న్యాయమంజరి పు ౪౯౪)

వలన[౧] నుద్భవింపఁజేయవచ్చు నన్నచోఁ గార్యము కారణమం దున్న
దనియే యర్థ మగును అట్లర్థము కానిచో నప్పు డొక ప్రత్యేక కార్య
మొక విశిష్టకారణమునుండి యె ట్లుత్పత్తియైనదో చెప్పుట దుర్ఘట
మగును మఱియుఁ గారణ కార్యము లేక స్వభావములు గలవగుటచే,
నొకటియున్న రెండవదియు నుండవలెను కార్యము కారణము
నుండి పూర్తిగా వేరైనచో రెంటిని గలుపు నియమ మెట్టిదియు నుండఁ
జాలదని సాంఖ్యవేదాంతములు వాదించును కార్యకారణములకు భేదము
లేకున్నచో నొకటి కారణ మనియు నొకటి కార్య మనియుఁ జెప్పుట కవ
కాశమే లేదని నైయాయికుని వాదము భిన్నదృష్టిపథములనుండి
రెండును యుక్తియుక్తములే ప్రకరణాంతరమునకుఁ బోవుటకుముందు
న్యాయనిమిత్త ధర్మమునుగూర్చి మనము కొన్ని విమర్శనలు చేయ
వలసియున్నది నైయాయికుఁడు పూర్వవిషయమును ముఖ్యమని
చెప్పును, సరిగాఁ జెప్పుచో ని పూర్వత్వము తార్కికముగాని కాలికము
గాదు సూర్యుఁడు కాంతికిఁ గారణము, కారణకార్యము లేక కాలము
నందే యున్నవి నిజమైన కారణము కార్యమున్నంత కాలముండును,
కార్యమునకుఁ బూర్వాపరములందుఁ గారణ ముండ నవసరములేదు
సత్యముకొఱకుఁ గాక, వ్యావహారిక ప్రయోజనము కొఱకు నైయాయి
కుఁడు నిమిత్తధర్మములోని పూర్వభావమునకు లేని ప్రాముఖ్యము నిచ్చి
యున్నాఁడు[౨] పూర్వావస్థలను, వాని మార్పునకు వలయు నవస్థ
లను, గార్యోత్పాదక కారణములుగా వివరించుట స్థూలదృష్టి ఫలితమే
ఉచితావస్థాసంయోగము తటస్థించినంతనే కార్యము దృశ్య మగును
అట్లు కానిచో గారణము నిత్యమై కార్యము నెన్నఁడు నుదయింపఁజేయఁ
జాలదు కార్యము నుదయింపఁజేయకుండు కారణ ముండఁజాలదు
పరివర్తన వ్యాపారమే కార్యము, మఱేదియుఁ గార్యము కాఁజాలదు
అంశాభేదమును, వాని సంయోగమును, కార్యోత్పాదనము నివన్నియు

---

౧ కార్య ముత్పత్తియగుటకుఁ బూర్వము లేనిచోఁ, గారణవ్యాపార మన్య కార్యాసక్తమై యుండవలెను అనఁగా దారములతోఁ బనిచేయుటకుఁ గర్త కర్మవలన ఘటము ఉత్పత్తి యగు నన్నమాట ఒక కర్తయొక్క యొక వ్యాపారము తత్సంబంధ కార్యోత్పత్తినే చేయునని చెప్పి వైశేషికుఁ డీ వైరుద్ధ్యమును దొలఁగించినాఁడు

౨ కుసుమాంజలి॥ ౧ ౧౫

భావకల్పితములే ౧ పూర్వభావమును కార్యకారణాభేదమును గలుపఁ జాలమని శంకరుఁడు చెప్పినది యుక్తముగానున్నది కారణకార్యము లయుతసిద్ధము లనఁగా నవినాభావసంబంధము గలవగుచో నప్పుడు కారణ మెల్లప్పుడు కార్యపూర్వదశ కా నక్కరలేదు కారణకార్యములు వేరనియు నవి యుభేదసంయోగమును బొందిన వనియు ననుటకంటె, రెండు నొకే వ్యాపారములోని భిన్నరూపము లను టెక్కువ యుక్తము న్యాయసమవాయ సూత్రము దీనినే బలపఱచును కారణ కార్యములు సమవాయసంబంధమును గలిగియున్నచో, నవి తాదాత్మ్యత గలవనుట విశదభాషణ మగును

మనము కన్నుఁదెరచునప్పటి కెదురుగాఁ గారణ సంబంధములు కన్పట్టురీతిని వానిని ప్రకృతి మనకుఁ బ్రదర్శించునని తలఁచుట కవ కాశములేదు 'బి'కి 'ఎ' కారణ మనియో, 'ఎ' అవసరమైన దనియో 'బి' అప్రధానమనియో, చెప్పకొని మన యనుభవము నొక క్రమములోఁ బెట్టుకొందుము కారణధర్మ మొక విజ్ఞానరూపము లేక మన బుద్ధికల్పనము జగ మంతయుఁ గొన్ని నియమముల కధీనమై యున్నదను భావము నొక ప్రతిపాదనముగా మనము తర్కమం దంగీకరింతుము, తత్త్వశాస్త్రము దానిని స్థాపించును జీవయాత్రలో నొక విషయము నటుఁగల మూలకారణమునుగూర్చి కాని దాని సహేతుకతనుగూర్చి కాని యన్వేషింపము మనకుఁ గావలసిన కార్యము ఫలించుటకు వలయు సందర్భజ్ఞానముతోఁ దృప్తిగాంతుము మృత్తు ఘటకారణము, ప్రకృతి

౧ కాలగతమైన యవిచ్ఛిన్నపరివర్తన విధానమునుగూర్చి చేసిన భావకల్పనమె నిమిత్తధర్మము విడిగానున్న కారణములు కలియుటకును ప్రవృత్త్యారంభమునకును మధ్యమందు విరతిలేదు కారణకార్యముల మధ్యమందుఁ గొంత విరతి లేక విశ్రాంతి కాలము లేదు అవిచ్ఛిన్నమగు పరిణామములో మనము భావముచే నొక గీఁతను గీసి కాల భేదమును గల్పించుచున్నాము ఏలన, నొక కారణ మొక క్షణాంశకాలమైన విరతి నొందినచో ది యట్లనంతకాల ముండఁగలదు (బ్రాడ్లే లాజిక్ ౨ పు, ౫౩౯)

"ప్రకృతిసిద్ధమగు పరిణామవశా ప్రవాహమునందు మనము భావకల్పనముచేని నిమిత్తధర్మమును దీయుచున్నాము అది నిజముగా నందు లేదు మనఃకల్పిత సామాన్యలం మిదిది మొదట గోచరించును (బ్రాడ్లే పు. ౫౪౦)

మృత్తునిచ్చును, కుమ్మరి దాని నుపయోగించి ఘట మొనర్చును మనము కారణావస్థలను సమగ్రముగాఁ బరిశీలింపఁజాలము, అందుచే మన కారణ సంబంధము లన్నియు లౌకికములు కొన్నికొన్ని దశలలోఁ దద్విరుద్ధకారణములు లేనియెడలఁ గొన్ని ఫలితము లుదయించితీరును కారణములకు మూలకారణములను గనుఁగొనుట, నట్టి ప్రయత్నమువలన వ్యర్థవాదము ఫలిత మగుట మున్నగువానిని నైయాయికుఁడు నిరుప యోగవ్యాపారమని విసర్జించినాఁడు కారణ కార్యములు తాత్కాలిక ములు, నిత్యవిషయములు కావు, పరిణామవశము లయి యున్నను, వీనిని మనము సమాకృతిగల నిత్యవిషయము లని ప్రసంగింతుము అణువులైనను, నవి కారణము లైనచో, యథార్థ రూపములు గావు మార్పునకు సంబంధము లేని కారణము లేదు, మార్పుగల దంతయు ననిత్యదృశ్యమే పరిశీలింపఁగాఁ గారణధర్మ మనఁగా విషయపరంపర, ఒకదానిపై నొకటి యాధారపడియుండు ననంత విషయప్రవాహము, ఐనను, నిమిత్తన్యాయము నిత్యమైన దనురీతిని మనము గ్రహించు చున్నాము మన యనుభవావధిలో నది ముఖ్యోపయోగమే, కాని, యది పూర్ణప్రమాణమని యంగీకరింపఁజాలము నిమిత్తధర్మ మొక విధమగు ననుభవము ౧

కార్యము కారణమందు లేదను న్యాయవాదమునకుఁ గారణము, యథార్థమైనది దృశ్యమగు నదే యను భావమునందు న్యాయవాదుల కుండు నొక విధమగు విశ్వాసమే ౨ మనము లోకములో సూక్ష్మములు నసమ్మిశ్రితములు నగు నంతరువులనుండి, స్థూలములు, సమ్మిశ్రితము లగు నంతరువులు వ్యక్త మగుచుండుటను జూచుచున్నారము నేఁడు పెక్కుమంది భౌతికశాస్త్రజ్ఞులు, లోకములోని విషయపరంపర లీ విధ ముగా సూక్ష్మములనుండియు, నసమ్మిశ్రితములనుండియు నున్నత క్లిష్టతర శ్రేణికిఁ బరిణామమందునను నీ సిద్ధాంతము నంగీకరించు చున్నారు న్యాయదార్శనికులుచెప్పు సూక్ష్మము నేక మగు పరమార్థ మును వా రంగీకరింపకపోవచ్చునుగాని, మిగిలిన సిద్ధాంత మిరువురకు నొకటి యైయున్నది మనము నైయాయికునివలె భౌతికాణువులతో

౧ అథర్మస్థర్మరూ ౨ న్యా భా ౨, ౨ ౧౮

నారంభించినను, లేక అభినవభౌతిక శాస్త్రజ్ఞులవలె 'ఎలక్ట్రాను'తో నారంభించినను, నిత్యోన్నత క్లిష్ట పరిణతినందుచున్న క్రియాశూన్య పదార్థము (Neutral Stuff) తోఁగాని, యింద్రియవేదనలతోఁగాని, దేశకాలములతోఁగాని యారంభించినను, మన మనుసరించున దొం[illegible] యసమగ్రమగు వివరణవిధానమే యగును. క్లిష్టములనుండి సూక్ష్మములనే కాని సూక్ష్మములనుండి క్లిష్టములు లభించుననుట తాత్త్వికాన్వేషణమున కంగీకారముకాదు. సహజవిజ్ఞానపరిణామము నీ నియమము నొప్పుకొనును. ప్రవాహము తన జన్మస్థానమునకంటె నున్నతముగాఁ బ్రవహింపఁజాలదు. సహజసిద్ధములగు నట్టి సందర్భముల నుల్లంఘించినచో, వానిని విసర్జించుటే యగును. భౌతికవాదుల కనుగుణముగా నుండునని మనము మన తత్త్వ నిర్మాణస్వభావమును గాదనఁజాలము. విజ్ఞానము, కార్యము కారణమందు గర్భితమై, అవ్యక్తరూపమున నున్నదని గుర్తింపక తప్పదు. సరియైన భౌతికవాదము పరిణామము కేవలదృశ్యమాత్రమేయని చెప్పవలసియుండును. అది దృశ్యమునకంటె యధికమై యున్నదన్నచో భౌతికవాదమునకు విరుద్ధమగును. అలెగ్జాండరు మున్నగు భౌతికవాదులు దేశకాలములనుగాక, యున్నతజీవసృష్టి కింకొక నియమమున్నదని యూహించుచునే యున్నారు. ఎట్టయెదుట నున్నదే యథార్థమని భౌతికవాది తలఁచి, యంతర్గతము నవ్యక్తముగా నది లేదని తృణీకరించుచో, నప్పుడు కారణధర్మ మర్థహీన మగును. ఇంద్రియగోచరములు కాని యణువులు, నాత్మలు నున్నవని చెప్పి ప్రయోగికుఁడు తన సిద్ధాంతమును దానే నిరసించినాఁడు. మనము చూచు వస్తువులుదయించి నశించుచున్నవి. కావున నవి యనిత్యములు. నిత్యములగు వస్తువులను మనము చూచుటలేదు, కాని వానిని మన మున్నవని నమ్ముచున్నాము. కాల మను తన చిన్నగ్రంథములో గయాస్ చెప్పినాఁడు: "పూర్వులు దేనిని దేవుఁడని భావించిరో, మనము నేఁడు దానికే కాలమని పేరిడి, దానికి సర్వశక్తుల నాపాదించుచున్నాము."[1] కాలము నిత్యసత్యమను నిర్ణయము ననుసరించినచో ప్రపంచముయొక్క లక్ష్యమునుగూర్చి, యది స్థిరము లేక నచలమని నిశ్చయముగా నప్పుఁ

[1] [illegible] సెప్టెంబరు ఫిలాసఫీ రివ్యూ పత్రిక పుట [illegible]

జాలము దేనినుండియైన నేదియైన వచ్చునట్టి మార్పులుగల ప్రపంచములో మనము జీవించుచున్నారము అట్టి ప్రపంచములో దేవునికి స్థానము లేదు, క్రమోన్నతపరిణామమువలన ముం దెప్పుడో దేవుఁడుదయించునని మనము నమ్మవలెను మనస్సున కధికతరమైన సోపానము దేవుఁడని అలెగ్జాండరు పండితుఁడు మన కభయహస్తమిచ్చి యున్నాఁడు దేవుఁడు పుట్టినతరువాత నధికతరసోపాన మెద్దియని మన మడుగవలెను?

కారణకార్యముల సంబంధ మవిచ్ఛిన్న మని నైయాయికుఁడు వాదించును అభినవ ప్రకృతి శాస్త్రవాక్యములలో మనము న్యాయసిద్ధాంతమును జెప్పుకొన్న యెడల నిమిత్తధర్మ మనఁగా శక్తివ్యయమని తెలియును ప్రస్తుతము మనము న్యాయము చెప్పు నదృష్టపుణ్యపాపము ల నటుంచినచోఁ, ప్రకృతి నిర్మాణములో నతీతమైన దేదియు నుండుట కవకాశములేదని న్యాయసిద్ధాంతముగాఁ దెలును శక్తియొక్క పునర్విభాగమే నిమిత్తధర్మము, కారణసామగ్రి హేతువు, దానినుండి జనించునదే కార్యము 1 ప్రాకృత జనులు తలఁచునట్లు వస్తువు లుదయించి నశించుచున్నవను సిద్ధాంతమును సమర్థించుటకై, వస్తువులందొక నిత్యమగు నవిచ్ఛిన్నతకలదను విషయమును నైయాయికుఁడు గుర్తింపఁ డయ్యెను శూన్యమునుండి యేదియు రాదను భావమును వస్తువులు జనించుట కాదికాల మున్నదను భావమును సమన్వయించుటకు నైయాయికుఁడు తలపెట్టినాఁడు లతనుండి పుష్పమును, వృక్షమునుండి ఫలమును, జనించును, కాని లతయు పుష్పమును, వృక్షఫలములును నన్నియు నయథార్థములని యాతఁడు గుర్తించును కారణము యొక్క ద్రవ్యసమానత్వము నాతఁ డంగీకరించి, భిన్నదశలలో నొకే ద్రవ్యమునుండి నూత్నలక్షణము లుదయించునని

1 కారణగుణములే కార్యగుణకారణములని వైశేషికుఁ డంగీకరించు విషయమును మనము ముందుఁజూచెదము నిప్పుయొక్క వేడిమిచే మట్టి నొందకున్నచో, మృత్తుయొక్క నలుపు పటము నలుపునకుఁ గారణము ఈ సూత్ర మొకచోఁ జెల్లదని వైశేషికుఁడు చెప్పినాఁడు అణువులనుండి, అణుద్వయరూపము దానివలన నణుత్రయరూపమును జనించు నప్పుడు ద్రవ్యము నుత్పత్తిచేయు నణువుల సంఖ్యను బట్టి ద్రవ్యపరిమాణ మేర్పడును సముచ్చయ ద్రవ్యములలో గుణములు గూరుచున్న న్యాయమతము

యూతఁడు చెప్పును తాత్త్విక ప్రశ్న యేమనఁగా నీసూత్న లక్షణములు యథార్థములా యని? వానిని మనము కారణావస్థలోఁ జూడలేదు, కార్యావస్థలోఁ జూచితి మనుమాట నిజమె, ఈ కారణముచే నవి యథార్థములని చెప్పఁగలమా? ప్రపంచ పరమాణదశ లనిత్యములని నైయాయికుఁ డంగీకరించినప్పు, డవి పూర్తిగా యథార్థములు గావనియు నంగీకరించి నట్లే మార్పులేనిది సత్యమైనది, సముచ్చయార్థములు రూపపరివర్తనము నందును, వాడుకలో మనకు వస్తువులు పుట్టి గిట్టుచున్నవని చెప్పుదుము, కాని నిజముగా భిన్నద్రవ్యాంశముల సంయోగ వియోగములే కలుగు చున్నవి, మూలద్రవ్యములు పుట్టుటయులేదు, గిట్టుటయులేదు, తరుగుటయులేదు పెరుగుటయును లేదు, నిజమైన ద్రవ్యము నిత్యము, దాని యవస్థలలోనే మార్పు లున్నవి జడపదార్థమందైనను, ప్రథమసూత్రము దానికి మార్పులేదనియే అణువులు నిత్యములు, వాని సముచ్చయద్రవ్యములు కలిసి విడిపోవుచుండును, ద్రవ్యము శూన్యమునుండి పుట్టునను నాత్మవిరుద్ధవాదములోని వైరుధ్యము బీజరూపములో నున్నది స్థూలరూపము దాల్చుచున్నదని తలఁచుట వలనఁ దొలఁగిపోవుచున్నది ఒక దశనొక ద్రవ్యముతోడను, తత్పూర్వదశను శూన్యముతోడను సమాన మొనర్చుట భాషాదుర్వినియోగమే యగును

౧౧—ఉపమానము

ఇదివరకు మనకు బాగుగాఁదెలిసిన యొక వస్తువుతోఁ బోల్చుట వలనఁ గలుగు సామ్యముచే మన కొక వస్తుజ్ఞానము నిచ్చున దుపమానము గవయ మొక గోవువలె నుండునని విని దానినిఁ జూచి గవయ మని యనుమానించుచున్నాము ౧ ఉపమానవాదమునందు రెండంశములున్నవి (౧)తెలిసికొనవలయు విషయజ్ఞానము (౨) సామ్యదర్శనము మొదటిదే నూతనజ్ఞాన ముఖ్యకారణమని ప్రాచీనన్యాయవేత్తలు తలఁచియుండఁగా, నభినవ నైయాయికులు సామ్యదర్శనమున కెక్కుడు

---

౧ ప్రసిద్ధవస్తుసాధర్మ్యాత్ అప్రసిద్ధస్య సాధనమ్।
ఉపమానం సమాఖ్యాతం యథా గౌర్గవయ స్తథా॥
హరిభద్రుఁడు షడ్దర్శనసముచ్చయము పుట ౨౪ చూడుము; సూ ౧౧౨

ప్రాముఖ్యము నిచ్చియున్నారు ౧ కేవల సాదృశ్యము, సంపూర్ణ మైన నసంపూర్ణమైనను, నుపమానవాదమునకుఁ జాలదు మొదటి సంపూర్ణసాదృశ్య జ్ఞానమువలన నూతన జ్ఞానము లభించదు, గోవు గోవు వలె నున్నదని మనము చెప్పము రెండవ దనఁగాఁ గొంత పోలిక యున్నపుడు, మనముచేయు ననుమానము యుక్తముకాకపోవచ్చును, ఒక గేదె యావు కాఁజాలదు కాని రెంటికిని పోలికలు పెక్కుగలవు కేవల స్వల్పసాదృశ్యమే యున్నచో నింకను దోష మెక్కు డగును ఒక అవగింజ మేరుగిరి కాదు, రెండు నస్తిత్వసాదృశ్యమును గలిగి యున్నవి యుక్తమగు నుపమానయుక్త వాదమందు మనము సదృశాంశములను లెక్కపెట్టము, వాని బలమును బరిశీలింతుము ౨ సాదృశ్యము ముఖ్యమైనది యును౩ కారణబంధమున ౪ కనుగుణమై నదియుఁ గావలెను ఈ వాద మొక వస్తువునకును దాని నామమునకును గల సంబంధజ్ఞానము నిచ్చును ౫ ఇది సామ్యసమస్యకు సంబంధించును అవునుబోలిన యొక జంతువునకు 'గవయు' నామమును మన మిచ్చినాము ఆ జంతువు మనకు గోచరించినప్పుడు దానిని గవయ మని పిలుచుచున్నాము అర్వాచీన తార్కికులు మన కిట్టి జ్ఞానము కేవల సాదృశ్యదర్శనము వలననేకాక, వైధర్మ్యము తెలుసుకొనుటవలననుగూడ లభించుచున్నదని చెప్పిరి ఒక గుఱ్ఱము నొక గోవుతోఁ బోల్పుము ఏలన గుఱ్ఱమునకుఁ జీలిన గిట్టలు లేవు, ఒక యొంటెకుఁగల పొడుగు మెడ మున్నగు ముఖ్యలక్షణములనుబట్టి వైధర్మ్యము లేర్పడుచున్నవి ౬ ఈ యుపమాన మభినవపద్ధతిలోఁ జేరదు

వ్యవహారరంగమునఁ గార్యసిద్ధి నిచ్చునదియే యుక్తమైన దను సిద్ధాంతమును న్యాయము స్వీకరించినది ఇంద్రియానుభవ సిద్ధము లైన విషయముల కీ పరీక్ష చెల్లును గాని, తదతీతవిషయముల కిది

౧ సాదృశ్యజ్ఞానమ్ (తర్కసంగ్రహము పుట ౫౭)

౨ న్యా భా ౨ ౧ ౪౪

౩ ప్రసిద్ధసాధర్మ్యాత్ ॥ ౨ ౧ ౪౫

౪ సాధ్యసాధనాభావాః ॥ (న్యా భా ౨ ౧ ౪౭)

౫ సంజ్ఞాసంజ్ఞి భావము

౬ తర్కికరణ పుట ౧౨౨

చెల్లదు నైయాయికుఁ డుపమానముచే నీకష్టమును దొలఁగింపయత్నించి నాఁడు ప్రాచీనమహర్షు లుపదేశించిన ఆయుర్వేద సిద్ధాంతమును మనము పరీక్షించి సత్యమని నమ్ముచున్నట్లే వారు అనుగొని బోధించిన యాత్మజ్ఞాన సిద్ధాంతమునుగూడఁ బరీక్షించినచో సత్యము కావలెను

ఉపమానమునకు సాదృశ్యదర్శనము ముఖ్యమైనది కావున దిఙ్నాగుఁడు దీనినికూడఁ బ్రత్యక్షములోఁ జేర్చినాఁడు వైశేషికులు దీని ననుమానములోఁ జేర్చిరి, ఏలన నీ వాదమును వా రిట్లు కూర్చిరి: "ఈ వస్తు వొక గవయము, ఏలన నిది యొక గోవువలె నున్నది, మఱియు నేదియైన గోవువలె నున్నచో నది గవయమే "౧ ఉపమానము స్వతంత్రజ్ఞాన ప్రమాణము కాదని సాంఖ్యమతము, ఏలన నరణ్యవాసుఁ డిచ్చిన యుపదేశము శాబ్దికము, సాదృశ్యదర్శనము ప్రత్యక్ష జ్ఞానము ౨ భాసర్వజ్ఞుఁడైనను దీనిని శబ్దజ్ఞానము నందుఁ జేర్చినాఁడు ఉపమానయుక్తమైన వాదము సంకీర్ణమైనది, గవయము గోవువలె నుండునని యరణ్యవాసి చెప్పినది శబ్దజ్ఞాన మగును, మనము గవయమును జూచుచున్నాము గావున నది ప్రత్యక్షము, మనము గవయమును జూచినప్పుడు సాదృశ్యవిషయము జ్ఞాపకము వచ్చునుగాన స్మృతి యగును, గోవువలె నున్నదే దైనను గవయమను న్యాయమును మనము నమ్ముదుము కావున ననుమానమైనది, గవయ నామము మనముచూచిన జంతువువంటి దానికే చెల్లును గావున నామ మీ జ్ఞానమునకు ముఖ్యలక్షణము చివరఁజేర్కొన్నదే యుపమానయుక్తవాదము మన కొసఁగు ప్రత్యేకప్రయోజనము, దీని నితరప్రమాణములవంటిదని పొరపడరాదు, దీనికి వానితోఁ బోలికలు కొన్ని యుండవచ్చును ౩

---

౧ ఉపచారము ౯, ౨

౨ తత్త్వకౌముది పుట ౫

౩ సిద్ధాంతముక్తావళి పుటలు ౭౯,౮౦ వారి నిర్వచనము వేరుగా నున్నను, వారో పమితిని గాంచ నుపమానమును స్వతంత్రప్రమాణముగా నంగీకరించిరి అరణ్యములో నొక గవయమును మనము చూచినప్పుడు, మనకుఁ దెలిసిన గోరూపమునందుఁ జూచుటేకాక గవయగోసాదృశ్య జ్ఞానమును గాంతుము ఇది యుపమానవాదము ఏలన గవయమును జూచినప్పుడు మనము గోవును జూడలేదు

౧౨–శబ్దప్రమాణము

శబ్దప్రమాణము ముఖ్యజ్ఞాన సాధనములలో నొకటి మనము చూడనట్టియుఁ బరీక్షింప నట్టియు ననేకవిషయముల నితరుల వాక్ప్రమాణముపై నాధారపడి యంగీకరింతుము జనసామాన్య విశ్వాసము వలనను, చారిత్రక సంప్రదాయము వలనను, మతగ్రంథదర్శనముల వలనను, మనకు విశేషజ్ఞానము లభించును ఈ వాదములో నిమిడి యున్న తార్కికాంశములను శబ్దప్రమాణము వివరించును

శబ్దోత్పత్తి స్వభావముల గూర్చియు, పదముల అర్థములను, వాక్యరచనమును గూర్చియు న్యాయదర్శన మేమి చెప్పెనో మనము కొంత చూడనగును ఆకాశము శబ్దమూలము ౧ నిర్వాత ప్రదేశము నను శబ్ద ముదయించును గాని దానిని మనము వినఁజాలము, ఏలన దానిని ప్రసరింపఁ జేయుటకు వాయువు లేదు శబ్దగుణము వాయువుపై నాధారపడదు, శబ్దముయొక్క ఘనత మున్నగునవి దానిపై నాధారపడును ౨ రెండు ఘనపదార్థముల సంయోగముచే శబ్దముదయించును

---

౧ వర్ణముకాని యే యితర గుణములుకాని లేని స్ఫుట ధ్వని పరంపరలను విన వచ్చును అందువలన శబ్దమున కాధారమగు వస్తు వదృశ్యము సర్వవ్యాప్తమని తెలియు చున్నది మఱియు శబ్దము కంపములుగల యాధారమున నుండదు (న్యా భా ౨ ౨ ౩౮) (౨) వైశేషికసూత్రము ౧ ౧ ౬ (౩) న్యా భా ౨ ౨ ౩౮ (౪) శబ్దము శాశ్వతము కాదనుట కనేకాధారములు చూపఁబడి వి (న్యా సూ ౨ ౨ ౧౪ ౩౯) (౫) శబ్దమున కారంభము కలదు అది రెండు వస్తువుల సంఘర్షణముచే నుదయించును ఉ॥ గొడ్డలి చెట్టు సంఘర్షణము శబ్దప్రకాశమునకు సాహాయ్య మొసఁగునేకాని, శబ్దము నుదయింపఁజేయు ననుట పొసఁగ దేలన, సంఘర్షణమును శబ్దము నేకకాలికములు గవు సంఘర్షణమైన వెనుక దూరమునుండి యింకను శబ్దమును మనము వినుచున్నాము (౨) శబ్ద మనిత్య మేలన దాని కాద్యంతములు గలవు అది నిత్య మగుచో నెల్లప్పుడు వినఁబడ వలెను శ్రోత్రమెప్పుడును తెఱవియే యుండును మఱియు మనకు శబ్ద మాగి పోవుటకుఁ గారణములు తెలియును మ్రోగుచున్న యినుప ఎబ్బి చేతితోఁదాకిన శబ్ద మాగిపోవును (౨ ౨ ౩ ౩౬ వైశేషికసూత్రము ౨ ౨ ౨౬ ౩౮) ప్రతిశబ్దము నందు నొక శబ్ద పరంపర యున్నదనియు, నందలి యుత్తరశబ్దము పూర్వ శబ్దమును నాశనముచేయు ననియు వాత్స్యాయనుఁడు చెప్పినాఁడు తుదిశబ్దమును నాశనముచేయు న దొక యాటంకమ్ము, చేతితోఁదాకుట మున్నగునది (న్యా భా ౨ ౨ ౩౪) ఒక

ఒక శబ్ద మింకొక శబ్దమును, నది వేఱొక దానిని, తుద కేదే నొక యాటం కమువచ్చి దాని నాపువరకు నుదయింపఁజేయును. ఆది యగోచర మైన యాధారము కల దగుటచే శబ్దము శాశ్వత మను భావము నంగీకరింపఁ జాలము. ౩. అక్షరముల కూర్పు పదము. అభిధాలక్షణలచే నది యొక వస్తువును దెలుపును. ప్రతిపదమున కొక యర్థము కలదు. అది పదమునకును నది తెలుపు వస్తువునకును గల సంబంధమును సూచించును (౧).

వైయాకరణులు స్ఫోటవాదము ననుసరించి యర్థనిర్ణయముచేసిరి. 'గౌవు'శబ్దములోని యే యొక అక్షరమును కాని, అన్ని

గుణ మొక గుణములో నుండదనియు, రెండుగుణములకు సంయోగ ముండదనియుఁ జెప్పు వైశేషిక సిద్ధాంతమున శబ్దగుణ మగా సి ద్ధాంతము ననంతర నైయాయికులు మర్చిరి శబ్దమును నాశనముచేయున దాటంకమునకు శబ్దమునకును సంయోగమం కాదనియు శబ్దాధారమగు నాకాశముతోడి సంయోగమనియు వాచస్పతి చెప్పినాఁడు. ఆకాశముతో దానికంటె భిన్నమగు పదార్థ సంబంధముచే శబ్ద మాగిపోవును. ఎలన గట్టిశబ్దము నుత్పత్తి చేసిన కారణము లేకుండుటచే, నవరోధముచేఁ బుడిశబ్ద మాగిపోవుచున్నది. (౩) శబ్దము పరంపర రూపములోఁ బ్రవహించుచున్నదని మన యింద్రియములలో నొకటియే గుర్తించుచున్నది. అది శబ్దజాతికిఁ జెందును గావున నిత్యము (న్యా సూ ౨ ౧౬) (౪) శబ్దమున కుత్పత్తియైన పదార్థములకుండు లక్షణము లున్నవని చెప్పఁబడెను. అది కఠోరము, భయంకరము మున్నగు శబ్దములతో వర్ణింపఁ బడును. (౫) మన కుపాధ్యాయుఁడు చెప్పిన శబ్దములను మరల నుచ్చరించుచున్న కారణముచే నవి నిత్యములు కావని తెలియుచున్నది (న్యా సూ ౨ ౨ ౨౮) (౬) శబ్ద మదృష్టమైన కారణమునుండి దాని నిత్యతను నిర్ణయింపరాదు. చలనము నదృష్టమే కాని యది నిత్యము కాదు (న్యా సూ ౨ ౨ ౨౫ ౨౪)

(౧) చూడు సాంఖ్యసూత్రము ౫ ౬౮ పై విజ్ఞానభిక్షువు. వైయాకరణులైన భట్టోజీదీక్షితులు (వైయాకరణభూషణము పు ౨౪౩), నాగేశభట్టు (మంజూష॥ పు ౩ ౬౮) శబ్దముల వ్యంజనశక్తి శబ్దములందే యున్నదని చెప్పుదురు. సాంఖ్య వేదాంతము లది విషయములలోఁగూడ నున్న దనును (పంచదశి॥ ౮ ౧౪ న్యాయబిందు టీక పు ౧౦ ౧౩)

౨ పాణిని ౬ ౧ ౧౨౩ లో స్ఫోటాయన శబ్దము నుపయోగించుటచే నాతని కాలములో నీ సిద్ధాంత మున్నదని తెలియుచున్నది చూడు: సర్వదర్శనసంగ్రహము పాణిని దర్శనము

యక్షరములు గాని గోశబ్దార్థము నొసంగఁ జాల వేఱనఁ బ్రతి యక్షర ముచ్చరించుట తోడనే నశించుచున్నది. పూర్వాక్షర సంస్కారములతోఁ దుది యక్షరము కలిసి యున్నను, జ్ఞానక్రియ కన్నియక్షరములు గలిసినను జాలదు. అక్షరములకంటె వేరైన దేదియో జ్ఞానమునకుఁ గారణ మగుచున్నది, అక్షరమో, శబ్దమో, వాక్యమో స్ఫోటశక్తిని ప్రకాశింపఁ జేయుచున్నది.[1] ధ్వనియొక్కశక్తి శబ్దార్థజ్ఞాన హేతు వగు చున్నది. ఏకాక్షరము, పదము కానిచో, జ్ఞానము నీయఁ జాలదు. పదస్ఫోటవాదు లొక పదమును, వాక్యస్ఫోటవాదు లొక వాక్యమును నిశ్చితార్థము నీయఁగలవని వాదింతురు. వాక్యస్ఫోట వాదుల ననుసరించి, వాక్యము భాష కారంభము, వాక్యములోఁ బద ములు భాగములు, పదముల కక్షరములు భాగములు, స్ఫోటము నిత్యము, స్వయం ప్రకాశకము, అభిధాభిధేయములకుఁ గల సంబంధ మును శాశ్వతమైనది. అక్షరపదవాక్యము లన్నియు నర్థము నావిష్క రించునే కాని యుత్పత్తి చేయవు. న్యాయసిద్ధాంతము ననుసరించి, ప్రతిపదమునకును శక్తిగలదు.[2] పదములోని తుది యక్షరము వినుట తోడనే మన కా యర్థము స్ఫురించును, 'గోవు' పదములోని 'వు' అను అక్షరమును విని పూర్వాక్షరమును జ్ఞాపకముంచుకొని, పదము నంతను మనస్సుచే గ్రహింతుము. శబ్దార్థముల మధ్యమందుఁగల సంప్రదాయ సిద్ధమగు భావమునుబట్టి మనము విషయజ్ఞానమును గాంచు చున్నాము.[3]

శబ్దార్థసంబంధము సహజసిద్ధము కాదు, మనము శబ్దార్థమును గ్రహించుచున్నరీతి ననుసరించి యది సంప్రదాయసిద్ధమని తెలియఁ గలదు. వాడుకవలనను, వ్యాకరణమువలనను, శబ్దకోశముల వలనను, వేదాంతము ననుసరించి సంజ్ఞ వలనను.[4] మనకు శబ్దార్థజ్ఞానము కలుగు

---

౧ స్ఫోటమనఁగా భావమని డ్యూసేన్ చెప్పినాఁడు. అదియొక వ్యాకరణ భ్రాంతి యని కీథ్ పండితుఁడు నుడివినాఁడు.

౨ శక్తం పదమ్ (తర్కసంగ్రహమ్ పు ౫౯)

౩ (న్యా. వా. ౨. ౨. ౫౫)

౪ సిద్ధాంతముక్తావళి పు ౧౫ న్యాయమంజరి పు ౬

చున్నది. ఏయే మాట కేరే యర్థమో యది యీశ్వరసంకేతమని చెప్పఁబడెను.౧ అర్వాచీన న్యాయమును మనుష్యులుకూడ సంకేతములను గల్పింతురనియు నవి యిచ్ఛామాత్ర శక్తిగలవనియు భిన్నమానవుల కల్పనలు భిన్నమానములుగా నుండుననియు నందుచే నవి పారిభాషికము లనియుఁ జెప్పఁబడెను.౨

పదములు వేనినిఁ దెలుపును? ఒక వ్యక్తినా? ఆకృతినా? జాతినా? అన్నిటిని దెలుపునా?౩ వ్యక్తి యనఁగా నొక నియత మూర్తిని గలిగి కొన్ని ప్రత్యేకలక్షణములతోఁ గూడియుండును.౪ అది ప్రత్యక్షగోచర విషయము.౫ మూర్తి వైలక్షణ్యముగలది. గళమున వ్రేలాడుతోలు, గోవునకు విలక్షణమైనది. జాతి యొక వర్గము, ఆ వర్గమునకుఁ జెందిన సామాన్య లక్షణమును సూచించును. దానము చూచు గో వే జాతికిఁ జెందునో యా జాతినిఁ గుర్చిన విశాలజ్ఞానము నీ లక్షణమిచ్చును.౬ న్యాయసిద్ధాంతము ననుసరించి, ప్రతిపదము మీ మూఁడు గుణములను, ప్రదర్శించును, వ్యక్తి, ఆకృతి, జాతి, కాని భిన్న పరిమాణములలో మాత్రమే కావచ్చును.౭ వ్యావహారికముగా నెన్న మ

౧ న్యా. భా. ౨. ౧. ౫౫ న్యాయమంజరి పుట ౨౪౮

౨ తర్కసంగ్రహము ౫ ౫౮

౩ న్యా. సూ. ౨. ౨. ౬౬

౨. ౨. ౬౫

౫ ౨. ౨. ౬౯

౬ సమానప్రసవాత్మికా జాతిః (న్యా. సూ. ౨. ౨. ౭౦) అనగా గోవులను గూర్చి గాక గోత్వమునుగూర్చిన స్పష్టభావము మన కున్నదిగనుక దానికి యాథార్థ్యములో సంబంధముండవలెను (న్యా. భా. ౨. ౨. ౬౯, ౭౦) జాతిలక్షణము ప్రత్యక్షవ్యక్తిని సమవాయసంబంధములో నుండవలె నని యుద్ద్యోతకరుఁడు వ్రాసెను. జాతులన్నియు వ్యక్తులలోఁ బూర్తిగానుండునా లేదా యను విషయము ప్రశ్నలు. ఏలన జాతియనఁగా లక్షణసముచ్చయము కాదు. దీనికిఁ బూర్ణాంశసంబంధ మన్వయించదు. జాతి యనునది వ్యక్తులకు సంబంధించిన నిత్యలక్షణము సమవాయసంబంధములో నున్నది. ఈ సంబంధము కేవలిక సంబంధము.

౭ ౨. ౨. ౬౮ జాతివిశిష్టవ్యక్తి

కృతిని గణింతుము, ఇంకను విచక్షణము వలయుచో మనము వ్యక్తిని జూతుము దాని సామాన్యలక్షణమే మనము కోరుచద్దైనచో నప్పుడు మనము జాతిని స్మరింతుము. పద మాకృతిని సూచించి, వ్యక్తిని రూపించి జాతిని వ్యక్తీకరించును. కేవలశుద్ధమైన అవ్యక్తలక్షణ మేమియు నుండదు. ఏదోయొక విధముగా నవి యవిచ్ఛిన్నమే యగును. ఆకృతి యొక్కటియుఁ జాలదు. ఒక గోవుయొక్క మృణ్మయాకృతి గోవు కాదు, ఏలన జాతిలక్షణములు దానికి లేవు. పదములు వ్యక్తులను దెల్పునను సిద్ధాంతము వాడుకలో నున్నది ౧

బౌద్ధశాస్త్రవేత్తల ననుసరించి శబ్దములు భావాత్మకములగు వస్తువులను దెలుపవు, ఆ వస్తువు లితరములను నపోహను బోగొట్టును. 'గోవు' శబ్దము గుర్తుము మున్నగు "గోవు" కాని వను నపోహను దొలఁగించును. ఇట్టి యపోహానిర్మూలనమువలన గోవుశబ్దము "గోవు" నే తెలుపును ౨ ఉద్ద్యోతకరుఁడీ యపోహ సిద్ధాంతమును ఖండించెను౩ పూర్వము మనకు భావార్థ జ్ఞానము లేనిచో నభావార్థజ్ఞానము కలుగదు. సర్వాభావములకును భావమే యాధారము, శుద్ధాభావ మర్థరహితము, విశిష్టమైన ప్రత్యభావమునకు భావము గర్భితమై యుండును. రెండు పరస్పర విరుద్ధములైన శబ్దముల విషయములో నొకదాని యర్థమొకటి

---

(౧) ౨ ౨ ౫౬

(౨) చూడు న్యాయమంజరి॥ పుట ౧౩, ౬౮౭-౯౦ పార్థసారథి మిశ్రుని న్యాయరత్నాకరము పూర్వబౌద్ధగ్రంథము లీ విషయమును స్మరించి యుండలేదు. రత్నకీర్తి రచితమగు అపోహసిద్ధిలో సూచీమాత్రముగ నున్నది. దీనిననుసరించి పదములు భావములను గాని వ్యతిరేకములనుగాని చెప్పవు. అన్యవిషయాభావము వలన భావవిషయములుగాని భావవిషయజ్ఞానమువలన నభావవిషయములుగాని లభింపవు. భావాభావరూపము లనేక కాలమున గ్రహించుచునే యున్నార్థరహస్యము సవికల్పక విషయము లన్నియు భావాత్మకములు. అవి యన్యములఁ బరిహరించును. ఈసిద్ధాంత మధికతృప్తికరముగా నున్నది కాని యిది బౌద్ధతత్త్వముతో సమన్వయించుట కనుకూలపడదు. హిందు తార్కికులైనను దీనిని బౌద్ధవాదముగా నంగీకరింపరు.

(౩) న్యా. వా. ౨ ౨ ౬౩

పరిహరించినను, 'సర్వము' మున్నగు శబ్దాదులలో నట్టిది పొసంగదుగా ప్రతిశబ్దము నొక భావార్థమును సూచించును, ఇతర వస్తు భేదముల నది చెప్పినంతమాత్రమున దీనికి దోషము సంభవించదు ౨

కాని దీని కాక్షేపణ తెలుపఁబడెను శబ్దములు వస్తువులను దెలుపవు, ఏలన శబ్దములు వస్తువులతో నేకకాలమున నుండవు, ఉ॥ ఒక అభావ నిర్ణయము "ఇచట నొక ఘటములేదు ౩ దీనికి వాచస్పతి సమాధాన మిచ్చినాఁడు ఒక పద మొక సామాన్యలక్షణమును దెలుపును, దేశకాలములందుఁగల వ్యక్తులం దిమిడి యున్నవి, అందుచే నిప్పుడున్న వస్తువులను, పూర్వవస్తువులను గూడఁ బదము సూచించును ౪ పదము కేవల భావకల్పన మనియుఁ జెప్పరాదు, ఏలన, నట్టిదైనచో, నది భిన్నవ్యక్తుల భిన్నలక్షణములను దెలుపఁజాలదు పదము వస్తువులయొక్క విశిష్టలక్షణముల సూచించును అనుభవములో మనము పదముల నుపయోగించుచున్నాము, మనకుఁ గార్యసిద్ధి చేకూరుచున్నది పదములు కేవల మానసికరూపములనే సూచించి, యింద్రియగోచరములగు విషయములను దెలుపకున్నచో నెట్టి కార్యసిద్ధి దుర్లభమగును ౫.

అభిధాభిధేయ సంబంధము దురూహ్యమని యింకొక వాద మున్నది పద మొక గుణము, వస్తువొక నిజమగు ద్రవ్యము రెంటికిని సంయోగసంబంధముండఁజాలదు, వస్తువునొక గుణమే యని తలఁచినను, రెండు గుణములకు సంయోగ సంబంధముండదు,౬ పదములు

---

(౧) చూడు ఉదయనుని ఆత్మతత్త్వవివేకము

(౨) న్యాయమంజరి పు ౩౧౧ న్యాయకందళి పుటలు ౨౧౮ ౨౨౧

(౩) ప్రమేయకమలమార్తాండము పు ౧౨ వైశేషికసూత్రము ౨ ౧౮

(౪) న్యా వా తా టీక ౨ ౨ ౬౩

(౫) ప్రమేయకమలమార్తాండము పు ౧౩౬ విద్యానందుని అష్టసాహస్రి పు ౨౪౬

(౬) వైశేషికసూత్రము ౭ ౨ ౧౪

చలనములేనివి, సంయోగమున కొక వస్తువు చలనాత్మకము గావలెను, 'ఆకాశ' పదమును, 'ఆకాశ' ద్రవ్యమును రెండును ప్రవృత్తిలేనివే, రెంటికిని సంయోగ ముండఁజాలదు, శబ్దార్థములకు సమవాయ సంబంధ మును లేదు, శబ్దార్థ సంబంధము ప్రాప్తి లక్షణమును లేనిదని వాత్స్యాయనుఁ డంగీకరించినాఁడు, 'అగ్ని' పదమువలన 'అగ్ని' ప్రాప్తి లేదు (౧) అందువలననే యింద్రియానుభవముకంటె శబ్దజ్ఞానము తక్కువ స్పష్టమైనది (౨) కాని యది జ్ఞానమే కాకపోదు

ఒక వాక్య మర్థయుక్తములగు ధ్వనులయొక్క గాని, శబ్దముల యొక్కగాని సముచ్చయము వాక్యమందలి పదముల నెఱిఁగి, వాని యర్థములను గ్రహించుచున్నాము పదములజ్ఞానము దిగవిడిచిన సంస్కారములను మనము జ్ఞాపకముచేసికొని, వాక్యాంతమందు భిన్న పదార్థములను గలిపి యేకార్థమును గాంచుచున్నాము ప్రాచీన నైయాయికులు శబ్దజ్ఞానమునకు ముఖ్యకారణము శబ్దస్మృతిచేఁ గలుగు వస్తుస్మృతియని చెప్పఁగా, నభినవ నైయాయికులు శబ్దస్మృతియే ముఖ్యసాధనమని చెప్పుచున్నారు ఒక వాక్యార్థ మీ దిగువవానిపై నాధారపడియుండును (౧) ఆకాంక్ష, అన్యోన్యావసరములేక అధారము, అనఁగా నింకొక పదసాహాయ్యము లేనిదే నిశ్చితార్థము నొక పదము ప్రకటింపఁజాలకుండుట (౨) యోగ్యత, అనఁగా నౌచితి లేక అర్హత లేక వాక్యార్థముతో నానుకూల్యమును గలిగియుండు శక్తి, వాక్యార్థము నిష్ప్రయోజనముకాకుండఁ జేయు సామర్థ్యము (౩) సన్నిధి, పదముల సన్నిహితక్రమము ఇవి పదములయొక్క వ్యాకరణ, తార్కికోచ్చారణ సంబంధములు మనుజుఁడు, గుఱ్ఱము, సామంతదేశము మున్నగు పదసముచ్చయము అన్యోన్యాధార శూన్యము అగుచో నర్థశూన్యము లగును 'అగ్నినా సించేత్' 'నిప్పుచేఁ దడుపుము' మున్నగు వాక్యముల కుచితార్థ ముండదు అట్లే విశేషకాలవ్యవధి గలిగి పలుకు పదము

(౧) న్యా భా న్యా వా తా టీక ౨ ౧ ౫౦ ౫౧

(౨) ప్రమేయకమలమార్తాండము॥ పుటలు ౧౭౪-౧౭౦ కుమారిలుని సూత్ర వార్తికము॥ ౫ ౧౧ ౯౨, ౧౦

లకు నర్థముండదు అన్యోన్యాధారములు, పరస్పరానుకూల్యములు సాన్నిధ్యమును గలిగిన పదములతోఁ గూడినదే సరియగు వాక్యము వక్తయొక్క యుద్దేశము నాలుగవ లక్షణమని గంగేశుఁడు చెప్పినాఁడు 'సైంధవమునుదెమ్ము' వంటివాక్యము 'అశ్వమును దెమ్మని' కాని 'లవణమును దెమ్మని' కాని యర్థము నిచ్చును అందిది నిశ్చితార్థమో వక్తహృదయము నెఱిఁగినచో మనము నిర్ణయించవచ్చును ఒక నిశ్చితార్థమును జెప్పు సామర్థ్యము పదముల కుండవలయుచో నీ లక్షణము కూడ నవసరము ౧ యోగ్యత పదానుగుణ్యమును గోరుచోఁ దాత్పర్యజ్ఞాన మర్థానుగుణ్యమును గోరును ౨

ప్రతిపాదనములు మూఁడు విధములు (౧)విధి(౨) నిషేధము(౩) అర్థవాదము లేక హేతువివరణము ౩ శబ్దము జ్ఞానసాధనార్థములో నాప్తోపదేశము ౪ ఆప్తుఁడనఁగా నొక విషయములో సర్వజ్ఞుఁడు, "ఒకవిషయములోఁ బ్రత్యక్షజ్ఞానము కలిగి, యితరులకుఁ దెలియు నిమిత్తము దానినందఁ జేయువాఁడు అట్టి వ్యక్తి లేజాతి కే వర్ణమునకైనను జెందవచ్చును, వారు ఋషులు, ఆర్యులు, మ్లేచ్ఛులుగావచ్చును ౫ ఒక యువకుఁడొకనది దాట శక్యమైనదా యని సందేహించునప్పుడాదేశమందలి యనుభవ సిద్ధుఁడగు నొక వృద్ధుని వాక్యము నాప్తవాక్యముగా విశ్వసించవచ్చును

ఆప్తవాక్యములు దృష్టార్థములను, అదృష్టార్థములను జెప్పును కైవనా జ్వరమును బోఁగొట్టునను నది దృష్టార్థము ధర్మమువలన

---

(౧) భాషాపరిచ్ఛేదము మఱియుఁ జూడు వేదాంతపరిభాష అ౪

(౨) మీమాంసకులును వైయాకరణులు నొక వాక్యములో పదములకుఁ గేంద్రము క్రియయని చెప్పఁగా క్రియయున్నను లేకున్నను నొక ప్రతిపాదనార్థ మర్థవంతములగు పదసమూహమని నైయాయికులు భావించినారు (తర్కసంగ్రహము పుట ౫౯ (ప్రభాకరశాఖ పు ౬౩)

(౩) న్యా సూ ౨ ౧ ౬౩ తర్కకౌముది॥ పు ౧౩

(౪) ౧ ౧ ౭

(౫) న్యా భా ౧ ౧ ౭

స్వర్గప్రాప్తి లభించు ననునది నదృష్టార్థము ఋషివాక్యముల దృష్టార్థ
ములఁజెప్పును ౧ వ్యవహారప్రపంచములో వారివాక్యములు సత్యము
లని ఋజు వగుచున్నవి కావున, వారొసఁగిన యదృష్టార్థములు నట్టి
వేయని నమ్మవలెను వేదమంత్రద్రష్టలు మన కాప్తులు, ఏలన, వారు
సత్యద్రష్టలు మానవకోటియెడ వారి కమేయకృప గలదు, అందుచే వేద
ములను వారు మానవజాతికిఁ బ్రదానమొనర్చిరి ౨

అనంతరనైయాయికులు, ఉదయనుఁడు, అన్నంభట్టు, వైశేషిక
తత్త్వవేత్తలు వేదములకుఁగర్త పరమేశ్వరుఁడని నమ్మిరి వేద
ప్రామాణ్యమునకుఁ గారణములుగాన నవి శాశ్వతము లగుటయు, నిర్దు
ష్టము లగుటయు, మహర్షు లంగీకరించుటయు నను వాదము నుదయ
నుఁడు తిరస్కరించినాఁడు నూతన మహాయుగారంభమున వాని
నంగీకరించుటకు మహర్షు లుండరు మీమాంసకుల వేదశాశ్వతత్వ
వాదము నుదయనుఁడు ఖండించి, వేదముల కవిచ్ఛిన్న పారంపర్యము
లేదనియు దానికిఁ గారణము ప్రతికల్పమునను నూత్నప్రపంచ ముద
యించుచున్నదనియు నాతఁడు చెప్పినాఁడు కాని వాత్స్యాయనుఁడు
వేదములు శాశ్వతములని యంగీకరించెను, కల్పాంతమందు భగ
వంతుఁడు పునఃసృష్టి చేసినపుడెల్ల వేదములనుగూడ యథావిధిగాఁ
గల్పించి పారంపర్యమును నిలుపుచున్నాఁడు ౩ వేదములు నిత్యము
లనియు,, నవి ఋషికల్పితములు గాక ఋషిదృష్టము లనియుఁ
బ్రమాణములను మీమాంసకులు చూపఁగా, వేదముల కాది యున్న
దనుట కాధారములను గొన్నిటిని నైయాయికులు చూపుదురు ౪
మఱియు వేదములలోఁ గర్తను సూచించు కొన్ని వాక్యములు గలవు

---

(౧) న్యా భా ౧ ౧ ౭

(౨) ౨ ౧ ౬౮

(౩) న్యా భా న్య వా తా టీక ౨ ౧ ౬౮

(౪) ఇదం సర్వ మసృజత ఋకో యజూంషిసామాని॥

అన్నృతవ్యైరుద్ధ్య పునరుక్త్యాది దోషములు వేదములకు లేవని నిరసింపఁబడెను ౧ వేదమంతయు నొక సమగ్రమగు గ్రంథమగుటచేఁ బ్రమాణమని వాదింపఁబడెను వేదప్రామాణ్యము నంగీకరించుటచే నంధవిశ్వాసము నంగీకరించుట కాఁజాలదు

శబ్దప్రమాణ మొక స్వతంత్రప్రమాణము కాదని దిఙ్నాగు నభిప్రాయము మనము విశ్వసింపఁదగిన వాక్యమనఁగా, నా వాక్యమును బలికిన వ్యక్తి నమ్మఁదగినవాఁడనికాని, వాఁడు పలికిన వాక్యార్థము విశ్వాసపాత్రమని గాని గ్రహింతుము మొదటి దనుమానసిద్ధము, రెండవది ప్రత్యక్షసిద్ధము ౨ శబ్దప్రమాణ మనుమానమువంటిదే, యేలన నదియొక వస్తువుయొక్క జ్ఞానము నొక సంజ్ఞచేఁ దెలుపును, కాని యిచటి సంజ్ఞ అనుమానములోని సంజ్ఞవంటిదికాదు, ఏలన నిచట పలికిన వాక్యములు విశ్వాసపాత్రుఁడైనవాఁడు పలికినవా కావా యను దానిని దెలుపును ౩ సంజ్ఞా సంజ్ఞి సంబంధ మనుమానములో సహజమైనది కాని యది శబ్దజ్ఞానమునందు సంప్రదాయసిద్ధమైనది ౪ పదార్థజ్ఞాన స్మృతివలన శబ్దజ్ఞాన ముదయించునని మన మంగీకరించిన యెడల నది యనుమాన మగును అప్పుడు సంశయుజ్ఞానమును, ఉపమానవిహిత జ్ఞానమునుగూడ ననుమానసిద్ధములని మన మంగీకరింపవలసివచ్చును కాలత్రయ సంబంధి యగుటచే శబ్దజ్ఞాన మనుమానసిద్ధమైనచో, నపుడు తర్కాదివాద రూపములు ననుమానసిద్ధములే యనవలసివచ్చును శబ్దజ్ఞానము మన కన్వయవ్యతిరేకి భావానుగుణ్య

(౧) మనము పుత్రకామేష్టి చేసి పుత్రులఁ బడయుదుము చో[illegible] కర్మ చేయుటలో లోపముండునుగాని వేదమంత్రములో నుండదు సూర్యోదయాత్పూర్వముగాని [illegible]స్తమయముగాని హోమము చేయుమనుదానిలో వైరుధ్యములేదు అనవసర పునరుక్తియును లేదు (న్యా భా ౨ ౧ ౫౮ ౬౮)

(౨) ఆప్తవాక్యములు ప్రమాణములని దిఙ్నాగుఁ డంగీకరించును చూ శాంతిరక్షితుని తత్త్వసంగ్రహము పు ౧౬౭౨

(౩) న్యా భా ౨ ౧ ౫౨

(౪) న్యా భా ౨ ౧ ౫౫

తచే నేర్పడుసన్నచో, ననఁగా 'ఘట' మనఁగా వస్తుజ్ఞానము, దానిని బలుకకున్నచో నట్టి వస్తుజ్ఞానము లేకుండుటయు నైనచో నప్పుడు ప్రత్యక్షము నొక విధమగు ననుమానమే యని చెప్పవచ్చును, ఏలన ఘటమున్నచోట నదియున్నది, లేనిచోటలేదు ౧ అందుచే శబ్దములవలన లభించు జ్ఞానము ప్రత్యక్షానుమానోపమానములవలన లభించు జ్ఞానము కంటె వేరైనది ౨

౧౩ - ఇతర జ్ఞానరూపములు

నైయాయికు లంగీకరించిన ప్రమాణచతుష్టయమును గాక, మీమాంసకు లర్థాపత్తిని, భాట్టులను వేదాంతులును 'అభావము'ను గూడఁ బ్రమాణములుగా నంగీకరించిరి పౌరాణికులు సంప్రదాయమును, కార్యసిద్ధ్యవకాశమును గూడఁ బ్రమాణము లనిరి కాని యివన్నియు నాలుగు ప్రమాణములలోఁ జేరునని నైయాయికమతము ౩

ఐతిహ్యము లేక సంప్రదాయము శబ్దప్రమాణములో నిదే ౪ ఒక విశ్వాసపాత్రునిచే సంప్రదాయ మారంభమగుచోనది శబ్దతుల్యప్రమాణమే అర్థాపత్తి యనఁగా నొక సత్యాంశము నింకొక దానిపై నాధారపడి గ్రహించుట మనము చూడని విషయమును జూచిన విషయమువలనఁ దెలియుట బలిష్ఠుఁడగు దేవదత్తుఁడు పగలు భుజించఁడు ఎప్పుఁడును భుజించకున్న బలిష్ఠుఁడు కాఁజాలఁడు కావున దేవదత్తుఁడు రాత్రి భుజించుచున్నాఁడని తలఁపవలెను దీనిని మీమాంసకులు స్వతంత్రప్రమాణముగా నంగీకరింతురు కావున దీని నసంయుక్త ప్రతిపాదనరూపక తర్కవాక్య మనిరి ౫ గంగేశు ననుసరించి, యిది అభా

---

(౧) న్యా వా ౨ ౧ ౪౯-౫౧

(౨) న్యా భా ౨ ౧ ౫౨ న్యా వా ౧ ౧ ౭

(౩) న్యా భా ౨ ౧ ౧౯

(౪) ౨ ౨ ౨

(౫) భాషాపరిచ్ఛేదము పు ౧౪౩

వాత్మకానుమానము, ఇదియున్నతాంగ లోపమువలన మధ్యమాంగ లోపమును స్థాపించును భాషాపరిచ్ఛేదము ననుసరించి, యిది వ్యతిరేకవ్యాప్తిలక్షణముగలది (౧) ఒక పూర్ణమునుండి తదంగమగు భాగమును గ్రహించుట సంభవ మందురు ఇది సామాన్యమునుండి విశేషమును గ్రహించు వాదపద్ధతి ఇది కేవల పరిగణనాత్మకము అభావము స్వతంత్ర ప్రమాణమని కొన్ని చోటులం దెలుపంబడెను అభావమొక జ్ఞానవిషయముగా నంగీకరించియు, దానిని గ్రహించుట కొక ప్రత్యేక ప్రమాణావసర మున్నదని న్యాయవైశేషికు లంగీకరింపరు అస్తిత్వ మొక ప్రత్యక్షవిషయ మనియు, నది దాని యధికరణములో విశేషణతాసంబంధమును గలిగి యుండుననియు మన మిదివఱకే చూచి యుంటిమి అభావము కూడ దాని యధికరణమువలెనే సమాన సత్త్వముగలదే ఏలన నధికరణ దర్శనముచే నభావమును జెప్పంజాలకుందుము పూర్ణాభావ మనూహ్యము జ్ఞానవిషయమగు నభావము నిత్యమైనది (౨)

అనుమానము వలన వస్తువుల అభావమును మనము గ్రహింపంగలము అభావమనంగాం గేవలము లేకుండుటకాదు, వ్యతిరేకభావమే ఉన్నదానికి లేనిదానికి గల సంబంధమే యది, వర్షాభావము మేఘములకును మహామారుతమునకును గల సంబంధమును మనకుం దెలియంజేయును, ఏలన మహావాయు మేఘసంబంధమే వర్షబిందుపతనమున కాటంకమును గలుగం జేయుచున్నవి అట్టి యాటంకము లేనిచో వర్షబిందువులు భూమ్యాకర్షణశక్తిచే భూమిపైంబడి యుండును (౩) రెండు

(౧) దీనిని రెండు ఘట్టములలోం జెప్పవచ్చును
ఎవండేమియుం దినండో యాతండు బలిష్ఠుండు కాండు [illegible] బలిష్ఠుండు
అందుచే నీతండనలే తిననివాండుకండు అట్లగు నీతండు తినువాండే రెండవఘట్టము —
ఎవండుతినునో యాతండు పగలైన రాత్రియైనం దినవలెను
ఆతండు పగలు తినండు
అందుచే నాతండు రాత్రి తినును

(౨) భిన్నభావమనంగా [illegible] శాస్త్రదీపిక ౧ ౧ ౨ వేదాంతపరిభాష [illegible]

(౩) న్యాయభా ౨ ౨ ౧ [illegible]

వ్యతిరేక భావము లున్నప్పుడు, ఒకదాని యభావము రెండవదాని భావ మును దెలుపును న్యాయతర్కపద్ధతి యిట్టి ద్వివర్గవిభాగసూత్రము ననుసరించును సమానాసమాన ప్రతిపాదనములీ విభాగముపై నాధార పడియున్నవి రెండు వ్యతిరేకవాక్యములు, రెండును సత్యములును గావు, రెండు ననృతములు గాఁజాలవు 'ఎ' 'బి' యగును 'బి' కాక పోవును ఈ వ్యతిరేక వాక్యములలో నేదో యొకటి యథార్థముగావలెను, ఏలన యూఁడవ మార్గమున కవకాశము లేదు ౧ ఒక వస్తువుయొక్క భావమునుండి యింకొకవస్తువుయొక్క అభావమును మన మనుమా నించునెడల, నది యనుమాన జ్ఞాన మగును ౨ వాత్స్యాయనుఁడు నుడివినాఁడు, "ఉన్న వస్తువు నెఱిఁగిన కాలమందే, లేని వస్తువునెఱుఁగ కున్నాము, అనఁగా లేని దాని నెఱుఁగకుండుటయు, నున్న దాని నెఱుగు టయు నేక కాలమందే జరుగుచున్నది దీపము వెలుఁగునప్పుడేది కన్ప ట్టునో యది యున్నది, దానివలె నేదికన్పట్టదో యది లేనిది! మాన సికావస్థ లిట్లుండును, వస్తు వున్నచో నది గోచరించును, అది గోచరింప లేదు కావున లేనిదే ౩ ప్రశస్తపాదుఁ డీ భావముతో నేకీభవించెను "కార్యము కన్పట్టుటచేఁ గారణ మున్నదని సూచించును, అదృష్ట కార్యము కారణాభావమును సూచించును" ౪ శబ్దప్రమాణము వలనఁ గూడ మన కభావజ్ఞానము లభించును ౫

౧౪ - తర్కము - వాదము

తర్కమునందు మన మొక తప్పగు ప్రతిపాదనముతో నారంభించి దానివలన నెట్టిదోషములు సంభవించునో చూపుదుము ఆత్మ నిత్యము

(౧) పరస్పర విరోధే నా న ప్రకారాంతరస్థితిః (కుసుమాంజలి ౩ ౮)

(౨) న్యా భా ఉపోద్ఘాతము

(౩) న్యా భా ౨ ౨ ౨

(౪) ప్ర శ పు ౨౨౫ మొదలుగాఁ బై సూ ౯ ౨ ౫ న్యాయకందళి పుటలు ౨౨౫-౨౨౬ కుసుమాంజలి ౩ ౨౦ ౨౨ ౨౬

(౫) అనుపలబ్ధి పదునొకండు విధము లని జయంతుఁడు చెప్పెను చూడు న్యాయమంజరి పు ౫౦-౫౩

కాకున్నయెడల, నది పూర్వకర్మఫల మనుభవింపఁజాలదు, పునర్జన్మము లేనిదగును, మోక్షమునొందఁజాలదు అందుచే నాత్మ నిత్యము దోషయుక్తమైన హీనాంగము నంగీకరించుటతో దోషయుక్తమైన యున్నతాంగము నంగీకరింపవలసివచ్చును ౧ తర్కమితరవాదములవంటిదికాదు ఇందుఁ బ్రత్యక్షాధారములేదు ఇది పరోక్షమార్గమున యథార్థ జ్ఞానము నిచ్చును ౨ ఇది సవికల్పక జ్ఞానము నీయదనియు నొక ప్రతిపాదనమునకు వ్యతిరేకమైన దసాధ్యమనిమాత్రమే సూచించుననియు వాత్స్యాయనమతము ౩ ఈ వాదమువలన నాత్మ యనాది యని మనకుఁ దెలియదనియు, నాత్మ యనాది కావలయునని మాత్రమే తెలియుననియు నుద్ద్యోతకరు నభిప్రాయమై యున్నది ౪ తర్కము స్వయముగా నొక జ్ఞానప్రమాణము కాదు కాని, ప్రతిపాదనముల సూచించుట కుపయోగించును

ప్రాచీన న్యాయము పదునొకండు విధములగు తర్కమును వివరించెను, అభినవన్యాయము వాని నైదుగాఁ గుదించెను అందు ముఖ్యమైనది మనము వ్యర్థవాదమని చెప్పు ప్రమాణబాధితార్థ ప్రసంగము ఆత్మాశ్రయము, అన్యోన్యాశ్రయము, చక్రకము, అనవస్థము, మిగిలిన నాలుగు తర్కరీతులు

వాదము తర్కవాక్యములను స్వేచ్ఛగా నుపయోగించి సత్యమును నిరూపించుటకు యత్నించును కాని యీ పద్ధతి తరచుగా జల్పములోనికి దిగును వాదమునందు జయించుటే లక్ష్యమై, వితండావాదముగాఁగూడ మారును ౫ అట్టి వ్యర్థవాదమును తొలగించుటకు ప్రతిపక్షి దోషమును జూపి యూరకుండక తన పక్షమును నంగీకరించునట్లు చేయవలయును ౬

(౧) సర్వదర్శన సంగ్రహము ౧౧ అ

(౨) ప్రమాణగ్రాహకాస్తర్కాః॥

(౩) న్యా భా ౧ ౧ ౪౦

(౪) న్యా వా ౧ ౧ ౪౦

(౫) ౧ ౨ ౧ ౩

(౬) అపజయములేక నిగ్రహస్థానములని యిరువదిరెండు భిన్నాంశములు ఇవ్వబడినవి —

(౧) ప్రతిజ్ఞాహాని చనిన ప్రతిజ్ఞను విడుచుట (౨) ప్రతిజ్ఞాంతరము వేరొక ప్రతిజ్ఞను గొనివచ్చుట (౩) ప్రతిజ్ఞావిరోధము ఆత్మవిరుద్ధప్రసంగము (౪) ప్రతిజ్ఞాసన్యాసము

౧౫ - స్మృతి

జ్ఞానమంతయు రెండువర్గములుగా నుండును అనుభవము, అనగాఁ బ్రత్యక్షజ్ఞానము, ఇందుఁ బూర్వజ్ఞానము పునఃప్రకటితముకాదు రెండవది స్మృతి, పూర్వానుభవమును తిరిగి స్మరించుట ౧ మనము స్మృతిజ్ఞానమును విడిచిపెట్టినచో గతానుభవమంతయు వ్యర్థమగును స్మృతిజ్ఞానము సంస్కారజన్యము స్మృతియనఁగా, నాత్మతో మనస్సునకును సంస్కారమునకు నొకవిధమైన సంయోగమువలన నుదయించునది ౨ అది కేవల సంస్కారమాత్ర జన్యమేయనియు, నందుచేఁ బ్రత్యభిజ్ఞాజ్ఞానమునకు భిన్నమైనదనియుఁ జెప్పఁబడెను సంస్కారము మన స్మృతికి ముఖ్యకారణమైనను, మన మిప్పుడు చూచుచున్న వస్తువునకును బూర్వమున్న యింకొక వస్తువునకునుగల తాదాత్మ్యమును గుర్తించుటవలనఁ బ్రత్యభిజ్ఞ లభించుచున్నది స్మృతిజ్ఞానము స్వతంత్ర జ్ఞానమని న్యాయి మంగీకరించదు ఏలన నిచట వస్తుజ్ఞాన మేమియు నుండదు పూర్వానుభవములోనిది, యిప్పుడు లేనిదియు నగు నొకటి యేక్రమములో నెట్టి రూపములోఁదటస్థించెనో యట్టి క్రమములోను రూపములోను దిరిగి స్మరింపఁబడుచున్నది ౩ స్మృతిజ్ఞానము యొక్క యాథార్థ్యము దానికి హేతువైన పూర్వానుభవ యాథార్థ్యముపై నాధారపడును స్మృతిజ్ఞాన మే యితరజ్ఞానముచేతను బ్రతిహతము కాకున్నచో

న్యాసము లేక ప్రతిజ్ఞనుదిరస్కరించుట (౫) హేత్వంతరము (౬) అర్థాంతరము (౭) నిరర్థకము (౮) అవిజ్ఞాతార్థము (౯) అపార్థకము (౧౦) అప్రాప్తకాలము అనఁగా వాద క్రమమును విడుచుట (౧౧) న్యూనము అనఁగాఁ గొన్నివాద సోపానములను విడచుట (౧౨) అధికము (౧౩) పునరుక్తము (౧౪) అననుభాషణము అనఁగా మౌనము (౧౫) అజ్ఞానము (౧౬) అప్రతిభ (౧౭) విక్షేపము రోగాదికారణములు నటించి వాదముమానుట (౧౮) మతానుజ్ఞ అనఁగాఁ బ్రతివాదియుఁ దానును గూడ నోడినట్లు నటించుట (౧౯) పర్యనుయోగోపేక్షణము అయోగ్యమగుదానిని జూడకుండుట (౨౦) నిరనుయోగ్యానుయోగము యోగ్యమగుదానిని నిందించుట (౨౧) అపసిద్ధాంతము (౨౨) హేత్వాభాస

(౧) తర్కసంగ్రహము, పు ౩౪

(౨) వైశేషిక సూత్రములు ౯ ౨ ౬

(౩) న్యాయసూత్రవృత్తి ౧ ౧ ౩

యథార్థమైనదే యని కొందరు న్యాయవేత్తలు చెప్పినారు ౧ ప్రణిధాన మును, లింగాది జ్ఞానము నేక కాలమందుండవు కావున స్మరణపరంపర లేక కాలమందుండవు ౨

౧౬ – సందేహము

సందేహావస్థ యీ దిగువకారణములచే నుదయించును, అనేక వస్తువులకు సామాన్యములగు లక్షణములను స్మరించుట మనము సంధ్యా కాంతిలో నొక యెత్తైన వస్తువును జూచి, అది యొక మనుజుఁడో, యొక స్తంభమో తెలియక సంశయింతుము, ఏలన నున్నతి రెంటికి సమానలక్షణము (౨) ఏ వస్తువులకును సామాన్యములు గాని లక్షణ ములు గుర్తించుట, ఒక ధ్వని నిత్యమా కాదా యను విషయము మనము నిర్ణయింప లేనప్పుడు, ఏలన నది యనిత్యములైన మానవునిలోఁ గాని పశుపక్ష్యాదులలోఁ గాని బయిల్వెడలి యుండదు, నిత్యములైన యణు వుల నుండియు, నది రాలేదని తెలియును (౩) పరస్పరవిరోధ సాక్ష్యము, ఆత్మస్వరూపమునుగూర్చి సమాన సామర్థ్యముగల యిరు వురు తత్త్వవేత్తలు భిన్నభావములు ప్రదర్శించుట (౪) దర్శనలోపము, మనము జలమును జూచినప్పుడది నిజముగా జలమా, మృగతృష్ణా జలమా యని సంశయము గలుగ వచ్చును, ఏలన జలము రెంటికి లక్ష ణమే (౫) దర్శనాభావలోపము, అనఁగా దర్శనలోపమునకు వ్యతిరేక

(౧) తర్కసంగ్రహ ౫౹౹ పు ౦

(౨) న్యా॥ యూ ౧ – ౨ ౩౩ న్యా॥ భా ౧ – ౨౫ ౩౦ న్యా॥ వా ౩ ౧ – ౨౫ ౨౬ స్మరణ కారణము లీ విధముగాఁ జెప్పఁబడెను(౧) ప్రణిధాన ము(౨)నిబంధము(౩)అభ్యాసము(౪) లింగము(౫)లక్షణము(౬)సాదృశ్యము(౭)పరిగ్రహము (౮) ఆశ్రయాశ్రితబంధము (౯) ఆనంతర్యము(౧౦)వియోగము(౧౧)ఏకకార్యము(౧౨)విరోధము (౧౩) అతిశయము (౧౪) ప్రాప్తి(౧౫)వ్యవధానము (౧౬) సుఖదుఃఖము (౧౭) ఇచ్ఛాద్వేషము (౧౮) భయము (౧౯) అర్థిత్వము(౨౦)క్రియ(౨౧)రాగము(౨౨)ధర్మము(౨౩)అధర్మము ఇవి సూచకములే కాని సంపూర్ణములు కావని వాత్స్యాయనుని భావము, నిదర్శనం చేదమ్ స్మృతిహేతూ నామ్ న పరిసంఖ్యానామ్ ఇతి (న్యా॥ భా ౩ – ౨ ౪౧) భావస్మరణ సంబంధకారణములన్నియు నీ వర్గములోనికిఁ జేరును

మైనది ౧ (౪) (౫) లు రెండును సంశయమునకుఁ గారణములు గావ నియు, సమానలక్షణముల నసమగ్రమముగాఁ జూచుటయను లోపముండ వలె ననియు నుద్ద్యోతకరుఁడు భావించెను మనము చూచిన లక్షణము పెక్కు వస్తువులతో సంబంధము గలిగి యుండుటచే రెండు రకముల భావముల నుదయింపఁ జేయును, ఆ రెంటి మధ్యమున మానస మాందోళనము పొందును, అదియే సందేహకారణమగును ౨ చూచిన దానితో నే భావమును సరిపడదు ౩ సందేహ ముదయించి, అశాంతిని గలిగించి, క్రియోత్సాహభంగమును గలుగఁ జేయును ౪ రెండు భావములలో నొక భావము నణఁచివేసి, మనమొక భావముపై పు మనసు త్రిప్పినచో మనకూహలభించును, అనఁగా నొక నిర్ణయమును దాత్కాలిక ముగా నంగీకరింతు మన్నమాట ౫ ఒక భావము నణఁచుటకుఁ గార ణము రెండవ భావముయొక్క విశేష సామర్థ్యమే మనమొక పరిపొల ములో నొక యెత్తైన రూపమును జూచినపు డది యొక మానవుఁడని నిర్ణయింతుము, ఏలన నెత్తైన స్తంభము పరిపొలములో నుండుట కవకాశములేదు సందేహావస్థలో రెండు పక్షములు సమానప్రాబల్యము గలిగి యుండఁగా, నూహలో నొక దానికంటె నొకటి యెక్కువ ప్రాబల్య మును సూచించును

అనధ్యవసాయములేక మఱపు వేఱొక సందేహావస్థయని చెప్పఁ బడెను మనమొక చెట్టునుజూచి, దానిపేరుమఱచి "దీని పేరేమై

---

(౧) తర్కసంగ్రహము, పు ౬౪ వైశేషకసూత్రము ౨.౨ ౧౩

(౨) దోలాయమానా ప్రతీతి స్సంశయః (గుణరత్నుని షడ్దర్శనసముచ్చయవృత్తి

(౩) అనేకవ్యతిరేక భావజ్ఞానము సంశయావస్థకుఁగారణ మని లోగాక్షిభాస్కరుని నిర్వచనము తర్కకౌముది ఏకస్మిన్ ధర్మిని విరుద్ధనానాకోటికమ్ జ్ఞానమ్ పు ౭ పోల్చు తర్కసంగ్రహము పు ౭౪ భాషాపరిచ్ఛేదము (పుటలు ౧ ౨౫ ౩౦)

(౪) బాహ్యాంతరంగిక సందేహములు రెండు విధములని ప్రశస్తపాదుని భావము (౧ వప్ర పు ౧౭౪)

(౫) సప్తపదార్థి॥ వు ౬౮

యుండు '' నని ప్రశ్నించుకొందుము ౧ శివాదిత్యు ననుసరించి మన కిచటను రెండు పక్షము లున్నవి అవి ప్రత్యక్షముగా లేకుండవచ్చును, యున్నచో సందేహావకాశ మున్నది ప్రశస్తపాదుఁడు, శ్రీధరుఁడు, కూడ యీనుఁడు వేరొకరీతిగాఁ జెప్పిరి అది పరిచితవస్తువుయొక్క కాని, అపరిచితవస్తువుయొక్క గాని అస్పష్టదర్శనము, ఏలన మఱపువలనఁగాని యింకను దెలియఁగోరుటచేఁ గాని యిట్టిది సంభవించును మన దృష్టిలో నొక పరిచితవస్తువు పోవుచుండఁగా, నన్యమనస్కులమై యుండుటచేఁ గాని, యుశ్రద్ధవలనఁగాని దానిని మనము సరిగాఁజూచియుండము ‌వట ననధ్యవసాయ మున్నది, మన యెదుట నేదో యొకటి పోవుటఁ జూచితిమి కాని, అది యేదో చెప్పఁజాలము ఒక యపరిచితవస్తువై, దాని నామము మన మెఱుఁగనిచో మన కసంపూర్ణ జ్ఞానావస్థ యగును, ఇది సందేహము కంటె వేరైనది ౨

సందేశ మన్వేషణకుఁ బ్రోత్సాహజనకము ఏలన నది మనకుఁ దెలియనిదానినిఁ దెలియు కోర్కె కలిగించును అది యనుమానము నకుఁ బూర్వస్థితి, ప్రత్యక్ష శబ్దజ్ఞానములకుఁ బూర్వస్థితి కాకపోవచ్చును మన జ్ఞానము సమగ్రమైనచో సందేహము నశించును సందేహమనఁగా విపర్యయముగాదు ఒక వస్తువునుగూర్చి స్పష్టమైన జ్ఞానము మనకు లేని మన మెఱిఁగినంతకాలము మనకు సరియైన జ్ఞానమనఁగాఁ బ్రత్యయ జ్ఞాన మున్నది సందేహ మసమగ్రజ్ఞానము, విపర్యయము దోషము

౧౭ – దోషములు

న్యాయశాస్త్రము మనకు జ్ఞానసాధనములగు సూత్రావళిని వివరించును అది ప్రకృతిశాస్త్ర దృక్పథము ననుసరించును ఇది నిర్వచించు సూత్రములు జీవితానుష్ఠానమునకు నియమములు గావు మాన

(౧) చూడు సప్తపదార్థి॥ పు ౨౫ బోబ్బి మిరభాషణి పుట ౨౬ కిమ్ సంజ్ఞకో౽యమితి అత్రాపి కుతః ఎననోనేత్తి, వికల్పస్ఫురణాత్ అనధ్యవసాయో౽పి సంశయ ఏవ॥

(౨) ఎ ప్ర పుటలు ౧౮౨-౨ ౮౩

వుఁడు తన బుద్ధ్యవసరత్వ ప్తికొఱకై చేయు ప్రయత్నముల పరిశీలన ములఁగూర్చి చెప్పిన సామాన్యనియమములు సామాన్యముగా జ్ఞానము నిర్దుష్టము, దోష మనుకొనని సంభవము, నిర్దుష్టజ్ఞానోత్పత్తి కవసర మగు పరిస్థితులలోని లోపమువలన సంభవించును సహజములైన జ్ఞానప్రవృత్తుల కొటంకములు గలిగినపుడు దోషము లుదయించును న్యాయము దోషములఁగూర్చి విశేషవివరములఁ జర్చించును విజ్ఞాన మునకు విపర్యయదోషము పట్టునవకాశ మధికముగా నుండుటచేతనే తర్కశాస్త్ర ముద్భవించు టవసరమైనదనుటలో నాశ్చర్యము లేదు

కుతార్కికుల మాయలనుండి రక్షణమిచ్చునదే తర్కశాస్త్రము గావునఁ బదచమత్కార చాతుర్యములఁ గూర్చి విశేషశ్రద్ధ చూపఁబడెను మూఁడురకముల ఛలోక్తులున్నవి (౧) వాక్ఛలము, వ్యంగ్యార్థముగల పదము నుపయోగించి వక్త భావమునకు వేరైన భావము శ్రోతకుఁ దోఁచునట్లు చేయుట "ఈ పిల్లవాఁడు నవకంబళుఁ" డని చెప్పినప్పుడు "నూత్నకంబళము" గలవాఁ డనియుఁ, "తొమ్మిది కంబళములు" గలవాఁడనియు నర్థమువచ్చును (౨) సామాన్యఛలము ఒక వ్యక్తిని గూర్చిన లక్షణమును జాతి కంతకు నున్నదని చెప్పుట ఈ బ్రాహ్మ ణుఁడు పండితుఁడు యోగ్యుఁడు" నని చెప్పఁగాఁ, గుతార్కికుఁడు, బ్రాహ్మణులందరు నట్టివారు కారని యాక్షేపించును (౩) ఉపచార ఛలము అలంకారికార్థము, వాచ్యార్థముగా గ్రహించుట "ఊరికంబ ములు మొఱలిడుచున్న" వనఁగాఁ నచేతనము లెట్లు ధ్వనిచేయుచున్న వను నాక్షేపణము చేయఁబడును

జాతి, నిగ్రహస్థానాది దోషములు కేవల వాదసంబంధములు కాని తర్కసంబంధములు కావు తర్కవాక్యమందలి వివిధాంగములకు సంబం ధించినవి దోషములు, పక్షాభాసములు దృష్టాంతాభాసముల కంటె హేత్వాభాసములు ముఖ్యమైనవి ఇవి యైదు విధములని గౌతముఁడు ౧ చెప్పినాఁడు (౧) సవ్యభిచారము లేక అనిశ్చితార్థయుక్తము, దీని

(౧) ౧ ౨ ౪ మఱియుఁజూడు వైశేషికసూత్రములు ౩ ౧ ౧౫ ప్రశస్త పాదుఁడు అసిద్ధము, విరుద్ధము సందిగ్ధము, అనధ్యవసితములను బేర్కొనినాఁడు (ప్ర పుటలు ౨౩౮-౪౦) దిఙ్నాగుఁడు నదువాలుగును, భాసర్వజ్ఞుఁ డారును జెప్పినారు, మఱియుఁ జూడు తర్కసంగ్రహము పుట ౫౨

వలన ననేక నిర్ణయముల కవకాశమున్నది, శబ్దము స్పర్శజ్ఞానము వలనఁ దెలియదు గావున నది నిత్యమనియు ననిత్యమనియుఁ గూడఁ జెప్పవచ్చును, ఏలన నిత్యములగు నణువులును, ననిత్యజ్ఞాన క్రియలును గూడ స్పర్శవలనఁ దెలియునవికావు మధ్యమాంగమున కున్న తాంగి వ్యాప్తిలేదు మధ్యమాంగ మే పక్షముతోడను సమానసాహచర్యము లేనిదగుటచే ననంతరతర్కమున నిది 'అనైకాంతిక' మని చెప్పఁబడెను దీనికి మూఁడంతర్విభాగము లున్నవి (ఏ) సాధారణము ఇందు మధ్యమాంగ మతివ్యాప్తిగలది (బి) అసాధారణము, ఇందు మధ్యమాంగ మతిసంకుచితము, (సి) అనుపసంహారి, ఇందు మధ్యమాంగము పరీక్షించుటకు వీలులేనిది ౧ (౧) విరుద్ధము, ప్రతిజ్ఞా విరుద్ధము ౨ (౩) ప్రకరణసమము, ప్రతిజ్ఞాసమానము దీని వలన నిర్ణయము సాధ్యము కాదు, ఏలన నిది సమాధానమునకు బదులు సమస్యనే లేవనెత్తును, ఏలన నిది దర్శింపఁబడని రెండు విరుద్ధగుణములలో నొక దానినిఁ బ్రకటించును ౩ అనంతరతమము దీనిని స్వప్రతిపక్షము క్రిందికిఁ దీసికొని వచ్చినది, ఇది రెండు పక్షములకును సమానముగాఁ బనికివచ్చునట్లు గ్రహించుటచే సవ్యభిచారముతో సమానమైన దగుచున్నది ౪ సాధ్యసమము, ప్రతిజ్ఞతో సమమైన కారణము నిచ్చి దాని కింకొక ప్రమాణమును గోరును దీనికే అసిద్ధమనిపేరు ఇందు భిన్నరూపములున్నవి (ఎ) స్వరూపాసిద్ధి, ఇందు మధ్యమాంగ స్వభావ మేమియుఁ దెలియదు ఉ॥ శబ్దము నిత్యము, ఏలన నది దృశ్యము, ఇందు శబ్దము దృశ్యమగుట పూర్తిగా నసిద్ధము, (బి) ఆశ్రయాసిద్ధి, ఇందు మధ్యమాంగము నిరాధారము, "దేవుఁడులేఁడు,

---

( ) తర్కసంగ్రహము పుట ౫౩ మఱియుఁ జూడు విశ్వనాథుని న్యాయసూత్ర వృత్తి ౧ ౨ ౪౬

(౨) న్యా వా ౧ ౨ ౬ వాత్స్యాయనుఁడు (౧ ౨ ౬) యొక్క భాష్యమునుండి (౫౧ ౩ యొక యుదాహరణ మిచ్చినాఁడు (౧) ప్రపంచ మనిత్యము గావున నద్రష్టవ్యమగును (౨) అది యవినాశము కావున నవిచ్ఛిన్నముగా నడచును, మఱియు చూడు తర్కసంగ్రహము పుట ౫౪

(౩) న్యా భా న్యా వా ౧ ౨ ౭

(౪) తర్కసంగ్రహము పుట ౫౫

ఏలన నతనికి దేహములేదు " ఇచట దేవుఁడు లేనిచో దేహము లేక పోవుట కాధారములేదు (సి) అన్యథాసిద్ధి, యింకొక హేతువుచేఁ దెలియునది ౧ (ఇ) కాలాతీతము, ఉ॥ శబ్దము నిత్యము, ఏలన నది మిశ్రితమై వర్ణముగా గోచరించును ఘటముయొక్క వర్ణము దీపముతోఁ గలిసినప్పుడు గోచరించును, కాని యాఁ వర్ణము దీపసంయోగమునకు బూర్వ మున్నది, తరువాత నుండును, ఈ దృష్టాంతము ననుసరించి, శబ్దము మద్దెలకు దానిని బ్రయోగించు కఱ్ఱకుఁ గలయికకుఁ బూర్వ మున్నది, తరువాత నుండునని వాదించుట దోష మగును ఈ వాదము నందలి దోషము కాలాతీతమని చెప్పఁబడినది, ఏలన కఱ్ఱ మద్దెలకుఁ దగిలి నంతనే ధ్వని పుట్టుచున్నది వర్ణము ఘటదీపసంయోగముతో నేకకాల మందే గోచరించుచున్నది ఈ దోషమునకు బాధిత మని పేరు ఇతర సాక్ష్యమువలన దేనికి విరుద్ధమైనది సత్యమని తెలియుచున్నదో దానిని మిథ్యమాంగము ప్రకటించుచున్నది అర్వాచీన తర్కమందు దోషముల సంఖ్య యింకను గొంత పెరిగినది

౧౮ - సత్యము

జ్ఞానసిద్ధాంతము మనకు జ్ఞానము గలదను సంశయముపై నాధారపడి యారంభించుటలేదు, మనకు జ్ఞానముకలదను మన నమ్మకముతో నారంభించును మన నమ్మక మెంతవరకు సమర్థింపఁ దగినదో పరీక్షించుటయే జ్ఞానసిద్ధాంతవాది కర్తవ్యమై యున్నది, ప్రమాణసిద్ధాంత మందు మనము నమ్ము సత్య మెంతగలదో నిర్ణయింపనై యాయికుఁ డన్వేషించును ప్రమాణ చతుష్టయము వలన లభించిన మన జ్ఞానవిషయ మెంత సత్యమైనదో యాతఁడు విశదీకరింప యత్నించును

వస్తువుల మూలతత్త్వమును మన మెఱుఁగము, మన విజ్ఞాన మాత్మవిరుద్ధధర్మము కలదగుటచే నది నిజము కాఁజాలదను మాధ్యమిక సిద్ధాంతము ప్రకటించు నాస్తికవాదము న్యాయదర్శనముయొక్క జ్ఞాన

(౧) వాచస్పతి ఏకదేశాసిద్ధిని జెప్పినాఁడు, ఉదయనుఁడు వ్యాప్యత్వాసిద్ధిని జెప్పినాఁడు

సిద్ధాంతముతో విరోధించును. వస్తువు లుండుట సత్యమని మాధ్యమికుఁడు చెప్పుటచే నట్టి నిశ్చయమే తన కాత్మవిఘాతమును గల్గించు నని వాత్స్యాయనుఁడు బదులుచెప్పినాఁడు. మూలతత్త్వమేదియు లేదను దాని కెట్టి ప్రమాణమును లేకున్నచోఁ, దద్వ్యతిరేకభావమే మనకు లబ్ధ మగును. ప్రమాణముల ప్రామాణ్యమును నిరసించుటకైన నింకొక ప్రమాణ ముండవలెను, లేకున్న నది నిరాధార వాద మగును. నిరాధార వాదము నిరర్థకమే, ప్రమాణ మింకొకటియున్నచోఁ ప్రమాణముల ప్రామాణ్య మంగీకరించినట్లే యగును. శుద్ధ నాస్తికత నిరర్థకవాదము. ప్రతివ్యక్తియు నాలోచించుట కారంభించుటతోడనే జ్ఞానసూత్రముల నంగీకరించుచున్నట్లే యర్థము. విజ్ఞానసూత్రము నంగీకరించినంతనే యథార్థ జగత్తు నంగీకరింపకతప్పదు, ఏలన రెండు నన్యోన్యసంబంధము గలిగినవే. వాత్స్యాయనుఁ డిట్లు చెప్పినాఁడు "విజ్ఞానమునకు వస్తువిచక్షణాసామర్థ్య మున్నచో, నప్పుడు వస్తుస్వభావ మవిజ్ఞాత మను టనుచిత మగును. వస్తుస్వభావ మవిదితమైనచో నప్పుడు వస్తువిచక్షణాసామర్థ్యము విజ్ఞానమునకు లేనట్లే. అందుచే విజ్ఞానమునకు వస్తువిచక్షణాశక్తి యున్నది వస్తుస్వభావము విదితముకాదను టాత్మవిరుద్ధ ప్రసంగము"(౧) దీని నుద్ద్యోతకరుఁ డిట్లు సంగ్రహించినాఁడు, "విజ్ఞానమునకు వస్తు వివేక మున్నయెడల వస్తుస్వభావము చెప్పుట సాధ్యము కాదు. వస్తుస్వభావమే నిజమైనచో, బుద్ధికి వస్తువైచక్షణ్య ముండుట దురూహ్యము"(౨) జ్ఞాన మర్థవంతమని న్యాయసిద్ధాంతము (౩)

---

(౧) న్యా॥ భా॥ ౪-౨-౨౬ (౨) న్యా॥ వా॥ ౪-౨-౨౬

(౩) మాధ్యమికులు నిశ్చయజ్ఞాన మసాధ్య మనుటకుఁ గొన్నికారణములఁ జెప్పిరి వానిలో నొకటి ప్రత్యక్షము దర్శన మింద్రియవిషయములకుఁ బూర్వమును గాదు పరమును గాదు సమకాలికమును గాదు. అది పూర్వమైనచో నది యింద్రియవిషయసంయోగ ఫలితము కాఁజాలదు. పరమైనచో, నింద్రియవిషయము దర్శనముచే సిద్ధించె నని చెప్పవీలులేదు. సమకాలికమైనచో మన జ్ఞానక్రియలలో ముందు వెనుక లుండవు. వర్ణగంధము లేకకాలమునఁ దెలియును. దీనిని న్యాయ మంగీకరించదు. ఇట్లే యితర ప్రమాణ ప్రమేయసంబంధములు నని మాధ్యమికులు వాదించిరి. అందుచే విజ్ఞానసాధనములు వ్యర్థములైనవి. దీనికి న్యాయ మిట్లు బదులుచెప్పెను. ప్రమాణము వస్తు పూర్వముగా వచ్చును. మద్దెలధ్వనికిఁ బూర్వమే పరము కావచ్చును. కాంతి సూర్యునికిఁ బరముగా సమకాలికముగా వచ్చును. ధూమాగ్ను లేకకాలమున నుండును (న్యా॥ భా॥ ౨-౧-౧౧)

మన యనుభవములోని వస్తుజాలము కేవల దృశ్యపరంపరయే యను విజ్ఞానవాదమును వాత్స్యాయనుఁడు ఖండించినాఁడు స్వప్నావస్థలోఁ జూచిన వసత్యములనుటకుఁ గారణము వానిని మనము జాగ్రదవస్థలోఁ జూచుట లేదు జాగ్రదవస్థలోఁ జూచిన వస్తుప్రపంచ మసత్య మైనచో స్వప్నావస్థ కవకాశమేలేదు స్వప్ననానాత్వభిన్నత్వములకుఁ గారణము జాగ్రదవస్థలోని వస్తుభిన్నత్వమే ౧ యథార్థజగత్తే లేనిచో, సత్యాసత్యభేదముండదు, వస్తుదర్శనము మనకు స్వవశమై లేదు; మన యిచ్ఛవచ్చినదానిని దర్శింపఁజాలమను సత్యాంశములకు సముచితమైన సమాధానము లోపించును ౨ వస్తువులనుగూర్చిన క్షణికభావముతో యున్నవనుటను నైయాయికుఁ డంగీకరింపఁడు వస్తువులు మన జ్ఞాన విషయము లైనచో నవి మన జ్ఞానక్రియాపూర్వస్థితిని గలిగియుండవలెను కాని క్షణికవాదము ననుసరించి, మనకు దాని జ్ఞానమును దెలుపు వస్తువును మనము చూడఁజాలము, ఏలన నది యా క్షణమందే యదృశ్యము కావలెను ఇట్టిదసంభవ మేలన దర్శనమనఁగా మనముచూచు వస్తు వెదుట నుండవలెను వస్తు వదృశ్య మగుట వస్తుదర్శనము నేక కాలమునవే జరుగు ననుట పొసఁగదు, ఏలన మనము గతములోని వస్తువును గాక వర్తమానవస్తువునే చూతుము అనుమానముకూడ సాధ్యముకాదు ౩ మఱియుఁ గారణకార్యము లన్యోన్యావినాభావసంబంధు లగుటచే నేకకాలమున నుండవలెను ఉన్నదని యూహింపఁబడు దానికివలెఁ గాక, నిజమగు నునికిగలదానికి మూలభూతమగు లక్షణము, ద్రష్టయొక్క యనుభవముతో నిమిత్తములేకుండ, స్వతంత్రమైనదై యుండును అస్తిత్వము గలది వ్యక్తుల అనుభవముతో సంబంధములేకుండ నెల్లప్పుడు నుండును వ్యక్త్యనుభవము సాక్షికము దాని కాధారము వస్త్వ

---

(౧) న్యా॥ భా॥ ౪, ౨, ౩౫-౩౭, ౪౦

(౨) న్యా॥ భా॥ ౪ ౨ ౨౬, ౩౦

(౩) చూడు॥ న్యా॥ వా॥ ౧, ౧, ౩౩ ౩ ౨, ౧౪ ఉద్యోతకరుఁడు నుడివినాఁడు; శబ్దము నిత్యము ఏలన నది ఘటమువలె నుత్పన్నము ఈ తర్కవాక్యములో దృష్టాంత మగు ఘటమున కనిత్యత, ఉత్పత్తియు నుండవలెను అనిత్యత, ప్రధ్వంసాభావము ఉత్పత్తి పూర్వాభావము ఘటము క్షణికమైనచో నీ రెండు లక్షణములు నేక కాలము నెట్లుండును?

స్తిత్వము కాని వస్త్వస్తిత్వమునకు మన యనుభవాంతరము లేదు వ్యక్తియొక్క సంకల్పోద్దేశములతో నిమిత్తము లేకుండ స్వతంత్రాస్తిత్వముగల వస్తుజగత్తునకే మన భావములు సంబంధించియున్నవి ౧ వస్త్వస్తిత్వము ప్రమాణములపై నాధారపడదు, కాని వస్తువులు జ్ఞాన విషయము లగుటకుఁ దప్పక ప్రమాణప్రవృత్తి యవసరము ప్రమ లేక సత్యమునిచ్చునవి గాన ప్రమాణములు ౨ తన తాత్పర్యపరిశుద్ధిలో నుదయనుఁ డిట్లు నుడివెను, "వస్తుమూలస్వభావజ్ఞానము ప్రమ, అట్టి జ్ఞాన సాధనము ప్రమాణము"౩ నిజమైన వస్తుతత్త్వ మేమి? "ఉన్నది యుండుటయు లేనిది లేకుండుటయు వాని లక్షణములు ౪ ఏది యున్నదో యది గ్రహింపఁబడినపుడు, అనఁగా యథాభూతమున విపరీతమునైన వస్తువునుగూర్చి, తెలిసినపు డదియే వస్తుతత్త్వము అట్లైన నభావము నభావముగ గ్రహించునపుడు, అనఁగా నదియొక వ్యతిరేకభావముగా గ్రహింపఁబడినపుడదియు నాయభావ వస్తుతత్త్వమే యగును"౫ వస్తువుయొక్క యథారూప మేదిగదో యది అప్రమ, భ్రమ లేక మిథ్యాజ్ఞాన మనఁబడును ౬ శుక్తిరజతభ్రాంతి యిట్టిదే అది జ్ఞానముకాదు, విపరీతజ్ఞానము

ప్రశ్న, సందేహము మున్నగువానికి మానవుని మానసిక చరిత్రలో స్థానము లున్నవి, వానికి సత్యాసత్య సమస్య లేదు ౭ ఒక వ్యక్తితో సంబంధములేకుండ గాక నిర్ణయము లేక ప్రకటనము తర్క పరీక్షార్హత గలది జ్ఞానమంతయు విశేష్యవిశేషణములతోఁ గూడిన నిర్ణయరూపమే న్యాయము నందొక నిర్ణయము గుణిగుణలక్షణములు

౧ న్యా॥ భా॥ [illegible] న్యాయవార్తి ౪ ౨ ౬

౨ [illegible] (౪ - ౯)

౩ యథార్థానుభవః ప్రమా తత్సాధనం చ ప్రమాణమ్

౪ సతశ్చ సద్భావో ఽసతశ్చాసద్భావః।

౫ న్యా॥ భా॥ ౧ ౧ ౧

౬ న్యా॥ భా॥ ౧ ౧ ౪

౭ న్యా॥ భా॥ ౪ ౨ ౧ ౪ ౨ ౬

విభాగింపఁబడును ౧ వస్తువుల స్వభావములను గుణములను దెలియుటే జ్ఞానము ఒక నిర్ణయములోని కర్త యొక వస్తువున్నదని చెప్పును, దాని లక్షణము లను వివరించి, దాని స్వభావమును క్రియ చెప్పును రెండును సరిపోవునపుడు మనకు యథార్థజ్ఞానము లభించును ౨ ప్రతి విషయమునకు సత్యసంబంధియగు లక్షణమొకటి యుండును విజ్ఞానము విశేష్య విశేషణభేదమును జెప్పి, యథార్థజగత్తులో నవి కలిసి యున్నవని చూపును యథార్థజగత్తులో వస్తువు లెట్లున్నవో, యా జ్ఞానము మనకుఁ బ్రమాణము లౌనఁగును ౩

ఒక వస్తువగు ఘటమునకును మన ఘటజ్ఞానమునకును గల సంబంధము సమవాయము గాదు, ఏలన ఘటవిషయకజ్ఞానము ఘటమునకుఁ జెందినదికాక, ఆత్మకుఁ జెందినది అది సంయోగసంబంధమును గాదు ఏలన సంయోగము రెండు వస్తువుల కుండును జ్ఞాన మొక గుణము మాత్రమే, కాని వస్తువునకు వస్తుజ్ఞానమునకు నేదో యొక సంబంధముండవలెను ఏలన నొక నిశ్చితనిర్ణయ ముండకతప్పదు అందుచే ఘటస్వరూపమే మన నిర్ణయమును నియమించు కారణము దీనినే స్వరూపసంబంధ మనిరి దీనికి భీమాచార్యుని న్యాయకోశములో నిర్వచన మిట్లున్నది, "ఒక వస్తువునుగూర్చిన విశిష్టజ్ఞానము మఱే యితర సంబంధమువలనను లభింపరాదు" ౪ ఇదియే వస్తుజ్ఞాన సహజసంబం

౧ సోల్సు ప్రతి ప్రతిపాదించుచు, మనసునకుఁ బొడకట్టు వస్తువు యొక్క స్వరూపమును మనస్సులో నూహింతుము (డబ్లియు ఇ జాన్సన్ లాజిక్కు)

౨ తద్వతి తత్ప్రకారకోఽనుభవో యథార్థః, తదభావవతి తత్ప్రకారకోఽనుభవో అయథార్థః (తర్కసంగ్రహము ౬౪) ప్రకారి మనఁగా వాక్యములోని క్రియ, క్రియచేఁ దెలియు వస్తుగుణము విశేషణము, ప్రకారము జ్ఞానమందును, విశేషణము వస్తువునందును జెందును

౩ ప్రమాణం సకలపదార్థ వస్త్వాపకత్వమ్। (విశ్వనాథుని న్యాయ సూత్ర వృత్తి॥ ౧ ౧

౪ సంబంధాంతరేణ విశిష్టప్రతీతి జననయోగ్యత్వమ్॥ ఘట సంబంధ మిచ్చో సంబంధము వస్తువునకు భేదము తొలఁగిపోవునన్నచో ఘటము ఘటముగా సంబంధము కాదు ఘటము జ్ఞానవిషయమై సంబంధమగునని వ్యాఖ్యానము చెప్పఁబడెను

భము ౧ జ్ఞానవ్యాపారముగాక, జ్ఞానఫలితము, యథారూపములో నున్న భౌతికవస్తువునుగాదు, కేవల మానసికావస్థయును గాదు, అది విదితమైన వస్తుతత్త్వము లేక స్వరూపము ౨ జ్ఞానవిషయము బాహ్యదృష్టిలోని భౌతికరూపమేయైనచో నప్పుడు విపర్యయమున కవకాశమే లేదు ఒక వస్తువు నందరొకే రీతి చూచి చెప్పఁగలరు మనము చూడని దగు నొక యుత్తరధ్రువమును గూర్చిన సత్యాంశ విషయమైనచో, నది మన విజ్ఞానములోఁజొచ్చి భిన్న భావముల కవకాశ మిచ్చును అది కేవల మానసిక దశయేయైనచో, మన మహంభావకలుషితుల మగుదుము జ్ఞానవిషయము, కేవల భౌతికవస్తువును గాదు, మానసిక దశయును గాదు, అది వస్తుస్వస్వరూపము, సకల జ్ఞాన రూపములలో మనకీ స్వస్వరూపయాథార్థ్యమున్నది స్వప్నమందుఁ గూడ మనకీ స్వరూపముండునుగాని, స్వప్నవస్తువు లసత్యములని తెలిసికొందుము స్వాప్నాస్తిత్వము వలన నవి యథార్థములై యుండు నని సమర్థింపఁజాలము ఇట్టి భావము వలన దోషము లుదయించును జ్ఞానమంతయు స్వరూపజ్ఞానమే, ఇందు వస్తువుల యాథార్థ్యమున్న దను విశ్వాసము గర్భితమైయుండును మనకుఁ దెలిసినది వస్తుసంబంధియగునో కాదో మనకుఁ దెలిసిన జ్ఞానమే నిశ్చయింప లేదు మన జ్ఞానమునకు స్వతః ప్రామాణ్యము లేదు ౩ పరతః ప్రామాణ్యమున్న దని న్యాయ సిద్ధాంతము, జ్ఞానమునందే ప్రామాణ్యాప్రామాణ్యములున్న

౧ అవచ్ఛేదక సంబంధము స్వరూపసంబంధమే దండవాన్ పురుషో-యమ్ లో దండ మవచ్ఛేదకము అవచ్ఛేదకములు రెండు విధములు ...యతా-వచ్ఛేదకము ఇది అతిప్రసక్తము కావచ్చును ఘటమును పేనెఱుఁగుదును ఇచట ఘటత్వ మితరఘటములకు నున్నది ప్రతియోగితావచ్ఛేదకము ఇందలి యవచ్ఛేద... సంకుచితము గదాధరుఁడు తన విషయతావాదమునందు విషయతావచ్ఛేదకము స్వరూపసంబంధము కాదనెను

౨ పోల్చు మన విషయములు కేవలగుణరూపములు, తార్కికరూపములు ఇవే వస్తురూపములని మనము గ్రహించుచుందుము

(ఎస్సేస్ అన్ క్రిటికల్ రియాలిజం పు

౩ పోల్చు డ్రేక్ జ్ఞానానుభవము లన్నియు వస్తువులనుగూర్చిన జ్ఞానరూపములె వస్తుసంపాదనమందులేదు వాని యాథార్థ్య మితరసాధనములచే రుజువుకావలెను

(క్రిటికల్ రియాలిజం పు ౩...)

ఏని సాంఖ్యులును ౧ ప్రామాణ్యమునకు జ్ఞానమును అప్రామాణ్యమున కితర కారణము లున్నవని మీమాంసకులును నమ్ముదురు, అందుచే మీమాంసకు లొక నిర్ణయ మన్యథావిరుద్ధమని రుజువు కానంతవఱకు యథార్థమేయని చెప్పుదురు సర్వజ్ఞానక్రియలును ప్రమాణరహితములే యనియు వాని ప్రామాణ్యము నితరహేతువులచే రుజువు చేయవలయు ననియు బౌద్ధుల వాదము ఈ భావము లన్నిటికి వ్యతిరేకముగాఁ బ్రామాణ్యాప్రామాణ్యములు జ్ఞానక్రియలతో సంబంధములేని వేఱొక స్వతంత్ర సాధనముచే నిర్ణయింపఁబడునని నైయాయికుఁడు వాదించినాఁడు ప్రతిజ్ఞానము స్వతః ప్రమాణసిద్ధమైనచో సందేహమునకే తావులేదు ౨ అందుచే సత్యాంశ పరిశీలనమే ప్రామాణ్యమును నిర్ణయించును మన మొక వస్తువును జూచితి మనుకొందము, మనకు గోచరించుచున్న రూప పరిమాణములు సరియైనవే యని మనము వెంటనే నిశ్చయింపఁ జాలము సూర్యుఁడు కదలుచున్నట్లు మనకుఁగనపడును, కాని నిజముగా సూర్యుఁడు కదలుటలేదు కావున దర్శనము లేక ప్రత్యక్ష దర్శనము సత్యమైనదని నిర్ణయించుటకు వీలులేదు మన జ్ఞానముయొక్క యాథార్థ్యము వివేకపరిశీలనముచే నిశ్చయింపవలెను ౩ ఇట్లే యితర సాధనముల వలన లభించు జ్ఞానము కూడ నిశ్చితము కావలెను

ఈ సిద్ధాంతమునకుఁగల యనేకాక్షేపణములకు న్యాయము సమాధాన మిచ్చును ఒక వస్తువుయొక్క జ్ఞానమునిచ్చు నొక ప్రమాణమే

---

౧ వీరికి వేదప్రామాణ్యము స్వతస్సిద్ధము దీనికి బాహ్యప్రమాణ మవసరములేదు ఈశ్వరకల్పితము లగుటచే వేదములు నైయాయికులకుఁ బ్రామాణ్యములే

౨ సిద్ధాంతముక్తావళి పు ౧౩౪ ఒక జ్ఞానము స్వతఃప్రమాణముచే యుక్తమైనచో నభ్యాసముచే నుదయించు జ్ఞానవిషయమున సందేహమునకుఁ దావులేదు వలన నిందు జ్ఞానము దానియుక్తత గ్రహింపఁబడుచో సందేహమున కవసర మేమి? లేక జ్ఞానముయొక్క యాథార్థ్యము తెలియనిచో నప్పుడును సంశయావకాశము లేదు అందుచే జ్ఞానయాథార్థ్యము ననుమానము వలననే తెలియవలెను

౩ తర్కభాష యిట్లు చెప్పెను ప్రత్యక్షము జ్ఞానము నిచ్చును దాని యాథార్థ్యము ననుమానము నిశ్చయించును జలాన్వేషికి జలము కనుపించును వాని యత్నము సఫలమో విఫలమో యగును సఫలమైనచో యుక్తజ్ఞానమగును అయుక్తజ్ఞానమువలనఁ గార్యసిద్ధి చేకూరదు

యింకొక ప్రమాణమునకు విషయము కాఁగలదు. ఒక తక్కెడ వస్తువులను దూఁచునప్పుడు తక్కెడ, కాని దీని నింకొక తక్కెడలో వేసి తూఁచిన ప్పుడిదియు వస్తువేయైనట్లుగానే యొక జ్ఞానసాధన మొక వస్తువును నిరూపించునపు డొక యుపకరణము, కాని యదియే నిరూపింపఁబడవలసినపు డొక వస్తువే యగును. వాత్స్యాయనుఁడిట్లు చెప్పెను, వస్తువులను గ్రహించు ప్రమాణము బుద్ధి, దానిని గ్రహించునపు డదియే ప్రమేయ మగును [1]. ఒక ప్రమాణమును స్థాపించుట కింకొక ప్రమాణ మవసరము లేదు, అది స్వయంస్థాపిత మన్నచో నన్నిజ్ఞానవిషయములును స్వయంస్థాపితమే యగును, ప్రమాణములు నిరర్థకము లగును. ఒక జ్ఞానముయొక్క యాథార్థ్య మింకొక జ్ఞానమువలన స్థాపింపఁబడు చో దానిని స్థాపించుట కింకొకటి కావలసి వచ్చును. ఇది యనవస్థావాదము కాదా? అట్లుకాఁ... మెచ్చుట మధ్యమందాగినను, ప్రమాణము సిద్ధము కాదు. దీనిని నైయాయికుఁడొక సారవంతమైన యాక్షేపణముగా స్వీకరింపఁడు. ఏలన నిది కేవల సిద్ధాంతవాదము. వ్యావహారికముగా, మనము ప్రమాణసిద్ధి నంగీకరింతుము, ఒక ప్రమాణము నింకొక ప్రమాణముచే ననంతముగా సాధించుచుఁ బోనక్కరలేదు. ... కరతలమున నొక బంతును జూచునపుడు కలుగు జ్ఞానాదికములలో ... వానినిగూర్చి సందేహమే యుండదు. ఏక జ్ఞానక్రియవలననే ... నిశ్చయజ్ఞానము లభించును, సంశయాత్మకములైన జ్ఞానక్రియల విషయములో వర్తమానజ్ఞానముయొక్క యాథార్థ్యమును నిశ్చయించుట

[1] న్యా॥ భా॥ ౨-౧-౧౬. వాత్స్యాయనుఁడు దీపదృష్టాంతము ... తన్ను ... వస్తువులనుగూడఁ బ్రకాశింపఁ జేయును ... దీపము ... వస్తువులనుగూర్చి ... ప్రమాణము ... గుచున్నది.

[2] ... ఇండియా ... బౌద్ధ ... ధర్మకీర్తి ... జ్ఞాన ... వానికి వస్తువిజ్ఞానమును లేదు. ...

[3] న్యా॥ వా॥ తాత్పర్యటీక ౨-౧-౧౯.

కితరజ్ఞానక్రియలసాహాయ్య మపేక్షింతుము, మనకొక సువిదితమైన జ్ఞాన సాక్ష్యము లభించుటతోడనే, యితరాన్వేషణ మంతటితో నాపివేయుదుము వాని విషయములను రుజువుచేయుటకుఁ గొన్నిప్రమాణములనే మనము ముందు రుజువుచేయవలసియున్నవి, అట్లుచేసిన గాని యవి వ్యవహారమున నుపయోగించవు, వాని ప్రామాణ్యముతో నిమిత్తములేకుండగనే జ్ఞానవిషయమును స్థాపింపఁగల ప్రమాణములు కొన్ని యున్నవి అగ్నియొక్క జ్ఞానమునకుఁ బూర్వము దూమజ్ఞానముండవలెను కాని యింద్రియము లవి చూడఁబడకుండగనే, యిలం వస్తుజ్ఞానము నిచ్చుచున్నవి కాని యింద్రియముల నితరసాధనములవలన మనము తెలిసికొనవచ్చును, కాని యిట్టి జ్ఞాన మనవసరము

మన జ్ఞానక్రియలు వెంటనె సత్యమును గూర్చినవో కావో నిశ్చయింపఁజాలమని నైయాయికుని వాదమైయున్నది సఫలత నిచ్చు క్రియాసామర్థ్యమువలన నిట్టి జ్ఞానవస్తుసంబంధ సిద్ధి విదితము కాఁగలదు జ్ఞానమంతయుఁ గ్రియాచోదకము ఒక వస్తువు కోరఁదగినదనియో, కోరఁదగనిదనియో, రెండును గాదో యన కది తెలియఁజేయును ఆత్మ కేవలము వస్తుధ్యానతత్పరమై, నిష్క్రియాత్మకమైన సాక్షి మాత్రమే కాదు, అయోగ్యములను బరిహరించి, యోగ్యములను సాధించుటయందాసక్తికలదే యాత్మ జీవిత ప్రవృత్తిలో నాలోచన మొక భాగమే "జ్ఞానమొక గ్రాహకశక్తి, అది కోరికనుదయింపఁజేసి క్రియాజనకమగునది" ౧ ప్రయోజనవాదులతో నైయాయికుఁ డంగీకరించి, మానవస్వభావములో నిమిడియున్న ముఖ్యావసరములపై జ్ఞాన మాధారపడి యుండి, సంకల్ప క్రియారూపములఁ బ్రసవించునని చెప్పును ప్రవృత్తిసామర్థ్యము ననుసరించి జ్ఞానవస్తుసారూప్యము నిశ్చితమగును దీనిని బట్టి వస్తుభావసంబంధము సాదృశ్యముకాదు, మన భావములకును ౨ దృష్టార్థములకును సామ్యముండుటపై సత్య మాధారపడుననియు నట్టి

---

౧ న్యా. సూ. ౧ ౧ ౨

౨ న్యా. సూ. ౧ ౧ ౧ పటి ఋ౮ జూ ౫ న్యా. భా. న్యా. వా. ౧ ౧ ౧ కుసుమాంజలి ౪-౫

భావసామ్యము సరియైనదని వాని వ్యావహారిక ప్రయోజనసిద్ధి ననుస రించి నిర్ణయింతు మనియు నైయాయికుని సిద్ధాంతము ౧

సరిగాఁ జెప్పవలయుచో, భావము తదనుగుణమైన వస్తుదర్శన ముల నిచ్చుటయేకాక, దాని ననుసరించి బాహ్యజగత్తులో మనము ప్రవృత్తిపరుల మగుట కనుకూలించుచో నట్టి భావము యథార్థమని నిశ్చిత మగును తత్త్వచింతామణి యందలి ప్రామాణ్యవాదము ననుస రించి, జ్ఞానక్రియల యాథార్థ్యము ననుమానము స్థిరపఱచును మన మొక యశ్వమును జూచినపుడు మొదట మనము దాని రూపమును దెలిసికొందుము, 'ఇదియొక యశ్వము' తరువాతఁ నే నొక యశ్వమును జూచితి నను నస్పష్టభావ ముగయించును, కాని మన మశ్వము నొద్దకుఁ బోయి, సుపరిశీలన మొనర్చుటవలననే అశ్వజ్ఞానము కలుగును అప్పుడు తానను కొనిన లక్షణములు చూపట్టుచున్నచో ద్రష్ట తాను పొరపడితి నని నిశ్చయించును మనము జలమును జూచి దగ్గరకుఁబోయి చూచి, మన యవసరముల నది తీర్చినచో మన జలజ్ఞానము సత్యమని నిశ్చ యింతుము, ఏలన, నసత్యమైనది కార్యసిద్ధి నొసఁగఁ జాలదు ౨ మనము కోరినది సిద్ధించినపుడు మన జ్ఞానము యుక్తమైనదని నిర్ణ యించుకొందుము ఈ విధముగాఁ గార్యములనుండి కారణములను గ్రహింతుము కార్యసిద్ధి నిచ్చు దృష్టాంతభావజ్ఞానమువలనను కార్య వైఫల్యమునిచ్చు దృష్టాంతాభావజ్ఞానము వలనను నీ సత్యసూత్రము జనించుచున్నది

క్రియాసత్త్వమే సత్యపరీక్షకు సాధనము, సత్యవిషయముకాదు కొందరు ప్రయోజనవాదులు కార్యసామర్థ్య మొక్కటే పరీక్షాసాధనమని నిర్ణయించిరి బౌద్ధతార్కికులు దీని నంగీకరించి, యిట్లు పలుకుదురు "యుక్తమైన జ్ఞానము విరోధవిరహితము మనము చూచిన వస్తువును

---

౧ జోల్బు కొట్టెగార్డు సత్యమునుగూర్చి చెప్పిన సామ్యసారూప్య సిద్ధాంతము దినేచర్ అఫ్ ఎగ్జిస్టెన్సు

౨ పురోవర్తిని జ్ఞానం ప్రమా సఫలప్రవృత్తిజనకత్వాత్ యన్నైవం తన్నైవం యథా అప్రమా (అన్నంభట్టు దీపిక)

పొందునట్లు చేయునది విరోధవిరహితము''[1]. ఒక వస్తుప్రాప్తి యనఁగా దానితోఁ బనిచేయుట, దాని స్వభావమును గ్రహించుట.[2]

కాని నైయాయికునికి సత్యము కేవల క్రియాసత్త్వయుక్తమే కాదు. సత్యము మనము దానిని బరీక్షించుటకుఁ బూర్వమే యున్నది. ఒక నిర్ణయము సత్యమగుటకుఁ గారణ మది యట్లు రుజు వగుటచేఁ గాదు, అది సత్యమేకనుక రుజువైనది. దీని కాక్షేపణలను బెక్కింటిని నైయాయికుఁడు పరీక్షించినాఁడు. మన కాంక్షలు సిద్ధించినవో లేదో మనకుఁ దెలియకపోవచ్చును. మనము కోరినది సిద్ధించె నను భ్రాంతి జనించు సందర్భము లెన్నియో గలవు. స్వప్నములందు మనకు సంతృప్తి నొసఁగు సందర్భము లున్నవి, అందుచే స్వప్నావస్థలు సత్యములని నిర్ణయింపరాదు. దీనికి నైయాయికుఁ డిట్లు బదులుచెప్పును. కార్యసిద్ధిని నిశ్చయించునది వట్టిభ్రాంతికాదు, యుక్తచిత్తుఁడగువాని కట్టి కార్యసిద్ధి చేకూరినట్లును, పూర్వకార్యఫల ప్రాప్తితో సన్వయించునట్లును నిరూపింపఁబడవలెను. అది కేవల విశదమగు మానసికావస్థయును గాదు, చిత్తసంతృప్తియుఁ గాదు, గతానుభవముతో సమగ్ర సమన్వయము కావలెను. దేశకాలగతమైన మన నిత్యానుభవముతో స్వప్నానుభవములు సమన్వయింపవు గావున నవి కల్పితములే.

కార్యసిద్ధికిఁ బూర్వము మన జ్ఞానము యుక్తమైన దనుట కాధారము లేదు. అందుచేఁ గ్రియోత్సాహము నిచ్చు విశ్వాసము మనకు లోపించును. యుక్తమైన వస్తుజ్ఞానము కార్యసిద్ధి కవసరము. కాని

1 ధర్మోత్తరుఁడు న్యాయబిందు టీక 1 4. అవిసంవాదకం జ్ఞానం సమ్యగ్జ్ఞానం। —ప్రదర్శితమర్థం ప్రాపయన్ సంవాదక ఉచ్యతే॥

2 ప్రవర్తకత్వమేవ ప్రాపకత్వం —ప్రవర్తకత్వ మపి ప్రవృత్తివిషయ ప్రదర్శకత్వమేవ॥ ఒకే వర్గమునకుఁ జెందినను మనకుఁదెలిసినవస్తువు మనము పొందిన వస్తువు నొకటికాదని ధర్మోత్తరుఁడు తలఁచెను. వస్తుభావసంబంధమును గూర్చిన న్యాయవాదమును బౌద్ధు లంగీకరింపకున్నను, అర్థసిద్ధిని దానిని నిశ్చయించు నర్థక్రియాసామర్థ్యమునుగూడ వ్యావహారికముగా నంగీకరింతురు.

కార్యసిద్ధికిఁ బూర్వము యుక్తజ్ఞానముండదు గదా ప్రపంచ మనాది
గా నగుటచే జ్ఞానముముందా? కార్యసిద్ధిముందా? యనుప్రశ్నకు నవకాశము
లేదని యుద్ద్యోతకరుఁడు పలికినాఁడు మఱియుఁ బ్రవృత్తికి వస్తు
జ్ఞానమే కాని, వస్తుజ్ఞానము యుక్తమా యనున దవసరములేదు పరిచిత
వస్తువుల విషయములో నిట్టి సమస్య లేనే లేదు నూత్నలక్షణములు
చూపట్టు సందర్భములలో గతానుభవస్పష్టాంతములు నిశ్చయజ్ఞానమీయ
నప్పుడైనను, మన మనన్యగజ్ఞానముతోడనే క్రియాపరుల మగుదుము
ఒకప్పుడు మన తాత్కాలికనిశ్చయములను బరీక్షించుటకే ప్రవృత్తిపరుల
మగుదుము సామాన్యముగా జీవిత మనన్యగనిశ్చయములపై నాధార
పడియే నడచుచుండును, ప్రతికార్యక్రమమునందును గల విఘ్నము
లను దర్కశాస్త్రప్రమాణము ననుసరించి పరిశీలించి కార్యము లారంభింపఁ
జాలము మన భావములు యుక్తములని సమగ్రసాక్ష్యము లేకున్నను,
వ్యావహారికావసరనిర్బంధము ననుసరించి, మనము క్రియాపరుల మగు
దుము హేతుసీమ కతీతములైన సంప్రదాయముల ననుసరించి మనము
కర్మపరతంత్రుల మగుచుంటిమి కొన్ని సందర్భములలోఁ బూర్ణపరిశీలన
మనె ధ్యేయమని నైయాయికుఁ డంగీకరించును యజ్ఞహోమములవలన
మనకు స్వర్గప్రాప్తియున్నదో లేదో మనము చచ్చినఁగాని తెలియదు
సంపూర్ణజ్ఞానసిద్ధి లేనిదే ప్రవృత్తిరంగమునఁ బ్రవేశింప ననువ్యక్తి లోకా
తీతుఁడైనఁ గావలయును లేదా యల్పజీవియైనఁ గావలెను

అనంతర నైయాయికులగు వాచస్పతి, ఉదయనుఁడు మున్నగు
వారు కొన్నిజ్ఞానరూపముల స్వతఃప్రామాణ్యము నంగీకరించిరి
విపర్యయ విరోధరహితమైన యనుమానమును, ముఖ్యసాదృశ్యముగల
యుపమానమును స్వతఃప్రమాణయుక్తములని వాచస్పతి తలఁచెను,
ఏలన నిందు జ్ఞానమునకు వస్తువులను బంధించు ననోఘసంబంధమున్నది
ఇంద్రియదర్శనమునందును, శబ్దప్రమాణమునందును నట్టి నిశ్చయ

1 [illegible] ధర్మో [illegible]
నిర్వాణం [illegible]
దీనికి [illegible] లేదు చూ॥ ఉద్ద్యోతకరుఁ [illegible]

సంబంధ మున్నదని చెప్పఁజాలము ౧ వాచస్పతి వాదము నుదయనుఁ డంగీకరించి, అనుమ నోపమానములేకాక అనువ్యవసాయము, ధర్మ జ్ఞానము స్వతః ప్రామాణ్యము కలవని వాదించినాఁడు ౨

౧౬—విపర్యయము

ప్రమ లేక యథార్థజ్ఞానము, సంశయవిపర్యయములకు వేరైన దని చెప్పఁబడెను, సంశయ విపర్యయములవలనఁ గార్యసిద్ధి చేకూరదు భ్రమలు, భ్రాంతులు నవి జనింపఁజేయు కోరికలను సిద్ధింపఁజేయఁ జాలవు గతానుభవజ్ఞానము ననుసరించి ప్రస్తుతావసరములు సిద్ధింప నిచో మన మప్పుడు విపర్యయమును గ్రహింతుము మన మొక తెల్లని వస్తువును జూచి, వెండియని తలఁచి, దానినిఁ జేపట్టి, అది యొక ముత్తెపుచిప్పయని గ్రహింతుము ముత్తెపు చిప్ప యొక్క నూత్నజ్ఞానము, రజత మను భావమునకు వ్యతిరేకమైనది న్యాయము ననుసరించి, విపర్యయ మంతయు వ్యక్తిగతమే వాత్స్యాయనుఁడు చెప్పినాఁడు "యథార్థజ్ఞానము నిర్మూలించునది యథార్థభిప్రాయ మును గాని, వస్తువును గాదు" ౩ ఉద్ద్యోతకరుఁడు మరీచిక నుదాహరణముగాఁ గైకొని, "వస్తు వెల్లప్పుడు స్వస్వరూపములోనే యున్నది, సూర్యుని కిరణప్రవాహవేగవశమున, జలమను జ్ఞానము కలిగినపుడు, వస్తువులలో విపర్యయము లేదు, సూర్యకిరణములు కిరణ ములు కాకపోలేదు, కిరణచాంచల్యములో మార్పు లేదు, విపర్యయము జ్ఞానములోనే సంభవించినది, చలించుచున్న రవికిరణజ్ఞానమునకు బదులు, జలజ్ఞానము కలిగినది అనఁగా నొక వస్తు వదికాదను జ్ఞానము కలిగినది" ౪ ఆకాశపుష్పమువలె జలమనలు లేకపోలేదు, జలమున్న దని భావించినచోట నది లేదు భ్రాంతికి హేతువులు కిరణములు, కాని

---

౧ న్యా॥ వా॥ తా॥ టీక ౧, ౧, ౧ (౨) న్యాయజ్ఞానసిద్ధాంత [illegible] [illegible] ఖండనము ౧ ౧౩—౧౪

౩ న్యా॥ భా॥ ౪, ౨, ౩౫

౪ న్యా॥ వా ౧, ౧ ౪

ఒలదర్శనమునకుఁ గావు న్యాయముయొక్క జగత్సత్యసిద్ధాంత మిచటఁ గొంతమార్పునొందును, ఏలన భ్రాంతికి హేతువు నది చెప్పలేదు వస్తువులు, వాని లక్షణములతోఁగూడిన జగత్తు, ద్రష్టతో సంబంధములేని సత్యమనునది న్యాయసిద్ధాంతము, విపర్యయమునకు మూల మసత్య జగత్తులో నున్నది వాత్స్యాయనుఁడు నుడివినాఁడు! "విపరీత జ్ఞానము పూర్తిగా నిరాధారముకాదు"[1]. ఒకవస్తువు నింకొక వస్తువుగాఁ దలఁచుటయే విపర్యయము దీనినే అన్యథాఖ్యాతి యందురు దీనిని జైనతార్కికులు, కుమారిలుఁడు, రామానుజుఁడుకూడ సమర్థించిరి నైయాయికు లితర విపర్యయ సిద్ధాంతములను[2] ఖండించిరి అవి తార్కికము లనుటకంటె నెక్కుడు తాత్త్వికము లనవచ్చును సౌత్రాంతికుల ననుసరించి, ఒక బాహ్యవస్తువుపై జ్ఞానాకారముగల యొక దోషారోపణము విపర్యయమునం దున్నది యోగాచారులు మానసికేతర వస్తువుల నంగీకరించరు కాని వ్యవహారధర్మముకొఱకు వస్తువు లన్నియు నిజమని వా రంగీకరింతురు, దీనికిఁ గారణ మనాదియైన యవిద్య యందురు వస్తువులపై జ్ఞానాకారముగల దోషారోపణమే విపర్యయము[3] మన మొకజ్ఞానము విపర్యయమని యెఱుఁగుదుము ఏలన దానిస్థానము నింకొకజ్ఞాన మాక్రమించినది[4] దాని కర్తృక్రియాకారిత్వము లేదు "ఇది వెండి' యనుజ్ఞానములో' మార్పుపొందినది 'వెండి' కాదు, 'ఇది' లక్షణము, ఏలన నిర్ణయములో 'వెండి' యను జ్ఞానరూపము 'ఇది' యను దానికున్నదని తలఁచితిమి, మార్పునొందిన జ్ఞాననిర్ణయము "ఇది వెండికాదని చేయఁబడినది ఇచట మనము తీసివేసినది 'ఇది' కాని 'వెండి' కాదు ఏలన వెండి లేదనుట యొక జ్ఞానరూపము లేదనుట యగును దీనిని జ్ఞానాకారఖ్యాతి యందురు దీని ననుసరించి, యొక జ్ఞానరూప మొక బాహ్య వస్తువున కక్రమముగా

---

౧ న్యా॥ సూ॥ ౪ ౨, ౩౫

౨ న్యా వా తా టీక ౧ ౧ ౨

౩ అనాద్యవిద్యావాసనారోపిత మలీకం బాహ్యం, అత్ర జ్ఞానాకారస్యారోపః భామతీ ౧ ౧ ౧

౪ భామతీ బలవత్ బాధకప్రత్యయవశాత్॥

నారోపితమైనది భ్రాంతి తొలఁగినపుడు, బాహ్యవస్తువైన రజతము విడువఁబడినది ఇది యోగాచారుల యొక్క తత్త్వసిద్ధాంతమున కుప సూత్రమే ఆత్మకును, జ్ఞేయమునకును, జ్ఞానమునకును నిజముగా భేదములేదని వారి సిద్ధాంతము యోగాచారుల భావము ననుసరించి, మన జ్ఞానక్రియలు "ఇది వెండి" యను రూపములనుగాక "నేను వెండి" యను రూపములను గ్రహించవలెను అట్లు వారు గ్రహించుట లేదు సత్యాసత్య భేదమునకుఁ గారణములను యోగాచారులు చెప్పఁజాలరు సర్వము వ్యక్తిగత మను తత్త్వమువలన నట్టిదోషము లుద యించును తేనెలోఁ దియ్యతనమును విషములోఁ, జేదునున్నవి ఈ గుణములు కేవలభావకల్పితములుగావు యోగాచారభావము ననుస రించియు నైయాయికుని వాదమైన ఒక వస్తువు నింకొక వస్తువుగా గ్రహించుటయే విపర్యయ మనునది చెల్లును ౧ మాధ్యమికు లసత్ఖ్యాతి వాదులు, అసత్తొక్కటియే నిజముగా నున్నది, బాహ్యాభ్యంతర వస్తు దర్శనజ్ఞానము లన్నియు దోషములే యని వారి సిద్ధాంతము లేని వెండి యున్నట్లు గోచరించును కారణమే మన మన యింద్రియము లట్లు గ్రహించు లక్షణము గలవి దీనికి నైయాయికుఁ డిట్లు బదులు చెప్పెను శుక్తిలో రజతభ్రాంతి శూన్యము వలనఁ గలుగలేదు కారణము శుక్తిలోఁ గొంత యున్నది భ్రమకుఁ గారణములు బాహ్యవస్తువులు కానియెడల, భిన్నభ్రమారూపములకు భేద ముండదు లేని వస్తు వొక కార్యమునకుఁ గారణము కాఁజాలదు, మనస్సంస్కారముల వలననే విపర్యయ జ్ఞానము కలుగుననుట యుక్తముకా దేలన, బాహ్యవస్తువులు లేనిచో వానినిగూర్చిన మనస్సంస్కారములు నుండవు ౨ అద్వైత మనిర్వచనీయ ఖ్యాతి నంగీకరించును ఒక జ్ఞానక్రియలో గోచరించున దేదియైన జ్ఞాన విష యమే రజతభ్రాంతిలో, రజతము భావగోచరమై, రజతజ్ఞానమునిచ్చును లేకున్నచో నది రజతభ్రాంతియే యని యెట్లు చెప్పగలము ? ఏ భ్రాంతి

---

౧ సాం. ప్ర సూ ౧ ४౨ పై ననిరుద్ధుని వాక్యములు న్యాయమం రి పు ౧౭౮

౨ భ్రమాభావములు బాహ్యవస్తువుల వలన జనించకున్నచో నపుడు సుషుప్తికిని భ్రమకును భేద ముండదు: ఒక్కటే భేదము భ్రాంతిలో మనోవ్యాపారము న్నది సుషుప్తిలో లేదు (ప్రమేయకమలమార్తాండము, పు ౧౨ న్యాయమంజరి పుటలు ౧౭౭ ౮)

యైనఁ గావచ్చును, కాని యీ జ్ఞానములోని రజతము నిజమును గాదు, రెండునుగాదు నిజమైనచో జ్ఞానము నిజమగును, అసత్యమైనచోఁ బ్రవృత్తియే జనించదు, రెండునైనచో నొకే వస్తువులో రెండు పరస్పరవిరుద్ధ లక్షణము లుండవలసి వచ్చును, కావున దాని స్వభావము సమముగా ననిర్వచనీయము, అనిర్వచనీయమగు రజతము గతానుభవములోని రజత జ్ఞానసంస్కారవశమున నవిద్యచే నుదయించి, లోపభూయిష్ఠమైన యింద్రియమునకు వస్తుసంయోగముచే భ్రాంతి జనించుచున్నది అద్వైతము ననుసరించి, భ్రాంతి నిజముగా ఎదుటనున్న కొరక వస్తుదర్శనముచే లభించు జ్ఞానమే, భ్రాంతి జనించినచోట నా కాలమున రజతమున్నది లేకున్నచో భ్రాంతికి వస్తుదర్శన ముండదు ఈ రజతము భ్రాంతి యున్నంతకాలముండును నైయాయికుఁడు దీని నిట్లాక్షేపించును నిజముగా వెండిలేనిదే భ్రాంతిమయమైన రజతము జనించినచో, మన కే భావమున్న నా వస్తువును జూడఁగలిగి యుండవలెను, అపుడు భావమునకును వస్తువునకును భేద ముండదు, కాని యిట్టి జ్ఞానము తాను జెప్పిన అన్యథాఖ్యాతిలో లభించునని సంతసించినాఁడు, ఏలన నొక యనిర్వచనీయమగు వస్తువు ముందున్నదను ద్వైతకర మగును ౧

అఖ్యాతి లేక వివేకాఖ్యాతి ప్రభాకరుని విపర్యయవాదనామము, మనము చూచు శుక్తికిని భావించు రజతమునకును భేదమును మనము గమనించలేదు, అందుచే 'ఇది రజత' మని పలుకుదుము యుక్తజ్ఞానమే భ్రాంతికి వ్యతిరేకముగాదు భ్రాంతి దర్శనములోని స్మృత్యంశమునకును, చూపట్టు వస్తువునకును భేదమును గుర్తించును దీనికి వ్యతిరేకముగా న్యాయమిట్లు చెప్పును భ్రాంతి యున్నంతకాలము రజతము దర్శింపఁబడుచునే యుండును, అది భావమాత్రమే కాదు ఇందు రజతమెట్టు యెదుట నున్నట్లే గోచరించునుగాని, వెనుకఁ జూచిన దిప్పుడు స్మృతికి

౧ అద్వైతభాగ్యము న విమర్శించి [illegible] డిట్లుడి, [illegible] భ్రాంతి [illegible] ననిర్వచనీయ రజత ముత్పత్తియగుటకుఁ గారణ మేమి? రజత జ్ఞానము [illegible] ఉత్పత్తి చేయఁజాలదు ఏలన రజతము రజతజ్ఞాన కారణము [illegible] యింద్రియము [illegible] వలనను గాదు ఏలన నింద్రియములు బాహ్యవస్తువులలో [illegible] యింద్రియముల జ్ఞానము [illegible] వు

వచ్చినదని తెలియదు. భ్రాంతికాలమున నవివేకము క్రియాజనకము కాఁజాలదు. స్మృతిప్రమోషా స్వభావము స్పష్టముగాఁ జెప్పఁబడలేదు. అందువలన మన జ్ఞానేంద్రియమే దోషయుక్తమైన దని చెప్పవలెను.[౧] న్యాయదర్శనము యొక్క అన్యథాఖ్యాతి వాద మితరులచేతను ముఖ్యముగా నద్వైతవేదాంతముచేతను ఖండింపఁబడినది.[౨] కాలాంతరమునను దేశాంతరమునను గల రజతము ప్రత్యక్ష విషయము కాఁజాలదు. ఏలన నది యింద్రియవిషయముగాదు. అది మనస్సుచే స్మరింపఁబడిన దన్నచో, ననుమానమునందును నగ్ని స్మరింపఁబడినదని చెప్పవచ్చును. ఇఁక ననుమానమున కవకాశమేయుండదు. మఱియు నన్యథాత్వము దేనికిఁ జెందును? అది జ్ఞానక్రియకుఁ జెందదు, ఏలన నందు శుక్తి తన రూపమును రజతజ్ఞానమున కొసఁగఁజాలదు. అది జ్ఞానప్రవృత్తిఫలితమునకును జెందదు, ఏలన దృశ్యము యథార్థమైన, నయథార్థమైనను నిచట భేదము లేనిదే. అది జ్ఞానవిషయమైన శుక్తికిని జెందదు, ఏలన నది రజతము గాదు. రజతముగా మార్పునొందఁజాలదు. శుక్తిరజతముల కేమియు సాదృశ్యము లేకున్నచో, నవి సమానములు కాఁజాలవు. అది సమానము భిన్నముకూడ నైనచో నప్పుడు, "గోవు కొట్టికొమ్ములు గలది" మున్నగు నిర్ణయములు కూడ భ్రాంతి నిర్ణయ

౧ జయసింహసూరి అలౌకికార్థఖ్యాతివాదమును జెప్పెను. ఒక మీమాంసకుఁడు దీనికి గర్త యని జయంతుఁడు వలికెను. దీని ననుసరించి రజతజ్ఞానములో భ్రాంతివిషయము రజతము. ఈ రజతము లౌకిక రజతముగాదు. మన యవసరములఁ దీర్చునది లౌకికము కాని యలౌకికము. అలౌకికరజతమును గొంత ప్రవృత్తిజనకమే. అలౌకిక రజతమును గూర్చి మన కేమైన జ్ఞానమున్నదా, భ్రాంతి తొలఁగి వెనుక నది యేమగునని నైయాయికుఁ డడిగినాఁడు. భాస్కరుఁడు సాంఖ్యవాదులును సమర్థించిన ప్రసిద్ధార్థఖ్యాతిని దన ప్రమేయకమలమార్తాండమునందుఁ బ్రభాచంద్రుఁడు పేర్కొనినాఁడు. దీని ననుసరించి జ్ఞానవిషయ మొక మిథ్యావస్తువుకాదు. జ్ఞానస్థాపితమైన వస్తువే. జలభ్రాంతికి జలమే జ్ఞానవిషయము. ఈ భ్రాంతజ్ఞానము సూర్యకిరణ జ్ఞానముచేఁ దొలఁగినపుడు రెండవ జ్ఞానమునకు విషయములు రవికిరణములు. ఇది యుక్తమైన భావము కాదేలన, నిది జ్ఞానము లన్నియు యథార్థములే యగును. (న్యాయమంజరి॥ పుట ౧౮౫-౯౦ ప్రమేయకమలమార్తాండము॥ ౧ అ)

౨ చూ వేదాంతపరిభాష ౧

ములు అను శుక్తి నిజముగా రజతముగా మారినచో రజతజ్ఞానము యథార్థమైనదై, దానిని మార్పుచేయ నవసరము లేకుండును భ్రాంతి యున్నంతకాలము మాత్రమే శుక్తి రజతముగా మారుచున్నచో, నప్పుడు రజతదర్శనము నేత్రదోషములేని వారందరుకూడఁ గలిగియుండ వలెను ౧

౨౦—న్యాయసిద్ధాంతము — సామాన్య పరిశీలనము

న్యాయదృష్టిలో జ్ఞాన మాత్మగుణమనియు, నది సత్య ప్రతిబింబ మనియుఁ జెప్పుటవలన నది సమర్థింపనవసరములేని సువిశదమైన విషయముగా గోచరించును. కాని యిందుఁ గొన్ని భావము లవివేకముగ నంగీకరింపఁబడియున్నవి బౌద్ధుల భావజగద్వాద ద్వేషముచే, సత్యమునకు వస్త్వస్తిత్వమే మూలమనియు, బాహ్యజగత్తు ద్రష్టతో నిమిత్తములేకుండ నుండుననియు మన జ్ఞానము లేక మన భావములు వస్తుసారూప్యమును గలిగి యున్నవనియు నైయాయికులు నిశ్చయించిరి వారు యథార్థస్వరూపమును రెండుగా విభాగించిరి, ద్రష్టలు, విషయములు, ఈ ప్రాకృతజన భావములనుండి తత్త్వసిద్ధాంతములను గల్పించిరి కాని వీరి సిద్ధాంతము విజ్ఞాన లక్ష్యములకుఁ గాని, తర్కసూత్రములకుఁగాని సరిపడదు న్యాయసిద్ధాంతములో లోపభూయిష్ఠములైన ముఖ్యప్రతిపాదనములు లివి (౧) ఆత్మయు ననాత్మయుఁ బూర్తిగా వేరైనవి (౨) ఆత్మపై ననాత్మవ్యాపారము వలననే విజ్ఞానముదయించును (౩) జ్ఞాన మాత్మలక్షణము ఇట్టి తాత్త్వికములైన స్వీయాభిమాన భావము లున్నను, న్యాయసిద్ధాంతమునందలి దోషములను దొలఁగించుటకు వీలైన కొన్ని సూచనల నదియే ప్రకటించియున్నది జ్ఞానక్రియలలో మనము చూచిన విషయముల వివరణము న్యాయము చెప్పినంతవఱకు యుక్తముగానే యున్నది కాని దానికిఁ దాత్త్వికాధారములఁ జూపుట కది జ్ఞానాతీతభావముల నుపయోగించు నప్పు డవి ఖండనాస్పదములై యున్నవి జగత్తు భావవిశేషకల్పితము గాదనియు, నది యనంత సామాన్య విశేషములతో నిండియుండిన సజీవరూప

౧ వివరణప్రమేయసంగ్రహము

మనియు నది మనకుఁ బ్రత్యక్షజ్ఞానమున గోచరించుననియు, మన
భావములు కార్యసిద్ధికి సామర్థ్యము గలవనియుఁ జెప్పుటలో ననుభవ
విరోధ మేమియును లేదు. లాకే మున్నగు భౌతికజగత్సత్యవాదుల
కును వలెనే న్యాయమునకును గల మూలదోష మేమన, ద్రష్టయొక
ప్రత్యేక రూప మనియు దృశ్యమైన జగత్తింకొక వేరురూప మనియుఁ
దలఁచుటే యైయున్నది. ఈ వ్యావహారికదృష్టి నిత్యావసరముల కెంత
యుపయోగిమైన దైనను, మన తత్త్వశాస్త్రమున కనుకూలమైన దైనను,
సత్యసామర్థ్యము లేని దగుచున్నది. తర్కశాస్త్రమునకుఁ గల సమస్య,
జ్ఞాన మెట్లుదయించు ననికాక ముఖ్యముగా జ్ఞానస్వరూప మెట్టిదనియే.
జ్ఞానరూపమును నిర్ణయించుటకు, మనము దాని మూలమునకుఁబోయి,
దాని జన్మకారణముల నరయుటవలన సాధ్యపడదు. విజ్ఞానము కార్య
మని నైయాయికుఁడు చెప్పినపుడు జ్ఞానప్రవృత్తి వెనుక కతఁడు
బోవుచున్నాఁడు.

ఆత్మయు ననాత్మయుఁ బూర్తిగా వేరై, ఆత్మపై అనాత్మయొక్క
కారణప్రవృత్తిఫలితముచే విజ్ఞాన ముత్పత్తియైన దనువాదమునే లాకే,
డేకార్టేలును, హ్యూమ్ క్యాంటులును బ్రకటించియున్నారు. ఇదే సత్య
మైనచో విజ్ఞానవిషయ మంతయు నొకే వ్యక్తియొక్క మానసికదశా
సముచ్చయమె యగును. అనాత్మ ప్రపంచవిషయము లాత్మకుఁజెందిన
జ్ఞాన విషయభాగములు కాఁజాలవు, జ్ఞానము వాస్తవికజగత్తునే ప్రక
టించునెడల, నా జగత్తులోని వస్తువులకు ప్రతిబింబములనే ప్రకటించును
గాని యా వస్తువులను గాదు. ద్రష్టను విషయమునుండి వేరుచేసినపుడు
రెంటి మధ్యమందు సేతుబంధన మసాధ్య మగును. ద్రష్టయొక్క సృష్టియే
దృశ్యమనికాని, దృశ్యమే తెలినికాని, చెప్పవలసియుండును. వస్తువు
జ్ఞానకోశములోనికిఁ దీసికొనఁబడినదనికాని, లేక నందుఁ బ్రతిబింబిత
మైనదనికాని, లేక దాని యాకృతి యందు ముద్రితమైనదనికాని, వస్తువు
నకు జ్ఞానమునకు సంబంధ మెట్టిదని మనము చెప్పినను, మనము చూచి
నట్లుగానే యథార్థజగత్తుండుననుటకు మనకు నిశ్చయాధారములు లేవు.
ద్రష్టయు జగత్తు నొకదాని కొకటి బాహ్యములై యున్నంతకాలము
అనగా నొక జడపదార్థమున కింకొకటి వేరై యున్నట్లున్నంతకాలము,

మన భావములకు వస్తువులకు సరియైన ప్రతినిధులనికాని, ప్ర
కావనునదికాని నిశ్చయింపఁజాలము మన జ్ఞానరూపములు
వులతోఁ బోల్చఁజాలము, ఏలన వస్తువులు జ్ఞానమునకు బాహ
యున్నవి మనకుఁ బ్రత్యక్షముగఁ దెలిసినది విజ్ఞాన మొకటే
వస్తువుతోఁ బోల్చలేము, ఏలన సాదృశ్యమునకు రెండు వస్తు
వలెను, మనకొకటే యున్నది ఒక వైపున భావమును, వేఱొ
వస్తువును బోల్చిన దేదైననున్నచో నది విజ్ఞానమే, ( ) కా
విజ్ఞానములో నంతర్గతములై వస్తుభావములు రెండు నుండ
వలెను

సత్య మనఁగా భావములకు వాస్తవికజగత్తుతో సారూప్య
సత్యమనఁగా విజ్ఞానమునకు బాహ్యమైనదని నిర్వచింపఁబడినచో
విజ్ఞానమునలేనిది, విజ్ఞానమునందుండఁజాలనిది, విజ్ఞానము
యన్నచో, సత్యాన్వేషణము వ్యర్థప్రయాసమే విజ్ఞాన
లక్ష్యమెన్నటికి సిద్ధించదు, అంతేకాదు, ఆ లక్ష్యమునుగూర్చి
యభిప్రాయమునుగలిగియుండుటకును వీలుండదు విజ్ఞానగ
అనఁగా సత్యసాక్షాత్కారము దుస్సాధ్య మను నిర్ణయమే నై
నెదుర్కొనును పరిమితమానసమునకు విజ్ఞానపరమావధి
కానిదని యాతఁడు భావించును అప్పుడు మనము భావముల
హారసిద్ధిగలదను సల్పసంతుష్టితో నూరకుండవలసినచ్చును వ్యా
కార్యదక్షత లేక ప్రయోజనము మనకు దానియందు విశ్వాసము
జేయును కాని భావములకు వ్యవహారసిద్ధియుండుటకుఁ గ

( ) విజ్ఞానము వస్తువు లోకమ వేరగువస్తువులని అలెగ్జాండరు
భావించెను, ఈ రెంటి సంబంధము సమకాలవర్తిత్వము అవి వేర్వేరైనను
సమీపములై యుండుట అటస్థించును కాని యీ విజ్ఞానస్వరూపమెట్టిది? విజ్ఞాన
వస్తుజ్ఞానమే దానియందు లేనిదాని నది యెన్నడును జెప్పఁజాలదు

భావములు యథార్థజగద్రూపము లను న్యాయసిద్ధాంతమున కిది చెల్లదు ౧ ఇదేవిధమైన యథార్థపరీక్షాపద్ధతి నంగీకరించిన బౌద్ధతార్కికులు భిన్ననిర్ణయముల ను బ్రకటించిరి బౌద్ధనిర్ణయము లెక్కువ తర్కయుక్తములైనవని చెప్పవలసియున్నది ఇచట సత్యవిషయము జ్ఞానవస్తుసారూప్యము కాదు, అనుభవముచేఁ బరీక్షింపఁబడవలెను ౨ భావములు ప్రవృత్తిచోదకములు, మన మట్టి ప్రవృత్తివలన వాంఛితార్థసిద్ధిఁ బొందినచో, నవి యథార్థములని నిర్ణయింపవచ్చును మన స్వప్నము లయథార్థము లని వక్కాణింపఁబడినవి, ఏలన వానిపై నాధారపడిన వ్యాపారములు విఫల మగుచున్నవి మనము స్వప్నమువలన నొక పొలమును ద్రవ్వి, యొక నిక్షేపమును గాంచినచో, నట్టి స్వప్నము నిజమే యగును, స్వప్నభావము వాస్తవికతాసారూప్యమును గలిగియున్నను లేకున్న నిబ్బంది లేదు అందుచే నత్యంతాధారయుక్తము, నతినిశ్చితమునైన జ్ఞానమునకు దోషావకాశ మున్నది లేశమాత్రదోషావకాశమైన లేని యాధారముగల విశ్వాసమేదియును లేదు ఈ వ్యావహారిక ప్రయోజన పరీక్షాపద్ధతిపై నాధారపడి యొకవిధముగా జీవయాత్రచేయవచ్చును, గాని, దానివలన బూర్ణసంతృప్తి యెన్నటికిని గలుగదు ఒకనికిఁ దృప్తి నిచ్చున దింకొకని కీయకపోవచ్చును మనకుఁ గావలసినది సత్యస్వరూపమునుగూర్చిన తర్కనిశ్చయము, అది దీనివలన లభింపదు. బౌద్ధుల విజ్ఞానమునుండి మన రక్షణకై కంకణము ధరించిన న్యాయము సత్యమునుగూర్చి యెక్కడు తృప్తికరమైన మార్గమును మనకుఁ జూపలేకపోయెను బాహ్యజగత్తునుగూర్చిన మన జ్ఞానవిషయమున కనుకూలమగు నాధారమును న్యాయము చూపఁజాలనందున నది తన ప్రాథమిక ప్రతిపాదనములకుఁ దిరిగివచ్చి, జ్ఞానవిషయపరిశీలనములోని యంశముల ననుసరించి, తన భావములను పునఃపరిశీలనము చేయవలసియున్నది

---

(౧) బోల్చు బ్రాడ్ శాస్త్రమున కొక విషయముయొక్క అంతర్గరూపమే మనునది ముఖ్యముకాదు, అది నియతకార్యసిద్ధిసాధన మగుటయే ముఖ్యము (శాస్త్రీయవిజ్ఞానము పు॥ ౭౭)

(౨) న్యాయబిందువు పు॥ ౧౩, న్యాయబిందు టీక పు॥ ౩

నేనును నీవును గుర్తించినను గుర్తించకున్నను, వస్త్వస్తిత్వము సత్యమనియు, నవి మనము గుర్తించుటతో నుండుట కారంభించుట లేదనియుఁ జెప్పుట యుక్తముగానే తోఁచునుగాని, వాస్తవిక జగదస్తిత్వము మన యనుభవమునకుఁ బూర్తిగా వేరైనదని చెప్పఁజాలము. జ్ఞానమునకును, జ్ఞానవిషయమునకును గల సంబంధము స్వరూపసంబంధమని న్యాయము చెప్పుచున్నది. తెలియఁబడిన వస్తువు జ్ఞానప్రవృత్తిని నిర్ణయించును. జ్ఞానమనఁగా నొక వస్తుజ్ఞానము (౧). మధుసూదనసరస్వతి (౨) ఉదయనుని వాక్యము లిట్లుదాహరించెను. "జ్ఞానక్రియలు స్వయముగా రూపరహితములు, వస్తువులే రూపనిర్ణయము చేయునవి. అనఁగా వస్తువులే జ్ఞానాకృతిని గల్పించును." జ్ఞానక్రియలన్నియు నొకలక్షణమును విశేషణముగాఁ గలిగియుండును. "ఇది యొక సిరాబుద్ధి" మున్నగునవి. తెలియఁబడిన వస్తువు పూర్తిగా జ్ఞానవ్యాపారమునకు వేరైనదైనచో నప్పుడు సత్యమును మనము సారూప్యమువలననే గ్రహించవలెను. కాని దాని స్వరూపము జ్ఞానవృత్తిలోనిదే యనియు, జ్ఞానముమాత్రము వస్తు యథాస్థితికి వేరైనదనియుఁ జెప్పఁబడెను. ఈ భావము ననుసరించి, జ్ఞానమువలన వస్తూత్పత్తిలేదు. జ్ఞానమునకు వస్తుసారూప్యమును లేదు, జ్ఞానము వస్తువులను గ్రహించును. కావున వస్తువు జ్ఞానసీమావధుల కవ్వలనే యుండుననుట తప్పు. తెలియఁగలదే మన ద్రష్ట మనస్సులో వస్తుకార్యమో, ప్రతిరూపమో ప్రకాశించును. మనము దర్శించినను, భావించినను, స్మరించినను, మనము దర్శించునది, భావించునది, స్మరించునదియు నొక వస్తుస్వరూపమే, అది జ్ఞానవ్యాపారమున కితరమైనది. ద్రష్టృదృశ్యములు వేరను భావమునకును, యథార్థజగత్తును మనము ప్రత్యక్షముగా నెఱుఁగుదు మను సిద్ధాంతమునకును న్యాయదర్శనములో సమన్వయము లేదు. తెలియు ద్రష్టకును, దెలియఁబడు వస్తువునకును మధ్యమందు నిరోధించున దేమియును లేదు. ద్రష్టృదృశ్యములు రెండు నభేదములుగాఁ గలిసియున్నవి. ఒకటి రెండవది కాఁజాలదు. ద్రష్టయొక్క మనఃకల్పిత రూపములే వస్తువు లను విజ్ఞానవాద

(౧) న్యాయభాష్యము॥ ౪ ౧ ౨౯

(౨) అద్వైతసిద్ధి॥ ౧ అ ౨౦

ముము నిరసించుటలో న్యాయము యుక్తముగానేయున్నది ద్రష్ట యొక్క జ్ఞానవ్యాపారముచే దృశ్య ముదయించుటలేదు సర్వసామాన్య సంబంధములు కూడ ద్రష్టయొక్క సృష్టికాక యథార్థజగత్తులోనివే యని చెప్పఁబడెను ఇంద్రియవిషయము అన్యోన్యసంబంధ శూన్య రేణువుల వలె గోచరించుటలేదు, అవి కొన్ని గుణములను లక్షణములను ప్రద ర్శించుచున్నవి అనంతరన్యాయము ననుసరించి, సామాన్యములేక సర్వసమానలక్షణ మింద్రియములతో సంబంధములేని అలౌకికమగు మానసికవ్యాపారమువలనఁ దెలియుచున్నది మన యనుభవ జ్ఞాన రాశిలోఁ జాలభాగ మిట్టిదే జగత్తు తన్నుఁదెలిసికొమ్మని మన కుద్రేకము కలిగించుచున్నదని నైయాయికుఁ డంగీకరించినాఁడు మన యను భవము నుత్పన్నింపఁజేయునది లోకముకాని ద్రష్ట కాదు యథార్థజగత్తు మూలములో ద్రష్టృదృశ్యభేదమును గలిగియుండలేదు అవిభాజ్యమైన జగత్తే సర్వవిజ్ఞాన మూలము మనము దానిని దెలియు వ్యాపారములో నాత్మలువేరు, జగత్తువేరునని వస్తువిభాగము చేయుచున్నాము మన భావకల్పనములు జీవితములో ననేకప్రయోజనములను గలిగియున్న మాట వాస్తవమే కాని, మన జ్ఞానసిద్ధాంతమున కవసరమగు యథార్థ జగత్తు మూలభూతమైన చైతన్యరూపము జ్ఞానముయొక్క స్వరూప స్వభావములను గూర్చిన పరిశోధనమువలన నీ చైతన్యము విశ్వమయ మని తెలియఁగలదు సర్వవస్తువులకుఁ గారణము నాధారము నదియే అదియొకవిధమగు భౌతికరూపమని తలఁచుట సమంజసము గానేరదు అదియొక సముచ్చయ పదార్థము కాదు జగత్తు పదార్థయుక్తముగా నోపును దానిని ద్రష్టృదృశ్యవిభాగము చేయుట మన వ్యవహార ప్రయోజన సిద్ధికొఱకే కాని మూలరూపమైన యథార్థజగత్తు పూర్తిగా నవిభక్తము దానిని గూర్చిన మన విజ్ఞానములో నీ విభాగము లుదయించును దాని స్వరూపమును బుద్ధిశక్తిచేఁ దెలిసికొన యత్నించు నపుడు బుద్ధిశక్తిసహజమగు విభాగవిధానము తప్పదు కాని యే జగ త్తునుగూర్చి మన భావములు చెప్పునో దానికి మన విభాగ విధానము లవసరములేదు అందుచే నేకమై యవిభక్తమైన సత్యము శుద్ధ చైతన్యమే దీనిని నైయాయికుఁడు విడిచి, వ్యక్తి వస్తువిభాగ నానాత్వ మును బ్రతిపాదించినాఁడు.

యథార్థస్వరూప మేకమగు చైతన్యమైనను, తార్కికులకోరుసత్య స్వరూపము దీనికి భిన్నమైనది, ఏలనఁ దర్శనమునకు ద్రష్టృదృశ్య భేదము సహజమైన దగుటచే, వ్యక్తి వస్తురూపమైన దగుటచే, వ్యక్తి వస్తురూపమైన నానాత్వమునుండి యేకత్వమును స్థాపించుట వలనఁగాని వారికిఁ దృప్తియుండదు న్యాయము సారూప్యవాదమున కనుగుణమైనను, సమవాయ సిద్ధాంతము మిక్కిలి యుక్తమైనదని గ్రహించినది దీని ననుసరించి జ్ఞానరూపము లన్నియు నొక పూర్ణములోని యంశము లనియుఁ బ్రత్యంశమున కుచితస్థానమాపూర్ణములోఁ గలదనియు నంతకుమించిన వ్యాపార మేదియు దానికి లేదనియుఁ జెప్పును ఏ ప్రమాణము యొక్క యాథార్థ్య మైన నితర ప్రమాణములే రుజువుచేయునని చెప్పఁబడెను (౧) భిన్నజ్ఞానరూపము లన్యోన్య సంబంధయుక్తములు, జ్ఞాన మవశ్యశక్తి గలది, స్వప్నగతులు నున్మాదులుపొందు సంతుష్టి యుక్తమైనది కాదనియు, మనకుఁ బ్రమాణ మారోగ్యవంతుఁడై సహజలక్షణ సంపన్నుఁడైన వ్యక్తియొక్క యనుభవమే యని నైయాయికుఁ డుద్బోధించినపుఁడాతఁడు తన సారూప్య సిద్ధాంతమునకుఁ దిలోదకముల నిచ్చినాఁడు సహజలక్షణ సంపన్నుఁడైన వ్యక్తి, యధిక సంఖ్యాకులైన జనులకుఁ జెందఁడు ఈ దృష్టి ననుసరించి, కొన్ని భ్రాంతిమయజ్ఞాన రూపములు సహజలక్షణములలోఁ జేరును సంఘము యథార్థానుభవముల కంటె భావకల్పనముల కెక్కుడు ప్రాముఖ్యము నిచ్చును మన యనుభవముల నితరుల యనుభవములతోఁ బోల్చుట వలన వ్యావహారికసిద్ధి కనుకూలమగు నిశ్చయజ్ఞానము మనకు లభించును మనము చూచినది

---

(౧) మన మొక వస్తువును జూచి దాని యాథార్థ్యము ననుమానమువలనను దానియందున్న వివిధాంశము లనఁగా నింద్రియములు, వస్తువులు రెంటి సంయోగము తత్ఫలితమైన జ్ఞానక్రియలవలనను స్థాపింతుము బాహ్యమైన యొక జాతివేదనను స్వీకరించునదే యింద్రియ మని యనుమానముచే గ్రహింతుము ఇంద్రియదర్శనము వలన వస్తువుల స్వత్వము నిరూపితము భేదములను జూడకుండుటవలన సంయోగము స్థాపితమగును ఆత్మ మనస్సంయోగము వలనను, జ్ఞాన సంపర్కము వలనను, నీ ప్రవృత్తి ఫలితమగు జ్ఞానమును బొందును (న్యా భా ౩ ౧ ౧౨)

యితరులు చూచినది, భిన్నదేశ కాలములలోఁ జూచిన యెడల నది యథార్థమైనది కావచ్చును మన యనుభవము లన్నియు శాస్త్రనియమానుగుణములై యుండవలెను సూర్యుఁ డాకాశమునఁ బయనించుచున్నట్లు మనము చూచినను, 'భూమియే సూర్యుని చుట్టును దిరుగుచున్నది కాని సూర్యుఁడు కదలుటలే' దని శాస్త్రము చెప్పుచున్నది అపరిణతములు సమన్వయ శూన్యములునైన యనుభవములను, బరిణతములు, సమన్వయసిద్ధములునైన యనుభవములతోఁ బోల్చి పరీక్షించవలెను పరిణతానుభవమే ప్రామాణ్యమును సూచించును వస్తువు మీఁదఁగంటె, దేశకాలాత్మకమైన వ్యావహారిక రంగమున కానుగుణ్యముపై నధికముగా సత్య మాధారపడును యథార్థ జగన్నిర్మాణ విధానము, సత్యమున కాశ్రయమిచ్చునదిగా నుండవలెను దేశకాల వ్యవస్థ అవిచ్ఛిన్నమైనదని భావింపఁబడినది ప్రయోజనవాదుల ననుసరించి నైయాయికుఁడు జగత్తునుగూర్చిన మన భావములు వ్యవహార క్రియానుగుణము అని యంగీకరింపవలెను ఒక వస్తువును గూర్చిన జ్ఞానము ప్రస్తుతావసరముల కనుకూలించునదే నిత్యజీవితములో వస్తుమూలభావములు మన కవసరములేదు, వాని ప్రస్తుతార్థమే మనకు వలయునది అందరకును శిలలు కాఠిన్యమును, నిప్పు వేడిమినే చూపు ననఁగా నీ వస్తువు లెల్లప్పు డొకే యనుభవము నిచ్చినవని యర్థము వ్యవహారసిద్ధమగు సారూప్యతయే నైయాయికుని యథార్థ రూపము ఈ ప్రమాణము ననుసరించి, మానవు లందరకుఁ జాతులకు గల సామాన్యములగు భ్రాంతిభావములు, యథార్థము లగును ఈ ప్రమాణము భూతభవిష్యద్విషయములకుఁ జెల్లదు మన సత్యాంశములు నిత్యములు కాకున్నను నన్నియు సమానమగు విలువగలవి కావు ప్రపంచము నొక పూర్ణవస్తువుగా గ్రహించు ముఖ్యమైన తార్కికాశయమును సంతృప్తిచేయున దుత్తమ సత్యము ఏ పరమానుభవము యథార్థ ప్రపంచము నొక పూర్ణవస్తువుగా గ్రహించి, యందు వ్యక్తులకు లోకమునకు సమస్థానము చూపునో యా యనుభవమే సత్యప్రమాణము దీని భావ మనేకు లట్టి యనుభవమును బొందిరని కాదు, తార్కికదృష్టి కలవాఁడట్టి యనుభవమువలన సత్యమును దర్శించఁగలఁడనియే తాత్పర్యము జనసామాన్యభావము సంఖ్యాపరిగణనముచేఁ దెలియునది

కాదు ౧ అధిక సంఖ్యగల జనులు ప్రపంచనానాత్వమును విశ్వసించుటచే నట్టి విశ్వాసము వలని వ్యావహారిక ప్రయోజనసిద్ధినే తెల్పునుగాని యింకేమియుఁ దెలుపదు సత్యాసత్య సమస్య జనుల సంఖ్యాబలముచే నిశ్చయము కాఁజాలదు అధికసంఖ్యాకులకు పచ్చకామెర్ల దోషము పట్టుటచే సత్యస్వరూపము మారదు అనుభవమహాసాగర గర్భమును సమగ్రపరిశీలన మొనర్చినవారికే సత్యము ద్యోతక మగును నైయాయికుఁ డార్షజ్ఞానము ప్రమాణమే యని యంగీకరించును మన యనుభవములను మహాపురుషుల యనుభవము ననుసరించి చూచుకొమ్మని యాతఁ డుపదేశించినాఁడు, శ్రేయస్సౌందర్యముల వలెనే సత్యమును వ్యక్త్యనుభవ సాధ్యమైనది, అనఁగా నింకను మన యనుభవములోనికి రాక, క్రమోన్నత పూర్ణానుభవసాధ్యమై, మానవ మానసమున కావిష్కృతమగుటకు వేఁచియున్నదే సత్యము, మనము సత్యమును నిర్మింపము, కనుగొందుము కాని నైయాయికుఁడు పెక్కుసారులు మనస్తత్త్వజ్ఞుని భావములోనికిఁ బతితుఁడై, జీవులును జడపదార్థములును గలిసి జ్ఞానోత్పత్తి హేతువు లగునని వాదించినాఁడు మనకుఁ బ్రయోజన సిద్ధి నిచ్చు వ్యావహారికజ్ఞానము న్యాయము ప్రతిపాదించిన రీతిని ద్రష్టృదృశ్యములకు మూలమందు విభాగమును స్థిరపరుపదు దాని యర్థ మేమనఁగా మన స్వభావమందును, దానికి దృప్తికలుగు నవకాశము నందును మనకుఁగల విశ్వాసమునే సూచించును మానవ ప్రవృత్త్యవసరములకు జగ మనుగుణమై యున్నదనుట యథార్థజగత్తునకు రూపద్వయమైన మానవ మానసములు, వస్తువులు నన్యోన్య సంబంధయుక్తములై యున్నవని సూచించును స్థూలదృష్టి గోచర

(౧) [illegible] ఒక యంధుఁడు, యుక్త లక్షణములుగల సామాన్య మానవునికి లభించు నేత్రేంద్రియ వికాసమును కవాటమును గోల్పోయినను విషయమును, మన మధిక సంఖ్యాకు లందుల కారను విషయము వలన గ్రహింపఁగలమా? హఠాత్తుగాఁ దృష్టిలాభము గలిగిన ప్రతియంధుఁడు కాంతి యున్నమాట నిజమని వక్కాణించుట కధికారమున్నది మానవజాతిలో నాత్మజ్ఞాననేత్రములు తెరువఁబడినవారి సంఖ్య అతిస్వల్పము కాని జ్ఞాననేత్రహీనుల సంఖ్య అత్యధికమైన దైనను, కాంతి లేదనుటకు సాక్ష్యముగా వారి సంఖ్య నుదాహరింపరాదు (సర్ రాధాకృష్ణుని ఫిలాసఫీ ఆఫ్ ది ఉపనిషత్స్ నకుఁ దొలిపలుకు రవీంద్రనాథ టాగూరు)

మగు నానాత్వము, సంబంధరహిత వస్తుత్వము పరమసత్యము గాదు, బాహ్యసంబంధము గలిగిన రెండు యథార్థస్వరూపములను జెప్పు సిద్ధాంత మేకయథార్థ జగత్సిద్ధాంతమునకుఁ దావీయవలెను

సర్వవిజ్ఞానమును వ్యవహార ప్రయోజనాత్మకము నుపకరణ రూపమునగుటచేఁ, దర్కసిద్ధమగు సత్యమునట్టిదేయని నైయాయికుఁ డంగీకరింపక తప్పదు తర్కనిశ్చితమగు సత్యము, యథార్థ జగద్రూపమునుగూర్చి పరస్పరసంబంధమును గలిగిన జీవులు వస్తువులుగల వ్యవస్థగాఁ దలపఁబడిన కారణముచే నిది వ్యవహార ప్రయోజన సంబంధము గలదిమాత్రమే యగుచున్నది, కాని, సత్యములైన నానావస్తు జాలములతో నిండియుండునదే జగత్తను భావముకంటె నిది యధిక సంతృప్తికరమైనది యథార్థజగత్స్వరూపమును భావకల్పనముచేఁ దెలియ వీలగు సత్యముగా నిశ్చయింపఁబడెను మన నిర్ణయానుమానములు పూర్ణత నాశించును ఈ సత్యసంగ్రహ ప్రయత్నమునందుఁ గలిగిన జయాపజయముల భిన్నదశల ననుసరించి, వీనికి జ్ఞానమునందుచి స్థానములుండును వాస్తవికజగత్తులో వ్యక్తి యొక యల్పాంశము, మఱొక యల్పాంశమగు వస్తువును విడదీసి తెలిసికొనుటకు యత్నించుచుండుటచేఁ దర్కసిద్ధమైన సత్యమంతయు వ్యావహారికమే, తర్కదృక్పథములో నిలిచియున్నంతకాలము జగత్తును స్వస్వరూపములోఁ జూచి దెలిసికొనుట దుస్తరమైనదే మన విజ్ఞానము విభజించి వేరుచేయు స్వభావము గలదగుటచే మనము ప్రయోజనవాదమునే యుపయోగింపక తప్పదు అత్యంతవిశాలమైన విజ్ఞానమును, తత్త్వార్థను విడిచి పెట్టును, నిజముగా నా కర్తయు నందొక యంశమే అందుచే జ్ఞానమంతయు యథార్థరూపమునుగూర్చిన భావకల్పనమే పరమసత్యమును గూర్చిన పరిపూర్ణభావకల్పనము ౧

( ) బ్రాడ్లే తుదకుఁ బ్రపంచ మనిత్యదృశ్యమేయగుట నిజమైనచో నట్టి ప్రపంచ మహత్త్వ మఖండమై దగును ఎలన నది పరిపూర్ణమైన యింకొక దివ్యతేజస్సు యొక్క ప్రతిబింబమని దర్శించును అట్టిది కాక, లక్షణ శూన్యములైన యణువులనో, భావ కల్పనములనో మఱుగుపఱచు తెరవంటిదే యైనచో నది తప్పక మోసమే యగును లాజిక్కు వాల్యూము [illegible]

ప్రత్యక్షమును న్యాయము విభాగించిన విధానమును, స్వరూప సంబంధ సిద్ధాంతమును మన జ్ఞానమునందు వాస్తవికత యిమిడి యున్నదని చెప్పును దర్శనము సవికల్పకము, నిర్వికల్పకము అను భేదముచే మన జ్ఞానము మన యవసరోచితమైన వ్యావహారిక జ్ఞానమని స్పష్టమగును కొన్నిదశలలో జగత్తునుగూర్చి మనకు స్థూలపరిచయ మును, కొన్నిదశలలో దాని గాంభీర్యము నెఱిగిన సూక్ష్మపరిచయ మును గలుగును జీవితావసరసిద్ధి నొసఁగు క్రియాసామర్థ్యము సత్య మునకుఁ బ్రామాణ్యమని నిశ్చయించుటచే మన సత్యజ్ఞానము మన దృక్పథముల ననుసరించి పరిమితమైనదని తెలియుచున్నది మన తత్త్వశాస్త్రావసరముల ననుసరించి సంబంధములేని రెండురకముల రూపములతోఁ గూడినది ప్రపంచమని విభాగించుట యుక్తమే యగును గాని, మనము తర్కసీమ కరుదెంచినపుడు ద్వైతభావము నతిక్రమింప వలసియుండును మేము చూపినట్లే, న్యాయదర్శనము భావించిన సమవాయసూత్రము ననుసరించి సత్యమును బ్రకటించుటయే తర్క శాస్త్రమున కుచితమగును ఈ వ్యావహారిక సిద్ధాంతమునకు ఫలిత మేమనఁగాఁ దర్కము కల్పించిన నానావస్తుజాలము సంబంధయుక్త మైన యొక సముచ్చయరూప భావము పూర్ణసత్యము కాఁజాలదు పూర్ణపరమసత్య స్వరూపమును గూర్చిన సమస్యను బరిష్కరింప న్యాయ దర్శనము పూనుకొనలేదు కాని న్యాయము ప్రకటించిన జ్ఞానసిద్ధాంత మును లోపరహిత మొనర్చినచో, ద్రష్టృదృశ్య భేదములు నిజముగా విజ్ఞానములోనివనియు, నంతకుమించి మన భావము లున్నతి నందఁ జాలవనియు స్పష్టమగును

౨౧-ప్రకృతిప్రపంచము

న్యాయదర్శనము వైశేషికతత్త్వము నంగీకరించి, భౌతిక ప్రపంచము, నిత్యములు, కారణరహితములు, పరివర్తనశూన్యములు, మన భావములతో నిమిత్తములేని స్వతంత్రాస్తిత్వముగల యణువులచేఁ గల్పింపఁబడినదని నమ్మును న్యాయశాస్త్రము విశ్వసించు భౌతికపదార్థ మును గూర్చిన భావము లించుమించుగా వైశేషికవాదుల భావముల

కాని తన యీ సిద్ధాంతమునకు వ్యతిరేకవాదు లొసఁగిన యాక్షేపణముల కెట్టి సమాధానములను న్యాయు మొసఁగినదో చూచుటలో నుల్లాసము జనింపకపోదు కాలసమస్య కొన్ని విచిత్రములగు కష్టములను ప్రదర్శించును కొందరు నైయాయికులు కాల మొకవిధమగు ననుభవ మనియు, దర్శింపఁబడిన వస్తువులయొక్క లక్షణముగా నది గోచరించు ననియుఁ దలఁచిరి శిఖామణి గ్రంథకర్తయైన రామకృష్ణాధ్వరి, మనము వస్తువులను వర్తమానములోఁ జూచుచుంటిమి కావునఁ గాలమును దర్శింపఁబడినట్లే యని చెప్పినాఁడు ప్రస్తుతము మన యెదుటనున్న ఘటమువలనఁ బ్రస్తుతకాలము కూడ నీ దర్శనమందున్న దన్నమాటయే ప్రతివస్తువు కాలమునందున్నట్లు చూడఁబడినను, కాలముమాత్ర మెన్నఁడును జూడఁబడదు ౧ కాలసంబంధములు వస్తుసంబంధములపై నాధారపడియున్నవి గతాగతములు గాని, మాంద్య వేగములుగాని విషయవ్యాపారములకు వేరైయుండఁజాలవు కాలము వస్తుగుణముగా దర్శింపం బడును గావున నది యథార్థద్రవ్యమే యగును ౨

భూతభవిష్యత్తులతో సంబంధించని వర్తమానకాల మనునది లేదని చెప్పు మాధ్యమికసిద్ధాంతమును వాత్స్యాయనుఁడు పరీక్షించినాఁడు ౩ వర్తమానమునకుఁ బూర్వమైనది భూతము పరమైనది భవిష్యత్తనని చెప్పఁబడెను కావున భూతభవిష్యత్తులతో నిమిత్తములేకుండ వర్తమాన కాలము వేరుగాలేదు దేశకాల సంబంధములనుగూర్చి పొరపడుటవలన నిట్టి దురభిప్రాయము కలిగినదని వాత్స్యాయనుఁడు చెప్పినాఁడు ఒక వస్తువు పతితమైనపుడావస్తువు కొంతదూరము జరిగినకాలమునకు, నింకను జరుగవలసిన కాలమునకును మధ్యమందుఁ గొంతకాలమున్నది ఇదియే వర్తమానమని చెప్పవచ్చును గతమయిన దేశము భూతకాలమును గంతవ్యమయిన దేశము భవిష్యత్కాలమును దెల్పును ఈ రెండునుగాక

---

(౧) న్యాయమంజరి॥ పు ౧౬

(౨) ,, ,, పు ౧౪౩

(౩) న్యా భా ౨ ౧ ౩౯ ౨ ౧౦ ౪౪

మూఁడవస్థానము వర్తమానమునకు లేదు ౧ కాని వాత్స్యాయనుఁడిట్లు చెప్పినాఁడు, "కాలము దేశరూపమునఁగాక క్రియారూపమున గోచరించును" ఒక వస్తుపతనము పూర్తియైనవెనుక మూఁడు భూతకాల భావము జనించును అట్టిక్రియయే ముందుజరుగఁబోవునపుడు భవిష్యత్కాలభావ ముదయించును ఆ వస్తువుయొక్క క్రియ జరుగుచుండగాఁ జూడఁబడిన కాలము వర్తమానము ఇట్టి సందర్భములలో జరుగుచున్న కార్యమును జూడని వ్యక్తికి జరిగినది జరుగఁబోవునది చూచుట యెట్లు సాధ్యపడును? గతించినట్టియు రానున్నట్టియుఁ గాలములలో వస్తువు క్రియాశూన్యము వస్తువు పతనమగుచున్నకాలము లందు వస్తుక్రియ మనము ప్రత్యక్షముగాఁ జూడఁగలము అందుచే వర్తమానకాలము వస్తువునకును వస్తువ్యాపారమునకుఁగల సంబంధమును జూపును, కావున నీ వర్తమానకాలముపై నాధారపడియే భూతభవిష్యత్కాల భావములను మన మూహింపఁగలము వర్తమానములేకున్నచో మిగిలిన రెండు నుండుటకే యవకాశములేదు" ౨ మఱియుఁ గాలములోనున్న వస్తువులనుగూర్చియే వానిని దర్శించుట జరుగును అందుచే వర్తమానము శూన్యముకాదు, దానికిఁ గొంతపరిమాణ మున్నది, అది కొంత దళసరిగల యిటుకవంటిది ౩

ప్రపంచోత్పత్తి స్వభావములను గూర్చిన కొన్ని సిద్ధాంతములను వాత్స్యాయనుఁడు విమర్శించినాఁడు ౪ క్షణికవాదము నాతఁడు ఖండించి, యొక వస్తువొక క్షణములోనే పోయి యింకొకటి వచ్చుననుట కాధారము లేదనియు, వస్తూత్పత్తికి వస్తువింతికి నొకసంయోగ సూత్రముండవలెననియుఁ జెప్పినాఁడు, క్షణకాలపృథక్త్వము ఉన్నచోట వానిని మన మంగీకరింప వచ్చునుగాని, లేనిచోట నఁగా శిలల మున్నగు వానియందు క్షణికత్వము నంగీకరింపఁజాలము ౫

---

(౧) న్యా. భా. ౨. ౧. ౩౯

(౨) న్యా. భా. ౨. ౧. ౪౦

(౩) వైట్‌హెడ్ ది ప్రిన్సిపుల్ అఫ్ రిలెటివిటీ పు. ౭

(౪) న్యా. భా. ౪. ౨. ౩. ౩౩. ౪. ౨. ౨౬-౨౮

(౫) న్యా. భా. ౩. ౨. ౧౧. ౨. ౨-౧౩

వస్తువుల పరంపరాస్తిత్వము వాని యవిచ్ఛిన్నతనుగూడ సూచించును అంతయు నభావ మను వాదము నాతఁడు ఖండించినాఁడు అంతయు నభావమైనచో వస్తుసముచ్చయము లుండవని యాతఁడు వాదించినాఁడు ౧ వస్తువు లన్నియు నన్యోన్యాధారభూతములనియుఁ జెప్పఁజాలము, దీర్ఘము, హ్రస్వములైన నన్యోన్యాధారభూతములైన వైనచో విడిగా నేదియు స్థాపితము కాదు ఇందేదియో యొకటైనను స్వయంస్థితి లేనిదైనచో వానికిఁ బరస్పరసంబంధమును నిరూపింపఁ జాలము ౨ వస్తువుల యుత్పత్తి వినాశములవలన వాని యనిత్యతా సిద్ధాంతము నిశ్చితమైనది అణ్వాకాశ దేశకాలములు, వాని లక్షణములు గొన్నియు నుత్పత్తి నాశనములు లేనివని నైయాయికుని వాదము ౩ సకలవస్తువులు నిత్యము లను భావమును దోషయుక్తమే, ఏలనఁ గొన్ని వస్తువుల యుత్పత్తి నాశనములను మనము చూచుచున్నారము సముచ్చయాత్మక ద్రవ్యములుకూడ నుదయించి నశించుచున్నవి ౪ వాత్స్యాయనుఁడు సర్వపృథక్త్వ వాదమునుగూడఁ బరిశీలించినాఁడు ౫ ఒక పూర్ణము కేవల తదంశాసముచ్చయము కాదనియుఁ, బూర్ణము నందలి భిన్నాంశములు పూర్ణముతో సమవాయసంబంధమును గలిగియున్న వనియు నైయాయికుఁడు చెప్పును పూర్ణ మనగాఁ దదంశాసముచ్చయమే యను బౌద్ధవాదమును ౬ వాత్స్యాయనుఁడు ఖండించి, యట్టి సంబంధము మిథ్య యని చెప్పినాఁడు ౭

---

(౧) న్యా భా ౪ ౧ ౩౭ ౪౦ మఱియుఁ జూడు ౪ ౨ ౨౬ ౭ ౩౩

(౨) వస్తువులకు విశిష్టవ్యక్తిత్వము లేనిచో రెండు సమానాణువులకుఁగాని రెండు సమానపరిమాణములు గల వస్తువులకుఁగాని భేదపు బొట్టి లక్షణమున్నట్లు మన కేల గోచరింపదు మనము రెండు వస్తువులను జూచినప్పుడొక దానికంటె నొకదాని యాధిక్యమును దర్శించుటకు వీలగుటయే అపేక్షా లక్షణము (న్యా భా ౪ ౧ ౪౦)

(౩) న్యా భా ౪ ౧ ౨౫ ౨౮

(౪ న్యా భా ౪ ౨ ౨౫-౩౩

(౫) న్యా భా ౪ ౧ ౩౪-౩౬

(౬) క్రీ వెనుక నించుమించు 9-వ శతాబ్దాంతమున జీవించిన బౌద్ధాశోక కృత మగు అవయవనిరాకరణము ను జూడుఁడు

(౭) సాంఖ్యైకాంతవాదమును గూర్చి వాత్స్యాయనుఁ డిచ్చిన వివరణము విశద ముగా లేదు, అది బహుశః పైథాగరస్ సంఖ్యాసిద్ధాంతము వంటిది కావచ్చును

ప్రపంచ మహాప్రళయము కాఁజాలదు. అభావవాదులు చెప్పునట్లు, మనగాఁ గారణము నశించినఁగాని కార్యము జనించదని మొలకెత్తుటకుఁ బూర్వము బీజము నశించును. వాత్స్యాయనుఁడు దీనిని ఖండించినాఁడు. కారణము, నశించినచోఁ గార్యము జనింపఁజాలదు. బీజనాశనమైన వెనుక అంకురోదయము జరుగుచో, ఒక మొలకబీజమును ధూళిగాఁ జేసిన వెంటనే మొలక పుట్టవలెను. కాని నిజముగా జరుగునదేమనఁ, బీజము ప్రబద్ధమై యుండలి భాగము లోక నూత్నాకృతిని దాల్చిన వెనుక మొలక జనించుచున్నది కావున, మొలక, అభావమునుండి రాక, బీజాంశముల నూత్ననిర్మాణమునుండి జనించుచున్నది (1). నిమిత్తభావమును నిరసించుట సర్వానుభవ విరుద్ధమైనది (2).

౨౨-జీవాత్మ తద్గమ్యస్థానము

న్యాయదర్శనము ననుసరించి, జగత్తులోఁ గొన్ని ద్రవ్యములు కాని వున్నవి: జ్ఞానక్రియలు, కామములు, ద్వేషములు, సంకల్పములు, సుఖదుఃఖానుభవములు (3). ఈ విజ్ఞానరూపము లన్నియు ననిత్యములు, వీనిని ద్రవ్యములతోఁ బోల్చరాదు. అవి 'ఆత్మ' యను ద్రవ్యగుణములు.

'ఆత్మ' యథార్థమైన ద్రవ్యము, దాని గుణములే కామద్వేష సంకల్ప సుఖదుఃఖాది జ్ఞానములు. సాధారణముగా నైయాయికుఁ డాత్మాస్తిత్వము ననుమానముచే స్థాపించి, శబ్దప్రమాణముచే దానిని స్థిరపరచును (4). ఆత్మాస్తిత్వమును ప్రత్యక్షముగాఁ గూడఁ దెలియ సాధ్యమని యుద్ద్యోతకరుఁడు వాదించినాఁడు. 'నే' నను దాని[illegible]

(1) న్యా. భా. ౪-౧-౧౪-౧౮

(2) న్యా. భా. ౪-౧, ౨౨-౨౪

(3) సుఖదుఃఖములు, రాగద్వేషములు [illegible] విజ్ఞానరూపము లున్నవి జ్ఞానము భావము సంకల్పము

(4) న్యా. సూ. ౧-౧-౧౦

ఆత్మయని యాతఁడు పలికెను ౧ గత భిన్నానుభవము లన్నియు 'నావే' యను జ్ఞానమువలన నాత్మ' యవిచ్ఛిన్నత దెలియుచున్నది ౨ "ఒక వ్యక్తి యేదేనొక విషయమును గూర్చి తెలియఁగోరునపుడు మొదట నాతఁ డదేమై యుండునని తలఁచి, తరువాత ఆ వస్తు విట్టి దట్టిదని నిశ్చయించుకొనును ఇట్టి వస్తుజ్ఞానము నెఱిఁగిన కర్తయే పూర్వము దాని నెఱుఁగఁగోరినవాఁడు, దానినిగూర్చి యాలోచించిన వాఁడునై యున్నాఁడు కావున నిట్టి జ్ఞానము భిన్నదశలలో వర్తించిన వ్యక్తి 'ఆత్మ' యను నొకే వ్యక్తికిఁ జెందినదని తెలియును" ౩ మనకుఁ బూర్వమెఱిఁగిన వస్తువుల స్మృతియున్నది ౪ ఒకఁ డొక వస్తువును జూచినప్పుడు, దానిచే నాకృష్టుఁడైనప్పుడు, దానిని సంపాదింప యత్నించునప్పుడు, గల భిన్నప్రవృత్తుల కాధారభూతమైన దొకే యాత్మ ౫ మన మానసికజీవిత మనుక్షణమునందు నొక వ్యక్తి జీవిత చరిత్రములో నొక ముఖ్యాంశము కాఁగల సమున్నతలక్షణ యుక్త మగునదైనచో, దానికిఁగారణ మా లక్షణము లన్నియు నొకే యాత్మకుఁ జెందినవగుటయే యైయున్నది ఉద్యోతకరుఁ డిట్లు చెప్పినాఁడు, "ఆత్మ లేదనువానికిఁ బ్రతి జ్ఞానక్రియయు వేరై, ప్రతిదాని కొక వేరైన వస్తువుండవలెను, పూర్వస్మరణజ్ఞాన మసంభవము కావలెను" ౬

---

(౧) న్యా॥వా॥ ౩ ౧ ౧ ఆత్మ యోగికిఁ బ్రత్యక్షమని వైశేషికులు సమర్థించిరి (వైశేషికసూత్రము ౯ ౧, ౧ న్యాయకందళి॥ పు ౧౯౬)

(౨) న్యా భా॥ న్యా వా॥ ౧, ౧, ౧౦

(౩) న్యా భా ౧, ౧, ౧౦

(౪) న్యా భా ౩, ౧ ౧౪ ౩, ౧, ౯౧

(౫) ఏకకర్తృకత్వమ్ జ్ఞానేచ్ఛాప్రవృత్తీనామ్, సమానాశ్రయత్వమ్ (న్యా భా ౧, ౨, ౨౪)

(౬) న్యా వా ౧ ౧ ౧౦ వాచస్పతి నుడివినాఁడు ఆత్మలేకుండగనే, ప్రతిజ్ఞానక్రియయు నొక పరంపరలో నింకొకదాని నుదయింపఁజేయున దను ప్రతిపాదనము ననుసరించి, పూర్వస్మరణము, భిన్నక్రియాసంకరణమును సాధ్య మనిచెప్పినచో, నొక పరంపరలోని ప్రతిజ్ఞానక్రియయు సర్వేతరజ్ఞానక్రియలతోడను గలియుటకు, స్మరించుటకు శక్తిగలదై యుండవలెను ఈ వాక్యములు వాత్స్యాయనుని వచనములకు సంగ్రహరూపములు వాత్స్యాయనుఁ డిట్లు చెప్పెను ఒక జ్ఞానక్రియ యింకొక జ్ఞానక్రియను స్మరించుట ఒక దేహ మింకొక దేహానుభవములను స్మరించుటవంటిదే యగును (న్యా భా ౧ ౧ ౧౦)

ఊహా వేదనా రూపములగు విజ్ఞానములు ఒకనికిఁ జెందునవివి, వేఱొకని కివి
చెందునవని చెప్పవీలులేదు. ఇంకొకని యనుభవము 'నాది' కాఁజాలదు.
స్మృతి, ప్రత్యభిజ్ఞ, ఆత్మయొక్క వ్యావహారికావిచ్ఛిన్నతా జ్ఞానము,
సంకల్పము లేక ఆత్మ సామర్థ్య ప్రకటనము, అన్యాత్మసంబంధము,
మున్నగు మానసికావస్థ లన్నియు నాత్మ యాథార్థ్యమును నిరూ
పించును.

విజ్ఞానము దేహగుణమను భౌతికవాదము సులభముగా ఖండింపఁ
బడెను. అది దేహలక్షణమైనచో నది శరీరములోని భిన్నావయవము
లందును, భాగములయందు నది యుండవలెను (౧). భిన్నావయవ
ములు భాగములునుగూడ విజ్ఞానమును, గలిగియున్నచో వ్యక్తి
యొక్క విజ్ఞాన మవయవ విజ్ఞాన సముచ్చయరూపమని చెప్పవలెను.
దేహమునకు విజ్ఞానమున్నచో, నన్ని జడపదార్థములకు నుండవలెను,
ఏలన శరీరము జడపదార్థరూపమే. దేహాతీతమగు నాత్మలేకున్నచో
నైతికనియమావళి వ్యర్థమగును (౨). శరీర మనుక్షణమును మారుచున్నది
కావున, రాఁబోవు జన్మములలో మనకుఁ బాపఫలిత మేమియు నంటదు.
విజ్ఞానము శరీరమునకు ముఖ్యగుణమైనచో, విజ్ఞానములేని శరీరము
లెన్నఁడు నుండరాదు, కాని శవములకు విజ్ఞానము లేదు. సమాధ్యవ
స్థలలో విజ్ఞానము లేదు, అది దేహమునకు సహజగుణముకాదేలన,
నైనచో దేహమున్నంతకాలము నది యుండవలెను. దేహగుణములైన
వర్ణాదులట్లుండును (౩). అది దేహముయొక్క తాత్కాలికలక్షణమైనచో
దానికారణము దేహముకాక వేఱొకటై యుండవలెను. దేని విజ్ఞాన
మొకని కున్నదో, దానికి విజ్ఞానము గుణము కాఁజాలదు, విజ్ఞానము
దేహగుణమేయైనచో, నది యితరులకును గోచరించునది కావలెను (౪).

---

(౧) చూ. సాంఖ్యసూత్రములు [illegible] వానిపై విజ్ఞానభిక్షువు అనిరుద్ధుఁడు
నిచ్చిన వ్యాఖ్య.

(౨) న్యా. భా. ౩. ౧.

(౩) న్యా. భా. ౩. ౨. ౪.

(౪) న్యా. భా. ౩. ౨. [illegible]

విజ్ఞానము దేహమునకు సహాయలక్షణము కాదు గాని కొన్ని యనుభవములు తెలుపుచున్నవి. దేహము విజ్ఞానమునకొక యుపకరణమని చెప్పవచ్చును. "శరీరము క్రియలకు, నింద్రియములకు, వస్తువులకు, వాహన" మని నిర్వచనము చెప్పఁబడెను[1]. ఆత్మ కొన్ని వస్తువులను సంపాదించుటకుఁ గాని, తిరస్కరించుటకుఁగాని శరీరము నుపయోగించును. మనస్సునకు, భోగములకు నింద్రియములకు శరీరము నిలయము. మనము శరీరమే ఆత్మయని కాని, విజ్ఞానమనికాని చెప్పరాదు. ప్రాణప్రవృత్తులను శరీరము కాదు. ప్రాణశక్తి లేక సత్త్వమనగా నాత్మకు శరీరముతోఁగల యొక విధమగు సంబంధమునే సూచించును[2]. 'ఆత్మ' యింద్రియములు కావు, యింద్రియములను నిగ్రహించి, వాని యనుభవములను సమీకరణము నొనర్చునది[3]. వివిధ జ్ఞానేంద్రియముల కేకత్వము కల్పించునది యాత్మ. నేత్రములు శబ్దములను వినఁజాలవు, శ్రోత్రములు దృశ్యములను జూడఁజాలవు. ఒక వస్తువును జూచుచున్న నేనే దానినిగూర్చి వినియుంటి ననుభావము, ఆత్మ యింద్రియములకు వేరై, యతీతము కానిచో నసాధ్యమగును. ఉపకరణములుగా నింద్రియము లొక కర్తను లేక యజమానుని సూచించును. పదార్థకల్పితము లగుటచే నవి విజ్ఞానమును గుణముగాఁ గలిగియుండఁజాలవు. చూచిన వస్తువు, నేత్రమునుగూడ నశించినను, చూచినజ్ఞానముమాత్రము నిలిచియేయుండును, అందుచే విజ్ఞానము బాహ్యవస్తువులకుఁగాని, యింద్రియములకుఁగాని చెందదు[4]. ఆత్మ మనస్సనియుఁ జెప్పరాదు, ఏలన, నాత్మ మనస్సు నొక సాధనముగా నాలోచించుట కుపయోగించును. మనస్స్వరూప మణుకల్పిత మగుటచే దేహమువలెనే అదియు నాత్మ కాఁజాలదు. గ్రహణశక్తి మనస్సుయొక్క గుణమైనచో నేకకాలమందే సర్వవస్తుజ్ఞానముగల యోగులశక్తి కర్థముచెప్పుట కష్టమగును[5]. అత్మ

---

(౧) న్యా. సూ. ౩. ౧. ౧౧

(౨) న్యాయకందళి పు. ౭౩

(౩) న్యా. సూ. ౩. ౧. ౧

(౪) న్యా. భా. ౩ ... ౬

(౫) న్యా. భా. ౩. ౨. ౧౯

దేహేంద్రియమనస్సులు గాదు, ఏలన దేహము పతనమైనను, నింద్రియములు నశించినను, మనస్సు నిర్వృతిచెందినను, నాత్మ నశించదు ౧ ఇవన్నియు దృశ్యములలోనివే ఆత్మయొక్కటే కర్త, ద్రష్టయునై యున్నది, దృశ్య మెన్నడు ద్రష్ట కాఁజాలదు ౨

ఈ నిత్యమగు నాత్మ బుద్ధియుఁగాదు, ఉపలబ్ధియుఁ గాదు, జ్ఞానమునుగాదు ౩ బుద్ధి నిత్యముగాదు, ఆత్మ నిత్యము కాక తప్పదు ౪ మన విజ్ఞానము నొక ప్రవాహముతోఁ బోల్చవలెను అందొక మానసిక దశ అదృశ్య మగుటతో నింకొకటి దృశ్య మగును శబ్దమువలె క్షణికము గాని, ఘటమువలెఁ గొంచెమెక్కువ కాలముండునది కాని, విషయస్వభావ మెట్టిదైనను, జ్ఞానక్రియలు ననిత్యములే ౫ ఒక వస్తు వెక్కువ కాల ముండుటవలన దానిని గూర్చిన మన జ్ఞానవైశద్య మధికముగా నుండును, కాని యట్టి జ్ఞానక్రియమాత్రము నిత్యము కాఁజాలదు ౬ పూర్వము చూచిన వస్తువును తిరిగి గుర్తించుశక్తి బుద్ధికిఁ జెందినది కాదు ౭ నైయాయికు ననుసరించి, బుద్ధి యొక ద్రవ్యము కాదు, జ్ఞానక్రియకుఁ గర్త కాదు, అది ఆత్మయొక్క గుణము, సర్వింద్రియవిలక్షణమై సుఖదుఃఖాదులకుఁ గారణములైన యన్నిటిని జూచు సర్వద్రష్టయు, సర్వభోక్తయు, సర్వజ్ఞాతయు నాత్మయై యున్నది

ఈ లక్షణములు గలిగిన ద్రవ్యము వివిధభాగములు గలది కాదు, ఏలన న్యాయసిద్ధాంతము ననుసరించియే సముచ్చయ ద్రవ్యములు నశ్వరములు, అసముచ్చయము లవినాశములు, ఉత్పత్తిగల దేదియైనను వివిధభాగకల్పితము, ఆ భాగములు విడిపోవునపుడదియు

(౧) ప్ర ప్ర పుట ౬౯ మఱియుఁ జూడు భాషాపరిచ్ఛేదము పుట ౪౮-౪౯

(౨) న్యా వా ౩ ౨ ౧౯

(౩) ౧ ౧ ౫

(౪) న్యా వా తా టీక ౧ ౧ ౧౦

(౫) న్యా భా ౩ ౨ ౧-౨ ౩ ౨ ౨౫-౪౧

(౬) న్యా భా ౩ ౨ ౪౪ మఱియుఁ జూడు న్యా వా ౩ ౨ ౪౧

(౭) న్యా భా ౩ ౨ ౩

నశించును ఆత్మ నిరవయవము, నిత్యము నైనది, దాని కాదియు నంతమును లేదు, ఆత్మకొక యారంభమున్నచో నంతము నుండితీరును ఆత్మకుఁ బరిమిత పరిమాణములేదు, ఏలనఁ బరిమితమైనది భాగాన్వితము, నందుచే నశ్వరము ఆత్మ అణుమాత్రమో, అనంతమో కావలెను, సముచ్చయ ద్రవ్యములవలె నది మధ్యమపరిమాణము గలిగి యుండఁ జాలదు, అది యణుమాత్రము గాదేలన, నైనచో దాని గుణములైన బుద్ధి క్రియాసంకల్పాదులను మనము దర్శింపఁజాలము అది యణుమాత్రమైనచో శరీరమంతయు వ్యాపించు జ్ఞానక్రియకుఁ గారణమును జూపఁజాలకుందుము ౧ అది మధ్యమ ప్రమాణము గలదైనచో నది శరీరముకంటెఁ బెద్దదైనను జిన్నదైనను గావలయును, ఎట్లైన నది దేహమంతయు వ్యాపించియుండునని చెప్పినరీతిని వ్యాపించి యుండఁ జాలదు, శరీరపరిమాణమే గల దన్నచో నది శరీరమునకుఁ జాల చిన్నదగును, ఏలన వయసుతో శరీరము పెరుగుచుండుము, మఱియుఁ బ్రతిజన్మమునకును దాని పరిమాణము మారవలసిన కష్టము కల్గును అందుచే నాత్మ సర్వవ్యాపి, కాని యనేకవిషయముల నేకకాలమున గ్రహింపఁ జాలదేలన దానికి గ్రహించు సాధనమైన మనస్సణుమాత్రమైనది శరీరములో జరిగిన వ్యాపారముల వాసనలను స్వీకరించునది మనస్సు, ప్రత్యాత్మకు నిత్యమైన యొక మనస్సే యుండునని చెప్పఁబడెను ౨

ప్రతివ్యక్తిలో నుండు నాత్మయు విశిష్టమైనది ౩ ఆత్మల సంఖ్య అనంతము, కాకున్నచోఁ బ్రతివ్యక్తియుఁ బ్రతివ్యక్తియొక్క భావములను, నూహలను దెలిసికొనఁగల్గును ౪ సకల శరీరములలో నొకే యాత్మ యున్నచో నొక వ్యక్తి సుఖమునుగాని దుఃఖమునుగాని యనుభవించునప్పుడు, అందరు సమానానుభవమునే గలిగియుండవలెను, కాని యట్లు జరుగుటలేదు

---

(౧) తర్కసంగ్రహదీపిక పు ౧౩

(౨) న్యా భా॥ ౧, ౧, ౧౬ ౩ ౨, ౫౧

(౩) న్యా॥ వా॥ తా॥ టీక ౧, ౧, ౧౦ న్యా॥ శా ౩ ౧ ౧౪

(౪) ఒకే యాత్మ భిన్నదేహములను నడపుట ప్రకృతి విలక్షణమైనదని యంగీకరింపఁబడెను (న్యా భా॥ ౩ ౨, ౩౨)

విజ్ఞాన మాత్మయొక్క ముఖ్యలక్షణము గాదు, జ్ఞానక్రియాపరంపరల కంతమున్నది "తుదిజ్ఞానక్రియ విషయములో నది యింకను నుండుటకు వలయు పుణ్యపాపకారణములు లేకున్నచో నశించును లేక కాలవిశేషము వలననైన నసంగాఁ బుణ్యపాప వ్యాపారములను నశింపఁ జేయుఁగల కాలవిశేషముచేనైన నశించును లేక తుదిజ్ఞానక్రియ జనింపఁ జేయు వాసనలచేనైన నశించును" ౧ విజ్ఞానమున కాధారభూతమైన యాత్మకు విజ్ఞాన మెల్లప్పుడు నుండ నవసరములేదు నిజముగా నది యొక జడస్వరూపము, విజ్ఞానదశా విశేషములు దానికుండవచ్చును ౨ జ్వాలయొక్క ప్రకాశము జ్వాలకు వేరైయుండఁజాలనట్లే, ఆత్మకువేరై విజ్ఞాన ముండఁజాలదు కాని ఆత్మకు విజ్ఞాన ముండనవసరము లేదు ప్రవృత్తిరంగమునందు మనస్సంయోగము చే నాత్మ కుదయించు నొక గుణమే విజ్ఞానమని చెప్పఁబడెను అది యెప్పుడప్పు డాత్మయందుఁ బ్రదర్శితమగు లక్షణము ౩

తన పూర్వత ననుసరించి భిన్నకాలములలో భిన్న దేహములతో సంయోగమును గలిగియుండు నిత్యపదార్థమే యాత్మ, వ్యక్తికృత కర్మకలాపమే దేహ మూలకారణము, సుఖదుఃఖానుభవ హేతువునై నది ౪ దేహ మదృష్టమైన విధిబలముచేఁ గల్పింపఁబడినది ౫ పూర్వకర్మ

---

(౧) న్యా॥ వా॥ ౩ ౨ ౨౪

(౨) ఆత్మ నిత్యము నాశము నలము బుద్ధ్యాత్రమ, దేహాంతయు వారిం సమర్థమునగు లక్షణముతో జ్ఞానాదాది పరిశుద్ధగుణ సమన్వితము ఉద యము గాండినాఁడ

(౩) నా భా॥ న్యా వా॥ , ౧ ౦ [illegible]

(౪) నా భా॥ ౩ ౧, ౨౪ దేహమును భూమియే ముఖ్యముగా నిర్మించును మిగిలిన భూతములుకూడఁ గూడి యుండును (౩, ౧-౨ [illegible]) మనుష్యదేహమును భూమి కల్పించినను, వరుణలోకములలో జలమయశరీరములును సూర్యలోకములలో జ్వాలామయి దేహములును వాయులోకములలో వాయురూపశరీరములు నుండవచ్చునని తెలుపఁబడెను కాని ఆకాశకల్పిత దేహము లేవు

(౫) న్యా॥ ౩ ౨ ౬౦ ౭

ఫలము నశించనికారణమున దేహము కలుగుచుండును (1) తా ననుభ వింపవలసిన కర్మఫలానుగుణమైన దేహమును ప్రతివ్యక్తియుఁ బొందు చుండును జీవియొక్క జన్మము కేవల భౌతికవ్యాపారము కాదు ఉద్ద్యోతకరుఁడిట్లు చెప్పినాఁడు, "శిశూత్పత్తివలనఁ గలుగు ఫలితముల ననుభవింపవలయు దంపతుల కర్మయు, నీ లోకమున జనించి యను భవింపవలయు వ్యక్తియొక్క కర్మయుఁ గలిసి మాతృగర్భమందలి దేహమును సృజించును" (2) ఆత్మకు దేహముతోడి సంయోగమును జన్మమనియు, వియోగము మరణమనియు వ్యవహరింతురు. (3) సృష్ట్యారంభమునం దణువులలో నొక క్రియాశక్తి నిహితమై, దానివలన నవి కలిసి భౌతికపదార్థములగును అట్టి క్రియాశక్తియే ఆత్మలయొక్క మానసములలో నుదయించి, యాయా యాత్మల పూర్వకర్మాను గుణము లైన గుణముల నుదయింపఁజేయును ప్రత్యాత్మయొక్క చరిత్రమునం దనేకజన్మము లుండును ఒక జీవి కే క్షణమందైనను గల చరిత్రము గత జీవితములదై యుండును, భావిజీవిత లక్షణముల కదియే సూచన మైయుండును ఏ యొక్క జన్మమైనను, పూర్వానేకజన్మ పరంపరల సముదాయములో నొక్క భాగమై యుండును

పూర్వజన్మసిద్ధాంతము విశ్వసింపఁబడుటచే దానిని ఋజువుచేయు టకుఁ బ్రయత్నింపఁబడలేదు చంటిబిడ్డలు చిన్నతనముననే సుఖ దుఃఖానుభవములు బొందునట్లు గాన్పింతురు, చంటిబిడ్డయొక్క అరపులు నవ్వులను వికసించి ముకుళించు పద్మముయొక్క భౌతికక్రియలవంటివే యనుటకు వీలులేదు (4) మానవుఁ డొక పుష్పముకంటెఁ జాల విశేషముగా నధికుఁడు క్షీరముకొఱకుఁ బురిటిబిడ్డకోరిక సూదంటురాయికిని నినుప

(1) పూర్వకృతఫలానుబంధాత్ ॥ (న్యా॥ భా॥ 3, 2, 60)

(2) సా॥ వా॥ 3, 2 [illegible]

(3) 4, 1, 10 సంసారచ| పూర్వత్మతుఁ జెందునా మనస్సునకా యను ప్రశ్న మడుగఁబడెను ఉద్యోతకరుఁ డిట్లు చెప్పెను. 'సంసార మనఁగా దేహసంయోగ వియో గములైనవో నవి మనస్సునకే చెందును మనస్సే ఒరించునది సంసారమనఁగా సుఖ దుఃఖానుభవ మన్నచో, నప్పు డాత్మకే చెందును (న్యా॥ వా 1, 1, 19)

( ) 3, , 18 21

ముక్కకునుగల యాకర్షణమువంటిది కాదు, ఏలనగా గొంగళి పురుగు శలాక గాదు ౧ వస్తువులు గుణసహితములై పుట్టినట్లే బిడ్డలు కోరికలతోఁ బుట్టవచ్చునను నాక్షేపణ ముచితమైనదికాదు, ఏలన కోరికలు శారీర గుణములుకావు, అవి పూర్వానుభవమును దెలుపుచున్నవి ౨ "పూర్తిగా మఱపుగలిగి, అనుభవశూన్యులమై" మనమీ లోకమునకు వచ్చుటలేదు, కొన్ని పూర్వజన్మమునందార్జించిన స్మృతులు, సంస్కారములు గలిగి మనము పుట్టుచున్నాము ౩ కొన్ని వైదిక వాక్యములు గూడఁ బూర్వజన్మ పునర్జన్మములను సమర్థించుచున్నవి ౪ మనమెన్నటికిఁ బూర్వపరజన్మముల నంగీకరించుకున్నచో, మనముచేసిన సుకృత నాశనమువలనను, నకృతాభ్యాగమమువలనను కలుగు నైతిక సృష్టి కుంటుపడును మన మిపుడుచేసిన సుకృతఫలానుభవమునకుఁ బరజన్మ యును, మనలో నేఁడుగల భేదావస్థలకుఁ గారణముగాఁ బూర్వజన్మము నుండవలెను మనకర్మఫలానుభవము పూర్తియైనప్పుడు మనయాత్మ సంసారబంధమును పునర్జన్మావర్తనము ను వీడి మోక్షమునుపొందును మోక్షమునకు ముందుజన్మములోఁ బూర్వకర్మఫలితమంతయుఁ బూర్తిగా ననుభూతమై, నశించును ౫ దుఃఖరాహిత్యమే మోక్షము ౬ "భయ శూన్యము, నాశరహితము, నానందమయమునగు నీయవస్థకే బ్రహ్మా వస్థయని పేరు ౭ మోక్షమనగాఁ గలుష రహితము నవ్యయా నందము, నఖండశాంతిరూపమునైనది అది యాత్మనాశనము కాదు,

---

(౧) ౩, ౧, ౨౨-౨౪

(౨) ౩, ౧, ౨ ౨౬

(౩) కామసంకల్పాదు లాత్మగుణము లనియు రజోగుణమువలనఁ గలుగు నదియని వ్యక్త మున్నదని చెప్పవచ్చు వాదింపవచ్చును కాని మాల్క ప్రత్యక్ష ... దర్శనమున మాత్మలకుఁ బూర్వస్థితియున్నదని విశదమగుచున్నది

(౪) న్యా భా ౩, ౨, ౬౭

(౫) న్యా భా ౪, ౧, ౬౪

(౬) ౧ ౧ ౨౨

(౭) తదభయమ్, అజరమ్, అమృత్యుపదమ్, బ్రహ్మక్షేమ ప్రాప్తి। (న్యా భా ౪ ౧ ౨)

ఆత్మబంధనిర్మూలనము అది దుఃఖము నశించుటయనియే కాని సుఖాను భవమని పేర్కొనఁబడలేదు, ఏలన సుఖ మెల్లప్పుడును దుఃఖసమ్మిశ్రితము అది దుఃఖమువలెనే యుత్పత్తిగలది ముక్తపురుషుఁ డవ్యయానందము ననుభవింపవలయు నన్నచో నాఅని కవ్యయమైన దేహము నుండవలయును, ఏలన దేహనిర్మాణము లేనిదే సుఖానుభవము సాధ్యము కాదు ౧

ఆత్మయానందసారమని గ్రంథములు చెప్పినదాని కర్థము దుఃఖ లోపమనియే ముక్తి యను భావమున కెప్పుడును దుఃఖ విముక్తి యనియే యర్థము ౨ న్యాయదర్శనము ననుసరించి మోక్ష మనఁగా, విజ్ఞాన క్రియారాహిత్యము, దేహమనోబుద్ధీంద్రియాదులనుండి విడి వడుట ముక్తపురుషులు పొందు నీ యవస్థను గాఢసుషుప్త్యవస్థతోఁ బోల్చవచ్చును ౩ జ్ఞానానందరహితమైన యీ శుద్ధచైతన్యావస్థ అప్ర మేయ మహత్త్వముగలదని చెప్పఁబడెను ఏలన, నీ స్థితిలో నాత్మ విభుత్వలక్షణములను గలిగి యుండును, కామసంకల్పాది విశేషగుణము లుండవు మోక్షస్థితిలో నానందము నాత్మ యనుభవించునను సిద్ధాంత మును వాత్స్యాయనుఁడు విమర్శించి, దానికి సాక్ష్యము కాని హేతు బలము కాని లేదనెను ఆనందప్రవర్శనమున కొక కారణ మున్నచో నది నిత్యమో యనిత్యమో కావలెను నిత్యమైనచో బద్ధజీవికి ముక్తజీవికిని భేదముండదు, అనిత్యమైనచో నది యేమిగును? ఆత్మ మనస్సం యోగముకాదు, ఏలన దానివలన నేమియు లభింపదు పుణ్యాది సాహాయ్య మవసర మగును, కాని యనిత్యపుణ్యఫలము నిత్యము కాఁజాలదు పుణ్యక్షయముతో సుఖాంతము నగును ౪ మోక్షావస్థ జ్ఞానక్రియాశూన్యమును, ఏలన న్యాయము ననుసరించి, జ్ఞానక్రియలు

---

(౧) న్యా వా ౧౧ ౨౨ మఱియుఁ జూడుు న్యా భా ౪ ౧ ౪౮ సుఖమొక గుణము; ఆత్మ కది యొక యవయవము కాదు, వాచస్పతి (న్యా వా తా టీక ౧౧ ౨౨)

(౨) సర్వదర్శన సంగ్రహము ౧౧ ౮

(౩) సుషుప్తస్య స్వప్నాఽదర్శనే క్లేశాభావవత్ అపవర్గః (౪ ౬౩)

(౪) న్యా భా ౧,౧, ౨౨ మఱియుఁజూడు న్యాయకందళి పుట ౨౮౬ ౮౭

గూడ ననిత్యములును, ప్రవృత్తి హేతువులు నగుటచే బంధకారణము లగును, మోక్షము శుద్ధజ్ఞానరూపమను సాంఖ్యభావమును ఖండింపఁ బడెను ఏలన నీ శుద్ధజ్ఞానావస్థకొక కారణముండవలెను, కారణమేర్పడిన ననిత్యమే పురుషుఁడు మోక్షావస్థలో ప్రకృతి నుండి వేరై, తన స్వభావమునుబొంది యానందించునని చెప్పిన సాంఖ్య భావము యుక్తము గాదని విమర్శింపఁ బడినది, ఏలన జడప్రకృతికి విజ్ఞానగుణము చెప్పుట దోషమని యాతఁడు తలిచెను (౧)

నైయాయికుల మోక్షశబ్ద మర్థహీనమని విమర్శకునికిఁ దోఁచును న్యాయతత్త్వమునకును భౌతిక వాదమునకును విశేషభేదము లేదు ఒక వ్యక్తి ఆత్మకాని, దేహముకాని కాదు, రెంటిసమ్మేళనమును, ఆత్మకు దేహమునుండి వియోగము సంభవించుటచే, "నాశ్చర్యజనకమైన దేదియు సంభవింపదు" "భూమి సముద్రముతోఁగలిసినను, సముద్ర మాకాశమునఁ జొచ్చినను" నంతే అస్పృశ్యమైన విజ్ఞానమును మరణ శాంతితోఁ బోల్చవచ్చును స్వప్నరహితమగు నిద్రావస్థ మూర్ఛవంటిది ఒక శిల, గాఢనిద్రలోనుండి, నిద్రాభంగములగు స్వప్నములు లేకుండ నప్రమేయానంద మనుభవించుచున్నదని మనము చెప్పుకొనవచ్చును నిష్కామ నిర్విచారస్థితి, మానవుఁడు వాంఛించు వాంఛలకుఁ బ్రతిబింబమువంటిదే, వేదనలు, కామములును, భావములును లేకుండఁ బోయి, దేశకాలబంధములనుండి విడివడుట వేరు, దైవజ్ఞానముతో నూత్నజన్మమందుట వేరు, హృదయావేశముగలవారట్టి యవస్థను [illegible]ంచుబొమ్మతోఁ బోల్చవచ్చును అది యితరదేవతా విగ్రహములున్న నిలయములో నుంచవలెను ఏ శాఖకుఁ జెందినను వేదాంతి మోక్షమనఁగా నీ నశ్వరము నల్పమునగు వ్యక్తిత్వము పోయి, అనంత వ్యక్తిత్వములో లీనమైపోవుటయేయని వాదింతురు అనంతర నైయాయికులు మోక్షమనఁగా సుఖదానందమని (౨) యర్థముచెప్ప యత్నించిరి గాని, ఆత్మకు విజ్ఞానముతోఁగల సంబంధమునుగూర్చిన భావమును వారు మార్చుకొనినఁగాని యట్టి యర్థము పొసఁగదు

(౧) న్యా సూ వా, ౨ - ౨౧-౨౬

(౨) న్యాయసారము॥ పుట [illegible]

౨౩ - ఆత్మనుగూర్చియు, నాత్మకు విజ్ఞానముతో సంబంధమును గూర్చియు న్యాయసిద్ధాంతమును గూర్చి కొన్ని విమర్శాత్మక పరిశీలనములు

తన సిద్ధాంతములో విజ్ఞానమునకుఁ గల స్థానమును నైయాయికుఁడు సరిగా విశదీకరించలేదు. ఆత్మ విజ్ఞానశూన్యమైనదనియు, జీవికి జడపదార్థ సంపర్కముచే విజ్ఞాన ముదయించుననియు నాతఁడు వాదించినాఁడు. మన విజ్ఞానైక్యమునకు మూలాధారముగ నొక యాత్మద్రవ్యాస్తిత్వమును విశ్వసించును. మన విజ్ఞానము రెండుక్షణములలో భిన్నమైనది కొన్ని క్షణములలో నది పూర్తిగా నదృశ్యమగును. కాని మనము చిన్నతనములోను నిప్పుడు నొకే వ్యక్తులమనియు, పూర్వ వస్తుజ్ఞాన స్మరణము మన కుండుటచేతను, విజ్ఞానమునకేకత్వము గలదని గోచరించును. ఈ విజ్ఞానైకత్వమున కర్థము చెప్పుట కొక యాత్మద్రవ్య మున్నదనియు, నది నిత్య మేకమనియు, నైయాయికు లూహించిరి. కాని విజ్ఞానదశ లొకదానిపై నొకటి ప్రభావము గలిగియుండును. కాని యాత్మ విజ్ఞానహీనమయ్యెఁ బూర్వవిజ్ఞానస్మృతి నెట్లు గలిగియుండఁ గలదు? కాని నిద్రాద్యవస్థలయందు మన విజ్ఞానమయజీవితమున కభావ దశ లున్నచో, నాత్మ హీనమైన దైనచోఁ బూర్వ జ్ఞానస్మరణ కవకాశ మెట్లుండఁగలదు? నైయాయికుఁడు తలఁచిన యాత్మ మానసికదశా పరంపరల దర్శించుచుండు నిత్య విజ్ఞానస్వరూపమే యాత్మ కాకున్నచో నది పూర్వవస్తువులను గుర్తించుటకాని, స్మరించుటకాని సాధ్యపడదు. శంకరుఁడిట్లు చెప్పెను, "కొన్నియవస్థలలో విజ్ఞానము చెడునని సమర్థించునాతఁడైనను, చెడిన విజ్ఞానమును దర్శించు విజ్ఞానమువలనఁ గాక యట్లు మాట్లాడఁజాలఁడు."(౧) ఆత్మ యనఁగా ననిచ్ఛిన్నమగు విజ్ఞానమై, యెన్నఁడును లోపింపనిది కావలెను. తనచే స్వయముగాఁ జూడఁబడినట్టికాని, బాహ్యమునుండి చూడఁబడినట్టిగాని భిన్న విజ్ఞాన పరంపరల సముచ్చయమే విజ్ఞానమయినచో నది మూలసత్యముకాని, స్వయంప్రకాశము, నిత్యమునైన ద్రష్టకాని కాఁజాలదని చెప్పినప్పుడు

---

(౧) శంకరభాష్యము, ౨. ౩. ౩౧

నైయాయికుని వాదము యుక్తమైనదే ఈ రెండవ సూత్రము విజ్ఞానా తీతము కానక్కరలేదు, విజ్ఞానశూన్యమగు నాత్మ, విజ్ఞానదశలు విడిచి పోయిన వాసనలను గుర్తించు శక్తిగలిగి యుండుటవలన, విజ్ఞాన పూర్వకముగా జరిగిన విషయముల సంస్కారములను స్వీకరించు మేదస్సువంటిదే యగును విజ్ఞానము నెఱుఁగు, విజ్ఞానమయ శక్తి స్వరూపముగా నాత్మ నూహింపకున్న నది లేదనుటయే మంచిది శరీర ములోఁగల మేదస్సంబంధములగు పొరలవలననే స్మృతి, ప్రత్యభిజ్ఞయు గలుగుచున్నవని చెప్పుకొనిన సరిపోవును కాని నైయాయికుఁ డిట్టి పరిష్కారముతోఁ దృప్తిపొందఁడు అందుచే నాతఁడు విజ్ఞానపతియైన యొక ద్రష్టను లేక యాత్మ నంగీకరింపక తప్పదు ఆత్మ చేతన పదార్థ మను భావములోని యర్థ మిమిడియున్నది ఆత్మ అతీంద్రియశక్తియు నిత్యవిజ్ఞానమయమును, కాని యా విజ్ఞానము వ్యావహారిక జ్ఞానము కాదు క్షణికములైన జ్ఞానక్రియల స్వరూపము నిత్యమగు నాత్మ యని చెప్పుటకు నైయాయికుఁ డిష్టపడఁడు అందుచే నవినాశియగు నాత్మ స్వరూపము ననిత్యములగు మానసికావస్థాపరంపరంగా నూహింపరాదు, ఆత్మకు వీనితో నెల్లప్పుడుండ నవసరము లేదు కాని ఆత్మ యుండుట వలని ప్రయోజన మిది విజ్ఞానాధిపతి యని యంగీకరించినఁగాని లభిం పదు ఈ విషయములో సాంఖ్యులభావము నైయాయికుల భావము కంటె నొక యడుగు ముందునకు వేసినది

ఆత్మకు విజ్ఞానము గుణ మని చెప్పకున్నచో విజ్ఞానమర్థ రహిత మగును విజ్ఞానశూన్యములకును రెండు ద్రవ్యములైన యాత్మకును భౌతిక పదార్థములకును సంపర్కము వలన విజ్ఞాన ముదయింపఁజాలదు ఆత్మ స్వయముగా విజ్ఞానము యుయుగాక, బాహ్యప్రపంచ వ్యాపారముచే నందు విజ్ఞాన ముదయించునని చెప్పుటచే నీ వాదము నాస్తికవాదముతో సమానమైన దగును, విజ్ఞానము మేదస్సంజాతము కాఁజాలదని వచించి నను ప్రయోజనము లేదు జడపదార్థమునకును విజ్ఞానమునకుఁ జాల దూరమున్నది, విజ్ఞానమునకుఁ దుల్యపదార్థము జడజగత్తులో నింకొకటి లేదు చేతనాచేతన పదార్థము లన్యోన్యసంపర్కము లెట్లు కలిగి యుండునో యూహించు టసాధ్యము మన మొక యచేతన విషయము

నుండి, మానసిక విషయమునకుఁ బోవుటలో నొక ప్రపంచమునుండి దాని కెట్టి పోలికయు లేని యింకొక ప్రపంచమునకుఁ బోవుచున్నాము. ఆత్మ అనంతము నిరవయవము, మనస్సణుమాత్రము నిరవయవము, రెంటికి సంపర్కమెట్లు చెప్పుట? (౧) అనంతవ్యాపియైన యాత్మ యందు విజ్ఞాన ముదయించుచో, నట్టి యాత్మయంతయును దీనికి మూలాధారమా? లేక అందొకభాగమా? మొదటిది సహేతుకము గాదేలన, నప్పుడు విజ్ఞానమునకు సర్వవిషయము లొకే క్షణములో దృశ్యములు కావలెను. రెండవదియు నిరర్థకవాదమేలన నాత్మ నిరవయవము, పుణ్యపాపములే దీనిని నిర్ణయించునని చెప్పుటకు వీలులేదేలన, సాగరాకాశ నదీ పర్వతాదులను గ్రహించుశక్తికిఁ బుణ్యపాపములకును సంబంధము లేదు. శంకరుఁడు వివిధాక్షేపణములఁ దెల్పియున్నాఁడు. ప్రత్యాత్మయు సర్వవ్యాపి గావున నొక యాత్మకు సంబంధించిన మనస్సు సర్వాత్మ సంబంధియై, సర్వాత్మలకు నొకే యనుభవ ముండవలెను. సర్వవ్యాప్తములగు ననేకాత్మ లొకే దేశము నాక్రమించు ననియు నంగీకరింపవలెను (౨). మనస్సుపై నాత్మయొక్క కార్యము వలన విజ్ఞాన ముదయించు చున్నదన్నచో, నప్పుడాత్మ, విజ్ఞానలక్షణములలోఁ బాల్గొను నని చెప్పవలసి యుండును, ఏలన రెండు జడపదార్థములు సంపర్కము పొందినపు డందువలన జనించునదికూడ నొక జడపదార్థమే కావలయును. నాస్తిక భావారోపణమునుండి మనము బయట పడవలెనన్నచో, నణువులయొక్కగాని, ఎలెక్ట్రానులయొక్కగాని, యంధనృత్యమువలన నుద్దేశరహితముగా విజ్ఞానము జనించునను భౌతికవాదమును విసర్జించి, విజ్ఞానము వీనికి వేరైన స్వతంత్రశక్తియని మనమంగీకరించవలెను. ఆత్మ యనఁగా నొక యభౌతికశక్తి యనియు నది నిత్యప్రవృత్తి గలదనియు నట్టి ప్రవృత్తి మనము చూడఁజాలకుంటిమనియు గ్రహించవలెను. మఱపునకును, నన్వృతమునకును గారణములుండవలెను గాని స్మృతికిని, జ్ఞానమునకు నవసరములేదు.

---

(౧) శంకరభాష్యము - ౨-౧-౩ ప్రళయకాలమునందాత్మల కణుసంబంధముండదని చెప్పఁబడెను. అప్పుడు వానికిఁ బూర్వస్మృతి యెట్లుండును? సంస్కారములు మనస్సులో నుండునా? ప్రళయములో నాత్మతో మనస్సుండునా?

(౨) శంకరభాష్యము॥ ౨, ౩ ౫౦-౫౩

మన మాత్మకును దేహమునకును భిన్నత్వము నంగీకరించు నెడల, వాని పరస్పర సంసర్గమునకు సమన్వితహేతువును జెప్పవలసి యుండును న్యాయదర్శనము ననుసరించి జ్ఞానక్రియ లాత్మ మనస్సంయోగము వలన జనించును మనస్సన కొక వైపున నాత్మతోడను, వేరొకప్రక్క నింద్రియములతోడను సంయోగమున్నది ఇట్టి సంయోగమున కాధారము చూపఁజాలక, నైయాయికుఁ డది దైవప్రభావమని నిశ్చయించినాఁడు

శరీరము నాత్మయు భిన్నములేకాక, అన్యోన్యసహకారము గల యాథార్థ్యరూపములని నైయాయికు నభిప్రాయము విడిపోఁగల శక్తి గలిగి యాత్మ దేహమున నివసించుచున్నదనియు, దేహము జడపదార్థకల్పితమనియు సిద్ధాంతీకరింపఁబడెను మానవనిర్మాణమునం దాత్మయు దేహమును సమానముగ నాక్రమింపఁజాలవు అవి పరస్పరము వేరైనవియుఁగావు దేహమను యంత్రమునకు బాహ్యమునుండి యాత్మ యనునదొకటి చేర్పఁబడలేదు మానవ వ్యక్తియం దాధ్యాత్మిక భౌతిక ద్రవ్యముల కవినాభావసంబంధమును నైయాయికుఁ డుపపాదించినాఁడు (౧) న్యాయవైశేషికసిద్ధాంతముల ననుసరించి, ఉత్తమ లక్ష్యసాధనమునకుఁ జడపదార్థ ముపకరణముగ నుపయోగింపఁ బడునని చెప్పఁబడెను చైతన్యమందు జడపదార్థమందుకంటె నత్యధికమైన విలువయు విజ్ఞానమును గలవు, అందుచే నత్యధిక యాథార్థ్యమును గలదు

సర్వానుభవములకు విజ్ఞానమే యాధారమని నైయాయికుఁ డెఱుఁగును విజ్ఞానము భూమి, సూర్యుఁడువంటి సత్యాంశములలో నొకటి గాదు సర్వసత్యాంశములకు మూలము నాధారము నైనది బాహ్యవస్తుప్రవృత్తిచే నాత్మయందు జనించు గుణముకాక, బుద్ధియనునది సర్వానుభవాధారభూతమైనది అన్నంభట్టు బుద్ధిఁ సర్వవ్యవహారహేతువని వర్ణించినాఁడు (౨) ఆత్మకుఁజెందిన సర్వవస్తుప్రకాశకలక్షణమని శివా

---

(౧) న్యా॥ భా॥ ౨ ౧౦

(౨) తర్కసంగ్రహము॥ పుట ౩౬ తన న్యాయబోధినిలో వ్యవహార మనఁగా శబ్దప్రయోగమని చెప్పెను కాని యీ నిర్వచన మతి సంకుచితము

దిత్యుఁడు నిర్వచించెను (౧) తద్వ్యాఖ్యాత యగు జనవర్ధనుఁడు మఱియు వివరించుచు నది "అజ్ఞానాంధకారమును దొలఁగించు సర్వ వస్తుప్రకాశకము గావుఁ గాంతి స్వరూప"మని ప్రకటించెను (౨) సర్వానుభవపూర్వమైన దనుభవఫలము కాఁజాలదు కొన్ని విశేషభావ ములు విశ్వాసములు బాహ్యపరిస్థితులవలన జనింపనగునుగాని, విజ్ఞానా ధారము లేనిదే, స్వతంత్రముగా బాహ్యపరిస్థితులు వానికిఁ గారణములు గాఁజాలవు న్యాయనిర్వచనము ననుసరించి, బుద్ధి ద్రష్టకు సంబంధించి నది (౩) అది యొక తాత్కాలిక దృశ్యము కాదు, దృశ్యమున కెన్నఁడుఁ జెందని ద్రష్టయొక్క సహజలక్షణము, అదియే విశ్వవ్యాప్తిగల విజ్ఞా నము, అది లేనిదే, లోకములోని వస్తువులుగాని, వ్యక్తులుగాని తెలియవు

విజ్ఞానము సర్వానుభవ మూలాధారమై, యాత్మలు, దానిచేఁ దెలియఁబడు వస్తువులు, కూటస్థసత్యమగు నా విజ్ఞాన భాగములైనచో నది పరిమితిగలది కాఁజాలదు ఎల్లప్పుడును మార్పునొందుచున్న జీవియు, నా జీవి యనుభవములోని వస్తువులును ననంతమైన విజ్ఞాన ములో నంశమాత్రములు గావలెను జీవితములోని వివిధానుభవముల కేకత్వమును ఘటించున దాత్మయని నైయాయికుఁడు చెప్పినాఁడు అట్టి యాత్మయే సర్వానుభవముల కాధారభూతమైన విజ్ఞానస్వరూపము, దాని నొక ద్రవ్యమని మన మనరాదు, ఏలన వ్యవహారప్రపంచమునకు మాత్రమే సరిపోవు భావములను దానికిఁ గల్పించుట యగును, వ్యవ హార ప్రపంచానుభవము అన్నిటికి మూలాధార మదియే కదా! ప్రకృత్య తీతమగు విజ్ఞానమును ప్రకృత్యనుభవములోఁ గలిపినచో నదియొక సాధారణబుద్ధి శక్తిగల వ్యక్తియై, వస్తువులకు వేరైనదగును

(౧) ఆత్మాశ్రయః ప్రకాశః సోఽల్పః అన్నంభట్టు ఆత్మనిర్వచనము జ్ఞానాధి కరణమ్ (తర్కసంగ్రహము పు ౧౮)

(౨) అజ్ఞానాంధకార తిరస్కారకారకాః సకలపదార్థసార్థప్రకాశకాః ప్రదీప ఇవ దేదీప్యమానో యః ప్రకాశకః సా బుద్ధిః

(౩) న్యా వా [illegible]

మన మిచట నొక భేదమును గ్రహింపవలెను వ్యష్టి అంతరికమై శుద్ధమైన విజ్ఞానము వేరు, అరంభాంతములుగల జీవులు వేరు నైయాయికుఁడు ప్రకటించిన యాత్మ, పెంపును, చరిత్రయును మార్పును గలది ఆదిగల దాని కంతమునుగలదనియు, సముచ్చయాత్మక ద్రవ్యము లకు శిథిలత, నాశనము నుండుననియు, నేకము సవిభక్తము నగు వస్తువులకు విచ్ఛిత్తి లేదనియుఁ, జెప్పు హేతువులవలన శుద్ధాత్మ నిత్యతాలక్షణయుక్తమైనదియు, జీవాత్మలకుఁ బరివర్తనము న్నదనియు విశదమొనర్చుచున్నవి జీవాత్మలకుఁ గాంక్షలు, లక్ష్యములున్నను, వానిననుసరించి, ప్రకృత్యవస్థలయెడ వాని ప్రవృత్తులు మారుచుండును వరిచ్ఛిన్న జీవి కొన్ని యవస్థలలోఁ గొన్ని యుద్రేకములను గలిగి, వ్యాప్త వృత్తి రాంతములవలన నేటిప్రవృత్తి కాలములు గలిగియుండును పరిశుద్ధాత్మకుఁ గల నిత్యత, పరిణామావస్థలలో నున్న జీవాత్మలకుఁగలదనుకొనుట యొప్పదు వ్యావహారికముగాఁజూచిన స్థిరములుగాఁ గన్పట్టుచున్న జీవాత్మల కట్టి స్థిరత, బాహ్యకారణములచే వచ్చినది పరిమితాలయములు గల జీవాత్మలసంఖ్య యనంతము, జీవాత్మలయొక్క ప్రత్యేకత, తాత్కాలిక తాటస్థ్యమనియు, మర్త్యత్వశాపము తొలఁగినంతనే, యీ లోపమును బోవుననియు నైయాయికుఁడు చెప్పినప్పాడాతని సృష్టి సర్రిమము గానే ప్రకాశించినదని చెప్పవచ్చును బద్ధముక్తావస్థలలో నెందున్నను, నాత్మయొక్క మూలము, సహజమునైన లక్షణము నిత్యము నబాధితమునై యుండవలెను ఆత్మ స్వరూపము మన జ్ఞానమున కతీతమైనదగుటచే, బుద్ధి చిత్త సంకల్పాదుల విడిచి చూడఁగా మానవవ్యక్తియందు మిగులునది శూన్యము మాత్రమే యని తోఁచును అనిత్యవిషయగుణములకు నిత్యము యథార్థమునైనదే యాధారమని నైయాయికుఁ డూహించినది యుక్తమే జీవాత్మకు వస్తుసంబంధమే శుద్ధాత్మ స్వభావమును మఱుగుపరచుచున్నది మనజీవాత్మ, పదార్థ సాహాయ్యముచేఁ బ్రకాశించుటలేదు చైతన్యము నిత్యమైన దనుటలో నైయాయికుఁడు సత్యమునే పలికినాఁడు, కాని, అది జీవాత్మ యని పొరపడినాఁడు జీవాత్మకుఁ బూర్వజన్మజ్ఞానము లేదు, అవిచ్ఛిన్నవిజ్ఞానమును లేదు మనలో నంతర్వర్తియైయున్న యాత్మ సర్వగతమైనదే, కాని వస్తుగుణములనుగూర్చి భావములను గ్రహించుచున్న జీవాత్మశక్తి, వస్తువులపై

నాధారపడుచు మార్పునొందుచు, జడపదార్థస్వభావమును గొంత గలిగి యున్నది స్వచ్ఛాత్మస్వరూప మవిచ్ఛిన్న ప్రవృత్తి కలది, దానికి జరామృత్యువులు లేవు కాని మనస్సు, దాని నిలయమైన దేహము, తత్సహచరములైన యింద్రియములవలెను, భిన్నలక్షణయుక్తమైనది. జీవాత్మల యనుభవము భిన్నమైన దగుటకుఁ గారణము భిన్నమనస్సులతో వానికిఁగల సంబంధమే మనస్సంబంధమునుండి జీవాత్మ విడివడినచో నప్పుడు సర్వవస్తువు లేకకాలముననే విజ్ఞానమునఁ బ్రకాశించును అప్పుడు సర్వజీవాత్మల యనుభవము నొకే యాత్మరూపములని బోధ పడును అప్పుడు జీవాత్మ, తాను జీవించుచున్న దేశకాలపరిస్థితుల ననుసరించి, యొక విలక్షణమైన దృష్టిని వికసింపఁజేసికొని, సర్వాత్మ భావమును బొంది సర్వానుభవ మేక కాలమునఁ గాంచఁగల్గును జ్ఞానమే యాత్మ, వస్తువులన్నియు బరిణామవశమున నొకే యాత్మయొక్క విశిష్ట రూపము లను వేదాంతవాదమును విశ్వనాథుఁడు సమర్థించినాఁడు ౧

జ్ఞానస్వరూపమువలన, జీవాత్మయొక్క పృథక్త్వము నిత్యలక్షణము గాదని విశద మగును ప్రత్యాత్మయు నొక విశిష్టమనస్సంబంధము గలిగి, చూచుచున్న యనుభవప్రపంచములు సమానములని మనము నిశ్చయింపఁజాలము ప్రత్యాత్మకొక్క ప్రత్యేకప్రపంచ మున్నచో, నెన్నియాత్మలున్నవో యన్ని ప్రపంచము లున్నవను తత్త్వము సిద్ధించును ప్రపంచము భావకల్పితమను సిద్ధాంతమునకు వైముఖ్యమును న్యాయము ప్రదర్శించి మన మందర మెఱిగిన యేక ప్రపంచమున్నదని పలికినది అనఁగా, మనము దేశకాలావధులను దాటి, తాత్కాలిక పృథక్త్వముల నధిగమించి, యనంతము నవిచ్ఛిన్నమునగు రంగమునఁ బ్రవేశించు చున్నామని యర్థము సకలజ్ఞానము నందు నవిలంఘ్య

---

(౧) నన్వస్తు విజ్ఞానమ్ ఏతత్ ఆత్మా తస్య స్వతః ప్రకాశరూపత్వాచ్చేతనత్వమ్ జ్ఞానసుఖాదికం తు తస్యైవాకారవిశేషః, తస్యాపి భావత్వాదేవ క్షణికత్వం పూర్వపూర్వ విజ్ఞానస్య ఉత్తరవిజ్ఞానే హేతుత్వాత్ (సిద్ధాంతముక్తావళి ౪౫) ఆత్మయే జ్ఞానము అది జ్ఞాన స్వరూపమని దాని స్వయంప్రకాశకత్వము వలనఁ దెలియును ఈ యా వస్తువుల జ్ఞానమును సుఖాది జ్ఞానము నాత్మయొక్క విశేషరూపములు అవి దృశ్యములు కావున ననిత్యములు, పూర్వమానసిక దశ లుత్తరదశలకుఁ గారణము లగుచున్నవి

మగు నొక లక్షణమున్నది తెలియుట యను లక్షణముగల యాత్మ పరిచ్ఛిన్నము కాఁజాలదు జీవాత్మకును జగత్తునకును సంబంధ మచంచల మైనది గాదు పరిచ్ఛిన్న విజ్ఞానము సమగ్రము కాదు, అందుచే నది యాత్మసంతృప్తి లేనిది పరిచ్ఛిన్న విజ్ఞానము నిత్యమును స్వయం సంస్కారము నొందుచుండు లక్షణమును గలిగియున్నది మానవ విజ్ఞానము విచక్షణాత్మకము, దానికి వేరైయున్న జడాచల జగద్విషయ ములను దాను గాదని త్రోసివేయుచుండును విజ్ఞానమునకు బాహ్య మైనదెల్ల నిజముగా నట్టిది గాదు మన మున్న స్థితిలోఁ దృప్తినిగాంచ లేకుండుటే, మన ముండవలసిన స్థితికి సూచకము బాహ్యప్రపంచము నధిగమించి పోవుటకుఁ జేయు యత్నమంతయు దాని మూలాధార సత్య మును గనుఁగొనుటకే, అది పరమ విజ్ఞానము, దానిలోఁ జరని వెవ్వియు నుండవు శుద్ధాత్మకును జీవాత్మకును నైయాయికుఁడు భేదము నంగీక రించును, భావవిశ్వాసములచే జీవాత్మ శుద్ధాత్మయొక్క సగుణరూపమే వి క్షణమందైనను, మనము జీవాత్మ లక్షణములను దెలియవలెనన్నచో, దాని గతచరిత్రము, దాని దేశకాలపరిస్థితులు, దాని యవిచ్ఛిన్నత, మున్నగు వాని వలననే తెలియఁగలము ఈ ప్రత్యేక లక్షణము లన్నియు శుద్ధాత్మకు వేరైనవనియుఁగాని దానిపైననే యాధారపడి యున్నవనియు నైయాయికుఁ డంగీకరించును జీవాత్మ నానాత్వము తాత్కాలిక గుణాదుల సంపర్కము వలనఁ గలిగినదనియు, నాత్మయొక్క యథార్థస్వరూపమును దెలిసికొన్నచో నానాత్వము పోవుననియు విశద మగును వ్యావహారికానుభవము ననుసరించి చూచినచో ననేకాత్మ భావము గోచరించును కాని పారమార్థిక దృష్టితోఁ జూచినచో నానాత్వ మున కతీతమైన యేకత్వము గోచరించును పరమాత్మ యేకముకాఁ జాల దేలన భిన్నములగు నాత్మల యనుభవమునకు భేదము లేకుండఁ బోవునను న్యాయసిద్ధాంతము సమంజసము కాదు, ఏలన జీవాత్మల నానాత్వమును మేము కాదనలేదు అనేక మానసము లనేకాత్మల కవకాశ మిచ్చును, అనేకాత్మలు తమ ప్రవృత్తుల వలన లోకమును గల్పించును జీవాత్మలకుఁ బ్రపంచముయొక్క వివిధ రూపముల జ్ఞాన ముండఁ జాలదు కాని సర్వప్రపంచ సర్వతోముఖానుభవమును గలిగియుండు నొక్క యాత్మయైన నుండవలెనని శ్రీధరుఁడు రచించినాఁడు. అట్టి

యాత్మకు సర్వవిషయములతో సామాన్య సంబంధముండదు సర్వవస్తువులతో నవినాభావ సంబంధమును సర్వవస్త్వాధిపత్యమును దానికుండును ౧ సారాంశ మేమనఁగా నిన్ని యాత్మలు లేవు! ఆత్మ యొకటే నానాత్వమంతయు వవ్యవహార సంబంధములచేఁ జూపట్టునదే

సర్వవ్యాపియైన విజ్ఞానస్వరూప యాథార్థ్యమును లేక నేకైకాత్మ స్వరూపాస్తిత్వమును సమర్థించుటచే జగత్తు భావకల్పితమను సిద్ధాంతము నామోదించుట కాఁజాలదు ద్రష్టృదృశ్యములతోఁ గూడిన జగత్తున కాధార మేకైకస్వరూపమైన పరమాత్మయని చెప్పుటచే, జీవకోటి జన్మించుట కనేక యుగముల పూర్వమే తమ వ్యాపారముల నెరపుచుండిన సూర్యచంద్ర భూమ్యాదిమండలము లసత్యములని చెప్పుట కాఁజాలదు

విజ్ఞానము కేవల మాత్మగుణ మని చెప్పినంతకాలము న్యాయము మన యనుభవముల కర్థమును నిర్ణయింపఁజాలదు, ఆత్మ యనఁగా సర్వాంతర్యామియైన విజ్ఞానస్వరూపమని నిశ్చయించినఁగాని మన యనుభవ మర్థవంతము కాఁజాలదు బాహ్యజగత్పరిస్థితులవలనఁ గొన్ని భావములు విశ్వాసములును జనించి, మానవస్వభావ స్వరూపముల నిర్ణయించుచున్న వను న్యాయవాదము యుక్తమైనదే కాని యీ మానవస్వభావము సర్వవిజ్ఞాన యాజమాన్యము కలది కాదు అది దృశ్య పరంపరాగతమగు విజ్ఞానాంశస్వరూపము మాత్రమే జీవనానాత్వమున కుఁ గారణము భౌతిక జగత్సంబంధమే జీవాత్మలు జడపదార్థమునఁ దగుల్కొనియున్నను నాంతరంగికముగా శుద్ధాత్మ భావముఁ బొందయత్నించుచున్నవి పరిపూర్ణసిద్ధిఁ గాంచిన జీవు లాత్మతేజోగ్నిలోఁ గ్రాగి, దేహబంధము లను ధూమములు విడిచినవెనుక స్వచ్ఛప్రకాశమును గాంచుచున్నవి దీని ననుసరించి, సిద్ధాత్మ లనఁగా శూన్యస్వరూపు లనియు నర్థముకాదు ముక్తావస్థలోనున్న జీవులవిషయములో నేకత్వ నానాత్వ భేదమేలేదు మనము న్యాయదర్శనము యొక్క ప్రధానోపదేశములను, వైరుధ్యములఁబాపి, సమన్వయ మొనర్చినచో, నిట్టి

---

(౧) న్యాయకందళి । పు ౭౮

నిర్ణయమునకు వచ్చుట కవకాశమున్నది. న్యాయము లీ యవకాశ మున్నదని యెఱుఁగఁజాలరైరి.

౨౪ — ధర్మశాస్త్రము

సంకల్పమునకును బుద్ధికిని విస్పష్టమైన భేదమున్నదని న్యాయశాస్త్రకారులు విశదీకరించియుండలేదు. బుద్ధి వస్తుజ్ఞానము నిచ్చినవెనుక దానినిగూర్చి పనిచేయుటకు బయల్పడు నిచ్ఛాశక్తి సంకల్పమునట్లే తన కెదుటనున్న వస్తువులను గ్రహించి, వానినిగూర్చి యాలోచించు కేవల నిష్క్రియారూపమును బుద్ధియనుకొనుట యుక్తము కాదు. జ్ఞానమంతయు నుద్దేశపూర్వకమైనది. అందువలననే వస్తువులను మనము తెలిసికొనుచునే, వాని యందిష్టానిష్టము లుపలక్షించి, వానిని సాధించుటకుఁగాని తిరస్కరించుటకుఁగాని కోరిక లేర్పడును. ఒక వస్తువునుగూర్చి మన మాలోచించినపుడు, దానివిలువ [illegible] కట్టుచు, దానివలనఁగల ప్రయోజనమును నిర్ణయింపఁజూతుము. ధర్మశాస్త్రము జీవితము యొక్క వ్యావహారిక ప్రవృత్తికనఁగా, నుద్దేశపూర్వక ప్రవృత్తికి సంబంధించినది.

కొన్ని న్యాయగ్రంథములలో సంకల్పప్రవృత్తి వ్యాపారమును గూర్చి వివరణముచేయఁబడెను. విశ్వనాథుఁ డిచ్ఛ కనేక కారణములను జెప్పెను[1]. అసాధ్యవిషయములను మనము కోరము. చంద్రునికొఱ కేడ్చువారు బిడ్డలే. సాధారణముగా మనకుఁ బొంద సాధ్యములగు వస్తువులనే కోరుదుము[2]. మఱియు సంకల్పములోనున్నవి కోరఁదగినవై, కర్త కుపయోగకరములై యుండును[3]. మన మాత్మహత్యచేయ సంకల్పించినప్పుడైనను నొక ముల్లును మాంసములోఁ గ్రుచ్చింపఁజూచునప్పుడైనను, కొంత ప్రయోజనసిద్ధిని మన మాశింతుము.

---

(౧) సిద్ధాంతముక్తావళి (పు ౧౪౬ ౧౫౦)

(౨) కృతిసాధ్యతాజ్ఞానము

(౩) ఇష్టసాధనతాజ్ఞానము

కర్తకు సంబంధము లేనిదానికి దేనికిని విలువలేదు. కర్త, ఆత్మ హత్యాదికార్యములు తనకు శ్రేయఃప్రదములని తన మనస్సహజావస్థలో నున్నప్పుడు నిశ్చయించును ౧. అనంతర మెట్టి యభిప్రాయమున కవకాశమున్నను, సంకల్పకాలములోఁ గోరినవస్తువు ప్రయోజనకారి యనియే తలఁపఁబడును. ఒక కార్యక్రమమును మనము నిశ్చయించుకొనునప్పుడు, దాని భిన్నఫలితముల కవకాశములనుగూర్చి యాలోచించి, యొక నిశ్చయమునకువచ్చి, దానివలన నధికదోష ముండదని భావింతుము ౨. ఒక విషయమువలన నధికప్రమాద ముండునని తోఁచిన యెడల దానికొఱ కెట్టి ప్రయత్నమును జేయము. ఇట్టి నిశ్చయము నందు భిన్నఫలితముల పరిశీలనము గలదు.

సహజసిద్ధములై, అప్రయత్నముగాఁ జేయఁబడు కర్మలకు స్వేచ్ఛాధీనత్వము లేనికారణముచే ధర్మమీమాంస కివి యుక్తములు గావు ౩. బాహ్యమునుండి ప్రవాహవేగమునఁ బైఁబడు రాగద్వేషముల కాత్మ బద్ధము కాదు. ఆత్మ స్వయముగా విజ్ఞానహీన మైనదైనచో, రాగద్వేషాదులను పాశములు దానిని బంధించి యీడ్చునని యనుకొనవచ్చును. ఆత్మకుఁ గ్రియాశక్తి పరిశీలనశక్తి నిర్ణయశక్తియుఁ గలవని నైయాయికుఁడు తలఁచెను. దీని యర్థ మేమనఁగా నాత్మ యమోఘస్వాతంత్ర్యము గలది ౪. పురుషకారమున కేమియు స్థానము లేదనియు, సర్వభావములకును దైవమే కారణ మను భావమును వాత్స్యాయనుఁడు ఖండించెను. మానవసంకల్పము క్రియాసమర్థమే, దైవసంకల్పానువర్తియై పనిచేయును. సంకల్పము కారణశూన్యమై పనిచేయునని వాత్స్యాయనుఁడు విశ్వసింపఁడు ౫.

---

(౧) రోగదూషితచిత్తః

( ) బలవదనిష్ట అననుబంధితేఃజ్ఞానము ఈ భావము సంశయాస్పదమైనది. ఇనిష్ట అజనకత్వజ్ఞానము కాని అనిష్టజనకత్వజ్ఞానాభావముకాని కావలయును. విశ్వనాథుఁడు రెండవదే యుక్తమని భావించెను.

(౩) జీవనయోని పూర్వకము

(౪) న్యా. భా. ౪. ౧, ౧౯ — ౨౧

(౫) న్యా. భా. ౪, ౧ ౨౦ — ౨౧

సర్వకార్యములకును సుఖప్రాప్తియు, దుఃఖపరిహారమును ప్రయోజనములై (౧) యున్నవి. క్లేశకారణమైన దుఃఖము, ఆత్మ సహజశాంతిలో లేదని సూచించును. సుఖప్రాప్తికాదు, దుఃఖవిముక్తియే యుత్తమశ్రేయము, ఏలన సుఖమెల్లప్పుడును దుఃఖమిశ్రితము. (౨) అప్పుడప్పుడు సౌఖ్యలేశము లున్నను, సంసారము దుఃఖమయము. సంసార విముక్తియే పరమశ్రేయము. 'దుఃఖము, జన్మము, కర్మ దోషములు, దురభిప్రాయములు, వీనిని కడదాని మొదలుకొని వెనుకగా నాశనము చేయవలెను (౩). దుఃఖము జన్మఫలితము, జన్మము ప్రవృత్తి ఫలితము. ప్రవృత్తి, మంచిదైనను, చెడ్డదైనను, సంసారమునకు బంధించి, నీచోన్నత జన్మములకుఁ గారణమగును. దేహధారిత్వము దౌర్భాగ్యమని నైయాయికులు నమ్ముదురు. 'మనుష్యుని యాత్మకు రోగము వంటిది కర్మ; రాగసంజాతము' అని చెప్పిన నోవలిస్ భావముతో నాతఁడేకీభవించును. ప్రవృత్తి యంతయు రాగద్వేషమోహములచే జనించును. ద్వేషములో నీర్ష్య, క్రోధము, దౌర్జన్యము, ప్రౌఢ్యము ఇమిడియున్నవి. రాగమునందు, దురాశ, వ్యామోహము, సంపత్తి కాంక్ష మున్నగున వున్నవి. మోహమునందు, దురభిప్రాయము, సంశయము, గర్వము, శ్రద్ధాలోపము నున్నవి. మోహము మిక్కిలి

---

(౧) న్యాయభాష్యము ౧, ౧, ౨ మఱియు న్యాయభా [illegible] (౪) ౧, ౧, ౨౧

(౨) సర్వదర్శన సంగ్రహము, ౧౧ [illegible] ఉద్యోతకరుఁడీ [illegible] సూచించాడు. సుఖము లేనిచోఁ బుణ్యము వ్యర్థమగును. దుఃఖనివృత్తియే పుణ్యఫల మనరాదు. ఏలన నప్పుడు పుణ్యఫలము కేవల [illegible] నిత్య జీవితములోఁ బ్రవృత్తి రెండు విధములు, ఒకటి కామ్యసిద్ధికై ప్రవృత్తి, రెండవది కాంక్షితసిద్ధి నిర్మూలనాత్మకము కాదు [illegible] మఱియు సుఖము లేకున్నచో సుఖదుఃఖము [illegible] సుఖము లేదున్నచో మోహ [illegible] (న్యాయవా ౧౧ ౨) శ్రీధరుఁడు [illegible] ఆనందానుభవమున్నది. [illegible]

(౩) న్యాయసూ ౧, ౧, ౨ [illegible] (న్యాయకందళి [illegible])

గర్హింపఁదగినది, ఏలన నదియే రాగద్వేషముల నుదయింపఁజేయునది [౧] ఈ దోషములవలన మన మాత్మ కిష్టానిష్టములు లేవని యెఱుఁగక రాగద్వేషవశుల మగుచుందుము ఆత్మయొక్క స్వభావమును గూర్చియు సుఖదుఃఖాదులను గూర్చియు మిధ్యాజ్ఞానము వలన నీ దోషములు జనించుచున్నవి పరమార్థమైన నిత్యమోక్షమును బొందుటకు దోషాభిప్రాయములతో నారంభించి దుఃఖ మంతముగాఁగల గొలుసును విచ్ఛేద మొనర్పవలెను దోషజ్ఞానము నశించుటతో దోషములు నశించును వాని నాశనము తోఁ బ్రవృత్తికి స్థానముండదు గనుక జన్మావకాశమును బోవును జన్మరాహిత్య మనఁగా దుఃఖనాశనము, దానికే యఖండానందము నామాంతరము [౨] మన మెంతకాలము ప్రవృత్తిలోనుందుమో యంతకాలమును రాగద్వేషములుండి, పరమశ్రేయ స్సముపార్జనమున కాటంకము లగును దుఃఖద్వేషమును ద్వేషమే సుఖానురాగమును రాగమే యగును గాన నివి యున్నంతకాలము నుత్తమగతి లభించు నవకాశము లేదు

భేద బుద్ధి నణఁచివేయుమని నైయాయికు నుపదేశము, దోషవిముక్తుఁడైనవాని ప్రవృత్తి పునర్జన్మహేతువు గాదని యాతఁ డంగీకరించును [౩] జీవన్ముక్తులైనవారు దేహావసానపర్యంతమును గర్మ చేయుచునే యుందురు అట్టి కర్మ వారిని బంధించదు మనము మన వ్యక్తిత్వమున కంటిపట్టుకొని, యింద్రపదవి, బ్రహ్మపదవి మున్నగునవి కావలెనని సత్కర్మాచరణ మొనర్చినను, మనము సంసారబద్ధులమై యుండకతప్పదు భేద బుద్ధి సంపూర్ణముగా నశించుటే సంపూర్ణమగు శ్రేయము

సమ్యక్ జ్ఞాన సంపాదనమువలననే సంసారము తొలఁగిపోదు దేహాత్మసంబంధ కారణమైన కర్మ సంస్కారము పూర్తిగా హరించవలెను, పునస్సంబంధహేతు వెయ్యదియు నుండరాదు [౪]

---

(౧) ౪, ౧, ౩౯

(౨) న్యా భా ౪, ౨, ౬౭ ౪, ౧, ౬౮ ౪ ౨, ౧

(౩) న్యా॥ సూ॥ ౪, ౧, ౬౪ (౪) ౪, ౧ ౧౯ ౨౧

తాను వేరను భావమునుండి విముక్తియే పరమశ్రేయము గావున, దానికిఁ దోడ్పడు ప్రవర్తనమంతయు యుక్తమైనది, విరుద్ధ మెల్ల నయుక్తము ప్రవృత్తులు మనోవాక్కాయ రూపములు, ఇందొక్కొక్కటియు మంచిదో చెడ్డదో కావచ్చును ౧ మంచిచెడ్డల నెఱిఁగియుండి దుష్కర్మను సంకల్పించుట ధర్మద్రోహ మగును ఉత్కట రాగప్రభావ వశులమై, పాపమువలన జనించు దుఃఖముల నెఱుఁగఁజాలక సుఖలాలసులమై చరింతుము ధర్మవిహిత కర్మాచరణమువలన, దేహేంద్రియాదులకు వేరైన యాత్మస్వభావమును వివేకించుశక్తి మనకు లభించును మనము సంపాదింపవలసినదని పునరుక్తిగాఁ జెప్పఁబడిన యథార్థజ్ఞాన మనఁగఁ, గేవల బుద్ధిచే గ్రహించుట కాదు అది జీవిత వైఖరిగా నేర్పడవలెను దోషజ్ఞానమును స్వార్థపరతయును సాధారణముగాఁ గలిసియుండును ౨ యథార్థజ్ఞానమును స్వార్థరాహిత్యము నవినాభావసంబంధము గలవి ఈ యథార్థజ్ఞానము గ్రంథాధ్యయనమువలన లభింపదు, అది ధ్యానము వలనను, ధర్మానుష్ఠాననిష్ఠాధిక్యము వలనను, లభించును ౩ అధ్యయన మననములతో పాటు యోగాభ్యాసమును జేయవలయును ౫ అధ్యయనము, తత్త్వ విచారణ, ధ్యానము ముఖ్యములని యుద్ద్యోతకరుఁడు చెప్పెను ౬

---

(౧) ౧, ౧, ౧౩ దానము, రక్షణము, సేవయు యోగ్యశారీరక క్రియలు హింసా చోరత్వ జారత్వములు, అయోగ్యములు, సత్యవచనము, ప్రయోజనాత్మక [illegible] సంభాషణము యోగ్యవాక్కర్మలు అనృతవచనము పరుష నిష్ప్రయోజన దూషణ భాషణము యోగ్యముకానిది ఔదార్యకృపా శ్రద్ధలు యోగ్యమానసిక కర్మలు ద్వేషాసూయావిశ్వాసము లయోగ్యములు

(౨) న్యా వా ౪, ౨, ౨

(౩) న్యా భా ౪, ౨, ౩౮, ౪౧

(౪) న్యా భా ౪, ౨ ౪౬

(౫) న్యా భా ౪-౨, ౪౬ నైయాయికులు యోగము నవలంబించిరి "నైయాయికానాం యోగివరాభిధానానాం" (గుణరత్నసూరి షడ్దర్శన సముచ్చయవృత్తి) అతడు తర్కరహస్యదీపికనుగూడఁ జూడుము [illegible] ౨, ౫, [illegible] క్రింద న్యాయభావమును ప్రకటించెను

(౬) న్యా వా ౧, ౧, ౨

సంసారసుఖములను విడిచి, కామత్యాగ మొనర్చి, కాంతారనివాసము చేయుచు నాత్మాగ్నిలో మన కామకర్మాదులను హోమము చేయవలయు ననియుఁ జెప్పఁబడెను భక్తి శాంత్యానందసాధనముగా నంగీకరింపఁ బడెను భగవానుఁడు మన కర్మలలో జోక్యములేని వాఁడయ్యు, వాని యెడఁ జూపు భక్తికి ఫలితము లున్నవి ౧

ఇతర హిందూమత శాఖలవలెనే, న్యాయమతమును గర్మసిద్ధాంతము నంగీకరించి, మన కర్మల ఫలితములు తప్పక సంభవించునని విశ్వసించును వంటచేయుట మున్నగు కొన్ని కర్మలు సద్యఃఫలితములు గలవి, వ్యవసాయము మున్నగు నితరములకు ఫల మాలస్యముగా వచ్చును మరణానంతరమునఁ గాని స్వర్గప్రాప్తి లేదు కావున, ధ్యాన దైవకర్మాదికము లాలస్యముగా ఫలించునవి ౨ ఫలితములు వచ్చు లోపున ఫలకారణములు నశించవు, అవి ధర్మాధర్మరూపమున నిలిచి యుండును " ఫలసిద్ధియగుటకుఁ బూర్వము మధ్యమదశ యుండును, వృక్షములు ఫలముల నిచ్చుటకుఁ బూర్వమందువలెనే "౩ దానినే యదృష్ట మందురు, అది కర్మరూపమే అందుచే మోక్ష సిద్ధియైన వెనుకఁ గూడ జన్మావసర ముండవచ్చును ౪ ఆత్మలు తా మెట్టి దేహముల ధరించియుండవలెనో పూర్వకృతకర్మల ననుసరించి యుండును ఆత్మకు దేహమే నామకరణముచేయును ఆత్మ మనుజుఁడు కాదు, గుఱ్ఱమును కాదు కాని, మనుజాశ్వ దేహములచే నట్లు పిలువఁబడుచుండును ౫

---

(౧) న్యాయసారము పుటలు ౩౮ ౪౦, ౪౧ సర్వసిద్ధాంతసారసంగ్రహము ౬, ౧౦ ౨౨, ౪౦-౪౪

(౨) ఉద్ద్యోతకరుఁడు వ్రాసినాఁడు సద్యఃఫలితములేని కర్మల విషయములలోఁ గర్మఫలము పక్వ మగుటకుఁగల యాటంకములవలన నట్లగుట లేక కర్మ వాసనలు ఫలించుట కనుకూలపరిస్థితులలోపమో, లేక యొక వ్యక్తియొక్క కర్మతో సమానకర్మగల వారి కర్మవాసన లాటంకము కలుగఁజేయ వచ్చును విహాయ కారణము లగు పుణ్యపాపము లాకాలమున లేకుండవచ్చును న్యా॥ వా॥ ౩ ౨ ౬౦

(౩) న్యా భా ౪ ౧ ౪౭ ౪ ౧ ౪౪ ౪౭

(౪) న్యా భా ౩ ౨ ౬౮

(౫) న్యా భా ౩, ౧, ౨౬

న్యాయవైశేషిక తత్త్వము సూక్ష్మదేహమున్నదని విశ్వసింపదు అణురూపము నతీంద్రియమునగు మనస్సహాయమున నాత్మ దేహాంతర ప్రాప్తిఁ బొందుచుండును ఆత్మల కనంతవ్యాప్తి కలదు కావున మనస్సు జన్మాంతరములనుబొంది వివిధదేహములలోఁ బ్రవేశించుచుండును

ప్రకృతి పురుషసముచ్చయాత్మకమైనదే యథార్థజగత్తు ప్రకృతి పురుష (ఆత్మ) కల్పితము గాదు దేవుఁడే ఆత్మల కనుభవానుగుణ్యముగా నుండురీతిని ప్రకృతిరూపమును సృజించెను ఆత్మలకును ప్రకృతికిని సామరస్యముండుటకుఁ గారణము దైవకల్పనమే

౨౩ - దైవతత్త్వము

న్యాయసూత్రములందు భగవంతుఁడు కాకతాళన్యాయముగాఁ జేర్చొనఁబడిన కారణమునఁ బ్రాచీన న్యాయసిద్ధాంత మాస్తికము గాదను వాదమును కవకాశ మిచ్చుచున్నది (౧) దైవనిమిత్తధర్మమును న్యాయసూత్ర ముదాహరించినది (౨) వాత్స్యాయ నోద్ద్యోతకర విశ్వనాథులిదే న్యాయమత మనిరి వాచస్పత్యుదయన వర్ధమానులు, భగవంతుఁడు జగదంతర్వర్తియగు కారణమును వేదాంతవాదమునకు విమర్శనమని యభిప్రాయ మిచ్చిరి మానవుఁడు తన కర్మానుగుణములైన ఫలితములను బొందుట లేదనియు నందుచే సర్వఫలము లీశ్వరసంకల్పము ననుసరించి వచ్చుచున్నవనియుఁ జెప్పు నాక్షేపణమునకు మానవుల కర్మలకు ఫలము లీశ్వరాదేశమున, నీశ్వర సాహాయ్యమునఁ గలుగుచున్నవని నైయాయికుని సమాధానమై యున్నది ఆత్మ సర్వద్రష్ట,

---

(౧) న్యాయ వైశేషికమూలగ్రంథములు దైవాస్తిత్వము నంగీకరించియుండలేదు కొంతకాలము పోయిన వెనుకనే ఆస్తికతయందుఁ బ్రవేశించినది కాని రెంటిలో నేదియుఁ గూడ దేవుని ప్రకృతికర్తగా నెవరించి యుండలేదు (గార్బే ప్రాచీన భారతీయ తత్త్వశాస్త్రము, పు ౨౩) మూరు పండితుఁడు ప్రాచీన న్యాయ మాస్తికత గలదో కాదో చెప్పఁజాలననెను (మూలసంస్కృత గ్రంథములు, వాల్యూము ౩, పు, ౧౩౩) (౨) ౪ ౧, ౧౯-౨౧

సర్వజ్ఞాత, సర్వానుభవాధిపతి యని చెప్పుటచే వాత్స్యాయనుఁ డాస్తిక తను సమర్థించు చున్నాఁడు. ఈ వర్ణనము జీవాత్మసంబంధమైన దైనచో నర్థరహితమగును (౧). అనంతర నైయాయికులును వైశేషికులును బహిరంగాస్తిక్యమును బ్రకటించి, ఆత్మసిద్ధాంత వివరణ సందర్భమున దైవస్వరూపమును గూర్చి చర్చింతురు. ఆత్మలు రెండు రకములనియు నొకటి మానుషము రెండు దైవము నని యన్నంభట్టు చెప్పినాఁడు. దైవాత్మ లేక పరమాత్మ యేకము, సర్వద్రష్టయుఁగాఁగా మానుషాత్మ లనంతములు భిన్నదేహములకు భిన్నములై యున్నవి, దేవుఁడొక విశిష్టాత్మ, సర్వజ్ఞత్వము, సర్వశక్తియు నాతని గుణములు, వీనిచే నాతఁడు లోకమును క్రమరీతి నడపును. మానుష దైవాత్మలకుఁ జాల భేదము లున్నవి కావున మూలదర్శన కర్తలగు గౌతమ కణాదులీ రెంటి నొకే వర్గమునఁ జేర్చి రనుట యుక్తియుక్తముగాఁ దోఁచుటలేదు. న్యాయదర్శనము యొక్క వ్యావహారిక లక్షణమును, తార్కికాభినివేశమును, దైవాస్తిత్వమును గూర్చి తగినంత శ్రద్ధచూపక పోవుటకుఁ గారణములైనవి (౩).

ఈశ్వరాస్తిత్వమున కుదయనుని కుసుమాంజలి ప్రమాణప్రకటన మొనర్చిన శాస్త్రగ్రంథము. అందు మొదటి ప్రకరణములో సుఖ దుఃఖ హేతుభూతమైన యదృష్టశక్తి యొక టున్నదనుటకుఁ గొన్ని

---

(౧) న్యా భా ౧, ౧ ౯ ౪౧, ౨౧

(౨) తర్కసంగ్రహము, పు ౨౩

(౩) ఉధల్యే యిట్లు వ్రాసెను. దేవుఁడసలే లేఁడను నభిప్రాయముచేఁగాక, తమ దర్శనములకు వ్యవహార ప్రపంచముతోడనే విశేషసంబంధమున్న కారణముచే దైవ విషయము తమ విషయమున కతీతమైనదని నమ్మి యుద్దేశ పూర్వకముగా దైవవిషయ ప్రసంగమును గౌతమ కణాదులు విడిచిపెట్టియుందురు. అందుచే సూత్రకారులు వ్యవహార జగద్విషయములనే పరిశీలించి తదతీత విషయములను సరకుగొనరైరి. ఇది లోపమని నమ్మి భాష్యకారులు దైవాస్తిత్వమును సమర్థింప వీరైన యొక్క శబ్దప్రమాణము వలననే ప్రకటించిరి (తర్కసంగ్రహము పుట ౧౩౬-౧౩౭). న్యాయదర్శనమునకు ముఖ్య లక్షణము తార్కికాభిలాష యగుటచే, దైవవిషయము దానికి ప్రకరణబద్ధమగును. ఒక విషయమును విడిచిపెట్టుట నాస్తికత కాఁజాలదు (కీత్ ఐ యల్ ఎ పు ౨౬౫)

సందర్భములను ప్రకటించియున్నది (౧). ప్రతికార్యము ఒక కారణముపై
నాధారపడియున్నది, అందుచే మన సుఖదుఃఖములకు కారణముండ
వలెను (౨). ప్రతికారణమును పూర్వకారణమునకుఁ గార్యమే, ప్రతి
కార్యము భావికార్యమునకుఁ గారణము. ప్రపంచము అనాది కావున,
నీ కారణకార్యపరంపరకు నారంభము లేదు. అందుచే మన సుఖదుఃఖ
కారణమున కారంభదశను నిర్ణయింపఁజాలము (౩). వ్యక్తిభిన్నత కారణ
భిన్నతను సూచించును. మన మనుభవించు భిన్నభిన్న ఫలము లౌ
కికకారణమును దేవుఁడని కాని ప్రకృతియని కాని చెప్పఁజాలము.
మనముచేయు కర్మలకు సంస్కారములు మిగిలి, కర్మఫలములనిచ్చు
శక్తిగలవై యుండును. 'చిరకాలముక్రిందట చేసిన కర్మ దేదో యొక
అతిశయప్రభావము లేనిదే నేఁడు ఫలమీయఁజాలదు.' సత్కర్మ
వాసన పుణ్యము, దుష్కర్మవాసన పాపము, ఈ రెండును గలసి
యదృష్టరూపమునఁ గర్తయొక్క యాత్మయందు నివసించును, కాని
కర్తకు సుఖదుఃఖము లిచ్చు వస్తువులందుఁగాదు. అనుగుణమైన
దేశకాల వస్తువులు గలిగినపుడీ యదృష్టము కర్మఫలముల నిచ్చును.
పుణ్యపాపము లవిచ్ఛిన్నములై యుండుటకుఁ గారణ మదృష్టశక్తి
శక్తిగల దగుటయే. ఆత్మలకు దేహములతో సంబంధము ప్రకృతి కాంట
సిద్ధముగాదు. ప్రకృతిధర్మములో ధర్మసూత్రము వచ్చి ప్రవేశించును.
భిన్నాత్మలు భిన్నానుభవదశా భేదము లుండుటకుఁ గారణ మదృష్టభేదము.

అణువులలోఁగల సహజక్రియాశక్తిచేతను, ఆత్మలలోఁగల
యదృష్టముచేతను, విశ్వసృష్టి యేర్పడెనను ప్రాచీన వైశేషిక
వాదమును సమర్థించినంతవరకు నుదయనుఁడు న్యాయవైశేషికగ్రంథలకు

---

(౧) ... [illegible]
... హేతు ... [illegible]

(౨) ౧ ...

(౩) ... అదృష్టము ... [illegible]
౪ ౧, ౨ ౨)

(౪) ౧...

(౫) ౧...

విధేయతనుజూపెను కాని, జడాత్మకమైన యదృష్టమువంటి యొక శక్తి కార్యములకుఁ గారణము కాఁజాలదనియు, నదృష్టప్రవృత్తిని, సక్రమముగ నడపు నొక యీశ్వరుఁ డున్నాఁడనియు వాదించుటలో నాతఁడు తన పూర్వుల భావముల నతిక్రమించెను (౧) అణువులవలనను, కర్మశక్తివలనను, జగదుత్పత్తి సమర్థింపఁబడదు స్వభావసిద్ధముగా నణువులు క్రియాసమర్థములగుచో నట్టి సామర్థ్య మెల్లప్పుడు నుండవలెను అణుప్రవృత్తికిఁ గాలశక్తి కారణమైనచో, నట్టి యచేతనధర్మయుక్తమగు కాల మెల్లప్పుడు క్రియాపరతంత్రమైనఁగావలయు లేదా యెల్లప్పుడు నిష్క్రియాత్మకమైనఁ గావలయును లేగదూడపోషణమునకై గోక్షీరము స్రవించు ననుమాట మిచట సరిపోదు తెలసి, మృతిపొందిన గోవు నుండియు క్షీరము స్రవించవలెను కావున నొక యచేతనశక్తికిఁ బ్రవృత్తి యున్నచో, నాప్రవృత్తి కింకొక చేతనవ్యక్తి కారణమై యుండవలెను జీవాత్మ కదృష్టముపై నాధిపత్య ముండఁజాలదు, ఏలన నున్నచో, నకాంక్షితదుఃఖసిద్ధి నది వారించియుండును అందుచే నచేతనమగు నదృష్టధర్మము, దేవు నాదేశము ననుసరించి ప్రవర్తించును, కాని దేవుఁడు దానిని సృజించను లేదు, దాని యమోఘ గమనమును మార్పు చేయనులేఁడు, కాని దానివ్యాపారమును జరుగనిచ్చును ఈ విధముగా నీశ్వరుఁడు మనకుఁ గర్మఫలప్రదుఁడు

ఇతర హేతువుల నుదయనుఁ డిట్లొక శ్లోకములో సంగ్రహించినాఁడు "కార్యములవలనను ఆయోజనధృత్యాదుల వలనను సంప్రదాయసిద్ధ కళలవలనను, ప్రమాణములవలనను, శ్రుతులవలనను, వాని వాక్యములవలనను, సంఖ్యావిశేషములవలనను, నిత్యుఁడు సర్వజ్ఞుఁడు నగు నీశ్వరుఁ డున్నాఁడని ధ్రువపడుచున్నది"(౨) కారణవాదము మొదటఁ బరిశీలింపఁబడినది భిన్నాంశకల్పితము గావున జగ మొక యుత్పత్తిగలదే, అందుచే దాని కొక కర్త యుండవలెను ఏలన, "ఏకకాలమందున్న కారణపరంపరలతో నిమిత్తములేకుండ తన స్వరూప

(౧) ౧ ౧౯

(౨) కార్యాయోజన ధృత్యాదేః పదాత్ప్రత్యయతః శ్రుతేః । వాక్యాత్సంఖ్యావిశేషాచ్చ సాధ్యో విశ్వవి దవ్యయః ॥

మును స్వతంత్రముగాఁ బొందఁగలేదిదియుఁ గార్యము గానేరదు" జగత్కర్త చేతనుఁడు, "ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తులుగలిగి వీనివలన సర్వ కారణములను బ్రవృత్తిలోఁ బెట్టి నడిపించునుగాని తన్నుఁ జలింపఁ జేయున దేదియును లేనివాఁడు" ఆ యోజనశక్తి వలన సృష్ట్యాది యందు రెండణువులు సంయోగమునొంది ద్వ్యణుకద్రవ్యము లేర్పడును ఈ శక్తి యొక్క కర్తను సూచించును శ్రుతి యనఁగా నీ యుద్ధృతమైన ప్రపంచ మాతని సంకల్పశక్తిపై నాధారపడియున్నది శ్రుత్యాదేః యనుచో 'ఆది' శబ్దమువలన నాతఁడు ప్రళయకాలుఁడనియుఁ దెలియును ఈశ్వరుఁడు లోకమును సృజించి, లయమొనర్చి, తిరిగి సృజించును సంప్రదాయసిద్ధకథలు బుద్ధిమంతుఁడైన యొక కోవిదుని సూచించును వేదముల యధికారము వేదకర్త వానికిచ్చి యున్నాఁడు ఉదయను నభిప్రాయములో వేదము లితరవస్తువుల వలెనే సృష్టిలయవశములైన అనిత్యవస్తువులు ఇప్పటికి నవి జ్ఞానాధారము లగుటకుఁ గారణము వాని కర్త యీశ్వరుఁ డగుటయే (౧) మఱియు శ్రుతియే జగత్కర్తను మనకుఁ దెలుపుచున్నది మఱియు వేదములు వాక్యయుక్తములు గావున, వానికి కర్త యుండవలయును, అతఁడు దేవుఁ డొక్కఁడే కావలయును సంఖ్యావిశేషవాదములోని భావ మేమనఁగా, ద్వ్యణుకపరిమాణము, అణుపరిమాణద్వయమువలనఁగాక, దానికిఁ గారణములగు నణువుల ద్విసంఖ్యవలనఁ గలిగెను ఈ ద్వంద్వ సంఖ్యాజ్ఞానము బుద్ధ్యపేక్ష గలది, అందుచే సృష్ట్యాదియందు రెండణువు లేకలసి ద్వంద్వములగుటకుఁ గర్త యొక విజ్ఞానసముద్రుఁడై యుండవలెను ఈశ్వరాస్తిత్వము ప్రత్యక్షవిషయము కాదు కావున సహేతుకము కాదను నాక్షేపణము నుదయనుఁడు ఖండించినాఁడు కనబడని వస్తువు లేదనుట, యనఁ గొకప్పుడు కనబడి యిప్పుడు కనబడకున్న వస్తువునకే చెల్లును ఇంద్రియాతీతవిషయము లట్టివి కావు ప్రత్యక్షము వలన దైవాస్తిత్వమును నిరూపింపఁజాలమనియే యనుము చెప్పఁగలము ఆ వస్తుభావాభావముల ననుమానముతో సంబంధములేదు (౩) శబ్ద

(౧) ౫ ౧

(౨) ౪, ౧

(౩) ౩, ౪

ప్రమాణ మాస్తికతను బోషించును ౧ అర్థాపత్తియు, ననుపలబ్ధియు స్వతంత్రజ్ఞాన ప్రమాణములు గావు ౨

నైయాయికుని కీశ్వరుఁడు సచ్చిదానంద రూపుఁడైన సుగుణ మూర్తి, అతని కధర్మమిథ్యాజ్ఞాన ప్రమాదములు లేవు అతఁడు ధర్మ జ్ఞాన సమాధి సంపన్నుఁడు, సృష్టి చేయుటలో నాతఁ డనంతశక్తి సం పన్నుఁడు, కాని జీవుల పూర్వకర్మఫలానుగుణముగ నాతఁడు సృజిం చును ఈశ్వరుఁ డాప్త కర్మఫలుఁడు, లోక సంగ్రహార్థ మాతఁడు కర్మ చేయుచుండును ‘తండ్రి బిడ్డలకొఱకుఁ గర్మ చేయునట్లే, జగత్పి తయుఁ దన సంతతికొఱకై ప్రవృత్తిపరుఁ డగును ” ౩ సత్యమును గూర్చి స్వతఃప్రమాణ యుక్తమైన యథార్థజ్ఞానము కలవాఁడు గావున నీశ్వరుఁడు సర్వజ్ఞుఁడు అతఁడు శాశ్వతచిత్స్వరూపుఁడు, ఏలన నాతని జ్ఞానక్రియ లవిచ్ఛిన్నములు అతనికి స్మృత్యనుమాన జ్ఞానము లవసరము లేదు సామాన్య ప్రజల కరుదుగా లభించు నతీంద్రియ జ్ఞానరేఖయు, నభ్యాసబలముచే యోగుల కుపలబ్ధమగు దివ్యజ్ఞానమును దేవుని కెడతెగని లక్షణమైయున్నది ౪ దేవునికిఁ గామము లున్నవి ౫ దేవుని జ్ఞానము శుద్ధము, నిరవద్యమును అతని యానందమవ్య యము ౬ సృష్టి సమస్యలోని కష్టములు గుర్తింపఁబడెను దోషజ్ఞాన వశమున దుఃఖము నుదయింపఁజేయునదే సర్వప్రవృత్తియు నని చెప్పఁబడెను ౭ తనకుఁ గాని యితరులకుఁ గాని యేదైనఁ గాంక్ష

(౧) ౯, ౮–౭–

(౨) ౩ ౧౫ ౧

(౩) ౪, ౧౮–౨౫ (౪) ౪, ౧, ౨౧

(౫) దేవుని సంపూర్ణజ్ఞానములో మానవుల మిథ్యాజ్ఞానపు మిథ్యాజ్ఞానవిషయములు మున్నవా, అట్లున్నచో దేవునికిఁ గూడ మిథ్యావస్తుదర్శన మున్నదా యను సమస్య నుదయనుఁడు పేర్కొని, దేవుఁడు మానవుల మిథ్యాజ్ఞానములోని మిథ్యాత్వము నెఱుఁగునని సమాధానము చెప్పినాఁడు

(౬) న్యా సూ ౪ ౧ –౧

(౭) ౧ ౧, ౧౮

సిద్ధికై దేవుఁడు సృష్టి కర్మచేసెనా? దేవుఁ డాప్తకాముఁడు కావున నెట్టి స్వీయప్రయోజనముండియు నాతఁడు సృష్టి చేయలేదు ఇతరుల కొఱకుఁ బరితపించు నాతఁడెల్లప్పుడును ప్రవృత్తిలంపటుఁడు, మానవకోటి యందలి ప్రేమచే లోకమును సృజించినాఁడనియు మనము నిర్ణయింప లేము లోకముయొక్క దుఃఖస్వభావ మీ నిర్ణయమునకు విరోధమగును ఈ విమర్శకు నైయాయికుఁడిట్లు బదులు చెప్పును "సృష్టి చేయుటలో నాతని ప్రవృత్తి కేవల మనుకంపాజన్యమే కాని లోకమును సృజింప వలె నను భావ మానందసంధాయికమైనను, జగద్వస్తు స్వభావమునకు విరుద్ధముగా నున్నది సృజింపవలసిన నవుల భిన్నరూప కర్మ ఫలము పరిపక్వమగుటకుఁ గాలవశమున భేదము లుదయించినవి ఇది దేవుని స్వాతంత్ర్యమునకు లోపము గాదు ఏలన, "ఎవనిదేహము వానికి భారము కాదు పైగా నదియొకని ప్రయోజనముల సాధించుట కుపయోగించు" నను సామెత గలదు ౧ దేవుని ప్రవృత్తి కారణాంత రములచేఁ బరిమితమైనది, కాని యీ కారణాంతరముల నాతఁడు కల్పించు కొనినవే ౨ దేవుని లక్ష్యము మానవులకు సుఖము చేకూర్చుట గాదు, మానవులకుఁ బరమార్థము గూర్చుటయే పారమార్థిక లక్ష్యసాధన ముల కొఱకే లోక మేర్పడినది, క్లేశానుభవమున శ్రేయమును, త్యాగ ముచేఁ బరిపూర్ణతను సాధింపనగును నైయాయికులు శైవులనియు, వైశేషికులు పాశుపతులనియుఁ జెప్పుదురు ౩ తన వివేకవిలాసము నందు జినదత్తుఁడు (౧౩-వశతాబ్దమధ్యమకాలము) న్యాయ వైశేషిక వాదులకు శివ డిష్టదైవతమని చెప్పినాఁడు ఉద్ద్యోతకరుఁడు పాశుపత మతస్థుఁడు భాసర్వజ్ఞుఁడు తన ధ్యానములో మహేశ్వర సాక్షాత్కారము

(౧) సర్వదర్శన సంగ్రహము ౧౧ అ (౨) న్యా వా ౪, ౧ ౨౧

( ) చూ గుణరత్నుని షడ్దర్శనసముచ్చయవృత్తి పుటలు ౪౯-౫ మఱియుఁ జూడు హరిభద్రుని షడ్దర్శనసముచ్చయము

అక్షపాదమతే దేవః సృష్టిసంహారకృచ్ఛివః,
విభుర్నిత్యైకసర్వజ్ఞో నిత్యబుద్ధిసమాశ్రయః॥ (౧౩)

రాజశేఖరుని షడ్దర్శనసముచ్చయముఁ (దీనికిఁ గొంచెము పూర్వము) ఈ భావ మునే చెప్పును (చూడు క్రీత్ జె యల్ ఎ పుటలు [illegible])

లభించినదని చెప్పినాఁడు ౧. శివుఁడే పరబ్రహ్మమని యుదయనుఁడు పలికినాఁడు ౨.

న్యాయదర్శ నాస్తికసిద్ధాంతము హిందూవిజ్ఞాన ప్రపంచములో విశేషముగాఁ జర్చింపఁబడినది. సముచిత హేతువాదమున కవకాశము లేనపుడెల్ల నైయాయికుఁ డదృష్టము నుదాహరించుచుండుటను విమర్శకుఁడు గుర్తించియుండును. ప్రాతిపది కాణుసంచలనము, అగ్ని కూర్ధ్వవ్యాప్తి, సూదంటురాయి కినుపముక్క యెడఁగల యాకర్షణమునుగూడ నదృష్టకార్యములని చెప్పఁబడెను. అదృష్టమున నొక హేతుపరిమితిని సూచించును ౩. అదృష్టము నొక విజ్ఞానసహితుఁడగు సారథి, యనఁగా నీశ్వరుఁ డవసరమని గుర్తింపఁబడెను. ఏలన లోకములోని వివిధ తాటస్థ్యముల యద్భుత క్రమవిధానము నీశ్వరుఁడుగాక వేఱొకఁడు నడుపఁజాలఁడు. ఈశ్వరుఁ డొక్కఁడే జ్ఞానేచ్ఛా క్రియాశక్తిసంపూర్ణుఁడు. జీవుఁడు తన క్రియాశక్తిని ప్రళయకాలమునఁ గోల్పోయి, పునస్సృష్టి కాలమునఁ దిరిగి పొందుటకుఁ గారణభూతుఁ డీశ్వరుఁడే. ఉదయన శ్రీధరులు కారణధర్మమున కధికప్రాముఖ్యము నిచ్చిరి ౪. ప్రపంచము కార్యమని నిర్ణయించి, నైయాయికుఁడు ప్రమాణావసరము లేకుండ నంగీకరించును. పశువృక్షాదులు స్వయంప్రకాశములు కావు. అవి పుట్టి, పెరిగి నశించును. వివిధవస్తువు లుత్పత్తి గలవనుట, మొత్తముమీఁద విశ్వమంతయు నుత్పత్తిగలదనుట కాఁజాలదు. ఉత్పత్తిలేని యనేక శాశ్వతపదార్థములు గలవని నైయాయికుఁ డంగీకరించును ౫. బ్రహ్మాండముకూడ మొత్తముమీఁద నట్టిదే కాఁగూడదా? సర్వకార్యములకు ముఖ్యకారణము లుండవలెనా? నైయాయికుఁడు ప్రకటించిన కారణ

---

(౧) న్యాయసారము॥ పు ౩౯

(౨) కుసుమాంజలి॥ ౨ ౪

(౩) తన న్యాయమంజరిలోఁ జార్వాకవాదమును ఖండించుచు జయంతుఁడు మన కొక వస్తుకారణము తెలియనపుడు దానిని స్వాభావికమని చెప్పవీలుగాదని వచించెను.

(౪) న్యాయకందళి॥ పుటలు ౨౪ ౫౦

(౫) శాశ్వతవస్తువున కుత్పత్తిలేదు కారణమునులేదు' (న్యా॥వా॥ ౪ ౧,౩౨)

ధర్మమునకు విశ్వవ్యాప్తి లేదు కారణధర్మము సమానము నేకకాలికము
నైన పరిణామమునే సూచించును జగద్వస్తుపరిణామ క్రమమును
జూచియే యీ కారణధర్మ మూహింపఁబడినది కావున నీ ధర్మ మీ జగ
త్కారణమునకుఁ గల్పింపవీలులేదు జగత్కారణము నూహించుశక్తి
మానవునకు లేదు కార్యకారణములకు మూలకారణములు వెదకుచో
ననంతముగా నీ వాదము వ్యాపించి వ్యర్థపదములోనికిఁబోవును
కావున, నీ కారణపరంపరకు వేరగు కారణము లేని యొక కారణమును
నైయాయికుఁడు గల్పించినాఁడు శంకరుఁ డీ కారణవాదమును నిర
సించి, ప్రపంచ మున్నట్టుల గోచరించుచున్న విషయమును నిస్సం
శయ ధైర్యముతోఁ బ్రకటించుట మంచిదని చెప్పినాఁడు జగత్తు
స్వయమ్భూతమో, పరొక కారణమునకుఁ గార్యమో మనకు గ్రహించు
సామర్థ్యము లేదు పరొక కారణమును మన మంగీకరించినచో దాని
కింకొక కారణము నూహించి, యట్లు మతిపోవునంతకుఁ గారణాన్వేషణము
చేయుచుండవచ్చును దేవుఁడున్నయెడల వాని నెవఁడు సృజించెను?
సాంఖ్యము ననుసరించి, దేవుఁడు స్వయంసంభూతుఁడని చెప్పుటెంత
సులభమో, జగత్తు స్వయంకృతమని చెప్పుటయు నంతే సులభము
తాత్త్వికముగా నీ సమస్యకుఁ బరిష్కారము లేదు ఏ పరిష్కారమునైన
నూహించుచో నది సమస్యకంటె నధమరూపమును బొందును నైయా
యికుని ప్రకృతిభావమువలన నితరకష్టములు సంభవించును జగ
త్కర్తయగు దేవునికి దేహమున్నదా లేదా యని యడుగఁబడెను దేవు
నికి దేహమున్నచో, నదృష్టము సర్వదేహములను నిర్మించును గావున
దేవుని దేహము నదృష్టవశవర్తియగును, దేహధారులు సృజింపఁబడినవి,
అందుచే వాని కణువులపైఁగాని, పుణ్యపాపములపైఁగాని యాధి
పత్యము లేదు శాశ్వతదేహ మెట్లుండఁగలదో మనము చూచియుంటి
మి దీనివిషయములో నైయాయికులకు విస్పష్టభావములు లేవు
ఏ దేహముతో నిమిత్తములేకుండ దేవుఁడు సృజించునని యొకమారును,
మన యదృష్టముల ఫలితముగా దేవుని కొక శరీర మేర్పడునని వేఱొక
మారును జెప్పఁబడెను బహుశః అణువులే దేవుని శరీరమనియుఁ జెప్పఁ
బడెను ఆకాశ మాతని దేహమని మఱొకచో నుడువఁబడెను దేహావ
సరము లేకుండ నణువుల సాహాయ్యమున నెట్లో మనకుఁ దెలియని రీతి

నాతఁడు లోకమును సృజించెనని చెప్ప వీలైనచో, నీ యణుసాహా
య్యముకాని యే యితర సాహాయ్యముకానిలేకుండ నాతఁడు సృజించె
ననియు మనము చెప్పవీలగును

ద్వైతాస్తిత్వ నిరూపణమునకై యుపయోగింపఁబడిన హేతువులు
యుక్తములేయని యంగీకరించినను, పరిపూర్ణతలేని మన-మే సర్వాత్మ
స్వరూపియైన పరమేశ్వరుని యూహాంతరములమో యట్టి పరమేశ్వరుఁడు
నైయాయికులు స్థాపించిన పరమేశ్వరుఁడు గాఁడు నైయాయికుల
యీశ్వరుఁడు మనకును లోకమునకును బాహ్యమందుండినవాఁడే
అతఁడు లోకమును సృజించి, పోషించి, నశింపఁజేయుఁగాక! కట్టెల
మోపు నొక త్రాడుతోఁ గట్టినట్లు, న్యాయదర్శనము ననుసరించి,
యనేక వస్తుసముచ్చయమును బాహ్యమునుండి బంధించినరూపమే
సత్యస్వరూప మగుచున్నది అణువుల్ని యీశ్వరుఁడు చేయలేఁడు, వాని
కాకృతి నాతఁ డిచ్చును విశ్వమును గల్పించిన భూతజాలమును
బాహ్యమునుండిస్వీకరించి పనిచేయునేకాని యాతఁడు జగదంతర్వర్తి
యైన యొక యనంతశక్తి స్వరూపుఁడు గాఁడు ప్రపంచమునకువేరై,
యేకాంతవాసియైన యీశ్వరభావ మొక శుష్కభావమే ఒకవైపున
ననంతస్వరూపుఁడగు నీశ్వరుఁడు నింకొకవైపున ననంతమైనజగత్తు
నుండుట సమర్థింపఁదగిన ప్రతిపాదనము గాదు ఒకదానినొకటి పరిమిత
మొనర్చును రెండు వేరుగానున్నట్లు వర్ణింపఁబడిన వస్తువు లపరిమిత
ములు గాఁజాలవు జీవు లెప్పుడో యొకప్పుడు మోక్షముఁ బొందును
సర్వజీవమోక్షసిద్ధితో సంసార మదృశ్యమగును అప్పు డీశ్వరాధిపత్యము
నంత మగును అంతమగుదాని కాదియు నుండవలెను కావున నీశ్వర
జగత్తులు రెండును శూన్యమునుండి యుద్భవించి శూన్యములోనికిఁ
బోవలెను ప్రేమచే నీశ్వరుఁడు లోకమును సృజించెనని చెప్పఁబడెను
కాని యీ తత్త్వము ననుసరించి సృష్టికర్త మేమి? అణువులు, జీవులు
రెండును నిత్యములై, ప్రపంచము వీని పరస్పర సంపర్కరూపమైనచో,
నీశ్వరుఁడు సృజింపవలసిన దేమున్నది? అందుచేఁ దన యీశ్వరుని
నైయాయికుఁడు విడిచిపెట్టనైనవలయును, లేదా అచేతన రూపములోఁ
గాక నీశ్వరుని నిత్యకారణధర్మముయొక్క భిన్నరూపములే యణువులు

జెప్పబడినదియైన సంగీకరింపవలెను. వస్తుస్వరూపము దేవుని శరీరమని
చెప్పిన న్యాయధర్మసూచన కీయర్థమున్నది. దీనినే రామానుజుఁడు
విశిష్టాద్వైతమను తత్త్వమునందు నిర్మించి, నిరుపించియున్నాఁడు.
దేవుని సర్వజ్ఞత్వమునుండి, యాతని జగదంతర్వర్తిత్వమే యేదో
యొక విధముగా సాధింపఁబడ వలసియున్నది. న్యాయదర్శనము
ననుసరించి, జీవులు విజ్ఞానమాత్రములు, యథార్థస్వరూపము విజ్ఞాన
మాత్రముకాని స్పష్టము విజ్ఞానము, సత్యస్వరూపము సర్వోన్య
సంబంధము లేని, యెల్లను విషయము ననంతమైనమానసమే, పరిమిత
మానసములలో నట్టి మానసమే తెలిసికొనఁగలదు. అణువులును
పివులును, దేవుని లోనిసమయముగా నిత్యములు. న్యాయము మీశ్వరభక్తి
నాదేశించుటచే, దానివలన మానవకోటికి మోక్షలాభము మున్నదని
తోఁచును. కాని, యీశ్వర సాయుజ్యము గాని, యీశ్వర సారూప్య
మును గాని, న్యాయము నుపదేశింపఁజాలదు. ఏలన న్యాయసిద్ధాంతము
ననుసరించి, యీశ్వరుఁడు మానవునకు లోకమునకు బాహ్యమున
నున్నాఁడు. భిన్నరూపములలో వేదాంతమును, యోగశాస్త్రము
నుపాసనము నుపదేశించును. అట్టి యుపాసనవలన నుపాసకున
కీశ్వరత్వసిద్ధి లభించునని చెప్పఁబడెను. మానవకోటియొక్క మహోన్నత
లక్ష్యమున కనుగుణముగా నుండవలెనన్నచో నీశ్వరునిగూర్చిన
భావము న్యాయదర్శనము మార్చుకొనవలెను.

౨౬.—ముగింపు

హిందు విజ్ఞానమునకు న్యాయదర్శనము చేసిన ప్రధాన సేవ
మనఁగా, శాస్త్రీయ యుక్తము, విమర్శపూర్వకమునైన సత్యాన్వేషణ విధా
నము. ఇతరదర్శనము లన్నియుఁ దమ తమ తత్త్వముల ననుస
రించ గొలఁది భేదములతో నీ విధానము నంగీకరించినవి. జ్ఞాన ప్రపంచ
మున కొర్పు విపటమును లిఖించి, దాని యవధులను మార్గములను నిర్ణ
యించి, యందలి ముఖ్య విభాగములకు నామముల నిచ్చినది న్యాయ
దర్శనము. ఈ నామములు నేటికిని హిందూవిజ్ఞానమున వాడుకలో
నుండుటచే న్యాయదర్శనము విజ్ఞాననిధి కెంత యమూల్యవిత్తమును

గూర్చినదో విశదమగుచున్నది. న్యాయదర్శన మొసఁగిన దోషపట్టిక
వలన ననేక శతాబ్దముల నుండియు భారతీయ విజ్ఞానవేత్తలు ఎంతో
సులభముగాను వేగముగాను సత్యాసత్య విషయవిభాగ మొనర్చుకొను
టకును, దోషనిర్ణయముల కుచితనామముల ముద్రవేసి ప్రకటించుటకు
నవకాశము గలిగినది. సంస్కృత తాత్త్వికరచనలలోఁ దఱచుగా
మనకుఁ గొన్ని తర్కపదములు "ఇది చక్రకము" 'అనఁగా' 'విషయ
వాద' మను భావము "అది సాధ్యసమము" ఇది "అన్యోన్యాశ్ర
యము" 'ఇది అనవస్థావాదము" మున్నగునవి గోచరించును.
న్యాయదర్శనమిచ్చిన దోష సిద్ధాంతసూచిక భారతీయ తత్త్వజ్ఞుల
కొక సిద్ధపరిష్కార సంపుటి (Ready Reckoner) వలె నుపయోగించి,
గోర్నిపండితుని మాటలలో "మనము చేతులు కడుగుకొన వలసినప
డెల్ల ననుగ్రమునకుఁ బోనవసరము లేకుండఁగా పాడినది"

తత్త్వమత సమస్యను పరిష్కరించుటకు గల వ్యావహారికాను
భవ పరిశీలనావిధానమే యుక్తమైనదను విశ్వాసము న్యాయదర్శనము
నకు బలము దౌర్బల్యము కూడ నైనది. జీవ జడపదార్థము లద్వైత
భావముతోఁ గూడిన జగత్స్వరూపము తత్త్వాన్వేషణమున కుచితమైన
సామగ్రియేగాని, దానినే తత్త్వ నిశ్చయముగా స్వీకరించుట కర్హమైనది
కాదు. ప్రాకృతమానవుఁడు తన కంటికి గోచరించుచున్న బాహ్య
జగత్తు యథార్థమైనదని చెప్పుట కెన్నఁడును సంశయింపఁడు. అతఁడు
జీవులనుగూడ నంగీకరించును. కాని హేతువాదియై కాక, సహజ
జ్ఞానము చేతనే కాని యాతఁడు యథార్థజగత్తున కంతరువులున్నవని
యొప్పుకొనఁడు. ఏలన లోకమున రెండు యథార్థవస్తుస్వరూపము
లున్నవను తన భావమునకు వికల్పమేర్పడును. కాని హేతువాదము
ననుసరించి, బాహ్యప్రపంచములో నింద్రియాతీత విషయము లుండు
ననుటకుఁ దలయూఁచును. ద్వైతతత్త్వ విషయములో నాతఁడు
సృష్టికారణమునుగూర్చి ప్రశ్నించును. సృష్టి యెట్లువచ్చెను? జగ
మిప్పుడున్నరీతినే పూర్వము నున్నదనియు నెల్లప్పుడు నట్లేయుండు
ననియు నూహించును. ద్వైతికావున నాతఁడు జడపదార్థమునుండి
జీవపరిణామ మెప్పు డారంభమైనదను విషయమును దర్శింపఁడు

గాని, యాతనికిఁగల ప్రత్యక్షజ్ఞానముచే జగము చలనములేని స్థాణువు గాదని యంగీకరించును ఈ క్లిష్టసమస్యాపరిష్కారమునకుఁ దన యనుభవమునే యాధారముగాఁ దీసికొనును తాను తన ప్రజ్ఞవలన బల్లలు, నాసనములు మున్నగునవి తనకంటె వేరగు వస్తువులను జేయుచుండుటను గాంచుచున్నాఁడు అట్లే భగవంతుఁడును తన సృష్టికి వేరని నిశ్చయించును మన వస్తువులను మన యిచ్ఛ వచ్చినరీతిని పునర్నిర్మాణ మొనర్చునట్లే, యీశ్వరుఁడును దనతో నిత్యములై యున్న జీవులు నణువులు నను సామగ్రిని దన స్వేచ్ఛ ననుసరించి పునఃపునః సృష్టి చేయుచుండునని భావించును ఈ విధముగా న్యాయదర్శనము ప్రాకృతమానవుని లోకజ్ఞానమున కనుగుణముగా ద్వైతప్రపంచ సిద్ధాంతమును గల్పించి దానికొక తత్త్వస్వరూపము నొసఁగినది

న్యాయవాదము నిస్సంశయముగ విజ్ఞానపరిణామములోఁ బహుకు, ముఖ్యమునైన యొక ఘట్టమేకాని తుది మెట్టు కాఁజాలదని మే మిదివఱకే సందర్భోచితముగా సూచించియున్నాము మూలద్రవ్యములగు నణుకల్పితమే జగత్తను సిద్ధాంతము పరిణామవిధానమును విస్మరించిన దగును జగము కేవల భావగతమే యను సిద్ధాంతమును నిర్మూలించుటవలనను, ప్రాకృతమానవ భిరుచి కనుగుణముగాఁ దత్త్వమును బ్రకటించుటవలనను, న్యాయసిద్ధాంతము యుక్తియుక్తమైన దనునట్లు గోచరించును హిందూవిజ్ఞానమందే శాఖకాని, తుదకు శంకరతత్త్వమైనను జగత్తుభావమందున్నదేకాని నిజముగా లేదను వాదము నంగీకరింపదు కాని నిజముగాఁజూచినచో, పరమార్థ స్వరూపమునకును భావకల్పనమునకును, వైరుధ్యముండనవసరములేదు ౧ బాహ్యజగత్తు యథార్థమని యంగీకరించు వారందరును జీవులకువేరై యొక ద్వస్తుసమూహమున్నదని యొప్పుకొనియున్నారు విజ్ఞానస్వభావ

---

౧ హోబ్సు గ్రీన్ ఒకవస్తు వాని విజ్ఞానస్వరూపము గాదనియు, గాని కేవలవిజ్ఞానమునకట్టి వస్తువు యథార్థస్వరూపము గావచ్చు నియుఁ జెప్పుటకవకాశమున్నది (వర్క్సు వాల్యూము ౧ ౨ ౪౨౫)

స్వరూపములను దార్శనికముగా పరిశీలించినచో లోకములోని ఒక పదార్థముల వర్గములో నాత్మనుజేర్చుట కవకాశములేదని మనకు సువిదిత మగును దీనివలన నుదయించు తత్త్వము లోకజ్ఞానదృష్టికి విరోధము కాదు గాని దాని నతిక్రమించును పరమార్థతత్త్వమైనను, వ్యవహార దృక్పథము ననుసరించి, సత్యస్వరూప విజ్ఞానరూపములకు భేదము నంగీకరించును మన అనుభవములోనున్న జగత్తు సామంజస్యము పరిచ్ఛిన్నతను జూపుటవలన నిత్యము నిరవద్యమునగు సత్యస్వరూప మొకటి యున్నదని స్ఫురించును మన యనుభవముయొక్క నిగూఢ పరిశీలనమును సాంఖ్యవేదాంతములు గైకొనినవి న్యాయమునందలి ద్వైతత్త్వభావముల కెక్కుడు సన్నిహితైక్యమును ఘటించి ప్రకటించి నది రామానుజతత్త్వము

ఉదాహృత గ్రంథములు

౧ అథల్యే అన్నంభట్టు తర్క సంగ్రహము

౨ కోవెల్ ఉదయనుని కుసుమాంజలి

౩ కోవెల్ అండు గఫ్ సర్వదర్శన సంగ్రహము ౧౧ అ

౪ గంగానాథఝా ఉద్యోతకర వృత్తి, వాత్స్యాయన భాష్య సహిత న్యాయసూత్రములు

౫ కీత్ ఇండియన్ లాజిక్సు అండ్ ఎటామిజమ్

౬ సీల్ ది పోజిటివ్ సైన్సెస్ ఆఫ్ ది ఏన్షెంటు ఇండియన్సు

౭ విద్యాభూషణుడు హిస్టరీ ఆఫ్ ఇండియన్ లాజిక్సు

******

ఓం

భారతీయతత్త్వశాస్త్రము

తృతీయాధ్యాయము

వైశేషికాణువాదము

౧ - వైశేషికదర్శనము

విశేషనామము నుండి వైశేషిక అన్వర్థనామము గ్రహించినది జగత్తులోని విశేషములలో నందు ముఖ్యముగా నక్షిగోచరములు కాని జీవులందు నణువులందు నిజమగు వ్యక్తిత్వము లభ్యమగును. ప్రత్యేక జీవులకు లోకముతోడను, సంఘముతోడను సంబంధమున్నను, ఎట్టి సంబంధము లైననేమి విజాతీయమున కవకాశము లున్నను, దమ ప్రత్యేకతను స్వతంత్రముగా నుండునట్లు నిలుపుకొనఁగలవు. వైశేషికదర్శనము భిన్నత నంగీకరించు ప్రధానలక్షణము గల తత్త్వము. జీవుల యొక్కయు, వస్తువులయొక్కయు, పృథక్త్వము నది కోల్పోవ నంగీకరింపదు. దాని దృక్పథము శాస్త్రయుక్తము. వస్తువిభాగ రూపమే కాని, పరిశోధనాత్మకము, సమన్వయరూపము కాదు. కాని, జగత్స్వరూపమునుగూర్చిన సమగ్రసమన్వయపరిష్కారావసరముల నది కాదనలేకపోయెను. శాస్త్రము వర్గీకరణముచేయును, తత్త్వశాస్త్రము సమన్వయ మొనర్చును. ఇంద్రియజ్ఞాన బుద్ధిజ్ఞాన ప్రపంచముల నొకే సమన్వయ సూత్రమున లీనమొనర్చు మహాప్రయత్నమునకు వైశేషికదర్శనము పూనుకొనలేదు. శాస్త్రదృక్పథము ననుసరించి, దృష్టములగు వస్తువిషయములఁగూర్చి అతిసామాన్యలక్షణములను సమీకరణ మొనర్ప నది యత్నించినను అనుభవములోని భిన్నరూపములకు నొక యాకృతిని నొక నిర్ణీతస్థానము నిచ్చినది. తత్ఫలితముగా లభించిన తత్త్వము సమగ్రసమన్వయహీనమై, విశ్వ విశాలతలేని దైనది.

బౌద్ధపక్ష వాదములకు వ్యతిరేకముగ నీ వైశేషిక తత్త్వము జన్మమందినది. వైశేషికులు బౌద్ధజ్ఞానప్రమాణము లగు ప్రత్యక్షానుమాన ములను అంగీకరించునుగాని, జీవులును, వస్తువులును దేశకాలములనుండి ప్రత్యేకింపఁబడిన మిథ్యారూపములు గావనియు నవి యథార్థ సత్యరూప ములనియు వాదించును. ద్వైతతత్త్వప్రసంగ మది తలపోసినచో లేమి, శంకరాచార్యుని విమర్శనము ననుసరించి, వైశేషికదర్శనమునకు నాస్తి కతాలక్షణమున్న సూచనలు తెలియుచున్నవి(౧). కనుక మనకాందోళన మధికమై, అంతటి బీజములు వ్యాప్తిలోనున్న కాలమున వైశేషిక మావిర్భవించినమాట మరువరాదు.

ఇది ప్రధానముగా భౌతికాధ్యాత్మిక శాస్త్రమైనను, ననంతరగ్రంథ ములలోఁ దార్కికులచే అతినిపుణముగాఁ జెప్పఁబడినవి. జీవస్వరూప లక్షణములు ప్రపంచ మెట్టుకల్పిత మను భావము మున్నగు విషయ ములలో న్యాయవైశేషికము లొకే సిద్ధాంతములను ప్రకటించినను ప్రమాణ రూప నిర్వచనమునందును, నణుసిద్ధాంత వివరణమునందును, వైశేషికదర్శనమునకు విశిష్టమగు ప్రయోజనమును విలువయుఁ గలవు.

౨ - కాలము సారస్వతము

“వైశేషికదర్శనము న్యాయదర్శనముకంటె నెక్కువ ప్రాచీన మైనదిగాఁ దోఁచును”(౨). ఈ గార్బే భావము యుక్తమైనదని చెప్పనగును. వ్యావహారికజ్ఞానమునందు విశేషము సామాన్యపూర్వకమై యుండును. జ్ఞానము మిగిలినవే స్వతంత్రముగా విలసించి యుండ కున్నచో న్యాయదర్శనము కొనిగొని జ్ఞానసిద్ధాంతమునంతటి నుద యించుట సాధ్యము కాదు. అదివఱకే యున్న జ్ఞానమును తర్కశాస్త్ర ముదయింపఁజేసి విమర్శించి పరిశీలించును. కణాద సూత్రములను, ప్రశస్తపాదుని పదార్థధర్మసంగ్రహమును జూచినచో న్యాయదర్శన

(౧) వైశేషికవాదము లర్ధవైనాశికులని శంకరులు చెప్పిరి. (శంకరభాష్య ॥ ౨-౨-౧౮)

(౨) గార్బే, ప్రాచీన భారతీయ తత్త్వశాస్త్రము – ౨౦

పరిచయమయిందని గాన్పించును, కాని గౌతముని సూత్రములును, వాత్స్యాయన భాష్యమును బరికించినచో నందు వైశేషికభావ ప్రాచుర్యము కొంతయున్నదని విశదమగును వైశేషికదర్శనము బౌద్ధ జైనములకంటెఁ బురాతనమైనదని కొందరు వాదింతురు వైశేషికమునందలి అసత్కార్యవాదమే బౌద్ధనిర్వాణ సిద్ధాంతమైనదందురు జైనుల అస్తికాయములను, వారి [illegible]సిద్ధాంతమును వైశేషికములోనివే, కొన్ని జైనగ్రంథములును, లలితవిస్తారము ని విషయమును బేర్కొనియుండెను లంకావతారసూత్ర[illegible] వాద భావములను ప్రకటించెను జైనమయొక్క అరిపశాఖకు ముఖ్యదేశికుఁడైన రోహగుప్తుఁడు (క్రీ వె ౧౮) వైశేషికదర్శనకర్తయని యొక యర్వాచీన జైనగ్రంథమగు 'ఆవశ్యక'మున ప్రకటించినది అది ప్రకటించిన వైశేషికభావము కణాదుని సిద్ధాంతమునకు [illegible] సరిపోవుచున్నను జైనమతవృక్షమునుండి జనించిన యొక శాఖయే వైశేషికమనుట సమంజసము కాదు ఇట్టిభావమును ప్రకటించుటకుఁ గారణము రెంటికి సామాన్యమగు నణువాదమే, కాని యీ యణుసిద్ధాంత విషయమునఁగూడ రెంటికి విశేషభేదము లున్నవి జైనసిద్ధాంతము ననుసరించి, అణువులన్నియు గుణములలో సమానములే, రూపరసగంధ స్పర్శాలక్షణములు సమానములే, అణువు శబ్దరహితమైనను, శబ్దము నుత్పత్తిచేయును వైశేషికము ననుసరించి, గుణములలోనే యణుభేదము గలది ఈ యణువులకు వాయ్వగ్ని జలభూసంబంధము ననుసరించి, ఒకటి, రెండు, మూడు, నాలుగు గుణ

( ) [illegible]

(౨) ద్రవ్యగుణకర్మ సమవాయ [illegible] ల గీకరింపఁబడెను [illegible] విషయములలోఁ [illegible] భేదమున్నది [illegible] మిట్లు విభజింపఁబడి [illegible] ఇది పదార్థము లేక, [illegible] లేక [illegible] దానిలోఁ బ్రమాణము లన్నియు నిమిడియున్న (చూ. [illegible] వైశేషికసూత్రము ౧, ౧, ౮) [illegible] సామాన్య [illegible] విశేషము [illegible] (—) సత్తా సామాన్యము వైశేషికములో సత్తా లేక భావము [illegible] ప్రకాశపాదుఁడు [illegible] సాధర్మ్యము [illegible] సామాన్యవిశేషము ఇది [illegible] (చూ [illegible] వైశేషిక [illegible])

గుణము ఉండును శబ్దము వానికి [illegible] [illegible] వ్యవర్గీకరణము, జ్ఞానప్రమాణ్యయముల [illegible] వైశేషిక [illegible] మహావీరుల కాలము (క్రీ. పూ.) సుత్పత్తి [illegible] [illegible] ముగా నిరూపించవచ్చును కణభక్షి [illegible] [illegible] సిద్ధ [illegible] కణాదుని వైశేషికసూత్రములే వైశేషిక [illegible] [illegible] శాస్త్రరూపము నిచ్చెను (2) దినికే [illegible] [illegible] (1) (3) కాని కణాదుని యసలుపేరు [illegible] డని తెలియుచున్నది [illegible] రచనము పది గ్రంథములుగ నున్నది మొదటి [illegible] సామాన్య విశేషము లను పంచప్రమాణములను [illegible] రెండవ [illegible] వివిధద్రవ్యములను గూర్చియు [illegible] [illegible] అను అనుమాన స్వరూపమును గూర్చియు వివరించును [illegible] ప్రపంచస్వరూప [illegible] నాల్గవగ్రంథ ముఖ్యవిషయము [illegible] భేదస్వభావముల [illegible] పంచమగ్రంథమందును, ధర్మశాస్త్ర [illegible] స్వరూపమును గూర్చి [illegible] [illegible] గ్రంథము గుణజీవానుమాన [illegible] ముచ్చటించును [illegible] మూడుగ్రంథములు కేవల [illegible] [illegible] [illegible] కారణధర్మముల [illegible] గూర్చియు [illegible] [illegible] హేతువుల ననుసరించి, వైశేషిక సూత్రములు న్యాయసూత్రముల కంటె పూర్వములును, బ్రహ్మసూత్ర [illegible] [illegible] (1) కౌటిల్యుడు వైశేషికము నాన్వీక్షకిలో జేర్చియుండని [illegible]

(1) [illegible] వైశేషిక [illegible]
[illegible] వైశేషిక [illegible]
[illegible] వైశేషిక [illegible]

(2) [illegible]
[illegible]
[illegible]

(3) [illegible] వైశేషిక [illegible]

(4) చూ. [illegible] పుట [illegible]

(5) వాత్స్యాయనుడు వైశేషిక [illegible]
[illegible]

నది క్రీ పూ 300 కంటె ననంతరము రచింపఁబడెనని తోఁచును (౧)
కొన్ని సూత్రము లప్పుడప్పుడు కణాదసూత్రము లలోఁ జేర్పఁ

...ములోఁ గాలము పరమకారణమని చెప్పఁబడెను ([illegible]) ఇది శ్వేతాశ్వతరోపనిషత్తులోఁ గలదు ([illegible]) నేయికరతత్త్వము నంగీకరించియుండ లేదు. జీవాత్మస్వరూపమును నిరూపించుటకుఁగూడ వైశేషికము పూనుకొనక, జీవమను మాట [illegible] ప్రత్యక్ష [illegible] చర్చించెను. బాదరాయణుఁడు [illegible] సూత్రములో నణువాదమును ఖండించెను. కణాదుఁడు [illegible] వేదాంతశబ్దముల నుపయోగించుచున్నాఁడు. ఆత్మ [illegible] శబ్దము [illegible] రుజువు కాదనియు, దేహము మాత్రము లేక [illegible] సమన్వయము కాదనియుఁ జెప్పినపుడు వేదాంత సిద్ధాంతమును మనసులో నుంచుకొనియే చెప్పెను (వై॥ సూ [illegible]) భాష్యకారులు [illegible] వై॥ సూ॥ [illegible] వ్యాఖ్యానమును గలిగియున్నది. చూ॥ వై॥ సూ॥ [illegible] వసుమిత్రుని అభిధర్మ మహావిభాషాశాస్త్రము పంచవిధకర్మలను జెప్పినది. చరకుని వైశేషిక [illegible] తన ప్రజ్ఞాపారమితాశాస్త్రమున నాగార్జునుఁడు కాల [illegible] యథార్థస్వరూపమను సిద్ధాంతమును పేర్కొనెను (వై॥ సూ॥ [illegible]) దేశాణుశివుల [illegible] వైశేషిక సూత్రపరిచయము [illegible] తెలియుచున్నది. మఱియు [illegible] వై॥ సూ॥ ల నుదాహరించినాఁడు [illegible] జీవ స్వభావములను దెల్పునవి [illegible] దెల్పును [illegible] దెలుపును [illegible] వై॥ సూ॥ పరిచయ మున్నది. సూత్రనిర్మాణానంతర వైశేషికదర్శనవికాసముతో హరివర్మకుఁ బరిచయము గలదు (చూడు [illegible] వైశేషికఫిలాసఫీ పుట [illegible])

(౧) కణాదసూత్రములోఁ జెప్పిన వైశేషికసిద్ధాంతము మొక ప్రాచీన మీమాంసా శాఖయని దాసుగుప్తుఁడు రచించెను (హిస్టరి ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ పుటలు [illegible]) వైశేషికము ధర్మజిజ్ఞాసతో నారంభించి వైదికకర్మ లదృష్టశక్తిచే నైశ్వర్య మిచ్చునని సూచించుటచే [illegible] ధర్మమీమాంస యేయొక [illegible] ప్రత్యేకదర్శనము కాదు. వైశేషిక [illegible] భేద [illegible] ముగాఁ ద్రోసివేయుట యుక్తముగాదు. వేదము లీశ్వరకృతములు గావున్నని [illegible] కణాదుఁడు వ్రాసెను ([illegible]) మీమాంస వేదముల [illegible] విశ్వసించును. శబ్దముయొక్కయు వేదములయొక్కయు శాశ్వ తత్త్వసిద్ధాంతము లొకదానిపై నొకటి యాధారపడియున్నవి. సమాన భావములు కొన్ని యున్నను, వైశేషికము మీమాంసాశాఖ యనుట చెల్లదు.

[illegible]డెను — ఇప్పుడు మనకున్న కణాద సూత్రములలోఁ గొన్నిటికిఁ బ్రశస్త పాదుఁడు భాష్యము రచింపని కారణముచే నవి యాతని కాలమునుండి మాఱలేదని తెలియుచున్నది. కణాదుఁడు ప్రమాణత్రయమునే [illegible] చెప్పఁగా నింకొక రెండు ప్రమాణములను ప్రశస్తపాదుఁడు చెప్పెను. [illegible] నేడవదిగా అభావము కూడఁ జేర్చఁబడెను. కణాదుఁడు చెప్పిన గుణములకుఁ బ్రశస్తపాదుఁ డేడు గుణముల నధికముగాఁ జేర్చెను.

ప్రశస్తపాదుని పదార్థధర్మసంగ్రహము, సూత్రభాష్య మనుట కంటె, [illegible] గూర్చి రచింపఁబడిన యొక స్వతంత్ర గ్రంథమనఁ [illegible] కణాదుని గ్రంథములోనున్న సూచనలనే ప్రశస్తపాదుఁడు [illegible] ప్రశస్తపాదుఁడు ప్రకటించిన పరిణతభావములకు [illegible] దోఁచుచున్నది. చతుర్వింశతి గుణములు, సృష్టి స్థితి లయ సిద్ధాంతములు, దోషవర్గప్రకటనము, అనుమానస్వభావములను గూర్చి ప్రశస్తపాదుఁడు రచించిన విషయములు కణాదునిరచనలకు [illegible] జేర్చినవి. న్యాయదర్శన మీతనిపై నధికప్రభావము

---

(1) [illegible] సిస్టమ్ పుటలు ౧౮ ౨౨

(2) వై॥ సూ॥ [illegible] అర్థ ఇతి ద్రవ్యగుణకర్మలు (౧, ౧, ౪) అరు [illegible] చెప్పెను [illegible] చేసెను [illegible] చెప్పుదురు

(3) [illegible] వై॥ సూ॥ ౧, ౧, ౪ ౧ ౧, ౬ ౧ [illegible]

(4) [illegible] అఫ్ ఇండియన్ ఫిలాసఫీ వాల్యుము [illegible] [illegible] ఫిలాసఫీ, పుట ౧౭ [illegible]

[illegible] వైయాయికులతోడను నిలువలతోడను వేరుచేసి [illegible] కణాదసూత్రములలో లేవు. వైశేషిక [illegible] చెప్పఁబడి [illegible], [illegible] సిద్ధాంత [illegible] కణాదసూత్రములలో [illegible] లేదు (ఫోడెన్ [illegible] సంగ్రహము [illegible] ౩౦)

చూపినది, ప్రాంగు వాత్స్యాయను ననంతర కాలమునకుఁ జెందినవాఁడు గాని క్రీ వె నాల్గవ శతాబ్దముగాఁ జెప్పవచ్చును (౧)

ప్రశస్తపాదుని రచనపై నాధారపడిన రొయిక వైశేషిక గ్రంథము దశపదార్థశాస్త్ర మనునది చంద్రునిచే రచింపఁబడినది ఇది చైనాభాషలో నున్నది (క్రీ వె ౬౪౮) కాని యిది భారతీయ విజ్ఞాన వికాసము నకుఁ గారణమై యుండలేదు (౨) రావణభాష్యము (౩) భారద్వాజ వృత్తి (౪) వైశేషిక సూత్రభాష్యములని చెప్పుదురు గాని యివి నేఁడు లబ్ధములు గావు ప్రశస్తపాదుని గ్రంథమునకు నాలుగు వ్యాఖ్యానము లున్నవి వ్యోమశేఖరుని వ్యోమవతి, శ్రీధరుని న్యాయకందళి, ఉదయనుని కిరణావళి (క్రీ వె ౧౦-వ శతాబ్దము) శ్రీవత్సుని లీలావతి (క్రీ వె ౧౧-వ శతాబ్ది) వీనిలో వ్యోమవతి మిగిలిన మూటికంటెఁ

---

(౧) ప్రశస్తపాదునికి దిఙ్నాగుఁడు పూర్వుఁడనియు ననేకతర్కవిషయములలోఁ బ్రశస్తపాదుఁడాతనికి ఋణపడి యున్నాఁడనియు కీత్ పండితుఁ డొక దీర్ఘవాదమును సల్పెను (జె యల్ ఎ పుటలు [illegible]) దీని భిన్నభావము కుఁ జూ, ఫాడిన్ ది వైశేషిక సిస్టమ్ పుటలు [illegible]) శంకరుఁడు సిద్ధాంతకరుఁడు ప్రశస్తపాదుని గ్రంథపరిచయము చూ రి కీత్ వాదము నంగీకరించు టకు ప్రశస్తపాదుఁడు దిఙ్నాగునికి పూర్వుఁడను, దిఙ్నాగునికి తరువాతి వాఁడు నగును కావున క్రీ వె ౫-వ శతాబ్దికిఁ జెందును న్యాయప్రవేశకర్త ప్రశస్తపాదుఁడని చో నాతఁడు వాత్స్యాయనునికి పూర్వుఁ డనియో, అథమము సమకాలికుఁ డనియో చెప్పవలెను ధర్మపాలుఁడును (క్రీ వె [illegible]) పరమార్థుఁడును (క్రీ వె [illegible]) ప్రశస్తపాదుని భావములను ఖండించిరి (చూ యుఇ వైశేషిక ఫిలాసఫీ పుట [illegible])

(౨) దీని నాంగ్లములోని కనువదించిన యుఇ [illegible], యూ [illegible] ఒంధకర్త క్రీ వె ౬-వ శతాబ్దము వాఁడ చెప్పఁబడెను దశపదార్థములలోఁ గ్రొత్తగాఁ జేర్చిన నాల్గును (౧) శక్తి (౨) అశక్తి (౩) సామాన్య విశేషము (౪) అభావము ఈశ్వర ప్రస్మరణ మీ లేదు ఉపాసియులు పెక్కురు దీనిగూర్చి వ్యాఖ్యలు వ్రాసిరి

(౩) చూ రత్నప్రభ, [illegible] బోడస్, తర్కసంగ్రహము, పు [illegible] గంగాధరుఁడు ప్రకటించిన (కలకత్తా ౧౮౬౯) భారద్వాజవృత్తిభాష్యము విశేషముగ నాధారపడి, పెక్కుమార్పులను జేసెను, చూ ఫాడిగన్, వైశేషిక సిస్టమ్, [illegible]

(౪) రేకవల్లభుఁడు

శూన్య మదిగ. శ్రీధరుని న్యాయకందళి క్రీస్తు శ. ౯౯౧ లో నుదయిం చెను. శ్రీధరుఁడు కుమారిల, మండన, ధర్మోత్తరుల భావములతోఁ బరిచయము గలిగి యున్నాఁడు. లీలావతియుఁ గిరణావళియు న్యాయకందళి వెనువెంటనే రచింపఁబడినట్లు తోఁచును. శ్రీధరుఁడు నుదయనుఁడును గూడ ద్వైవాస్తిత్వము నంగీకరించి, అభావప్రమాణమును గూడ స్వీకరించిరి. శివాదిత్యుని సప్తపదార్థి యీ కాలమునకుఁ జెందినదే. (౨) న్యాయవైశేషిక సిద్ధాంతము లొకే తత్త్వమునకుఁ జెందిన వని యిది ప్రకటించెను. ప్రమాణ వివరణముతో నిది యారంభించి, న్యాయతర్కమును జ్ఞాన గుణము క్రిందికిఁ దెచ్చినది. లౌగాక్షి భాస్కరుని తర్కకౌముది, ప్రశస్తపాదుని రచనపై నాధారపడిన యింకొక సంక్షిప్త గ్రంథము. వైశేషిక సూత్రములను గూర్చి శంకరానందుని యుపస్కారమొక కొంత ప్రాముఖ్యముగల గ్రంథము (౩). విశ్వనాథుఁడు (౧౭-వ శతాబ్ది) తన భాషాపరిచ్ఛేదమునందును, సిద్ధాంతముక్తావళి యందును కణాదుని వాదమును వివరించెను. ఈతఁడు కొంతవఱకు నవీనతర్కము ననుసరించినాఁడు. అన్నంభట్టు కృతులు, జగదీశుని తర్కామృతము (క్రీ. శ. ౧౬౩౫) జయనారాయణుని వివృతి (క్రీ. శ. ౧౭-వ శతాబ్ది) వైశేషిక సిద్ధాంతములను వెలువరించుటలో నుపయుక్తములుగా నున్నవి. ఉపస్కారముపై నాధారపడినను, వివృతి కొన్ని విషయములలో భేదములను గల్గియున్నది (౪).

౩ - జ్ఞానసిద్ధాంతము

వైశేషిక తర్కమునకును న్యాయతర్కమునకును స్వల్పభేదమే కలదు. జ్ఞానవిషయము లనంతములు గావునఁ, దర్కమునకు సమస్య

---

(౧) చూ. ... ప్రకటించిన సప్తపదార్థి [illegible]

(౨) శివాదిత్యుఁ డుదయనునికి తరువాతను, గంగేశునికి పూర్వమును నుండెను. గంగేశుఁ డితని భావముల నెఱిఁగెను.

(౩) ఇటువంటి వృత్తి నుదాహరించెను. చూ. ([illegible]) ఇది యెచట నున్నదో లభింపలేదు.

(౪) చూడు ముఖ్యముగా [illegible]

యగు జ్ఞాన మనేకరూపములను బ్రదర్శించినది ౧ ప్రత్యక్షము, లైంగి కము (అనుమానము) స్మృతి, అర్షజ్ఞానము ననుచతుర్విధ ప్రమాణము లంగీకరింపఁ బడెను ప్రత్యక్షమువలన మనకు ద్రవ్య, గుణ, కర్మ సామాన్యములు తెలియును భిన్నాంశాకల్పితములైన స్థూలద్రవ్య ములు ప్రత్యక్షములోనివే కాని అణువులు, అణుద్వయరూపములును గావు ఆత్మప్రత్యక్షములేక యోగదర్శనమును వైశేషిక మంగీకరించి నది ౨ వైశేషిక ముపమానైతిహ్య శబ్దప్రమాణముల ననుమానము లోనికిఁజేర్చెను ౩ శాస్త్రవాక్యములు తత్కర్తల శీల మప్రతిహతము కావున, ననుమానసిద్ధమే ౪ న్యాయదర్శనమువలెనే వైశేషికమును శబ్దము నిత్యము కావున వేదము లమోఘ ప్రమాణములని చెప్పు మీమాంసా సిద్ధాంతమును దిరస్కరించెను ౫ శాశ్వత సత్యధర్మ ములను దాము గాంచి, యితరులకుఁ జెప్పుటచే ఋషుల వాక్యములైన వేదములు ప్రామాణ్యములని న్యాయదర్శనాభిప్రాయమై యుండఁగా, మంత్రద్రష్టలగు మహర్షుల యమోఘ శీలసంపదవలన వేదప్రామాణ్య మును వైశేషిక మనుమానించినది శ్రుతిస్మృతులు మన కిచ్చునది యథార్థజ్ఞానము కాని యూహాజ్ఞానము కాదు అది వస్తుస్వస్వరూప జ్ఞానము ఈ యర్థములో దాని కాది లేదు, దానినిఁ గొందరు పూర్తిగా దర్శింతురు, కొంద రసంపూర్ణముగా దర్శింతురు సత్యస్వరూపమును సమర్థులైనవారు దర్శించి, మన కందించిరి వేదములు వాక్యముల సముదాయములు గావున శేముషీమంతులగు కర్తలుండి యుండవలెను అట్టివా రూర్ధ్వలోకమును గూర్చియు నదృష్టమును గూర్చియు సమ గ్రము స్వచ్ఛమునైన జ్ఞానముగలవారు క్రమముగా నీ వేదకర్తృ త్వము నీశ్వరున కిచ్చిరి 'దేవునిమాటలు కావున వేదములు ప్రమాణ

---

(౧) ప్రా॥ ప॥ పు ౧ –

(౨) వై॥ సూ॥ ౯, ౧, ౧౧-౧౫

(౩) ప్రా॥ య॥ పుటలు (౨౧౨)

(౪) ౯, ౧, ౩

(౫) వై॥ సూ॥ ౨, ౨ –౧ ౩౦ ౬, ౧, ౧ న్యా॥ సూ॥ ౨, ౨, ౧౩-౪౦

ముతే ౧ సరియగు జ్ఞానమునకు వాక్యపదార్థములను సరిగా గ్రహించవలెను పదములయొక్క అర్థజ్ఞానము సామాన్యధర్మముపై నాధారపడును గావున నది యనుమానసిద్ధమైనదే ౨ చేష్ట, ౩, అర్థాపత్తి, ౪ సంభవము, ౫, అభావము ౬ నన్నియు ననుమానగర్భితములని చెప్పబడెను స్మృతికి స్వతంత్రస్థాన మీయఁబడెను ౭ ఆర్షజ్ఞానము ద్రష్టల యంతర్జ్ఞానము పూర్వానుభవమునే తిరిగి చెప్పును గావున స్మృతినివిడిచి, అంతర్జ్ఞానమును ప్రత్యక్షములోఁ గలిపినచో, వైశేషికము ననుసరించి, మనకు ప్రత్యక్షానుమానములు రెండే మిగిలినవి ౮

దోషజ్ఞానములు నాలుగువిధములు, (౧) సంశయము, (౨) విపర్యయము, (౩) అనధ్యవసాయము, (౪) స్వప్నము వీనిని శివాదిత్యుఁడు రెండుగాఁజేసి సంశయ విపర్యయములనిచెప్పి, యూహను, అనధ్యవసాయమును పరోక్షహేతువును సంశయములోఁ జేర్చెను ౯ స్వప్నమును వేరుగాఁ జెప్పుటకుఁ గారణ మదియొక ప్రత్యేక దేహస్థితిలో లభించునదియే యని శ్రీధరుఁడు చెప్పినాఁడు ౧౦

౪ - పదార్థములు

ఇదివఱకే మనము చూచిన రీతిని, క్రియాసిద్ధిననుసరించి వస్తునిర్వచనమును, ప్రకరణోచితముగా సర్వార్థనిర్ణయములను జేసి, దేనికిని

---

(౧) తద్వచనాదామ్నాయస్య ప్రామాణ్యమ్ ౧౻ (౧౦-౨, ౯) మఱియుఁ జూ॥ న్యాయకందళి॥ పు ౨౧౬ వై॥ సూ॥ ౬, ౧, ౪

౨) ౩, ౧, ౧౫

౩) ప్ర॥ పా॥ పు ౨౨౦

౪) ప్ర॥ పా॥ పు ౨౨౩

౫) ప్ర॥ పా॥ పు ౨౨౫ వై॥ సూ॥ ౯, ౨, ౬

౬) ప్ర॥ పా॥ పు ౨౨౫

౭) ప్ర॥ పా॥ పు ౨౫౬

౮) స, సి, సా సంగ్రహము ౧౫ ౩౦

౯) సప్తపదార్థీ పు ౩౨

౧౦) న్యాయకందళి పు ౧౮౫

స్వయంసంపూర్ణములేదని ప్రకటించిన బౌద్ధవాదము, కొన్నిశతాబ్దముల కాలము జాతియొక్కహృదయమును వశమొనర్చుకొనెను అన్యోన్య సంబంధబలముననే అన్నియు నస్తిత్వముగలిగి, యేదియును స్వయం స్థితిలేనిదై యుండెను అన్యోన్యాశ్రయమే జీవితస్వరూపము, అందుచే నాత్మయు, జడపదార్థము ను నిట్టివే ఈ భావమును నిరసించి యెక్కువ తృప్తికరమైనట్టిది, యథార్థముగా సమర్థింపఁదగినదియు నైన నూత్న తత్త్వమును వైశేషికము నిర్మించినది యథార్థమైనవి, వేరుగానున్న వియునైన వస్తువిజ్ఞానము నిరసింపఁదగినది కాదనునదే వైశేషికదృక్పథము వస్తువులయొక్కయు వాని సంబంధములయొక్కయు లక్షణములే సులభసాధ్యములు, విశ్వవిశాలములునగు యథార్థవస్తులక్షణములు మనము నేత్రములు విప్పి చూచినంతనే, మన కట్టెదుట విస్తరించి కన్పట్టునవి భౌతికప్రపంచమునందలి పరస్పరసంబంధబాంధవ్యములు మన విజ్ఞానము వీనినిఁగూర్చియే పనిచేయును మన మంతర్వీలోకనము చేసినచో నాక జీవశక్తియుఁ, దత్సంబంధలక్షణములును గోచరించును సముచితమైన తత్త్వము కోరునదేమనఁగా, మన పరిశీలనము మన యనుభవములోని జ్ఞానవిషయములపైననే కేంద్రీకరించి, దానిని సమర్థించుట కవసరములగు ప్రతిపాదనములనే మనము స్వీకరింపవలెను యుక్తమైన తత్త్వము వస్తువిభాగపరిశీలనమును మొట్టమొదటఁ గోరును వైశేషికదర్శనము జరిపిన విషయవిభాగ పరిశీలనాఫలితమునే పదార్థసిద్ధాంతమున నిమిడ్చినది

పదార్థమనఁగా వ్యుత్పత్త్యర్థమొక పదముయొక్క యర్థము ఒక పదార్థ మనగాఁ దెలిసికొనఁదగిన యర్థమును, నామకరణయోగ్యమైన పదమునై యున్నది లోకములోని సర్వవస్తువులును,[1] ననఁగాఁ దెలిసికొనఁదగినవి,[2] నామకరణ యోగ్యములైనవియు, అనఁగా సకలానుభవ విషయములును పదార్థములే, కేవలభౌతికపదార్థములేకాదు న్యాయదర్శనములోని పదునారు పదార్థములును, వస్తువిభాగమును

---

౧) అస్తిత్వాభిధేయత్వజ్ఞేయత్వములు॥ (ప్ర॥ పా॥ పు ౧౬)

౨) ప్రమితివిషయాః పదార్థాః (సప్తపదార్థీ॥ పు ౨)

జెప్పునవికావు, అవి తర్కశాస్త్రమునందలి ప్రధానవిషయములసూచిక కాని జ్ఞానవిషయములయొక్క సంపూర్ణవిభాగమును జూపునవే వైశేషిక పదార్థములు

వస్తువులే కాక, వస్తుజ్ఞానముగల కర్తలును వైశేషికపదార్థములే అరిస్టోటలిచ్చిన పదార్థముల తార్కికవర్గీకరణము వ్యవహారజగద్వస్తుజాలమును గూర్చియేకాని, తత్త్వదృష్టికి గోచరించు సర్వవిధ వస్తుజాలమును గూర్చి కాదు అరిస్టోటలువలెనే, వైశేషిక తత్త్వజ్ఞులు నామార్థముల సన్నిహితసంబంధము నంగీకరించిరి అరిస్టోటలు పదముల వర్గములుగాఁజేసినను పదవర్గీకరణము వస్తువర్గీకరణమే యగును ఏలన నొక విశిష్ట నామముగలది వస్తువే యగును "విడిగాఁజెప్పిన పదమొక గుణమునో, ద్రవ్యమునో, సంబంధమునో, దేశమునో, కాలమునో, దృష్టినో, అనుబంధలక్షణమునో, కర్మనో, కర్మఫలానుభవమునో తెలియఁజేయును"౧ ఈ పది పదార్థములలో ద్రవ్యముకాక మిగిలిన తొమ్మిదియు నింకొకవస్తువును జెప్పునవి ద్రవ్యముమాత్ర మితరవస్తువును గూర్చికాని తన్నుఁగూర్చికాని చెప్పదు అట్లు చెప్పినచో నదియు నొక గుణ మగును కాని అరిస్టోటలీ విభాగమును నిస్సంశయముగా నొనర్చి యుండలేదు సామాన్య భాషావ్యాపము లాతని వర్గీకరణమున కాధారమైనవి, ఆతఁడు తీసికొన్న పదములు బాహ్యవస్తురూపమును దెల్పునవే ద్రవ్యమొక మూర్తిమంతమైన వస్తువనఁగానేమి? ఒక గుఱ్ఱమో, యొక గోవో యని చెప్పవలెను దీనినారిస్టోటలు ద్రవ్యమనును కాని నిజముగా నదియొక గుణమే౨ అరిస్టోటలుయొక్క సంపుటిలో ద్రవ్యములు, గుణములు నున్నవి అవి నిత్యములు ననిత్యములు కూడనై యున్నవి భాష్యకారు లందరును సంబంధమను పదార్థములోఁ దుది యారును విలీనమగునని వ్రాసియున్నారు కావున నిత్యానిత్యములైన ద్రవ్యములు గుణములు సంబంధములు కలసి వర్గమును బూర్తిచేయును

౧) అరిస్టోటల్సు కాటిగరీస్, [illegible] ఎంటోస్ లాజిక్కు పు, ౧౬

౨) పోల్చు జాన్సన్ ద్రవ్యము స్వరూపముగా నింకొక ద్రవ్యమును జెప్పదు కాని దానికి గుణము లున్నవని (లాజిక్ పార్టు ౩ పు ౧౩)

వైశేషిక పదార్థవర్గములో (౧) ద్రవ్యము (౨) గుణము (౩) కర్మ (౪) సామాన్యము (౫) విశేషము (౬) సమవాయము, అనంతర వైశేషికులగు శ్రీధరోదయన శివాదిత్యులు 'అభావ'ము నేడవ దానినిఁగాఁ జేర్చిరి ౧ మన విశ్వాసములు భావాత్మకములు నభావాత్మకములు కాని వస్తువులు గావు ఆరంభదశలలో నర్థము నొక పూర్ణవస్తువుగాఁ బరిగణించి, దాని సామాన్య లక్షణముల నిర్ణయింప వైశేషిక దర్శనము యత్నించినది, కాని, వెనువెంటనే, విశ్వాసముల స్వభావమును గూర్చి పరిశీలించి, యెట్టివి సత్యములైనవి కాని వెట్టివని నిర్ణయింపఁ బూనినది ఏదియో యొకటున్నదను నది వైశేషిక తత్త్వములో మొదటి నిర్ణయము కాని యస్తిత్వము కేవలము నిర్గుణము కాదు అందుచే మన మొక యడుగు ముందుకుఁబోయి, అస్తిత్వముగల దొకటుండుటయే కాక, దానికిఁ గొన్ని లక్షణములున్నవని చెప్పవలెను కొన్ని లక్షణములను గలిగియుండుటచే నొకటి స్థితిని గలిగి యున్నది ద్రవ్యము లున్నవి, గుణములను గలిగి యున్నవి గుణములు రెండు విధములు, అనేక వస్తువులలోఁ గలవి, సామాన్యములు, వ్యక్తిగతములైనవి విశేషములు వీనిలో నిత్యములైనవి గుణములనియు, ననిత్యములైనవి కర్మలనియుఁ జెప్పఁబడెను సమవాయ మొక విశిష్టసంబంధము ౨

---

౧) ప్రశస్తపాదుఁ డారు ద్రవ్యములనే చెప్పెను సప్తపదార్థ సిద్ధాంతము శివాదిత్యునితో నారంభమైనదని యాతని సప్తపదార్థిగ్రంథము వలనఁ దెలియుచున్నది శంకరుఁడును, హరిభద్రుఁడును వైశేషిక పదర్థము లారనియే చెప్పిరి చూడు శంకర భాష్యము, ౨,౨,౧౩ యు ఐ వైశేషిక ఫిలాసఫీ పుట ౧౭౬

౨) వైశేషిక ద్రవ్యగుణము లారిస్టోటిలు ద్రవ్యగుణములకు సరిపడును అరిస్టోటలు మొత్తమును (quantity) గుణములోఁ జేర్చెను సంబంధములు రెండు రకములు బాహ్యము సంయోగమువంటిది ఆంతరంగికము సమవాయము వంటిది మొదటిది గుణమనియు రెండవదొక పదార్థమనియుఁ జెప్పఁబడినది మిగిలిన పదార్థములన్నియు సంబంధములోనికి వచ్చును దేశకాలములు స్వతంత్ర పదార్థములు ప్రవృత్తి కర్మ నివృత్తి కర్మాభావము లక్షణము సామాన్యమో, విశేషమో, కావచ్చును దృక్పథము గుణము అరిస్టోటలొక నియమము ననుసరించి, తన సిద్ధాంతమును నిర్మించినచో నిట్లు వాదించియుండును నిత్యములు గాని, తాత్కాలికములుగాని సగుణములగు వస్తువులు పరస్పరాశ్రయ భూతములగు పలరి వస్తువులతోఁ గలిసి దేశకాలములచే నిబద్ధములయి

మొదటి మూడునైన ద్రవ్యగుణకర్మ లౌక యథార్థమైన స్థితిగలవి ౧
కణాదుఁడు వీని నర్థములని చెప్పి, యోగదృష్టిలో వానిని దర్శింపవచ్చు
నని ప్రకటించియున్నాఁడు ౨ మిగిలిన మూఁడును సామాన్యవిశేష
సమవాయములు బుద్ధి వ్యాపారజములని చెప్పవలెను ౩ అవి తర్క
పదార్థములు ప్రశస్తపాదుఁ డిట్లు చెప్పెను "వీనికి స్వాత్మసత్త్వము,
బుద్ధి లక్షణత్వము, అకార్యత్వము, అకారణత్వము అసామాన్య విశేష
వత్త్వము, నిత్యత్వము, అర్థశబ్దానభిధేయత్వమును గలవు ౪ తుది
మూఁడుపదార్థముల యాథార్థ్యమును తార్కికప్రమాణ సిద్ధములు ౫
అనఁగా నవి ప్రత్యక్షజ్ఞాన విషయములుగావు న్యాయవైశేషికములు
గలిసిపోయినవెనుక నీ భావమును మార్పునొందినది ప్రాచీన వైశేషిక
దర్శనము ననుసరించి, పదార్థము లన్నిటికి సామాన్యాస్తిత్వ మున్నది
౬ కాని యీ యస్తిత్వము ద్వివిధము ద్రవ్యగుణకర్మలు సత్తాసంబంధ
ములు సామాన్యవిశేష సమవాయములు స్వాత్మసత్తా సంబంధములు ౭
తన కిరణావళిలో నుదయనుఁడు సత్తాసంబంధ పదార్థమనఁగా సమవాయ

యున్నది అందుచే ద్రవ్యగుణకర్మ సంబంధములు [illegible] ముఖ్యపదార్థములగును
అరిస్టోటల్ ద్రవ్యవిభాగము లోపభూయిష్ఠమైనదని స్టోయిక్కులు, యోప్లేటోనిష్టులు
తలఁచిరి తనకుఁ దోచినరీతి [illegible] మును [illegible] కాంటును హెగెల్‌ను
భావించిరి అరిస్టోటల్ [illegible] వస్తువులను మనుజాశ్వ, చతుష్పాత్తులు గుణములు,
గాడిదలు, [illegible] చేసెనని మిల్లు [illegible] విమర్శచేసె
వాఁడు [illegible] వైశేషికవర్గీకరణ [illegible] వస్తువులను ద్రవ్య, గుణములనుగా
వర్గీకరించిన జైనుల పద్ధతి [illegible] శక్తి, సాదృశ్యములు ద్రవ్యము
లనిరి ఉదయనుఁడు వీనినేకాక సంఖ్యనుగూడ ద్రవ్యమనుట కంగీకరింపలేదు చూ
కిరణావళి పు [illegible] పదార్థ [illegible] వ్యాయకందళి [illegible] ౪౪

౧) వై [illegible]
౨) [illegible] ౧ ౧౪
౩) ౧,౨,౩
౪) ప్ర [illegible] వై [illegible]
౫) బుద్ధి రేవ లక్షణమ్ ప్రమాణమ్
౬) ప్ర [illegible] ౧౧
౭) ప్ర [illegible]

సంబంధాస్తిత్వమనియు, స్వాత్మసత్తాపదార్థము అనఁగా సర్వసంబంధము లేని స్వయంసామర్థ్యము గలవనియు నిర్వచించినాఁడు శంకరమిశ్రుఁడు తన ఉపస్కారమునందు సత్తాసంబంధమనగాఁ, నాశనావకాశము గలిగి, తన స్వభావమునుండి కార్యము నుత్పత్తిచేయు సామర్థ్యము గలిగి యున్నదని చేసిన నిర్వచన మెక్కువ సహాయకారిగా నున్నది అస్తిత్వ మును దేశకాలప్రమాణములలోఁ జెప్పు శాస్త్రపద్ధతి యిది స్వాత్మ సత్త్వము దేశకాలబద్ధము కానిది, అందుచే నివి నిత్యపదార్థములు, ఇవి బుద్ధిపరికల్పితములయ్యు, యథార్థవస్తువులకంటె నెక్కుడు సత్యములుగా గ్రహింపఁబడినవి సామాన్య విశేష సమవాయము అను నీ మూఁడు ద్రవ్యములును నిత్యములైనవి, కారణము లేనివియు ననియు, బుద్ధి కల్పితములైన వీని కస్తిత్వము నొసఁగు సహజ కాంక్షయుక్తమైనది కాదనియు వైశేషికుఁడు వాదించెను

౫ - ద్రవ్యము

వైశేషిక తత్త్వము విజ్ఞానవాదము లన్నింటి నెదుర్కొని నిలుచుట కాధారభూతమైనది ద్రవ్య మను పదార్థము విద్యావిహీనులైనను ద్రవ్య ములున్నవని చెప్పుదురు బాహ్యప్రపంచములోని వస్తువులు స్వతంత్రా స్తిత్వము గలవై, యథార్థములుగానే కన్పట్టి, తమకుఁగల విశిష్ట లక్షణ ములను మనకుఁ బ్రదర్శించుచున్నవి మనమున్నదని చెప్పుకొనునది నిజ ముగా వస్తుజాలమే, దేశకాలాద్యవస్థల ననుసరించి యవి బహురూపములై భిన్నవిశిష్ట లక్షణములను గలిగి యున్నవి, గుణములకువేరైన ద్రవ్యము కాని, తదంశములకు వేరైన పూర్ణముగాని లేదను బౌద్ధవాదము మన యనుభవమునకు విరుద్ధమైన వాదము ౧ యథార్థమైనది వస్తుజాల రూపమునను, వానికిఁ గల గుణ, భాగరూపమునను మనకు దృశ్య మానమగు చున్నది నిన్న మనము చూచిన ఘటమును నేఁడు చూచి గుర్తించుచున్నాము, ఘటమనఁగాఁ గేవల వేదనాపుంజమే యైనచో నట్లు గుర్తించుట దుస్సాధ్యము ౨ గుణములు వర్గములుగాను, నెల్ల

౧) న్యా వా ౧, ౧, ౧౪
౨) న్యా సూ ౨, ౧ ౩౦ ౩౬

ప్పుడును సమానముగాను, నితరములనుండి విశిష్టభేదమును జూపునవి యున్నై గోచరించుట మన కందఱకును సామాన్యానుభవవిషయమే ఒక మామిడి పండొకే గుణసమూహము నెల్లప్పుడును జూపుటయే కాక, ఒకే లక్షణములుగల చెట్టువలననే కలుగు చున్నది నిరవధికమైన యవి చ్ఛిన్నాస్తిత్వమును జూపు నొక చిన్నగుట్టయైనను, లేక నొక మహా పర్వతమైనను నెన్నడు మార్పునొందని గుణములతోఁ గూడిన ద్రవ్యా స్తిత్వము నంగీకరింపని యెడల మనకు విదితములు కాఁజాలవు "గుణ కర్మలను దనలోఁ గలిగియుండి, తనతో సమానాస్తిత్వకారణ రూప మైనదే" ద్రవ్యము ౧ అది గుణముల కాధారభూతమైనది ౨ ఇతర పదార్థములకు గుణములు లేవు

దాని గుణములకంటె నితరమైన ద్రవ్య మున్నదని వైశేషిక విశ్వాసము ద్రవ్యము ఉత్పత్తియైన వెనువెంటనే గుణములులేనివి ౩ ద్రవ్యములతో నేకకాలమునందే గుణములు న ఉదయించినచో రెంటికిని భేదమే యుండదు రెండు నేకకాలమం దుత్పత్తికానిచో, ద్రవ్యములు గుణహీనములగుటయు, ద్రవ్యము లనఁగా గుణసహితములను నిర్వచన మును నిరర్థకమగుటయుఁ దటస్థించును ఈ క్లిష్టతను దొలఁగించుటకై గుణములు ద్రవ్యముతో సమవాయసంబంధమును గాని, ప్రాగభావ మునుగాని గలిగియున్నవని చెప్పఁబడెను అనఁగా, గర్భితములుగాని యావిష్కృతములుగాని, ప్రస్తుతముగాని భవిష్యత్తులోఁగాని గల గుణ ముల కాధారమైనదే ద్రవ్యమని యర్థము ౪ తాను గుణముకాకుండ గుణములుగల ద్రవ్యమున్నదని వైశేషికుఁడు నిరూపింపఁ గోరు చున్నాఁడు, ఏలన ద్రవ్యములకు మనము గుణముల నాపాదింతుమే కాని, గుణములకు గుణములను గాదు లేక యొక గుణసమూహమున కొక గుణమును మనము చెప్పము గుణసంబంధములేని ద్రవ్యము దురూహ్యము కావున, ద్రవ్యము గుణసహితమని చెప్పుదుము

౧) ౧, ౧, ౧౫

౨) గుణాశ్రయో ద్రవ్యమ్॥

౩) ఆద్యే క్షణే నిర్గుణమ్ ద్రవ్యమ్ తిష్ఠతి॥

౪) సిద్ధాంతముక్తావళి॥ ౩

నిత్యానిత్య వస్తుభేదమున్నది అన్యాశ్రయము గలదేదియు నిత్యము కాదు సావయవ ద్రవ్యము లన్యాధారము లగుటచే ననిత్యములు నిత్యత, స్వతంత్రత, పరమార్థతయు నిరవయవ ద్రవ్యలక్షణములు ౧ వానికుత్పత్తి వినాశములు లేవు అనిత్యవస్తువు లుత్పత్తియై, వానికి వేరై సకారణములచే నశించును ౨

భూజలాగ్ని వాయ్వాకాశ దేశకాలాత్మ మానసములు తొమ్మిదియు సర్వపదార్థములు ౩ వైశేషికము భౌతికతత్త్వము గాదు, కాని యది యథార్థవస్తుతత్త్వమే, ఏలన నగోచరము లగు నాత్మలున్నవనియు, యథార్థద్రవ్యములనఁగా స్థూలరూపములు కాక, వానిసూక్ష్మరూపము లనియు నది నమ్మును నవద్రవ్యములలో భూజలాగ్ని వాయ్వాత్మ మానసములు పెక్కువ్యక్తిత్వములను గలిగియున్నవి ౪ ఆత్మ తప్ప మిగిలినవి వ్యాప్తిగలిగి, సమీపత్వ రూపత్వ సంబంధములుండి, కర్మ, వేగములను బొందియున్నవి దేశకాలాకాశములు సర్వవ్యాప్తి కలవియు, సర్వాధిక పరిమాణములుగలిగి, సర్వద్రవ్యముల కవకాశ మిచ్చునవియునై యున్నవి ౫ ఆత్మయు మనస్సు, నాకాశమును, దేశకాలవాయువులును, పరమాణువులును సామాన్యముగా గోచరములు గావు ౬ మూర్తద్రవ్యములకును భూతద్రవ్యములకును భేదము

---

౧) నిత్యత్వ, స్వాతంత్ర్య, అంత్యవిశేషవత్వ (ప్ర ప పు ౧౬)

౨) ప్ర ప పు ౨౦ న్యాయకందళి పు ౨౦ చూడు వై సూ (౪,౧ ౯ ౧౦ ౧ ౨ ౫,౧౮ ౧౦,౭ ౨౮)

౩) తమస్స్వభావమును గూర్చి యొక చిత్రమగు ప్రశ్నమును శ్రీధరుఁడు ప్రకటించినాఁడు (న్యాయకందళి పుట వై సూ, ౫, ౨ ౧౯-౨౦) కృష్ణవర్ణము, చలన క్రియయుఁ గల యొక ప్రత్యేక ద్రవ్యము తమమను కుమారిలుని భావము (శ్లో॥ వా పు ౫౩ ప్రభాకరవాదులు తమము తేజోఽభావమనిరి యూ పూర్వమీమాంస పు ౫౩) అన్నంభట్టుభావము నదియే (తర్కసంగ్రహము పు ౩) గుణరహితమైనది కావునఁ దమస్సు ద్రవ్యముకాదని వైశేషికాభిప్రాయము రంగులేకున్నను నలాకాశమని చెప్పునట్లే, తమస్సునకు రంగులేదు అదియొకవిధమగు నభావము తేజోఽభావము (వై సూ ౫,౨ ౧౯ సర్వ [illegible] ప్ర హ [illegible] ౧౦)

౪) అనేకత్వం ప్రతేకం వ్యక్తిభేదాః (న్యాయకందళి పు ౨౨)

౫) ప్ర ప పు ౨౨

౬ వై సూ ౮ ౧ –

గలదు. మూర్తద్రవ్యములకు నిశ్చితపరిమాణములుగలవు, ౧ అవి ప్రవృత్తిచలనములు గలిగియున్నవి భూతద్రవ్యములు విడిగాఁగాని కలిసికాని, ప్రపంచములోని సర్వవస్తుజాలమునకును రూపకారణములగు చున్నవి మనస్సణుప్రమాణమైనను, దేని నుత్పత్తి చేయదు, సర్వవ్యాపయైనను, నాకాశము శబ్దము నుదయింపఁజేయును, భూజలాగ్ని వాయువులు మూర్తములు నుత్పత్తి కారణములును ౨

ఆత్మ సిద్ధాంత విషయమున న్యాయదర్శనభావనే వైశేషికభావముకైయున్నది కాని, ఆత్మ ద్రష్టయు దృశ్యముగూడ ననుభావము నంగీకరించలేదు ౩ ఉపమానము నిరుపయోగము ఆగమానుమానములే మనకు నిశ్చయ ప్రమాణములు ౪ దేహేంద్రియమానసముల గుణము కానిదగు విజ్ఞానమువలన నాత్మాస్తిత్వము ననుమానముచేఁ దెలియఁగును ౫ సుఖదుఃఖ, రాగద్వేష, సంకల్పజ్ఞానములేకాక, కను ఱెప్పలు తెఱచుట మూయుట గాయము మానుట మనస్సంచలనము ఇంద్రియ ప్రవృత్తి, ఆత్మాస్తిత్వమును సూచించును ౬ ప్రళయమువంటి సహజ వస్థలో నాత్మవిజ్ఞాన రహితమైనది దేహసంబంధమున్నప్పుడే దానికి జ్ఞానప్రవృత్తి యుండును ౭ ఆత్మ విజ్ఞానమును బోషించునేకాని, విజ్ఞాన మాత్మకు నిత్యలక్షణము కాదు మన స్సాహాయ్యముచే నాత్మబాహ్యవిషయము లనేకాక, తన గుణములను దెలిసికొనును ఆత్మ సర్వవ్యాపియైనను, దేహసంబంధమున్నప్పుడే జ్ఞానేచ్ఛక్రియా లక్షణము లుండును

౧) పరిచ్ఛిన్న పరిమాణత్వమ్

౨) తర్క [illegible]

౩) వై. సూ. [illegible]

౪) వై. సూ. [illegible]

౫) ప్ర. పా. [illegible] వై. సూ. [illegible]

౬) వై. సూ. [illegible]

౭) [illegible] (న [illegible])

అవస్థాభేదము లవలన నాత్మానేకత్వ మనుమానింపఁబడుచున్నది ౧ శ్రుతివాక్యము లుకూడ ననేకాత్మలను జెప్పుచున్నవి ౨ ప్రత్యాత్మయుఁ దాఁజేసిన కర్మఫలానుభోక్తయగును ౩ భిన్నానుభవ పరంపరలలో జీవైకత్వమున్నది ౪ జీవైకత్వమును శ్రీధరుఁడు నిరసించెను ౫ జీవులు మోక్షము పొందుటవలన జగద్వ్యవస్థ చెడిపోదు, ఏలన జీవులసంఖ్య అనంతము వైశేషికులు, తమకు బహుత్వమందలి విశ్వాసముచే, బహుత్వమే పరమసత్యమందురు ముక్తజీవులు విశిష్ట భేదములతోడనే శాశ్వతముగానుందురు ౬ ప్రతిజీవికి నితరజీవుల నుండి యొక విశిష్టభేద మున్నది కాని యదేదియో మనకుఁ దెలియదు జీవులలో భేదములకుఁ గారణము దేహభిన్నత్వమే పునర్జన్మయందైనను, మనస్సు జీవునితోఁ బోయి, దానికి వ్యక్తిత్వము నొసఁగును అందుచే జీవునితో నెల్లప్పుడు నుండు మనస్సుయొక్క భేదమే జీవభేదమునుదెల్పును జీవు లెన్నియో మనస్సు లన్ని యున్నవి ఒకే మనస్సు జీవునియాత్రలఁ నెల్లప్పు డుండును గావున, జీవునియొక్క శీలముకూడ

---

౧) వ్యవస్థాతో నానా (వై సూ ౩-౨-౨౦)

౨ శాస్త్రసామర్థ్యాత్ (వై సూ ౩-౨-౨౧)

౩) ౬, ౧ ౫

౪) న్యాయకందళి పు ౮౭

౫) జీవములయొక్క నొక్కటే యైనచో సుఖదుఃఖము లందరికి సమానమగును జీవులన్నియు సర్వవ్యాపిత్వముగలవైనను ననేకజీవుల నంగీకరించువానికి జీవులన్నియు నన్నిదేహములయందును వ్యాపించినను, గాని యనుభవము లితర జీవుల కుండవు; ఏలనఁ బ్రతిజీవియుఁ దన పూర్వకర్మానుగుణమైన శరీరసంబంధముచేఁ బొందు ననుభవ మితరులకు సంబంధించదు ఏ దేహముచే జీవి కర్మ చేయునో యా జీవి కా కర్మానుభవ ముండును అందుచే శరీరబంధము కర్మబంధము నొకదానినొక టాశ్రయించి వచ్చుచున్నవి ఇట్టి దనంతముగా జరుగుచున్నది (న్యాయకందళి పు ౮౭)

౬ జీవమొక్కటే యనియు, ఉపాధి కారణవశమునను శాస్త్రవిహిత కర్మాచరణ నిమిత్తమును జీవనానాత్వమును వైశేషిక మంగీకరించినదని సూచించిన డాక్టర్ దాసుగుప్తుని భావమున కాధారము లేదు (హిస్టరి ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ వాల్యూమ్ ౧) వ్యవహారసిద్ధమైన జీవానేకత్వమును గూర్చియే గాని వైశేషికులు పరమార్థసత్యమును గూర్చి ప్రసక్తి పెట్టుకొనలేదు వైశేషసిద్ధాంతముపై నానాత్వాది నానాత్వవాదమే పరమసత్యమని యది యిమ్మది

నవిచ్ఛిన్నమై యొప్పును ౧ జీవమునకు నీశ్వరునకు ౨ సాదృశ్య మున్నది కాని సమానత్వము లేదు ఆకాశ దేశకాలములకుఁ బరిచ్ఛిన్న ములు నామయోగ్యములు నగు వ్యక్తిరూపములు లేవు ౩ దృశ్యము లన్నియు వీనియందే గోచరించును ఉత్పత్తిగల సర్వవస్తువులకును దేశకాలము లుపాదాన కారణములు ౪ యథార్థస్వరూప మొక గతి, అందుచే దేశకాలాన్వితము

భౌతికపరివర్తనము లన్నిటికి నొక పూర్ణమైన స్థానముండవలెను అణువాదులందరు నవకాశమును సత్యమగు స్థితి గలదని చెప్పుదురు ఒకదానికంటె నెక్కువ సంఖ్యగల యవకాశము లున్నచో భిన్నావకాశ ములలోఁ బరిభ్రమించుచున్న యణువుల కన్యోన్యసంబంధము లుండవు ప్రాక్పశ్చిమ దూరాంతిక భావములకు మూలాధారమైన దవకాశమే ౫ అవకాశమందలిభిన్నత దానికార్యములపై నాధారపడును ౬ అవకాశము లేకున్నచో వస్తువులు వేరువేరుగా నుండుటకు వీలుండదు

వస్తూత్పత్తి స్థితి వినాశముల వంటి ప్రకృతి పరివర్తనములకు ముఖ్యావసరరూపము కాలము అనిత్యవస్తువులయందు మార్పుల నుద యింపఁజేయు శక్తియే కాలము అది సంచలనముల కన్నిటికిని గారణ మగు విశ్వశక్తి కాదు, సర్వ సంచలనముల కది యాధారము మాత్రమే ౭ గోచరించు వస్తువులన్నియు మనకుఁ గదలుచున్నట్లును మార్పు నొందుచున్నట్లును దృశ్యములై యదృశ్యమగుచున్నట్లును గాన్పించు చున్నవి పరిచ్ఛిన్న వస్తువులాత్మోత్పత్తి సంచలన సామర్థ్యములు గలవి

---

౧) ప్ర॥ పా॥ పు ౧౮ వై॥ సూ॥ ౩, ౨, ౧౩ ౨, ౨౨

౨) కిరణావళి పు ౮ చూ ఉపస్కారము॥ ౩, ౨ ౧౮

౩) ప్ర. పా పు ౧౮

౪) ప్ర ౨ పు ౨౫

౫) తర్కసంగ్రహము పు ౧౬ భాషాపరిచ్ఛేదము, పుటలు ౪౬ ౪౭

౬) వై సూ ౨, ౨, ౧౩

౭) ౨, ౨ జా ౫ ౨, ౨౬ ఈ భావము ను కాలము దైవము వాదముతోఁ దొర పడరాదు

కావు అయినచో, నెన్ని మార్పులు కలుగుచున్నను మార్పులేని సంబంధములు వాని కుండఁజాలవు సంచలనమున కొక క్రమము గలదు, అనఁగా సర్వపరివర్తనములతో సంబంధము గల యొక సత్యస్వరూపమేదో యుండవలెను విశ్వమంతయు నిండి సర్వ వస్తుక్రమ సంచలనమున కవకాశమిచ్చునది కాలమని భావింపఁబడెను పూర్వోత్తరములు, నేకసమయ భిన్నసమయములు, త్వరితాలస్యభావములు మున్నగు సంబంధములకుఁ గాలమే యాధారము ౧ విశ్వవ్యాప్తమైన పరిమాణము గల కాల మేకము, విశిష్టలక్షణము గలది, సంయోగ వియోగలక్షణయుక్తము వ్యావహారిక భావములైన క్షణ నిమేషదినమాస సంవత్సరాదికము లన్నియు వ్యావహారిక కాలభావమునుండి కల్పితములైనవే ప్రాచీన వైశేషికుల భావములలోఁ గాలము నిత్యమైన ద్రవ్యమైనను,౨ దరువాత వచ్చిన శాస్త్రజ్ఞులు దానినొక యనుభవరూపముగా భావించిరి ౩ కాలము స్వస్వరూప మేమో మన మెఱుఁగము, మన యనుభవము మాత్రము కాలరూపము నొందుచున్నది పూర్వోత్తర భావముల కది అసమవాయి కారణము, ఘటపటాదులగు వస్తువుల స్వభావము వాని యుపాదాన కారణము కాలమేకమైనను, దానితో సంబంధముగల మార్పులవలన నది యనేకముగా గోచరించును ౪

దేశకాలములకుఁ గల భేదమును వైశేషిక గ్రంథములు గుర్తించినవి దేశము దృశ్యవస్తువులకు సంబంధించినది, కాలము పుట్టి నశించువస్తువులకు సంబంధించినది ౫ కాలసంబంధములు నియతము లనియు, దేశసంబంధము లనియతము లనియు శంకరమిశ్రుఁడు

---

౧) వై. సూ. ౨, ౨, ౬

౨) ౨, ౨, ౯,

౩) అతీతాది వ్యవహార హేతుః (తర్కసంగ్రహము పు ౧౫ భాషాపరిచ్ఛేదము పు ౪౫)

౪) న్యాయమంజరి పు ౧౩౬

౫) సిద్ధాంతచంద్రోదయము చెప్పినది జన్యమాత్రం క్రియామాత్రం వా కాలోపాధిః మూర్తమాత్రం దిగుపాధిః

భావించినాఁడు ౧ వస్తువులు కాలవశమునఁ జలించుచు, దేశవశములై స్వస్థానముల నిలుచుచున్నవి అతి విశాలములగు సంబంధములనఁగా స్థలగతియు నవస్థాగతియు దేశకాలము లాశ్రయములుగాఁ గలవి, కాని యివి వ్యావహారిక భావములు మాత్రమే, అవి పరివర్తనాత్మకములైన వస్తువుల యునికిని సూచించును నిరవయవము, నవిచ్ఛిన్నము, ననంతము నగు నొక ద్రవ్యమును, శబ్దమున కాధారమునై యున్నది రూప రస గంధ స్పర్శగుణములు దానికి లేవు అందుచే నిఁక మిగిలిన శబ్దమే ఆకాశ విశిష్టగుణము ౨ ఆకాశము నిష్క్రియము మూర్తము లైన వస్తువులన్నియు నందు నిబద్ధములై యున్నవి ౩ అణువు లతి సూక్ష్మము లగుటచే నవి పరస్పరస్పర్శవలనఁగాని, సంయోగమువలనఁ గాని యొక ఘనపరిణామమును బొందఁజాలవు అవి విడిగానున్నను, గలసినను, వాని భిన్నావస్థల కాకాశమే యాధారము అణువులు కలి యునుగాని యీ కలయిక నిత్యము గాదు ఆకాశ గుణరూపము గాదు కాని యదియే అణువులను యథాస్థానముల నిలుపుచున్నది ఆకాశము కూడ సవిభాగ యోగ్యమైనచో, నీ యణుస్థితిబంధన హేతువు నింకొక దాని నూహింపవలసియుండును ఆకాశము శాశ్వతము, సర్వగతము, నింద్రియాతీతము, దానికి వ్యక్తిత్వ సంయోగవియోగత్వలక్షణము లున్నవి ఆకాశము సర్వదేశము నిండియున్నది, అది స్వయముగా వస్తువులపై నెట్టి ప్రవృత్తిని గలిగియుండదు, వస్తువులతోఁ బ్రత్యేక సంబంధములు గలిగి, శబ్దము నుదయింపఁ జేసియే యట్టి ప్రవృత్తిని జూపఁగలదు పదవీ సంబంధములను, వస్తువుల క్రమమును జూపునపు డది దిఙ్నామమునుగలిగి యుండును దేశ మనఁగా నవకాశ మను నర్థ ములోనదియు నాకాశమే, ఆకాశమునకు నవకాశమునకును భేదము చెప్పఁబడెను ఆకాశము శబ్దగుణమునకు విశిష్టమగు నుపాదాన కారణ మగుచుండఁగా నవకాశము సర్వకార్యములకు సామాన్యకారణమగు చున్నది

---

౧) ఉపస్కారము, ౨,౨ ౧౦ టీకతో క్యాంటుయొక్క అనుభవ సంబంధమైన ద్వితీయ తృతీయోపహానములు

౨) పై సూ ౨,౧,౨,౬,౨౭-౩౧

౩) న్యా యా ౪ ౨, ౨౧ ౨౨

పంచద్రవ్యములైన భూజలాగ్ని వాయ్వాకాశముల విషయమై వైశేషిక భౌతికసిద్ధాంతము ప్రకటితమైనది. మనము చూచు పదార్థము పంచభూత పరికల్పితమై యుండెడిదో యొక భూతాంశ మధికముగా నుండును. పంచభూతములును పదార్థముయొక్క పంచరూపములైన ఘనపదార్థము (భూమి), ద్రవముదకము, వాయురూపము వాయువు, తేజోరూప మగ్ని, అవకాశరూప మాకాశమునై యున్నవి. భూమికి రూపరసగంధ స్పర్శగుణ చతుష్టయమును, జలమునకు రూపరసస్పర్శలును, అగ్నికి రూపస్పర్శలును, వాయువునకు స్పర్శయును, ఆకాశమునకు శబ్ద గుణమును గలవు ౧. భూమి కనేకగుణములున్నను, గంధ మధికముగా నుండుటచే దానికి గంధమే గుణమని పలుకుదుము ౨. జలాదులకుఁగూడ గంధగుణముండుటకుఁ గారణము భూరేణువులందుఁ గలిసియున్నవి. గంధరహితమగు భూమి నూహింపలేము కాని, గంధరహితములగు జలవాయువులను జెప్పఁగలము. భూమి కల్పితములగు వస్తువులు మూవిధములు, దేహములు, ఇంద్రియములు, నితరవిశ్వ పదార్థములు ౩. జలముయొక్క ప్రత్యేకగుణము రసము. అగ్ని గుణము కాంతి, వాయు వగోచర పదార్థము, పరిమిత వ్యాప్తిగలది, భిన్నభాగ యుక్తము. వాయువు నిరవధికముకాదని, దానిసంచలనములవలన గ్రహింపనగును, అది నిరవయవము నిరవధికము నేకము నైనచో, నట్టి సంచలనముల కవకాశములేదు ౪. దాని యస్తిత్వమును స్పర్శవలన నెఱుఁగుదుము, ౫. గుణకర్మలను గలదగుటచే నది యొక ద్రవ్యము, ఉష్ణత వాయువుయొక్క విశిష్టలక్షణము. భూవాయు జలాగ్నులవలనఁ గల్పితములైన సర్వవస్తుజాలములకు మూల బీజములు సూక్ష్మాణువు లని చెప్పఁబడెను.

---

౧) బౌద్ధప్రమాణ గ్రంథములలోఁ గాను, సుత్తిం బౌద్ధపరస్పతమునందును వాదము నుదాహరించిన వాక్యము విశేషముగాఁ అవు వైభాషికులును, సౌత్రాంతికులు దీని నంగీకరించిరి, ౨. యు, వైశేషిక ఉపా.పీ (పుట ౨౭ – ౨౮ (౨, ౪, ౫, ౪ (౫) ప్ర॥ప॥పు ౨౭ (౪ వై॥ సూ॥ ౨, ౧, ౧ (౭) ప్రాచీన వైశేషికులును, అన్నంభట్టును వాయువు దృశ్యపదార్థము కాదనియు నది యనుమానసిద్ధమనియు భావించిరి. వాయువునకు వర్ణములేదు కావున నది దృశ్యముకాదని వారు వాదించిరి. ఒక వస్తువును దర్శించుటకుఁ గంటితోఁ జూచుటే యవసరము లేదని అభినవనైయాయికులు గ్రహించిరి. స్పర్శచే వస్తువులను జూడనగును.

౬—అణుసిద్ధాంతము

అణుసిద్ధాంతము మానవ మానసమునకు సహజమైనది యగుటచేఁ బురాతన జగద్వివరణ ప్రయత్నము లీ రూపములోఁ బడినవి. ఈ సిద్ధాంతబీజము లుపనిషత్తులలో నున్నవి. సర్వ భౌతికపదార్థములును భూజలాగ్ని వాయువు లను నాలుగు భూతములచేఁ గల్పితములని యుపనిషత్తులు తలఁచి, యే యితర భూతములతోఁ గలి యుండదు గావునను, విశిష్టలక్షణయుక్తమైనది గావునను నాకాశమును విడిచిపెట్టెను. కాని భూజలాగ్ని వాయువులు మార్పులును భాగములును గలుగుటచే, మార్పు లేక నిత్యమగున దింకొకటి గలదని తలఁపఁబడెను. మార్పుఁ జెందక, అవిభాజ్యములైన నిత్యమగు పరమాణువు లెవ్వి యను ప్రశ్న సహజముగా నుదయించును. సుప్రసిద్ధమైన బౌద్ధజైనమతముల నుదయింపఁజేసిన భావోద్వేగ కాలమునందుఁ గొందఱు తత్త్వవేత్తలు జైనులు నణువాదము నూహించిన వారుండిరి.[1] పారమార్థికధర్మములపైఁ గణాదుఁ డణుసిద్ధాంతమును గల్పించి, చూడఁదగు ప్రపంచమును సులభవిజ్ఞాన రూపములోనికిఁ దేఁ బ్రయత్నించెను. లూసిప్పసు డెమోక్రిటస్సు నట్లే చేసిరి. డాల్టన్ కాలమువఱకు నణుసిద్ధాంతము శాస్త్రీయపద్ధతిలో నిర్మింపఁబడలేదు.

సావయవములగు వస్తువులన్నియుఁ దదంతర్గతములగు నవయవములతో సమవాయ సంబంధమును గలిగి యున్నవి. ఇందు సంయోగము సహాయకారిగా నుండును. మన యనుభవములోని వస్తువులన్నియు సావయవములే. అందుచే నవి యనిత్యములు. నిత్యములని యనిత్యత కర్థము లేదు.[2] భూమి జలాగ్ని వాయువులు నిత్యములు ననిత్యములు నై యుండఁగా, నాకాశము మాత్రము నిత్యవస్తువు. సముచ్చయద్రవ్యము లన్నియు ననిత్యములు, వానికిఁ గారణములగు ననుత్పాద్యాంశములు నిత్యములు.[3] అగోచరములు నిత్యములు నగు నణువు

---

౧) న్యా॥ సూ॥ ౪, ౧, ౬౦ ౬౧

౨) ౪, ౧, ౪

౩) ౪, ౧, ౧ ౨, ౨, ౪ ౪, ౧, ౨౦—౨౧

లవిభాజ్యములు ౧ సర్వవిభాగము ల మూలరూప మణువు అణు
వనంతముగ విభాజ్యమైనచో సర్వవస్తువులు ననంతవిభాగములచేఁ
గల్పితములై, వస్తుపరిమాణ భేదములకుఁ గారణములు మృగ్యము
లగును ౨ పదార్థ మనంతముగా విభాజ్య మైనచో, నప్పుడు మనము
దానిని శూన్యము వఱకుఁ దీసికొని పోవఁజేయవచ్చుటయేకాక పరిమాణ
శూన్యములనుండి సపరిమాణ ద్రవ్యములను, నాకృతిలేని వానినుండి
యాకృతి గలవియు నుదయించెనను స్వవిరుద్ధప్రసంగము చేయవలసి
వచ్చును ౩ వస్తుపరిమాణములలోని భేదములకుఁ గారణము, కొన్ని
యణువులు కలిసి, కొన్ని విడిపోవుచుండుటయే అనంతమైన యధిక
పరిమాణమును ననంతమగు నల్పపరిమాణమును ననుభవ సిద్ధములు
గాఁజాలవు అవి యత్యధిక పరిమాణ పరిమితులు, మన మెఱిఁగిన
వన్నియు రెంటికి మధ్యస్థములు అపరిమితముగాఁ బెంపు చేయుటచే
ననంతాధికపరిమాణమును నత్యంత విభాగ మొనర్చుటచే నత్యల్ప
పరిమాణమును మనకు లభించును అణువులే సర్వకార్యములకు నుపా
దాన కారణములు అవి యింద్రియగోచరములు కాకున్నను, వాని
పరిమాణాకార, భావసాంద్రతలు మన మెఱుఁగరానివైనను, వానిని వర్గీ
కరింపవచ్చును ఇంద్రియ గోచరములగు భిన్న వస్తువులలో నవి
ప్రదర్శించు గుణములచే వాని వర్గీకరణము సాధ్య మగును వస్తువుల
సామాన్య లక్షణములైన సాంద్రత మున్నగు వానిని విడిచిపుచ్చినచో,
మిగులునవి వాని విశిష్టలక్షణములగు వాసన, కాంతి, ఉష్ణత లుండును
ఇవి పరిమాణభేదములనే కాక జాతిభేదములను గలిగి యున్నవి పృథి
వ్యప్తేజో వాయువులను చతుర్విధ భూతద్రవ్యముల కనుగుణముగాఁ

---

౧) పరం వా త్రుటేః (న్యా॥ భా॥ , ౪, ౨-౧౬)

౨) సర్వేషాం, అనవస్థానాపాయత్వే మేరుసర్షపయో స్తుల్యపరిమాణత్వాపత్తిః చూ న్యాయకందళి॥ పు ౩౧

౩) మన యనుభవ ప్రపంచములోని నానాపరివర్తనములకుఁ గారణములు, మార్పులేని నిరవయవ వస్తువులలోనే యుండవలెను ఇట్టి యగోచరపదార్థముల సంబంధములు వ్యావహారిక జగత్పరివర్తనములకుఁ గారణము అగునని హెర్బార్టు నభిప్రాయము

చతుర్విధ పరమాణువు లున్నవని నిశ్చయింపఁబడెను ఈ చతుర్విధ పరమాణువులును త్వక్కును, జిహ్వాచక్షువులను, ఘ్రాణేంద్రియములను గల్పించె ననియు నందువలననే యెంతగాఁ బ్రకోపించిన నొక యింద్రియము మఱొక లక్షణమును బ్రదర్శించు ననియుఁ జెప్పఁబడెను భౌతిక పదార్థలక్షణములగు రూపరసగంధస్పర్శ లా వస్తునాశముతో నదృశ్యము లైనను, నవి యెల్లప్పుడు వాని యణువులలో నిలిచియే యుండును భూమి యందును తత్సంబంధాణువులందును, నగ్నివలనఁ గొన్ని గుణము లుదయించును ౧ జలతేజోవాయువు లట్టి మార్పులఁబొందవు

వైశేషికులు పీలుపాక సిద్ధాంతము నంగీకరింతురు ఒక ఘటమును గాల్చినపు డది నశించి, యణువులుగా విడిపోవును వేడి తగులుట వలన నణువులలో నెఱుపురంగు వచ్చును అట్టి యెఱ్ఱని యణువులు తిరిగి సంయోగము పొంది నూతన ఘటము నిచ్చుచున్నవి అనఁగా నొక పూర్ణవస్తు వణువులుగా విడిపోవుటయుఁ, దిరిగి యవి కలిసి పూర్ణవస్తు వగుటయు జరిగినది ఈ కార్యమంతయు మహావేగముగాఁ దొమ్మిది క్షణములలో జరిగిపోవుట వలన నది మనకు గోచరింపదు ౨ నైయాయికులు పిఠరపాక సిద్ధాంతము నామోదించిరి రంగుమార్పు ఘటాణువులందును, ఘటమునందు నొకే కాలమునఁ గలిగెనని దీని భావము ఇది యెక్కువ సహేతుకముగాఁ దోఁచుచున్నది వైశేషిక సిద్ధాంతమును నైయాయికుఁ డిట్లాక్షేపించును మొదటి ఘటము నశించి, వేఱొకటి యుద్భవించినచో, నది పూర్వఘటమే యని గుర్తింపఁజాలము కాని మనము రంగులో మార్పుతప్ప, పూర్వఘటమునే చూచుచుంటిమి అదియును గాక, ధరాణుగంధము కూడ ననిత్యమని వైశేషికాభిప్రాయము వస్తువులు పూర్తిగా ఘనపదార్థములు గావనియు వానికి సూక్ష్మరంధ్రము లున్నవనియు నందుచేతనే నిప్పు వలన నవి యుష్ణతను గ్రహించుచున్నవనియుఁ దెలియుచున్నది ౨

పరమాణువులు మండలాకృతి గలవని చెప్పఁబడెను అనఁగా నవి సావయవములని యర్థముకాదు అవి సావయవము లను నుద్దేశ

---

౧) ౭ ౧, ౧-౨ (౨) పద సంగ్రహము ౧౦

౨) న్యా॥ వా॥ తా॥ టీక పే ౩౫౫ న్యాయమంజరి। పు ౪౩౮

ముతోఁ గొన్ని యాక్షేపణలు చెప్పఁబడెను మూఁడణువులు వరుసగా నున్నప్పుడు మధ్యమాణువు మిగిలిన రెంటి పార్శ్వములతో స్పర్శ గలిగియుండును ఒక యణువున కన్నివైపుల నణువు లున్నచో నణువున కారు పార్శ్వము లున్నవనియు నవి దాని భాగము లనియుఁ బేర్కొనవచ్చును ఈ యారుపార్శ్వముల నొక సూక్ష్మదేశాంశము (point) నకు మార్చినచో, దీనివలన నెన్నియణువులైన నొకే యణుస్థానము నాక్రమించు ననియు నప్పుడు లోకములోని వస్తుజాల మంతయు నొక యణుపరిమాణములోనికి వచ్చుననియు నందు జగత్తు దృశ్యము కాకుండు ననియు నాక్షేపణము దీనికి సమాధానము సులభము అణువులకు భాగము లున్నవనుట వ్యవహారార్థము, నిజముకాదు ౧ అణువులకు లోపల వెలుపల లేదు ౨ అవి స్థలము నాక్రమింపవు ౩

అణువులకు సహజముగాఁ జలనములేదు, వాని చలనమునకు బాహ్యశక్తులు కారణము ప్రళయకాలమందణువులు కార్యముల నుత్పత్తి చేయకయే యుండును అప్పుడవి వేరుగాను నిశ్చలముగా నుండును వైశేషికము ననుసరించి పరమాణు సంచలనమున కొక విశిష్టధర్మము కారణము ౪ ప్రశస్తపాదుఁ డిట్లు నుడివెను "ప్రత్యక్షానుమానములచే నెట్టి కారణమును గోచరింప కున్నను, మనకు లాభనష్టదాయకములగు నట్టు మహాభూతములందలి ప్రవృత్తు లదృష్టకారణములచే నుదయించె నని మన మూహింపవలెను"

---

౧) న్యా॥ భా॥ ౪, ౨, ౨౦,

౨) నిరవయవమును సర్వవ్యాప్తియగు నాకాశ మణువులలో వ్యాపించునా యను ప్రశ్న యుదయించెను వ్యాపించినచో నణువులకు భాగము లుండవలెను వ్యాపింపకున్నచో నణువుల నడి నవయవములేకాని ... సర్వవ్యాప్తము కాజాలదు దీనికి సమాధానము నిత్యవస్తువునకు బాహ్యాభ్యంతరములు లేవు అందుచే నాకాశమున కనంత వ్యాప్తిచే నణువులు సావయవములు కానక్కరలేదు

(౩) న్యా॥ వా॥ ౪, ౨, ౨౫ అణువులు స్థూలములు కావనుటకొఱకు సూక్ష్మము లని చెప్పఁబడెను వాని కొక విధమగు పరిమాణ మున్నది భావాంతరమునకుఁ జూడు ఛటర్జీ హిందూ రియాలిజం పుటలు ౧౫ ౩౪ ౧౬౯-౧౭౦ ౧౬౪)

౪) ధర్మవిశేషాత్॥ ౪, ౧ ౭

సర్వవస్తువులును వాని కారణ [illegible] [illegible] గుణము లను గలిగియుండును ఈ గుణములు, సర్వద్రవ్యములకు సామాన్యము లైన పంచలక్షణములనేకాక [illegible] గుణములను గలిగియుండును ఇవికాక భూమికిఁ బ్రత్యేకముగా గంధగుణమును, [illegible]ములగు రూపరసస్పర్శభార, వేగ, చలనములును గలవు గంధగుణ [illegible] [illegible] భూగుణములు గలిగి, జలము సాంద్ర[illegible] [illegible] [illegible]లక్షణముగాఁ గలిగి యున్నది తేజస్సు, సామాన్యసగుణము లధికముగ, ఉష్ణతయు, రూపచలన వేగములను గలిగియున్నది, స్పర్శవేగములే వాయువు[illegible] విశేషగుణములు ఈ గుణ[illegible] లణువులలో [illegible]యుండై కార్యములలోఁ గానవచ్చును

వస్తువులు స[illegible]కాలనాశన మగు కాలమొ[illegible] [illegible] [illegible] ద్వ్యరూప ములు నశించినను వానికి మూలభూతములగు [illegible] ములు నిత్యము[illegible] [illegible] అంతము లేక పూర్ణవస్తురూ[illegible] [illegible] [illegible]చిన [illegible] కాపున, [illegible] స్వతంత్రముగా నుండు శక్తి [illegible] [illegible]చేఁదిరిగి [illegible]ంది విడిపోవుచుండును మనకు గోచరి[illegible] [illegible]ంచములోని ప్రకృతి దృశ్యము లనేకములే కాక, భూ[illegible]దార్థ[illegible] [illegible]గూడ శిథిలమై [illegible] రూపమొందు, నూత్ననిర్మాణ[illegible] [illegible] [illegible]గియుండుటలోఁ గల్పించు చుండును వేరువేరు కాను[illegible] [illegible]ములలో సంయోగి[illegible]ంది భిన్నవస్తురూపములను గల్పించి, తిరిగి విడిపోయి, పూర్వా[illegible] నుందుచు నూత్నసంయోగముచే నూ[illegible] [illegible]నిర్మితి కాధారభూ[illegible] అగుచుండును ఈ సంయోగ వియోగ[illegible] [illegible] చున్నది వైశేషికము [illegible], స్పష్ట[illegible] [illegible] లుగా నుండవు ఇ జగదుత్పాదన[illegible] [illegible] యుండునని చెప్పఁబడెను [illegible], [illegible] ఒక నిత్యము నేకమునగు [illegible] [illegible] [illegible] త్తియు నిత్యమై, [illegible] [illegible] నిత్యము[illegible]

1) న్యా[illegible]

2) వాయువు[illegible] [illegible] [illegible]

నాశములు కావలసివచ్చునని శ్రీధరుఁడు వాదించినాఁడు త్రికములును (Triads) కార్యోత్పాదకములుగావు, ఏలన నొక స్థూలపదార్థము దానికంటె సూక్ష్మములగు నంశములచేఁ గల్పితమైనది స్థూలపరిమాణముగల త్రికము కార్యమేకాక దానిని గల్పించినదియు నిట్టి కార్యమే అందుచే ద్వితయములే కార్యోత్పాదకములు ౧ రెండు పరమాణువులు కలిసినదే ద్వితయము (Diads) ఇదియు సూక్ష్మరూపమే, ఇట్టివి మూఁడుకలిసినచో త్రికమగును, ఈ త్రికము మిక్కిలి సూక్ష్మముకాదు కావున, దృశ్యమగును ఏకాణువులు ద్వ్యణుకములు నదృశ్యములు, దృశ్యమగుటకు వలయు పరిమాణము త్రికములకుఁ గలదు, అది సూర్యకిరణ రేణువంతయుండును కారణముల గుణములు కార్యగుణములే యను సామాన్య సిద్ధాంతమున కిది విశేషము రెండు తెలుపుగల యణువులు కలియుటచే ఏర్పడు ద్వ్యణుకములు తెలుపురంగు గలవే కాని యణువులు పరిమాండల్యములు, ద్వ్యణుకము లతిసూక్ష్మములు ౩, అయిన నవిగోచరించు పరిమాణముల నుత్పాదింపఁజాలును అందుచే, గార్యముయొక్క పరిమాణము దాని కారణములగు భాగముల పరిణామముపైఁగాని, సంఖ్యపైఁగాని, ప్రచయముపైఁగాని యాధారపడునని చెప్పఁబడెను ౪ ద్వితయముల సంఖ్య వృద్ధియైనకొలఁదియుఁ దదుద్భవ ద్రవ్యపరిమాణము హెచ్చుచుండును అణుసంయోగజములైన ద్రవ్యములు కేవల సముచ్చయములే (Aggregates) కావు, పూర్ణద్రవ్యములు (Wholes) పూర్ణద్రవ్యములు కాకున్నచో మనకు భాగములేయుండి, యవి గోచరింపని యణురూపములవఱకు విభాజ్యములు అగును పూర్ణద్రవ్యాభావము నిజమైనచో, మన కగోచరాణువులె మిగులును అణువులు విడిగా నదృశ్యము లనియు, నేకైకభటుఁడు నేకైకవృక్షము గోచరింపక, యొక

---

౧ న్యాయకందళి పు ౩౨

౨ కొందఱనంతరపు వైశేషికులు త్ర్యణుకములనఁగా నణుత్రయములేయనిరి (సిద్ధాంతముక్తావళి పు ౨౫ నుం చి వైశేషికశాస్త్రం పుటలు ౧౨౦ - ౨౫)

౩ ద్వ్యణుకములు నిర్భిద్రియ గోచరములని మహాదేవభట్టు తలంచెఁను, దీని వివరణ భావము నిదియే చూడు యు ఓ వైశేషికశాస్త్ర సా యకోశ యు పు ౩౨౦

౪ వై సూ ౭, ౧ ౯

సైన్యము లేక సరణ్యము గోచరించుట్లు, ... గోచరించునని చెప్పి చోనీ యుపమా ... ని న్యా ... వాదించి, ఘటులు, వృక్షములును స్థాల్యము ... ను, సందుచే ... వి గోచరించు నవియు నణువు లట్టివి కాని ... మాధా ... చెప్పా ... పూర్ణ వ్య మంతర్గతాంశములకంటె ... ఒక ... భిన్న స్వరము ... వేరై నది ... జాతియుయ్యూర్ణం లేని ..., ' ఇదియొక ... ,'' ''అదియొక మనుజుడు'' అను వాక్య ... దర్థ ముండదు ... సంబంధము ననువా ... ౩

సృష్టిలయములు గలిగి ... కాలచక్ర ... సిద్ధాంతముచ స్థిరముగా సలిగియున్న బాటనే ... శాఖయు ... ఈ క్రమగిలి విధానములను ... పొందు ... దించినాడు ... బ్రహ్మ ప్రమాణములో పర్సరళ ... మైన ... కాలము ... సంసార పరిభ్రమణ ... సుండి ... కోటికి ... దలచి, పరమేశ్వరుడు జీవుల ... లోనికి దిరిగి తీసి ... పరమేశ్వరునిలో ని కోరిక ... ముయా ... యాదుల కన్నిటికిఁ గారణ ... సృష్టవా ... నశించిపోవును అప్పుడా ... రేశ్వరుని కోరిక ... రించి, ... కణుసంయోగముచే, దేహేంద్రియాదికములు ... విడిపోవును అణువము ... ములు విడిపోవుటచే ... ద్రవ్యాదృతులు ... అగును ... భూతములగు ... వాయువులు ... నశించును లేక నదృశ్యము ... మేశ్వరునిలో ... అణువులు విడిగా నుండును, ... లుండును, తిరిగి యీ జీవుల ... నిమిత్తము ... సృజింపఁగోరును ... రమేశ్వరేచ్ఛ ...

---

౧) న్యా ...

౨) ...

౩) న్యా ... న్యా ...

౪) ప్ర ...

జీవుల పూర్వజన్మ సంస్కారములతో ననిలాణువులు సంయోగమందును అనిలాణువులు కలిసి ద్వితయములు, త్రికములునై క్రమముగా మహాభూతవాయువుత్పన్నమై, వరుసగా జలభూతము, పృథ్వీభూతము, తరువాత నగ్నిభూతము జనించును పరమేశ్వరు నభిధ్యానమాత్రమున బ్రహ్మాండ ముదయించి, దానిలోనుండి బ్రహ్మయు జగత్తును గలుగును మిగిలిన సృష్టివ్యాపారమును బ్రహ్మ పూర్తిచేయును జీవరాశిలో బ్రహ్మ శ్రేష్ఠతముఁడు, ఆతఁడు తన పుణ్యరాశి యున్నంతకాలముండును జగత్తంతయును బ్రహ్మ సృష్టికాదు ఆతని పుణ్యక్షయముతో జగన్నాశమునుగాదు రెంటికిఁ గారణము పరమేశ్వరుఁడే బ్రహ్మయుత్తమజ్ఞానసంకల్ప క్రియాశక్తులు గలిగి, మానసపుత్రులను, ప్రజాపతులను, మనువులను, దేవపితృమహర్షి వర్గ చతుష్టయాదులను, పూర్వకర్మవాసనల ననుసరించి సర్వజీవరాసులను సృజించును (1) సృష్టిలయము లనంతములు నచలములునగు దేశకాలాకాశ భూతత్రయమునకంటవని శ్రీధరు నభిప్రాయమై యున్నది నూతనజగత్సృష్టి యనునది లేదు ఏ యొక లోకమైన ననాద్యనంత పరంపరగలది జీవుల యొక్క కర్మార్హత ననుసరించి, వాని యనుభవజ్ఞానసిద్ధి కొఱకు లోకము సృజింపఁబడినది జీవులకు సహజసిద్ధములైన కర్మశక్తుల ననుసరించి, సృజింపఁబడి, లోకము వారి యనుభవమున కుపయోగించును ఏ కాలమునందైనను బ్రహ్మయే సర్వజీవులలో నుత్తముఁడు, లోకమంతయు నాతని యనుభవసిద్ధికై యున్నది పుణ్యమున కాద్యంతములు గలవు కావున, బ్రహ్మపుణ్యమైనను క్షయముకాక తప్పదు బ్రహ్మపుణ్యక్షయముతో లోకమును లయమగును కాని యితరజీవుల సంచితములు మిగిలి పోవును ఒక బ్రహ్మకుఁ బుణ్యక్షీణమైనచో నింకొక బ్రహ్మయా స్థానము నాక్రమించును ఈ విధముగాఁ బ్రతిలోకమునకు గత నూతన బ్రహ్మ లుందురు, లోకము లిట్లనంతగతి కలిగియుండును (2)

---

(1) సృష్టి లయప్రధాన మిలవో నొక ముఖ్యమైన భేదమును ఫాద్దెగాన్ తిలకించినాఁడు అగ్ని వాయువు వెనువెంటనే జనించుటకు బదు లంతమందు జనించినది గ్రంథకర్త క్రమోత్పత్తిని జెప్పుటకుఁ గాక మేసునఁగా భూమ్యగ్నిమిశ్రమమగు హిరణ్యగర్భాండమునకుఁ బూర్వ మగ్నిని సృజింపఁ దలఁచినాఁడు (వైశేషిక సిస్టం పు [illegible])

(2) ఉదయనుఁడు ఆత్మతత్త్వవివేకము

ద్వితయముల [illegible] మగు నణువుల నాశములు ద్వితయము లణునాశముచే [illegible] సంయోగ [illegible] నాశముచే నశించును. కార్యనాశము [illegible] నాశన [illegible], అణు ద్వితయముల విషయములో [illegible] ని [illegible] ననియుఁ బ్రాచీన నైయాయికులు [illegible] నైయాయికులుమాత్రము సర్వవస్తువిష[illegible] నాశ మనగా వస్తువులు క్రమముగా [illegible] ములలోనికి [illegible] భావము ననుసరించి వీరి భావ [illegible] న్నది లయ మనగా [illegible] సృష్టి [illegible] దలను, కార్య నాశన మనఁగా వస్తు [illegible] మైనయెడలను, [illegible] ములు నశించి కార్యము [illegible] ముందు [illegible] కాని యీ కార్య [illegible] ధ్యము, కార్యము [illegible] లలో [illegible] కాలదు, ఏలన వానికిఁ [illegible] బంధము లేదు, [illegible] ములలో [illegible] నవి [illegible]

పెక్కు హేతువులను జూపి శంకరుఁడు వైశేషికుల [illegible] ఖండించినాఁడు. ప్రళయకాల [illegible] ద్యము. దీనికి మానవ ప్రయత్నము కారణముగా [illegible] బుట్టియుండలేదు. అదృష్టశక్తి కారణమైనచో నది యెచట నివసించి నది? అది జీవులలో నున్నచో [illegible] సంబంధము లుండఁగాలదు, అది యణువులలో నున్నచో [illegible] కాఁజాలదు. అదృష్టశక్తి జీవుల [illegible] సంబంధము [illegible] లలో నున్నదన్నచో నప్పుడు ప్రవృత్తి నిత్యమగునై, [illegible] మునకు విరుద్ధమగును. [illegible] అదృష్టశక్తి [illegible]

---

1) [illegible]

2) వైశేషిక [illegible] ప్రళయము [illegible] వస్తువుల [illegible] వ్యక్తి [illegible]

ఫలితముల నిచ్చునదేకాని, సృష్టి యియుసంబంధము గలదికాదు. అణు
సంయోగమునకుఁ గూడ శంకరుఁ డాక్షేపణలఁ దెల్పినాఁడు. అణువులు
పూర్ణవస్తువులుగా (Wholes) గలిసినచో, నవి యొకదానిలో నొకటి
పూర్తిగాఁజొచ్చి, వస్తుస్థౌల్యము పెరుగుట కవకాశముండదు. కావున
వస్తూత్పత్తియే యుండదు. అణువులు భాగసంయోగ మందినయెడల,
నణువులు విభాజ్యము లగును. మఱియు స్థలాక్రమణములేని, యణు
వులు, సంయోగముచే నెట్లు స్థలము నాక్రమించునో చెప్పుట దురూహ్య
మగును. సంయోగముచే నణువులలో లేని నూత్న గుణము లెట్లుత్పన్నము
లగుచున్నవి? సూక్ష్మములు నవినాశములునగు నణువులు కలిసినచో,
రంగు మున్నగు గుణము లెట్లువచ్చును? మఱియు మహాభూతములగు
నగ్ని, వాయు భూజలాకాశములలోఁ గొన్నిటి కితరములకంటె నధిక
గుణము లున్నవి. అందుచే జలాణువు లనలాణువులకంటె నధిక లక్షణ
ములను గలిగియుండవలె. అణువు లన్నియు నొకే పరిమాణము
గలవైనచో గుణాధిక్యముచేఁ బరిమాణాధిక్యమును వచ్చుచున్నది.
మఱియు నవిభాజ్యములగు జీవులకు, మనస్సులకు, నణువులకు సంయో
గము సాధ్యము కానిది. మఱియు నణువులు నిత్య క్రియాత్మకములో,
నిత్య నిష్క్రియాత్మకములో రెండునో, రెండును గాకుండుటో కావలెను.
అవి నిత్యక్రియాత్మకములైనచో వానికి విలయముండదు, అవి నిత్య
నిష్క్రియాత్మకములైనచో సృష్టి యసిద్ధము. అవి రెండు నైనచో
స్వవిరుద్ధము లగును. రెండును గాకున్నచో వాని ప్రవృత్తి నివృత్తులకుఁ
గారణము లుండుటయు, నీ కారణము అదృష్టశక్తి యణువులతో నిత్యమై
కలిసియున్నటులనే, నిత్యప్రవృత్తియో, నిత్యనివృత్తియో కలుగఁ
జేయవలయును [౧].

అభినవ విజ్ఞానమున నణువాదమునుగూర్చి సంశయము లున్నవి.
వ్యాప్తిగల సర్వవస్తువులును వ్యాప్తిలేని యణువులవలన సంయోగముచే
లభించెనను వైశేషికభావము భావకల్పితమేకాని, యథార్థజగత్తులో
నణువుల దర్శించు నవకాశమేమియును లేదు. ఎంత స్వల్పవిషయమైనను

---

౧ శంకరభాష్యము, ౨, ౨, ౧౭

వరి[illegible]మసాధ్యము లగు నవేరాంశములను గురించి యును వైశేషికా[illegible]
వాదము గ్రీకు విజ్ఞానము పై నాధారపడిన దియు, గ్రీకు విజ్ఞానము
పశ్చిమ ఖండమున వ్యాపించియున్న దినములలో భారతీయులకు
సంపర్కము కలిగియుండె [illegible] వాదింపబడెను [illegible]
మనకుగల విజ్ఞానము ననుసరించి [illegible]
చేయుటకును వీలులేదు అణు పరిమితమగు ద్రవ్య[illegible] యను
సామాన్య భావము తప్ప, ననుసిద్ధాంత విషయము [illegible] గ్రీకు [illegible]
విజ్ఞానముల కెట్టి పోలిక [illegible] డెమాక్రిటసు ననుసరించి
అణువులకు పరిమాణ భేదమే కాని గుణభేదము లేదు గుణవిభాగములు
లేని యనంతసంఖ్యగల యణువు లున్నవనియు కాని వానికి రూప
పరిమాణ భారస్థాన నిర్మాణములతో భేదము లున్నవనియు నాతడు
విశ్వసించెను కణాదు ననుసరించి [illegible] జాతి[illegible] లున్నవి
ప్రతిజాతికిని విశిష్ట విశేషలక్షణ మున్నది తత్ఫలితముగా అణువుల
గుణభేదము పరిమాణభేదముగా గ్రీకుసిద్ధాంతము నిర్ణయించుచుండగ [illegible]
రుద్ధముగా వైశేషికము నిర్ణయించినది అణువుల [illegible]
లిమిడియుండవను గ్రీకువాదమును భారతీయ తత్త్వజ్ఞు డంగీకరించడు
అణువులు స్వభావసిద్ధముగా చలన మందుచున్నవని డెమాక్రిటస్, ఎపి
క్యూరస్‌లు తలచియుండగా నణువులు సహజముగా నిష్క్రియాత్మకము
లని కణాదుండు భావించెను అణువులు జీవనిర్మాణము చేయుచున్నవని
డెమాక్రిటస్ విశ్వసించియుండగా, జీవులు నణువులును వేరనియు, సర్వ
సమానముగా నిత్యతాలక్షణ [illegible] అనియు వైశేషికులు తలంచిరి
జగత్తు నచేతన ప్రకృతిగా గ్రీకులు భావించి, [illegible]
వారి తత్త్వములో లేకుండ జేసిరి [illegible], భిన్న[illegible]
ములతో నున్న యణువులు [illegible]
వెక్కువవేగముతోను, సల్పపరిమాణ[illegible] తోను
బడుటవలన నస్వేచ్ఛ సంఘర్షణ [illegible]
సముచ్చయ ద్రవ్యములు [illegible]
కొన్ని మార్పులు గతించుటకు [illegible]

1) కీత్ [illegible]
2) వాలేస్ [illegible]

ప్రాచీన వైశేషికులు బహిరంగముగా ద్వైతాస్తిత్వమును ప్రకటించి యుండలేదు కాని, వారి తత్త్వమును కదృష్టధర్మమును గేంద్ర నియమముగా నొనర్చిరి ఈ విధముగ నొక తాత్త్విక లక్షణవిశిష్టమై వైశేషికాణుసిద్ధాంతము ప్రకటితమై యుండఁగా గ్రీకుసిద్ధాంతములో నట్టిది లేదు ఈ రీతిగ వైశేషికాణువాదము గ్రీకుసిద్ధాంతములోలేని విశిష్ట లక్షణములను గలిగియున్నది మఱియు నణువాద బీజములు హిందూ విజ్ఞానమునందే కలవు

మొన్నటివరకు భౌతిక విజ్ఞానశాస్త్రమునందుఁ గూడ నణువాదమే గణ్యత నందినది ఇటీవలి నూత్న పరిశోధనా ఫలితములు దానికిఁ బోషకములుగా లేవు జడపదార్థము మార్పులేని మొత్తము కాదు దాని పరిమాణము వేగముపై నాధారపడి యుండును అది అతి సూక్ష్మములగు విద్యుచ్ఛక్తి కేంద్రములుగా గోచరించును ఈకేంద్రము లాధార మవసరము లేకుండ, విశేష కాలాంతరములలోఁ జెదరి, గణింప శక్యముగాని వేగములతో భిన్నదిగ్భాగముల కెగురుచుండును పదార్థముతో నిమిత్తము లేకుండ నష్టతాకాంతి చలనములకు స్థాన మున్నదని విదితమైనది ఇప్పు డణువు లనఁగా విద్యుద్రేణువుల సముచ్చయములు ఆకాశమునుండి వాని లక్షణములఁ గైకొనుచున్నవి అణు వొక సూక్ష్మమగు సూర్యగ్రహకూటము, దాని కేంద్రమొక సూర్యుఁడు వంటి పరిభ్రామ్యమాణపదార్థరాశి, భూరవి మండలముల బంధించు నాకర్షణసూత్రము ననుసరించి, విద్యుద్రేణువులు (Electrons) దాని చుట్టు నెగురుచున్నవి పూర్వాణుసిద్ధాంతమీ నూతన సత్యాంశ విషయము మెఱుఁగదు కాని నేటి పరిశోధనాఫలితముల కవకాశ మిచ్చినందున నణుసిద్ధాంతము నిరర్థకమైనదికాదు ప్రకృతి శాస్త్రదృష్టి ననుసరించి వ్యర్థసిద్ధాంతమైన చైతన్యవాదము (Animalism) నణువాదము త్రోసిపుచ్చినది గ్రీసునందును, భారతదేశము నందును గూడ నణువాదమొక భౌతిక శాస్త్రముగాఁ గాక, యొక తాత్త్విక సిద్ధాంతముగాఁ బ్రతిపాదింపఁబడినది అందుచే సహజముగా నది భౌతికశాస్త్రీయ పరీక్షాపద్ధతి కనుగుణమైనది కాదు (౧) అది

(౧) పురాతన కాలమునఁ గాన నేఁడు ని యణువాదము నిర్వచింపఁబడి ... నిరూపింపఁబడి యుండలేదు అది పూర్వము నుండియు నేటి వఱకును స్పష్టదర్శనత ...

ప్రకృతిదృశ్యముల కర్థము చెప్పుటకై చేసిన భావకల్పితతత్త్వము అది పరిశీలనాఫలితము కాదు, సూత్రకల్పనము, జగత్తును గూర్చిన మన భావసంపుటికి నొక క్రమమును, సమన్వయమును జూపినది కావున నది యంగీకారయోగ్యమని చెప్పవచ్చును, కాని, యాసిద్ధాంతము రుజువుచేయుటకు వీలులేనిది కావున మనము దానిని దిరస్కరించి నిబ్బంది లేదు

౩ — గుణము

ద్రవ్యము విడిగా స్వతంత్రముగా నుండగలదు, కాని గుణ మట్టిది కాదు ౧. అది ద్రవ్యమునం దుండును దానికి గుణములు లేవు గుణమనగా "ద్రవ్య మాధారముగా గలిగి తనకే నేగుణములు లేనిదై, సంయోగ వియోగములకు గారణము కానిదై, వానితో సంబంధము లేని" దని కణాదుడు నిర్వచించెను ౨. సూత్రము పదునేడు గుణము లను జెప్పినది, రూపము, రసము, గంధము, స్పర్శ, సంఖ్య, పరిమాణము, పృథక్త్వము, సంయోగము, విభాగము, పరత్వము, అపరత్వము, బుద్ధి, సుఖము, దుఃఖము, ఇచ్ఛ, ద్వేషము, ప్రయత్నము ౩. వీనికి ప్రశస్తపాదుడింక నేడు గుణములను జేర్చినాడు, గురుత్వము, ద్రవత్వము, స్నేహము, ధర్మము, అధర్మము, శబ్దము, సంస్కారము ౪. లఘుత్వమృదుత్వకఠినత్వములను గూడ జేర్చుటకు యత్నములు జరిగెను, కాని గురుత్వాభావమే లఘుత్వ మగుటచేతను, మృదుత్వకఠినత్వములు భిన్నసంయోగావస్థలగుట వలనను నీప్రయత్న

సిద్ధాంతమని చెప్పుటకు కవకాశములేదు కాని దానిని సమగ్రమైన [illegible] సామర్థ్యము లుండి నేడు [illegible] పరిశోధనల క్రమాభ్యుదయఫలితముల [illegible] అయినను నిది మానవబుద్ధి కతీతములైన యంశములతో గూడియుండుటచే నెప్పటికైన నది నిరూపింపరానిదిగానే యుండును (గోపాలపెద్ది [illegible], వాల్యూ [illegible])

౧) గుణమనకు సాంఖ్యమునందలి అర్థము లేదు

౨) ౧, ౧ ౧౬ సూ॥ [illegible] పు ౫౪

౩) ౧, ౧, ౬

౪) ప్ర॥ పా॥ పు ౧౦

ములు విఫలములైనవి ౧ అభినవ నైయాయికులు పరత్వాపరత్వ పృథక్త్వములను విడిచి పెట్టిరి, ఏలన మొదటి రెండును దేశకాల ములపై నాధారపడును పృథక్త్వ మన్యోన్యాభావమే గుణములు మానసికములు, భౌతికములుకూడ నై యున్నవి

నిత్యవస్తువులకుఁ జెందినవి నిత్యగుణములు, అనిత్యవస్తువులకుఁ జెందిన వనిత్యగుణములు రెండుకాని యెక్కువకాని వస్తువులలో నున్నచో నా గుణములు సామాన్యము లనఁబడును రూపరసగంధ స్పర్శలును, స్నేహము, సహజద్రవత్వము, బుద్ధి సుఖదుఃఖములు, ఇచ్ఛాద్వేష ములు, ప్రయత్నము, ధర్మాధర్మములు, సంస్కారశబ్దములు విశేష గుణము లగుటచే నీ గుణములుగల ద్రవ్యము నితరద్రవ్యములనుండి వేరుపఱచి చూపును సంఖ్య, వైశాల్యము, పృథక్త్వము, సంయోగ వియోగములు, పరత్వాపరత్వములు, గురుత్వము, కృతద్రవత్వము, వేగము సామాన్యగుణములు ౨ ఇవి ద్రవ్యసామాన్య గుణములును, మనఃకల్పితములునై యున్నవి ఇవి విశేషగుణము లంత యథార్థ ములు గావు సంఖ్య భావకల్పితముగా నుదాహరింపఁబడును ఒకే ద్రవ్యము నొకటిగాను, ననేకములుగాను గూడఁ జెప్పవచ్చును సంఖ్య, వైశాల్యము, పృథక్త్వము సంయోగ వియోగములు నన్నిద్రవ్యముల కును జెందిన గుణములే కాలదేశముల కే యితరగుణములును లేవు కాని, ఆకాశమునకు శబ్దగుణముకూడ నున్నది యథార్థముగా గ్రహింపఁబడిన మనస్సన కణుద్రవ్యములకుఁ గల సప్తగుణములతోఁ బాటు వేగ మధిక గుణమై యున్నది జీవాత్మకైదు సామాన్య గుణములును, తొమ్మిది విశేషగుణములైన బుద్ధి, సుఖదుఃఖములు, ఇచ్ఛాద్వేషములు, ప్రయ త్నము, ధర్మాధర్మములు, మానసిక ముద్రాశక్తియును గలవు ఈశ్వరునకైదు సామాన్య గుణములును, జ్ఞానేచ్ఛాప్రయత్న గుణము లును గలవు ౩ గుణములకు దృశ్యాదృశ్య భేదములు గలవు ఏకేంద్రి

౧) తర్కసంగ్రహదీపిక॥ పు ౪

౨) ప్రా॥ వ॥ పు ౫౭ ౫౯

౩) భాషాపరిచ్ఛేదము॥ పుటలు ౨౭-౩౬

యద్యోతకపులకు రూపరసగంధ స్పర్శశబ్దములకు, రెండింద్రియ ములకుఁదెలియు సంఖ్యాపరిమాణ పృథక్త్వ సంయోగవియోగ పరత్వా పరత్వ ద్రవత్వ స్నేహ వేగములకును భేదము చెప్పఁబడినది జీవాత్మ లక్షణములైన జ్ఞానము, సుఖదుఃఖములు, ఇచ్ఛాద్వేష ప్రయత్నములు మనస్సునకు గోచరములు ౧

చక్షుర్గోచరమగు రూపము పృథివ్యప్తేజములకుఁగలదు, జలాగ్నుల రూపము నిత్యము భూమివిషయములో నుష్ణత ననుసరించి రూపము మారును సప్తవర్ణము లంగీకరింపఁబడును తెలుపు, నీలిమ, పసుపు, ఎరుపు, ఆకుపచ్చ, గోధుమవర్ణము చిత్రవర్ణము రసము జిహ్వకు మాత్రమే తెలియు గుణము భూజలములకు రసము కలదు రుచు లైదు విధములు, మధురము ఆమ్లము, కటువు, కషాయము, తిక్తము ఘ్రాణేంద్రియమొక్కటే గంధమును దెలియఁగలదు సుగంధ దుర్గంధ ములు రెండు రకములు భూమికిఁగలవు స్పర్శగుణము యొక్క త్వగింద్రియమునకే కలదు శీతోష్ణ మందోష్ణములు మూఁడు రకము లనుటచే స్పర్శయనఁగా నుష్ణోగ్రత (Temperature) స్ఫురించుచున్నది ఈ గుణము పృథివ్యప్తేజోవాయువులకుఁ గలదు కఠినత్వ మృదుత్వ ములును, పరుషత్వ సరళత్వములును స్పర్శభేదము లనియుఁ జెప్పఁ బడెను ౨ శబ్ద మాకాశగుణము

ద్రవ్యములయొక్క ఒకటి, రెండు, మూఁడు మున్నగు పరిగణ నాత్మక గుణమును జెప్పునది సంఖ్య ఈ సంఖ్యలలో నేకత్వము నిత్యము ననిత్యమునుగూడ నై యున్నది, మిగిలిన వన్నియు ననిత్యములు మన మొక ఘటమును జూచునపుడు, మనము చూచిన ద్రవ్యముయొక్క ఏకత్వమును దర్శించుచున్నాము మనమింకొక ఘటము నద్దిచూతుము, దీనిలో ద్విత్వము లేదు ఈ రెంటి యేకత్వములనుగూర్చి మనము

---

౧) ప్ర॥ పా॥ పు ౯౭

౨) అథల్యే॥ తర్కసంగ్రహము॥ పు ౨౭

భావించునపుడే ద్విత్వభావము యగును ఏకత్వేతరసంఖ్యాభావ మంతయు బుద్ధ్యపేక్షాకృతమే (౧)

పరిమితి యను ద్రవ్యగుణములవలన, ద్రవ్యములు పెద్దవో, చిన్నవో, దీర్ఘములో హ్రాస్వములో తెలిసికొందుము పరిమితి నిత్య వస్తువులలో నిత్యము అనిత్యవస్తువులలో ననిత్యము, ఆకాశమునకు బరమమహత్త్వము, అణువులకు పారిమాండల్యమును లక్షణములు అనిత్యవస్తువుల పరిమితిని మనము వాని లక్షణములైనసంఖ్య పరిమాణము, నిర్మాణములవలన నిర్ణయింతుము ౨ ద్విత ములు సూక్ష్మములు, మిగిలినవి పరిమితి గలవి

పృథక్త్వమువలన ద్రవ్యభేదములు తెలియును ౩ ఇది యథార్థమైనదేకాని భావమాత్రము కదు ద్రవ్యముయొక్క స్వభావము ననుసరించి, యిది నిత్యమో, అనిత్యమో యగును పృథక్త్వ మనిత్య వస్తువులకు నుండునుగాని, విశేషము నిత్యవస్తు లక్షణము పృథక్త్వము వస్తుసంఖ్యాభేదమును దెల్పును, విశేషము వస్తువుల విశిష్టగుణములను దెల్పును

పృథగ్వస్త్వైక్యము సంయోగమును, సంయుక్తవస్తు విభాగమును దెల్పును ఒక యెగురుచున్న గాలిపడగ యొక స్తంభమును స్పృశించునప్పుడువలె నొక వస్తువు చలించుటవలనగాని, రెండు గొఱ్ఱెలు కొమ్ములుకలిపి ఢీకొనినపుడు వలె రెండు వస్తువులును గదలినపుడు

(౧) న్యాయక దళి॥ పు ౧ – న్యాయపరిమళ॥ ౭, ౨, ౧ ఏకత్వము వలెనే ద్విత్వాదులు విజ్ఞానమునకు హేతుకము లైనను, యథార్థములే యని న్యాయము భావించును గాని వైశేషికమునందు మీ సంఖ్య లన్నియు విజ్ఞానహేతుకములే కాక బుద్ధి కల్పితము లని నిశ్చయించెను ఒక వస్తువే యున్నంతకాలము మన కేకత్వభావమైనను కలిగించును గాని వైశేషికుడు మఱచినాడు ద్విత్వమువలెనే యేకత్వమును బుద్ధివ్యాపారము గోరును

౨) వై॥ సూ॥ ౭, ౧, ౧౭

౩) వై॥ సూ॥ , ౨, ౨

౪) ప్ర॥ పా॥ పుటలు ౧౨౮ ౫౦

గాని సంయోగ మేర్పడును సంయోగి యింకొక సంయోగమువలనఁ గలుగవచ్చును మన మొక కలముతో వ్రాయునపుడు కలమునకుఁ గాగితముతోఁగలిగిన సంయోగమువలన హస్తమునకుఁ గాగితముతో సంపర్కము కలుగుచున్నది రెండు విడిగానున్న వస్తువులకే సంయోగము సాధ్య మగును గావున, సర్వవ్యాప్తములగు రెండు వస్తువు లెప్పుడును గలిసియే యున్నవి కవున వానికి సంయోగమున కవకాశము లేదు విభాగము నిట్లే రెంటిలో నొక వస్తుచలనమువలనఁగాని, రెంటి చలనము వలనఁగాని, వేఱొక విభాగమువలనఁ గాని జరుగును సంయోగవిభాగముల వలననే వస్తువులలో మార్పులు గలుగును

పేశికములందలి వస్తువుల దూరసామీప్య భావముల నిచ్చునవి పరత్వాపరత్వములు ౧ ఇవి వస్తువుల సంబంధములనేకాని గుణములను దెలుపునవి కావు ఈ సంబంధములైనను నిత్యములు కావని ప్రశస్తపాదుఁ డంగీకరించెను ౨ సుఖదుఃఖేచ్ఛా ద్వేషప్రయత్న జ్ఞానములు జీవాత్మగుణములు వస్తువులు పడునప్పుడు భూమిని జేరుటకు వలయు లక్షణమును గురుత్వము తెలుపును ౩ భూ ఎలాణువుల గురుత్వము నిత్యమైనది, ఉత్పత్తిగల వస్తుగురుత్వ మనిత్యము ప్రవహించు కార్యమునకుఁ గారణమైన ప్రసరణగుణము సహజసిద్ధమో, నైమిత్తికమో కావచ్చును జలము సహజప్రసరణ గుణము కలది, భూమి కారణాంతరములచేఁ బ్రవహించునదు ౪ స్నేహము జలగుణము, దీని వలన జలమునకు సంయోగ మృదుత్వములు సిద్ధించును ౫ తనకు సుఖదుఃఖ కారణములైన ధర్మాధర్మములు జీవాత్మలక్షణములు అదృష్టము, జీవుల వలన, ద్రవ్యముల వలన నుదయించి సృష్టి క్రమగతి కాధారమై, పూర్వకృత కర్మఫలములకు జీవులకు లభింపఁజేయును వైశేషికము

---

౧) ప్ర॥ పా॥ పే ౧౬౪
౨) ప్ర॥ పా॥ పు ౨౫౯
౩) వై॥ సూ॥ ౫, ౧, ౭-౧౮ ౫, ౨, ౩ ప్ర॥ పా॥ పు॥ ౨౬౩
౪) ప్ర॥ పా॥ పు॥ ౨౬౪
౫) ప్ర॥ పా॥ పు॥ ౨౬౬

నందీయదృష్ట నియమము నహేతుకజ్ఞానలోపముల నెల్లఁ బూరించుట కుపయోగించినది దేనికి హేతువు లభింపదో దాని నదృష్టమునకు ముడి పెట్టిరి సూచికాకర్షణశిలా సంబంధము, వృక్షలతాదులలో నాసవ ప్రసరణము, అగ్నిజ్వాలకుఁ గల యూర్ధ్వగమనము, వాయు సంచారలక్షణము, అణువుల ప్రాథమిక చలనము నివన్నియు నదృష్టశక్తులే ౧ వీనికిఁ గారణములు చెప్పుట యనఁగా వీని నుత్పత్తిచేయు శక్తిగలదని ప్రకటించుటే నాటక ప్రదర్శనమం దసాధ్యక్లిష్టపరిస్థితు లేర్పడినపు డతిమానుష తాటస్థ్యములచే నందలి వైరుధ్యములను నాటకమునుండి తొలఁగించునట్లు, వైశేషికు లదృష్టము నుపయోగించిరి సృష్ట్యారంభ కారణము, జగత్క్రమసౌందర్యములు, లోకములోని వన్నివిశములు కారణకార్యసంబంధములను గలిగి యుండుట, మున్నగున వన్నియు నదృష్ట శక్తికృతములని చెప్పఁబడెను తరువాత వచ్చిన వైశేషిక తత్త్వవేత్త లీశ్వరాస్తిత్వము నంగీకరించి నపు డదృష్ట శక్తిద్వారమున నీశ్వరుఁడు తన సంకల్పములను నెరవేర్చునని వర్ణింపఁబడెను సంస్కారము త్రివిధము (౧) ద్రవ్యములను సంచలనమం దుంచు వేగము; (౨) పూర్వానుభవములను జీవాత్మ స్మరించి, జ్ఞాపక ముంచుకొను భావన, (౩) ఒక వస్తువు స్వస్థానమునుండి చలించియుఁ దిరిగి స్వస్థానమును బొందు స్థితిస్థాపకము, ప్రవృత్తిచేఁ గాని, చలనముచేఁ గాని పాంచభౌతిక ద్రవ్యములనుండి జనించునది వేగము, ద్రవ్య సంయోగము దీనికి నిరోధకశక్తియై యున్నది వృద్ధి క్షీణతలనొందు లక్షణముగల వస్తువులకుఁ జెందిన గుణము స్థితిస్థాపకత్వము

ఛా — కర్మ

కర్మ యనఁగాఁ జలనము, ౨ ఇది జగత్తులో నవినాశమైన లక్షణము, ఇది ద్రవ్యమును గాదు, గుణమును గాదు, ఇది యొక స్వతంత్ర

---

౧) ౫,౧,౧౫,౫-౩ ౩,౧౩,౪,-౨ ౩ ఖగోళచలనము దేవతలవలన జరుగుచున్నదని కెప్లరు భావించినాఁడు హి హిస్టరీ ఆఫ్ ది ఇండక్టివ్ సైన్సెస్ కి వ ముద్రణము; వాల్యూము ౧; పు, ౩౧౫, వెవెల్)

౨) ఇచటఁ గర్మ యనఁగాఁ జలనమే కాని, మానవప్రవృత్తి కాని, నైతిక వ్యాపారము కాని కాదు

పదార్థము గుణములవలెనే చలనము లన్నియు ద్రవ్యములకుఁ జెందినవి కాని గుణములు ద్రవ్యములు నిత్యలక్షణములై యుండఁగాఁ, జలనము లేక కర్మ అనిత్యలక్షణమై యున్నది ఒక ద్రవ్యముయొక్క గురుత్వము దాని గుణము, ద్రవ్యపతనము కారణాంతరమగు క్షణిక తాటస్థ్యము అవిచ్ఛిన్నతాలక్షణ యుక్తములైన గుణములు గుణము లనియుఁ, గానివి కర్మ లనియుఁ జెప్పవచ్చును ఇది తాత్కాలిక నిత్యలక్షణముల భేదమై యున్నది ౧ ఒకేద్రవ్యమునకుఁ జెంది, గుణరహితమై, సంయోగ విభాగ ప్రత్యక్షసద్యఃకారణమైనదే కర్మయని కణాదుఁడు నిర్వచించినాఁడు ౨ కర్మ పంచవిధము సామాన్యచలనము ఊర్ధ్వచలనము, అధశ్చలనము, వృద్ధిక్షైణ్యములు, సూక్ష్మరూపములోఁ గర్మక్షణికము, వేగ మనేక చలనపరంపరల సముచ్చయమై నిరవధికగతి గలది ఏ రూపములో నున్నను కర్మ నిత్యత లేనిదే, ఒక సంయోగము వలనఁ గాని, దాని కాధారమగు ద్రవ్యనాశనము వలనఁ గాని కర్మ సాంతమైన దగును, స్థూలతాశూన్యము లగుటచే జీవాత్మయు, నాకాశమును, దేశకాలములును కర్మ లేనివి ౩

౮—సామాన్యము

ద్రవ్యానేకత్వము మన మంగీకరించినప్పుడు వాని సంబంధములను గూడ నంగీకరించవలెను ద్రవ్యము లన్నియు ద్రవ్యత్వము వలననే, సామ్యలక్షణములు గలవై యున్నవి అవి పృథక్త్వము గలవి కావున భేదలక్షణములను గలిగియున్నవి అనేకవస్తువులలో నొకే గుణమున్నచో నది సామాన్యమగును, ఇదియే ద్రవ్యాంతర భిన్నత్వమును ప్రకటించుచో విశేష లక్షణ మగును సామాన్య మొక బుద్ధి కల్పిత

---

౧) పోల్సు డబ్ల్యు ఇ జాన్సన్ లాజిక్ వాల్యుము ౧ పు ౩౪

౨) వై సూ ౧,౧,౭

౩) వై॥ సూ॥ ౫, ౨, ౨౧ ౨ ౧, ౨౧ అత్ర ప్రవృత్తిరివాత మని కణాదుని భావమగునో కాదో సందేహము

భావమని కణాదు నభిప్రాయముగాఁ దోఁచును ౧. కాని మనము ప్రశస్తపాదుని యొద్దకు వచ్చునప్పటి కీ భావము మారినది. సామాన్య మనఁగా నేకము, నిత్యమునైన యొక ద్రవ్యవర్గమునకో, గుణమునకో కర్మకో చెందిన దని ప్రాకృతజనాభిప్రాయమున కనుకూలమగు యథార్థవాదరూపముగా మారినది. సంయోగమును, ద్విత్వము ననేకద్రవ్యములకు సన్నిహితసంబంధము గలిగి, యనిత్యలక్షణములై యున్నవి. ఆకాశము నిత్యమైనది, కాని యనేకవస్తువులతో సంబంధము లేనిది. శుద్ధాభావము నిత్యమైనది, అనేకవస్తువుల లక్షణమును, కాని యనేకవస్తువులతో సన్నిహితసంబంధ మున్నదికాదు. అట్లే, విశేషము సామాన్యము కాదు, అయినచో దాని వైశిష్ట్యమేపోయి, సామాన్యముతో నభేదముగల దగును. సమవాయము సామాన్యమని పొరఁబడ రాదు, అయినచో సమవాయముతో సమవాయ మర్థరహితముగా నూహింపవలసివచ్చును. భిన్నద్రవ్యము లొకే జాతికిఁ జెందునని చెప్పు సామాన్య మొక స్వతంత్రమైన పదార్థము. అది నిత్యము, నేకము, ననేకానుగతము నైనది ౨. అది స్వవర్గ సర్వానుగతము. అభిన్నాత్మకము, అనువృత్తి ప్రత్యయ కారణమునైనది ౩. ద్రవ్యగుణకర్మలకు

౧) ౨, ౧, ౩ చూ ౬, ౨ ౧ — భౌతికద్రవ్యములకును మనస్సునకు నణువులకు మాత్రమే కర్మ గలదని ప్రశస్తపాదుఁడు చెప్పెను.

౨) ఆకాశమువలె నేకద్రవ్యమునకు జాతి లేక సామాన్యము లేదని యుదయనుఁడు తలఁచినాఁడు. ఏలన నితర ఘటకలశాదులకవలె భేదము లేదు. భిన్నవస్తు సాంకర్యము లేదు. అనవస్థాదోషము కాదు, రూపహాని కాని సంబంధ యోగ్యత కాని లేదు (చూ సిద్ధాంతముక్తావళి పు ౮

అద్వైతము జాతి నంగీకరింపదు. ఘటత్వము ఘటమున కాకారమని యంగీకరించును గాని జాతి యనున దెద్దియు వేరుగా లేదని భావించును (చూ వేదాంతపరిభాష ౧౮)

౩) పోల్చి క్లార్కే నిర్వచనము: ఒకే నామము గలిగి, తన జాతిలోని సర్వద్రవ్యములతో సమానస్వభావము వస్తువుయొక్క నిజస్వరూపము. ఈ సమానస్వరూపము జాతి వస్తువుల కన్నిటికిని సామాన్యమై, సమానగుణములచే మనచే దర్శింపఁబడి ద్రవ్యవిలక్షణమైన బుద్ధిపరికల్పితముగున దగుచున్నది (లాజిక్)

సామాన్య మనిత్యము, ననేక రూపయుక్తము, పరిమిత వ్యాప్తము నని జైనులు తలఁచిరి. అది యొక జాతికిఁ జెందిన వస్తువుల సామాన్యలక్షణము. ఏకము నిత్యము.

సామాన్యలక్షణమున్నది. కాని, సామాన్య విశేష సమవాయాభావము లకు సామాన్యలక్షణము లేదు. సామాన్య మింకొక సామాన్యము నుండదు. వృక్షత్వ ఘటత్వములు సామాన్యములు, వీని కింకొక సామాన్యము లేదు, ఉన్నదన్నచో వ్యర్థవాదము సిద్ధించును. సామాన్యము లఘ్వలఘు భేదములు గలది. సత్తా అత్యంత సామాన్యము ౧. ఇందుఁ జేరు వస్తుసంఖ్య అత్యధికమైనది. ఇం దన్నియుఁ జేరును గాని యొందు నిది చేరదు. దీనికంటె నధికమైన జాతిలో నిది యొక వర్గము కాదు. సత్త యొకటే యథార్థమైన సామాన్యము, ద్రవ్యము లన్నియు విశేషములు. రెంటిమధ్యమందు ద్రవ్యము మొన్నగు సామాన్యవిశేషము లన్నియు నున్నవి. వీనిలోఁ బరిమిత సంఖ్యగల ద్రవ్యములే యుండును. ఇవి సామాన్యములు విశేషములుగూడ నగుటచే నిందు సామ్యభిన్నతలు రెండునుగూడ నుండును ౨. పరిమిత సామాన్యమే వర్గమునకుఁ జెందునో నిర్ణయించును.

అఖండసఖండ జాత్యుపాధి భేదములును జెప్పఁబడినవి. ఒక వస్తువుయొక్క జాతి జన్మసిద్ధము, నిత్యము నైనది, దాని యుపాధి తాత్కాలికము, కారణాంతరముచే లభించినది. ప్రతిసామాన్యలక్షణ మును జాతి యనరాదు. కొందరంధు లున్నారు గావున నంధజాతి యొకటున్నదనరాదు. మనుజులను మనుష్యత్వముచే నొక జాతి యన వచ్చును, దేశభాషాదులకుఁ జెందు వర్గము లుపాధులు, మానవజాతి మానవుల నితర పశు వర్గముల నుండి వేరుచేసి తెలిసికొనును. కాని

నవిచ్ఛిన్నమునగు వాస్తవికజగత్తుతో నైక్యముగనున్న లక్షణమే సామాన్యమని న్యాయ వైశేషిక పూర్వమీమాంసాదర్శనము లంగీకరించును. అనేక వస్తువులలోఁగల సామాన్య లక్షణము వస్తూత్పత్తి నాశనములతో నుత్పత్తినాశములు గలదగుటచే ననిత్యము, పరిమితము నని జైనులు భావించిరి.

౧) వై॥ సూ॥ ౧, ౨ ౪ ౩ ౧౮ ౧ ప్ర॥ ॥పు॥ ౩౧౧

౨) ప్ర॥ ప॥ పు॥ ౧౧ చూ॥ యుఐ॥ ది వైశేషిక ఫిలాసఫీ, పుట ౧౦౦ ... సప్తపదార్థీ పు. ౩ సామాన్యమ్ పరమ పరం పరాపరంచేతి త్రివిధమ్

నల్లని మనుజులకు నల్లని మేఁకలతోఁగాని, నల్లని శిలలతోఁగాని భేదమును జెప్పును ౧ మొదటిది సహజవర్గీకరణము, రెండవది వ్యావహారికము

ప్రశస్తపాదుఁడు వస్తువులతో నిమిత్తము లేని స్వతంత్రపదవిని సామాన్యమున కిచ్చినాఁడు అర్వాచీన వైశేషికులు, సామాన్యములకు స్వతంత్రస్థితి యున్నదనియుఁ, ప్రళయకాలమందు నవి నశింపకుండు ననియుఁ జెప్పిరి ప్లేటో కవితాకాశమున నిర్మించిన సామాన్యహర్మ్యము లిట్టివే ౨ ద్రవ్యసామాన్యముల కవినాభావసంబంధ మున్నదని కణాదుఁడు విజ్ఞానమునకుఁ బ్రాముఖ్య మిచ్చియుండఁగా, వస్తుసంబంధము లేని స్వతంత్ర సామాన్యము లున్నవని ప్రశస్తపాదుఁడు వాదించినాఁడు అందుచే సృష్ట్యారంభవేళ సామాన్యములు వస్తువులలోఁ బ్రవేశించి, తాత్కాలిక రూపముల గోచరించునని యాతఁడు చెప్పవలసి వచ్చినది ౩ ఇందలి ముఖ్యవిషయము సామాన్య విశేష సంబంధము, వస్తుమూల కారణ కార్యసంబంధము

సామాన్య భావ మొక నామమే కాని యం దేయర్థము లేదను బౌద్ధ వాదమును వైశేషిక మంగీకరింపదు బౌద్ధుల ననుసరించి, సామాన్య లక్షణము నామములకుఁ జెందినది మాత్రమే ౪ కాని యథార్థస్థితి దానికి లేదు భిన్నవ్యక్తులకు సమానమైన సామాన్యలక్షణ మేదియును

---

౧) న్యా॥ సూ॥ ౨, ౨, ౬౧

౨) ఈ దిగువ పేర్కొనిన అరిస్టాటిల్ వాక్యముల వలన నీ విషయములోని క్లిష్టత బోధపడఁ గలదు అని మెటాఫిజిక్సులో అరిస్టాటిలిట్లు చెప్పెను సోక్రటీసు రెండు విషయములను జెప్పెను సామాన్య విశేష సంబంధవాదము సామాన్య నిర్వచనము సోక్రటీసు వీనికి స్వాతంత్ర్యస్థితి యున్నదని చెప్పలేదు కాని యాతని యనుచరులు వీనికి స్వతంత్రస్థితి నొసఁగి, వీనినే 'భావము' లనిరి సోక్రటీసుతో నేకీభవించి, అరిస్టాటిల్ ప్లేటో అనుచరుల భావములను ఖండించినాఁడు

౩) దీనిని డన్సు స్కోటస్ భావముతోఁ బోల్చుఁడు సామాన్యము బుద్ధి పరికల్పితము కాదు అది బుద్ధివ్యాపారముతో నిమిత్తము లేకుండఁ దత్పూర్వమే యున్నది

౪) థామస్ హాబ్స్ సామాన్య మనున దేదియును లేదు నామములే యున్నవి (హ్యూమన్ నేచర్, ౫ అ ప ౬)

లేదు ఒక గోవునకు విశిష్టవ్యక్తిత్వము గల సామాన్య లక్షణమువల యుచో, దాని కింకొకటియుఁ గావలసి స్వర్థవ దవములోనికిఁ బోవును సామాన్య మనునది లేదు పూర్వానుభవమునుబట్టి సామాన్యభావమును మనము కల్పించుకొని, బాహ్యవస్తువులకు దాని నంటఁగట్టఁజూచుము ౧ శ్రీధరుఁ డీ భావము నీ విధముగా ఖండించినాఁడు "అనేకగోవులకు సామాన్యమైన యొక లక్షణమును మనము దర్శించి, అశ్వగజాదుల నుండి గోజాతిని వేరుగాఁ దెలియుచున్నాము ఎలుతెఱఁగులగు గోవులకు సామాన్య గోత్వలక్షణమే లేకున్నచో, గోవునకు నశ్వమునకు నెట్టి భేద మున్నదో, గోవునకు గోవునకు నట్టి భేదమేయుండవలెను, అనఁగా రెండు గోవులనెట్లు చూతుమో, ఒక గోవును నశ్వము నట్లే చూడవలెను కాని నిజముగా మనము గోవు లన్నిటికి సామాన్య లక్షణమున్నదని గ్రహించుచున్నాము ఈ లక్షణ మశ్వాదులలో లేదు"౨ నామము లీ సామాన్యలక్షణములను జెప్పుట కుపయోగించును ౩ కాఁబట్టి సామాన్య మొక నామమాత్రము కాదని శ్రీధరుని వాదమై యున్నది సామాన్య విశేషములు బుద్ధ్యపేక్షము లని [illegible] రదాదుఁడు భావించెను, ఈ బుద్ధి కల్పనములచే మనము దృశ్యజాలమును వర్గములుగ [illegible] ద్రవ్యగుణ కర్మలకు వేరై సత్తను నదు [illegible] దీనికి విరోధము గాదు అనేక వస్తువులలో నున్న యొక గుణము [illegible] మనియు, నద్దానిచే నితరాలి వస్తువులకు భేదమును [illegible]

౧) చూ సామాన్య దూషణదిక్ [illegible] బౌద్ధుల సామాన్య విశేష [illegible] ఖండించె [illegible] ౩ ౧ ౧౫౫ ౨౦౦

౨) న్యాయకందళి పు ౩౧౪

౩) ప్రశస్తపాద [illegible] బౌద్ధవాదమును ఖండించినాఁడు [illegible] అది [illegible] మూహాత్మన్యము [illegible] వెంటికి [illegible] దెలియుచున్నా [illegible] ఒకే కాలము నందొకే వస్తువులో [illegible] చూచుట [illegible] వానిని వివేకించుటలోఁ బొరపడరాదు

౪) ౧, ౨, ౩

విశేష మనియు నాతఁడు వక్కాణించినాఁడు అనేక ఘటములకుఁ జెందిన ఘటత్వము సామాన్యము, ఘటముల నితర వస్తువులనుండి వేరుచేయు నపు డదియే విశేషమగును [౧] గుణములను సామాన్య విశేషములనుగా విభాగించుట బుద్ధివ్యాపారము అనఁగా ద్రవ్యగుణకర్మలకుఁగల స్థితితో సమానమగుస్థితి సామాన్య విశేషాది సంబంధములకు లేదని భావము [౨] కాని యవి భావాత్మకములేకాని యభావములు కావు కణాదుని మనము విజ్ఞానవాదిగాఁ జెప్పరాదేలన, సామాన్యము వాస్తవికలక్షణ మని యాతఁ డంగీకరించినాఁడు సామాన్యము లన్నియు మానసికము లని చెప్పునది విజ్ఞానవాదము సామాన్యము సూచించు గుణములు పృథగ్వస్తువులవంటి వాస్తవికలక్షణములే, మన బుద్ధి భిన్నవస్తు గుణసామ్యములను వివేకించి, సర్వవస్తు సామాన్య భావమును నిర్ణయించును మన బుద్ధి వ్యాపారములతో నిమిత్తము లేకుండ వస్తువు లెట్లున్నవో వివిధవస్తు సామాన్య లక్షణములు నట్లే యున్నవని కణాదుఁడు గుర్తించియే యున్నాఁడు, శ్వానము లన్నియు సమాన గుణములను గలిగియుండి గోచరించుచున్నవే కాని వానిని మనము కల్పించుటలేదు వ్యక్తులు వచ్చుచుఁ బోవుచుందురు గాని వారి సామాన్య జాతిలక్షణము నిత్యము నేకమునై యుండును మనుజులు పుట్టి పోవుచుందురు గాని మానవత్వము నిత్యమైనదే వ్యక్తులకంటె సామాన్యము లెక్కువ నిత్యత గలవి. దీని ననుసరించి ప్లేటో సిద్ధాంతమును యుక్తమైనదే ఈ భావమునకుఁ బ్రశస్తపాదుఁ డెక్కువ ప్రాముఖ్యము నిచ్చెను సామాన్య విశేష సంబంధము సమవాయ మగుటచే నిజమైనదే [౩]

---

౧) పోల్చి డన్స్ స్కోటస్ భావము వస్తువులకు స్వస్వరూపము గలదనియు, సామాన్య విశేష భావములకుఁ బూర్వమే యది యున్నదనియు నాతఁడు చెప్పినాఁడు

౨) ౧, ౨, ౪

౩) ఈ భావమును కుమారిలుఁడు ఖండించినాఁడు; మన మొక గోవును జూచి నపుడు ఇదియొక గోవ యనియే దర్శింతుము గా) గోజాతి లక్షణమైన గోత్వమున్నది కావున నిది గోవని భావింపము కావున సామాన్యము విశేషమునుండి వేరుగాలేదు రెంటికి నభేదమే యున్నది వేరుచేయ వీలులేకుండుటనఁగా, పృథగ్గతిసత్త్వముకాని, పృథగాశ్రయాశ్రయిత్వము కాని యగును రెంటిలో నేదైనను, మొత్తము ద్రవ్యము

౧౦ — విశేషము

వస్తువు లన్యోన్య మెట్లు భిన్నములో విశేషమువలన మనము తెలిసికొందము ౧. విశేషము భిన్నుల కాధారము. పృథక్త్వమేకము విశిష్టమైనది. సామాన్య మెట్లు విజ్ఞానముపై నాధారపడియున్నదో యట్లే విశేషము నాధారపడియున్నదని కణాదుఁడు చెప్పినాఁడు ౨. నిత్యవస్తువులందుండి, వస్తుభేదములను దెలుపునది విశేషమని ప్రశస్తపాదుఁడు తెలిపినాఁడు. వ్యవహారములో వస్తుభేదములు వానియందలి భాగములవలనఁ దెలియును. మనము విషయవిభాగము చేయునపు డిట్టి భాగములు లేని నిరవయవ ద్రవ్యములు మనకు లభించినపుడు ప్రతి నిరవయవ ద్రవ్యము నితరద్రవ్యములనుండి వేరని తెల్పు విశిష్టగుణమును గలిగియున్నదని మన మూహింపవలెను. అణువులకును, దిక్కాలాకాశములకును, జీవులకును, విశేషలక్షణములుగలవు, ఇవి జాతిగుణములుగాక, వ్యక్తులగుణములై యున్నవి. ఈ విధమైన విశేషములే మనకుఁ దెలియఁగల లక్షణములు. వీనికిమించి మన మేమియుఁ దెలియుట కవకాశములేదు. పరమాణువుల సంఖ్య అనంతమైనట్లే, విశేషముల సంఖ్యయు ననంతమే ౩. నిరవయవ వస్తువుల విశేషగుణములు యోగులు దర్శింతురని ప్రశస్తపాదుఁడు తెలిపినాఁడు ౪.

[illegible]

౧) ప్ర॥ పా॥ పు ౧౬౮

౨ ౧, [illegible]

౩) [illegible] (సర్వదర్శన [illegible]) వైశేషిక సిద్ధాంత [illegible]

౪) ప్ర॥ పా॥ పు [illegible] తర్కసంగ్రహము [illegible]

విశేషము లున్నవని యూహించుట కెట్టి యవకాశములును లేవని నవీన నైయాయికులు తలంచుచున్నారు. విడిగానున్న యణువుల భేదములను దెలియుటకే విశేషము లవసరము లన్నచో, నీ విశేషముల పరస్పర భేదమును దెలియు టెట్లు? ఈ విశేషములలో స్వతస్సిద్ధమైన, స్వగతమైన శక్తిగలదనియుం దన్మూలమున వాని భేదములు తెలియుననియుం జెప్పవలనుపడదు. కాని యిట్లు చెప్పవీలగుచో, నీ శక్తియణువులలోనే యున్నదని చెప్పినచో నీ విశేషముల నూహింప నవసరమే యుండదు. కుమారిల ప్రభాకరానుచరులును, వేదాంతవాదులును, విశేష సిద్ధాంతము నంగీకరింపరు. వస్తువులు సహజముగా భిన్నములైనచో వానికి సామాన్య లక్షణమునుం గనుంగొనుట దుర్లభము.

౧౧ – సమవాయము

కారణకార్యసంబంధమే సమవాయమని కణాదు నభిప్రాయము[౧]. అవినాభావైక్యముగలిగి, అన్యోన్యాధారభూత సంబంధముచే నది దాని యందున్నదను భావమునకు మూలమైనదే సమవాయమని ప్రశస్తపాదుని నిర్వచనము[౨]. ధర్మము, సుఖము జీవునిలోనే యున్నను, నివి పరస్పరాధారభూతములు కావు, కావున సమవాయ సంబంధమును గలిగి యున్నవి కావు. పరపదార్థసంబంధమును సమవాయము కాదేలన నిదియు నన్యోన్యాధారభూత సంబంధము కాదు. ఒక ఫలము భూమిపై నుండవచ్చును గాని, భూమియు ఫలము నవినాభావసంబంధము గిలవి కావు కావున వానికిని సమవాయ సంబంధములేదు. అయుతసిద్ధి (అవినాభావ సంబంధము) సమానత్వము కాదు, ఏలన రెండు నొకటి నిజముగం గావు. అగ్నిరూపము, నయఃపిండము వేరు వస్తువులు. కణాదుండు కారణసంబంధములను సమవాయములోం జేర్చినాండు, ప్రశస్తపాదుండు కారణేతరములను గూడ నందుం జేర్చెను. ఒక ద్రవ్యమును దాని

---

౧) కి, ౨ ౨౬

౨) అయుతసిద్ధానాం ఆధార్యాధారభూతానాం యస్సంబంధ ఇహప్రత్యయహేతు స్స సమవాయః (ప్ర ॥ పా॥ భా॥ ౧౪) చూ॥ పు॥ ౩౬ వై॥సూ॥ ౭,౨,౨౬ ౮ః ౫,౨, ౨౩

గుణములను పూర్ణాంశములను, చలనమును, చలించు వస్తువును, జాతిని, వర్గమును, కారణకార్యములను బంధించు సంబంధమే సమవాయము ఇందుఁ గలిసి బద్ధములైన వి[illegible] లేకత్వము గలిగిన పూర్ణరూపములు

వస్తుగుణమైన సంయోగము తాత్కాలికము స[illegible] మమోఘ సంబంధము పూర్వము విడిగ నున్న వస్తువులకు సంయోగము వీలగును, సమవాయ సంబంధము గల వస్తువు లెప్పుడును విడిగా నుండవు విభాగము వలన సంయుక్త వస్తువులు విడిపోవును, సమవాయ సంబంధము నిత్యమైనది సమవాయసంబంధము రెంటిలో నొక దాని కర్మచే వచ్చునది కాదు రెండు వేరుగ నున్న వస్తువులకు సంయోగము కలుగును, సమవాయసంబంధము గల వస్తువులు [illegible] ములవి [illegible] సమవాయసంబంధము గల వస్తువులు, న[illegible]ంచుటవలనఁ గాక మఱెన్నఁడును విడిపోవు సమాన స్వభావము గల వస్తువులు విడిగా నుండి, తాత్కాలికముగా సంయోగము పొందును ఇది బాహ్యసంబంధము, సమవాయము మధ్యంతర సంబంధము [illegible] సంయోగమునందు రెండు భిన్నవస్తువులు కలిసినను నేకపూర్ణ[illegible] సం[illegible]కాలదు సమవాయ మైక్యము నొసఁగును

ఉత్పత్తిగల దాని దను[illegible] దోషమున్నది కావున సమవాయము నిత్యమైనదని చెప్పఁబడెను [illegible] నిరి సంబంధించిన వస్తువుతోఁగాని పూర్వమందుఁగాని, పరమందుఁగాని సమవాయము గోచరించదని శ్రీధరుఁడు చెప్పినాఁడు వస్త్రముయొక్క సమవాయము వస్త్రమునకుఁ బూర్వమే యున్నచో సమవాయము పొందిన వస్తువు గుణములో [illegible] లోపించినకాలమున నీ సమవాయము మెట్లుండె, చెప్పుట అసాధ్యమగును అది వస్త్రముతో నుదయించినచో సమవాయ సంబంధము కాధారలక్షణమును వస్త్రము గోల్పోవును వస్త్ర ము త్పత్తి[illegible] నెను[illegible] అది వచ్చినచో.

(౧) [illegible]

(౨) పోల్చు [illegible]

వస్త్రము దాని కాధారము కాఁజాలదు కార్యము సమవాయమున కాధార మును గాఁజాలదు వస్త్రోత్పత్తి నాశములతోఁగాక, సమవాయమున కుత్పత్తి నాశనములు లేవు ఈ రీతి దీని నిత్యత గౌణము, సమవాయ సంబంధము దృశ్యము కాదు, వస్తువులకుఁ గల యవినాభావసంబంధము వలన ననుమానించి తెలిసికొన వీలైనదీ ౧

మొదటి ద్రవ్యపంచకమునకు సమవాయిత్వము ననేకత్వము లక్ష ణములై యున్నవి, కాని సమవాయమేకము నద్వితీయమును ౨ సమవాయము సమవాయసంబంధముచే దేనియందు నుండదు, అట్లు న్నచో ననవస్థాదోషము పట్టును సత్తను గూర్చిన మన వివిధభావము లకు భేదము లేనట్లే, సమవాయమునుగూర్చిన మన వివిధభావములకు భేదము లేదు సంబంధించు వస్తువులకు భేద మున్నను, సంబంధ మొకే రూపమైనది ౩

వాస్తవికత్వ మాపాదింపఁబడినను, సహేతుకముగాఁ జెప్పుచో సమవాయభావము బుద్ధివ్యాపారమే అది భావమం దుదయించినదే ద్రవ్యేతరాస్తిత్వము దానికి లేదు సమవాయ సిద్ధాంతమును శంకరుఁడు ఖండించినాఁడు సమవాయము వలెనే, ఆకాశమునకు నణువులకును మధ్యమందున్న సంయోగమును నిత్యమైనదే సమవాయ మెంతవఱకు సంబంధమో, యంతవరకు సంబంధవస్తువులతో సమానమైనది కాదు సమవాయము సంబంధ విషయములకు బాహ్యమైనది, దాని కా సంబంధ విషయములతో సంబంధమునకు వేఱొక సంబంధము కావలసి యుండుటచే దాని కింకొకటియుఁ నిట్లనంతముగాఁ బోయినచో ననవస్థా దోషము సంభవించును సమవాయి ద్రవ్యములకు సమవాయ మునకు మనము సంబంధము నెల్లప్పు డూహింపవలసియుండును సమవాయి ద్రవ్యములలో సమవాయ ముండుట కింకొక సమవాయ మవ

౧) ప్రాచీన నైయాయికు లిది ప్రత్యక్షవిషయమని తలఁచిరి

౨) తర్కసంగ్రహము పు ౨

౩) ప్ర॥ వ॥ వృ॥ ౩౨౬

పరముకానిచో, సమవాయి సమవా[illegible] [illegible] లగును గావున,
సంయుక్తవస్తువులతో సంయోగము [illegible] [illegible]
నగును [illegible] సమవాయి విషయములతో [illegible] సంబంధము
కలుగుటకు మూడవ దొకటి [illegible] నిరర్థకము,
సంయుక్తములై యున్న వస్తువుల సంయోగము [illegible]
పరమైయున్నది [illegible] రెండవది గుణము నసుట
వలన నీ సమస్య పరిష్కారము కాదు [illegible]
గాని, ఒక వర్గమునకు నందలి వ్యక్తులకుంగాని, [illegible] దానిపై
నున్న వస్త్రమునకుంగల సంబంధము వంటిది [illegible]
లేదు కాని రెంటివిషయములోనున్న శ్లిష్టతయు [illegible] వాని
సంబంధ మెంత సన్నిహితమైనను [illegible] కాదు [illegible]
కిట్టి సంబంధ ముండవలెనను [illegible] వైశేషికు లంగీక
రించునట్లు, కారణకార్యముల [illegible] రెంటికి
మూలస్వరూప మేకమని [illegible]
వైశేషిక కారణధర్మము ననుసరించి కార్య[illegible] కారణముండుట
ముఖ్యమైనలక్షణము[2] అవినాభావసంబంధ[illegible] వ్యతిరేకమైనది
కారణము విడిగ నుండు శక్తిగలది [illegible] విడిగ నుండ[illegible]
కారణసంబంధమే సమవాయమైనచో, [illegible]
పరము గావున, కార్యము [illegible] కారణము[illegible]
జాలదు, అందుచే రెంటికిని [illegible]
ముయించినదెనుకనే, [illegible] సంబంధ[illegible]
టయు నిరర్థకము, [illegible]
గలదని వైశేషికు లంగీకరించుటెట్లు, [illegible] నియో

1) [illegible]
నుండియు, నానావిధుండియు [illegible]
సంబంధముగా నుండ[illegible]
రెండిగవస్తువు [illegible]
యగు [illegible]

2) శంకరభాష్యము [illegible]

చెప్పవచ్చును కార్యకారణముల మధ్యమందు, సంయోగవిభాగములు
తటస్థించవను నియమమునకును భంగము వాటిల్లును కారణముతో
సంబంధము కలుగుటకుఁ బూర్వమే కార్యముండఁగలిగినచో నీ వెనుక
రెంటికినిగల సంబంధము సంయోగమగును గాని సమవాయము కాదు
ఉత్పత్తిగల ప్రతివస్తువున కాకాశాదులతోడి సంబంధము సంయోగమెట్ల
గునో, యట్లే కారణ కార్యసంబంధము సంయోగముకాని సమవాయము
కాదు

౧౩—అభావము

కణాదుఁ డభావము నొక స్వతంత్రపదార్థముగా నంగీకరించి
యుండలేదు అతనిదృష్టిలో శుద్ధ భావ మర్థములేనిది, మిగిలిన యభావ
రూపము లన్నియు భావసంబంధముగలవే ౧ ప్రాగభావ మనఁగాఁ
గార్యోత్పూర్వ కారణస్థితి, ప్రధ్వంసాభావ మనఁగా ననంతర కారణ
స్థితిలేక కార్యము దానిని గల్పించిన యంశములుగా విడిపోవు నప్పటి
స్థితి, అన్యోన్యాభావము లేక విశిష్టరూపములుగల వస్తువుల సంబంధము
లోకములోని వస్తువుల వ్యావహారిక వర్గీకరణమున కేక స్వతంత్రమైన
అభావద్రవ్యకల్పన మవసరములేదుకాని, జగత్తునర్థముచేసికొను తార్కిక
పద్ధతి కభావము నూహించు టవసరమైయున్నది వైశేషిక దర్శనము
తాను నిర్ణయింపఁదలఁచిన విషయమును విశాలమొనర్చి,
సర్వానుభవమునకు సమగ్రమైన యర్థమును జెప్పఁదలఁచినపుడీ యభావ
పదార్థభావమును గల్పించెను సకలతత్త్వములందును సంబంధములకుఁ
బ్రముఖస్థానమున్నది సంబంధమువలన మన మొక ద్రవ్యమునుండిఁ
యింకొక ద్రవ్యమును దెలిసికొందుము, ఇట్లు ద్రవ్యమునుండి ద్రవ్యాం
తరమునకుఁ బోవుట భావము కాదు అన్యత్వ మభావమున కాధారము,
స్వవిరోధ మనునది నిచాభావము స్వవిరోధసూత్రము నతిక్రమింపని
ప్రతిసంబంధము నొక విధమగు నభావమే ఒక వస్తువు, తత్సంబంధ

౧) క్రా, ౧ ౧

ములును సన్నిహితసంపర్కము గలవి మన మొక వస్తువునుగూర్చి పలుకునపుడు దాని యస్తిత్వమును మన ముగ్గడించుచున్నాము మన మొక సంబంధమునుగూర్చి పలుకునపుడు దాని యభావము నుగ్గడింతుము విరోధములేని స్థితిగలదే యొక వస్తువు విరోధములేని వ్యతిరేకభావమే యొక సంబంధము

అభావ మొక తార్కికపదార్థమే యైనను, భావముతో సమానాస్తిత్వము దానికి నున్నదను విశ్వాసము కొన్నివేళలఁ బ్రదర్శింపఁబడినది ౧ ఈ విధముగా వ్యతిరేకభావము నభావము సాంకర్యముఁ బొందినవి పదార్థ షట్కాన్యోన్యాభావము నుండియే యభావత్వ ముదయించెనని విశ్వనాథుఁడు తెల్పియున్నాఁడు ౨ సర్వసంబంధములకును వ్యతిరేకభావము నూహింపవచ్చును, శ్రీధరుఁడు భావించినట్లు సమానత్వమునకు నస్తిత్వమునకేకాదు వేదాంత మీమాంసావాదులు భావ మొక పదార్థమనియే యంగీకరింపరు అది కేవల మొక సూక్ష్మాధారముకంటె వేరెద్దియుఁగాదని వారభిప్రాయపడిరి ౩ అభావ మొక విశిష్ట పదార్థమైనచో ననవస్థాప్రాప్తి, తప్పదు, ఏలన ఘటాభావమువేరు, ఘటమువేరు, ఘటాభావాభావమును ఘటమును వేరగును ఈ క్లిష్టతను దొలఁగించుటకై ప్రాచీన నైయాయికులు ఘటాభావాభావమనఁగా ఘటాస్తిత్వమే యని చెప్పిరి వ్యతిరేకభావమునకు వ్యతిరేకభావము భావమే కాని యీ యర్థము నంద రంగీకరించియుండలేదు ఒక యభావ మెన్నఁడును భావముతో సమానము కాఁజాలదని నవీన నైయాయికులు తలఁచిరి ప్రథమాభావము యొక్క అభావాభావము మాత్రము ప్రథమాభావముతో సమానమే యని యంగీకరించిరి ౪

---

౧) న్యా॥ భా న్యా॥ వా॥ వా॥ ౨, ౨, ౧౨ చూ న్యాయకందళి॥ పుటలు ౨౨౩-౨౮

౨) అభావత్వం ద్రవ్యాది షట్కాన్యోన్యాభావత్వం॥ (సిద్ధాంత ముక్తావళి॥ పు ౧౨)

౩) అధికరణకైవల్యమాత్రం

౪) తర్కసంగ్రహదీపికా, పు ౭౦

వాత్స్యాయనుఁడు ప్రాగభావ ప్రధ్వంసాభావములనే యంగీకరించెను మొదటి దాని ననుసరించి పుత్రుఁడు జన్మించువరకుఁ బుత్రుఁడు లేనివాఁడే రెండవదాని ననుసరించి ౨ ఘటము భిన్నమైనపుడు ఘటము లేనిదే అభావమును వాచస్పతి (౧) తాదాత్మ్యాభావమనియు (౨) సంసర్గాభావమనియు విభాగించినాఁడు ౩ రెండవ దానిని మరలఁ బూర్వపరాత్యంతాభావములుగా విభజించెను అత్యంతాభావమే సమవాయాభావమనియుఁ బేర్కొనఁబడెను వంధ్యాపుత్రుఁడు, శశవిషాణములు మున్నగు స్వవిరుద్ధభావము అత్యంతాభావములు అత్యంతాభావములో నొక భావస్థిరీకరణము దత్సంబంధాభావము ప్రకటింపఁబడును అన్యోన్యాభావమునం దే వస్తువుల మధ్యమందు తాదాత్మ్యసంబంధము లేదని చెప్పఁబడెనో యావస్తువులు యథార్థములు కానక్కరలేదు అన్యోన్యాభావమునందు మనము రెండు వస్తువులైన ఘటవస్త్రములకుఁ దాదాత్మ్యము లేదని ప్రకటింతుము, అత్యంతాభావమునందుఁ దాదాత్మ్యము కాక సంబంధమే లేదని వక్కాణింతుము అన్యోన్యాభావ నిర్ణయమునందు "ఒక ఘటము వస్త్రము కా"దను వాక్యమునకు వ్యతిరేక భావము ' ఘటమొక పటమే " యనుటే వాయువునకు రంగు లేదను నత్యంతాభావనిర్ణయమునకు వ్యతిరేక నిర్ణయమునందు వాయు వర్ణములకు సంయోగముచేసి "వాయువునను రంగు గలదని " చెప్పవలెను అన్యోన్యాభావమునకు వ్యతిరేకము తాదాత్మ్యము, అత్యంతాభావమునకు వ్యతిరేకము సంబంధము పటనాశముతో నదియు నాశనమగును గావున, నన్యోన్యాభావము నిత్యము గాదని శివాదిత్యు నభిప్రాయము ౧ శ్రీధరుఁ డభావచతుష్టయము నంగీకరించెను, పూర్వపరాన్యోన్యాత్యంతాభావములు ౨ విశ్వనాథుఁ

---

౨) న్యా భా ౨, ౨, ౧౨

౩) న్యా వా తా టీక, ౨, ౨, ౫

౧) సప్తపదార్థి పు ౧౦౯

౨) న్యాయకందళి, పు ౨౩౦ మఱియు జాడు, మంతభద్ర ౨ ఆత్మమీమాంస తర్కసంగ్రహము, పు ౮౦

దీట్టి పద్ధతినే యనుసరించెను ౩. ఘటము భూమిపై నున్నపుడు దాని యస్తిత్వము దర్శింపఁబడెను, దాని నచటనుండి తొలఁగించి నపుడు దాని యభావము గుర్తింపఁబడెను ఘటాభావము నిత్యమైయున్నది, ఘటమున్నప్పు డది యాచ్ఛాదనమొంది యున్నదని విశ్వనాథుని వాదము సర్వవస్తువుల కత్యంతాభావ మెల్లప్పుడు సర్వత్ర గలదు, ఆయా దేశము లందా యాకాలము లందుండు వస్తువులచే నది తాత్కాలికముగా మఱుఁగుపడి యుండును ఈ విధముగా సర్వాభావము కొన్ని వేళల పరిమితము, గొన్ని వేళల నపరిమితమునై యున్నది అపరిమితమైన దత్యంతాభావము పరిమితాభావమునకు నిశ్చితమగు నారంభమో, అంతమో గలదు ప్రాగభావమున కాది లేదు కాని యంతము గలదు ప్రధ్వంసాభావమున కాది యున్నది కాని యంతము లేదు నవీన నైయాయికులత్యంతనైపుణ్యమును జూపు బిన్నాభావరూపములను గల్పించి యున్నారు ౪

అభావరూపము లన్నియు వైశేషిక తత్త్వదృష్టిపై నాధారపడి యున్నవని తెలియుచున్నది వస్తువు లన్నియు శుద్ధభావాత్మకములై పరిణామశూన్యము లైనచో నన్నియు నిత్యములు కావలెను ప్రాగభావము లేదన్నచో సర్వవస్తువులును వాని ప్రవృత్తులు నారంభము లేనివై యుండవలెను, ప్రధ్వంసాభావము లేదన్నచో, వస్తువులు వాని ప్రవృత్తులు నవిచ్ఛిన్నములు గావలెను అన్యోన్యాభావము లేదన్నచో వస్తుభేదమే తెలియుదు, అత్యంతాభావము లేదన్నచో, సర్వవస్తువులకు సర్వకాల సర్వదేశాస్తిత్వము చెప్పవలెను

౧౩ - ధర్మశాస్త్రము

బుద్ధిపూర్వకములు, కానివి కర్మలు రెండువిధము లనియు, బుద్ధిపూర్వక కర్మలకే ధర్మసూత్రము వర్తించుననియు వైశేషికులు నిశ్చ

---

౩) సిద్ధాంత ముక్తావళి, పుటలు ౧౨-౧౩

౪) చూడు భీమాచార్యుని న్యాయకోశమునందు అత్యంతాభావము అన్యోన్యాభావము, అభావము

యించిరి ౧ జీవనపూర్వక క్రియలు బుద్ధిపూర్వకములు గావు ఇచ్ఛా ద్వేషపూర్వకములు బుద్ధిపూర్వకములు జీవనపూర్వకకర్మలు దేహపోషక ములు బుద్ధిపూర్వకములు హితప్రాప్తిహేతువులు ౨ సుఖము లేక చిత్తానుగుణత్వము సుఖోత్పాదకవస్తువులం దపేక్ష కలిగించును క్లేశ రూపమగు దుఃఖము, తదుత్పత్తిహేతువగు వస్తువిద్వేష ముదయింపఁ జేయును ఇచ్ఛాద్వేషములు సుఖదుఃఖహేతువులగు వస్తువులయెడ మనకుఁగలుగు సంకల్పవ్యాపారములు ౩ వీనివలన నిష్టవస్తుప్రాప్తికి ననిష్ట వస్తునిరోధమునకుఁ బ్రవృత్తి కలుగును వైశేషికము ననుసరించి ధర్మ మభ్యుదయ నిఃశ్రేయసప్రాప్తి విధానములను బ్రకటించును అభ్యుదయము సత్కర్మనిష్ఠవలనను, రెండవది తత్త్వజ్ఞానమువలనను లభించును ౪ ప్రశస్తపాదు ననుసరించి జ్ఞానులసుఖమె ఉత్తమ సుఖము 'ఇచ్ఛాభావమ్మృతి వస్తువులతో నిమిత్తములేకుండ, వానినిఁ గూర్చిన జ్ఞానముండి సత్తశాంతి, సంతుష్టియుఁ గలిగి వాని విలక్షణ ధర్మ ములచే లభించునదియే యుత్తమసుఖము" ౫ సర్వజనులకును వర్తించు ధర్మము లివి (౧) శ్రద్ధ (౨) అహింస లేక యే ప్రాణి కెన్నఁడు హానిచేయకుండు ప్రతిజ్ఞ ౬ (౩) భూతహితత్వము (౪) సత్య వచనము (౫) అస్తేయము (౬) బ్రహ్మచర్యము (౭) అనుపధాభావ శుద్ధి (౮) క్రోధవర్జనము (౯) అభిషేచనమువలని కాయశుద్ధి (౧౦) శుచి ద్రవ్యసేవనము (౧౧) విశిష్టదేవతాభక్తి (౧౨) ఉపవాసము (౧౩) అప్రమాదము వర్ణాశ్రమచతుష్టయ ధర్మములు యథోక్తములుగాఁ జెప్పఁబడెను ౭ గార్హస్థ్య మవసరము లేకుండఁగనే సన్న్యాసాశ్రమ

---

౧) ౫, ౧ ౧౧

౨) ప్ర॥ పా॥ పు ౨౬౪

౩) ప్ర॥ పా॥ పు ౨౬౯

౪) ౧ ౧ ౧ ౨, ౪

౫) ప్ర॥ పా॥ పు ౨౫౯

౬) భూతానా మనభిద్రోహ సంకల్పః (న్యాయకందళి పు ౨౭౫)

౭) ప్ర॥ పా॥ పు ౨౭౨ వైశేషిక ౬, ౨, ౨

మును స్వీకరింపవచ్చునని శ్రీధరుఁడు చెప్పినాఁడు ౧ సన్న్యాసి యైనఁగాఁ బ్రపంచమును విసర్జించు నాతఁడు కాక, విశ్వశ్రేయమునకై ప్రతిజ్ఞ చేయువాఁడే ౨ నిష్కామచిత్తముతో, వస్తుఫలాసక్తి విడిచి, కర్మలు చేసినవానికి ధర్మసిద్ధి యగునని ప్రశస్తపాదుఁడు తుదివాక్యముగాఁ బలికినాఁడు ౩ ఆత్మాభివృద్ధికి మనోనిగ్రహము ప్రధానమైనది "చిత్తనిగ్రహము లేనివానికిఁ బరిశుద్ధాహారమును భుజించుట వలన నభ్యుదయప్రాప్తిలే" దని చెప్పఁబడెను ౪ చిత్త నిరోధమునకు యోగాభ్యాస మంగీకరింపఁబడెను ౫ బాహ్య కర్మనిష్ఠ కంటె నాంతరంగికమైన యోగ్యతయే ముఖ్యమైనది

విశాలదృష్టితోఁ జెప్పినచో నహింస యొక్కటే ధర్మము, హింసయే అధర్మము కొన్ని సందర్భములలో శ్రుతివాక్యములకు విరుద్ధాచారములను గొన్నిటిని వైశేషికదర్శన మంగీకరించియుండుటచే, వైశేషిక ధర్మ మవైదికధర్మభావముల నాధారముగాఁగొనెనని కొందరు విజ్ఞు లూహించుట కవకాశము కలిగినది ౬ వైశేషికదర్శనమందు ధర్మమనఁగా ధర్మకర్మలందలి శక్తి కాక, ఆత్మకర్తలో నొక విలక్షణశక్తి యుండునని చెప్పఁబడెను అది అతీంద్రియమైనది కర్మఫలానుభవము పూర్తి యగుటతో నదియు నశించును సమ్యగ్జ్ఞానముతో నది యంత మొందును ధర్మము పూర్తిగా వినాశనమైనచో ముక్తికెన్నఁడవకాశ ముండదు ధర్మ మభ్యుదయ హేతువే కాని, మోక్షప్రాప్తి కది యతిక్రమింపఁబడవలెను స్వీయాభ్యుదయసంకల్పముతో మన మెంతకాలము కర్మానుష్ఠాన మొనర్తుమో యంతకాలము మన కభ్యుదయప్రాప్తి కలుగ

---

౧) న్యాయకందళి పు [illegible]

౨) సర్వభూతేభ్యో నిత్య మభయమ్ దత్వా (ప్ర పా పు [illegible]) మరియు [illegible] వై॥ సూ॥ [illegible], ౩౦

౩) ప్ర॥ పా॥ పు [illegible] మరియు [illegible] (వై॥ సూ॥ [illegible])

౪) వై॥ సూ॥ [illegible]

౫) వై॥ సూ॥ [illegible]

౬) [illegible] వైశేషికఫిలాసఫీ పు [illegible]

వచ్చునుగాని, అది నిత్యపదవి కాఁజాలదు. బ్రహ్మపదవిలోఁగూడ నవ్యయానందములేదు ౧. మనముచేయు ధర్మానుష్ఠాన మెంత గొప్పదైనను, పరిమితత్వము గలదగుటచే నపరిమితానందము నొసఁగదు. మమకార శూన్యమైన సత్యదర్శనమే మోక్ష హేతువు ౨. మన మెంతవర కిచ్ఛాద్వేష వశులమై చరింతుమో, యింతవరకు నదృష్టరూపమగు ధర్మాధర్మములను గూడఁబెట్టి, తత్ఫలితముగాఁ బునర్జన్మ మెత్తవలసినవార మగుదుము ౩. దేహము భోగాయతనము. అదృష్టము తత్ఫలితమగు దేహము సంసారరూపము, తద్వియోగమే మోక్షము ౪.

వస్తుయథార్థ జ్ఞానలోపముచే మమకారముపై నాధారపడిన ప్రవృత్తి కలుగును. మన కిచ్ఛాద్వేషములను గలిగించు వస్తువులు తాత్కాలికముగా సంయోగమందిన యణుసముచ్చయరూపములుమాత్రమేయని మనము గ్రహించినచో నవి మన మనస్సులను వశమొనర్చుకొనఁజాలవు. ఉపాధిరూపభేదములనువిడిచి, ఆత్మ సహజస్వరూపము నెఱిఁగినచో సర్వజీవులు సమానములని తెలియును. సమ్యగ్జ్ఞానముచే స్వార్థపరత నశించినచో, స్వార్థప్రవృత్తి నశించి కర్మబంధములు తొలఁగి, పునర్జన్మావసరమును దొలఁగిపోవును. వైశేషికతత్త్వ మాస్తిక తత్త్వముగా మారినపుడు, మోక్షానందము దైవకటాక్ష ఫలమనియు, ధర్మసూత్రము, లీశ్వరసంకల్ప ప్రతిపాదకము లనియుఁ జెప్పఁబడెను ౫.

జీవి సంసారములో నున్నంతకాలము, ప్రళయకాలమున సూక్ష్మదేహమును, నితర కాలములలో స్థూలదేహమును బొంది, చరించుచుండక తప్పదు. జన్మ పరంపరల కాది లేదు గావున, నదృష్టవిహీనమై జీవి యెన్నఁడు నుండఁ జాలదు ౬. జన్మముయొక్క కాలము, దేశము

---

౧) న్యాయకందళి పు ౨౮౧

౨) న్యాయకందళి పు ౬

౩) సంసారమూలకారణయోః ధర్మాధర్మయోః

౪) ౫, ౨, ౧౮ మఱియు [illegible] న్యా॥ సూ॥ ౪, ౧, ౪౦

౫) ఈశ్వరచోదనాభివ్యక్తాత్

౬) న్యా. భా. ౧,౧ [illegible]

జన్మసంబంధావస్థలు, కుటుంబము, మాతాపితృస్వరూపము, నాయుర్దాయము ఎన్నియు నదృష్టముచే నిర్ణయింపఁబడును ౧. పూర్వకర్మ ఫలానుభవమున కవకాశము ప్రతి జీవికి నుండును. గత జన్మఫలమే యీ జన్మమున కనుసరము లేదు, మన కర్మలన్నియు నొకే జన్మములో ఫలావస్థ బొందుశక్తి గలవి కానక్కరలేదు ౨. సంస్కారములు నశించవు గాని, వాని ఫలితావస్థకు జన్మానేకములు పట్టవచ్చును. సముచిత శిక్షణము వలన మనకుఁ బూర్వజన్మ స్మరణము లభించును ౩. ఇతర హిందూతత్త్వ శాఖలవలెనే, వైశేషికమును మన ముత్తమాధమ జన్మము లెత్తుట కవకాశము లున్నవని యంగీకరించును ౪. సర్వజీవులు తమ పుణ్యానుగుణము లైన స్థానములను బొందును. మోక్షమును గూర్చిన వైశేషికభావము న్యాయభావముతోఁ గొంచెము భేదమును, గలిగియున్నది. కణాదతత్త్వము ననుసరించి మోక్షావస్థలో జీవి, గుణావస్థాంతమైన నిర్మలాకాశమువలె సర్వగుణవిముక్తిఁబొంది యుండుననియు, న్యాయయుక్తుల ననుసరించి, మోక్షావస్థ జ్ఞానానంద భరితమనియుఁ దన శంకరవిజయములో మాధవుఁడు చెప్పియున్నాఁడు ౫. వైశేషికము ననుసరించి, మోక్షావస్థ సుఖరూపమని చెప్పుటకు వీలులేదు. ఇది మన కాకర్షవంతముగ లేకున్నను, వైశేషిక తర్కమున కిట్టి భావ మనుగుణముగా నున్నది. నానారూప ౬ సంయోగముచే నుదయించిన గుణములనుండి జీవి విడివడినపుడు పూర్వ స్వాతంత్ర్యమును దిరిగి పొందును. బాధాదుఃఖ వినాశమనఁగా, జీవ నాశమే యని విమర్శించిన మండనుని ఖండన మర్థరహితము గాదు ౭.

---

౧) ప్రకృతి, ౬, ౨, ౧౨.

౨) న్యాయకందళి, పు ౨౮౭—౮ ఉపస్కారము ౬, ౨, ౧౬.

౩) ఉపస్కారము ౫, ౨, ౧౮ ౬, ౧, ౧౬.

౪) ప్రశ పుటలు ౨౮౦—౨౮౧.

౫) అత్యంతనాశే గుణసంగతేర్యా స్థితి ర్నభోవత్ కణభక్షపక్షే ముక్తి స్తదీయే చరణాక్షపక్షే సానందసంవిత్సహితా విముక్తిః।

౬) ఆత్మవిశేషగుణానాం అత్యంతోచ్ఛేదః।

౭) విశేష గుణనివృత్తి లక్షణా ముక్తి రుచ్ఛేదపక్షం న భిద్యతే

మోక్షస్థితిలో జీవి సహజావస్థ ననుభవించునని శ్రీధరుఁడు చెప్పినాఁడు ౧ అవ్యాపకమగు జీవికి నాశనము దురూహ్యము, కాని దానికిఁ జెప్పఁబడిన మోక్షావస్థా స్వరూపము శిలాజడత్వ సదృశావస్థగ భావించుట కవకాశమున్నది ౨ అను భావమును బోషించుట కుపనిషత్తులనుండి యుదాహరణము లను శ్రీధరుఁడు చూపి యున్నాఁడు ౩

౧౪_ ఈశ్వరుఁడు

కణాదసూత్రములు బహిరంగముగా నీశ్వరుని స్మరించియుండ లేదు అణువులయొక్కయు జీవులయొక్కయు మూల ప్రవృత్తి కదృష్టమే కారణమని చెప్పఁబడెను ౪ జగత్ప్రవృత్తి హేతువుగా నదృష్టనియమము కణాదునికిఁ [illegible] యున్నను, నాతని యనుచరు లదృష్టమొక యచేతనము, స్వతంత్రమైన నియమమని యసంతృప్తిచెంది, యది యీశ్వర సంకల్పముపై నాధారపడియున్న దని నిర్వచించిరి జగత్తున కీశ్వరుఁడు నిమిత్తకారణము, నణువు లుపాదానకారణము నని చెప్పఁబడెను ఈశ్వరాస్తిత్వావసర మున్నదని కణాదుఁడే భావించె ననుట కాధారము లేదు రెండుచోట్ల చెప్పఁబడి, యనంతర భాష్యకారులచే దైవాస్తిత్వమును సమర్థించుచున్నవని నిరూ

౧) అస్మ ౩ స్వరూపేణావస్థా [illegible]

౨) [illegible]

౩) న్యాయకందళి, పుటలు [illegible]

౪) [illegible] వై॥ [illegible] కొందరుచెప్పుదురు కాని [illegible] నిత్యము గోచర [illegible] చెప్పఁబడె [illegible] యస్తిత్వము ప్రత్యక్షాను [illegible] చెప్పఁబడెను [illegible] దించి యిచ్చిరి [illegible] వానిని గూర్చి [illegible] నియమ [illegible] (వై [illegible] పుటలు [illegible]) [illegible] లో [illegible] బడెను)

పింపఁబడిన సుప్రసిద్ధ వాక్యము [1] లీశ్వరుని స్మరించియుండలేదు
వేదముల నీశ్వరుఁడు రచించె [illegible]నియు, నవి [illegible]
లనియుఁ గణాదుఁడు విశ్వసించి[illegible] [illegible] ధర్మ
సంగ్రహ[2] ప్రథమశ్లోక[illegible] [illegible] వచించి
నను, ప్రశస్తపాదుఁ డీశ్వరునకుఁ [illegible] ప్రధాన స్థానము
నీయలేదు వైశేషికతత్త్వము [illegible] [illegible]నియు, [illegible]
వులు జీవులు నిత్యములు [illegible] లనియు, [illegible]
వాని ప్రవృత్తు లన్నియు సాధ్య[illegible] లగుచు[illegible]వనియు [illegible]
భాష్యమున శంకరుఁడు విమర్శించి యున్నాఁడు [3].

వైశేషిక నాస్తికస్వరూప[illegible] [illegible] విమర్శలు వలన
నైతికతృప్తియు నీయఁజాలదని విదితమైనది [illegible]
యచేతనాణు సమూహములు [illegible] గోచరించు
నద్భుతమైన యేకత్వము [illegible] [illegible]
యాలోచించి జీవప్రపంచ[illegible] [illegible]
గొనసాగింపఁజాలవు వైశేషిక[illegible] [illegible]
రీణులు సర్వ ప్రవృత్తి[illegible] [illegible]
లేకుండిరి అణువు [illegible] నిత్య[illegible] వాని
ప్రవృత్తులను సక్రమవిధానము[illegible] [illegible]
నిర్ణయించిరి ఈశ్వరుఁడు [illegible]
బుద్ధిలో ద్వైతభావ[illegible] [illegible]
మాన శ్రుతిప్రమాణములు [illegible]
మహాభూత చతుష్టయము [illegible]
చూచియుండెనని చెప్పనగును, ఏల[illegible] [illegible]

---

1) తద్వచనా [illegible]
2) [illegible]
3) శంకరభాష్యము [illegible]
4) [illegible]
5) [illegible]

కీశ్వరుఁడే నిర్ణయముచేసి కల్పించెను. వేదములు బహువాక్య సముచ్చయములుగావున బుద్ధిమంతులగు రచయితలను సూచించును ౧. వేదములలోని భావములు నిర్దుష్టములు, భ్రమ ప్రమాదాది దోషశూన్యములు నగుటచే నవి యొక శాశ్వతము, సర్వజ్ఞుఁడైన ప్రజ్ఞాపరిపూర్ణుని వలన నుదయించెననియుఁ దెలియుచున్నది ౨. మఱియుఁ బ్రళయకాలమునందు జీవులు విజ్ఞానహీనములై యుండుటచేఁ నణువుల ప్రవృత్తి నవి నిగ్రహింపఁజాలవు, మఱియు నణుప్రపంచాభ్యంతరమందుఁ గ్రియామూలశక్తి యేదో తెలియదు. మన కనవస్థాదోషము పట్టకుండ నుండవలెనన్నచోఁ, బ్రథమప్రవృత్తి కారకుఁడగు నొకని నంగీకరించవలెను ౩. ప్రథమారంభకుఁడొక్కని నూహించిన వాఁడను, సంఖ్య పెంచ నవసరము లేదు. బహుదేవతాస్తిత్వము అను వివాదము తేర్పడవచ్చును. అందుచే సృష్టికర్త యొకఁడే, అతఁడే యీశ్వరుఁడు.

ఈశ్వరునకు దేహ మున్నదా యను సమస్య శ్రీధరుఁడు చర్చించినాఁడు. దేవునికి దేహ ముండనవసరములేదు. శరీరావసరములేకుండఁ గర్మ చేయుచున్నను. చేతనాత్మకమగు జీవి యచేతనమగు దేహమునకుఁ బ్రవృత్తి గలిగించును. దేహము జీవునికిఁ జెందియున్నను, దానికి స్వయంప్రవృత్తిశక్తి లేదు. కర్మసాధనము దేహము. అణువులు దేవుని కట్టి సాధనములు. ఇచ్ఛా ప్రయత్నములకు దేహ మవసరమన్నచో నట్టి యవసర మిచ్ఛాప్రయత్నము లాగంతుకములైనప్పు డుండునే కాని, స్వభావసిద్ధములైనప్పుడు లేదు. ఈశ్వరుని జ్ఞానేచ్ఛాక్రియాశక్తులు నిత్యములు ౪. సృష్టికర్తయగు నీశ్వరునిఁ గూర్చిన యాక్షేపణముల

---

౧) బుద్ధిపూర్వా వాక్యకృతి ర్వేదే. చూడు ఉపస్కారము ౬, ౧, ౧.

౨) ఉపస్కారము ౧౦, ౨, ౯. వేదప్రామాణ్యాంగీకారముపై నీ వాదమంతయు నాధారపడియున్నది. బౌద్ధులవలె మన మప్రామాణ్యము నంగీకరించినచో నీ వాదము నీరసమగును.

౩) ప్రాకృతిక గ్రహగోళముల ప్రవృత్తి కారకుఁడగు నీశ్వరు నంగీకరించు అరిస్టాటల్ సిద్ధాంతముతో దీనిని పోల్చుఁడు.

౪) న్యాయకందళి పుటలు ౫౪-౫౭.

కన్నిటికి శ్రీధరుఁడు సమాధానముచెప్పినాఁడు [illegible] కామఁడు
గావున నాతనికి సృష్టిచేయుటయుం దిచ్ఛ [illegible] లేకున్నచో,
నాతఁడు స్వార్థేచ్ఛాపరుఁడు [illegible] నిర్దుల [illegible] యునవై
సృజించునని చెప్పెను కర్మనియతి ననుసరించి, లోకములో దుఃఖము
నీశ్వరుఁ డుంచినాఁ డనియు, దుఃఖమంత [illegible] గాని [illegible]
నది లోకజ్ఞానహేతు వనియు నాతఁడు [illegible] [illegible] సంపన్ని
యతి ననుసరించుట దేవుని స్వాతంత్ర్య [illegible] [illegible] కాఁబోదు

ఈశ్వరునిఁగూర్చి వైశేషికులయొక్క యు [illegible]
యొక్కయు [illegible] భావములు [illegible] [illegible] [illegible]
జీవులు నణువులును గలిసి అ [illegible] [illegible] సంపూర్ణమైన
యంత్రమువంటి నిర్మాణము [illegible] [illegible] సిద్ధాం[illegible]
ములను దీవ్రముగా ఖండించి [illegible] [illegible] నిలువక, అనం
తర వైశేషిక తత్త్వజ్ఞులు [illegible] [illegible] [illegible]
ఈశ్వరుఁడు జగత్కర్తఁడు, [illegible] [illegible] [illegible]
ముగా నిత్యములు మనుష్య [illegible] [illegible] [illegible]
లున్న కారణముచే నీశ్వరుఁడు [illegible] [illegible] [illegible]
దేవునికి సంసారబంధము [illegible] [illegible] [illegible],
ప్రపంచ ప్రవృత్తి నాతఁ డారంభించి, [illegible] [illegible]
డెట్టి జోక్యమును గలుగఁజే[illegible] [illegible] [illegible]
యంత్రమువంటి నిర్మాణ[illegible] [illegible] [illegible]
పాన్యప్రక్రమములు లేకుండ [illegible] [illegible] [illegible]
జోక్యములేకున్నచో నీశ్వరుఁ డెట్టి [illegible] [illegible] [illegible]
జేయఁజాలఁడు జోక్య[illegible] [illegible] [illegible]
వాఁడగును ఈశ్వరునికిని [illegible] [illegible] [illegible]
నూల ప్రతిపాదనములను [illegible] [illegible] [illegible]
సాయము [illegible] [illegible] [illegible] సంబంధము లేని [illegible] [illegible]

౧) దేవతావిష [illegible] [illegible] ॥
([illegible] [illegible] [illegible])

ములతో మన మసంబంధించినచో, వాని సంబంధశూన్యతా లోపమును దేవుఁడు బాహ్యమునుండి సవరింపఁజాలఁడు. ఒక బాహ్యశక్తి వశమై వర్తించు లోకము సమన్వయశూన్యమైన వస్తువుల మొత్తమగును. జీవు లన్యోన్యజ్ఞానము లేనివగును. అట్టి జగత్తులోని ప్రతివస్తు వన్యసంబంధములేని యొక కేంద్రమగును. జీవులు, వస్తువులు వేరైనవి. వానికి సంపర్కము బాహ్యశక్తికృతము. కావున మన మొక తృప్తికరమైన నిర్ణయమును గాంచవలెనన్నచో, మన ముపక్రమించిన భావములలోనె దిద్దుబాటుచేసికొనవలెను. ఈశ్వరుఁడొకఁ డున్నచో నాతఁడే సృష్టిచేయుటకు వలయు సాధనసంపత్తినిగూడ సృజించుకొనఁగలఁడు. జీవులకు నణువులకు నీశ్వరతుల్య నిత్యత్వము నూహింప నవసరములేదు. దేవుఁడే యున్నచో, సర్వలోకము నాతనిపై నాధారపడియుండఁగా నణువులుమాత్ర మాతని వలనఁ గలుగ వనుకొనుట హాస్యాస్పదము.

౧౫—వైశేషికతత్త్వము—సామాన్యపరిశీలనము

వైశేషిక ముఖ్యసిద్ధాంతములను మనము విమర్శనబుద్ధితోఁ బరిశీలించిన యెడల నందలి ప్రధాన లక్షణములును లోపములునుగూడ విదితము లగును. యాథార్థ్యస్వరూపము ప్రదర్శించు భిన్నలక్షణములను సమన్వయించి, యొక సమగ్రతత్త్వమును గల్పించుట తత్త్వశాస్త్ర విధియై యున్నది. "ఒక్క తత్త్వమునందే బుద్ధిగోచరములగు భిన్న విషయ సంబంధస్వరూపములను, వైశేషికము ప్రదర్శించినది"[౧] వైట్ హెడ్ పండితుఁడు చెప్పినరీతిని, ప్రత్యక్ష ప్రపంచవిషయములను, శాస్త్రవిషయములను విడదీసి పరిశీలించుట లాభకరము. ప్రత్యక్షవిషయము లనఁగా వర్ణ శబ్దరుచులు నుష్ణోగ్రతా భేదములును, మనము వీనిని దర్శించి, దృశ్యప్రపంచార్థమును దెలిసికొనుటకు మనము కొన్ని శాస్త్రవిషయములను గల్పించి, యవి ప్రత్యక్షములు గాకున్నను, లోకమును గూర్చి మన కొక సంపూర్ణస్వరూపమును బ్రదర్శించునవై యున్నవి. వైశేషికగ్రంథమందును మనకు ప్రత్యక్షవిషయము

౧) వైట్‌హెడ్ ది కాన్సెప్టు ఆఫ్ నేచర్, పు ౧౫

యున్నవి, వీనితో మన యనుభవమారంభమగును ఈప్రత్యక్ష విషయములంగూర్చి, మనము ద్రవ్యగుణాది సంబంధములలో నూహించుట కారంభించుటతో, మన యనుభవ ప్రపంచములోఁ బ్రవేశించుచున్నాము ఇదివరకే మనము పెక్కుసారులు చెప్పుకొని యున్నట్లు, మనమొక వస్తువును దాని గుణములను గూర్చి ప్రసంగించునపుడు మనము యథార్థ స్వరూపమును జెప్పుటలేదు, దానికి భావరూపమును గల్పించుచున్నాము నిత్యానిత్య ద్రవ్యగుణ భేదములను దెల్పునపుడు వైశేషిక తత్త్వము మన యనుభవముయొక్క తాత్కాలిక లక్షణము నుగ్గడించి, జీవాణువులు, దేశకాలములు, ఆకాశ మానసములు మున్నగు ననేక భావములను గల్పించుచున్నది ప్రత్యక్ష విషయములకు ననుభవప్రపంచమునకు ననంగా శాస్త్ర విషయములకు నన్యోన్య సామరస్యము కుదిరినచో నీ సిద్ధాంతము తృప్తికరమగునుగాని, వైశేషికము నం దట్టి సామరస్యము మృగ్యముగా నున్నది

అభావసూత్రమునకు వైశేషిక సిద్ధాంతమిచ్చిన విశేష ప్రాముఖ్యమంతలి నానాత్వలక్షణమునకు హేతువైనది యథార్థస్వరూపమొక ద్రవ్యముకాని, సగుణములైన యనేకద్రవ్యముల సముచ్చయములు గాని కాదు విభాగము, సమవాయము, భిన్నత్వము నేకత్వము మున్నగు లక్షణములతోఁ గూడిన సంబంధ విశేషము పరస్పరసంబంధ బాంధవ్యములచే నిర్మితమైన యొక క్లిష్టనిర్మాణ స్వరూపము చెంది యనేక వస్త్వస్తిత్వమును బ్రదర్శించునదే మన యనుభవసిద్ధమైన వ్యవహార ప్రపంచము వ్యక్తి వైవిధ్యములో సామరస్యము గలిగి, సమన్వయ సమగ్రతగలయొక స్వరూపముగా యథార్థ జగత్తును బ్రదర్శించు ప్రయత్నమును వైశేషికతత్త్వము చేసి యున్నది పరస్పర వైరుధ్యములఁ బోఁగొట్టి సామరస్యమును జేకూర్చునదే, తార్కికముగా మనకొక సమన్వయసిద్ధి నొందిం లక్ష్యము సిద్ధింపదు స్వవిరుద్ధ విషయములు దురూహ్యములు, కాని వైశేషికతత్త్వములో నిట్టి స్వవిరుద్ధ విషయము లు సమన్వయసిద్ధినిగాంచి యుండలేదు

అభావనియమ మొక సంపూర్ణసూత్రము కాదని వైశేషికు లంగీకరించిరి అభావము దేని యభావమును జెప్పునో యా వస్తువున కస్తిత్వ

మనలే లేదని చెప్పలేదు దేనిని లేదనుచున్నామో అది యొకప్పు డున్నదనియే యర్థము మఱియు నభావము దేనిని లేదనునో యా వస్తుస్వరూపము భావాత్మక మగుటచే స్థిరమైన యభావమునకు సంబంధము గలదికాదు భూమిపై నొకచోట ఘటమును జూడఁగోరి, యది లేదని కాంతుము, అందుచే ఘటము లేదందుము ఉన్నవస్తువును లేదందుము కాని, లేనిదానిని లేదనము అభావగిర్భస్థమైయున్నది వియోగముకాని లేకుండుట కాదు అభావసూత్రప్రయోజన మే మనఁగా యథార్థవస్తువు నొక సంపూర్ణవిజ్ఞానరూపములోఁ బ్రదర్శించుటయే భావాభావములు రెండును సమానసాక్షిక విజ్ఞానరూపములే 'ఉన్నది' నుట కేవల యథార్థవస్తుస్వరూపం, తుల్యముకాదు, అట్లే, 'లేదను'నుటయు నట్టిదే అభావమొక భావముయొక్క లోపము, ఏదిలేదు, ఎట్టిది లేదను లక్షణములతోఁగూడినదే అభావమొక వస్తుభావము, ఆ వస్తులక్షణము లన్నిటిని లేదనగు, తుద కభావ మభావాభావముకూడఁ గావలెను కావున నొక సమన్వయస్వరూపములో భిన్నవస్తు భరితమైన జగత్కల్పనము చేయుటే వైశేషికాభావప్రయోజనము కాని మనము సరిగాఁ జెప్పవలయుచో మన బుద్ధిచేఁ గల్పితమైన జగతునుగూర్చిన విజ్ఞానస్వరూపము పరమసత్య స్వరూప మెన్నఁడును గాఁజాలదు అనేకత్వ భిన్నత్వము లొకసమన్వయమందిన విజ్ఞానస్వరూపమునందే నిజమైనవి వైశేషికవాది స్వతంత్రవస్తువని చెప్పునది వాస్తవికజగత్తులో నొక యంశమునూత్రమే భిన్నత్వ వ్యతిరేకత్వభేదముగు వైశేషికతత్త్వము గ్రహించియుండలేదు భిన్నమైనది వ్యతిరేకముగా నక్కరలేదు భిన్నద్రవ్యములు సంబంధములేకుండ నక్కరలేదు భిన్నత భేదాభావము నంగీకరించదు పరస్పరసామరస్యములేనివి కొన్నియున్నవి, కాని వాని సామరస్యశూన్యత నిత్యలక్షణము కాదు వ్యావహారికావధులలో నీ భిన్నపదార్థములు గోచరించును గాని, యథార్థస్వరూపము సమగ్ర సమన్వయ సంపూర్ణత గిలది సర్వవస్తువులకును సమగ్రతను సంపూర్ణతను గల్పించుటచే వైశేషికతత్త్వము వివిధాంశాన్యోన్య భిన్నత్వము నేకపరమార్థ వస్తుస్వరూపములో సమన్వయింపఁజాలక పోయినది, ఏకత్వానేకత్వములు రెండు ననాదియైనవని చెప్పినదేకాని, రెంటికి నభేదసమన్వయ మొదర్పలేకపోయినది అభావసూత్రము ననుసరించి,

సా[illegible]సమన్వయము జ్ఞానరూపమును వైశేషికసిద్ధాంతము కల్పింపలేక పోయినది

వస్తువులు, వానిసంబంధములు మన యనుభవములో నున్నవని వైశేషికతత్త్వ మంగీకరించును ద్రవ్య గుణకర్మలు వేరుగాను, నన్యోన్యాశ్రయములుగను గూడ నుండుటయేకాక, సామాన్యవిశేష సమవాయ సంబంధములను గలిగియున్నవి ప్రతిద్రవ్యమునకొక సామాన్య గుణము, విశిష్టగుణము, సమవాయముచే రెంటికి సంబంధము గలిగి యున్నవి అనేకత్వమును సాధించు తత్త్వమునకు సంబంధముల యాథార్థ్యమును సమర్థించుట ముఖ్యావసరమైయున్నది ఈసంబంధము లసత్యములైనచో నిర్గుణాత్మకమైన వస్త్వైకత్వమునే యంగీకరింప వలసియుండును లేకున్నచో సంపూర్ణములైన యనేక వస్తువులున్న వనియు నవి సంబంధశూన్యము లనియుఁ జెప్పవలసియుండును

వైశేషికతత్త్వములో సమవాయ మొక నిరసమైన సంబంధమైనది రెండు పృథగ్వస్తువులకు సంబంధమే సమవాయ మనుటకు వీలులేదు, కాని సంయోగమునకును దానికిని భేదమున్నదనియుఁ జెప్ప వలను పడదు సంయోగము సమవాయము కానన్నచో సంపూర్ణవస్తువు, తదవయవముల సంయోగముకంటె బాహ్యమైనదని చెప్పవలెను పరస్పర సంబంధ మొందిన భిన్న ద్రవ్యముల సమ్యక్సామరస్య రూపమును సృజించుటే వైశేషికసమవాయాభావ సూత్రముల యుద్దేశము కాబట్టి వైశేషిక నానాత్వ తత్త్వము పరమార్థస్వరూపము కాఁజాలదు

సామాన్య విశేషభేదములు ద్రవ్యములయొక్క గుణభేదముతో విశేషస్వభావ మెట్టిది? వ్యవహారరంగమున మనము స్వతంత్రసంపూర్ణ ద్రవ్యాస్తిత్వము నంగీకరింతు మన్నమాట నిజమే కాని యీ విశేష మనఁగా నేమో తృప్తికరమగు సమాధానమును జెప్పఁజాలము ఒక ద్రవ్యమునుగూర్చి మన మెఱిఁగిన దంతయు నేమన దానిగుణములు దాని ప్రవృత్తియునైయున్నవి దాని విశిష్టత మనకు నిర్వచింపరానిది కాని యది పరిమితి లేనిదని తోఁచుచున్నది పృథక్త్వ మనునది నిజము గాలేదు, కేవల మూహాకల్పితము జీవాత్మవిషయము చూడుఁడు ఇందు

మార్పుచేయఁజాలని దేమైన నున్నదా. జీవాత్మయొక్క పృథక్త్వము
గాని జన్మాంతరప్రవృత్తితో మారుచుండునదైనచో నది పరివర్తన
శీలము గలదే. అదియొక నిర్వికారస్వరూపమైనచో నద్దాని స్వభావము
మన మెఱుఁగనిది. వాస్తవికాంశముల నీక్షించినచో 'నైల్యము' ను
మన మెఱుఁగము, ఒక రకము నీలవర్ణమునే మన మెఱుఁగుదుము, దాని
సామాన్యస్వభావమును గాని 'నైల్య' మును జెప్పు విశేషమును గాని
మన మెఱుఁగము. ఇవన్నియుఁ గలిసి పృథగ్విశేష మెట్లగునో
మనము తెలిసికొనఁజాలము. మఱియుఁ దుదకు నిజముగా 'పృథక్త్వ'
మనునేమో మనకుఁ దెలియదు. విశేషసిద్ధాంతమునకుఁ దార్కికముగా
నైన నాధారము లేకున్నను, వ్యవహారవిజ్ఞానాభ్యాస బలముచే మనము
ద్రవ్యములకును జీవులకు నవ్యయమైనఁ బృథగ్వ్యక్తిత్వ మున్న
దని భావింతుము. అనంతసంఖ్యాకములగు ద్రవ్యములకును జీవుల
కును నపరిచ్ఛిన్నమైన పృథక్త్వమున్నచో నీ పృథక్త్వత్వ మేకాత్మక
మైన యథార్థ వస్తుస్వరూపముయొక్క పృథక్త్వమును నశింపఁజే
యును. కావున సమవాయాభావములవలన నొక సమగ్ర విజ్ఞాన
సమన్వయరూపమును వైశేషికతత్త్వము నిరూపింపఁదలఁచినయెడల,
పృథక్త్వ మనేకవస్తువుల కున్నదను సిద్ధాంతము మార్పునొందవలెను ౧

గ్రహించుబుద్ధితో నిమిత్తము లేకుండ ద్రవ్యగుణకర్మలయందొక
సామాన్యలక్షణమున్నదని విశ్వసింపఁబడెను, మఱియు నది నిత్య
ద్రవ్యములందు నిత్య మనియు ననిత్యద్రవ్యములం దనిత్య మనియు

---

౧) బోసాంకే బ్రాడ్లే అనేకత మనులోని వివిధద్రవ్యములకు స్వయం సంపూర్ణతలేదు
ప్రతిద్రవ్యమునుండియుఁ దదతీత సంబంధమును విడిచినచో ననేకత్వమే మిగులదు
ఏకత్వములేని భిన్నత్వ మర్థరహితమగును. అందుచేఁ బృథక్త్వ స్వత్వ మాత్మవిరుద్ధ
ప్రసంగి మగును. ప్రతి ద్రవ్యమునందును భిన్నరూపము లున్నవని చెప్పుటవలన నీ
క్లిష్టత తొలఁగదు. ఈ విభాగ మంతయు లేకుండఁ జేయవలసియున్నను ప్రతివస్తువును
దదతీత స్థితిలేనిదైనచో ననేకత్వము నశించును. ఏది స్వయంస్థితి గలిగి వేరైన వ్యక్తి
త్వములేనిదో యది పృథగ్వస్తువు కాఁజాలదు. అందుచేఁ బృథగ్వస్తువు లుండుట కేవల
మూహాకల్పనము. వీనికి నిజమైన స్థితిలేదు (లాజిక్ ॥ వాల్యూము ౨ పు ౬౩౧)
మఱియుఁజూడు కెంప్బెల్ థియరీ అఫ్ మైండ్ ఏజ్ ప్యూర్ ఎక్ట్స ఇ టి ఎ ౧౨౩)

నూహింపఁబడెను సామాన్య విశేషములు రెండును యథార్థములైన
వైనచోఁ, ప్రకృతి క్రమమునందు స్థిరస్థాపితములైనవని తలఁపఁబడు
నీ ద్రవ్యములతో సామ్యముగలవే శాస్త్రపరికల్పిత సామాన్యములైనచో
వ్యక్తులు నయుక్తములునగు సకలద్రవ్యములకును సామాన్యము
లుండవలెను మఱియు శాశ్వతములైన సామాన్యములు లేవు తర్క
స్వభావమే మన విజ్ఞానమును మార్పులేని దానిగా నూహించును, దీని
ననుసరించి, న్యాయ వైశేషిక తత్త్వము వస్తుమూలరూపములు, గుణ
ములు, వాని భేదములు నచలము లని నిర్ణయించెను ఏ వస్తువు నొకే
కాలమున నుండుటయు నుండకుండ నుండుటయు జరుగదు ఇదియే
స్వవిరోధసూత్రము, ఈ సూత్రమున కనుగుణముగనే, సృష్ట్యాది
నుండియుఁ బ్రళయకాలము వరకు నెట్టి మార్పులను బొందకుండ నొకే
తీరున వస్తువు లుండునను భావముతో వానిని వర్గములుగా భావించుట
జరిగినది వస్తువులకు స్థిరత్వ మున్నదను విశ్వాసమును డార్విన్ పరి
ణామ సిద్ధాంతము తొలఁగించినది ఒక జాతిలోని భేదము లధిక
ముగాఁ బెంపొంది ప్రకృతి స్వభావము వలననే, యింకొక జాతిగా
వస్తువులు పరివర్తన మందుచున్నవి లక్షలకొలఁది సంవత్సరముల
పరిణామ క్రమముచే వర్గములకు స్వరూపము లేర్పడుచున్నవి నేఁడును
వస్తువర్గము లన్నియు నిరంతర పరివర్తన శీలములు గలిగి యన్యోన్య
స్వరూపముల నొందుచున్నవి సంప్రదాయ పరంపరాగతమున నొక
యశ్వజాతి లక్షణములు గుర్తింప నసాధ్యములగు రీతిని మారిపోవచ్చును
కావున సర్వసామాన్యము లని చెప్పఁబడిన లక్షణములు స్వయంస్థితి గలి
గిన నిశ్చలస్వరూపములు గావు భిన్నప్రకృత్యవస్థలలోఁ జరిగిన పరిణా
మములలోని దశావిశేషముల నవి తెల్పును వస్తుజాతులు నశించిపోవు
చుండఁగా జాతులను నమ్మిన తార్కికుని కాధారము నదృశ్యమగును
ఏ యొక పరిణామ ఘట్టములోనైన నొక జాతిలక్షణమును సామాన్యము
సూచించును, కాని యా లక్షణమైనను స్థిరమైనదిగాదు సామాన్యములు
శాశ్వతములని చెప్పఁబడినప్పు డవి యనంతములని యర్థము కాదు,
కాలసంబంధములతో నిమిత్తము లేనివని యర్థము ప్రాగభావాదు
లకు సామాన్యమైన యభావము సర్వసామాన్యమైనదని న్యాయ
వైశేషికములు నంగీకరించి యుండలేదని జైన తార్కికులు పలికిరి,

సామాన్యములు సర్వసామాన్యము లనియు నంగీకరింపఁబడలేదు భిన్న
సామాన్యములకు సామాన్యము లేక భిన్నభావములకు సామాన్య మనఁగా
వాని సామాన్య లక్షణమైనచో వస్తువులకు వేరుగ నొక సామాన్యమెద్ది
యును లేదని చెప్పవచ్చును మార్పుగలవానికి, లేనివానికిని భేద
మును జెప్పు కోరికతో నీ సామాన్య సూత్ర ముద్దేశింపఁ బడినది అధిక
వాస్తవికతగల అతీంద్రియ ప్రపంచమున కీ సామాన్యములు చెందు
నన్నచో, వానికి మూలభూతములైన పృథగ్వస్తువులతో వానికి సం
బంధము గలుపుట దుస్సాధ్య మగును ఏకము నిత్యమునగు నొక
వస్తుయాథార్థ్యను ననేకములు ననిత్యములునగు పృథగ్వస్తువులతో
సంబంధమును గలుపుటయు సులభవిషయముగాదు సామాన్యము
విశేషముపై నాధారపడకున్నచో మనకు ప్లేటో తత్త్వమందువలె వ్యర్థ
వాద మేర్పడును పూర్తిగ వేరైన సామాన్య విశేషములకు సంబంధము
పొసఁగదు విశేషసంభరితమైన ప్రపంచమునకు వాస్తవికతతో సంబం
ధము లేనిదని నిరసింపవలసియుండును సమవాయ సూత్రబద్ధము
లగుటచే సామాన్య విశేషములు విడదీయరానివని న్యాయవైశేషికతత్త్వ
మంగీకరించును అనఁగా సామాన్య విశేషములకుఁగల భేదము విజ్ఞాన
రంగమునకుఁ జెందినదే యనియు, నది యథార్థజగత్తులోనిది కాద
నియు, నంగీకరించియు, స్వతంత్రసామాన్యము లున్నవని వక్కా
ణింపఁబడెను అట్టి సామాన్యములు జగద్విలయమైనను, నశింప
వనియుఁ, బ్రళయవేళ నవి కాలము నాశ్రయించి యుండుననియుఁ
గాలమొక యథార్థస్థితి గలదనియుఁ జెప్పఁబడెను

ద్రవ్యగుణ కర్మలు యథార్థజగత్తులోని వనియు, సంబంధములు
తార్కికవిభాగజన్యము లనియు గుర్తించినచో నీసంబంధములను నిజ
ముగా నస్తిత్వముగల ద్రవ్యములుగా భావింపరాదు సత్త యనున
దొకటున్నదనియు ద్రవ్య గుణకర్మలకు దాని లక్షణము లున్నవనియుఁ
జెప్పఁబడెను కారణాన్యోన్య సంబంధములును, సాధర్మ్యతయు నస్తి
త్వముగలవి కావు. ఏలన నస్తిత్వము పృథగ్వస్తులక్షణము గుణకర్మలు
ద్రవ్యలక్షణములు ౧ ఎట్టి దేశకాలపరివర్తనములు తటస్థించినను, గుణ

౧) డబ్ల్యు ఇ జాన్సన్ లాజిక్ వాల్యూ౩ పే ౩౧

ము ౨ నిమిత్తధర్మముయొక్క అవిచ్ఛిన్నరూపము అనియు, కర్మలు తాత్కాలికనిమిత్తధర్మాంశము లనియుఁ జెప్పవచ్చును ఒక ద్రవ్యము యొక్క సంపూర్ణస్వరూపములో గుణకర్మ లనఁగా నిత్యానిత్య లక్షణము లవిభాజ్యములై యున్నవి ౧ ప్రతి ద్రవ్యమునకు విశేష గుణ కర్మ లున్నవి లోకతాటస్థ్యము లన్నియు ద్రవ్యలక్షణములని ప్రాకృత జనాభిప్రాయము ఒక ద్రవ్యమును, దాని గుణములనుగూర్చిన భావ ములు మనకు సుపరిచితములు ఇది యమోఘసత్య మనియు నిరూపింప నవసరము లేనిదనియు వైశేషికము భావించినది యథార్థమైన దొక ద్రవ్యమో గుణమో కావలయును గుణము లన్నియు యదార్థ వస్తు భిన్నలక్షణములు, అవి తత్త్వస్వాధారశూన్యముగ నుండవు అన్య సంబంధరహితములై సర్వస్వతంత్రములైన యనేకవస్తువు లున్నవను ప్రాకృతభావము పరమసత్యమని వైశేషికనిర్ణయమై యున్నది౹ కాని స్వతంత్రపృథగ్వస్తురూప మెట్లుండెనో మన కెట్టియభిప్రాయమును సూచించి యుండలేదు

పైకి నిర్దుష్టముగా గోచరించుచున్న ద్రవ్యగుణసిద్ధాంత మనేక సమస్యాగర్భితమైన మహాకూపమువంటిది ద్రవ్యము గుణముల కాధార మైనదని నిర్వచనము ౨ అందుచే గుణములు విడిగా నుండవు ద్రవ్య గుణభేదము మానసికము, కాని సామాన్య విశేషాదులకంటె నధిక యాథా ర్థ్యము గుణకర్మలకుఁ గలదనుట కాధారము లేదు గుణములతో నిమి త్తము లేకుండ ద్రవ్య మున్నదని వైశేషికమతము సృష్ట్యారంభ మహూర్తమున ద్రవ్యము గుణరహితమైయుండెనట, అనఁగా వస్తు పారమార్థ్యరూపము వేరు గుణవిశిష్టరూపము వేరునని స్పష్టము వస్తు మూలరూపమునకును, వస్తువునకుఁ గల విశిష్టములైన నిత్యగుణముల కును సంబంధము లేదని చెప్పవలెను వస్తుస్వరూపస్థితికి దాని గుణముల నిత్యత యవసరము లేదు వస్తువుల విశేషగుణములు కార్యము లనియు

---

౧) థిల్లియు ఇ జాన్సన్ లాజిక్ వాల్యూము ౧ పు ౨౭

౨) ప్రాచీనన్యాయము గుణకర్మల కాశ్రయమైనదే ద్రవ్యమని నిర్వచింపఁగా, నవీనన్యాయము ద్రవ్యమొక గుణములకే యాశ్రయమని నిర్ణయించెను

అనఁగా గుణములు ద్రవ్యములనుండి జనించినవనియుఁ జెప్పఁబడెను కాని యొక ద్రవ్యము విభిన్నగుణములకుఁ గారణ మెట్లు కాఁగలదు? తెలియఁగల గుణము లన్నియుఁ గాక వేరుగానున్న ద్రవ్యస్వరూప మేమైయున్న బుద్ధి కచింత్యము. గుణముల కన్నిటికి వెనుకనున్న దేదో చెప్పరానిది, అవేద్యము. గుణములకంటె ద్రవ్యముల కధిక యాథార్థ్యము నాపాదించుట మనకుఁ జిరకాలానుగతమైన దృఢమగు నభ్యాసము. వైశేషికద్రవ్యములు మనకు వ్యవహారములో గోచరించు గుణములకుఁ గేవల మూహాకల్పితములు, నవిపెతములునగు నాధారములు అవి శాస్త్రీయ పరీక్షచే ఋజువైనవి కావు. కాని యొక ద్రవ్యమునకు గుణములు సోలియుచో, నభావమును జెప్పనియు వైశేషికాభిప్రాయము. ద్రవ్యగుణసంబంధము సమవాయమని చెప్పఁబడెను. అనఁగా, నొకటి లేకున్న నింకొకటి యుండఁజాలదు ౧

అట్టి ద్రవ్యగుణసంబంధమును శంకరుఁడు ఖండించినాఁడు. రెండు నవిభాజ్యసంబంధమును గలిగియున్నచో వాని యవిభాజ్యత దేశమునకుఁ గాని, కాలమునకుఁగాని, స్వభావమునకుఁగాని చెందినదై యుండవలెను. ఈ రెండును దేశమునందవిభాజ్యములుఁగావు, ఏలన తంతువులనుండి కల్పితమైన వస్త్రము తంతువు లాక్రమించు స్థలమునే యాక్రమించునుగాని, వస్త్రముయొక్క స్థలమును గాదు. వస్త్రగుణములైన రంగు మున్నగునవి వస్త్రముయొక్క స్థలము నాక్రమించునుగాని తంతువులయొక్క స్థలమునుగాదు ౨ కాలమునకుఁజెందిన అవిభాజ్యత సమవాయసంబంధ లక్షణమైనచో నొక గోవుయొక్క వామదక్షిణ శృంగము లట్టి సంబంధమును కలిగియుండవలెను. అది స్వభావములేక శీలమునకుఁ జెందినదైనచో, నప్పుడు ద్రవ్యగుణములకు భేదము చెప్పుట సాధ్యము, ఏలన రెండు నొకటే ౩

ద్రవ్యగుణములపై నాధారపడినచో నది నిజముగా వేరైనది కాదు ద్రవ్యము దానిగుణములతో సమవాయసంబంధమును గలిగియుండుటే

౧) చూడు గౌడపాదకారిక ౩ ౪ ౫ పై శంకరభాష్యము

౨) వై। సూ। ౧, ౧, ౧౦

౩) శంకరభాష్యము ౨, ౨, ౧౭

కాక, సర్వద్రవ్యములు నేక పదార్థ సంబంధమును గలిగియున్నవి, అదే విధముగాఁ బృథగ్వస్తువులు తమజాతికిఁ జెందియున్నవి [౧] గుణములు కాక వేరుగా ద్రవ్యమును మనము చూచియెఱుఁగము, గుణములు మారినను, మార్పులేనిఁదేదో యున్నదనుట తార్కికలక్షణముకాదు [౨] పరివర్తనశీలములగు గుణము లున్నవన్నచో నిత్యద్రవ్యాస్తిత్వము నంగీకరింప వలనుపడదు నేఁ డేపుగా రసభరితమైయున్న పచ్చనియాకు, రేపు పసిమితగ్గి, యెల్లుండి గోధుమవర్ణమునొంది వాడిపోవుచున్నది ఆకుయొక్క నిత్యగుణమేమో మన మెఱుఁగము ఒక ద్రవ్యముయొక్క మూలప్రకృతి మన కవేద్యమైన రహస్యమని తత్త్వచరిత్ర మంతయు సాక్ష్య మిచ్చుచున్నది [౩] గుణకర్మలకు వేరైన ద్రవ్యరూప మెట్టిదో మనకుఁ దెలియు నవకాశములేదు వ్యవహారప్రపంచము లో ద్రవ్యగుణములను యథార్థము అని వాడుకొనకతప్పదు, కాని వస్తుస్వరూపము గుణములే యని చెప్పరాదు, గుణములుకాక వేరుగా ద్రవ్యమే లేదని వైశేషికులు చెప్పియున్నారు ఒక ద్రవ్యనిర్వచనమును దానిగుణములనుబట్టియే చేయఁగలము భిన్నగుణములనుబట్టి వస్తువుల భేదమును మనము గ్రహింతుము భిన్నకాలములలో నొకే గుణసమూహమును ప్రదర్శించునప్పుడు వస్తు వొకటే యని నిర్ణయింతుము భిన్నలక్షణయుక్తములైన వస్తువులను జూచి భిన్న వస్తువులున్నవని గ్రహించుచున్నాము స్థిరముగానున్న గుణములప్రోవే ద్రవ్యమగుచున్నది జీవులు, నణువులు, దేశము, కాలము, నాకాశము, మనస్సు నిట్టి ద్రవ్యములే

---

౧) సంఖ్యవంటి గుణములుగల గుణముల నేల ద్రవ్యములలోఁ జేర్చరాదని శ్రీహర్షుఁ డడిగినాఁడు గుణములు సామాన్యమున కాశ్రయములని చెప్పినచో, నుపాధుల వంటి వాని కవి యాశ్రయములేల కారాదని యాతని ప్రశ్న (ఖండన ౪౩) గుణ మొక పదార్థమనుట కతఁడంగీకరింపఁడు

౨) చూ॥ న్యా॥ వా॥ ౧ ౧, ౧౩ ఇచట పృథివ్యాదిగుణాః అనుచో ద్వంద్వసమాసమను నర్థములో నింద్రియములు పృథివ్యాదిద్రవ్యములను గుణములను గ్రహించును.

౩) ద్రవ్యమునకు గుణమునకు సమానమైన వాస్తవికత గలదని సాంఖ్యులు చెప్పెను అద్వైత వేదాంతము ననుసరించి, ద్రవ్యమొక విజ్ఞానరూపమని భావించి, కాకున్నచో నది తర్కవిరుద్ధభావమని నిరసించును పోల్చు లాకే ఎస్సే ఆన్ ది హ్యూమన్ అండర్‌స్టాండింగ్

వ్యవహారజగత్తులోని సకలానుభవ రూపములనొక తత్త్వములో ముడిపెట్ట వైశేషికము ప్రయత్నించినది ద్రష్టతో నిమిత్తము లేకుండ స్వయంస్థితి గలది ప్రపంచము మానవుడు నిరాధారముగఁ గల్పించి నవి కావను సర్థములో సంబంధములు వాస్తవికస్థితి గలవే మనకుఁ గలుగు వస్తుజ్ఞానము నానాత్వము గలిగి సంభవించు చున్నదని వైశే షికు లంగీకరింపరు కేవల మూహాకల్పితములు కాక నిజముగా సత్త్వముగల సూత్రములపై సంబంధము లాధారపడి యున్నవి గుణ కర్మ సామాన్య విశేషసమవాయాదు లన్నియు నాశ్రితములు, ద్రవ్యము వీనికన్నిటి కాశ్రయమునై యున్నది ద్రవ్యములు పూర్తిగా స్వతంత్ర ములు కారణోత్పన్నములైన అనిత్యద్రవ్యములు నిజముగా ద్రవ్య ములు గావు వైశేషిక సిద్ధాంతమునకు నిత్యమైన ద్రవ్యమొకమే కేంద్రస్థానము నాక్రమించినది ఈ నవద్రవ్యములు శాస్త్రవిషయ ములు గాని, యింద్రియ గోచరములగు ద్రవ్యములు గావని వైట్ హెడ్ పండితుఁడు చెప్పినాఁడు! వీని కెట్టి విలువగల దనఁగా, మనము మన యింద్రియముల ద్వారమునఁ బ్రకృతిలోఁ జూచిన దృశ్యముల కొక క్రమము నిచ్చి ప్రదర్శించును ప్రకృతి యంతయు నొక నిరం తర పరివర్తనాత్మకమగు దృశ్యమనియు దానికిఁ గారణము నింకొకచోఁ జూడ వలెననియు వైశేషికులు తమకుఁగల వ్యవహార జగత్తునందలి విశ్వాసముచే నిశ్చయించిరి మన యనుభవ ప్రపంచములోని దృశ్యము లన్నియు ఛాయామాత్రము లనియు నీ ఛాయలకు మూలము లైన ద్రవ్యములు తెరవెనుక నున్నవనియు వారు నమ్మిరి కాని యిది నిరాధారమైన విశ్వాసమే మన మనుభవ జగత్తును విడిచి, వెనుక నేదో రహస్యముగా వస్తువులు స్వస్వరూపములలో నున్నవని తలపనవసరము లేదు వస్తువులు స్వతంత్రములై విడిగాను, యథార్థముగాను నున్న వని చెప్పు మన విజ్ఞానమును నమ్మవలె నని వైశేషిక ముద్బోధించు చున్నది, కాని, మన యింద్రియ విజ్ఞానమునకు గోచరించుచున్న ద్రవ్యములు యథార్థవస్తువుల ఛాయామాత్రములే యని చెప్పుటలో నాత్మనిర్ణయ విఘాతములగు వాక్యములను పలుకు చున్నది ప్రకృతి దృశ్యముల నన్నిటిని సమన్వయించుటకుఁ బూనుకొన్న వైశేషిక దర్శనము వ్యావహారిక జగత్తులో గోచరించుచున్న నానాత్వములకు

వెనుక పారమార్థిక నానాత్వమున్నదను నిరాధారతాత్త్విక విశ్వాసము నను సరించినది ప్రకృతిలోని యేకత్వమును విడగొట్టి విభాగించెను కాని, దానిని తిరిగి సమన్వయించుటలోఁ గృతార్థత నొందలేక పోయినది విడిపోయి, సంబంధ శూన్యత నందియున్న నానాంశముల నేకత్వమును ఘటించుటకు ద్వైతాస్తిత్వమును సాహాయ్యముగాఁ దెచ్చుకొనవలసి వచ్చినది మార్పులేని నిత్యవస్తువులకును, నిత్యపరివర్తనాత్మకములగు ప్రకృతిదృశ్యములకును సమగ్ర సమన్వయము లభింపలేదు ఈ రెంటిని బంధించు సూత్రము దుర్లభమయ్యెను

ద్రవ్యపరస్పర సంబంధము సరిగా వివరింపఁబడియుండలేదు వ్యవహార ప్రపంచములో వస్తుసంబంధమును ప్రధానముగాఁ జెప్పిన వైశేషికసిద్ధాంతము, పరస్పరసంబంధములేని జీవులను, అణువులను శాశ్వతద్రవ్యములనుగా భావించి, సంబంధము లన్నియు శాశ్వతము లని నిర్ణయించినది యథార్థ వస్తుస్వరూపములు నిత్యములైన నవద్రవ్యములు; అవియెన్నఁడు మార్పునొందవు, వ్యవహారజగత్తు పరివర్తన కారణము వానిలో లేదు అందుచే సంబంధమంతయు బాహ్యతాటస్థ్యమే సంబంధశూన్యములైన యణువులు వ్యవహారజగత్కారణములు కాఁజాలవు వ్యవహారప్రపంచము నుత్పత్తిచేయుట కణువులు సంయోగసంఘర్షణములఁ బొందవలెను అణువులకుఁ గదలిక గుణమైనచో, వాని పృథక్త్వము నశించును, ఏలన నణుసంచలనము పృథక్త్వమునకు విరుద్ధమైనది అదృష్టము కారణమని యంగీకరించుట తాత్త్విక హేత్వవకాశమును శాశ్వతముగా విసర్జించుటే యగును పదార్థవివరణసందర్భములో వాని సంబంధము లన్నియు నిజమను సిద్ధాంతమును ప్రకటించిన వైశేషికము, తన సిద్ధాంతమున కానుగుణ్యము చూపవలయునన్నచో, శాస్త్రద్రవ్యములైన శాశ్వతములు మార్పు లేనివియు నగు నిత్యద్రవ్యసిద్ధాంతమును విడిచిపెట్టవలయును యథార్థమైన సంబంధనియమము సంబంధమొందిన వస్తువులపృథక్త్వముతో జతపడదు కావున నిత్య నిరవయద్రవ్యములని చెప్పఁబడినవి నిత్యపరిణామమందుచున్న జగత్తులోని కొలఁది నిలుకడగల ద్రవ్యములే యగును పరివర్తనమును, సంబంధమును, యథార్థజగత్తునకు మూల

రూపములైనచో నప్పుడు సత్యజగత్తు పృథగ్వస్తుసముదాయము కాదు నిత్యమును మార్పుగొందుచు, సమాకృతిగలిగియున్న జగమే యథార్థమై నిలుచును

నిత్యములగు నణువు లున్నవని వైశేషికదర్శనము ప్రతిపాదించుటలోని భావమేమనగా, దేశకాలస్వరూప గర్భమందు దెచటనో మానవనేత్రమునకు గోచరముకాని సూక్ష్మరేణువులున్నవనియు, నవి సంయోగము నొందినపుడు, సంయుక్తరూపములు గోచరము లేయనియు నవి నిత్యములు గానున్నను, గొంత స్థితిని గల్గి యున్నవనియుఁ జెప్పవచ్చును శూన్యమునుండి యేదియు నుద్భవించదను కారణధర్మము ననుసరించి, యీ సూక్ష్మాణ్వస్తిత్వమును గల్పింపవలసివచ్చినది దిగ్రూపకాలగతులు దిక్కాల వ్యవస్థాలక్షణములైనచో, నందు నిండి యుండునవి రూపరసగంధోష్ణతా శబ్దములని వైశేషికులు చెప్పినది నిజమే ప్రస్తుతము శబ్దమును విడిచి, రూపరసగంధోష్ణతలను వైశేషికు లణుగుణములని నిర్ణయించిరి మన యనుభవములోని యీ గుణములు నిత్యములుగావున వీని నణువులే కారణములను భావము నుపపాదించిరి మార్పుగల ప్రకృతిదృశ్యము అనిత్యద్రవ్య సంజాతము అనియు, నిత్యదృశ్యములు నిత్యద్రవ్య జాతము అనియుఁ జెప్పఁబడెను వైశేషిక తత్త్వము మూలాధారముగాఁ గైకొనిన విషయములు మన యింద్రియానుభవములోని దృశ్యములే, వీనికి వైశేషికులు హేతువులఁ గల్పింప యత్నించిరి అణువు లింద్రియగోచరములు కావని వైశేషికులు స్పష్టముగాఁ బ్రకటించి, మన యింద్రియగోచరములైన సర్వదృశ్యములకవియే కారణము లనియు సిద్ధాంతించిరి వస్తుజాలమంతయుఁ బ్రకృతికిఁ జెందినదే కాని బౌద్ధులవలె మనసికమని తలపఁబడలేదు కాని యింద్రియగోచరములగు వస్తువులన్నిటికిఁ గారణము అణువులని భావింప నవసరమున్నదా ? రంగులు శబ్దములు రుచిస్పర్శలు నొకదానితో నొకటి సంబంధములేకుండ మనకు వ్యవహారజగత్తులో లభించినచో, వీనికిఁ గారణభూతములైన యణువులును పరస్పరసంబంధశూన్యములైనవని యూహింపవీలగును కాని మనకు గోచరించు ప్రకృతి, భిన్నదృశ్యములెడనెడ పరస్పర సహాచర్య సంపర్కములు గలిగియున్న యొక

నిరంతర ప్రవాహరూపముగా నున్నదని వైశేషికులు చక్కఁగా వక్కాణించుచున్నారు ఇంద్రియ విషయజాలమును బరిశీలించి, ద్రవ్య గుణసంబంధములతోఁ గూడిన యనుభవమును మనము గల్పించుకొనుచున్నాము ఈ మన యనుభవములో వైశేషికు లూహించిన యణువుల కవకాశము లేదు వైశేషికుల అణుసిద్ధాంతమువలనఁ గొన్ని నూత్న సమస్య లుదయించి, విజ్ఞానవాద ప్రమాదములోనికి దారి చూపినవి అణువులు మన కెఱుకలో లేవు, కాని వ్యవహార జగత్కారణము లగు నణువు లున్నవని మన మూహించుచున్నాము ఇచట జూపిన కారణ ధర్మ విధానమైనను జడాత్మకము, ఉన్నవి వేరు, అవి యణువులు, మనకుఁ గన్పట్టునవి వేరు వస్తువులు, వస్తువుల కారణము లనుభవాతీత విషయములు ప్రత్యక్షవస్తు జగత్తున కాధారభూతముగ నూహింపఁబడిన యీ యణ్వాధారము బలవత్తరమైనది కాదు మన యనుభవము దేశకాలములలో దృశ్యపరంపరగా లభించుచున్నది ప్రతివిషయమున కొక దేశము నొక కాలము నున్నవి కాని యీ దేశకాలలక్షణములు విషయముయొక్క సంపూర్ణార్థములు కావు సూక్ష్మపదార్థరేణువులైన యణువులనుగూర్చి మనమేమియు నెఱుఁగము ద్రవ్యము దేశకాలమున ననేకస్థలములనాక్రమించి, రూపవైశాల్యములను గలిగియున్నవి సరిగాఁ జెప్పవలయుచో, నొక విశ్వ విశాలపదార్థములనుగాని, యగోచరములగు నణువులనుగాని మన మెఱుఁగము, ద్రవ్యములనే మనము గాంచుచున్నాము ఒక ద్రవ్య మనగాఁ జలనము గలదని మనము సామాన్యముగా నెంచుచున్నాము అది పదార్థములో నొక భాగము, తనలోఁగల భాగములకు మార్పులేకుండ నుండునట్లును, నితరస్థల సంబంధములలో వానికి మార్పు లున్నట్లును అది సహజస్వరూపములను నిలబెట్టుకొనుచున్నది ఒక వస్తువునకుఁ గొన్ని యవధులున్నవి, బాహ్యాభ్యంతరభాగ సంబంధములలో మార్పులు లేనంతకాల మా వస్తువు తన పృథక్త్వమును నిలుపుకొనును మన కొక వస్తువు లేక స్థూలపదార్థమని పిలుచునది యొక దేశావరణము, దానికిఁ గాలగతపరిణామములతో నిమిత్తములేకుండ నిత్యమైయుండు నొకవిశిష్టలక్షణముగలదు మనకుఁ గల సందర్భములో దేశమును గాలము నాక్రమించు ద్రవ్యము దేశకాలములనుండియు వేరైనదిగా భావింతుము దేశకాల వ్యవస్థాస్థితి గలదే

పదార్థము ౧ సామాన్యమునుండి విశేషమును, సంబంధములనుండి తద్వస్తువులును, దేశకాలసంయోగమునుండి పదార్థమును గల్పింపఁ జూచిన అలెగ్జాండరు, రస్సెల్‌వంటి అభినవభౌతికవాదులతోఁగాని తత్తుల్యులగు బౌద్ధులతోఁగాని వైశేషికులు సాంగత్యము నంగీకరింపరు చలించు వస్తువులులేనిదే చలనమును లేదు అణువనఁగా నొక యథార్థమైన ద్రవ్యమనియే వైశేషికభావము వైశేషికులననుసరించి, అణువులు వర్ణాదిగుణములను గలిగియున్నవి రంగుమున్నగు గుణముల గల దేదియు నణువుగాని, నిత్యవస్తువుగాని కాఁజాలదని శంకరుఁడు విమర్శించియున్నాఁడు మన యనుభవము ననుసరించి చూచినచో వర్ణాదిగుణములుగల వస్తువులు స్థూలములు ననిత్యములునై యున్నవి౨ అగోచరత్వమే నిత్యత్వలక్షణ మైనచోఁ జాల సూక్ష్మములగు ద్విత్వములును నిత్యపదార్థములే కావలెను ౩ జగత్తున కాధారమైనయొక నిత్యవస్తువవసరమైనచో నది యణుసముదాయము కాఁజాలదు ౪ ప్రత్యక్షప్రపంచ వస్తునానాత్వమున కణునానాత్వ మవసరమని యూహింపఁబడెను భిన్నదశలలోఁ బరివర్తనమందుచున్న పదార్థసిద్ధాంతము నిత్యాణుసిద్ధాంతమునకు విరోధమైనది ప్రాకృతము, నజ్ఞాన రూపము నగు ననుభవము, ప్రపంచమును పృథగ్వస్తుజాలముగా విభాగించును గాని, ఊషత్పర్యవేక్షణము వస్తువు లన్యోన్యరూపముల నందుచున్నవని తెలుపును పరిణామమునున దొకటి యున్నది! వస్తుయాథార్థ్యమనఁగా ననేకవస్త్వస్తిత్వము గాదు, ఏకప్రకృతిరూపము వైశేషికముయొక్క వ్యావహారికదృష్టి నిత్యవస్తువునుగాక పరిణామమందున్న ప్రకృతినే ప్రతిపాదించుట సమంజసమై యుండెడిది ప్రకృతియొక్క అభిన్నైకరూపమును, భిన్నాణువర్గమున కుత్పత్తియందు మూలభూతమగు నేకత్వ

౧) విషయములు సగుణరూపములు వీనినుండియే దేశకాలములు గుర్తింపఁబడినవి కేవలస్థలాక్రమణమును, సాహచర్యమును భావకల్పనములు ప్రపంచమూలరూపములని వేర్వేర విలువవీలగుచో నవి దేశకాలపదార్థసముచ్ఛయరూపములు వైట్‌హెడ్ పండితు నభిప్రాయములో విషయములు దేశ కాలపదార్థరూపముల కాధారములు

౨) వై॥ సూ॥ ౪, ౧ ౧

౩) ,, ౪, ౫

౪) శంకరభాష్యము ౨, ౨ ౧౫

మును మనకు ముఖ్యాకర్షణములగు విషయములు పరిణామమునంగా, భిన్నరూపాంతరములలో లీనమైయున్న నియామ మారూపాంతరముల కన్నిటికి నతీతమైనది మనకు గోచరించు యథార్థపదార్థ మణురూపము కాదు, అది యేకాత్మక ద్రవ్యము, అందు గుణములపై నాధారపడిన భిన్న రూపము అంతర్లీనము అగుచుండును భిన్నభూతము లౌకికపదార్థము యొక్క భిన్నరూపములు, భూమి స్థూలమైనది, జలము సూక్ష్మము, తేజము సూక్ష్మతరము, వాయు వన్నిటికంటె సూక్ష్మతరము ౧ రూప రసగంధ స్పర్శలు నాలుగును భూమికిని, రూప రస స్పర్శలు జలమునకును నిట్లే గుణము లున్నవని, వీని కనుగుణముగా వీని కారణములైన యణువుల కిట్టి భిన్నగుణము లున్నవని తలంపరాదు అణువు లన్నిటికి నన్నిగుణ ములును లేవు అణువుల కొకే గుణమున్నచో, భూమికి రుచియును, జలమునకు రంగును, ఘనము కలిగియుండజాల మేలన, కార్యగుణ ములు కారణగుణానుగుణములై యుండవలెను ౨ అనంతభిన్నతగల యణుసముదాయ మొక సామరస్యముగల ప్రపంచమునకు గారణము కాజాలదు ఇంగలి క్లిష్టతను దొలగించుటకే విచిత్రమైన సమవాయ సూత్రమును గల్పించిరి రెండణువుల సంయోగముచే నేర్పడిన ద్విత్వ ములు వానితో సమవాయసంబంధమును గలిగియుండియు వానికంటె భిన్నము లైనవని చెప్పబడెను

ప్రకృతి విషయప్రవాహములో నణువులు నిత్యత గలిగిన పరిమాణ ములు ప్రకృతిలో నచంచలమైన దేదో యున్నది ప్రకృతి సచల ములైన వానినే మనము ద్రవ్యము అందుము మన మిదివరకే చెప్పిన రీతినే వస్తువుల ప్రవర్తమునకే ద్రవ్యములను నామకరణము చేయం బడినది ఎంత మారుచున్నను, మనము మన యనుభవములో గొన్ని మార్పులేని లక్షణములను జూచుచున్నాము అందుచే ప్రకృతి గర్భస్థమైయున్న నియమము, నిత్యపరివర్తన మందు

౧) నవీన భౌతికశాస్త్రము సహరించి యణువులను గా విద్యుద్దేశములు పదార్థము కూడ సూక్ష్మతమమైన యాకాశరూపమై ప్రచురించుగా చేతనగుణములను జూపు చున్నది

౨) శంకరభాష్యము॥ ౨, ౨, ౧౬

చున్నను, నవిచ్ఛిన్నతగలిగి నిలుచుచునేయున్నది అణువాదము మండి మనకు లభించు తత్త్వసూచన మేమనఁగా యథార్థమైనదేదో యది స్వయంపోషకత్వశక్తిగలదై యున్నది అనఁగా పూర్ణతగలిగిన దానికే సత్యస్థితి యున్నది, భాగములకు స్వతంత్రస్థితి యున్న చోఁ బూర్ణతకు లోపము సంభవించును కాని పూర్ణాంశ సంబంధములోఁ జిక్కులు లేకపోలేదు కావున యథార్థమైనది విజ్ఞానమె యని చెప్ప వలెను

దేశ కాలముల సర్వసామాన్య యథార్థరూపములను వైశేషిక ముగ్గడించుటలోని యర్థ మేమనఁగా, జగత్తు మన కొక యనంతవ్యాప్తి గలదిగాను, దాని యాద్యంతములుగాని లోతుగాని లేనిదానిగాను గోచ రించుచున్నది ప్రతివిషయమునకు దేశకాల లక్షణము లున్నవి ఒక పదార్థముయొక్క దేశలక్షణము చలింపకయుండి, కాలలక్షణము మారి నచో, నా పదార్థము చలింపకున్నదందుము కాల మెడతెగక మారు చుండునట్లే, పదార్థము నెడతెగని మార్పునొందుచున్నచో నది చలనము గలిగియున్నదందుము మన యనుభవమంతయు దేశకాలానుగత మైన దగుటచే, వైశేషికులు దేశకాలములు మనకు బాహ్యములై యున్న వనియు నందు ద్రవ్యాదులు వచ్చి చేరుచుండుననియు నూహించిరి దేశకాలసంబంధములు దేశమందును గాలమందును గల యన వస్తు దర్శనములచే నేర్పడినవి మన యనుభవములోని దేశకాలలక్షణముల కాధారభూతములైన విశ్వవిశాల దేశకాలద్రవ్యము లున్నవని యూహింప వలసివచ్చునెడ, నతివిశాలమైన స్వర్గములో నతివిశాలమైన యొకబుద్ధిని అతివిశాలమైన యొక తేజమును, నొక యంధకారమును, మనము ప్రత్యక్ష ప్రపంచములోఁ జూచు నన్నిరకముల వస్తువుల కాధారభూతము లైన యత్యంత విశాలములైన విశ్వాకృతిగల ద్రవ్యములుండవలె ననియు నేల యూహింపరాదు? మన యనుభవమున కాధారభూతము లైన దేశకాలములు మన యనుభవమునుండియే వచ్చినవని చెప్పుటకు వీలులేదు దేశకాలములు విశ్వవిశాలములు విశ్వవ్యాప్తములునైన ద్రవ్యములనఁగా, నే వస్తువైనను దేశమందున్నదనియు, నేది తటస్థించి నను గాలమందుఁ దటస్థించు ననియు నభిప్రాయము జగద్వస్తువు

లన్నియుఁ జలనము గలిగియున్నవి, అనఁగా స్థలము నాక్రమించు ననియుఁ గాలవశములై ప్రవర్తించుననియుఁ దెలియవలెను వస్తు రహితమైన దేశమును, సంఘటనాశూన్యమగు కాలమును ద్రవ్యములని వారియభిప్రాయము దేశకాలలక్షణ లక్షితములగు మన యనుభవము నకుఁ గారణములను జూపు నిమిత్తము వైశేషికు లనంతదేశ కాలాస్తిత్వము నూహించి ప్రతిపాదించిరికాని, యవి తాత్త్వికభావకల్పనములే కాని యథార్థస్థితి గలవి కావు

కాలభేదములులేని దేశము కేవల మర్థరహితముకాదుకాని, మార్పులు, చలనములును లేని దేదియునులేదు, సంబంధించు వస్తువులులేని సంబంధము లేనట్లే కాలము యథార్థ వస్త్వన్వితమై యున్నది కాలము వస్తు నానాత్వమును సూచించదు ఒకే ద్రవ్యములోఁ గాలగతి యుండ వచ్చును ఒక మనుజుఁడు స్వభావపరివర్తన మందవచ్చును ఒక పుష్పము వర్ణభేదమును బొందనగును దేశము స్థలదూరత్వాది గుణ సహిత మగుటచే దానికి యథార్థ వస్త్వస్తిత్వ మవసరము కేవల కాల మట్టి వివిధ వస్త్వస్తిత్వమును గోరదు ఒక యథార్థవస్తు వన్యాధార మును గోరనిరీతినే వివిధవస్తువు లుండుట కాలమున కవసరము కాదు

అణ్వస్తిత్వమును స్థాపించుట కుపయోగించిన హేతువులను దేశ కాలాస్తిత్వమును దెల్పుట కుపయోగించలేదు కాలముయొక్క అవి చ్ఛిన్నత అవిభాజ్యములగు వేర్వేరు క్షణములవలనఁ గలిగినదనికాని, దేశముయొక్క అవిచ్ఛిన్నత వేర్వేరు స్థలములవలన లభించినదని కాని వైశేషికులు చెప్పలేదు పదార్థము నశించినచో శూన్యమగునేమోయను భయముచే నవిభాజ్యములగు నణువులున్నవని చెప్పుకొనవలసివచ్చిన యెడల, దేశకాలముల యవిచ్ఛిన్నత నదే రీతిని నవిభాజ్యములగు భిన్నస్థలక్షణములచేఁ గలిగెనని చెప్పవలసియుండును దేశకాలముల విషయమున, ననంతమైన దేశముకాని కాలముకాని యున్నదనుట సమంజసమైనచో, భౌతికప్రపంచ కారణమును జెప్పుటకైన నొక విశ్వ వ్యాప్తమగు పదార్థమున్నదని సులభముగాఁ జెప్పవచ్చును వస్తువు లన్యోన్య మొక సంబంధము గలిగియుండఁగా నట్టిది దేశసంబంధ మనియు, క్షణము లొక సంబంధమును గలిగియుండుటచే నవి కాల

సంబంధము లనియుఁ జెప్పుచున్నాము. మన యనుభవమునకొదకు వస్తు
సంబంధములే దేశకాలము లని వ్యవహరించుచుంటిమి. ఈ దేశకాల
సంబంధములు మనకు ప్రత్యక్షానుభవాంశములు కాని విశ్వవ్యాప్త
ములై యున్న దేశకాలములలో వస్తుసంఘటనములు గలుగుచుండునను
సిద్ధాంతము నిత్యమగు నణుద్రవ్య సంహతినిగూర్చిన యది కేవలము
తాత్త్వికభావకల్పనమే. ఒక విశ్వవ్యాప్తమగు దేశమును, విశ్వ
వ్యాప్తమై యున్న కాలమును, నిత్యములై యున్న యణుసము
చ్చయములను యథార్థవిషయములు కావు, అవి కేవల భావకల్పిత విషయ
ములే (1). గుణముల కాధారభూతమైనది ద్రవ్యమనుయుక్త నిర్వచ
నమువలననే, వైశేషికులు దేశకాలాదులు ద్రవ్యములని తలంపవలసివచ్చి
నది. పదార్థము దేశకాలములందు నిండియున్నది, మనము సరిగాఁ జెప్పు
కొనవలసినచో జగత్స్వరూపమునకు మూలకారణమైనది దేశ-కాల-
పదార్థ-సంపుటి యని చెప్పవలెను. వైశేషికు లీ భావము నస్పష్టముగా
గ్రహించిరి. ఆకాశము, దేశము, కాలము నొకే యథార్థస్వరూపమనియు
వానివలనఁ గలుగు భిన్న కార్యముల (2) వలన, మూఁడుగా వ్యవహ
రింపఁబడుచున్నవనియు శివాదిత్యుఁడు చెప్పియున్నాఁడు. ఈ భావ
మునే చంద్రకాంత తర్కాలంకారుఁడు సమర్థించినాఁడు. కణాదునను
సరించి, దేశ కాలాకాశము లొకే ద్రవ్యమైనను, భిన్న ఫలితములచేతను,
భిన్నబాహ్యవస్థ (3) లచేతను భిన్నములుగాఁ జెప్పఁబడుచున్నవనియు
నీతఁడు వాదించియున్నాఁడు. దేశకాలములు ప్రకృతిస్వభావము నుజూచి
గ్రహించిన భావములు. అనంతర నైయాయికులు దేశకాలము లీశ్వరుని
భిన్నరూపము లనిరి (4).

---

1) బోల్సు వైట్‌హెడ్ [illegible] విషయము లొక సిద్ధాంతముగాను దేశములోఁగాని, కాలములోఁగాని, నిత్యముగానున్న యొక పదార్థమునుగాని తటస్థించు [illegible] రాదు. ప్రాచీనసంబంధ సిద్ధాంతమును సరించి, దేశకాలములు వస్తుసంబంధములు. మన సిద్ధాంతమును సరించి, అవి విషయ సంబంధములు (ఎంక్వైరి పు [illegible])

2) ఆకాశాదిత్రయం తు వస్తుతః ఏకమేవ ఉపాధిభేదాన్నానాభూతమ్

— (సప్తపదార్థీ పు [illegible])

3)

4) అన్నంభట్ట [illegible]

విజ్ఞానమొక ప్రవృత్తి, ఒక ద్రవ్యమును అచేతనజగత్తుతోఁగల సంబంధముల ఫలితముగాఁ బ్రదర్శింపఁబడు గుణము జీవునకు గుణములతోఁగలది సమవాయిసంబంధము ఆత్మకును జ్ఞానాదిగుణములకును గల సంబంధమునుగూర్చి శంకరుఁడు చర్చించినాఁడు ఆత్మ నిత్యమును, గుణము లనిత్యములు నగుటచే రెంటికి సమానపదవిని వైశేషిక మీయఁజాలదని యాతఁడు వాదించినాఁడు రెంటికిని సమానపదవి నొసఁగినచో గుణరహితమైనస్థితి యాత్మకెన్నఁడు నుండఁజాలదు. అనఁగా గుణములవలెనే, ఆత్మయు ననిత్యము కావలెను ౧ మానసిక జీవితము సంకుచితమైనదగుటకుఁ గారణము మనస్సు రూపమైనదని చెప్పఁబడెను, కాని ఆత్మకును మనస్సునకును సరియైనసంబంధము చెప్పుట కష్టమగును ఆత్మకును విజ్ఞాన గుణమునకును భేదమున్నదని వైశేషికులు చెప్పుటలో వారు కేవల మచేతన సంబంధమునే తీసికొనిరి మన మనస్సునకు బాహ్యమునను్న యింకొకదానితో సంపర్కమువలన మన యనుభవ ముదయించుచున్నదను భావమునవలనే, మన మిదివరలోఁ బెక్కుసారులు చూచియున్నట్లే, మనయనుభవ మర్థరహితమగుచున్నది ఆత్మయొక్క మూలస్వరూపమెట్టిదో మన మెఱుఁగము ఆత్మయొక్కగుణములైన సుఖదుఃఖములు, జ్ఞానము మున్నగునవి అచేతనజీవులు సచేతనాణువులు గలియుటచే సంభవించును ఆత్మ స్వతంత్రతగాంచినంతనే, గుణము లదృశ్యములగును, ముక్తాత్మ గుణరహితమై, స్వగతభేదరహితమగుటచే నది వాస్తవికతలేనిదగును దృశ్యములో ద్రష్ట లీనమగుచున్నది, తానెఱిఁగిన జగన్నిర్మాణమునకు సహకారమొనర్చు సృజనాత్మకమైన కేంద్రమే మానవుఁడు తత్త్వశాస్త్రమునకు సమస్యయైన యనుభవము మనస్సంబంధములేని ప్రకృతికాని, ప్రకృతిసంబంధములేని మనస్సుకాని కాదు మానసిక భౌతికవస్తువులు సర్వథా సంపూర్ణసన్నిహితసంబంధమును గలిగియున్నవి సర్వాధారము విజ్ఞానమేకాని, బాహ్యరూపములు కావు అణువులు, ప్రవృత్తులు విషయములుగాఁగల భౌతికశాస్త్రవేత్తలును, జీవులు, గుణములుగల మన తత్త్వశాస్త్రజ్ఞులును వాస్తవికతలేని భావకల్పనముల కస్తిత్వము గలదను భ్రాంతికి పఱలగుట నూతనవిషయము కాదు పరమాత్మేతరమైన సర్వమును జగత్పరిణామ రూపములే యగును నద్వైతులయొక్కయు,

సాంఖ్యులయొక్కయు నిర్ణయమునకు విశేషసామంజస్య మున్నదనుట సత్యదూరము కాదు

న్యాయతత్త్వవిచారణకాలమందు జీవానేకత్వసిద్ధాంతమున కాధారములేదని చూపియుంటిమి ఒకచో నొక కొకవైపున జీవకోటియు నింకొకవైపున దేశకాల పదార్థసంపుటియు నున్నది రెండవదాని ప్రధాన లక్షణము ప్రవాహరూపము, అందుచే, సాంఖ్యులు దనికిఁ బ్రకృతియని నామకరణము చేసిరి పురుషప్రకృతి సిద్ధాంతమును బ్రతిపాదించిన సాంఖ్యసిద్ధాంతము న్యాయవైశేషిక తత్త్వమునకొక యడుగు ముందుకు వేసినది

సూక్ష్మపరిశీలనమువలన, సంబంధములు, గుణములు ప్రధానములైన పురుషప్రకృతిరూపముల కనుబంధములై యున్నవని తెలియఁగలదు ఋగ్వేదమునందును, బైబిలులోని జగదుత్పత్త్యధ్యాయమందును, అవ్యక్తస్థితినుండి, యీశ్వరుని ధ్యానశక్తిచే, భిన్నాంతరములుగల జీవకోటియు జడజగత్తు నుదయించెనను సూచనలో గంభీరార్థమిమిడియున్నదని చెప్పనగును పూర్ణతగలిగిన ద్రవ్యమే యథార్థాస్తిత్వముగలదని చెప్పవలెను సృష్టిలో నెచటనుగాని దేశకాలగతమై సంపూర్ణమైన ద్రవ్యమును మనము చూచియుండలేదు వస్తువులకు పృథక్త్వము నాపాదించు సవధులను మన మూహింపఁజాలము దశాభేదములుగల పృథక్త్వములున్నవి, సృష్టిలో నుత్తమ వ్యక్తిత్వముగలవాఁడు పరిచ్ఛిన్న మానవుఁడే, అతఁడును స్వయంసంపూర్ణుఁడుగాఁడు పరిచ్ఛిన్నమానసములను ప్రకృతినిఁగూడఁ దనలో లీనమొనర్చుకొనఁగలిగినదే నిజమైన వ్యక్తిత్వము పరిణామప్రవాహములో దృశ్యమగుచు నదృశ్యమగుచుఁ బోవుచున్న జగద్రూపమే పరమసత్యస్వరూపము నేకము నవిచ్ఛిన్నమునగు సత్పదార్థప్రతిబింబము ప్రకృతి యొక యనంత ప్రవాహము, నన్యోన్యసంబంధరూపము దేశమును భిన్నస్థలములుగాను, కాలము ననేకక్షణములుగాను, పదార్థము ననేకాణువులుగాను విభాగింపవచ్చును కాని, మన మిదివరకే చూచిన రీతిని, జగత్తునొక దేశముగనో, కాలముగనో, పదార్థముగనో దర్శిం

జాతములు అను ... కాలపదార్థములవలె ప్రకృతి నిర్మాణసామగ్రి యందలి భాగములు కావున భిన్నవస్తువు లనరాదు, భిన్నరూపములే.

ఏ దృక్పథమునుండి చూచినను, వైశేషిక పదార్థసిద్ధాంతము దోషభూయిష్ఠమైయున్నది. వ్యవహారజీవితరంగమునందు దాని కర్థమున్నదని యందుమా, వ్యవహారములో మనము చూచు భేదములన్నిటికి ననుగుణముగ పదార్థములను జెప్పియుండలేదు, లక్ష్యములు సాధనములు ... వైశేషిక పదార్థములు, ప్రత్యక్షజగత్తు ... ర్థము చెప్పు తాత్త్వికభావము లందుమా లోకములోని వ్యవహారవర్తనములు భిన్నత్వములు నేకసూత్రబద్ధములని చూపకున్నను జీవాత్మయును ప్రకృతియు నిత్యపరిణామమున నన్యోన్యాధారభూతములైన భిన్నరూపములని చెప్పవలసియుండగా ఆత్మ సత్పదార్థములో నొక యంశమనియు దానికిని ఇతరపదార్థమునకును విశేషమే యున్నదనియుఁ జెప్పిన వైశేషిక భావము సముచితమైనదే.

బాహ్య జగత్స్వరూప మంతయును నిత్యపరిణామ ప్రవాహరూప మైన ప్రకృతియే యున్నచో, నిందాత్మ కెట్టి స్థానమీయవలయును? ఇది జ్ఞానసిద్ధాంతసమస్య. జీవాత్మ కొక నిష్క్రియాత్మకమైన మనస్సు గలదనియు, బాహ్యజగత్తు తన స్వభావానుగుణములైన భావముల నందుఁ బ్రవేశపెట్టుచుండు ననియుఁ జెప్పు న్యాయభావమును వైశేషిక మంగీకరించినది. యుక్తిదూరమని మనము చూచియున్నాము. జడపదార్థపరిణామమే వైశేషికతత్త్వ దృష్టినంతయును వ్యాపించుకొన్నది. బౌద్ధతత్త్వవేత్తలు ... వస్తుసత్యమును మఱుఁగు పఱచినవి, అందుచే ... స్వభావము గలవే జీవు లనియు స్వభావముచే నవియు విజ్ఞానశూన్యము లనియుఁ జెప్పఁబడినది.

అణువులు జీవులు దేశము కాలము నను నవి కేవల సంకేతములే, మనయనుభవమే వానికిఁగల యర్థము. వైశేషికులు వాని నాధారముగాఁగొని తమ సిద్ధాంతములను నిర్మించిరి. మనముచూచు జగత్తులోని భిన్నరూపముల కివి కేవల సంకేతములుమాత్రమే. న్యాయతత్త్వ విమర్శనమునం దిదివఱకు మనముచూచి యున్నట్లు, భౌతిక మానసిక వస్తుజగత్తులు నిజముగు నేకైకవిజ్ఞానాంతర్గతములై యున్నవి. అది

మానసికవిజ్ఞానమని పొరపడరాదు. ద్రష్టృదృశ్యభేదముల కేకాధార మదియే. ఈ విషయము నంగీకరించిననుగాని సృష్టిక్రమమునకుఁగాని మనుష్య జంతు వృక్షలతాభరితమైన ప్రకృతికిఁగాని వైశేషికులు సరియగు హేతువులను జూపఁజాలరు. అదృష్టమను దానికి హేతుత్వము నంటఁగట్టుటయు హేతులోపమే యగును. పరిపూర్ణ విజ్ఞానస్వరూపునిగా మారుపలుకును నీశ్వరుఁడైన నదృష్టస్థానము నాక్రమింపఁజాలఁడు. భిన్నరూపము లున్నను దన యేకత్వమున కిబ్బంది లేనిది ద్రవ్యమైనచో, నప్పుడు లోకములో మనము చూచు భిన్నగుణస్వరూపము లొకే పరమాత్మయొక్క భిన్నాకృతులని సమన్వయించుటలో నెట్టి కష్టమునుండదు. తాను చేసిన ప్రకృతి పరిశీలనాఫలితముల నేకముఖమునకుఁ దెచ్చి సమన్వయ స్వరూపనిర్మాణము చేయకుండుటే వైశేషిక సిద్ధాంతలోపము. ఎవఁడు సర్వవస్తువుల నేకసూత్రగతములుగాఁ జూచునో వాఁడే నిజముగాఁ దత్త్వజ్ఞుఁడను ప్లేటో పండితుని వాక్యము ననుసరించి, వైశేషిక మొక తత్త్వమనుట కర్హతను ప్రదర్శించియుండలేదు. నానావిషయముల నొకచోఁ గూర్చుట తత్త్వశాస్త్రము కాఁజాలదు. భిన్నభావభరితమైన మానవజీవిత వైవిధ్యమును వైశేషికము సముచితముగాఁ బరిశీలించియుండలేదు. భౌతికతత్త్వమును, నీతిమతాశయములను వైశేషికు లేకతత్త్వముగా సమన్వయించి యుండలేదు. అణుసిద్ధాంతముతోఁ గూడిన నానాత్వము, జగద్రహస్యస్వరూపమును సమగ్రముగా నెఱుగఁ గోరువానికి సంతృప్తినొసఁగఁజాలదు. కాని కేవల తార్కికుని సూక్ష్మ పరిశీలనము, యథార్థజగత్స్వరూపముతో సంబంధము లేని, బుద్ధిమాత్రగమ్యమగు శాస్త్రభావసంపుటికంటె నధికమైన దానినీయఁజాలదను వైశేషిక నిర్ణయముతో మేము నేకీభవింతుము. తత్త్వశాస్త్రము విమర్శింపఁగలదే, కాని ప్రాకృతదృక్పథమునుండి పూర్తిగా విడిపడఁజాలదు. ప్రాకృతదృష్టి సంపూర్ణ జ్ఞానముకాదు కాని, సారవంతమైన తత్త్వజిజ్ఞాస కది ప్రథమ సోపానము. తత్త్వవిధానము ప్రాకృత దృష్టికి భిన్నమైనది. ఇంద్రియగోచరమగు జ్ఞానావధుల నెంతవఱకు విస్తరించి, యతీంద్రియసీమల నెంతవరకుఁ బయనింపశక్యమో యంతవరకుఁ జొచ్చుకొనిపోవుటకుఁ దత్త్వశాస్త్రము యత్నించును. తత్త్వప్రతిభకు సాధనభూతమైన సృజనాత్మకమగు తర్కవివేకము జగదాధారమైన

యొక మహోన్నత నియమమును సూచింప యత్నించును న్యాయ వైశేషిక దర్శనము అవలోకించిన సత్యాంశములనుండియే యింక నెక్కుడు తృప్తికరమైన తత్త్వమును నిరూపింప సాధ్యమగును ముందు మనము చూడఁ బోవురీతిని "ఒకే పరమేశ్వరుఁడు, ఒకే ధర్మము, ఒకే ద్రవ్యము" నను ఏక్యానమున కనుగుణమైనట్టియు నధికతృప్తినిచ్చునట్టియు ఆత్మస్వరూపమును సాంఖ్యవేదాంతములు నిర్మించినవి

ఉదాహృత గ్రంథములు

౧ ఛటర్జీ: హిందూ రియాలిజమ్

౨ కవెల్ అండ్ గఫ్: సర్వదర్శన సంగ్రహము ౧౦ అ

౩ గంగానాథ ఝా ప్రశస్తపాదుని పదార్థధర్మసంగ్రహము - శ్రీధరుని న్యాయకందళితో

౪ ఫాదిగెన్: ది వైశేషిక సిస్టమ్

౫ కీత్: ఇండియన్ లాజిక్ అండ్ అటామిజమ్

౬ నందన్‌లాల్‌సింహా: కణాద వైశేషికసూత్రములు

౭ రోర్: భాషాపరిచ్ఛేదము, విశ్వనాథుని సిద్ధాంత ముక్తావళి

౮ యుఇ, ది వైశేషిక ఫిలాసఫీ

*

తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రెస్ తిరుపతి కా 5000